# జుగారిక్రాస్

కన్నడ మూలం: పూర్ణచంద్ర తేజస్వి



అనువాదం: శాఖమూరు రామగోపాల్

# జుగారిక్రాస్

## (సాలెగూడు)

కన్నడ మూలం

**పూర్ణచంద్ర తేజస్వి**

తెలుగు అనువాదం

**శాఖమూరు రామగోపాల్**

**Jugari Cross**... Kannada Novel written by Sri K.P.Purnachandra Tejasvi has been translated into Telugu by Sakhamuru Rama Gopal and the title is **Jugari Cross (Saaligudu).**

కన్నడంలో 18 సార్లు ముద్రితమైన పుస్తకం ఇది: 1994, 1995, 1998, 2002, 2004, 2006, 2007, 2009, 2009, 2010, 2011, 2012, 2013, 2014, 2015, 2015, 2016, 2017

© Sakhamuru Rama Gopal

| | | |
|---|---|---|
| మార్గదర్శకుడు | : | శ్రీయుత డా॥ పెండకూరు గురుమూర్తి గారు |
| Size | : | 1/8 Demmy |
| Paper used | : | 70 gsm light weight maplitho |
| Pages | : | 300 |
| First Edition | : | April 2017 |
| Price | : | Rs. 300/- |
| Printing | : | ................................<br>................................. |
| DTP | : | Smt. K.Varalakshmi/Bhaskara Rao<br>Manu Graphics, Ph: 9393834050 |
| Copies | : | 1000 |
| ప్రతుల కొరకు | : | విశాలాంధ్రవారి బుక్‌స్టాల్స్ |
| ప్రకాశకులు | : | అభిజాత కన్నడ-తెలుగు భాషా అనువాద (సంశోధన) కేంద్రం (Regd.)<br>H.No. 5-10, Road No. 21, Deepthisri Nagar,<br>Miyapur Post Hyderabad-500 049<br>Telangana State. |

For eBook and Online sales : kinige.com

అనువాదకుడి అడ్రస్:

Sakhamuru Ramagopal
H.No. 5-10, Road No. 21, Deepthisri Nagar,
Miyapur Post, Hyderabad-500 049.
Telangana State, Cell : 09052563666

# అర్పణ

గురు జ్ఞానియాగి, దానియాగి, సర్వాంతర్యామియాగి ఇరువదక్కే ప్రత్యక్ష సాక్షియాద **శ్రీయుత అల్లమప్రభు బెట్టదూరు**, **కర్నాటక** (నివృత్త ప్రాంశుపాలరాద) రవరిగె గౌరవదింద ఈ అనువాద పుస్తక నన్నింద అర్పణ యాగుత్తదె.

# అంకితం

గురువు జ్ఞానిగా, దానిగా, సర్వాంతర్యామిగా ఉండేందుకు ప్రత్యక్షసాక్షి అయిన **శ్రీయుత అల్లమప్రభు బెట్టదూర్, కర్నాటక** (విశ్రాంత ప్రిన్సిపాల్) గారికి గౌరవంగా ఈ అనువాద పుస్తకాన్ని అంకితం చేస్తున్నాను.

**శాఖమూరు రామగోపాల్**
హేవళంబి నామ సంవత్సరం
02/04/2017
హైదరాబాద్–500 049.

# అనువాదకుడి నుంచి ప్రచురితమైన రచనలు

| | | |
|---|---|---|
| 1. | వాల్మీకి | 2010 |
| 2. | కృష్ణారెడ్డిగారి ఏనుగు | 2011 |
| 3. | పర్యావరణ కథలు | 2011 |
| 4. | శ్రేష్ఠ కన్నడ కథలు తెలుగులో | 2012 |
| 5. | చినరావూరులోని గయ్యాళులు | 2012 |
| 6. | మాట తీరు | 2013 |
| 7. | డా.వెలిగండ్ల శ్రీయుత కుబేరనాథరావు మరియు ఇయాళ | 2013 |
| 8. | కువెంపు (వ్యక్తిగా మరియు వ్యక్తిత్వ పరంగా) | 2014 |
| 9. | గడీలో దొరల పాలన | 2014 |
| 10. | ప్రొఫెసర్ గారి విశిష్ట యాత్రా కథనాలు | 2015 |
| 11. | నా.డి'సోజ గారి కథలు | 2016 |
| 12. | జుగారిక్రాస్ (సాలెగూడు) | 2017 |

# నామాట

ప్రియమైన పాఠకులారా... నా నుంచి వచ్చిన ఈ 12వ అనువాద పుస్తకం మీముందుంది. రోచకంగా ఈ నవల మీకు కనబడవచ్చు. సహ్యాద్రి కనుమలలో జరుగుతున్న సంఘటనలకు ఇది యథాతథ నవల. మూలభాషలో 19సార్లు పునర్ముద్రణ పొందిన నవల ఇది.

కన్నడంలో గొప్పసాహితివేత్త అయిన దివంగత పూర్ణచంద్ర తేజస్విగారి 'జుగారిక్రాస్' అనే నవలకు తెలుగు అనువాదం ఇది. ఈ నవలలో కొంత భాగం తేజస్విగారి ఆత్మకథగానే మనకు కనబడుతుంది. తన తండ్రైన కువెంపుగారు కర్నాటక రాష్ట్రానికి ఆస్థానకవిగా, మైసూరు విశ్వవిద్యాలయంకు కులపతిగా, ఆ మీదట జ్ఞానపీఠ ప్రశస్తి పురస్కారాన్ని పొందిన వారుగా గుర్తించుకోబడిన దాన్ని, తన స్వీయ ప్రతిభకు అడ్డంకిగా మారగలదని భావించి, కవులకు మంచి పట్టుగా ఉండేటి బెంగుళూరు, మైసూరు, హుబ్లి–ధార్వాడ్ నగరాలలో జీవించక ఎక్కడో విసిరేసినట్లుండే చిక్మగళూరు జిల్లాలోని మూడిగెరె అనే చిన్న మండలంలో ఘోరారణ్యం చెంతన భూమి కొని దాన్ని సుందర సంపద్భరితమైన తోటగా మార్చి, బమ్మెరపోతనలాగ వ్యవసాయ, సాహిత్య కృషిని చేసిన ధీమంత వ్యక్తి తేజస్విగారు. జీవితమొత్తం హేతువాదానికి, కులరహిత సమాజానికి రామమనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణగార్లు ఉద్బోధించిన సోషలిస్ట్ తత్వానికి తన జీవితాన్నే ముడుపుగా చేసుకొన్న గొప్పవారు వీరు. తను స్వతహాగా అంతర్జాతి వివాహాన్ని చేసుకొని, తన శ్రీమతినీ తన రచనల పురోగతికని ఉపయోగించుకొన్న బుద్ధిజీవి వీరు. తన వ్యవసాయ కృషిలో తన ఎదురు కన్పించిన వ్యక్తులను, ఆ సమాజ స్థితిగతులను ఒక దార్శనికుడిలాగ తత్వజ్ఞానిలాగ మనముందుకు తెచ్చారు తన రచనలద్వారా. ఈ నవలను రచించటానికి యాలకుల ఉత్పత్తిలో భారత దేశానికి పోటీగా ఉండే గ్వాటిమాలా దేశాన్ని, బ్రెజిల్‌లోని అమెజాన్ నదిని, బెర్ముడా ట్రయాంగిల్‌ను దర్శించి విషయసేకరణకని ఆయా ప్రాంతాలలో లోతుగా అధ్యయనం చేసారట. ప్రచారమంటే, సన్మానాలంటే వీరికి అసలు గిట్టదట.

కన్నడంలోని ఈ "జుగారిక్రాస్"ను నేను ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని గొప్ప సారస్వత భాండాగారంలో ఆకస్మికంగా చూచి, ఒకటికి పలుమార్లు చదివి, తెలుగులోకి అనువదించాను. స్వేచ్ఛానువాదం గాకుండా యథాతథ అనువాదంగా దీన్ని తెలుగులోకి అనువదించాను. యోగం, యోగ్యత అనే రెండు పదాలు కన్నడ సాహిత్యవనంలో విస్తృతంగా పరిగణనలోకి వస్తుంటవి. ఈ నవలకు యోగ్యత ఉందో, యోగం ఉందో మీరే (పాఠక దేవుళ్ళే) చెప్పాలి.

కైమోడ్పులతో
**శాఖమూరు రామగోపాల్**
సెల్ : 09052563666

**అనువదించిన కాలం :** 05/09/2009
**ముద్రితమైన సత్కాలం :** 2017

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | జుగారిక్రాస్ | 9 |
| 2. | పాడుబడిన మేదరళ్ళి | 16 |
| 3. | దేవపురంలోని భగ్నమైన ప్రతిమలు | 23 |
| 4. | మాట్లాడని పిల్ల | 29 |
| 5. | పిచ్చోడి బహిష్కరణ | 35 |
| 6. | క్యాప్టన్ ఖుద్దూస్‌డి ఘాటి ఎక్స్‌ప్రెస్ | 41 |
| 7. | తిక్క శంకరయ్య (సురేష్) ఇతిహాసం | 48 |
| 8. | పురాతనమైన ఫైళ్ళు | 54 |
| 9. | ఎలుకల బోను | 60 |
| 10. | బస్టాండ్‌లోని అద్భుతం | 67 |
| 11. | అబ్బాసాలి ఉపదేశం | 74 |
| 12. | ఒకే బాస్ | 81 |
| 13. | చక్రవ్యూహం | 88 |
| 14. | మన్మథ బీడాస్టాల్ | 95 |
| 15. | సురేష్ ఫర్ సేల్ | 102 |
| 16. | అగ్నిశిల | 108 |
| 17. | విచిత్ర దర్పణం | 115 |
| 18. | సురేష్‌డి విశ్లేషణ | 123 |
| 19. | వగరుకాయ | 131 |
| 20. | మెయిల్ ట్రైన్ | 137 |

| | | |
|---|---|---|
| 21. | ‘ఉత్తుంగ రాజు’డి కథ | 145 |
| 22. | రత్నమాల | 151 |
| 23. | నర్తకినా? నదియేనా? | 158 |
| 24. | కాళరాత్రి | 165 |
| 25. | చీకట్లోకి దూకటం | 172 |
| 26. | అశరీర వాణి | 179 |
| 27. | ప్రతిరూపం | 186 |
| 28. | లోపలిదారి | 193 |
| 29. | కమానుల వంతెన | 200 |
| 30. | ఇరవై నాలుగో గంట | 207 |


<u>**అనుబంధం:**</u>

| | | |
|---|---|---|
| 1. | కృష్ణారెడ్డి గారి ఏనుగు | 217 |
| 2. | ఆత్మకూరులోని పోస్టాఫీసు | 257 |
| 3. | హులియూరులోని సరిహద్దు | 278 |
| 4. | గాంధీజీ దశనుంచి | 290 |

## పుస్తక ప్రచురణకు సహాయపడినవారు

| | | |
|---|---|---|
| 1. | డా॥ జయప్రకాష్ పాటిల్ | (రాయచూర్, కర్నాటక) |
| | (S/o డా॥ బసవ ప్రభు పాటిల్ | (మాన్వి, కర్నాటక) |
| 2. | ముప్పిరాల శ్రీధర్ | (హైదరాబాద్) |
| 3. | ఎం.ఎస్.రామస్వామిరెడ్డి | (హోసూరు, తమిళనాడు) |

# జుగారి క్రాస్ (మొదటి భాగం)



మీకు ఆశ్చర్యం కలగొచ్చు! వేలవేల మైళ్ళ విస్తీర్ణంలో వ్యాపించియున్న అడవిలో, నట్టనడుమ ఐదారుదారులు కల్సుకొనే ఈ సర్కిల్‌కు 'జుగారిక్రాస్' అని ఎందుకు పేరును పెట్టిఉండొచ్చు? ఈ నిర్జన ప్రదేశంలో ఎంతగా గిరాకీలు దొరుకుతవని ఎదురుచూస్తూ బాడుగకని ట్యాక్సీలు నిలుస్తవి? ఈ కూడుకొన్న దారులలో ధర్మస్థళ, సుబ్రమణ్య, కొల్లూరు (మూకాంబికాదేవి ఆలయం), ఉడిపి, కార్కళ...మొదలైన పట్టణాలకు (వెళ్ళే దారులై నందున) పోవాలని అనుకొనేవాళ్ళు ట్యాక్సీలను మాట్లాడుకొని వెళ్తారేమోనని ఊహించుకోవచ్చా...! జనం ఈ పుణ్యక్షేత్రాలకు వెళ్ళొచ్చేమో అనేది నిజమే! అయితే, ఇక్కడ ఈ సర్కిల్ వద్దకు వచ్చి ట్యాక్సీకని మాట్లాడుకొని వెళ్ళేవారు ఎవరైయుండొచ్చు. ఈ ప్రశ్నకు మాత్రం జవాబును అడగకండి! ఇక్కడ ఈ సర్కిల్ చెంతనున్న ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద ఒక పెద్ద చాయ్‌హోటెల్ ఎప్పుడూ ఈగల్ని కొట్టుకొంటూ పడియుంటది. అక్కడ ఖాయంగా ఇద్దరే గిరాకిదారులు... ఫారెస్టర్ మరియు గార్డ్‌కు చాయ్ ఇస్తూ, ఆ హోటెల్‌ను నడిపిస్తున్నోళ్ళు ఎవరు? దాన్ని కట్టించినోళ్ళు ఎవరు? ఇలాగున ఈ భయంకరమైన ఏకాంతంలో ఉండేటి 'జుగారిక్రాస్'ను చూసినోళ్ళలో వందలకొద్దీ కుతూహలభరితమైన ప్రశ్నలు పుట్టటంలో అనుమానమేమి ఉండదులే!

'జుగారిక్రాస్' లో కల్సిన అన్నిదారులకు ఒకొక బలమైన మొద్దును, అటుఇటు పాతి దిమ్మెల మీద కూర్చోబెడతారు. మొదలు ఆ మొద్దులకు అటుఇటు ఎర్రటి లాంతర్లను, వచ్చేపోయే వాహనాలు సులభంగా గుర్తించుకొనేందుకు సాధ్యపడుతుందని కట్టుండేవారు. అయితే అక్కడ నడ్చే స్మగ్లింగ్ ఇవేట్ని గమనించే స్థితిలో లేనందున రోజుకొక మొద్దు విరిగి ఆ లాంతర్లు పుడిపుడిగా అవుతుండేవి. ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఈ నష్టాల్ని భరించలేక లాంతర్లను కట్టేదాన్ని నిల్పేసి, అడవిలో రాశిగా పేరుకుపోతున్న బొంగుల్నే ఆ దిమ్మెల మీద ఒకదానిమీద మరొకటిగా పేర్చిపెడుతుండేవారు. ఇట్లా మార్పుల్ని చేసిన మీదటే ఇక్కడున్న ఫారెస్టర్ ఇక్బాల్‌కు, గార్డ్ గురప్పకూ గుర్తైందేమిటంటే, లంచాలకని ఈ చెక్‌పోస్ట్ దగ్గర సాగిపోతుండే ఆ స్పీడ్ వాహనాల్ని నిలిపి చెకింగ్ చేసి డబ్బు గుంజేది లేదనేది లేటుగా తెల్సి వచ్చింది. ఆ లంచాలు, చప్పుళ్ళను చేయకుండానే ఎలాగునో తాము కూర్చున్న చోటుకేవచ్చి, తమ క్వార్టర్స్‌కు ముట్టవనేది వాళ్ళకు ఇప్పుడు కలగసాగింది.

ఈవిధంగా జ్ఞానోదయం అయిన మీదట వాళ్ళిద్దరు, ఆ స్మగ్లర్ల వాహనాల జోలికి వెళ్ళేదాన్నే నిల్పేసారు. ధాన్యాన్ని, గడ్డిమేతను, చిల్లరసామానులను నింపుకొని వస్తూపోతుండే సన్నకారు రైతుల, బేరగాళ్ళ ఎడ్లబండ్ల మీద మాత్రం జులుం చేయసాగారు.

రైతుల నుంచి వాళ్ళు డబ్బు గుంజే విధానం మాత్రం ఎంతో సరళంగా ఉంటుండేది. ఫారెస్టర్ ఇక్బాల్, గార్డైన గురప్పతో ఎడ్లబండ్లను చెకింగ్ చేయమని చెప్పితే, గురప్ప ఆ పనికనే ఏర్పాటు చేసుకొన్న తేలికైన మొనలున్న కర్రను పట్టుకొని, ఆ గడ్డిమేతలోని రాశి మీద గట్టిగా గుచ్చిగుచ్చి పొడుస్తూ దాని అడుగున, మధ్యభాగంలో ఏమైనా దాచిపెట్టారేమోనని శోధన చేస్తుండేవాడు. ఇదంతా నడుస్తుంటే రైతులకు ఏమేమో అర్థమై ఐదో పదో నోటును ఇక్బాల్ చేతిలో పెట్తే, "దిగు... దిగు, ఏమీ దొంగ మాలు ఉన్నట్లుగా లేదులే..." అని అంటుండే వాడు. డబ్బులేమైనా చేతిలో పడకుండాఉంటే, గురప్ప బండి మీదనుంచే "కర్రకు ఏదో గట్టిగా తగులుతున్నట్లుంది సార్..." అనే రాగాన్ని పెట్తుండేవాడు. "సరి...సరి; బండిలో నింపిన గడ్డిని అన్‌లోడు చేయి" అంటూ ఇక్బాల్ చెప్తుంటే, ఐదో పదో లంచాన్ని ఇవ్వకనే నిధానించిన రైతుకు బండిలోఉన్న మేతను అన్‌లోడ్‌గా చేసి మరలా లోడ్ చేసుకొనే కష్టానికి చిక్కుకొని సుస్తైపోయేవాడు.

ఆ తర్వాత రైతుల నుంచి విరోధం మొదలైయ్యేది. క్రమబద్ధమైన పూజా కార్యక్రమం అన్నట్లుగా ప్రతిసారి పునరావర్తనం అయ్యే విధి ఇది అనేది వాళ్ళలో ఉంటుండేది. రైతులు తమ కష్టాన్ని, తాపత్ర్యాన్ని సమూలంగా వాళ్ళిద్దరి ఎదురు చెప్పుకొంటుండేవారు. గార్డ్ గుర్రప్ప ఆ రైతుల మాటలకు సానుభూతి చూపించుతూ "మేమూ జనాల కష్టసుఖాల్ని చూసే రూల్స్‌గీల్స్‌ను అమలు చేస్తాము. యాక్ట్ ప్రకారమే" అంటూ "కళ్ళు మూసుకొని బాధితుల ముఖాల్ని చూడకుండానే ఉండేందుకు కుదిరేది లేదులే" అని తాను మాత్రమే

రైతుల పరంగా ఉన్నోడి లాగా మాట్లాడుతుండేవాడు. చివర్లో "మీరు కూడా కొంచెంగానైనా మా కష్టసుఖాల్ని చూడాల్సిందే" అంటూ నక్కవినయాన్ని ప్రదర్శిస్తుండేవాడు.

కూర్చున్న చోటుకు జీతం – గీతం, మామూళ్ళు తేలికగానే వచ్చిపడుతున్నా, వీళ్ళిద్దరూ దారిలో తిరుగుతుండే అమాయకులకు హింస పెట్టేదానికి కారణం ఏమిటంటే ఫారెస్టరైన ఇక్బాల్ లోని లోభమే అందుకు కారణమైఉందికదా! తన జాతికే చెందినోడొకడు అరణ్య మంత్రిగా ఉన్నప్పుడు అరవై వేల రూపాయల్ని లంచంగా ఇచ్చి ఇక్కడికి 'జుగారిక్రాస్' కు పోస్టింగ్‌ను వేయించుకొన్నాడు. వేరే చోటుకు ట్రాన్స్‌ఫర్ అయ్యే మునుపే తను లంచంగా ఇచ్చినదాన్నైనా గిట్టించుకొనేది అవసరమేకదా అనేది అతని వాదంగా ఉంటుండేది. ప్రతియొక్కడి దగ్గర లంచాల్ని అడిగేటప్పుడు అతను ఈ విషయాన్ని ఘంటాఘోషంగా చెపుతుండే వాడు. అంతేగాకుండా ప్రతినెల పైనున్న అధికార్లకు ఎంతెంతగా పంపాల్సింది, ఆ అధికార్లు ఫారెస్ట్ బంగళాలలో విడిది చేసినప్పుడు వాళ్ళ మజాకని తనకెంత ఖర్చు అయ్యేది... ఇత్యాది వివరాల్ని ఆ రైతుల (అమాయకుల) ముందు విప్పుతుండేవాడు.

ఇలాగున ఉంటుండే ఇక్బాల్ నోటినుంచి నాదస్వరం హఠాత్తుగా నిల్చిపోయి అతను ఆ చెక్‌పోస్ట్ ఆఫీసులోనుంచి బయటకు వచ్చేదాన్ని పూర్తిగా మానుకొన్నందుకు కొన్ని తేలికపాటి సంఘటనలు కారణంగా నిల్చినవి.

ఒకసారి 'బిళ్ళూరు' నుంచి ఎండు వరిగడ్డిని నింపుకొని వస్తున్న ఎడ్ల బండ్లను ఆపి యథాప్రకారం చెకింగ్ అనే నాటకాన్ని చేయసాగారు ఆ ఇద్దరు. బండ్లకు చెందిన ఒకరిద్దరు (రైతుసంఘంలో చురుకుగా ఉండే కార్యకర్త లైనందున) ఎందుకో మంచి మూడ్‌లో లేరు. తగాదా ఏమైనా నడిస్తే తమదే మెజార్టీగా ఉన్నదాన్ని గమనించిన మీదట వాళ్ళలో కొద్దిగా ధైర్యం పుట్టి "మీరు ఏమి చేసుకొంటారో చేసుకోండి చెకింగ్‌ను. అయితే గడ్డిని మాత్రం క్రిందకు పడేసినదాన్ని మీరే మరలా లోడ్ చేసి బండ్ల మీద నింపాలి మంచిగా" అని రాంగ్ రూట్‌లో మాట్లాడసాగారు.

ఒక బండిలోని గడ్డి నంతట్నీ క్రిందకు పడదోయించి కూర్చున్న ఇక్బాల్‌కు తిక్కరేగింది ఆ మాటల్ని విన్న తరువాత. "తనంతటి ఆఫీసర్‌కు లోడ్ చేయమని ఆజ్ఞాపిస్తున్నారు కదా ఈ కొడుకులు! నేను వీళ్ళకు జవాను కన్నా హీనంగా కనబడుతున్నానా...!" అని అనుకొంటూ తన వద్ద డబల్ బ్యారెల్ తుపాకి ఉందని, ఫైరింగ్‌కూ ఎల్లప్పుడూ తనకు పర్మిషన్ ఉందని బెదిరిస్తూ, ఆఫీసు లోపలినుంచి ఆ డబల్‌బ్యారెల్ తుపాకిని, రెండు తూటాలను తెచ్చి చూపించాడు. ఆ మొరటోళ్ళైన రైతులు తుపాకి గిపాకీకు జంకేటోళ్ళుగా కనబడలేదు. ఆ దట్టమైన అరణ్యంలో ఏకాంతంలో ఉండే ఈ (ఇద్దరు) క్షుద్రజీవుల బెదిరింపులు ఆ రైతులలో భయాన్ని పుట్టించలేదు.

"నీకేమైనా బుద్ధిగిద్ది ఉందయ్యా? డిపార్ట్‌మెంటోళ్ళు నీకిచ్చింది రెండు తూటాల్నే. అందులోనుంచి ఎంత మందిని చంపగలవు? తూటాలు ఖాళీ అయినమీదట నీ కతేంటి? ఖాళీ తుపాకిని పట్టుకొని గుద్దాడుతావా? మేమెంత జనంగా ఉన్నామో... మీరెంత మందో అనే లెక్కల్ని వేసుకొన్నావా?" అంటూ అరవటమేగాకుండా తమ బండ్లను అస్తవ్యస్తంగా దారిలో నిలిపేసి, క్రింద పడేసిన గడ్డిని మరలా బండిమీదకు నింపేవరకూ తమ ఆందోళనను మానేది లేదని హఠాన్ని చేస్తూ కూర్చొనిపోయారు పెండ్లికి వచ్చిన అతిథులులాగ.

అటు ఇటు బస్సులు, లారీలు ఎన్నో జమై ఆగిపోయినవి. ఒకరిద్దరు క్రిందకు దిగి ఏమిటి విషయం అంటూ అడగసాగారు. ఎంతో మంది వాహనాలలోనే కూర్చుని 'ప్యాప్యాపిపీ' అనే విధంగా హారన్లను మ్రోగించుతూ ఎంతగానో సౌండ్లను చేసారు. ఫారెస్టరైన ఇక్బాల్‌కు రైతుల మీద నఖశిఖాంతం కోపం వచ్చినా తమాయించుకొని అక్కడ పోగైన జనాన్ని తనకు అనుకూలంగా మార్చుకొనేందుకని, "మీ మంత్రిగారే చేసిన శాసనం... మీదే ప్రభుత్వం... శాసనాన్ని ఉల్లంఘించేది మాకు అవుతదా? యాక్ట్‌ను తొలగించేయండి. మేము ఇక్కడి నుంచి గుడారాన్ని పీకేసుకొని వెళ్ళిపోతాం... మాకూ ఈ గొడవలు ఇక ఉండవు... మీకూ మానుంచి గొడవ నడిచేది ఉండదు" అంటూ నయ వినయంతో శాసనం మీద ఎంతో శ్రద్ధ ఉన్నట్లుగా నటిస్తూ, అక్కడున్న జనానికి విసుగు పుట్టించే రీతిలో చెప్పినదాన్నే పదేపదేగా చెప్తూ కాలాన్ని ముందుకు నెట్టసాగాడు.

చుట్టూఉన్న అరణ్యం ఎంతో దట్టంగా ఉంది. అ క్రాస్‌లోని దారులు, అడవి లోపల ఏర్పాటు చేసిన హరితవర్ణపు సొరంగాల లాగ కనబడుతున్నవి. అటు ఇటు ఉన్న పర్వతశ్రేణుల నెత్తి మీద మేఘాలు కూర్చుని (అలుముకొని) అప్పుడప్పుడు చీకట్లు ముసిరినవి అన్నట్లుగా నీడను ప్రసరింపజేయసాగినవి. బస్సులలో ఉన్న మహిళలు, పిల్లలు ఆ ఘోరారణ్యంలోని స్థబ్ద మౌనానికి భయపడిపోయి మూత్ర విసర్జనానికైనా ఆయా బస్సుల నుండి క్రిందకు దిగేదాన్ని చేయటం లేదు. ఆ చెక్‌పోస్ట్ వద్ద నడుస్తున్న వాగ్వాదంలో అక్కడెక్కడో దేవస్థానంలో తలనీలాలను సమర్పించుకొని బోడిగుండులతో ఉన్న ఒకరిద్దరు తమకు ముందే దొరకబోయే కనెక్షన్ బస్సు తప్పిపోతదని, 'హాసన్' లో రైలుకు టైమ్ అవుతుందని తమ తమ బాధల్ని వెల్లడించుకోసాగారు.

ఫారెస్టర్ మరలా "మీదే ప్రభుత్వం..." అనే పాత డైలాగునే పునరావర్తనం చేయాలనుకొంటుండగా, ఎవడో ఒక ప్రయాణికుడు లారీ క్యాబిన్‌లో కళ్ళకు మాత్రమే మినహాయింపు ఇచ్చి మఫ్లర్‌ను ముఖమంతా కప్పుకొని, "అన్నలూ... రైతన్నలూ... వాడి గుదం మీద గుద్ధి తుపాకిని గుంజుకొని పారద్రోలండి ఇక్కడ్నుంచి! ఎవడ్రా... ఈ తంపులమారి కొడుకును ఇక్కడ ఈ 'జుగారిక్రాస్' లో ఉన్న చెక్‌పోస్ట్‌లో నియమించింది?

అడిగేచోట అడిగి, ఇచ్చినదాన్నే పుచ్చుకొని సంతృప్తి చెందే బదులు వీధులలో, దారులలో వెళ్తున్న వాళ్ళ దగ్గర భిక్ష అడుక్కొన్నట్లుగా ఉంది ఈ నా కొడుకు జీవితం... థూత్" అంటూ క్యాకరించి, కఫాన్ని (ఉమ్మిని) ఊసేందుకని అది ఆ గుంపుమీద పడకుండా ఉండేందుకు అటు ఇటు జాగాన్ని వెతుక్కోసాగాడు.

రైతులకు తమ పరంగా వకాలత్తు వహించుకొని పోట్లాడేందుకు వచ్చిన అతని మాటలలోని ధాటిని చూసి ఆశ్చర్యంతో పాటు కొంచెం భయమూ వాళ్ళలో కలిగింది. గవర్నమెంట్ నౌకరోడైన ఈ ఫారెస్టైర్‌ను నీచంగా తిట్తే, ఫారెస్టైర్ రేగిపోయి కచ్చితంగా ఫైరింగ్ చేస్తాడేమోనని వాళ్ళు భయపడ్డారు.

అయితే అక్కడున్నోళ్ళంతా ఆశ్చర్యపడిపోయేటట్లుగా ఫారెస్టైర్ (ఇక్బాల్) తోక మెల్లగా ముడుచుకుపోసాగింది.

"సరేనయ్యా... సరేలే! బండి మీదకు మేమే దించిన గడ్డినంతా మరలా నింపి పెట్తాము. సరేనా! అందరికీ దండాలయ్యా... దారిన పోయేవాళ్ళకు దారి ఇవ్వండి. పటేలా... మీరు మీ బండిని ఆ వైపుకు మరలించండి. ఇంకెందుకు నా మీద కోపం? అంతా సెటిల్ అయ్యింది కదా! పోయేవాళ్ళను పోనీయండి మంచిగా. దారి ఇవ్వండి. గవర్నమెంట్ శాసనంకు ముఖ్యంగా పబ్లిక్ నుంచి సపోర్ట్ దొరకకపోతే మేము ఏమి చేయగలం?" అంటూ తన మానమర్యాదను నిలుపుకొనే విధంగా తనలో తనే గొణుక్కొంటూ గార్డైన గుర్రప్పతో బండి మీద నుంచి దొర్లించిన ఎండుగడ్డిని మరలా బండి మీదకు లోడ్ చేయమని చెప్పాడు. రైతులు తమ బండ్లను ప్రక్కకు జరుపుకొని దారి వదిలారు. లారీలు, బస్సులు సరసరా సాగిపోయినవి. గడ్డి మేతను నింపుకొన్న రైతుల బండ్లు (ఎద్దుల మెడలలో ఉన్న గజ్జెల దండల ఘల్ ఘల్ చప్పుళ్ళతో) మరలా లైను కట్టి ముందుకు సాగిపోయినవి. 'జుగారిక్రాస్' ఖాళీ అయ్యింది.

"మూడు కాసులకూ విలువ పొందని ఈ బక్కరైతుల్ని నిల్పి, ఇక ముందు ఒక దమ్మిడీని వాళ్ళ నుంచి అడిగేది వద్దుసార్" అని గార్డ్ గురప్ప తన పై అధికారైనా ఫారెస్టైర్‌తో అన్నాడు.

ఇక్బాల్ గురప్పడి మాటలకు ప్రత్యుత్తరం పలకలేదు. ఆ మఫ్లర్‌ను కప్పుకొన్నోడు ఊసిన తక్షణమే ఇక్బాల్ హఠాత్తుగా భయాన్ని చెందిందెందుకంటే, ఆ ముఖం తనకు ఖాయంగా మామూళ్ళను పంపే ఆసామికి చెందినోడిలాగనో లేకపోతే ఏదో ఒక స్మగ్లింగ్ ముఠాకు చెందినోడులాగనో అన్పించింది. ఏ క్షణంలో పరమాత్ముడు ఏ రూపంలో అవతరించి వస్తాడోనని అన్ని వేళలలో అనుమానంతో ఉండేటి భక్తుడిలాగా నెలనెలా వచ్చిపడే మామూళ్ళు (లంచాలు... గించాలు) ఎక్కడ్నుంచి వస్తున్నవి? ఎవర్నుంచి వస్తున్నవి? ఎందుకని? అనేది ఏమీ తెల్వని ఇక్బాల్ లాంటి అనేకులైన గవర్నమెంట్

అధికారులలో లంచం డబ్బును పొందిన సంతోషం జతగానే ఎల్లప్పుడూ సంశయాల గజిబిజిలలోనో మరియు అదృశ్య శక్తి అయిన యాంటి కరెప్షన్ బ్యూరో డిపార్ట్‌మెంట్ భయంలోనో కాలాన్ని నెట్టుకుపోతుండేవారు. కార్యాకారణ సంబంధం లేకున్నా లంచాల డబ్బు వచ్చి జేబులో పడుతుంటే నిరంతరంగా భయంలోని ఛాయకూ (నీడకూ) చిక్కుకు పోతుండేవారు. ఇదేగాకుండా ఎవరో ఎక్కడో ఎందుకో తీసుకొన్న నిర్ణయానికి ఫలితంగా అనేకులు అనేక వేళలలో ఇక్కడ ఈ 'జుగారిక్రాస్' సమీపాన శవాలై పడిఉండేవారు. లేకపోతే అదృశ్యమైయ్యే వాళ్ళు. అందుచేతనే ఇక్బాల్‌లో పంచేంద్రియాల్ని మీరి ఆరో ఇంద్రియం ఒకటి అతని బుర్రలోకి దూరుకొని అతి జాగ్రత్తలో ఉండమనే హెచ్చరికను (డేంజర్ సిగ్నల్స్‌ను) ఇచ్చిందాంట్లో ఆశ్చర్యం ఏమి లేదుకదా!

ఆరోజునుంచి ఇక్బాల్ వేరొక సిస్టం ఏర్పాటు చేసుకొన్నాడు. దారి అంచున పాతిన కట్టె దిమ్మెలలో ఒక సైడున ఒక గ్రానైట్ రాయిని కట్టి తూకంగా చేసాడు. ఆ గ్రానైట్‌కు పెద్ద లావుపాటి తాడు నొకదాన్ని కట్టి, ఆఫీస్ లోపలినుంచే ఆ తాడును బలంగా లాగితే సరి చెక్‌పోస్ట్‌లో అటుఇటుఉన్న దిమ్మెల మీద నిలబెట్టిన బొంగుల మ్రోపు పైకి లేచి వచ్చేపోయే వాహనాలకు దారిని ఇస్తుండేది. వాహనాలు వెళ్ళిపోయిన తర్వాత ఆ బొంగుల మ్రోపుకు కట్టిన తాడును లూజుగా వదిలేే మరలా దారి బంద్ అవుతుండేది. ఇక్బాల్ స్వతహాగా వెళ్ళి వాహనాలను నిల్పి విచారించే ప్రమేయమే తప్పింది ఇందువలన.

ఎంతగానో పిరికోడైన ఇక్బాల్ ఈ కట్టె దిమ్మెల్ని మరియు అడ్డుకోసమని పెట్టిన బొంగుల మ్రోపును పీకేసి దారి మొత్తాన్ని 'ఓపెన్'గా ఉంచేందుకు తయారైయ్యాడు. అయితే ఒక్కొక్కసారి స్ట్రిక్ట్ ఆఫీసరు వస్తుండేవారు. "రూల్స్ ప్రకారం నువ్వు ఇక్కడ గేట్ మూయనది ఎందుకు? అని అనొచ్చు. ఆ తర్వాత డిపార్ట్‌మెంట్‌లోని ఎంతెంతోళ్ళ కాళ్ళు, చేతుల్ని పట్టుకొని ప్రార్థించాలోకదా! 'జుగారిక్రాస్' కు చెందినోడు ఇతను అని తెల్సిందే తరువాయి అందరూ శవానికి చేరుకొన్న రాబందులాగ పీక్కుతింటారు కదా! ఇంతటి ఘోరారణ్యంలో రెండు తూటాలతో అడవిని కాసేందుకు ఎంతగా బుద్ధిఉన్నోడైనా ఇక్కడ పోస్టింగ్‌కు రాగలడా? అది కూడా లంచాన్నే ఇచ్చి!! మూడు కాసుల జీతానికని ఈ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ యాక్ట్ కోసం నా ప్రాణాన్ని పణంగా పెట్టాలా?" అని ఎన్నో సార్లు ఇక్బాల్ ఆలోచించుకొంటుండేవాడు.

* * *

సురేష్ మరియు గౌరి ఒక రోజున ఏభై కేజీల యాలకుల రెండు మూటల్ని మోసుకొని చెక్‌పోస్ట్ సమీపాన ఉన్న ఒక చెట్టు నీడలో ఆ మూటల్ని దించి, బస్ కని ఎదురు చూస్తూ కూర్చున్నపుడు ఫారెస్టర్ తనకొకసారి క్రితంలో వాళ్ళతో పరిచయం

ఉందన్నట్లుగా చిన్నగా నవ్వి తన గొడవలో తను మునిగి పోయినందుకు ఆ ఆరో పంచేంద్రియమే కారణంగా ఉందిలే ఇక్బాల్‌కు.

వెనుకటి రీతిగా ఇక్బాల్ ఉండుంటే, "ఆ మూటలో ఏముంది? ఎక్కడ్నుంచి తెచ్చావు? నువ్వే పండించావా? గ్రామ సేవకుడ్నుంచి సర్టిఫికేట్ ఉందా?" మొదలైన ప్రశ్నల్ని వేసి, చివర్లోనైనా రెండు గుప్పిళ్ళ యాలకుల్ని ఇంటి వాడకంకని గుంజుకోకుండా వదిలేవాడు కాదు!

యాలకుల రేటు ప్రస్తుతం వెర్రి వెర్రిగా పైకే ఎగబాకియుంది. సురేష్ ఇప్పటివరకూ యాలకుల్ని అమ్మకనే ఉంచుకొన్నందుకు సంతోషాన్ని చెందుతూ దేవపురం మండిలో ఏ దుకాణంలో పాటకు పెట్టి అమ్మేది, ఎంత రేటుకు అమ్ముడుపోవచ్చు... అనే వాట్ని కలలు కంటూ బస్ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. సురేష్‌కున్న అన్ని పిచ్చిపనులనూ ఇప్పటిదాకా సహించు కొంటూఉన్న అక్షరాల సహధర్మచారిణియైన విచిత్ర యువతి గౌరి మాత్రం దేన్నీ ఆలోచించటం లేదు. సంవత్సరంలో పదైదుసార్లు పేటకు (టౌనుకు) వెళ్ళేందుకు దొరికే సదవకాశాలలోనే ఆమెకు ఎంతో సంతోషం ఉంటుండేది.

*(సశేషం)*

# పాడుబడిన మేదరళ్ళి (రెండవ భాగం)



మంగళూరు నుంచి బెంగుళూరు వైపుకు వెళ్తుంటే పదహారు మైళ్ళు సాగేలోపు మనకు దూర దిగంతంలోని నీలివర్ణపు రంగుతో పోటీ పడేటట్లుగా, నీలంగా ఉన్న పర్వతశ్రేణులు ఎంతో ఎత్తుతో రంపంపళ్ళ మాదిరిగా అడ్డంపడి నిలిచింది కనబడుతది. సముద్ర తీరం నుంచి మీరు ఏ దారి నుంచైనా ప్రయాణించితే ఈ పర్వతశ్రేణులు మీకు ఎదురుపడుతవి. శిరాడి, ఆగుంబె, చార్మాడి, హులికల్లు, బిసలె, మడికేరి మొదలైన చోట్ల నుంచి ముందుకు సాగిపోతుంటే అడ్డంగా నిలిచిన పర్వతాలలో సన్నటి ఘాట్‌రోడ్‌ను చుట్టి చుట్టి పయనించేది తప్పనిసరిగా ఉంటది. అయితే దుర్భిక్షం (కరువుకు)కు సదా గురౌతుండే బయలుసీమ వైపు నుంచి సముద్ర తీరం వైపుకు వస్తుంటే పశ్చిమ కనుమల సౌందర్యం ఈ రీతిలో నాటకీయంగా ఎదురైయ్యేది లేదు. నిధానంగా ముళ్ళపొదల అడవులు ప్రారంభమై ఆ తర్వాత మద్ది, టేకు, రక్తచందనం, వేప, ఉసిరి, నంది మొదలైన ఆకులు రాల్చే చెట్ల అడవిగా పరివర్తనం అయ్యి, ఆ మీదట పర్వత శ్రేణువులు ఎదురు పడే సమయంకు దట్టమైన, నిత్య హరిత వర్ణపు వృక్షాలతో శోభిల్లుతుండే అడవి అటునుంచి చేరుతుంటే మనకు కనబడుతుండేది.

దేవపురం నుంచి ముందుకు దూసుకుపోయే దారంతా మైళ్ళ మైళ్ళ వరకూ పర్వతాల ఎత్తుపల్లాలలో నిగూఢంగా పరచుకొన్న అడవి లోపలికి దాగుకొని పోయినట్లుగా ఉంటది. ఎవరిలోనైనా ఒక్కసారిగా అనాథులమైయ్యామేమో అనే విచిత్ర పరిసరం అది. దేవపురం నుంచి మూడు మైళ్ళు సాగేలోపున చిట్ట చివరిగాఉన్న వ్యవసాయపు కాఫీ తోట కంచె ముగుస్తది. ఆ తర్వాత జడలులాగ పెనవేసుకొన్నట్లుగా వ్యాపించిన అడవిలో వాహనాలు చీమలు మాదిరిగా వెళ్తూ ముందుకు సాగిపోతుండేవి. ఈ దార్లోని ఎడంవైపున ఉన్న పాతాళలోకం లాగ ఉండేటి లోయలలో ఎప్పుడూ ఎండిపోనటువంటి అనేక జీవ నదులు స్పటిక జలాలుగా, పాల నురగల్ని కక్కుతూ శిలల నుంచి శిలల మీదకు ఎగిసి పడుతుండే దాన్ని మనం చూడొచ్చు. ఎన్నో ఉపనదులు (వాగులు, వంకలు) సమతలంకు దిగకముందే అవన్నీ ఒకదానితో ఇంకొకటిగా కల్సిపోయి 'భోం' అంటూ "దోణినది" లాగ మార్పును చెందుతవి. అయితే ఈ నది పశ్చిమ దిక్కులోని అరేబియా సముద్రం వైపుకు ప్రవహిస్తున్నందున సముద్రంలో కల్సేందుకు ఎంతో దూరం ప్రవహించే అవసరం లేదులే!

ఇంతగా భయాన్ని కలిగించే నిర్జనమైన ఈ రహదారిలోనూ అక్కడక్కడ ఒకొక శిథిలమైన ఇల్లు, నాల్గైదు వక్కల చెట్లూ ఆ పర్వత లోయల మలుపులలో హఠాత్తుగా కన్పించి మరలా మాయమైపోతవి. అటువంటి వాటిలో ఆ అడవి నడుమ పదో పన్నెండోదో అయిన మూలమలుపును దాటిన తక్షణమే రోడ్ ప్రక్కన కనబడే ఐదారు గుడిసెలతో ఉన్న పాడుబడిన ఊరును చూసినోళ్ళకు, జ్ఞాపకాలుగా ఆ ఊరు కొంతకాలం నిల్చిపోయి మెదళ్ళను కొరుకుతవి ప్రశ్నలతో. అక్కడ పడుకొనిఉండే ఒకట్రెండు కంట్రీ కుక్కల్ని మినహాయిస్తే బహుశః అక్కడ మీకు ఇంకొక మానవాకృతి బయటకు కనబడదు.

చుట్టూ భీకరంగా పెరిగిన అడవి మధ్యలో ఒరిగిన సూరులతో, కూలిపోయిన మట్టి గోడలతో ఉన్న ఈ గుడిసెలు రోగంబారినపడిన వృద్ధులు లాగ కనబడుతవి. ఆ గుడిసెల మీద అప్పటికే చెట్ల వేర్లు ప్రాకిపోయి, ఆ గుడిసెల ఆకారాల్నే మర్చిపోయేటట్లుగా చేసినవి. మొత్తానికి ఊరికి ఊరే నేలమట్టమై అక్కడ పెద్ద పెద్ద వృక్షాలు పెరిగి నిల్చినవి. అవకాశం దొరికితే కోటల ప్రాకారాలలోని పెద్దపెద్ద బండరాళ్ళనే తమ వేర్ల నుంచి సంధించి, వాట్ని (ఆ గోడల్ని) పడద్రోసి, బలంగా పెరిగి స్థిరంగా నిల్చే అడవికి, ఎవరో తాత్కాలికంగా వేసుకొన్న గుడిసెలతో కనబడే ఈ పాడుబడ్డ ఊరును నూతనంగా చూసేదేమైనా గొప్పదా?

ఈ పాడుబడ్డ ఊరును ఒకానొక కాలంలో 'మేదర హళ్ళి' కాకపోతే 'మేదరళ్ళిగా' పిలుస్తుండేవారు. అది జీర్ణావస్తకు వెళ్ళగా దానిపేరు అందరి జ్ఞాపకాల నుంచి, నాలుకల నుంచి నశించిపోయి అదొక పాడుబడిన పేరేలేని ఊరుగా అయ్యింది. ఒకట్రెండు గుడిసెల నుంచి అప్పుడప్పుడు వెలువడే పొగనుంచే అక్కడింకా జన సంచారం ఉందనే

దానికి ఋజువులు ఉన్నవి కదా! నాగరికతనుంచి పూర్తిగా కనుమరుగై, ఈ ఘోరారణ్యంలో గడిపేందుకు ఎవరు ఎందుకని రెల్లుగడ్డితో కప్పిన గుడిసెల్ని అక్కడ నిర్మించుకొంది ఒక ఆశ్చర్యంగా ఉంటదిలే! ఈ మేదరళ్ళికీ టిప్పు సుల్తాన్‌కు ఉన్నట్లుగా ఒక పాత చరిత్ర ఉందిలే అని ఎవరైనా అంటుంటే ఆ మాటలు మీద ఎవరికీ నమ్మకం కలగదు.

ఈ ఊరిలో పుట్టిన ఒకామెను, ఆమె భర్తే వ్యభిచారంకు బలిపెట్టినందున ఆమె శాపం తగిలి ఊరు పాడుబడిందని జనం అనుకొంటుండేవాళ్ళు. అయితే ఊరు పాడుబడిపోయేదానికి ఆరంభం అయిన తర్వాత, బీదరికం దవడకు చిక్కి ఆ ఊరిలో ఇటువంటి అనైతిక పనులన్నీ సంభవించియుండొచ్చేమోగాని, శాపంతో మాత్రం ఊరు పాడుబడిపోయిందని చెప్పేది కష్టం. ఊళ్ళు పాడుబడనీ వృద్ధి చెందనీ... ఊరు ఉన్నందున అవ్యవహారాలు ఉంటవనే సామెత ఉంది కదా! పాప భీతితో, దైవభక్తితో ఉండే దేవపురంకు చెందిన జనం తమలో తమకున్న దైవభక్తి శ్రద్ధను అందరికీ ఎంతో గొప్పగా చెప్పేందుకని ఇటువంటి కట్టుకథలను సృష్టించి, ప్రచారాన్ని చేస్తుండేవారు.

మేదరళ్ళి ఆ అడవి మధ్యలో మొలక వేసి చిగురించిన దానికి కారణం ఏమిటంటే, ఆ ఊరు నెలసిన సమీపంలో ఎన్నో మైళ్ళవరకూ పెరిగిన వెదురు వనాలే కారణంగా ఉంది. అక్కడి వెదురు ఎంత ప్రశస్తమైనదంటే పైనుంచి క్రింద వరకూ వాటిని సూక్ష్మంగా (సన్నగా) దారంలాగ చీల్చొచ్చు. సింగాపుర దేశంలోని పేమ్‌బెత్తంలాగ మెరుస్తుండే ఈ వెదురును కావాల్సిన ఏ ఆకారంలోకి వంచినా విరగకనే మహేంద్రుడు (మేదరి) చెప్పినట్లుగా వింటుండేది. మేదరళ్ళిలో అల్లిన వడ్ల గాదెలు, బుట్టలు, చేటలు, గంపలు, పలికెలు... కర్నాటకదాత్యంతం ఎంతగానో పేరు ప్రఖ్యాతుల్ని పొందినవి. అయితే, ఈ ఊరు నిజంగా ప్రవర్ధమానంకు వచ్చింది మాత్రం యూరోపియన్ల కాలంలోనే. కాఫితోటల యజమానులకు కాఫి మొక్కల నారును పెంచేందుకు అవసరమైన చిన్న చిన్న వెదురు బుట్టలు మేదరళ్ళి నుంచే సరఫరా అయ్యేవి. పెద్దపెద్ద (యూరోపియన్) దొరలంతా మేదరళ్ళికి వచ్చి అడ్వాన్స్‌గా డబ్బు ఇచ్చి లక్షలలో కాఫి బుట్టలకు ఆర్డర్‌ను ఇస్తుండేవారు. కాఫి తోటలు విస్తరిస్తూ పోతుంటే మేదరళ్ళిలోని వ్యవహారాలు విస్తరించుకొంటూ పోసాగినవి. స్వాతంత్ర్యం తరువాత బ్రిటీషోళ్ళంతా భారతదేశంనుంచి వెళ్ళిపోయిన మీదటా మేదరళ్ళిలోని వ్యాపార లావాదేవీలు తక్కువేమి కాలేదు. మేదరళ్ళిలోని మేదర్లకందరికీ కాఫీతోటలు ఉండే ప్రాంతాలలో బహువచనంతోనే మర్యాద దొరుకుతుండేది.

అలాగైతే ఎందుకు ఈ ఊరు పాడుబడిపోయింది?

ఎందుకు కోటలు, అగడ్తలు జన్మను పొందుతవి... నాశనం అవుతవి? సూర్యుడే మునగని (అస్తమించని) బ్రిటీష్ సామ్రాజ్యమూ, చక్రాధిపత్యమూ నిధానంగా చరిత్ర పుటలలో కలగలిసిపోలేదా?

తలెత్తి పైకి పోయింది మరలా భూమికి చేరాల్సిందే అనే నియమమో లేకపోతే కార్యాకారణ సంబంధాల క్రియలలోని నడవడికో? అదీ కాకపోతే ప్రతివ్రతా శిరోమణినుంచి తగిలిన శాపమో?

మేదరళ్ళి ఇతిహాసంలోని ఈ రహస్యాన్ని తెల్సుకొనేది సాధ్యమేనా?

* * *

నాగరికతలోకి ప్లాస్టిక్ ప్రవేశించి, బక్కగా పారదర్శకంగా మెరిసే మోహినిగా అయిన దాని విశ్వరూపం మొదట్లో ఎవరికీ గుర్తుకాలేదు. అనేక ఊళ్ళను, ఇళ్ళను, గ్రామీణ చేతివృత్తులవారి వినాశనానికి ఇది కారణమౌతుందని ఎవరూ కలలోనైనా, మనస్సులోనైనా ఊహించనేలేదు. ఖాళీ ప్రదేశాలలోని సందు గొందులలో ఆక్రమణను చేసే పార్థేనియమ్, యుపటోరియమ్ (కాంగ్రెస్ గడ్డి) కలుపు మొక్కలులాగనే ప్లాస్టిక్, పాలియురిథేన్, పాలిఎథిలిన్, పాలిమార్... ఇలాగున నానా రకాలుగా అవతారాల్ని ఎత్తి, మార్కెట్‌లోని అన్ని క్షేత్రాలలోకి ముట్టడ్ని చేసింది.

నిధానంగా కాఫి మొలకల్ని నాటే వెదురు బుట్టలకు బదులుగా ప్లాస్టిక్ సంచులు రాసాగినవి. గాలి, వర్షం, ఎండ... ఇవేటికి లొంగని ఈ బక్క పల్చటి కాగితంలాంటి ప్లాస్టిక్ సంచులు కాఫి తోటల యజమానుల (ప్లాంటర్స్) మనస్సులను లోబరుచు కొనేందుకు కొన్ని సంవత్సరాలే పట్టినవి. మేదరళ్ళిలోని వేలవేల వెదురు బుట్టల్ని ట్రాన్స్‌ఫోర్ట్‌గా చేసేదే ఒక పెద్ద ప్రయాసగా ఉంటుండేది. ఆ బుట్టల్ని ప్లాస్టిక్ సంచుల మాదిరిగా మడిచి, త్రొక్కి రవాణా చేసేది లేదు. వెదురు బుట్టలలో మట్టిని నింపి కాఫి మొలకల్ని నాటేముందు వాటికి చీమలు, చెదలు పట్టకుండా చేసేందుకని మైలుతుత్తంలోని నీటిలో నాన  బెట్టాల్సి ఉంటుండేది. అంతటికన్నా లక్షల సంఖ్యలో ఆ బుట్టలు అవసరమౌతుంటే, మేదరళ్ళిలోని మహిళలు, పిల్లలు అందరూ చేరి బుట్టల్ని అల్లేందుకు కూర్చున్నా సకాలంలో సరైనంతగా అవి దొరికేవికావు. ప్లాస్టిక్ అలాగున కాదు. ఒక చిన్న గోనె సంచిలో వేలకొద్దీ సంచులు పట్టేవి. పల్చటి బట్టలాగ ఉండే ఆ ప్లాస్టిక్ సంచులలో మట్టిని నింపి, పొలంలోని గుంతలలో కూర్చోబెడ్తే వాటికి తుప్పు పట్టేది లేదు. చెదలు ఆ సంచుల దగ్గరకు తిరిగేది లేదు. వానకూ, గాలి జోరుకూ అవి లొంగేది లేదు. అవసరం అనుకొంటే సరైనంతగా సంచులు దొరికేవి. ఎక్కడో దట్టారణ్యంలోని పాతాళాన ఉండే లోయలలో ఉండేటి మేదరళ్ళికి వెళ్ళి “ఇప్పుడు ఎన్ని ఉన్నవో అన్నిట్నీ ఇవ్వండయ్యా” అని దేబిరించే ప్రమేయమే లేదు. పంట ప్రారంభానికి మొదట్లోనే మేదరళ్ళికి జనం వచ్చి బ్రతిమాలుకొంటూనే బుట్టల్ని  ఖరీదించుకొని పోయే అగత్యం తప్పింది ఈ ప్లాస్టిక్ మహిమ వలన. ఆ తర్వాత అడ్వాన్స్ ఇచ్చి సరుకు బుక్ చేసుకొనేది నిల్చిపోయింది. ఆ మీదట ఆ బుట్టల్ని అల్లిన మేదర్లే వాటన్నిట్నీ బస్సులలో, లారీలలో లోడ్ చేసుకొని

పేటకు (పట్టణానికి) తెస్తే మాత్రమే గిరాకి ఉంటుండేది. కాఫీ తోటలను వేసే వాళ్ళలోని పాతతరం వాళ్ళకు, "ఏమైనా కానీ... వెదురుబుట్టల నుంచి పెంచబడిన మొలకలు లాగ... ప్లాస్టిక్ సంచుల నుంచి ఆ మొలకలు అంత దృఢంగా వచ్చేది లేదు. వెదురుబుట్టలలో వేర్లకు గాలి జొరబడినట్లుగా... ఆ ప్లాస్టిక్ సంచులలో గాలి ఆడేది లేదు..." అంటూ దుబారా ఖర్చుతో ఉన్నా, ఆ వెదురు బుట్టల్నే కొంటుండేవారు.

ఆ వేళకు సరిగా ఇంకొక దురదృష్టం మేదరళ్ళికి చుట్టుకొంది.

అరవై సంవత్సరాలకొకసారి వెదురుకు తగులుకొనే క్షామం అప్పుడు ప్రారంభమైంది. వెదురు కూడా వరిపైరు లాగనే కంకుల్ని వేసుకొని పూలతో నిండిపోయి ముసలితనాన్ని పొందుతది. వరికి కంకుల్ని వేయటానికి మూడు నెలలు పట్తే, వెదురుకు మాత్రం అరవై సంవత్సరాలు పట్టుతది. మేదరళ్ళికి చుట్టు ప్రక్కల ఉండే వందల కొద్దీ చదరపు మైళ్ళలోని వెదురు ఏదో అంటురోగాన్ని పొందినట్లుగా మెల్లగా పసుపు వర్ణంలోకి మారసాగింది. మేదరళ్ళిలోని వృద్ధులకందరికీ ఇదేంటనేది బాగానే గుర్తు. వెనకటి కాలంలో ఇంకెక్కడో ఉండే ఈ మేదర్లు, ఇక్కడికి వచ్చి గ్రామాన్ని నిర్మించుకొన్నదానికి ఆ క్షామమే కారణమట. కొంతకాలంలోనే ప్రతియొక్క వెదురులోని తుట్ట తుది శిఖరంలో చెరుకు పైరుకు ఉండే కంకిలాగ పెద్ద పెద్ద కంకులు బయటకు వచ్చినవి. ఆ కంకులునుంచి తయారైన గింజల భారంకు బలమైన వెదురు పొదలన్నీ నేలమట్టంకు చేరుకొని పడిపోయి వినాశపు అంచుకు తలుపినవి. అప్పటికి ఇక వెదురు వనాల ఆయుష్ తీరినట్లే...! ఇక ఆ వెదురు నుంచి రాలిపడే గింజల్నుంచి (అవేమైనా ఎలుకలు తినగా మిగిలిఉంటే) మరలా మొలకల్ని పొంది, (పెరిగి) వృద్ధి చెంది, బుట్టల్ని అల్లేందుకు తయారవ్వాలంటే కొన్ని సంవత్సరాలే పట్టుతవి.

వెదురు అక్కడొకటిగా, ఇక్కడొకటిగా కంకుల్ని వేసేది లేదు. వరిపైరు లాగనే మొత్తం అడవిలోని వెదురంతా కంకుల్ని వేసి ఆ తర్వాత నశించిపోతది (చనిపోతది). వెదురు పొదల మొదలులో నేలనంతా శుభ్రపరిచి పేడతో అలికి రాలిపడే వెదురు ధాన్యాన్నంతా మేదర స్త్రీలు (చేసేందుకు వృత్తిపనిలేక) సేకరించుకొంటుండేవారు. ఒకొక వెదురు పొదచెంత తక్కువలోతక్కువగా అనుకొంటే ఒక క్వింటాల్ వెదురు గింజలు దొరుకుతుండేవి. మేదరళ్ళి చుట్టుప్రక్కలలోని ధాన్యాన్నంతా సేకరించుకొని ఉండుంటే మేదరళ్ళికి ఇకనూ అరవైసంవత్సరాల వరకూ సరిపోయేంతగా ఆ వెదురు ధాన్యం ఉండేదేమో! అయితే, ఆ ఘోరారణ్యం చెంతనున్న ఆ జనానికి సముద్రమంతగా ఉన్న ఆ గింజల్ని ఎంతెంతగా కూడ బెట్టుకొనేందుకు సాధ్యమౌతది? దీనికి తోడు తమ సంపాదనావృత్తికి శాశ్వతమైన కరువు వచ్చిందని, వెదురుగింజలనుంచి మరలా మొలకలు పుట్టి, చిగురించినా తమ వృత్తి మాత్రం ఇంకొక పుష్కర కాలానికైనా చిగురించేది లేదని

ఆ మేదర్ల మనస్సులలో బలంగా నాటుకొంది. నిరుత్తేజకరమైన భవిష్యకాలంతో, నిరుత్సాహులైన ఆ మేదర్లు పూర్వంలాగ సూర్యోదయానికి ముందే లేచి కాలకృత్యాల్ని చేసుకొనేందుకు వాళ్ళలో ఉత్సాహం ఉండటం లేదు. ఇక వెదురు బియ్యాన్ని సంగ్రహించుకొనేందుకు అడవి ప్రాణుల జతగా పైపోటీకి ఎందుకు వెళ్తారు వారు?

వెదురుకు క్షయరోగం రావటంతో మేదరళ్ళి నుంచి వెదురు ఉత్పత్తులు పట్టణానికి వచ్చేది నిల్చిపోయింది. వెదురుబుట్టల మీద మమకారాన్ని ఉంచుకొన్న అరకొరగా ఉండేటి సాంప్రదాయస్తులైన గిరాకిదారులు అనివార్యంగా ఇప్పుడు ప్లాస్టిక్ సంచుల్నే ఆశ్రయించుకోసాగారు. మేదరళ్ళిలోని ముత్తైదువులు ఎంతో ఆకర్షణీయంగా లతలతో కళాకృతులన్నట్లుగా అల్లిన ఆ బుట్టలు, తట్టలు, గంపలు, చేటలు, గాదెలు మార్కెట్ నుంచి అదృశ్యమైపోయినవి.

ఇప్పుడు చుట్టుప్రక్కల ఆయుష్ ముగిసి చచ్చిన పెద్దపెద్ద రాక్షసాకారంలోని వెదురు పొదలే ఎక్కడ చూచినా ఉన్నవి కదా! కొన్ని పొదలు క్షయరోగిలాగ నిధానంగా చస్తే మరికొన్నేమో వానకూ, గాలి జోరుకూ అటు ఇటు వేర్ల సమేతంగా నేలకు ఒరిగి పోయినవి. మేదరళ్ళి పతనం కూడా అంతే వేగంతో సంభవించింది. వాళ్ళు ఉండేటి ఆ దట్టారణ్యంలో ఉదర పోషణకని వేరే ఉద్యోగ అవకాశాలు లేనందున అక్కడున్నోళ్ళందరూ ఏమి చెప్పకనే మేదరళ్ళిని వదిలి చెల్లాచెదురైయ్యారు.

మరలా వెదురు గింజలు చిన్న చిన్న ముళ్ళ పొదళ్ళలో పడి, తలెత్తి పెరిగే లోపే అక్కడ ఆ ఊరిలో ఎవరూ లేరుకదా!

బుట్టల్ని అల్లేందుకు మేదర్లు లేరు! కొనేందుకు గిరాకీదారులు లేరు!

మేదరళ్ళికి పట్టిన గతికి ఏ సంబంధమూ లేకపోయినా ఇప్పుడు అక్కడ ఎన్నో చీకటి వ్యాపారాలకు (స్మగ్లింగ్‌కు) పుట్టిల్లుగా తయారైంది. గంధపు చెట్లను దొంగతనంగా నరికి కేరళకు సాగించటమో, దొంగసారాను కాయటమో, దాల్చిన చెక్కను చెట్లనుంచి అక్రమంగా వలచటమో... ఎవరికీ ఇక్కడ ఇటువంటివే నడుస్తున్నవని చెప్పేందుకు లేదుకదా! ఈ దొంగ పనులలో పది పదహారు మంది మేదర్లు చేరుకొనిఉండొచ్చేమో! అయితే వాళ్ళే ఈ స్మగ్లింగ్‌కు కారణకర్తలు అని చెప్పేందుకు కుదిరేదిలేదు. చీకటి వ్యాపారంకు (స్మగ్లింగ్‌కు) అవసరమయ్యే విస్తృతజాలం (నెట్‌వర్క్)గాని డబ్బుగాని ముందస్తు పెట్టుబడిగా పెట్టేందుకు వాళ్ళ నుంచి సాధ్యమేకాదు.

అయితే సవరాలు, ప్లాస్టిక్ సామాన్లు అమ్మేపనులకు జారిన కొంతమంది మేదర్లు బొంబాయి వరకూ వెళ్ళివస్తూ మాదకవస్తువుల రవాణాలో చిక్కుకుపోయారని కొంతమంది అనుకొంటుండేవారు. ఈ అగమ్యమైన దట్టారణ్యంలోని నడుమ భాగంలో గంజాయి

విత్తనాలను నాటి, గంజాయి ఉత్పాదన చేసి ఇక్కడ్నుంచి దేశ విదేశాలకు దానిని దాటించేవారని ఒక వదంతి ఉంది ఇప్పుడు.

కాకపోతే, ఎవరి పేరును ఉచ్చరిస్తేనే జనమంతా బెదిరి ముడుచుకు పోయే బొంబాయిలోని భయంకరమైన కే.డీ గాళ్ళంతా (K.D,... means Known Depredator... that is One who steals Knowingly other man's wealth) యాలకుల వ్యాపారంకు అనే నెపంతో దేవపురంకు వచ్చి అప్పుడప్పుడు ఠికాణిని (మఖాంను) ఎందుకు పెట్టారు? ఐక్యరాజ్యసమితిలోని మాదకవస్తువుల రవాణా జాలంలోని మ్యాప్‌లో 'జుగారిక్రాస్' కూడా ఎందుకు గుర్తించుకోబడింది? ఈ ప్రశ్నలకు సులభంగా జవాబు అంటూ దొరకదు. జవాబు వెతకేందుకని వెళ్ళినోళ్ళంతా శవాలుగా మారినదాన్ని చూచిన మీదట, జనం కూడా ఇప్పుడు పశ్నల్ని అడిగేది లేదు. జవాబుకని నిరీక్షించేది లేదు!

*(సశేషం)*

# దేవపురంలోని భగ్నమైన ప్రతిమలు (మూడోభాగం)



దేవపురంలోని కంబళ్ళ వ్యాపారైన సిద్ధప్ప ఫోన్‌ను ఆపేక్షించుకొందే ఒక దురంత కథకు ముందు మాటగా అతను చచ్చాడో, ఆత్మహత్య చేసుకొన్నాడో లేకపోతే అదృశ్యమైయ్యాడో... అని చెప్పుకోవచ్చేమో కదా! ఏమిటో ఒక సంఘటన అయ్యిందంటే, దేవపురాన్ని నియంత్రిస్తున్న అదృశ్యశక్తులు, అ శరీర హస్తాలు ఏ రీతిలోనివి అని ఊహించేది సాధ్యమేనా? సాధ్యంకాదు లేండి...! దేవపురాన్ని చూస్తుంటే అదేమి ప్రణాళికాబద్ధంగా కట్టిన ఊరులాగ కనబడదు. కొండమీదున్న నేలలోని అంకుడొంకులకు అనుగుణంగా ఉన్న ఆ ఊరును చూస్తుంటే, నేల లోపలి నుంచి పుట్టిన (పెరిగిన) పుట్ట మాదిరిగా కనబడుతది. ఉద్దేశపూర్వక విన్యాసాలే (ప్లాన్లే) లేని ఆ ఊరును చూసినోళ్ళ మనస్సులలో, భగ్నమైన ప్రతిమలు లాగ, పెద్ద **సాలెగూడు**లాగ నమోదు చేయబడుతుంది.

ఒక్క యాలకుల వ్యాపారం తప్పితే దేవపురంలో మరో వ్యాపారం అనేది లేదుకదా! ఎక్కువ తక్కువగా 'జుగారిక్రాస్' లాగనే వజ్రబంధనంలో చిక్కుకొని గొడ్డుబోయింది ఈ ఊరు. చరిత్రలోని కొన్ని ఆకస్మికాలు లేకున్నట్లయితే ఈ దేవపురానికి మేదరళ్ళికి పట్టిన గతే పట్టియుండేదో ఏమో! దేవపురంకు అదృష్టమో... దురదృష్టమో, బెంగుళూరు నుంచి మంగుళూరుకు వెళ్ళే రైలు మార్గంలో అది ఉన్నందున, మంగళూరుకు ఎస్.టి.డి. కనెక్షన్ ఇచ్చేందుకని దేవపురం వద్ద ఒక ఎస్.టి.డి గోపురం తప్పనిసరై నిర్మించబడింది.

ఇలాగున నూరారు చిల్లర ఆకస్మిక సంఘటనలు ఒకదానికొకటి చేరి దేవపురం దశను మార్చినవి. నిర్దిష్టంగా ఏ దశనుంచి మాత్రం అని మనం నిర్ణయించి చెప్పేందుకు కుదిరేది కష్టమేలే. శుక్రదశో, శనిదశో! అదంతట్నీ ఎల్లప్పుడూ చెప్పేటోళ్ళకు ఎలాగున తాము చూచామో అదే విధంగా చెపుతారు ఆ దశను గురించి .

ఫోన్ రాక మునుపు అంతా తేలికగానే సాగిపోతున్న ఆ ఊరిలో, ఇప్పుడు ఫోన్ ఒక రోజైనా 'డెడ్' అయితే, ఆకాశమే తలమీద పడుతదనే గొడవతో అస్తవ్యస్తమైపోయేవాళ్ళు. రాత్రైతే యాలకుల వ్యాపారులంతా హైద్రాబాద్, లక్నో, కాన్పూర్, ముంబై, ఢిల్లీ... మొదలైన చోట్లకు ఫోన్లు చేసి యాలకుల మార్కెట్‌లోని యోగక్షేమాల్ని అడుగుతుండేవారు. ఫోన్ ఈ దేవపురంకు వచ్చిన మీదట యాలకుల మండీ లోని వ్యాపారుల దశ కూడా కొద్దిగా బాగుపడింది అనేది నిజమే. అయితే యాలకులకు ఒక శాపం ఉన్నదట. దాన్ని పండించినోడుగాని, ఆ పంటను కొన్నోడుగాని, మారుబేరానికని దాచుకొన్నోడుగాని... ఎన్నడైనా బాగుపడింది లేదు అనేది ఆ శాపమట! దానికి ఋజువుగా దేవపురంలోని యాలకులకు ప్రముఖ మర్చెంట్ అయిన మార్వాడి జైన్ "యాలకుల వ్యాపారం చేసి బాగుపడినోడ్నెక్కడైనా చూపితే, నేను నా కులాన్నే వదిలేసుకొంటాను" అని అందరెదురు అప్పుడప్పుడు చాలెంజ్ చేస్తూ అంటుండేవాడు. ఏదో అతని తండ్రి వెనకటి కాలంలో ఒక బంగారు నగల తాకట్టు దుకాణం పెట్టుకొని పాపిడిసరం, తాళిబొట్టు, కంఠాహారం, వడ్డాణం... మొదలైనవాట్ని తాకట్టుతో సొంతం చేసుకొన్నందున ఇప్పటికీ అతను ఆ వ్యాపారాన్ని సైడ్ బిజినెస్‌గా నడుపుకొంటూ వస్తున్నాడట. "ఆ తాకట్టు బిజినెస్సే లేకుండా ఉన్నట్లైతే, నాలుగు సంవత్సరాల క్రితం యాలకుల వ్యాపారంలో అనుభవించిన నష్టానికి... నా భార్యాబిడ్డలు బికారులై వీధిలో పడేవారు" అని ఇప్పుడు కూడా జైన్ అంటుండేవాడు. ఇంతగా అనాహుతాలు, అవాంతరాలు కనబడినా (ఎదురైనా) యాలకుల కమిషన్ అంగడి పెట్టినోడెవడూ ఆ బిజినెస్‌ను మానుకొన్నదాన్ని ఎవరూ చూడలేదు కదా! అదే రైతులందరిలో ఆశ్చర్యాల్ని పుట్టిస్తది.

యాలకుల లావాదేవిలో ఉండేటి జుగారి అంశమే (Confused status) దేవపురంలోని యాలకుల వ్యాపారంను నిత్యనూతనంగా ఉంచేందుకు ఒక కారణంగా మనకు కనబడవచ్చు. ఎందుకంటే నాలుగు సంవత్సరాల క్రితం యాలకుల ధర ఆకాశానికి ముట్టి కిలో ఎనిమిది వందలవరకూ రాగా ఎంతో ఆశతో క్వింటాళ్ళు క్వింటాళ్ళ యాలకుల్ని స్టాక్‌గా పెట్టుకొన్న ఆ మార్వాడీలందరూ పదిహేను రోజులలోనే మరలా యాలకుల వెల కిలోకు 120 రూపాయలకు క్రుంగినప్పుడు, తలెత్తుకోలేనంతగా పాపర్ల (దివాళుల) గా మారి దేవపురాన్ని వదిలి పారిపోయినోళ్ళు; పోగొట్టుకొన్న సొమ్మును మరలా సంపాదించుకోవాలంటే యాలకులు తప్పితే వేరే గతేలేదని సామూహికంగా తీర్మానం

చేసుకొని మరలా తిరిగొచ్చి దేవపురానికి శరణాగతులైయ్యారు. ఒకసారి యాలకులలో చేతిని నిలిపినోడు... పిశాచి కబంధ బాహువులలోకి చిక్కుకొన్నట్లుగా ఉంటది! పోగొట్టుకొన్న డబ్బు మరలా వస్తదని, ఉన్న డబ్బు రెట్టింపుగా అవుతదని, ఎవరికో అదెంతగానో లాభాలు వచ్చినవని... ఇలాగున నూరారు తరహాలగా ఆశల్ని రేపించి, తనకు వశం అయినోడి జుట్టును పట్టుకొని ఆ యాలకుల వ్యాపారం తైతెక్కలాడుతది వాళ్ళమీద.

ఈ జుగారి పిత్థం (పైత్యం) నెత్తికి అంటుకొని, ఇప్పుడు నానారకాల జుగారిగాళ్ళు, రకరకాల జుగారి మార్గాలు ఆ దేవపురంకు పట్టుకొన్నవి. ఎందుకంటే ఫోన్ డెడ్ అయితే ఆ ఊరిలో రేగిపోయేవాళ్ళు ఒక్క యాలకుల మర్చెంట్స్ మాత్రమే కాదు... ! గురుతు, పరిచయంలేని ఎన్నో రకాల మనుషులు టెలిఫోన్ ఎక్స్‌చేంజ్‌కు వెళ్ళి కోపంతో ఊగిపోతుండేదాన్ని మనం చూడొచ్చు. ఓసి, మట్కా, న్యూయార్క్ కాటన్, బంపర్‌లాటరి వాళ్ళు... ఇలాగున నానా మాదిరిలో ఉండే జనం అక్కడ, ఆ దేవపురానికి రావాల్సిన నంబరో, దొరకాల్సిన సిగ్నలో దొరకకపోతే చెట్టుకల్లును తాగిన కోతులులాగ పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తుండేవారు. ఎక్కడో ఎవడో ఒక బాస్‌గాడు కూర్చొని తమ నుదుటిరాతను నియంత్రించే విధానంలో ఇక్కడుండేవాళ్ళకు అపారమైన శ్రద్ధ ఉంటుండేది. రాజకీయాలోళ్ళలో కూడా ఈ రీతిలో విచిత్ర ప్రవర్తనలు కనబడేవి. మండల పంచాయితిలోని వాళ్ళు, జిల్లాపరిషత్ వాళ్ళు, ఎం.ఎల్.ఎ.లు... ఇలాగున ఎవర్నైనా పరిశీలించండి. ఎక్కడో ఢిల్లీలో ఉండేవాడి ముఖాన్ని ప్రత్యక్షంగా చూడకనేఉన్నా, ఆ పరిశీలకుడి పేరును సరిగా వెనకటి కాలంలో వినకకపోయినా, ఎవడో హైకమాండ్ బాస్ నుంచి వచ్చిన సీల్డ్ లెటర్‌లోని ఆజ్ఞ (పేరు) రాలేదు... ఎందుకని అయ్యో అంటూ ఎదురు చూస్తుండేవారు. ఢిల్లీకి ఫోన్‌కాల్‌ను బుక్‌చేసుకొని శిలగా మారిన (గౌతమ ఋషి పత్నైన) అహల్య తరహాగా, తమకు తామే విధించుకొన్న గృహబంధనంలో తమ ఆయుష్ మొత్తాన్ని కరిగించు కొంటుండేవారు మా ప్రాంతంలోని నాయక మహోదయులు.

రోజులు గడిచిపోయినట్లుగానే దేవపురంలోని వైకుంతపాళి ఆటను (పాచికలను) ఆడించేవాడు దూరదూరంగా పరోక్షమైపోయాడు. సకలేశపురం (హసన్‌జిల్లాలో తాలూకు పట్టణం)లో ఎంత; బోదినాయకన ఊరులో ఎంత (జయలలిత ప్రాతినిధ్యం వహించే ఎం.ఎల్.ఎ. క్షేత్రం) , మడికేరి (కూర్గు)లో ఎంత అనే గుసగుస ధ్వనుల మాటలతో రేటు తెల్సుకొని, ఆ రోజున తమకు లభించబోయే లాభంను లెక్కలలో వేసుకొంటూ ఉంటుండే దేవపురం దళారులకు ఢిల్లీనుంచి, న్యూయార్క్ నుంచి, లండన్‌నుంచి, చంద్రమండలంనుంచి, వరల్డ్‌లోని అగాధమైన శూన్యంనుంచి అప్పుడప్పుడు శాటిలైట్ కనెక్షన్లు చిక్కి ఏవేవో బిజినెస్ ఆజ్ఞలు వస్తుంటే, ఒక్కొక్కసారి హఠాత్తుగా భయాన్ని

చెందుతుండేవాళ్ళు. తామెవరు? ఎందుకు ఈ రీతిలో పరిస్థితులు ఎదురౌతున్నవి? తాము పోతున్న దారికి అంతం ఎక్కడ? గౌతమబుద్ధుడి రీతిలో ఒకే ఒక క్షణం చింతాక్రాంతులుగా అవుతుండేవారు! అయితే వాళ్ళెవరిలోనూ తమతమ మనస్సులలో ఒక క్షణమైనా తెలివి మెరిసి (తెల్సి), తమతమ కలవరంకు (తల్లడిల్లేదానికి) సమాధానాన్ని వెతుక్కొనే గుండె నిబ్బరం లేదు కదా! చావును గాని లేకపోతే చావులాంటి కఠోరమైన సత్యాన్నిగాని ధిటవుతో చూసేది వాళ్ళలో లేక ప్రాణాల మీద ఆశను సంపూర్ణగా వదిలేసుకోవాలో ఏమో... మరేంటో కదా!

అలాగైతే ఎక్కడెక్కడ్నుంచో దారి తప్పినట్లుగా ఎస్.టి.డి.ల గుసగుసల నుంచి, నిరాశా పలుకులనుంచి... నానారూపాలనుంచి వచ్చే ఈ సందేశాలలోని అర్థాలు ఏమిటబ్బా?

ఈ దేవపురంలోని జుగారీలను (Speculetors) మీరిన మరెంతటో సూపర్ జుగారీగాళ్ళు, కేవలం ట్యాక్స్‌ను తప్పించుకొనేదానికన్నా మరేంటో స్మగ్లింగ్ వ్యవహారాల్ని ఇక్కడ నడిపిస్తుండొచ్చా?

* * *

సిద్దప్ప దేవపురంకు చెందినోడైతే కాదులే! అదేగాకుండా దేవపురం దొంగవ్యాపారంకు తీర్థక్షేత్రం అని భావించి అక్కడికి చేరుకొన్నోడు కాదులే! ప్రతిసారి వానాకాలం ఆరంభమైతే, మొదలే లోడులోడులతో కంబళ్ళను చిత్రదుర్గనుంచి తెచ్చి దేవపురంకు చుట్టుప్రక్కల ఉండే కాఫితోటల యజమానులకు సప్లై చేస్తుండేవాడు. వానాకాలంలో తలమీద గొంగళి లేకుంటే కూలోళ్ళకు తోటలలో పనులను చేసేది సాధ్యంకాదు. వానలో నానిపోయి, చలితో గడగడా వణికిపోయే కూలిజనానికి నాలుగురోజులలోనే కాళ్ళు, చేతులు ముణగదీసుకుపోయి మరణించటమూ జరుగుతుండేది. దేవపురంలో వానాకాలంలో ఇరవైనాలుగు గంటలూ మంచుముసుగే కప్పుకోబడిపోతున్నందున జనం గొంగళ్ళను కప్పుకొని దెయ్యాలన్నట్లుగా దారులలో తిరుగుతుండేదాన్ని మనం చూడొచ్చు.

సిద్దప్ప వానలు ప్రారంభంగాక మునుపే దేవపురంలో టెంపరరీగా ఒక దుకాణాన్ని తెరిచి వ్యాపారం చేస్తున్నోడల్లా, బిజినెస్ కొద్దిగా కుదురుకొన్నమీదట సీజన్ దుకాణాన్నే పర్మనెంట్ దుకాణంగా మార్చుకొని దేవపురంకు శాశ్వత నివాసుడిగా మారాడు. దుకాణంకు అటాచ్ అయిన వెనుకభాగంలో ఉండే రెండు రూమ్‌లను తనకనే తీసుకొని చిత్రదుర్గనుంచి సంసారం తెచ్చుకొని వ్యవహారంను నడిపించుకోసాగాడు. వానాకాలం గడిచిపోతే (కంబళ్ళ వాడుక తగ్గిపోతుంటే) కాఫితోటలలోని ఫలాలు పలవంతమౌతుండేవి. అప్పుడు బయలుసీమ (డ్రైల్యాండ్ బెల్ట్) నుంచి సిద్దప్ప బంజారా తాండాలలోని జనాన్ని

పట్టుకొచ్చి కూలిపనులకని తోటల యజమానులకు కమిషన్ మీద సప్లై చేస్తుండేవాడు. వాస్తవంలో సిద్దప్ప బిజినెస్‌కు ఫోన్ అనవసరం అనే చెప్పవచ్చు. అయితే ఫోన్‌ను పెట్టుకొని వ్యవహారాల్ని చేయటం మొదలుపెట్టగా కంబళ్ళు, లేబర్ల సప్లై జతగా మరి ఇంకేమో దందాలకు ఇతను నిమగ్నమైంది ఎవరికి గుర్తు?

అతని ఇంటివైపుకు వేసిన ఫోన్ తీగలున్న స్తంభానికి చిత్తకార్తెలో ఎదకు వచ్చిన బర్రె తిక్కతిక్కగా తన మర్మాంగాన్ని ఆ స్తంభానికి రుద్దుకొన్నందున ఆ స్తంభం కదిలి, దాని మీదున్న తీగలన్నీ అల్లాడి ఒకదానికొకటి అంటుకొని ఎవరికో పోవాల్సిన ఫోన్‌కాల్ (ట్రింగ్ ట్రింగ్) శబ్దాలు సిద్దప్పకు వచ్చినవి. సిద్దప్ప ఫోన్ కాల్ వింటుండగానే, అలాగునే నోరెళ్ళబెట్టాడట! ఫోన్‌ను క్రిందకు పెట్టేస్తూనే ముఖాన్ని ముడుచుకొని గడగడా వణుకుతూ (ఆ బెదురుగొడ్డు) తన భార్యతోనైనా ఏమి చెప్పకనే “అయ్యయ్యో… నేను ఫోన్‌ను ఎందుకు పెట్టించుకొన్నాను? నేనెందుకు ఆ పాడు ట్రింగ్‌ట్రింగ్ శబ్దానికి ఫోన్ ఎత్తాను?” అంటూ తల బాదుకొంటూ ఆ రాత్రంతా విలపిస్తూ, సూర్యోదయానికి మునుపే ఇంటిని (దేవపురాన్ని) వదిలివెళ్ళినోడ్ని ఆ తర్వాత ఎవరూ చూడనేలేదు కదా!

దేవపురంలోని (బహుపాలు) జనంలో ధర్మశ్రద్ధను కలిగినోళ్ళు ఎక్కువ సంఖ్యగా ఉండేవారు. కనబడని దైవం మీద నమ్మకాని వృద్ధి చేసుకొంటూ (వాళ్ళు) ఆధ్యాత్మిక వాదులుగా మారారు. తిరుపతి, ధర్మస్థళం… ఇప్పుడిప్పుడు శబరిమలై అయ్యప్పస్వామి మొదలైన చోట్లకు వెళ్ళి శక్త్యానుసారం మ్రొక్కుల్ని తీర్చుకొని వస్తుండేవారు. డబ్బును సంపాదించే కోరికల్ని కలిగియున్నా, తమ గుప్తగామిని అయిన ఆశకు, దేవుడికి నడుమ ఏ విరోధమూ లేనిదాన్ని వాళ్ళు గమనించలేదు. అందుకే మట్కా, ఓసి, లాటరి, సట్టా బిజినెస్‌లు తమ ఊర్లో పాదార్పణం చేసినప్పుడు, అవన్నీ తమ ధార్మిక జీవనంలోని విస్తరణలుగానే చూసారు. ఎక్కడినుంచో వచ్చే నంబరు మూలకంగా ఇక్కడ నడిచే బట్వాడా, ఏదో టికెట్‌కు రాలిపడే డబ్బు, వాళ్ళ గుడ్డి నమ్మకాల్ని ఇంకా దృఢంగా చేస్తూ సాగింది. కాసుకు కాసును జమచేస్తూ పోతున్నట్లే, వాళ్ళ ఆధ్యాత్మిక శ్రద్ధ కూడా అలాగునే వృద్ధి చెందుతూ పోవసాగింది.

దేవపురంలో అర్థంగాని క్రియాపరంపరలు నడిచి, సిద్దప్ప అంతర్ధానమైనా, వాళ్ళకు ఒక క్షణం దుఃఖాన్ని కల్గించింది నిజమే అయినా, తమ నుదుటిరాతను కానరాని ఆ దేవుడికి అర్పించినందున ఎవరిదో ఈ లీల? ఎవరిదైఉండొచ్చు? మంజునాథుడిదో, అయ్యప్పదో, తిరుమల వెంకట రమణుడిదో? అని భావించుకోసాగారు.

“ఔనండి… ఆ పిరికోడైన సిద్దప్ప ఒకే ఒక తప్పుడు ఫోన్‌కాల్‌ను విని, కనబడకుండా పారిపోయాడు కదా!”

“ఫోన్‌కాల్ అవతలివైపున ఎవర్నుంచి వచ్చి ఉండొచ్చు?”

"అంతటి యమదూతలు మన ఊర్లో ఎవరైఉన్నారు?"

"ఫోన్ అంటే ఆ వైపున మన ఊరోడే ఉండాలని ఏముంది? కనెక్షన్ దొరికితే బెంగుళూరో, మద్రాసో, బొంబాయో,కైలాసమో, వైకుంఠమో! కాల్ ఎక్కడ్నుంచైనా రావొచ్చుకదా...!

"ఏమి మాట్లాడుతున్నావు నువ్వు? సిద్దప్పకు బెదిరింపులను చేసినోళ్ళు ఇంతంతోళ్ళనేది చెప్పేది లేదంటున్నావు కదా!"

"ఏమిటయ్యా... ఈ వైర్ల జాలానికి అదేతుది? ఇదే తుది అనేది ఒకటుంటదా? అది విశ్వజాలం కదయ్యా..."!

ఈ విధంగా జనం నాల్గురోజులు వటవటగా మాట్లాడుకొన్నారు. ఆ తర్వాత సిద్దప్ప భార్యకు జీవితపర్యంతం కూర్చొని తినేంతగా ఎవరో ధనాన్ని ఇచ్చారనే గుసగుసలు పుట్టి అవి నిజమో అబద్ధమో అనేది తెల్సుకొనేందుకు పోకుండానే, ఆ డబ్బు మాటనే ఎత్తకుండా, ఎంతో ఎచ్చరికను పెట్టుకొంటూ, నోళ్ళకు తాళాల్ని వేసుకొని గప్‌చిఫ్ అయ్యారు. సకల చరాచర వస్తువులలో ఉండేటి ఆ సర్వాంతర్యామియైన , సకల సంపన్నుడైన, ఎంతగానో శక్తిశాలైన ఆ బాస్‌కు తమతమ ఆక్షేపణా మాటలు గుర్తైతే... వాయమ్మో...!

వీళ్ళందరి మాటలలోని అంతిమవ్యక్తి, అంతిమశక్తి, లేకపోతే అమూర్తమూర్తి ఎవరైయుండొచ్చు?

ఎవరైనా కానీయండి! అందరి దేముడూ ఒకడే కదా! సాయెబ్బులో, బ్రాహ్మణులో, లింగాయితులో, ఒక్కళిగులో, దొంగలో, ఖదీములో అందరి బాస్ చివరికి ఒక్కడే కదా! అన్ని ధర్మాలు చేరేది చివరిలో ఒకే బాస్ దగ్గరకు కదా! హత్య, దానం, ధర్మం ఇలాంటి కార్యాలకు ఎవడైతే మిగిలినోళ్ళెవరికీ సమజాయిషి ఇవ్వకనే తన పనిని తాను చేసుకొంటూ పోతుంటాడో అతడే బాస్! అతని ప్రీత్యర్థంకని కొంతమంది పొర్లుదండాల సేవ, కొంతమంది భజనలసేవ, కొంతమంది మూగజీవాల రక్తబలిసేవ... ఇలాగున నూరారు రకాల నైవేద్యంను ఆ బాస్‌కు పెట్టొచ్చు. అవన్నీ వాళ్ళ వాళ్ళ నమ్మకాలలోని నిష్ఠ మాత్రమే! నమ్మకం బాస్ కన్నా గొప్పది. ఎందుకంటే నమ్మకమే బాస్‌ను సృష్టించుతది, రూపొందించుతది కదా....!

*(సశేషం)*

# మాట్లాడని పిల్ల (నాల్గవ భాగం)



మేదరళ్ళిలోని ద్యావమ్మ మూగది. అందువలన ఆమె భావాభినయమంతా కేవలం చేతి సంజ్ఞలకే పరిమితం. మొత్తంగా మేదరళ్ళిలోని అవసానంను, మేదర్లంతా దిక్కులు తప్పి తలోదిక్కుకు చెల్లాచెదురైనదాన్ని చూసిన ఆమెనుంచి శూన్యమౌనాన్నే తప్పితే మరింకేమిట్ని నిరీక్షించేది సాధ్యపడుతది? పాడుబడిన మేదరళ్ళిలో ఒకట్రెండు గుడిసెల నుంచి ఇకనూ పొగలు వస్తున్నదానికి ఆ ద్యావమ్మే స్ఫూర్తి అని చెప్పొచ్చు. అక్కడింకా ఒకరిద్దరు వయోవృద్ధులు దిక్కులేనోళ్ళుగా తిరుగుతున్నా, ఆ ద్యావమ్మ అక్కడ్నుంచి వెళ్ళిపోతే బహుశః ఆ వృద్ధులు మేదరళ్ళినుంచి వెళ్ళిపోతారేమో! వెదురుకు క్షామం తగిలిన మీదట ద్యావమ్మ మొగుడు పొట్టకూటికని అదీ ఇదీ చేసి, ఏవీ సరైనంతగా తిండి పెట్టనందున చివరికి తేలికగా డబ్బు సంపాదించే క్షిప్రమార్గాన్ని వెతుకుతూ, అడవిలోపల గంధం చెట్లను నరికి కేరళకు రవాణాను చేసేవాళ్ళతో జతగట్టి ఆ మేదరళ్ళిని వదిలేసాడు. ఆ తర్వాత అతడి జాడే ఎవరికీ తెల్వలేదు. చూసిచూసి చివరికి అతను చనిపోయిఉండొచ్చని తీర్మానించుకొన్న ద్యావమ్మ తన పొట్టకూటికని తనే ఏదో ఏర్పాటును చేసుకోసాగింది. మేదరళ్ళిలోని మగోళ్ళు హఠాత్తుగా హత్యకు గురౌటమో, లేకపోతే అదృశ్యమౌటమో ఆమెకు కొత్తగా ఏమి అన్పించలేదుకదా!

ఆ మేదరళ్ళిలోని పురుషులు, మహిళలు పెంచిన బాలికలుంటే (రజస్వరాలైనోళ్ళు ఉంటే) వాళ్ళతో కల్సి రాత్రికి రాత్రే పలాయనం చేసేది, ఏ ఆడదైనా (గంధర్వస్త్రీలాగే) ఒంటరిగా కనబడిన మగోడ్ని కట్టుకొని, వేరే ఊళ్ళకో పట్టణాలకో చేరుకొంటుండేవారు. కొంతమంది దేవపురంకు సమీపాన ఉండే 'సంతమాళ' దగ్గర పోడు వ్యవసాయాన్ని చేయసాగారు. ద్యావమ్మతో "ఈ అడవిలో ఉండి ఏమి చేస్తావు. ఇక్కడే చస్తావా? నాతో వస్తావా?" అని అడిగి, మారు మనువు చేసుకొనే మగోళ్ళెవరూ లేరు అక్కడ. "ఈ పాడుబడ్డ ఊర్లో పిశాచంలాగ బతికే బదులు మాతో పట్టణంకు రా... బీదోళ్ళందరికీ గవర్నమెంటోళ్ళు సైట్‌ను, రేషన్‌కార్డును ఇస్తారట" అంటూ కొంతమంది హితైషులైన మహిళలు చెప్పిచూచారు ఆమెకు. మూగదైన ద్యావమ్మ కళ్ళనుంచి రెండు బిందువులు రాలటం తప్పితే మరేమి బదులు రాలేదు.

ఆమెలో ఎక్కడికి పోయేందుకు మనస్సు ఒప్పలేదు.

కార్లు, బస్‌లు తిరుగుతుంటూనే మాత్రం ఎక్కడెక్కడికో వలసగా వెళ్ళిన జనం, మున్ముందు ఎప్పుడైన మరలా వచ్చి "చచ్చావో... బతికి ఉన్నావో" అని తనను అడిగేది అబద్ధమేనని ఆమెకు గుర్తేలే. పాడుబడిపోయి కొనఊపిర్ని పీల్చుతున్న మేదరళ్ళిలో ఉన్నటువంటి నెమ్మదితనం ఆ వలసలకు వెళ్ళిన పట్టణాలలో ఉండదనేది ఆమెకు గుర్తే.

ఆమె మేదరళ్ళిలోనే ఉండిపోయినందుకు ఆమెకు ఆ ఊరిమీద వ్యామోహమేమి కారణం కాదు. ఒకవేళ ఆమె మొగుడు ఒకరోజుగాకపోయినా మరొక రోజైనా రాగలడు అనే కోరికా కాదు! వేరేచోట బతికే అవకాశాల కొరతా కాదు. ఆమె అక్కడే ఉండిపోవటానికి కేవలం మానవీయమైన గాంభీర్యం నుంచి, జీవితంలోని దురంతమైన రౌద్రతకు భయాన్ని చెందకనే చూసే గుండె నిబ్బరంతో ఆత్మగౌరవంతో మాత్రమే కదా! ఆమె గుణాన్ని అర్థం చేసుకొనేది అక్కడున్నోళ్ళలో ఎవరికీ సాధ్యం కాదులే?

ద్యావమ్మ ఇప్పుడు కూడా బుట్టల్ని అల్లుతుంది. అల్లిన బుట్టల్ని దారి అంచున ఒక దానిమీద మరొకటిగా పేర్చి దార్లో వస్తూపోతుండే ప్రయాణికులకు అమ్ముతుండేది. ద్యావమ్మ వెదురును సన్నగా చీల్చి రెండు ఈనెలతో అల్లుతున్న బుట్టలు నిజానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుండేవి. నీళ్ళను కూడా ఆ బుట్టలలో నింపుకొని పట్టుకుపోవచ్చు అనేంతగా బిగువుతో ఉండే ఆ బుట్టల్ని కొన్నోళ్ళంతా ప్రశంశిస్తుండేవారు. ఆమె బుట్టల్ని, చేటల్ని కొనేందుకు దార్లో వెళ్తుండే టూరిస్ట్‌బస్‌లు కూడా అనేక వేళలలో అక్కడ నిల్చి, సాగిపోతుండేవి. అమ్ముడుబోకుండా ఉన్న మిగిలిన వాట్ని దేవపురంలోని సంతకు మోసుకొని వెళ్ళి అమ్ముతుండేది.

ద్యావమ్మ మొగుడు ఆమెను వదిలివెళ్ళినప్పుడు ఆమెకొక చిన్న పాప ఉంది. ఇంకా సరిగా నడిచేదిరాని ఆ పసిపాపను ఎలాగోలా శ్రమపడి ఇంతవరకూ సాకింది. దురదృష్టం ఏమిటంటే ఆ పాపకూ మాటలు రాలేదు. ద్యావమ్మ మూగదైనందున ఆ పాపకు ఒక పేరు పెట్టి పిలిచేది కుదరక ఆ పాప పేరేలేని బాలికగా పెరగాల్సి వచ్చింది. ఎవరితోనూ మాటలులేక, మాట్లాడే సామూహిక సంఘజీవన అగత్యమే లేనందున ఆ పాప కూడా మూగదాని లాగనే పెరిగింది. తల్లికి మాటలే లేనందున, ఇది కూడా (పాప కూడా) తల్లి లాగనే మూగదని అక్కడున్న ఆ నలుగురు అనుకొనేవాళ్ళు.

కొన్నిరోజుల క్రితం దేవపురంలో ఉండే దూరపు బంధువు ఇంటికి ద్యావమ్మతో కల్సివెళ్ళి వచ్చిన తరువాత ఆ బాలిక అప్పటికప్పుడే మాట్లాడసాగింది. ద్యావమ్మకు ఏదో మహిమను చూచినంతగా సంబరం కలిగింది. బంధువుల ఇంట్లోని పిల్లలతో కల్సి ఆటల్ని ఆడుతూ ఆడుతూ అందరూ చకితులైపోయేటట్లుగా ఆ పాప అప్పటికప్పుడే మాట్లాడసాగితే, ఆ సంభ్రమంలో ద్యావమ్మ తనకూ, తన చిట్టితల్లికీ ఆ బంధువు ఇంటినుంచి తిరిగి వస్తున్నప్పుడు, తన దగ్గరున్న డబ్బునంతా బట్టలకు, ఆటసామానులకు ఖర్చుచేసింది. ఆశ్చర్యం ఏమిటంటే ఆ బాలిక మాటల్ని మాట్లాడేది ప్రారంభించింది నిధానంతోనే నేర్చలేదు. అంతట్ని చక్కగా చదివినట్లుగా (శ్లోకాల్ని ఉచ్ఛరిస్తున్నట్లుగా) చటపటగా మాట్లాడుతుంది.

ద్యావమ్మ గుడిసె ప్రక్కన ఉండే మరో గుడిసెలోని వయోవృద్ధుడైన 'కొరగప్ప'కు ఆ బాలిక మొదటిసారిగా మాట్లాడేదాన్ని వింటుండగా కన్నీళ్ళు జలజలా కారి దిగ్భ్రాంతుడై "అయ్యో నా చిట్టి తల్లి! ఎందుకమ్మా ఇప్పటివరకూ శాపగ్రస్త మూగప్రాణిలాగ మాట్లాడకుండా ఉన్నావు? అదెవతది దుష్టశక్తి... నీ నాలుకకు అడ్డుపడింది? నీ తల్లికి మాట్లాడేది రాదు. అయితే, నేనైనా ఉన్నాను కదా... నీ కష్టసుఖాల్ని వినేందుకు!" అంటూ గళగళా ఏడ్చాడు. అయితే ఆ పాపకు ఎందుకో ఇన్ని రోజులుగా అనుభవించిన కష్టసుఖాల అనుభవమే ఉన్నట్లుగా కనబడలేదు. ఆ పాప ఇన్ని సంవత్సరాల మౌనానికి ప్రతీకారం తీర్చుకొన్నదానిలాగ వాగుడుకాయలాగ మాట్లాడుతుంది.

ఆ పిల్లకు మాటలు వచ్చినట్లుగానే, ఆ పలుకులకు జతగా కొత్త తీట ఒకటి అంటుకొంది. ఆ బాలికకు ప్రక్కనుండే గుడిసెకు చెందిన చిన్నపిల్లలిద్దరు ఉదయానే మేల్కొని పొన్నాగపూలను ఏరుకొని, వాట్ని మాలలుగా కట్టి దారి అంచున సాగిపోతుండే వాహనాలలోని జనంకు అమ్మేవారు. వాహనాలకు పూలమాలల్ని ఎత్తి చూపించుతూ, వాట్ని అమ్మి మూడు కాసులో ఆరు కాసులో సంపాదిస్తుంటే, ద్యావమ్మ కూతురు వాళ్ళతో నిల్చొని,ఆ బేరసారాల్ని చూసిన మీదట... ఆ పిల్లలో కూడా తనూ వాట్ని అమ్మాలనే కోరిక బలంగా నాటింది మనస్సుకు. మిగిలినదంతా మరిచినా, ఇదొకటి మాత్రం అన్నిట్నీ

మరిపించి నిలిచింది ఆ పాపలో. మేదరళ్ళి చుట్టుప్రక్కల రాసులు రాసులుగా రాలిపడే ఆ పొన్నాగ పూలన్నిట్నీ పోగుచేసుకొని, మాలలుగా కట్టించుకొని అమ్మేదాన్ని చేయాలనేది ఆ బాలిక నుంచి హఠంగా అయ్యింది.

ఇంటికి (గుడిసెకు) ముట్టిన మీదట ఆ పాపకు తన తల్లి తనకు కొని తెచ్చిన కొత్త బట్టలు గాని, కాళ్ళపట్టాలుగాని, ఆట సామానుగాని... ఇవేటిమీద కుతూహలం లేదు. తను కూడా పూలమాలల్ని అమ్ముతానని తల్లితో లొల్లి (గొడవ) చేసింది. తన ప్రాణానికి ప్రాణమైన తన చిట్టితల్లి కార్లు, బస్సులు తిరిగే ఆ రోడ్ అంచులలో పూలమాలల్ని అమ్మే కోరికను చూసిన ద్యావమ్మకు కొద్దిగానైనా ఇష్టంలేదు. అయితే కూతురుకు అంటుకొన్న పూలమాలల్ని అమ్మే హఠంను చూసి, ఆమెలో కనికరం పుట్టింది. ఉదయాన్నే లేచి తమ సమీపానున్న పొన్నాగచెట్ల నుంచి ఆ పూలను ఏరుకొని తెచ్చేందుకు ఆమె సమ్మతించింది.

ఉదయాన్నే లేచి దండలన్నిట్నీ ద్యావమ్మ నుంచి కట్టించుకొని వాట్ని చిన్నబుట్టలో పెట్టుకొని ఆ పిల్ల రోడ్ అంచుకు వచ్చి గిరాకీలకని నిల్చొన్నప్పుడు ఎనిమిదిన్నర గంటలైఉండొచ్చేమో! ఎండ పైపైకి సాగిపోయే సమయం. అయితే ఆ రోజు ఎండగా లేదు. చలికాలంలో కూడా ఒకొక్కసారి ఈశాన్య ఋతుపవనాల వర్షం సూచనామాత్రంగా పట్టుకొని, చిన్నగా తేమతో ఉన్న గాలిని వీస్తుంది. ఆకాశంలో తేలిపోతున్న తెల్లమబ్బులు నిధానంగా దట్టమై నల్లటి మేఘాలుగా రూపాల్ని పొందసాగినవి. ద్యావమ్మ ప్రాణమంతా ఆ చిట్టితల్లి మీదేఉన్నా, పొట్టకూటికని బుట్టల్ని అల్లేది చేయాల్సిఉన్నందున మద్దుకత్తిని పట్టుకొని వెదురును నరికేందుకు అడవి లోపలికి వెళ్ళింది.

ఆ చిన్నపిల్ల పూలమాలల్ని అమ్మేందుకని రోడ్ ప్రక్కన నిల్చింది అంతేకదా! ఆ పాపకు వాట్ని ఎలాగున అమ్మేది సహితం గుర్తులేదు. ఎంత డబ్బును అడగాలనేది తెల్వదు. ఏదో విధంగా రోడ్ అంచున పూల బుట్టను పట్టుకొని నిలబడే రోమాంచనమే ఆ పిల్లకు ఆ క్షణంలో ముఖ్యమైఉంది. ఒకొక బస్సు, కారు భరభరా దుమ్ము రేపుకొంటూ పోతుంటే, ఆ పిల్ల నానా భంగిమలతో నిలబడి పూలమాలల్ని ఆ వాహనాలలో వెళ్తున్న ప్రయాణికుల కళ్ళకు కనబడేటట్లుగా (ఆ మాలలను) ఎత్తు ఎత్తులో పట్టుకొని వాట్ని అమ్మేందుకు యమసాహసాల్నే చేయసాగింది. తను చిన్న పిల్లగా ఉన్నందున వాహనాళోళ్ళకు సరిగా కనబడటం లేదేమోనని ఊహిస్తూ, మైలురాయి ఉన్న చోటుకు వెళ్ళి, ఆ రాయిని ఎక్కి దాని మీద నిలిచి అమ్మేందుకు వాట్ని(మాలల్ని) చూపించసాగింది.

ఏ కారూ ఆగలేదు. ఏ బస్సు బ్రేక్ వేయలేదు!

బహుశః ఇంత చిన్న పోరి దగ్గర వ్యాపారం చేసేది ఎలాగఅనో, వాళ్ళంతా ఆగకుండా వెళ్ళిఉండొచ్చేమో! లేకపోతే ఎవరిలోనూ ఆగి, నిలిచి కొనే వ్యవధానమే లేకనో మొత్తానికి ఎవరూ ఆ పిల్ల వద్దకు రాలేదు.

ప్రతి వాహనం వస్తుంటే ఇదైనా ఆగుతదేమో అనే ఆశతో చూడసాగింది. పాప కోరికకు తగినట్లే ఆ వాహనం స్పీడ్ తగ్గుతున్నట్లుగా కనబడేది. అయితే ఆ చిన్న పిల్ల ఉత్సాహంకు చల్లటి నీళ్ళను కుమ్మరించినట్లుగా ప్రతి వాహనం ఆగకుండానే వెళ్ళిపోతుంటే దుమ్ము, ధూళి ఆ పిల్ల కళ్ళలో పడి చీకట్లు కమ్ముకొన్నట్లుగా అన్పించింది ఆ బాలికకు.

ఆ రోజు ఉదయాన్నే లేచి మేదరళ్ళిలోని వాగు అంచున పెరిగిన ఆ పొన్నాగ వృక్షాల వద్దకు పరిగెత్తింది ఆ పిల్ల. ఆ వృక్షాలు ఎంతో బలంతో భూతాకారంలో ఉన్నవి. ఆ చెట్ల మొదళ్ళలో అక్షింతల్ని చల్లినట్లుగా క్రితం రాత్రిలో రాలిపడిన ఆ పొన్నాగ పూలను పోగు చేసుకొని, బుట్టేనిండి చెల్లిపోయేంతగా వాట్ని నింపుకొని తల్లి వద్దకు తెచ్చింది. వాగు అంచున గుంపు గుంపుగా పెరిగిన అడవిఅరటి చెట్ల వద్దకు వెళ్ళి, వాటి నారను (అరటి పట్టాను) తెచ్చి, ద్యావమ్మతో అర్జెంటు అర్జెంటుగా మాలల్ని కట్టి ఇవ్వమని, ఆ తల్లిని అటుఇటు పోనీయకుండా బ్రతిమాలుకుంది. ఆ పిల్ల తెచ్చిన పూలరాశిని చూస్తే ఎవరికైనా ఒక జన్మలో మాలల్ని కట్టి ముగించేది సాధ్యం కాదు. వడిలినవో కొత్తగా ఉన్నవో చూడకనే తరుగును, కసువునూ లెక్కించకనే పోగుచేసుకొని తెచ్చిన పూలలో సగానికి సగం ద్యావమ్మ వాట్ని ఉపయోగించేది కుదరదని బయట పారబోస్తే, వాట్నే మరలా తల్లి వద్దకు తెచ్చి, పూల మాలల్ని అమ్మేందుకు తక్కువగా అవుతవని తల్లితో జగడం చేసింది.

గాలి జోరుగా వీస్తుంది. అడవి మీద గాలి సుడులు సుడులుగా తిరుగుతూ వెళ్తుంటే 'హో' అని సముద్రం మ్రోగినట్లుగానే, ఆ గాలి చప్పుళ్ళు ఆ విధంగా ఉన్నవి. రోడ్ అంచున ఈ పిల్లకు ఎత్తి పట్టుకొన్న ఆ పూల మాలల్ని ఖాళీగా చేసేందుకు ఏ గిరాకీలు కనబడలేదు. చుట్టూ పరుచుకొన్న ఆ దట్టారణ్యం మధ్యలో దూరదూరం వరకూ కనబడుతుండే ఆ దారినే చూసి చూసిన ఆ ద్యావమ్మ బిడ్డకు కళ్ళు వాచినవి. ఎక్కువ తక్కువలో నేల మట్టం దరిదాపుకు (మోకాళ్ళ మట్టంకు) దగ్గరగా ఉండే ఆ బాలిక కంటి చూపుల లెక్కలకు, ఆ భూతాకారంలో ఉండే చెట్లు అన్నీ ఆకాశం వైపునుంచి తన మీద నిష్కరుణ, తిరస్కారంతో చూసినట్లుగా ఆ పిల్ల భావించుకోసాగింది. వీస్తున్న గాలులకు వెదురు పొదలు చలికి కటకట అంటూ పళ్ళు కొరుక్కున్న వయోవృద్ధుల లాగ శబ్దాల్ని చేస్తున్నవి. ఆ పిల్ల నిల్చి ఎంత పొద్దు అయ్యిందో ఏమో! పొద్దే తెల్వదన్నట్లుగా ఇప్పుడు ఆకాశంలో మేఘాలు దట్టంగా అలుముకొని ఉన్నవి. చిన్న పిల్ల నిల్చి నిల్చి ఉన్నందున కాళ్ళు నొప్పులను పుట్టించుతుంటే, ఈ హృదయమే లేని హీన ప్రపంచం మీద నిధానంగా దుఃఖం రాసాగింది ఆ పాపకు. వస్తూ పోతుండే వాహనాల నుంచి దుమ్ము ఎగిరివస్తుంటే, ఆ పిల్ల చేతులలో ఉన్న మాలలన్నీ మంకు పట్టి వాడిపోయినవి.

కొద్దిసేపటికి ఆ బాలిక చేతిలో ఉన్న మాలలు వాడి, ముడుచుకు పోయినందున, వాట్ని పట్టుకొని నిల్చేందుకు ఆ పిల్లకు అసహ్యం కలిగింది. వాట్ని దూరంలో పడేసి, బుట్ట అడుగునుంచి నవనవలాడుతున్న వేరొక మాలను తీసుకొంది.

మరలా కార్లు, బస్సులు, గాలి, దుమ్ము! నిరాశ!! నిష్కరుణతో ఉన్న విశ్వం!!! ఆ పిల్లకు చెందిన ప్రీతిపాత్రమైన ఆ వ్యాపారపు సుమమాలల్ని నిర్దాక్షిణ్యంతో తిరస్కరిస్తున్నట్లుగా కనబడింది. పూలతో పాటే ఆ బాలికలోని మనస్సులో ఉన్న ఉత్సాహమూ, శ్రద్ధా... వాడిపోసాగినవి. చేతిలో ఉన్న వాడిపోయిన మాలల్ని విసిరేసి మరలా బుట్టలో సుభద్రంగా ఉన్న మాలల్ని బయటకు తీయటం... ఈ విధంగా అవన్నీ ఖర్చు గాసాగినవి.

అంతలో దూరం నుంచి నల్లటి అంబాసిడర్ కారు ఒకటి అడవి లోపలినుంచి వచ్చినట్లుగా రోడ్ అంచులలో మెల్లగా మేన్‌రోడ్‌ను ఎక్కుతున్నది ఆ పిల్ల కళ్ళకు కనబడింది. ఆ కారు ఎంతో పొద్దుకు ముందే అక్కడికి వచ్చి, రోడ్ అంచున చెట్ల మాటున నిలబడింది ఆపిల్ల కళ్ళలో పడలేదు. కార్ నిధానంగా మేన్‌రోడ్‌లో బాలిక వైపుకు రాసాగింది.

ఉదయంనుంచి చేస్తున్న అభ్యాస బలం అన్నట్లుగా ఆ పిల్ల తన చేతిలో ఉన్న పూల దండను వస్తున్న కారు వైపుకు ఎత్తి పట్టుకొంది. మెల్లగా నెట్టున్నట్లుగా తన వద్దకు వస్తున్న ఆ కారును చూసి, ఇదైనా నిలబడుతదేమో అనే ఆశ ఆ పిల్ల కళ్ళలో మెరిసింది.

*(సశేషం)*

# పిచ్చోడి బహిష్కరణ (ఐదవ భాగం)



ఆ అంబాసిడర్ కారులో ఉన్న ఇద్దరిలో దౌలత్‌రామ్ ఒకడున్నాడు కదా! బెంగుళూరులోని నర్సింగ్‌హోమ్ ఒకదాంట్లో వైద్యుడిగా పని చేస్తున్న దౌలత్ రామ్ నకిలి సర్టిఫికెట్లతో డాక్టర్‌గా పని చక్కబెడ్తూ, అసలి సర్టిఫికేట్ వైద్యుడి కన్నా ఎంతో డబ్బు గడించాడు. దొంగ సర్టిఫికేట్లతో వైద్య వృత్తి చేస్తున్న ఎంతో మంది డూప్లికేట్ వైద్యులు పట్టుబడగా, (పెద్ద స్కామ్ ఒకటి బయటపడగా) తక్షణమే గవర్నమెంట్ ఎంక్వైరీ చేసేది ప్రారంభించినప్పుడు దౌలత్‌రామ్ అప్పటికప్పుడే ఎవరికీ ఏమీ చెప్పకనే, ఏమీ బకాయిల్ని ఆ నర్సింగ్ హోమ్ నుంచి రాబట్టుకోకుండానే తప్పించుకొని పారిపోయేది అనివార్యమైంది. డబ్బును వలుచుకొనేందుకు లేని వైద్య సీట్లును సృష్టించి, బెంగుళూరులో చదువుకొనేందుకని వచ్చే ఇరానీయుల్ని, సౌదీ దేశస్తుల్ని బురిడీ గొట్టించిన దౌలత్ రామ్‌కు మాదక ఔషధాలు, భూగత లోకం (స్మగ్లింగ్ లోకం) పరిచయమైందే ఆ దేశస్తుల నుంచి మాత్రమే నండి. అతడి మీదున్న నూరారు పుకార్ల దశనుంచి, అతడేమైనా దొంగ సర్టిఫికెట్ల డాక్టర్ అంటూ పట్టుబడితే, బెడ్స్ మీదే చచ్చిన పేషెంట్ల కేసులన్నీ ఖూనీ కేసులుగా బుక్ అయ్యి, అతనికి మరణ దండనే ప్రాప్తి అవుతది. అందువలనే వైద్యుల సర్టిఫికేట్ల ఎంక్వైరి ప్రారంభంఅవ్వగా, అతను అప్పటికప్పుడే అదృశ్యుడై స్మగ్లింగ్ లోకంలోని దొంగరవాణా బృందంలోకి జొరబడ్డాడు. ఈ రోజో, రేపో తన స్వస్థలం అయిన ఉత్తర భారతంకు

వెళ్ళేదాన్ని లెక్కేసుకొంటూ టెంపరరీగా స్మగ్లింగ్ జాలంలోకి ప్రవేశించి, అతనికి తెల్వదన్నట్లుగానే ఆ ప్రపంచంలోని పాతాళంకు జారాడు. అతనికి ఇక్కడ్నుంచి ఎప్పటికీ ప్రాణాలతో బయటపడిపోయేది లేదని గుర్తు అయ్యింది ఒక రోజున. హత్యచేయటమో లేకపోతే హత్యగావింపబడటమో... ఈ రెండింటి నడుమ అస్థిత్వంలో ఉండే ఈ భూగతలోకంలో అపరిచితమైనది, భయాన్ని పుట్టించేది దౌలత్‌రామ్‌లో ఏదీ లేదు. ఇప్పుడు తార్కికంగా అతను ఆలోచిస్తున్నప్పుడు ఎంతో మంది అసలు సర్టిఫికెట్లతో చేస్తుండే వైద్య వృత్తి కూడా భూగతలోకంలోని వ్యవహారంలాగనే కనబడుతుంది. అదే వివరంగా చెప్పాలంటే గల్ఫ్ దేశాలనుంచి వైద్యోపచారాలకు వస్తుండే రోగాల కొలిమే అనేటట్లుగా ఉండే శ్రీమంత అరబ్‌షేక్‌లనుంచి డబ్బును వలుచుకొనేందుకు నర్సింగ్‌హోమ్స్ యజమానులందరూ చేరి ఏర్పరుచుకొన్న సంఘం, వాళ్ళు నడిపిస్తున్న ఆ వైద్య విధానంలోని గుప్త సభల సమాలోచనలు... ఇవన్నీ దౌలత్‌రామ్‌కు భూగత జగత్తుకు సాక్షాత్ ప్రతిరూపమే అన్నట్లుగా కనబడేది.

కారులో ఉన్న ఇంకొకడు కరుణాకర కుట్టి పిరికోడైనా, కారును లారీని నడపటంలో నిపుణుడు. కొన్ని రోజులక్రితం అతడి లారీని వెంటాడిన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ జీపునూ, జీపులోని సిబ్బందిని అతను ఫినిష్ చేసిన రీతి ఎలాగుందంటే ఇప్పటికీ ఎవరికీ అది యాక్సిడెంటో, ప్రీప్లాన్డ్ మర్డరో అనేది నిర్ణయించలేక ఎంక్వైరి సగంలోనే నిల్చిపోయింది. కుట్టి నడిపే లారి ఎంతైనా డీజిల్ బండైనందున, పెట్రోల్ ఇంజిన్ అయిన జీప్ వేగంతో పోటీపడలేక, ఇంకేమిటి దొరికిపోతాం అనేది ఉండగా, కుట్టి స్టీరింగ్‌కు కుడివైపునున్న అద్దం నుంచి వెంబడిస్తూ వస్తున్న జీప్‌ను చూసి, జీప్ నాలుగు అడుగుల దూరంలోనే ఉందని అనుకొన్నప్పుడు, స్పీడ్‌గాపోతున్న లారీలోని ఏర్ బ్రేక్‌ను ఛటాల్నే ముందు కూర్చున్న దౌలత్ రామ్ తూలిపడి మూతికి బలంగా దెబ్బ కలిగేటట్లుగా నొక్కాడు. జీప్ నుంచి ఫాలో అవుతున్న ఆ ఇద్దరు డిపార్ట్‌మెంట్ సిబ్బందికి లారీని ఓవర్ టేక్ చేసి వీళ్ళిద్దర్ని అరెస్ట్ చేయాలనేది ఉంది. ముందే ప్రయాణిస్తున్న లారి సడన్‌గా నిలవగా, దాన్ని కలలోగాని, మనస్సులోగాని ఊహించని ఆ డిపార్ట్‌మెంట్ జీప్ డైరెక్ట్‌గా లారి అడుగుభాగంకు జొరబడి అప్పచ్చి అయ్యింది. జీప్.... లారిబాడీకి తగిలిన తక్షణమే మనిషంత ఎత్తులో ఉండే లారి బాడి, ఆ జీప్‌లో ఉన్న ఇద్దర్నీ తక్షణమే బలి తీసుకొంది. ఫినిష్ అయ్యిందో కాలేదో అని చూసేందుకు వెళ్ళేవారు ఎవరు? లారి వెనుక భాగంలో జీప్ అప్పచ్చిగా అయినదాన్ని విన్న ఆ లారీలోని ఇరువురూ కూడా సమాధానంతో తలల్ని ఆడించుతూ, వెనుకకు తిరిగి చూడకనే చల్లగా ఇంకెక్కడో లారీని వదిలేసి, తమ పాటికి తాము అన్నట్లుగా వెళ్ళిపోయారు. లారి వెనుక భాగంకు కొంచెమూ సొట్టలు పడలేదు. అప్పచ్చిగా మారిన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ జీప్‌కు, ఎక్కడో 'గురువాయన' చెఱువు దగ్గర నిలిపి వదిలిపెట్టి పోయిన ఈ బెంజ్ లారీకి సంబంధాల్ని కల్పించి జాడల్ని

కనుగొనేవారు ఎవరు? రెండూ వారసుదార్లు లేని వాహనాలుగా దూర దూరంలోని పోలీస్ స్టేషన్ల దగ్గర పశ్చిమ తీరంలోని పెనుగాలులు, వర్షాలలో నానిపోయి తుక్కుపట్టుకొని పాడైపోయినవి కదా!

* * *

దౌలత్‌రామ్, కరుణాకర కుట్టి ఇద్దరూ ముప్పైఏడో మైలురాయిని దాటిన వెమ్మటే కనబడే పెద్ద మామిడి వృక్షం ప్రక్కన ఉండే ముళ్ళపొదల మాటున తెల్లటి ప్లాస్టిక్ సంచిలో చుట్టిన ఒక ప్యాకెట్‌ను తీసుకెళ్ళేందుకు వచ్చారు. ఆ ప్యాకెట్‌లోన ఉన్నదేంటి? దాని మౌల్యం ఎంత? దాని అవసరం ఎవరికుంది? అవేవి వాళ్ళకు తెల్వదు. తెల్సుకోవాలి అనేది వాళ్ళలో లేదు. చెప్పినదాన్ని చెప్పినట్లుగా చేసేది మాత్రమే వాళ్ళకు తెలుసు. వాళ్ళకు అప్పగించిన పని నుంచి ఒక శాతం కుతూహలాన్ని చూపెట్టినా, వాళ్ళతో జతగూడినోళ్ళే కుతూహలం చేసినోడ్ని ఖతంచేసే సంభవం ఉంది. వీళ్ళిద్దరే అనేకసార్లు ఆ పనులను చేసారు. చావు బతుకులతో కూడిన ఈ వ్యవహారాలలో దయ, దాక్షిణ్యం అనేవి ఉండవు. హత్యో లేకపోతే ఆత్మహత్యో... రెండే ఎల్లప్పుడూ ఈ స్మగ్లింగ్ లోకంలో ఎదురౌతుండే ఎంపికలు. అందుచేతనే వాళ్ళిద్దరూ ఎంత మితంగా మాట్లాడుకోవాలో అంతగానే పరస్పరం మాట్లాడుకోసాగారు. తమ మనస్సులోని భావాల్నిగాని, ఆలోచనల్ని గాని తెలియజెప్పుకొనే భాషే వాళ్ళనుంచి దూరమైంది.

ఆ దార్లో ముప్పైఆరో మైలురాయి మూల మలుపును దాటిన తర్వాత రోడ్ నాల్గైదు మైళ్ళు నేరుగా ఉంటది. ఆ రోడ్‌లో కొంచెం దూరం వచ్చేసరికి వేటుబడినోడిలాగ కారుకు బ్రేక్ వేసి నిధానం చేసాడు కుట్టి. వాళ్ళకు గుర్తును చెప్పిన మామిడి వృక్షం క్రింద ఏదో చలనం కనబడుతుంది. ఎవరో నిలిచినట్లు ఉంది.

!............

ఎక్కడో ఏదో ఉల్టా అయినట్లుంది!

!...........

దెయ్యం కూడా తిరగని ఈ రోడ్‌లో ఎవరు అక్కడ నిలబడిఉంది?

కుట్టి కారును దూరంలోనే నిల్పి తీక్షణంగా చూడసాగాడు. ఎవతో చిన్న బాలిక! అలాగైతే ఇంకెవడో పెద్దోడొకడు అక్కడ ఉండొచ్చు! కాలం గడిచిపోతుంది. స్పీడ్‌గా పని ముగించి వెళ్దాం అని అనుకొంటే ఇదేంటి ఈ ఆటంకం!

కుట్టి మెల్లగా కారును రోడ్ ప్రక్కకు దాటించి మామిడి చెట్టు కనబడేటట్లుగా నిలుపుకొన్నాడు. వాళ్ళిద్దరూ కారునుంచి దిగలేదు. తమ కార్యక్రమంలో ఏదో ఒక శాతం అదలుబదలుగా అయ్యి, వాళ్ళ మనస్సు హఠాత్తుగా ఏదో ఆపదను, శత్రువుల ప్రతి వ్యూహాన్నీ, అపాయాన్ని శంకించసాగింది. అడవి మృగాలన్నట్లుగా ఒళ్ళంతా కళ్ళు చేసుకొని బతికేది వాళ్ళ రక్తంలోనే చేరిపోయింది.

దూరంలో మౌనంగా బృహదాకారంలోఉన్న మామిడివృక్షం మొదలులో నిల్చిన ఆ బాలికను చూడసాగారు. ఆ పిల్ల వైపుకు చూస్తున్నా వాళ్ళ దృష్టి వెతుకుతుంది అటుఇటు ఆ పిల్ల ప్రక్కన సందుగొందులలో ఏమైనా చలనం, ఏమైనా అనుమానం లాంటివి కనబడుతదేమో అనేది వాళ్ళలో ఉంది.

దౌలత్‌రామ్‌కు కారులో ఎంతో సేపటి నుంచి కూర్చున్నందుకు అసహనం పుట్టింది. వాళ్ళు అక్కడే కాలాన్ని గడిపితే అంతలోపునే ఆ ఇద్దరూ రాబోయే క్షణాలలోని గండాంతరంను శంకిస్తూ, అదిమిపెట్టిన స్ప్రింగ్ లాగ కూర్చొనిపోతే, కాలంలోని గడియారపు ముళ్ళు యథాప్రకారమే తిరుగుతుంది కదా! ఒకొక సెకెండు ఒకొక యుగంలాగ అవుతుంది వాళ్ళిద్దరికీ.

“ఏమి ఉండొచ్చు ఆ ప్యాకెట్‌లో. గంధమో! గంజాయో! బ్రౌన్ షుగరో! బంగారమో! వజ్రవైడూర్యాలో!” అలాగున దౌలత్‌రామ్ తలలో నూరారు ఆలోచనలు పరుగెడుతున్నవి. వాట్లో ఏ దాన్ని నోరు జారకనే, కుట్టి దగ్గర చిన్న శబ్దాలుతోనైనా మాట్లాడేందుకు సాధ్యమేలేదు.

వజ్రాలు! దౌలత్‌రామ్ తలలోకి వజ్రం క్వచిత్తాగి జొరబడిన తక్షణమే అతడి ఆలోచనాలహరి ఇంకెటో ఊగసాగింది. దౌలత్‌రామ్ తలలో దేవపురంలోని జనమంతా చేరి, ఆ ఊర్లో పిచ్చోడైన కుంటిరాముడి పెడరెక్కల్ని కట్టి, వ్యానులో వేసుకొని ఎక్కడో వదిలి పెట్టే మరలా ఈ దేవపురంకు రాలేడతను అన్నట్లుగా పడేసి వచ్చింది జ్ఞాపకానికి రాసాగింది. దేవపురంలో కుంటిరాముడు ఉన్నది గాని, అతడి పెడరెక్కల్ని కట్టి ఎక్కడో పడేసి వచ్చింది గాని, అతడ్ని ఖతం చేయాలనే హుకుం రానట్లైతే దౌలత్‌రామ్ గమనానికి అవి వచ్చేది సాధ్యమే లేదు. కుంటిరాముడ్ని వ్యాన్ నుంచి దేశం బయటకు సాగించేదో, లేకపోతే అతను ఎక్కడా కనబడేది లేదు అనేది చూస్తే చంపేసే ఉంటారేమో...! ఇవన్నీ చూస్తుంటే దేవపురంకు ఆ కుంటిరాముడు ఎంతగా కష్టాన్ని కలిగించిఉండొచ్చో అనేది ఊహించసాగాడు దౌలత్‌రామ్!

కుంటిరాముడు మొదట్లో దేవపురం వాడైతే కాదు. పశ్చిమ కనుమలలోని ఏదో గిరి శిఖరంకు విమానం ఢీ కొన్నప్పుడు దాన్ని (ఆ విమానాన్ని) వెతికేందుకని వచ్చిన మిలిటరి అధికార్ల జతగా వంటోడిగా వచ్చాడట ఇక్కడికి. అతని పూర్తిపేరు రామప్రసాద్ అట. సెర్చ్ పార్టి జతగా అడవిలోకి ప్రవేశించిన రామప్రసాద్, మరలా అనేక రోజుల వరకూ జాడేలేదు. ఢీ గొట్టుకొన్న విమానం జాడలు కనుగొని ఆ అవశేషాలన్నిట్నీ తీసుకొని మిలిటరి వాళ్ళు వెళ్ళిపోయినా, ఈ రామప్రసాద్ అడ్రస్సే లేదు. అనేక దినాల తర్వాత దేవపురంలోని మార్కెట్‌లో ప్రత్యక్షమైనప్పుడు ఇతడ్ని ఎవరూ గుర్తించలేదట. రామప్రసాద్ తన గురుతును చెప్పుకొనే స్థితిలో లేనే లేడు. ఎందుకంటే అతను ఎక్కువ తక్కువగా సగం సగం పిచ్చి పట్టినోడిలాగ అయ్యాడు. అతడ్ని సగం సగం పిచ్చోడని

తీర్మానించిందెందుకంటే అతడి మాటలన్నీ అబద్ధాల మూటగానే ఉండేవి. వజ్రాన్ని చూసాను, రత్నమూలాను కనుగొన్నాను ఇత్యాది ఇత్యాది మాటలు అతడ్నుంచి వస్తుండేవి. ఆ లోయలో ప్రవహించుతున్న 'దోణినది'కి పూర్వ కాలంలోని పేరు 'రత్నమూల' అయినందున, దాని మూలం ఇతను కనుగొనిఉంటే ఎవరికీ ఏమీ అయ్యేది లేదు. ఆ పిచ్చోడి దగ్గరున్న మూడు నాలుగు మెరిసే రాళ్ళను చూసి నవ్వి అతడికి భిక్షను వేస్తుండేవారు.

రామప్రసాద్ అవస్థ, మనఃస్థితి ఎలాగుందంటే అతను వజ్రాల్ని గుర్తించేది సాధ్యమేలేదు. ఒక వేళ అతను తెచ్చింది వజ్రమే అయినా ఎవరూ నమ్మటంలేదు. పిచ్చోడిగానే ఉండనీయండి... అతడ్ని పిచ్చోడని అంటుండే దేవపురంలోని జనంకైనా రాళ్ళు, మట్టిలో కల్సి దొరికే వజ్రాల్ని గుర్తించేది సాధ్యమేనా అనేది అదొక వేరే ప్రశ్నగా ఉండేది.

పిచ్చోడైన కుంటిరాముడు దేవపురంలోని వీధులలో కన్పించుకొంటూ పిచ్చోళ్ళకుండే సర్వగుణ లక్షణాల సాక్షాత్ స్వరూపంతోనే ఉంటుండేవాడు. వంటికి చుట్టుకున్న చిరుగుల గోనె పట్టా! చేతిలో ఒక విరిగిన కర్ర. ఎడంకాలుకు నాల్గైదు చోట్ల ఏవేవో లతల్ని బిగించుకొని కుంటుతూ వచ్చినోడు తనకు అడవిలో నాగుపాము కాలివ్రేళ్ళకు కాటు వేసిందని, విషం పైకెక్కకుండా ఉండేందుకనే గట్టిగా ఆ లతల్ని బిగించి కట్టానని చెపుతుండేవాడు. అది నిజమో అబద్ధమో! ఎందుకంటే ఎవడో పుణ్యాత్ముడు కుంటిరాముడు లతల్ని కట్టుకొన్న ఎడంకాలి బొటన వ్రేలును తీయించేసి మంచిగా ఔషధాన్ని, లేపనాన్ని (ఆయింట్‌మెంట్) చేయించిన మీదటా ఆ కాలు క్రిందనుంచి పైకే కుళ్ళి పోసాగింది.

పిచ్చిరాముడ్ని పెడరెక్కలు కట్టి ఊర్నించి బయటకు సాగనంపింది ఈ డయాబిటీస్‌కు కాదు. రోజూ సాయంకాలమైతే త్రాగొచ్చి నోటికి వచ్చినట్లుగా కనబడినోళ్ళందర్నీ తిట్టూ, ఊర్లోని పెద్ద మనుషుల స్వంత విషయాల్ని (సీక్రెట్స్) వెల్లడిస్తూ, తన నుంచి వజ్ర వైడూర్యాలను దొంగిలించి వారంతా పెద్దోళ్ళై పోయారని అరుస్తూ, చివరిచివరికి అతని కేకలు పిచ్చోడి కేకలని తిరస్కరించేందుకు ఆ పెద్దోళ్ళకు అసాధ్యంగా పరిణమించింది.

దౌలత్‌రామ్‌కు ఈ పిచ్చోడి చేష్టలకు ఇతిశ్రీ (మంగళం) పెట్టాలని పై నుంచి ఆర్డర్ రాగా, అతను ఆశ్చర్యాన్ని పొంది, పిచ్చోడి పిచ్చి మాటల్ని గమనించసాగాడు. నోటికి వచ్చినట్లుగా ఒదిరేది తప్పితే ఇతను చేసిన అపరాధం అయినా ఏముంది? అని దౌలత్‌రామ్ భావించుకొన్నాడు.

అలాగైతే తెలిసో తెల్వకనో ఏదో ఒక సత్యాన్ని మొరిగాడు ఇతను...!

లేకపోతే ఎందుకు ఇతను ఉత్తిగఉత్తిగనే మరణ దండనను గొంతు మీదకు తెచ్చుకొంటాడు...!!

ఈ పిచ్చోడి  అసంఖ్యాకమైన అసంబద్ధ ప్రేలాపనలలో ఏమైనా సత్య సంగతులు! సుసంబద్ధమైన నిజాలు...!!!

అయితే ఆ నిజాలు ఏమిటవి...!!!!

అడవిలోని నిశ్శబ్దంలో కారులో కూర్చున్న దౌలత్‌రామ్ టైమ్‌పాస్ చేసేందుకు ఆలోచించుకోసాగాడు. ఇప్పుడు అతనిలో డబ్బును ఎక్కువగా గడించేందుకు ఉత్సాహంలేదు. ఎందుకంటే స్మగ్లింగ్ లోకంలో ఎంత ఖర్చును చేసుకోవచ్చో అంత ఎమౌంట్ (నగదు) అతని వద్ద ఇంతకు మునుపే జమై ఉంది. అందుచేతనే పిచ్చోడి మాటలలోని రహస్యాలను తెల్సుకొనే కుతూహలం అతనిలో లేదు. తనకు విధించిన లక్ష్మణరేఖను దాటి ప్రాణాపాయంకు గుర్రైయ్యేది అతనికి అవసరమైయ్యేదిలేదు. ఉత్తిగనే కూర్చుని చేసేదేంటి అని మాత్రమే అతను యోచిస్తుండొచ్చు.

కుట్టి ఒకసారి వాచీని చూసాడు. కాలం గడిచి పోతూ ఉంది! ఈ దట్టారణ్యంలో ఇదొక కొండపల్లి లక్కపిడత బొమ్మలాగ ఉత్తిగనే పూల మాలను  ఎత్తి పట్టుకొని అదే జాగాలో తను చూస్తున్నప్పటి నుంచి నించొన్నదాంట్లో అర్థం ఏమిటబ్బా! అతనిలో అనుమానాల మాలలు లోకంలోని ప్రతి ఒక దుఃశకునాలుగా ఇప్పుడు కనబడసాగినవి.

అయితే ఆ పాప ఎత్తి పట్టుకొన్న మాలలకు ఏ గిరాకీ రాలేదు. ఒకే ఒక కారు నిల్చింది చూడలేదు కుట్టి. మరెందుకు నిల్చుంది ఈ బికారి పోరి! మా చీకటి వ్యాపారం (స్మగ్లింగ్) ఇంకొక నరక్రిమికీ గుర్తుకాకూడదు! పిల్లైనా, శిశువైనా లేక గర్భంలోని భ్రూణానికైనా...!

"ఇక పది నిమిషాలే! దాని నసీబు ఇక పది నిమిషాలే!" అసహనంతో పళ్ళు కటకటా కొరుకుతూ మూత్రానికి పోవాలనే రీతిలో గొణిగాడు కుట్టి.

"రైట్" అన్నాడు దౌలత్‌రామ్.

"మరి దాని నాయనో, అమ్మో ఆ చుట్టుప్రక్కల ఉంటే వారినీ..."

"రైట్"


"ఇంత వయస్సుదే అయిన ఒక పిల్ల, కోర్ట్‌లో ఔనని తల ఆడించగా  బ్రోకర్ ఉన్నికృష్ణన్‌కు పన్నెండు సంవత్సరాల కటకటాల శిక్షపడింది గుర్తే కదా...!"

"రైట్"

కుట్టి మరిక ఏమి మాట్లాడలేదు. దౌలత్‌రామ్ రైట్ అని అంటే ఏమి అర్థం; హోల్డాన్ అని అంటే ఏమి అర్థం అనేది కుట్టీకి బాగానే గుర్తు. ఇద్దరూ మౌనం వహించి పదినిమిషాల గడువు ఇచ్చుకొని ఎదురు చూస్తున్నారు. పది నిమిషాలంటే వాళ్ళ పాటికి పది సంవత్సరాలుగా ఉంటది.

*(సశేషం)*

# క్యాప్టన్ ఖుద్దూస్‌డి ఘాటి ఎక్స్‌ప్రెస్ (ఆరో భాగం)



హంతకులంటే విశిష్టమైన రూపాలతో, హత్యల్ని మహాసాహసం అన్నట్లుగా వాళ్ళు చేస్తారని ఊహించేది శుద్ధ తప్పు. అదీ ఈ స్మగ్లింగ్ లోకంలో ప్రత్యర్థిని చంపకుండా వదిలేస్తే, ఎటాక్ (దాడిని) చేయాల్సినోడే చనిపోయేది ఉంటది. అదొక ఉశ్ఛ్వాశ నిశ్వాశలగా ఉంటది వాళ్ళకు. దౌలత్‌రామ్ ఎవడ్నైనా ఖతం చేయాలనుకొంటే, ఆ చావబోయేవాడి నేత్రాలను మాత్రం చూసేవాడు కాదు. అది మనుషులైనా కానీయండి, కోళ్ళు మేకలైనా కానీయండి. వాటి కళ్ళనుమాత్రం చూసేవాడుకాదు. ఇదొకరకమైన సరళ సూత్రాన్ని మాత్రం దౌలత్‌రామ్ అనుసరిస్తుండేవాడు.

ద్యావమ్మబిడ్డను పరంధామంకు సాగనంపేందుకు నిర్ణయించుకొని, కారును ముందుకే కుట్టి నడుపుతుండగా, ఆ పిల్ల నెత్తి మీద పిడికిలి నుంచి ఒకే ఒక గుద్దు గుద్ధితే చాలు... ఇంకా ఎముకల పరిపుష్టే లేని ఆ పసిపాప కపాలం కోడిగుడ్డులాగ చితికిపోయి, కమక్‌కిమక్ అనకనే ఆ పిల్ల ఊపిరి ఆగిపోతదని అనుకొన్న దౌలత్‌రామ్ అలాగనే చేయని దానికి అతను ఆ బాలికకు ఉన్న నేత్రాల్ని చూసిన దానికి మాత్రం కాదులే. ఆ పిల్ల దగ్గర కారును నిల్పినప్పుడు దౌలత్‌రామ్ కారుకున్న డోర్ తీసేలోపే, దూరంలో ఎక్కడ్నుంచో కారో, బస్సో వస్తున్న చప్పుడు అయ్యింది. ముందేంటి అనే

మెరుపు ఆలోచన చేసిన దౌలత్‌రామ్ గబక్కనే ఒక పెద్ద నోటును (ఐదువందల నోటును) తీసి, ఆ పిల్ల చేతిలో పెట్టి, ఆ పాప నుంచి బుట్టను గుంజుకొన్నట్లుగా లాక్కొని "వెళ్ళు... వెళ్ళు" అంటూ గదిరాడు గట్టిగా.

ప్రొద్దుట్నుంచి నిలబడి నిలబడి ప్రతి ఒక వాహనం వచ్చినప్పుడల్లా ఆశతో చూసిచూసి అలసిసొలసి, దుఃఖంతో ఉన్న ఆ బాలిక తన చేతిలో వాడిపోతున్న చివరి పూలమాలను ఎత్తి పట్టుకొనిఉన్నప్పుడు, దౌలత్‌రామ్ నుంచి వచ్చిన అతని దుందుడుకుతనం ఎంతగా దుఃఖాన్ని కలిగించిందంటే, ఎవడో నెత్తిమీద బలంగా మొట్టికాయల్ని వేసినట్లుగా ఉంది ఆ పసిపాపకు. వృక్షాలన్నీ పిచ్చోళ్ళలాగ గాలికి తూరాడుతూ ఎగతాళి చేసి నవ్వినట్లుగా, చూసినంతవరకూ పరుచుకుపోయిన రోడ్ కఠోరమైన బతుకులాగ, మేఘాలతో కప్పబడిన ఆకాశం... ఇవన్నీ ఆ పాపకు తనను కోళ్ళ గంపలో దాబెట్టినట్లుగా అసహ్యంగా కనబడింది. పొద్దున వస్తున్నప్పుడు బుట్టనిండా మాలల్ని నింపుకొని వాటి జతగా తన చిట్టి పొట్టి చిన్నారి ఆశలన్నీ దుమ్ముగొట్టుకుపోయి దుర్భరంగా మారిపోగా, ఆ పసిపాప కనులలో నీరు పెల్లుబికి లోకమంతా మసకమసకగా కనబడసాగింది.

ఆ పసిపిల్ల గడ్డి మధ్యన తలపాపిటి లాగ ఉన్న కాలుదారిలో ఖిన్న బోయిన మోముతో మౌనంగా మరో మాట పలకకనే వెళ్ళిపోయింది. వచ్చిన మాట పలుకు మరొకసారి శాశ్వతంగా వెళ్ళిపోయింది!

డబ్బును (నోటును) ఆ పిల్ల చేతిలో పెట్టే, కన్నీరు కార్చుతూ వెళ్ళిపోయిందెందుకని ఆశ్చర్యపడేందుకు దౌలత్‌రామ్‌కు టైమేలేదు. అతను ఆ పిల్ల ఖిన్నబోయిన దాన్ని సరిగా గమనించనే లేదు. ఈ పిచ్చిపోరి మూలాన తమకు వృథాగా కాలం పాడైపోయిందనే అతను భావించుకోసాగాడు.

ప్లాస్టిక్ ప్యాకెట్‌ను తీసుకొని దౌలత్‌రామ్ కారులో కూర్చున్నప్పుడు, కుట్టీ అతను చేసింది ఒప్పో తప్పో అని యోచించాడు. దౌలత్‌రామ్ ఇంకేవిధంగా చేయొచ్చు అనే ఆలోచననూ చేసాడు. అయితే, దానిమీద ఒక మాటనూ అనలేదు. కారును రివర్స్‌గా తీసుకొనేందుకని ఎక్కడ్నుంచో వస్తున్న కారో, లారీనో వెళ్ళిపోయిన తర్వాత చేయొచ్చని కొద్దిసేపు వెయిట్ చేసినా ఏమి వస్తున్నట్లుగా లేవు!

కుట్టి కారును రివర్స్ చేసి తిరిగి వెళ్తున్నప్పుడు ఇద్దరిలోనూ ఏదో అనుమానం! తాము విన్న చప్పుడు ఏమిటి? ఎటు వెళ్ళింది ఆ సౌండ్‌ను చేసిన వాహనం?

కొన్ని మైళ్ళు వెళ్ళారు అంతే! వెనక నుంచి హారన్ శబ్దం!

ఒక పోలీస్ జీప్ భర్రంటూ దుమ్ము రేపుతూ వీళ్ళను దాటి ముందుకు పోయింది. దాని వెనుకనే ఇంకొక కారు!

రోడ్‌లో ఆ వాహనాల నుంచి లేచిపడిన దుమ్ము ఆగిన మీదట కారును నిధానంగా సైడ్‌లో నిల్పి ఆ ఇద్దరూ ముఖముఖాల్ని చూసుకొన్నారు.

తమిళ టైగర్లు పుత్తూరు చెంతనున్న సిలోన్ నిర్వాసితుల క్యాంప్‌కు వచ్చారనే కబురు కుట్టీలో ఉంది. అందుకే కావొచ్చు ఈ పోలీసోళ్ళ ఆర్భాటం. “నడుపు కారును ముందుకే” అన్నాడు దౌలత్‌రామ్.

“ఈ కార్ ఓనర్ కంప్లైంట్ ఇచ్చి ఉండొచ్చేమో...!”

కుట్టి ఆ ప్రశ్నను విని నవ్వాడు.

“కారును దొంగిలించింది కన్ననూర్ లో కదా”

“ఎక్కడనుంచైతే ఏమిటి?”

“ఆ ఊరు ఉండేది కేరళలో కదా”

“అదెంత దూరం మహా... ఇక్కడ్నుంచి?”

“ఒక స్టేట్ నుంచి ఇంకొక స్టేట్‌కు అని అనుకొంటే అదేమైనా గొప్ప దూరమా... అదంతా ఆయారాష్ట్రాల నడుమ ఉండే సంబంధాల జ్యూరిస్డిక్షన్ మీద ఆధారపడిఉంటది”

“నీ పురాణాన్నంతా ఎవడైనా తలచెడినోడికి చెప్పు”

“ఆ మాటలెందుకు ఇప్పుడు? ఇక ఏమి చేయాలో సరైనంతలో చెప్పు”

“ఏమి లేదు కారుకు నమోనమః... అంతే, మరేంలేదు”

అలాగున అంటున్న కుట్టి కారును స్టార్ట్ చేసి కొంచెం దూరం అటు ఇటు చూస్తూ ముందుకే అడవి లోపలికి కారును దూరించే (ఇరికించే) దారిని చూసిన తక్షణమే స్టీరింగ్‌ను త్రిప్పాడు. ఐదు నిమిషాలలోపే కారుకు గుడ్‌బై చెప్పి, వాళ్ళిద్దరూ దేవపురం వైపుకు పోయే రోడ్ మార్గంలో నడవసాగారు.

* * *

‘జుగారిక్రాస్’ లో సురేష్ గౌరి బస్సులోపలికి ఎక్కి కూర్చున్నది కొద్ది సేపటి క్రితమే అయినా, క్యాప్టెన్ ఖుద్దూస్‌డి ఎక్స్‌ప్రెస్ బస్సు మాత్రం స్టార్ట్ అయ్యే సూచనలు కనబడుటలేదు. ఖుద్దూస్ గవర్నమెంట్ బస్సులో డ్రైవర్‌గా చేరే ముందు, చేపల్ని పట్టే ట్రాలర్ (పడవకు) కు క్యాప్టెన్‌గా ఉండేవాడట. అందుచేతనే అతను బస్ డ్రైవర్‌గా మారిన మీదటా తనను తను క్యాప్టెన్ అనే చెప్పుకొంటుండేవాడు. మెల్లగా పడవలాగనే సాగుతుండే అతని బస్ షటిల్ సర్వీస్‌గా ఉన్నా, అందరూ తమాషాగా ఆ బస్సును “ఖుద్దూస్‌డి ఎక్స్‌ప్రెస్” అనే పిలుస్తుండేవారు.

‘జుగారిక్రాస్’ లో ఎక్కి మూడు రూపాయల్ని ఇచ్చేందుకు సిద్ధంగాని ఉద్దేగౌడకు బస్ కండక్టర్‌కూ ఎంత డబ్బు ఇవ్వాలనే దానిమీద జటాపటం అవటం వలనే, ఖుద్దూస్‌డి ఘాటీ ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయ్యేందుకు లేట్ కారణంగా అయ్యింది.

“టికెట్‌ను చించకనే ఎంతగానో భద్రంచేసుకొన్న డబ్బును దోచు కొంటున్నాడు కండక్టర్...! ఆ పుచ్చుకొనేదాంట్లోనూ జబర్దస్తీ చేస్తున్నాడు. దొరికిందే లాభం అని ఇచ్చినంత డబ్బును జేబులో వేసుకొనేదాన్ని వదిలి, దాన్లోనూ బేరాన్ని చేస్తున్నాడనేది ఉద్దేగౌడ నుంచి వస్తున్న లా పాయింట్స్”

“టికెట్లు లేకుండా జనాన్ని తరలించేది ఎంత రిస్క్...! దార్లో ఎవడైనా చెకింగ్ స్క్వాడ్ వాడు బస్సును ఆపి చెకింగ్ చేసి, నా మీద కేసు పెట్తే, ఈ ఉద్దేగౌడడి నాయన వచ్చి నన్ను విడిపించుతాడా...? టికెట్ వద్దంటూ సగం చార్జీన్నైనా ఇచ్చేదాన్ని చేయట్లేదు ఇతను? మేమేమైనా ఇక్కడ ధర్మానికి డ్యూటీలను చేస్తున్నామా! మా జీతాలకు, డీజిల్‌కు సరిపోయేంతగాన్నైనా చార్జీలను వసూలు చేసుకోవాలి కదా” అనేది కండక్టర్ మహాశయుడి వాదన.

ఇద్దరి వాదనలలోనూ కొన్ని మంచి పాయింట్లు ఉన్నందున తోటి ప్రయాణికులలో ఈ ధర్మ సూక్ష్మాన్ని విడిపించేది కష్టంగా ఉంది.

ఉద్దేగౌడ మూడు రూపాయల్ని బయటకు తీసేటట్లుగా లేడు! అప్పటి వరకూ బస్ ముందుకుపోయే లక్షణమూ కనబడుటలేదు.

అర్జెంట్‌గా పోవాల్సినోడు “మీరిద్దరూ చేస్తున్నదే అలగా పని... అందులోనూ బస్సును ఈ విధంగా మీమీ మూర్ఖపు వాదనలతో ఆపారు కదా” అని అంటుంటే

“యోయ్ నోర్మూసుకొని కూర్చోవయ్యా... ఉత్తిగనే, నువ్వు చేతిని ఎత్తి ఆపు అనే సంజ్ఞల్ని చేసిన చోటెల్లా బస్ ఆపి ఎక్కించుకొన్నందుకు పొగరుతో మాట్లాడొద్దు” అని కండక్టర్ మహాశయుడూ

“ఇతనెవడో ధర్మరాజులాగ ఉన్నాడండీ... న్యాయాన్ని చెప్పేందుకు ముందుకే దూసుకొని వస్తున్నాడండి” అంటూ ఉద్దేగౌడ కండక్టర్‌తో జతగూడి జంటగా ఒక ప్రకటణ ఇచ్చి (ఆ ఇద్దరూ తమలో తాము పరస్పరంగా పోట్లాడుకొంటున్నా) తమ విరుద్ధంగా నిలిచినోడి మీద మాత్రం ఒకట్టైనదాన్ని చూసిన ఆ ప్రయాణికుడు భయాన్ని చెంది మూగోడైయ్యాడు.

ఉద్దేగౌడకు రిబేట్ ఇస్తే టికెట్లు లేకుండా కూర్చున్న అనేకులు ఉద్దేగౌడ నడిచిన దార్లోనే సాగుతారనేది గుర్తైనందునే కండక్టర్‌కు ఆ మూడు రూపాయల్ని గుంజేది మాత్రం వదులుకొనేందుకు మనస్సు ఒప్పుకోవటంలేదు. ఉద్దేగౌడడి మొండి ఆటకు లొంగకనే “ఇప్పుడు మంచిగా మూడు రూపాయల్ని బయటకు తీస్తావా? లేకుంటే టికెట్‌ను చించనా? నాకూ వద్దు... నీకూ వద్దు... గవర్నమెంట్ కైనా పోనీ ఆ డబ్బును. నువ్వెక్కిన స్టాప్ నుంచి ఇక్కడికి పన్నెండు రూపాయలు చార్జ్. ఇదిగో... ఈ సీటు మీద కూర్చో పటేలా...” అంటూ బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించినట్లుగా టికెట్ బుక్‌ను పట్టుకొని టికెట్‌ను చించుతున్నానన్నట్లుగా అభినయించాడు.

అలాగున అభినయిస్తున్న కండక్టర్‌ను చూసిన ఉద్దేగౌడ భయపడి “అయ్యయ్యో... ఆగాగు! తీసుకో మహాశయా నా డబ్బును! టికెట్‌ను చించితే నేనెక్కడ్నుంచి తెచ్చేది అంత సొమ్మును” అని తొందర తొందరగా బొడ్డు ప్రక్కన దాపెట్టుకొన్న తడిసి నానిన రూపాయినోట్లను ఒకటొకటిగా మూడు తీసి ఆ కండక్టర్ చేతిలో పెట్టాడు.

అప్పటికి ఒక పెద్ద సమస్య పరిష్కృతమైందిలే అని ప్రయాణికులు నిట్టూర్చారు. న్యాయాన్ని చెప్పేందుకు వెళ్ళి ఊయించుకొన్నోడు మాత్రం “ఇక ఎంత ప్రొద్దుకు బయల్దేరితే ఏమిటి! రాహుకాలం ప్రారంభమైపోయింది కదా!” అని ఉసూరుగా అన్నాడు.

చుట్టూ పెనవేసుకొన్న మాలలు మాలలుగా ఉన్న పర్వతాలు, కిక్కిరిసిన వృక్షాలతో ఉన్న ఘోరారణ్యం, మబ్బులు కమ్మినవి అన్నట్లుగా ఆకాశం... భయాన్ని కలిగించే ఆ వాతావరణంలో ఆ డొక్కు బస్ హాస్యాస్పదంగా కనబడుతుంది. ఘాట్‌ను ఎక్కాలనుకొంటే రేడియేటర్ వేడెక్కిపోతదని దాని ముందున్న ప్రేమ్‌గ్రిల్‌ను తీసేసి బస్సులోపల పెట్టుకొన్నాడు ఖుద్దూస్. అందుచేత బస్ ముక్కును కత్తిరించుకొన్న శూర్పణక ముఖంలాగ కనబడుతుంది. దేవపుర అని సూచించే బస్‌లోని నేమ్‌బోర్డ్‌ను హడాహుడిగా ఉల్టాగా పెట్టుకొన్నదాన్ని ఎవరూ గమనించలేదు. ఒక వైపున ఉండే షాక్ అబ్సార్వర్లు స్ప్రింగులు, కమానులు...అన్నీ సంతరోజున వేస్తుండే ఓవర్ లోడ్ పుణ్యాన కుంగి, బెండ్‌గా అయిపోయి మొత్తం బస్ అంతా ఒక వైపుకు వాలిపోయి ఉంది. ఘాట్‌కున్న మలుపులలో బయట్నుంచి చూస్తున్నోళ్ళకు బస్ ఇంకేంటి పడిపోతది అనేటట్లుగా కనబడుతుండేది. బస్సు బాడి మీద, అద్దాల మీద, కర్నాటకలోని రాజకీయ కార్యకలాపాల మీద అసంబద్ధ ప్రలాపాలన్నీ స్లోగన్ల రూపంలో రాయబడి ఉన్నవి. అనేక ఊళ్ళలోని బంద్‌లు, ధర్నాలు, అనేక పార్టీల పోరాటాలు, రాస్తారోఖోలు, అనేక మంత్రులకు డౌన్ డౌన్... అలాగున ఆ బస్‌లో రాయబడియున్నవి. ఘాట్‌కు క్రిందనున్న సముద్రతలంలోని ఉక్కపోతకో లేక ఎడం ప్రక్కన ఎదురు రొప్పుల్ని పెట్టూ సౌండ్లను చేస్తున్న ఇంజెన్‌లోని వేడికో, మొత్తంగానైతే షర్ట్‌ను విప్పి బానపొట్టను కలిగియున్న ఖుద్దూస్ రెండు చేతుల్నుంచి స్టీరింగ్‌ను పట్టుకొని సీట్లో ఆసీనుడైఉన్నాడు. కుడి కాలును యాక్సిలేటర్ మీద, ఎడం కాలును గేర్ లివర్ మీద పెట్టుకొని కూర్చున్న క్యాప్టెన్ ఖుద్దూస్‌లోని అన్ని అవయవాలు బస్‌ను నడిపేదాన్లోనే ప్రత్యక్షంగానో, అపరోక్షంగానో పాలు పంచుకొంటున్నవి. ఘాట్‌లో ఉన్న ఉబ్బును ఎక్కుతుంటే దాని గేర్ స్లిప్ కాకూడదని ఎడంకాలి నుంచి అతను గేర్ లివర్‌ను నొక్కి పెట్టకుండా ఉంటే, బస్ న్యూట్రల్ లోకి వస్తది. వెనకొకసారి మేదరళ్ళిలోని టర్నింగ్‌లో ఆ బస్ అప్పటికప్పుడే న్యూట్రల్‌గా అయ్యి, బస్ దిగువ వైపుకు (డౌన్‌కు)పోయేది ప్రారంభమవ్వగా, ప్రయాణికులలో పరంధామంకు టికెట్ దొరికిందని అన్పించింది. కండక్టర్ నుంచి వచ్చిన సమయ ప్రజ్ఞ నుంచో, ‘ఏడుకొండలవాడా..... వెంకట రమణా’

అని డ్రైవరన్న ఆర్తనాదం చేసినందుకో మొత్తానికి ముప్పైఏడు మంది ప్రయాణికుల ప్రాణం ఆరోజున నిల్చింది. కండక్టర్ బస్‌ను జారనీకుండా ఉండేందుకని రాళ్ళను టైర్లకు అడ్డంగా పెట్టినా, బస్ రెండు సార్లు ఢడేల్ ఢడేల్ అంటూ ఆ రాళ్ళను ఎక్కిదిగి, సుదైవవశాత్ ఎలాగునో మూడోసారి ఆగింది. ఆ బస్‌కు ఫెయిల్ అయిన బ్రేకులు, గ్యాటర్‌ను పోగొట్టుకొన్న టైర్లు, బ్యాండేజ్‌ను బిగుతుతో గోనె పట్టానుంచి కట్టినట్లుగా రేడియేటర్ హోస్‌లు... ఇవన్నిట్నీ చూసినోళ్ళలో ఎవరైనా నిర్భయంతో ఆ బస్‌లో కూర్చోగలరని మనం చెప్పేందుకు సాధ్యమేలేదు.

'జుగారిక్రాస్' ను దాటిన తర్వాత ఘాట్ ప్రారంభమవుతుంటే కండక్టర్ మహాశయుడు "చూడండి, పురుషులంతా కిటికీలను మూయండి. మహిళలంతా కిటికీలను తెరవండి. అమ్మలూ తలతిరిగి, పొట్టలో దేవినట్లై వాంతులు ఏమైనా వస్తవంటే, తలలను బయటకే పెట్టి కక్కేయండి. బస్‌లోపల సీట్ల మీద మాత్రం కక్కకండి" అని కేక పెట్టాడు. మహిళలు వాంతుల్ని చేసుకొని తమ ప్రక్కనున్న మగోళ్ళ ముఖాల మీద, వంటి మీద అవి పడి గొడవలు జరక్కుండా ఉండేందుకనే అతను ఈ ముందు జాగ్రత్తలోని క్రమాన్ని చేసుకొన్నాడు.

అతని వైపుకు గుర్రుగా చూసిన ఒకరిద్దరు మగోళ్ళ వైపుకు తన చూపుల్ని నిలిపి, "ఏం చేస్తాం...! దేవస్థానంలోని భోజనం... పుణ్యానికి దొరికిందని ఆశబోతులుగా తింటారు" అని వ్యంగ్యంతో అంటూ సురేష్‌కు రెండు టికెట్లను చించి, చిల్లరను వాపస్సుగా ఇవ్వకనే అతని రెండు మూటలకు లగేజ్ చార్జ్ అని దబాయించాడు. సురేష్ కొట్లాటకు దిగే మూడ్‌లో లేడు. అంతేగాకుండా కొన్ని నిమిషాల క్రితమే ఉద్దేగౌడతో కండక్టర్ పోట్లాటను చేసినదాన్ని చూసిన ఆ పాసెంజర్లలో, అతనితో గొడవకు దిగేందుకు మనస్సు ఒప్పుకోవడంలేదు.

'అవరె హంకల్' దగ్గర ఒక మ్యారేజ్ పార్టీ చేతిని అడ్డంగా పెట్టి బస్‌లోకి ఎక్కారు. బస్‌లో జాగ ఉందో లేదో అనేది చూడకనే "పదండి లోపలికి, జరగండి అటు, నడవండి ముందుకు" అంటూ మహిళలు, పిల్లలు అనేది చూడకనే అందరి జబ్బల్ని పట్టిలాగుతూ బుట్టలో సామానును నింపుతున్నట్లుగా ఆ కండక్టర్ మహాశయుడు వాళ్ళను లోనికి సర్దాడు. బరబర అంటున్న క్రొత్త చీరలను, పంచెలను కట్టుకొన్న ఆడోళ్ళు, మగోళ్ళు ఒకరి మీద మరొకరు పడ్తూ, కాళ్ళను తొక్కుకుంటూ తమకు చెందిన మగోళ్ళ మీద ఆడోళ్ళు, ఆడోళ్ళ మీద మగోళ్ళు కొంచెం కొంచెంగా కోపాన్ని చేసుకొన్నారు.

మేదరళ్ళిని దాటి ఒక మైలు పోయిన తర్వాత, బస్ ఎడంవైపుకు తిరుగుతున్నప్పుడు ఇద్దరు అపరిచితులు (దర్జాగాఉన్న ప్యాంట్లను తొడుక్కొన్నోళ్ళు) బస్‌కు చేతిని అడ్డంగాపెట్టి


బస్సును ఆపి అందులోకి ఎక్కారు. వాళ్ళను ఎక్కించుకొంటున్నప్పుడు “ఇంకా ముందుకు నడువు! ముందుకే నడువ్ అంటున్నాడు... ఎక్కడికి పోతాం... వీడి అయ్య ఇంటికి?” అంటూ ముందుకే సర్దుకొనేందుకు స్థలం లేదని గొణుగుతున్న పెండ్లి బృందం వాడితో, “కాళ్ళు, చేతుల్ని చాపుకొని కూర్చోవాలనుకొంటే, అక్కడే మీ మామ ఇంట్లోనే ఉండాల్సింది... బస్సులో ఎందుకెక్కావయ్యా? ఈ బస్ లోపల నేను చెప్పినట్లే వినేది ఉంటది” అంటూ కండక్టర్ కేకల్ని పెట్టాడు. ఎవరూ కండక్టర్ మాటల్ని గంభీరంగా పరిగణించి జగడాన్ని చేయలేదు. కూర్చుని కూర్చుని సుస్తైపోయిన ప్రయాణికు లందరిలో కండక్టర్ మాటలు లఘువుగా (తేలికపాటి) మనో రంజనను కలిగించుతుంది అంతే. మొదలే కండక్టర్ నుంచి వస్తున్న వాగ్బాణాలు కొత్తగా బస్సులోకి ఎక్కినోళ్ళ మీదకు గురౌతున్న దాన్ని చూసి ఆనందిస్తున్నారు.

అయితే ఇప్పుడు కొత్తగా ఈ ఇద్దరి మీద మాత్రం కండక్టర్‌నుంచి ఏ వాగ్బాణాలు దూసుకు రాలేదు. వాళ్ళ ముఖాలలో కనబడుతున్న కాఠిన్యమో, క్రౌర్యమో లేక వాళ్ళ అపరిచిత ముఖాలో... ఏమిటో వాటిలో ఒకటి కండక్టర్ నాలుకకు బ్రేక్‌ను వేసింది. కూర్చునేందుకు జాగాలేక నెట్టుకొని వచ్చి తనకూ, యాలకుల మూటకూ నడుమ నిలబడిన ఆ ఇద్దర్నీ సురేష్ ఒకసారి చూసాడు. తీరా అపరిచితంగా కనబడిన వాళ్ళ గురించి అతనికేమీ అన్పించనేలేదు. ఆ రోడ్‌లో అపరిచిత ముఖాలకు కొరతేలేదు.

బస్‌లోని తోపులాటలలో తూలుతూ, తూలుతూ చివరికి వాళ్ళిద్దరూ సురేష్‌కు చెందిన యాలకుల మూట మీద కూర్చున్నారు.

*(సశేషం)*

# తిక్క శంకరయ్య (సురేష్) ఇతిహాసం (ఏడవ భాగం)



దేశమంతా జెపి (లోకనాయక జయప్రకాశ్ నారాయణ) ఆందోళనలోని సుడిగాలులలో తల్లడిల్లిపోతుంటే, బాటని ప్రొఫెసరైన గంగూలి మాత్రం జేపీని ఫూల్, రియాక్షనరి, స్కౌండ్రల్, విదేశి ఏజెంట్ అని తిట్టుండేవాడు. ఈ విప్లవం (జెపి ఉద్యమం) విజయవంతమైతే, మన ప్రణాళికలన్నీ పది సంవత్సరాలు వెనకకే పోతవని తన శిష్యోత్తములకు ప్రతిదినం ప్రవచనాలను బోధిస్తుండేవాడు. అయితే అంతా ఊహించిన దానికన్నా ఎంతో వేగంతో సంఘటనలు జరిగి దేశం సంపూర్ణ విప్లవం అనే అంచులకు రానే వచ్చింది.

హఠాత్తుగా ఒకరోజున 1975లో (ఈ అనువాదకుడు ఆంధ్రా యూనివర్శిటీలో అప్పుడు ఎం.ఎ. ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు) ఆల్ ఇండియా రేడియోకు చెందిన వివిధ కేంద్రాల నుంచి దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించబడిన దాన్ని ప్రసారంగా చేసాయి.

ఎమర్జెన్సి డిక్లేర్ అయినప్పుడు దాన్లోని పూర్వాపరాలను, పరిణామాలను సరిగా తెల్వని సురేష్, అతని ఇద్దరు మిత్రులూ తక్షణమే గంగూలి సార్‌ను చూడాలని వెళ్ళారు. వీళ్ళు గంగూలిసార్ క్వార్టర్స్‌కు వెళ్ళినప్పుడు, గంగూలి సార్ భయంకరమైన ముఖముద్రను పెట్టుకొని, గంభీరంగా ఎవడో రాజకీయాలోడికి వీరావేశంతో ప్రసంగాల్ని ఇస్తున్నాడు.

"ఇప్పుడు మనం ఉద్యమంలోకి దూకాలి. ఇక ఉత్తిగనే కూర్చునేందుకు కుదరదు. మీకు తెలుసా? మన బాయ్స్ రెడీగా ఉన్నారు. ఎలాగున, ఎక్కడ్నుంచి అనేదంతా

బ్లూప్రింట్‌గా సిద్ధం చేసుకొన్నాం. మాకు మీలాగ నాన్ వయలెన్స్, అహింస... అవన్నీ కుదిరేవి కావు.”

“ఔనండి గంగూలిగారూ... నాన్ వయలెన్స్ గాకుండా మరి ఇంకేంటి చేస్తారు? డైనమేట్స్, తూటాలు ఉండేవన్నీ గవర్నమెంట్ వద్దే కదా... మీరు ఏ విధంగా వయలెన్స్ చేస్తారు? అదేమైనా సఫలం అయ్యేది ఉంటే మాకు చెప్పండి?”

“గవర్నమెంట్ దగ్గర ఎంతుంది మందుగుండు సామాను? మీకు లెక్కను చెప్పనా... మొత్తం దేశంలోని మందుగుండును తీసుకొన్నా అది కేవలం ఏడు నిమిషాలకు మాత్రమే ఫైరింగ్‌కు ఉపయోగపడ్తది. ఓన్లీ సెవన్ మినిట్స్... దానికెందుకు (ఆ మందుగుండుకు) మనం భయపడాలి?”

“బెదిరే ప్రశ్న కాదండి. మీరు ఇలాగున చెప్పుకొంటూ తిరిగితే, ఎవరెవరో చేసిన అనాచారాలన్నీ తెచ్చి మీ మెడకే చుట్టుతారు. ఎమర్జెన్సీ అంటే మోపబడిన ఆరోపణలు నిజమో అబద్ధమో అనే విచారణ సహితం ఉండవు కదండి”

“నాన్‌సెన్స్... దీనికన్నా ఎంతో కష్టాలను మావో చైనాలో అనుభవించాడు. దానికంతా ఏమేమి తిరుమంత్రాలు అనేది స్పష్టంగా రాసాడు. చెప్పాడు. మన యువకులకు ఒక మాటను చెప్తే సరి. మన యువకులు విధ్వంసక కృత్యాలలో పాలుపంచుకొంటారు.”

“ఔనండి, మిలిటరీ అంటే, పోలీసు అంటే వాళ్ళకు గ్రౌండ్ లెవల్‌లో ట్రైనింగ్ ఉంటది కదా! మీరెప్పుడైనా తుపాకి పట్టుకొన్నారా? మీ యువకులకు ట్రైనింగ్ ఉందా? చెప్పండి...”

“మా యువకులు కారంపొడితో పోలీసోళ్ళ లాఠిచార్జీలను ఎదుర్కొంటారు. పోలీసోళ్ళు, మిలిటరీ వాళ్ళు ఎంతైనా జీతాలకే ఉండేటోళ్ళు. ఐడియాలజీతో ఫైట్ చేసే మన యువకులను ఈ జీతగాళ్ళతో పోలికగా చేస్తామా....!”

“ఐసీ! ఐసీ!” అన్నాడు ఆ వచ్చినోడు. గంగూలి జవాబులు పాఠాల్ని చదివి పరీక్షలలో రాసే జవాబులన్నట్లుగా ఆ వచ్చినోడికి కనబడినవి. పరీక్షలకూ, జీవితానికి వ్యత్యాసం తెలియని మాష్టారుగా గంగూలి కనబడుటం లేదు. అదే గాకుండా సురేషూ, అతని మిత్రబృందమూ అక్కడికి వచ్చి తలుపు తట్టినప్పుడు, భయంతో గలిబిలిగా డోర్ తెరిచేముందు కిటికీ నుంచి చూసాడు గంగూలిసార్. సురేష్‌కు చెందిన బృందం తన ఇంటికి రావటమే ఒక పెద్ద సాహసం అన్నట్లుగా మాట్లాడి, ఇంటిచెంతన తిరుగుతున్నోళ్ళంతా సిఐడీలలాగ భావించుకొన్నది... ఇవన్నీ చూసిన మీదట ఆ వచ్చిన రాజకీయ నాయకుడికి మాట్లాడేందుకు ఉత్సాహమేమి కలగలేదు. “పర్వాలేదు, కూర్చోండి, కూర్చోండి.. ఈ యువక బృందం మనవాళ్ళే” అని గంగూలి సార్ అంటున్నా విన్పించు కోకుండానే అందరికీ నమస్కారం పెట్టి అతను ఉసూరుమంటూ నిర్గమించాడు.

సురేష్ లోనికి వచ్చి కూర్చున్నప్పుడు గంగూలి సార్ బాయ్స్ బాయ్స్ అని చెపుతుంది తమను ఉద్దేశించే అనేది అతనికి తెల్వదు. ఆ రాజకీయాలోడు వెళ్ళిపోయిన మీదట

సురేష్ మరియు అతని మిత్రబృందం వైపుకి తిరిగి "చూసారుగా... పొలిటీషియన్స్ అందరూ నా వద్దకు రాజకీయాల తీర్మానాలను పొందేందుకని వస్తుంటారులే! ఇప్పటివరకూ ఈ బెంగాలోడు ఏదో చెప్తాడులే అని ఉదాసీనం (నిర్లక్ష్యాన్ని) చేస్తుండేవారు. ఇప్పుడు అర్థమౌతుంది వీళ్ళకు, నా ఆలోచనారీతి!" అంటూ ఏదో ప్రేమ ప్రకరణాన్ని తెల్పినోడిలాగ, గర్వంతో యువకులకు కన్నుగొట్టూ చెప్పాడు. "ఇకముందు మాత్రం మీరందరూ ఎంతో కేర్‌ఫుల్‌గా ఉండాలి. ఏమైనా ఉంటే చీకటి పడిన తర్వాతే ఇక్కడికి రండి. వుయ్ మస్ట్ గో టు అండర్‌గ్రౌండ్. నేనిక ముందు ఎక్కడుంటాను, ఏమి చేస్తాను అనేది చెప్పేందుకు కుదర్దు" అంటూ అటు ఇటు చూస్తూ గుసగుసలతో హెచ్చరించాడు ఆ బృందాన్ని.

సురేషూ అతని మిత్రులు గంగూలి సార్ మాటలను విని ఎంతగానో ఉప్పొంగిపోయారు...!

* * *

ఖుర్దూస్‌డి ఘాటి ఎక్స్‌ప్రెస్‌లో కూర్చున్న సురేష్ తనకు కొద్ది దూరంలోనే కూర్చున్న గౌరి వైపుకు చూడటంతప్పితే, అతని మనస్సు తన మూటల మీద కూర్చున్న అగంతకులు లాగనే తనూ ఈ ప్రాంతంకు వచ్చినదాన్ని, అందుకు కారణాల్ని జ్ఞాపకంలోకి తెచ్చుకోసాగాడు. జరిగిన దాన్నంతా గుర్తుకు తెచ్చుకొంటుంటే పరమానందయ్య శిష్యుల కతలాగ అన్పించి సిగ్గూ, నవ్వూ రెండూ రాసాగినవి. కాలం గడిచేకొద్దీ పాతదంతా కామెడిలాగ కనబడుతుంది కదా! అదే నా జీవితంలోని ట్రాజిడి అని మనస్సులో అనుకోసాగాడు.

గంగూలి సార్‌కు చెందిన మావో తరహా విప్లవాన్ని వదలిన పిమ్మట గౌరిని పెళ్ళి చేసుకొనేందుకు ఎంతో వీరావేశంగా పోరాటాన్ని చేసి హీరో మాదిరిగా వివాహమాడతానని అనుకొన్న అతనికి అక్కడా ఫూల్‌గానే మారింది గుర్తుకు వచ్చింది నిధానంగా. బస్సులో కూర్చున్న సురేష్‌కు గుర్తుకొచ్చినదంతా నిష్కారణంగానో, లేకపోతే సకారణంగానో కనబడి సిగ్గును తెప్పించింది. అర్ధాంగి మీద కోపం వచ్చి "ఈ దరిద్రపుదాని దశ నుంచే ఇవన్నీ అయినవి" అంటూ గొణుక్కోసాగాడు. సురేష్ చెప్పిన దాన్నంతా గౌరి నమ్ముకొని 'సరే' అని సమ్మతించినందునే సురేష్‌లోని పిచ్చి పిచ్చి ఆటలు అడ్డు అదుపు లేకనే ముందుకే వెళ్తుంటవని ఇతరులు అనుకొంటుండేవారు. సురేషుకూ అప్పుడప్పుడు అలాగే అన్పించి కోపం వస్తుండేది. ఎంతెంతగానో తనలో ఉండేటి ఆదర్శాలన్నిటీ ఈమె కోసమని త్యాగం చేసానని కోపంతో యోచించుకొంటూ, ఆ ఉన్నత ఆదర్శాల మీద జ్ఞాపకాల్ని చేసుకొంటుంటే తక్షణం గంగూలి సార్ తలలోకి రాగా ఆ ఆదర్శాల మీద అతనిలో సిగ్గు కలిగింది. 'ధూత్ తేరి' అంటూ ఆ జ్ఞాపకాలకు బ్రేక్ వేసి ప్రస్తుతం తాను చేయాల్సిన కార్యం మీద శ్రద్ధ పెడ్దామని పాత జ్ఞాపకాల దొంతరనుంచి బయటపడి, వర్తమానం

లోకి దిగినా ఖుద్దూస్‌డి ఎక్స్‌ప్రెస్ ఇంకా ఘర్జనలతో ఘాట్ మలుపులలో దేగుతూ, ప్రాకుతూనే పోతుంది. సురేష్‌లో ఇది ఎప్పటికీ లక్ష్యానికి తలుపే (ముట్టే) పయనమే అని అన్పించలేదు.

* * *

సురేష్ ఒక విశ్వవిద్యాలయంలో ఎం.ఎ పదవీధరుడు అని అంటే, వింటున్న అందరిలోనూ ఆశ్చర్యం కలిగేది సహజమేలే! అయితే అతని కథను పూర్తిగా తెల్సినోళ్ళు మాత్రం మొదట్లో ఆశ్చర్యం పొందినా కొంతకాలంలోనే ఇదొక మెంటల్‌కేసు అని నిర్ణయించి ఆశ్చర్యాన్ని పడేదాన్ని నిల్పేసారు. అయితే ఎవరు ఏమి తెల్సుకొంటే ఏమిటట! సురేష్‌కు మాత్రం కలలు కంటూనే, పిచ్చి పనులను వెంబడిస్తూనే, వాట్ని విడిచేది లేదుకదా!

ఇలాగైతే నీ పాడు నువ్వే చూసుకో అని అతని తండ్రి ఇచ్చిన పది లక్షల రూపాయల్ని తినక, తాగక, జుగారి సహా ఆడకనే, కొంతకాలానికే ఆ డబ్బును అదృశ్యంగా చేసింది ఎలాగునో అనేదాన్ని యోచించండి. సురేష్ మలేషియా నుంచి వచ్చినోడు. అతని తండ్రి కన్నడిగుడే అయినా మలేషియాకు వెళ్ళి రబ్బర్ తోటలను వేసి, అక్కడే నివాసం చేసుకొని ఎన్నో సంవత్సరాలు గడిచినవి. మలేషియా దేశంనుంచి స్కాలర్‌షిప్ మీద మైసూరు విశ్వవిద్యాలయంలో చదివేందుకు వచ్చిన సురేష్ కన్నడ సాహిత్యాన్ని చదివేందుకు ఎంపిక చేసుకొన్నాడు. అప్పుడే అతని తండ్రికి కొడుకొక మెంటల్ కేస్ అనేది తెల్వసాగింది. అయితే తను మలేషియా దేశానికి వలసగా వెళ్ళి రబ్బర్ తోటల్ని వేస్తానని అన్నప్పుడు, తన బంధుబలగమంతా తననూ అదొక మెంటల్ కేసుగానే అనుకొన్నందున ఆ తండ్రి సురేష్ ఆశలకు అడ్డుచెప్పలేదు. మలేషియాలోని ఏదో యూనివర్శిటీలో ద్రావిడభాషకు ఒక డిపార్ట్‌మెంట్ తెరుస్తారని, అప్పుడు కన్నడ భాషను అధ్యయనం చేసినోడికి ఎంతో స్కోప్ ఉంటుందని సురేష్ తండ్రితో అన్నాడు. అతని తండ్రికి ఇతను యూనివర్శిటీలో చాకిరి చేసి పెరిగేది ఏమీ అక్కర్లేదు. అయినా ఇతని పిచ్చికోరికకూ, అభిలాషకు ఏదో ఒక ఉద్దేశం ఉన్నదాన్ని గమనించి ఆ తండ్రి నెమ్మదించాడు.

కన్నడ సాహిత్యంను అధ్యయనం చేసేందుకు వచ్చిన సురేష్ చివరికి పశ్చిమకనుమలలోని 'కుమరి' దగ్గర యాలకుల్ని పండించేందుకు నిలబడింది అదొక విచిత్ర కథేనండి!

అతని ఈ మార్పులకు అదొక ముఖ్యకారణం అతని గురువైన బాటని అధ్యాపకుడిగా ఉండేటి గంగూలి సారే అని చెప్పొచ్చు. కన్నడ సాహిత్యాన్ని చదువుతున్నోడికి బాటని ప్రొఫెసర్‌తో సాన్నిధ్యం ఎలాగని ఆశ్చర్యపడే అగత్యమే లేదు. ఎందుకంటే ఇటువంటి విచిత్రాలు సురేష్ జీవితంలో ప్రతి నిత్యం జరుగుతూనే ఉండేవి. అదేంటో అతని నసీబే

అటువంటిదేమో! లేకపోతే అంతట్నీ తెలుసుకోవాలన్నట్లుగా అతనిలోని అతీతమైన బుద్ధికి చెందిన పిచ్చో అనేది చెప్పేందుకు కుదరదు. ఇరవైనాలుగు గంటలూ రేపో, మాపో దేశంలో విప్లవం గ్యారెంటి అని చెపుతుండే గంగూలి సార్ మాటలకు మోజుపడిన సురేష్, తనూ ఒక క్రాంతికారి నక్సలైట్‌నని చెప్పుకొంటూ తిరుగుతుండేవాడు. అయితే ఇతను మలేషియా వాడైనందున ఇండియాలో విప్లవంను చేసేది ఎలాగున అనేది అనుచరులలో పెద్దదైన ప్రశ్నగా ఉంటుండేది. అంతలోనే అతని ఊహలకు వ్యతిరేక దిశెలో మలేషియాలో రాజకీయ విప్లవం సంభవించి, అక్కడున్న భారతీయులందర్నీ పారద్రోలారు. పుణ్యానికి ఆస్తిపాస్తులన్నిట్నీ అమ్మేసుకొని డబ్బును, ఇంటి సామానును తమ తమ దేశాలకు తరలించుకొనేందుకు ఆ దేశంలోని నూతన ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున సురేష్‌డి తండ్రి బికారిలాగ, నిరాశ్రితుడిలాగ భారతదేశంకు వచ్చే పరిస్థితి తప్పింది. అదే సమయంలో అరబ్బుల – ఇజ్రాయిల్ నడుమ యుద్ధం జరిగినందున భారతదేశంలోని రూపాయి విలువ పడిపోయి, సురేష్‌డి నాయన తెచ్చిన అమెరికన్ డాలర్లకు ఎంతగానో మారకపు డబ్బు లభించింది. ఇండియాకు తిరిగొచ్చిన అతని తండ్రి బెంగుళూరులోనే నివాసం చేసుకొన్న మీదట, సురేష్ మైసూరులో చదువుతున్న దానికి విరుద్ధంగా చేస్తున్న క్రాంతికారి కార్యాలను విని రేగిపోయాడు. మలేషియాలో విప్లవ జ్వాలలలోని వేడిసెగలు బాగా తాకినందున, ఆయనకు మరలా తన కుమారుడు దాన్నే జపించేది చూసి కోపం నెత్తికి అంటుకొంది. నీ భాగాన్ని నువ్వు తీసుకొని ఇంట్లోంచి వెళ్ళిపో అని చెప్పాడు.

తండ్రి సంపాదించిన ఆస్తిలో భాగాన్ని తీసుకొనేది విప్లవకారులకు తగనిదని భావిస్తూ సురేష్ తన వాటాకు చెందిన డబ్బును నిరాకరించాడు.

ఇండియాలో ఎమర్జెన్సీని ప్రకటించిన రెండు రోజులలోనే గంగూలిసార్ సెలవుపెట్టి యూనివర్శిటి నుంచి మాయమైయ్యాడు. సురేష్‌తో రేపో ఎల్లుండో విప్లవం దేశమంతా వ్యాపించుకొంటదని చక్కటి కాలావధితో చెపుతుండే గంగూలి, ఎమర్జెన్సీ విరుద్ధంగా ఒక ట్రెండు గంటలలోనే అది ఆ మావో విప్లవం సమీపంలోనే ఉందని, విప్లవం ఫలిస్తుందని చెప్పటాన్ని చేయసాగాడు. ఎంతో భయస్థుడైన గంగూలితో నీ పేరు కూడా అరెస్ట్ లిస్ట్‌లో ఉందని ఎవరో చెప్పగా, తక్షణమే యూనివర్శిటీకి సెలవు పెట్టి, బంగాళంకు పారిపోయాడనేది సురేష్‌కు గుర్తుకాలేదు. రెండు వారాలు గడిచిన తర్వాత మెల్లగా మరలా మైసూరుకు చేరుకొన్న గంగూలి ఇంకేంటి విప్లవం రానున్నదని, విప్లవకారులంతా ఇప్పటికే నగరాల్ని వదిలి గ్రామాంతరాలలోకి జేరుకొన్నారని గుసగుసగా టాప్ సీక్రెట్లను చెప్పే రీతిలో చెప్పాడు. ఎం.ఏను ముగించి, పిహెచ్.డి చేస్తున్న సురేష్‌కు ఎలాగైనా యూనివర్శిటీకి గుడ్‌బై చెప్పేందుకు గ్రామాంతర వాసంలోకి జొరబడేది ఒక నెపంగా కావాల్సిఉంది.

క్రాంతిని చేయాలనుకొంటే అడవులున్న ప్రాంతాలనుంచే ఆరంభించేది ఎప్పటికీ శ్రేయస్కరం అని చేగువిరా, మావో, వియత్నాంకు చెందిన హోచిమిన్ మొదలైన ప్రశిద్ధుల ఉదాహరణలన్నిట్నీ చెప్తూ ఎలాగున గెరిల్లా యుద్ధం చేయాలి, ఎలాగున గ్రామాల్ని వశం చేసుకొని వాళ్ళకు (ఆ పల్లెవాసులకు) శిక్షణ ఇవ్వాలి, ఎలాగున గ్రామసీమలనుంచి పట్టణాల వైపుకు విస్తరించుకొంటూ రావాలి... ఇత్యాది వివరాలన్నిట్నీ సురేష్ మెదడులో నింపాడు గంగూలిసార్. "టెలిఫోన్ వైర్లను కట్‌చేసి, దార్లోని ఒక ట్రెండు కల్వర్ట్‌లను బ్లాస్ట్‌చేస్తే చాలు, గ్రామాలన్నీ లిబరేట్ అయ్యి మన జతగా చేరుకొంటవి. ఆ తర్వాత ఏమి చేయాలో మీకు గుర్తే కదా! మావో రాసిన రెడ్‌బుక్ లోని సెవంత్ చాప్టర్‌ను ఫాలో చేయండి" అని వాళ్ళ మెదళ్ళను తినేసి ఈ తిక్క శిష్యబృందాన్ని వాళ్ళ వాళ్ళ చదువుల నుంచి విముఖులుగా చేసి గ్రామాలవైపుకు సాగనంపాడు. దక్షిణ కన్నడ జిల్లాలోని 'విట్ల' దగ్గర ఏదో కంపెనీకి చెందిన తోటలో మేనేజర్ డ్యూటీని చేస్తానని తండ్రి నుంచి శిఫారస్ లెటర్ను తీసుకొని సురేష్ విప్లవాన్ని చేసేందుకని ప్రశస్తమైన జాగాను వెతికేందుకు బయల్దేరాడు.

మైసూరు నుంచి వస్తున్నప్పుడు ఘాట్‌లోని తగ్గులలో బస్సు సముద్ర మట్టంకు దిగుతూ వస్తుంటే సురేష్‌లోని మనస్సు సంపూర్ణంగా మార్పును చేసుకొంది. ఎమర్జెన్సీలో మొత్తం భారతావని అంతా కుతకుతలాడుతూ మార్పుకని ఎదురు చూస్తుంది అని గంగూలిసార్ చెప్పింది ఎందుకో సరిగా కన్పించలేదు ఇక్కడ అతనికి. ఎవరిలోనూ దేశంలో ఎమర్జెన్సీ ఉందనేది సహా గుర్తైనట్లుగా కనబడటం లేదు ఇక్కడ. ఒకవైపు నుంచి ఒకటొకటిగా గ్రామాలన్నిట్నీ లిబరేట్ చేస్తూ పట్టణాల వైపుకు చొచ్చుకుపోండి అనే ఉపదేశాలతో, మావో చేసిన టెక్నిక్‌లను చేయండని చెప్పిన గంగూలి సార్‌లోని పలుకులు, ఆ మావో పుస్తకంలోని ధాటి ఎంతో గంభీరంతో యోచించినా అవి అపహాస్యాన్ని పొందేవిగా సురేష్‌కు కనబడసాగినవి.

అయితే ఏమి చేయాలి? క్రాంతికి గుడ్‌బై చెప్పి, మావో పుస్తకంలోని సెవెంత్‌చాప్టర్‌కు టాటా, బైబైలను చెప్పి మరలా స్వంత ఊరుకు వెళ్ళేది జరగనిపని. కొత్తదేమైనా పిచ్చాట మనస్సులోకి జొరబడేవరకూ కాలాన్ని గడుపుతానని అనుకొంటూ, తండ్రి రాసి ఇచ్చిన శిఫారస్ లెటరు చూపించి, ఒక కంపెనీకి చెందిన రబ్బర్‌తోటలో పనికి కుదిరాడు. ఆ తోటకు డైరెక్టర్‌గా ఉన్నోడి కూతురే గౌరి. సురేష్‌కు గౌరిని ఇచ్చి వివాహం చేసేందుకని ఆ డైరెక్టర్ కొన్నిరోజుల క్రితమే సురేష్ తండ్రి వద్ద ఆ విషయాల్ని ముచ్చటించింది అతనికి (సురేష్‌కు) తెల్వదు కదా!

*(సశేషం)*

# పురాతనమైన ఫైళ్ళు (ఎనిమిదవ భాగం)



ఈ ఎం.ఎ పోస్ట్ గ్రాడ్యుయేట్ దోణినదిలో చేపల్ని పట్టేందుకు వెళ్ళటాన్ని చేయటం మొదలుపెట్టినప్పుడు, రబ్బర్ ప్లాంటేషన్‌కు ఎం.డి. అయిన విఠలరైకు నిజంగానే తలనొప్పి మొదలైంది కదా! బి బ్లాక్ మేనేజరేమో సురేష్ మరియు తన కూతురైన గౌరి ఎంతో అన్యోన్యంగా ఉన్నారనే సమాచారాన్ని తెలిపినప్పుడు, ఆ ఎం.డి.కి అది ఎంతగానో అసహ్యంగా, వ్యధగా కాలేదు. "మంచి కుర్రోడు. బాగా చదివినోడు... వాళ్ళ నాయనేమో ఇతడ్ని మెంటలోడని చెప్పినా, పెళ్ళిగాని యువకులు ఎల్లప్పుడూ ఏవేవో పిచ్చిపనులనే చేస్తుంటారులే! తమ భావాలకు విరుద్ధంగా కొడుకులు డైరెక్ట్‌గా ప్రవర్తిస్తుంటే, తండ్రులు అలాగే అనుకొనేది సహజం!" అని యోచించసాగాడు ఆ ఎం.డి. డ్యూటీలో జాయిన్ అయిన కొత్తలో ఈ మహానుభావుడు (సురేష్) గౌరికి ఎంతో సరైనోడిలాగనే ఆ ఎం.డి.కి అన్పించింది. ఆ ఎం.డి.కి ఇతని తిక్కల పనుల మొదటి జాడ దొరికింది, ఈ అవివేకి దోణినది ఒడ్డున ఏదో చేస్తూ తిరుగుతూ ఉన్నాడు అనే సమాచారం వచ్చిన మీదట మాత్రమే!

దోణినది జాడను పట్టుకొని ఎంతోమంది పాడైపోయి పాపర్లగా (దివాళులగా) మారి, పిచ్చోళ్ళ లాగ భార్యాబిడ్డల్ని వీధిపాలు చేసింది ఈ మ్యానేజింగ్ డైరెక్టర్ కళ్ళారా

చూసియున్నాడు. మనిషి జొరబడలేనంతటి ఈ ఘోరారణ్యంలో, అగమ్యమైన పర్వతశ్రేణులలోని భీకర శిలలనుంచి, లోయలనుంచి ప్రవహిస్తుండే నూరారు వాగులు, వంకలే దోణినదికి మూలం. దోణినది దాని పాటికది ప్రవహించుకొంటూ పోతుంటే వితలరైకు దానిమీద ఏమి కోపం ఉండేదికాదు. అయితే దాని మూలాన్ని తెల్సుకొనేందుకని వెళ్ళిన జనం పాడైపోయినదానికి వేరే ఒక విశిష్ట కారణం ఉంది.

ఆ బీభత్సమైన నది వానాకాలంలో భయంకరమైన ప్రవాహంతో పోతుంటే, అప్పుడప్పుడు ఒకొక ఎర్రటి రత్నాలను తెచ్చి ఇసుకమేట మీద పడేసి పోతుండేది. భగభగమండుతున్న కాంతులు లాగ కనబడే ఈ రత్నాలను చూసినోడి కథ శాశ్వతంగా ముగిసిపోయినట్లుగా ఉంటుండేది. ఆ ఎర్రటి రతనాలలోని గురుత్వాకర్షణకు లోబడినోడు ఎవరికీ దాని వివరాలను చెప్పేటోడు కాదు. దాని వ్యామోహంను విడిచిపెట్టేది సాధ్యంకాదు వారిలో. అందుచేత దోణినది ఒడ్డును పట్టుకొని వెళ్ళినోడ్ని మరలా చూసేదే అసాధ్యం.

ఆ అడవిలో ఒకచోట ఒక లత ఉందట! అది అకస్మాత్తుగా ఎవరికైనా తాకితే, తాకినోడికి తను అప్పటివరకూ వచ్చిన దారిని పూర్తిగా మరిచిపోతాడట. అందుచేత పశువులు, దూడలు కనబడకుండా పోయినా అక్కడుండే జనం దోణినది ఒడ్డును పట్టుకొని ఏ రోజైనా ఆ ధట్టారణ్యంలోకి కాలినడకన ఆ పశువులను వెతికేందుకు వెళ్తుండేవారు కాదు. ఎందుకంటే ఎన్నోసార్లు కనబడకుండా పోయిన పశువులే మరలా వెనుదిరిగి వచ్చినా, వాట్ని వెతికేందుకని వెళ్ళినోళ్ళెవ్వరూ వెనుదిరిగి రాలేదు. ఎందుకు దోణినది మూలాన్ని పట్టుకొని ఎవరైనా ఉన్నట్లున్నట్లే అదృశ్యమైపోతారో ఇప్పటికీ ఎవరికీ సరిగా శాస్త్రీయంగా గుర్తుకాదు. ఎందుకంటే అదృశ్యమైనోళ్ళు, ఎవరితోనూ ఇప్పటివరకూ ఏమి చెప్పి వెళ్ళలేదు కదా!

ఇది అస్పష్టంగా కొద్దికొద్దిగా వెలుగులోకి వచ్చింది కూడా మంగళూరు –బెంగుళూరు రైలు మార్గాన్ని వేసేందుకు ఆ అడవిలోని గిరుల నెత్తి మీద కార్యారంభాన్ని చేసినందునే కదా! అప్పటికప్పుడే పనోళ్ళు, ఓవర్సీయర్లు, కొన్నిసార్లు జూనియర్ ఇంజనీర్లు అదృశ్యమై పోయినప్పుడు... దానిమీద, గంజాయి తోటలనుంచి ఆ ఎరుపు రతనాలు, వజ్రాల వరకూ నూరారు కతలు పుట్టినవి. ఆ కతలలో ఎరుపు రతనాలను చూసి ఆ దోణినది మూలాన్ని కనుగొన్నారనేది ఒక కతగా వచ్చింది. సొరంగాల్ని తవ్వేందుకని తెచ్చిన డైనమెట్లను దొంగిలించి దోణినదిలో వాట్ని పేల్చి చేపల్ని పట్టేందుకు వెళ్ళిన ఓవర్ సీయరు, ఒక వర్కరు అదృశ్యమైపోయారు. దోణినది అంచున (ఒడ్డున) వాళ్ళకు వజ్రాలు దొరికి, ఆ ఇద్దరూ 'దండేగుంట' వైపునుంచి అడవిలోకి వెళ్ళారని అందరూ అనుకొంటుండేవారు. వీటిలో (ఈ కతలలో) నిజాలెన్ని, అబద్ధాలెన్ని అనేది తెలియక చివరికి గవర్నమెంట్ సి.ఐ.డి. తనిఖీని చేయించింది. అయితే దాన్నుంచి ఋజువైంది

డిపార్ట్‌మెంట్ స్టోర్ నుంచి డైనమేట్లు మాయమైందనేది మాత్రమే!

ఈ దోణినది ప్రకరణాలకు పెద్ద చరిత్రే ఉండొచ్చు. దీని పాతపేరు 'రత్నమూల' అని అనుకొంటే ఈ ఘోరారణ్యంలోని కతలలో ఒక శాతమైనా వాస్తవాంశాలు ఉండొచ్చేమో! మావో రాసిన రెడ్‌బుక్‌లోని ఏడో అధ్యాయంను కార్యగతం చేసేందుకు అన్నిట్నీ వదిలేసుకొని సురేష్ ఇక్కడకు వచ్చింది అతడి విధిరాత అని విధిలో నమ్మకం లేనోళ్ళకూ ఒకొకసారి అన్పిస్తుండేది.

ఈ తోటకు వచ్చిన తర్వాత ఒకట్రెండు రోజులు అందరూ అన్నంను తినే మనుషుల లాగనే సర్వసామాన్యంగానే, సాధారణంగానే నడుచుకొంటుంటే ఇతను (సురేష్) ఉన్నట్లున్నట్లుగా అడ్డదారులను పట్టుకొంది ఎందుకు అని ఆ ఎం.డి. అయిన విఠలరై కుతూహలంతో ఆలోచించాడు. విరామం దొరికితే దోణినది ఒడ్డున కూర్చున్నట్లుగా లేదు అతను. అలాగైతే నిజంగా ఇతనికి అక్కడ ఏమైనా ఎరుపు రతనాలు (కెంపులు) దొరికి ఉండొచ్చా? లేకపోతే కట్టు కథల్ని నమ్ముకొని కాలహరణం చేస్తున్నాడేమో? గౌరి దగ్గర కూడా ఏమైనా నోరు విప్పిఉండొచ్చేమోనని కూతుర్ని అడిగి చూసాడు. ఆమేమో ఇతను చేపల్ని పట్టేందుకు పోతున్నాడని చెప్పింది. ఈ వయస్సులో సురేష్ గౌరి చెంత ప్రేమ పురాణాన్ని చేస్తూ కాలాన్ని గడిపేది వదిలి, చేపల్ని పట్టుకొనే దాంట్లో ఎక్కువగా ఉత్సాహాన్ని చూపెట్టున్నందున విఠలరైకు ఎంతో అసహజంగా కనబడింది. అతని తండ్రి ఇతడ్ని తిక్కశంకరయ్య అని చెప్పిన దాంట్లో నిజమూ ఉండొచ్చనే అనుమానం అతనిలో ప్రారంభమైంది. తన కూతురుకు కాబోయే మొగుడైన సురేష్ గురించి తను అనుకున్న మంచి మాటలన్నీ అబద్ధాలు లాగనే అతనికి స్పష్టమైంది. అయితే అతనిమీద అనుమానించేది చేయాలంటే, అన్నిట్నీ అనుమానించాలేమో కదా! 'జుగారిక్రాస్' లోని స్మగ్లింగ్ వ్యవహారాల దశనుంచి విఠలరైకు అతని (సురేష్) నడవడికలో అర్థంఏమిటనేది స్పష్టంగా ఊహించేది మాత్రం కుదరటం లేదు.

ఏమైనాకానీ... ఇక మీదట కొద్దిగా బిగువుతో ఉండాలని నిర్ణయించుకొన్నాడు ఆ ఎం.డి. గౌరి వయస్సులో ఉన్న యువతి. అతనితో కల్సి తిరుగుతుంటే చూసినోళ్ళు ఏమనుకుంటారో అని భావించుకోసాగాడు విఠలరైగారు.

* * *

సురేష్ దోణినది ఒడ్డున చేపల్ని పట్టేందుకు వెళ్తుంది నిజమే!

అతనున్న కంపెని తోట ఒకానొక కాలంలో యూరోపియన్ దొరకు చెందినదట. అక్కడ ఆఫీస్ లోపల మూటలుగా కట్టిబడిఉన్న 'పురాతన కాలంలోని ఫైళ్ళు' అన్నిట్నీ ఒకసారి ఉత్తిగనే కుతుహలంగా సురేష్ తిరగేసి చదివాడు. సుమారు మూడువందల సంవత్సరాల వెనుకటి ఫైళ్ళు అవి. ఎక్కువశాతం వాటిలో ఉన్నది తోటలకు సంబంధించిన

లెక్కలు, పనోళ్ళ వేతనాలు... మొదలైన విషయాలే. వాటితో ఒక దుమ్ము పట్టిన గాజు బీరువాలో చేపల్ని పట్టేందుకు రకరకాలైన గాలాలు, కోడినరంతో చేసిన దారాలు, జతగా ఒకడైరి మరియు ఎవరో రాసి పెట్టిన వివరాలతో ఉన్ననోట్సు, కామెంట్స్... ఇవన్నీ అక్కడ ఆ బీరువాలో అతనికి దొరికినవి.

సురేష్‌లోని స్వధర్మాలన్నీ (పరిశోధన బుద్ధి) ఒక్కసారిగా మరలా అతనిలో పురివిప్పినవి. గంగూలి అప్పగించిన మావో సాహిత్యాన్ని ఎలాగున కుతూహలంతో, శ్రద్ధగా చదివాడో  అలాగునే వీట్ని చదవసాగాడు. మొదటగా ఆ యూరోపియన్ దొర, ఇండియా దేశంలోని మహిళల మీద ఏ దాపరికాలు లేకుండా రాసిన డైరి అతడ్ని ఆకర్షించింది.  చదువుతూ ముందుకు సాగుతుంటే ఆ డైరీని రాసినోడి మనస్సు కేవలం భారతదేశంలో మజా చేసేందుకు వచ్చిన ఒక యూరోపియన్ మనస్సులాగ కనబడలేదు. అప్పటి కాలంలోని పడమటి కనుమలలో, ఆ ఘోరారణ్యంలోని భీకర దుర్గమ సన్నివేశాలలో చావుబతుకుల పోరాటం చేసి, ఇక్కడ ప్లాంటేషన్లను ప్రారంభించింది ఆ డైరిలోని రాతలలో విపులంగా వివరించబడింది. చదువుతు, చదువుతూ పోతుంటే, మూడువందల సంవత్సరాల క్రితం బతికి, మంచి ఉద్దేశాలతో ఆ యూరోపియన్ దొర గడిపిన మనస్సు సురేష్‌లోని అంతఃకరణాన్ని రంజించినట్లుగా చేసింది.

అయితే సురేష్ చకితుడైనది ఆ డైరీని  రాసినోడు 'మహషీర్ 'అనే పేరుతో ఉండే చేప మీద చేసుకొన్న పరిశోధనను చూసిన మీదటే! దోణినదిలో ఉండే ఈ చేపలు హిమాలయాలలో ఉండే నదులనుంచి ఇక్కడి వరకూ వచ్చింది ఎలాగున అని పదే పదే ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, వీట్ని గాలం నుంచి పట్టుకొనేందుకు తనకున్న మిగిలిన జీవితాన్ని దానికే ముడి పెట్టానని అతను (ఆదొర) మహషీర్ చేపల్ని ప్రశంశిస్తూ దోణినదికి చేరే ఏవేవో ఉపనదుల పేర్లను, ఆ దట్టారణ్యంలోని దుర్గమమైన భీకర కనుమలలో ఆయా ఉపనదులు, వాగులు, వంకలు ఉద్భవించే దాని మీదా చెప్తూ (రాస్తూ), వాటి మీద కావ్యాన్ని రాసిన పురాతన కవి 'జిరాజ కవి' అనేవారి అభిప్రాయాన్ని తను పరిపూర్ణంగా ఆమోదించినట్లుగా రాసాడు ఆ డైరీలో.

ఎవరీ 'జిరాజకవి'? కన్నడ సాహిత్యాన్ని ఐదు సంవత్సరాలు ఎంతో శ్రద్ధగా అభ్యాసం చేసిన తనకు గుర్తుకురాని ఈ కవి ఆ పరాయి దేశస్తుడికి (మ్లేచుడికి) ఎలాగున గుర్తైయ్యాడు? కన్నడ భాషను చదివి స్పందించేంతగా ఆ పరాయి దేశస్తుడికి భాషా పాండిత్యం ఉందా?

ఐదు సంవత్సరాలు ప్రాచీన కాలంలోని (మనకు తెలుగులో నన్నయ కవికన్నా ముందే ఉన్నటువంటి) పాతకన్నడంలోని చిక్కులన్నీ చదివి ఉన్నందునో ఏమో... మొత్తానికి 'జిరాజకవి' గురించి సురేష్ ఎక్కువగా తలను వేడెక్కించుకోలేదు.

అయితే ఈ పాశ్చాత్యుడి డైరీలో ఎక్కువగా ఆక్రమించుకొన్న ఆ 'మహషీర్' చేప అంటే ఎటువంటిది? సురేష్‌కు కుతూహలంను అదుపులో పెట్టుకొనేది కుదరక, అక్కడే ఆ గాజు బీరువాలోనే ఉన్న గాలంను, దారాల సహాయంతో అనేక రోజులు దోణినది ఒడ్డున చేపలు పట్టేందుకు వెళ్ళి, అవి దొరకనందున సుస్తైపోయి క్వార్టర్స్‌కు చేరి పడుకొనేవాడు. చేపల్ని పట్టే విధంలో ఇంగ్లీషోళ్ళకు ఉండే శ్రద్ధాసక్తుల మీద అతనికి విపరీతంగా ఆశ్చర్యాన్ని కలిగించింది. హెణ్ణు, హొన్ను, మణ్ణు (మహిళ, బంగారం, భూమి) ఈ మూడు విషయాలే మనిషిలోని మెదడును కొరుకుతవి అని తను అనుకొంటుంటే, ఇదేదో నాలుగో దాని (మహషీర్ చేపమీద) వెనుక పడ్డాడు కదా ఈ దొర అంటూ డైరీని రాసినోడి మీద దోణినది ఒడ్డునుంచి వెనుదిరిగి వస్తున్నప్పుడు సురేష్ ఆశ్చర్యాన్ని చెందుతూ, ఆ ఆలోచనలతోనే నిద్రిస్తుండేవాడు.

అయితే గౌరిని మినహాయిస్తే మరేమి ఇతర ఆసక్తులు లేనందునో ఏమో ఆ దొర రాసిన డైరీని చదువుతూ వెళ్ళాడు సురేష్. నిష్కారణంగా ఆ పురాతన ఫైళ్ళు అతనిలో కుతూహలాన్ని రేగించినవి. దోణినదిలోని ఒడ్డున ఏకాంతంలో కూర్చుని మూడు వందల ఏళ్ళ వెనకటి సన్నివేశాలలోని మనఃస్థితులను కల్పించుకొంటుంటే... అదేమిటో ఒక తరహాలో రోమాంచకంగా కనబడింది అతనికి.

ఒక రోజున ఒక విచిత్ర ఘటన హఠాత్తుగా సంభవించి సురేష్‌కు ఆ డైరీలోని నోట్స్‌లో లిఖించిన ప్రతి పదమూ రేడియం వాచ్‌లోని డైయిల్ లాగ స్వయం ప్రభను ప్రసరింపజేసింది.

సురేష్ ఆ ఘోరారణ్యం లోపలికి ఎంతో దూరంకు వచ్చాడు. ఆ అడవికి లేకపోతే ఆ నదికి ఏదో ఒక విచిత్ర అలౌకికత ఉందని సురేష్‌కు అన్పిస్తుంది. నది ఒడ్డునుంచి అడవిలోపలికి వెళ్తుంటే మనిషికి చెందిన సుప్తప్రజ్ఞ లోతులలోకి దిగినట్లౌతది! చావులోని నిగూఢత్వాన్ని తెల్సుకొన్నట్లుగా అన్పిస్తది. చుట్టూ చిత్రవిచిత్రమైన నల్లటి శిలలు! లక్షల లక్షల సంవత్సరాలనుంచి నీరు ప్రవహించి ప్రవహించి (పారుతూ పారుతూ) అద్దం అన్నట్లుగా అద్దాలు లాగనే మిరమిరా మెరుస్తున్నవి ఆ శిలలు. ఆ శిలల నడుమ ఇరుక్కొని పత్తి ముద్దలన్నట్లుగా నురగలతో ఎగిసెగిసి దోణినది విస్తారమైన లోయలలోకి దూకిపడి, ఆ తర్వాత మందగమనంతో సాగిపోతుండేది. ఆ జలపాతం మడుగు వద్ద గిరగిరా తిప్పి గాలాల్ని విసిరి వేసిన తక్షణమే, దారానికి కట్టిన వెండి స్పూన్ (చెంచా) ఫళఫళా మెరుపు పిల్లలాగ సాయంత్రంలోని ఎండలో మునుగుతూ ఆ మడుగులోని నీళ్ళలో పడింది. సురేష్‌కు గాలం పడింది మాత్రమే గుర్తు! ముందేమైంది అనేదంతా అస్పష్టమే! ఆ మడుగు మధ్యలో పెద్దగా విస్ఫోటనం అయినట్లుగా ఎవరో దఢాల్నే లాగినట్లుగా, నెట్టినట్లుగా

భావన కలిగింది. సురేష్ తత్తరబోయి, తర్వాత స్థిమితానికి వచ్చి, ఏమైందనేది చూసే లోపలే, చేతిలోఉన్న గాలం, దారం అంతా మటుమాయమైంది.

ఎందుకో ఏమిటో అతని గుండె డబడబగా కొట్టుకోసాగింది. నిర్భీతిగానే ఉన్నా అతడి కాళ్ళు, చేతులూ చిన్నగా వణకసాగినవి. అక్కడున్న నిఃశబ్దమో! నీరవమైన ఏకాంతమో! కాల ప్రవాహం అన్నట్లుగా యూరోపియన్ దొర కళ్ళెదురు ఇదే రీతిలో పారుతూనే ఉన్న దోణినది విచిత్ర సన్నిధియో! సురేష్ వీటన్నిట్నీ విశ్లేషణగా చేసుకొని, అర్థంచేసుకొనేందుకు ప్రయత్నించనేలేదు. అయితే ఆ రోజునుంచి సురేష్‌కు ఎందుకు 'మహషీర్' చేపను గురించే యూరోపియన్ రాసిన డైరీలోని నోట్స్‌లో ఎక్కువ భాగం ఆక్రమించుకొంది అనేది అర్థంగాసాగింది. ఎందుకు మిగిలిన (శేష) జీవితాన్నే ఆ చేపకని ముడిపెట్టుకొంటానని పదే పదే అతను రాసుకొంది అర్థం అయ్యింది సురేష్‌కు. ఆ పాత ఫైళ్ళన్నిట్లో అప్పటికప్పుడే ప్రాణ సంచారం కలిగి దానిని రాసిన ఆ దొర ఆలోచనలన్నీ ప్రాణం పోసుకొని నడవసాగినవన్నట్లుగా సురేష్‌కు అన్పించింది.

అయితే ఇతరులలో మాత్రం ఇతనికేమైంది అనేది అర్థంకాలేదు! ఎందుకంటే దాని విషయం సురేష్ ఎవరి వద్దా చకారాన్ని ఎత్తలేదు. అతనికీ చెప్పేది అవసరమే అని అన్పించనూ లేదు.

ఈ పాత ఫైళ్ళను వెతుకుతూ, చదువుతూ ఎవరికీ అర్థంగానటువంటి విచిత్ర వ్యవహారాలలో నిమగ్నమైన సురేష్‌ను, రోజు నుంచి రోజుకు ఇతను తిక్కశంకరయ్యే అనేది విఠలరైకు కచ్చితం కాసాగింది. ఈ పిచ్చోడికి తన బిడ్డను ఇచ్చి లగ్నం చేస్తే, కూతుర్ని శ్మశానానికి పంపినట్లేనని తీర్మానించుకొని, తన ఎచ్చరికల్ని నిర్లక్షించి అతనితో (సురేష్‌తో) మాట్లాడేందుకు పోతుండే కూతురు మీద ఎంతగానో రేగిపోతుండేవారు విఠలరైగారు.

అప్పట్నుంచి సురేష్‌కు, అతనికి నౌకరి ఇచ్చిన విఠలరైకు సంబంధాలు తగ్గిపోసాగినవి. గౌరిని సురేష్ నుంచి విముఖరాలుగా చేసేందుకని వేరే వేరే తరహాలో ఆటంకాల్ని చేయసాగాడు. సురేష్ దోణినది వైపుకు గమనాన్ని పెట్టేది నిల్పేసి, నూతనంగా ప్రారంభమైన ఈ యుద్ధ రంగంవైపుకు ఎక్కువగా దృష్టిని నిల్పాల్సివచ్చింది.

*(సశేషం)*

# ఎలుకల బోను (తొమ్మిదవ భాగం)



గౌరి బస్సులోపల ఉన్న అస్తవ్యస్తంకు విసుగు చెంది, మొగుడి వైపుకు చూసింది. సురేష్‌కు, తనకు నడుమ ఎవరో ఇద్దరు అడ్డంగా కూర్చున్నందున సురేష్ కన్పించటంలేదు. అడ్డంగా కూర్చున్న ఆ ఇద్దరి ముఖాల్ని చూసింది. వాళ్ళను చూసిన క్షణమే ఆమెకు మొదటగా వీళ్ళిద్దరూ ఈ ప్రాంతానికి అపరిచితులని, రెండోది వాళ్ళిద్దరూ మంచోళ్ళు కాదని, యువతుల్ని ప్రలోభపెట్టి బొంబాయికు తరలించేది, అంతేగాకుండా గంజాయి, దొంగనోట్లు, బిస్కట్ల బంగారం... ఇలాగున ఇక్కడ నడిచే నూరారు వ్యవహారాలలో ఏదో ఒక దానికి సంబంధించినోళ్ళు వీళ్ళు అని ఆమెకు స్పష్టంగా అన్పించింది. అయితే ఆమెలో బెదురు ఏమీ లేదు. స్త్రీసహజమైన అదొక గుణం మాత్రం ఆమెలో లేనేలేదు. మంగళూరులో డిగ్రీలో మైక్రోబయాలజి చదువుతున్న ఈమె సెలవలకని ఊరికి వచ్చినప్పుడు ఆమెకు ఏమనిపించిందో ఏమో, మరలా చదివేందుకు పోనేలేదు. విఠలరైగారు ఒకట్రెండుసార్లు చెప్పి చూచాడు. ఇంతగా చదివి, ఇప్పుడు మధ్యలో చదువు ఆపగూడదు అని ఉద్బోధించాడు. అయితే ఆయనకు బాగానే గుర్తు. ఈమె ఒకసారి నిర్ణయించుకొంటే ఎవరి మాటాల్ని వినేది లేదని. సురేష్ నుంచి విముఖరాలుగా చేసేందుకు ప్రయత్నించి నప్పుడూ విఠలరైగారు ఇదే వ్యతిరేకాన్ని అనుభవించాల్సి వచ్చింది. ఎంతెంతోళ్ళనో

(ఐ.ఎ.ఎస్‌లు, ఐ.పి.ఎస్‌లు) పెళ్ళి చేసుకొనేందుకు తిరస్కరించిన ఈమె, సురేష్‌ను తప్పితే వేరెవర్ని మనువాడేది లేదని హఠాన్ని చేసింది. వివాహం అనివార్యమైనప్పుడు, భార్యను కట్టుకొని వీధిలో పడ్డాడని సురేష్ తండ్రే ముందుకొచ్చి ఆ నవదంపతులకు పుత్రుడి భాగంలోని పది లక్షల్ని ఇచ్చి, ఇక ముందైనా రబ్బరు తోట వేసి మంచిగా స్థిమితంగా ఉండండని ఆ భార్యాభర్తలిద్దరికీ ఆ శుభ దినాన బుద్ధివాదం చెప్పాడు.

సురేష్ రబ్బర్ తోటను వేసేందుకని అడవి అంచున భూమి కొన్నాడు. ఉత్తిగనే పదిలక్షల్ని బ్యాంక్‌లో ఫిక్సెడ్ డిపాజిట్‌గా వేసుంటే, సురేష్ గౌరికి ఉదర పోషణ ఖర్చులకు సరిపడేంతగా వడ్డీ వచ్చిఉండేది. ఆ విధాన్ని వదిలి తోటను వేయాలని ఆ అడవిలోని భూమిని కొన్నదే పెద్ద అచాతుర్యానికి కారణమైంది. మొగుడు-పెళ్ళాం ఇద్దరిలో ఏ ఒకరికైనా లోకజ్ఞానం ఉండుంటే, ఎలాగునో వారి సంసార నౌక సుగమంగా సాగే సంభవం ఉండేది. అయితే ఆ ఇద్దరూ ఒక విధమైనోళ్ళు. మేడ్ ఫర్ ఈచ్ అదర్ (Made for each other) క్యాటగిరికి చెందినోళ్ళు. సురేష్‌లోని కలల విహారాలలోని పిచ్చి ఆటలను మెచ్చుకొనే ఈమె అతడ్ని వరించితే ఎవరేమి చేయగలరు? అడవిలో భూమిని కొన్నది ఎగిరేకోతికి నిచ్చెనను ఆసరాగా ఇచ్చినట్లుగా, ఆ ఇద్దరూ రోజుకొక ప్రణాళికను రూపొందించుకొంటూ, భూమిని ఖరీధించిన మీదట మిగిలిన డబ్బును మాయం జేసారు. రబ్బరుచెట్లు ఆ ఒక్క రకాన్ని వదిలి మిగతా చెట్లన్నింటినీ నాటారు. ఈజిప్ట్‌లోని కాటన్‌నూ, కాశ్మీరానికి చెందిన యాపిల్స్, బీన్స్‌ను, హాలెండ్ ఆలుగడ్డల్ని, ఇథియోపియాకు చెందిన గెణుసుగెడ్డ (చిలగడ దుంప) ను, మడ్‌గాస్కర్ నుంచి వెనిలాను, ఇంటి వాడకంకని కర్నూల్ నుంచి ఉల్లిగడ్డ బీజాల్ని ఇవేగాకుండా కాశ్మీరునుంచి మరలా కేసరిని (కుంకుమపువ్వు), సిలోన్ నుంచి దాల్చిన, లవంగ మొలకల్ని, కాలిఫోర్నియానుంచి ఆల్‌మాండ్స్‌ను (బాదంను)... ఇంకా ఎంతెంతటివాట్నో నాటి ప్రయోగాల్ని చేసారు. ఆ నవ దంపతుల లెక్కాచార ప్రకారమే అంతా నడిచిఉంటే, ఈ ప్రొద్దుకు వాళ్ళిద్దరూ కోటేశ్వరుల సరసన ఉండేవాళ్ళు. లెక్కలన్నిట్నీ వాళ్ళు ఇంకొకళ్ళ నోళ్ళను మూయించేందుకేగాని, వాళ్ళైనా ఆ లెక్కల్ని నమ్మారని చెప్పేది లేదులే. జతగా చేసిందంతా మట్టి పాలైందని ఒక శాతమైనా అసహనం చెందకనే ఒక పంటను వదిలి ఇంకొక పంటను వేస్తున్న వారి పిచ్చాటల్ని, వాళ్ళు ప్రారంభించబోయే కార్యాల్ని చూసిన ఆ చుట్టుప్రక్కల ఉండేవాళ్ళంతా "బాగా చదివినోళ్ళు ఇంటిని పాడు చేస్తారు" అనే సామెతకు వీళ్ళిద్దర్ని అన్వయించుకోసాగారు. ఆ అడవిలో విసిరేసినా పుట్టుకొని పెరిగే యాలకమొక్కలే లేకున్నట్లైతే సురేష్ పొట్ట కూటికీ కష్టాల్ని పొందుండేవాడు అనే దాంట్లో అనుమానమే లేదు. కోతులు, ఉడతలు, పక్షులు తిని విసర్జించిన రెట్టలు, మలం పడిన చోటులలో యాలక మొలకలు పుట్టి, పుణ్యంకు డబ్బు దొరికినట్లుగా సురేష్‌కు ఆ పంట ఆసరాగా

నిలబడుతుండేది. అయితే ఎంత డబ్బు వచ్చినా ఏమిటి దాన్నుంచి ప్రయోజనం? ఆ డబ్బు చేతికి వచ్చే ముందే ఆ డబ్బును ఖర్చు చేసేందుకు సరైనంతగా దారులు ఈ దంపతుల బుర్రలలో రెడీగా ఉంటుండేవి. వీళ్ళిద్దరికీ పుట్టింటికాడ డబ్బు బాగా ఉన్నందువలనే, ఈ రీతిలో తిక్కపనులను చేస్తూ కాలాన్ని గడుపుతున్నారని ఆ వియ్యంకులిద్దరూ అనుకొంటున్నా, వాళ్ళ ఊహలకు వ్యతిరేకంగా ఈ దంపతులు డబ్బుకోసమని ఏ రోజైనా వారి (తండ్రుల) ఇళ్ళలోని మెట్లను ఎక్కలేదు. బంధువులు, షడ్డకులు, బ్యాంక్‌కు ష్యూరిటీగా నిల్చినోళ్ళు... అందరూ ఈ దంపతుల ఆట ఈ రోజున ముగుస్తది, రేపు ముగియవచ్చు అంటూ నిరీక్షిస్తున్నా, వీళ్ళ సంసార నౌక క్యాప్టెన్ ఖుద్దూస్‌డి ఘాటి ఎక్స్‌ప్రెస్ మాదిరిగానే నిలబడకనే సాగుతూనే ఉంది.

* * *

గౌరి ఆ అగంతకులిద్దరి ముఖాల్ని చూసి ఏదేదో ఊహించుతుండగా, ఒక పోలీస్ జీప్ వెనక నుంచి ఒకే విధంగా హారన్ చేస్తున్న చప్పుడు విన్పించింది. ఎద్దుబండిలాగ వెళ్తున్న ఖుద్దూస్‌డి బస్సు వెనుక దాని దుమ్మును సహించుకొంటూ ఎవరైనా ఎంతదూరం రాగలరు. జీప్‌లో ఉన్నోళ్ళంతా ఎంతో అసహనంతో హారన్ కొట్టూ, చేతుల్ని ఊపుతున్నదాన్ని చూసిన కండక్టర్ బస్సులోపలినుంచే "సైడ్ సైడ్" అని అరిచాడు. జీప్ ఓవర్ టేక్ చేసింది అప్పుడు.

దౌలత్‌రామ్, కుట్టి ఒకరి ముఖాల్ని మరొకరు చూసుకొన్నారు. బస్సు ఇంకాస్తగా రెండు మైళ్ళ దూరం ముందుకు సాగినప్పుడు, దూరంలో ఘాట్ మలుపు వద్ద జీప్‌ను నిలుపుకొని, ఖాకి బట్టలోళ్ళు నిలబడిఉన్నారు. వాళ్ళను చూసిందే తడవుగా బస్సులో కూర్చున్న కరుణాకరకుట్టి బోనులోపడిన అడవి మృగంలాగ ముడుసుకుపోయాడు. దౌలత్‌రామ్‌కు కొద్దిగా భయం కలిగినా, దాన్ని కొంచెమూ బయటకు చూపించకనే 'సమాధానంతో ఉండు, శాంతంగా ఉండు' అనేటట్లుగా కుట్టి వెన్నును తట్టాడు.

వాళ్ళనే సూక్ష్మంగా గమనిస్తున్న గౌరికి పోలీసు జీప్ తమ బస్సును దాటి ముందుకు వెళ్ళినప్పుడు, ఆ అగంతకులలో కలిగిన చర్యలలోని సూక్ష్మమైన మార్పులన్నీ ఆమెకు బాగానే అర్థమైనవి.

బస్ దగ్గర అవుతుంటే జీప్ పక్కన నిలిచిన పోలీసోళ్ళు బస్సునే చూస్తూ నిలిచి ఇంకేంటి చేతిని (లాఠీని) అడ్డుగా పెట్టి ఆపుతారు అని ప్రయాణికులకు అన్పించినా, ఆ పోలీసోళ్ళు ఆ బస్సును నిలపమని ఆజ్ఞల్ని ఇవ్వలేదు. బస్సు 'కొయ్యయ్యో' అని అరుస్తూ ఎదురు రొప్పుల్ని పెట్టూ, ఆ పోలీసోళ్ళను దాటి ముందుకేపోయింది. బస్సు వెనుకనున్న గాజు ఫ్రేమ్‌నుంచి దూరంగా జరిగిపోతున్న జీపును, దాన్లోని సిబ్బందిని పరీక్షగా చూసిన

దౌలత్‌రామ్ ముఖంలో ఒక చిరునవ్వు ఔనో కాదో అనేంతగా డిమ్‌గా వెలిగింది. కుట్టి వెన్నును మరోసారి అతను తట్టింది ఎవరి గమనానికి రాలేదు.

అయితే కుట్టీకి మాత్రం కొద్దిగానైనా సమాధానం కాలేదు. ఏదో అపాయంలోని వాసన అతనిలో స్పష్టంగా కొట్టుకోసాగింది. ప్యాకెట్టును తెచ్చేచోటే ఆ పసిబాలిక నిలిచింది, అక్కడ తాము వెయిట్ చేస్తూ సమయాన్ని పాడుచేసుకొంది, ఆమెను (ఆ పిల్లను) చంపకనే దౌలత్‌రామ్ ఒక పెద్దనోటును ఆ పిల్ల చేతిలో కుక్కి గదిరింది, ఆ తర్వాత అడవిలోపల కారును నిల్పేసి ఆ కారుకు బైబై చెప్పింది... అన్నీ అపశకునాలే కదా! పోలీసులకు తమ ఆచూకిని పట్టుకొని వచ్చేందుకు ఎన్నో గుర్తుల సరణినే నిర్మించి వచ్చాం కదా! ఒక శాతం లక్ష్యంనుంచి (గురినుంచి) కుడి ఎడమైతే చావేగతి! పోలీసులకు దొరికినా చనిపోయినట్లే, తప్పించుకొని మా వాళ్ళకు దొరికినా చనిపోయినట్లుగానే! ఎప్పుడూ మృత్యు నీడలోని భయంలో ఎన్ని రోజులు తాము బతికేది సాధ్యం! ఇప్పటికే నాకు బి.పి ఉందని డాక్టర్ వార్నింగ్ ఇచ్చాడు. చేతికి సరైనంతగా డబ్బు చేరిన మీదట, ఈ వృత్తికి 'గుడ్‌బై' చెప్పాలనుకొన్నాను కదా! ఎంతటి మూర్ఖుడ్ని నేను. ఇప్పుడు ప్రాణాన్ని నిలుపుకొని పారిపోయేందుకు నాకు మిగిలియున్నది ఒకటే దారి! ఎలాగైనా చేసి దేశాన్ని వదిలి గల్ఫ్ దేశాలకు పారిపోతాను. అదైనా సాధ్యపడుతదా? ఈ స్మగ్లింగ్ గ్యాంగ్‌ల వ్యాప్తి విస్తీర్ణం ఎంత అని ఎవరికి గుర్తు. చచ్చి స్వర్గానికి వెళ్ళినా అక్కడ కూడా వదలక వెంబడిస్తారో ఏమో? కుట్టీకీ అప్పటికప్పుడే అసహ్యం, దుఃఖం మొదలైనవన్నీ రాసాగినవి. కొద్ది గంటల క్రితమే దారి అంచున పూలమాలల్ని పట్టుకొని నిలిచిన బాలికను, కనికరం చూపకనే కొత్తిమీర ఆకును కత్తిరించినట్లుగా కత్తిరించమని దౌలత్‌రామ్‌కు సలహాను ఇచ్చిన కుట్టికి, ఇప్పుడు తన ప్రాణానికి డేంజర్ రావచ్చని అన్పించినప్పుడు మాత్రం అతను చింతాక్రాంతుడైయ్యాడు.

కుట్టీలో తనిక ఈ వ్యవహారంకు 'గుడ్‌బై' చెప్పే సాధ్యతలలో ఉన్నానని తెల్సుకొన్నాడు. ఎందుకంటే కుట్టీకిగాని, దౌలాత్‌రామ్‌కుగాని ఈ స్మగ్లింగ్ దందాలోని అతి ముఖ్యవిషయాలు ఏవీ తెల్వదు. లేకపోతే వాళ్ళ పైనోళ్ళూ తెల్పలేదు. అవసరం పడినప్పుడు వీళ్ళకు పనిని అప్పగిస్తుండేవారు. చేతిలో ఉన్న ప్యాకెట్‌లో ఏముంది అనేదికాని, ఎవరు ఆ ప్యాకెట్‌ను అక్కడికి తెచ్చి దాచారనేదికాని, ఎవరికి అది అవసరపడుతుందనేదిగాని తెలుసుకొనేది వాళ్ళకు ఇష్టంలేదు. తెలుసుకోవాలనుకొంటే అది అత్యంత అపాయకారి అనేది వాళ్ళకు తెలుసు. అయితే తమకు తెల్వనిది, ఇతరులకు గాకపోతే ఎక్కడో కూర్చుని అందర్నీ కంట్రోల్ చేస్తుండే బాస్‌కు లేకపోతే బాసులకు బాసైనా ఆ దేముడికి తెలుసా?

ఇదే స్మగ్లింగ్ జగత్తుకు పెద్ద సమస్య! ఇక్కడ ఏమి జరుగుతుందనేది ఎవరికి తెల్సు? క్రైమ్‌బ్రాంచ్ వాళ్ళకో, గ్రేహౌండ్స్ వాళ్ళకో, సి.బి.ఐ. వాళ్ళకో, సి.ఐ.ఎ. వాళ్ళకో,

ఇంటర్‌పోల్ వాళ్ళకో, స్కాట్‌లాండ్ పోలీసులకో? ఎవరు దొరికినా ఏమి నోటిని తెరిచినా, దాన్నుంచి నిజంగా ఇక్కడేమి జరుగుతుంది అనే స్పష్ట చిత్రణ బయటకు వచ్చేది లేదు. ఎవరైనా ఒకడి ప్రజ్ఞాపూర్వక ప్రయత్నం నుంచి జనించి, రూపు దాల్చి, వికాసమౌతూ వచ్చే వ్యవస్థేనా ఇది?

* * *

జుగారిక్రాస్‌కు, దేవపురంకు చుట్టుప్రక్కల వందల సంఖ్యలో ఉండే పర్వతశ్రేణులలో ప్రతి సంవత్సరం విమానాలు ఢీ కొట్టుకొని పడిపోతుండేవి. ఈ పర్వతాలలో ఇనుప ఖనిజంతో ఉండేరాళ్ళు, బండలు అయస్కాంత శిలలులాగ ఆ రాళ్ళు, బండలూ అప్పటికప్పుడే ఒక్కసారిగా ప్రభావం చూపెట్టి, విమానాలలో ఉండే కాంపాసులకు (దిక్సూచిలకు) దిక్కుల్ని తప్పించి అవి నేరుగా వచ్చి ఆ పర్వత శిఖరాగ్రాలకు ఢీకొట్టుకొని పడిపోతుండేవి. జుగారిక్రాస్, దేవపురంలోని గురుత్వాకర్షణ శక్తి సహా ఇలాగనే అని చెప్పొచ్చు. కేవలం ఒక లాటరి టికెట్టును కొన్న జూదగాడు తన క్రియావళిలోని అంతిమ సాధ్యత జుగారి క్రాసేనని తెల్సుకొంటాడు.

ఒక లెవల్‌లో గాకపోయినా మరొక లెవల్ లోనైనా ఎవడో ఒకడు ఇక్కడ తన నసీబును పరీక్షకని పణంగా చేసుకొనే చపలంకు లోబడిపోతాడు? ఆ జూదగాళ్ళకు జుగారిక్రాస్, దేవపురం అంటే అమెరికాలోని లాస్‌వెగాస్ నగరం లాగనే ఇవి ఉంటవి. వారు వేసే (కాసే) చివరి పందెం పై చూపులకు డబ్బులాగనే కనబడినా, లోనికి జొరబడి నిశితంగా చూస్తే పాచికలు, శవాలు రెండూ ఒంటరి ఒంటరిగానే జారుతవి. ఇది చావు బతుకుల పోరాటపు పందెం.

"అయితే ఇది ఎవరి లీల? ఎవరిదీ మోజు?"

* * *

గేర్ లివర్ మీద ఎడంకాలును, యాక్సిలేటర్ మీద కుడికాలును పెట్టుకొని కదలకుండా కూర్చుని బస్సును డ్రైవ్ చేస్తున్న క్యాప్టెన్ ఖుద్దూస్‌కు మరలా వెనకనుంచి నాదస్వరాన్ని ఊదినట్లుగా జీప్ హారన్ శబ్దాల్ని వింటుండగా కొంచెం కోపాన్ని చెందాడు. బస్సు లోపల కండక్టర్ సైడ్ అని కేకల్ని వేస్తుంటే "అక్కడ ఇచ్చింది సైడ్ కాదా? ఈ ఘాట్ రోడ్‌లో ఇంకెంతగా సైడ్‌కు వెళ్తాను? పాసెంజర్లందరూ ఇళ్ళలో చెప్పి వచ్చారేమో అడుగు? ఆ మీదట కావాలంటే ఇంకా లెఫ్ట్‌కు తిప్పుతాను" అని అసహనంతో కండక్టర్‌కు చెప్పాడు.

"మనకెందుకణ్ణా ఆ ఖాకి బట్టలోళ్ళతో మాటలు. ఇక బస్సును ఆపేసి ఉత్తిగఉత్తిగనే లైసెన్స్‌ను, బండి కాగితాల్ని లాక్కొని వెళ్ళిపోతారు. అప్పటి నుంచి హారన్‌ను చేస్తున్నారుకదా... కొద్దిగా బస్సును స్లోచేసి మలుపు వద్ద జాగా ఇవ్వు" అని బదులిచ్చాడు కండక్టర్.

జీప్ కుడివైపున సైడ్‌ను తీసుకొని ముందుకు పోయిన తర్వాత, "బట్టల్ని చూస్తుంటే మన పోలీసులులాగ కనబడటంలేదు" అని గొణుగుతున్న ఖుద్దూస్‌తో "పోలీసులు అంటే పోలీసులే! మన పోలీసులు, కేరళ పోలీసులు అనేదంతా ఇక్కడలేదు" అన్నాడు కండక్టర్ మహాశయుడు.

జీప్ ముందుకే పోతున్నదాన్ని చూస్తున్న కుట్టీకి సమాధానం చేసుకో అన్నట్లుగా దౌలత్‌రామ్ మరొకసారి వీపుమీద మెల్లగా తట్టాడు. అతనికి కారును అడవిలోపలికి నెట్టి బస్సును ఎక్కుదామని చెప్పింది మంచిదే అని మొదట్లో అన్పించింది. రోడ్‌లో అప్పటికప్పుడే ఖాకీ వాళ్ళ గస్తీని చూసిన తరువాత అతనిలోనూ తీవ్రమైన అనుమానాలు ప్రారంభమైనవి. జీప్ దుమ్మును రేపుతూ ఎక్కడా ఆగకుండానే కనుమరుగైన మీదటా మరలా వెనకున్న గాజుఫ్రేమ్‌నుంచి చూసిన అతడి కళ్ళకు మరొక పోలీస్ వ్యాను వస్తుంది కనబడింది.

ఇప్పుడు మాత్రం దౌలత్‌రామ్ ముఖంలో కొద్దిగా దిగులుతో గీతలు పుట్టినవి. బి.పి. బారినపడిన కుట్టి నిజంగా భయాన్ని చెందాడు. భయంతో ఉన్న కళ్ళనుంచి అటువైపే చూస్తున్న కుట్టి తలను దౌలత్‌రామ్ మరొకవైపుకు తిప్పి అటు చూడు అనేటట్లుగా కంటి సంజ్ఞలను చేసాడు. బస్సులో ఉన్న ప్రయాణికుల కళ్ళకు వీరి భయాలు, గలిబిలి చేష్టలు తెల్వకూడదనే దౌలత్‌రామ్ ఈ విధంగా ముంజాగ్రత్తలను చేయసాగాడు.

జీప్‌కు సైడు ఇచ్చి నిట్టూర్పులను వదుల్తూ బస్సును రోడ్ మధ్యకు తెచ్చిన క్యాప్టెన్ ఖుద్దూస్‌కు, మరలా హారన్ సౌండ్లు విన్పించగా ఎంతో కోపాన్ని చెందాడు. సైడ్ సైడ్ అని అరుస్తున్న కండక్టర్‌తో "నాకేమి చెవులు లేవనుకొంటున్నావా... వినేందుకు? అదెందుకు అలాగున వెనుకనుంచి ఒదురుకొంటున్నావు?" అంటూ సైడుకు వెళ్ళేది లేదు అనే కోపాన్నంతా కండక్టర్ వైపుకు మళ్ళించాడు. కొంచెం దూరంలోనే దేవపురంలోని ఇళ్ళూ, ఎస్.టి.డి టవర్ మొదలైనవి కనబడసాగినవి.

"పోలీస్ వ్యాను, జీప్ ఇవి రెండూ బస్సును వెంబడిస్తున్న దాన్ని చూస్తే దేవపురంలో ఏదైనా కొట్లాటలు అయినవా అనే ప్రశ్న కలగొచ్చు! లేకపోతే మినిస్ట్రో గినిస్ట్రో వచ్చే ప్రోగ్రాం కావొచ్చు" అని కండక్టర్ గొణుక్కుంటూ డ్రైవర్‌కు వివరణ ఇచ్చాడు.

ఖుద్దూస్ తన చేతి నుంచి ముందుకే వెళ్ళండి అనే సంజ్ఞను చేసే ముందే, పోలీస్ వ్యాన్‌లోని డ్రైవర్ ఎంతో వేగంతో దూసుకొని ముందుకే వెళ్ళిపోయాడు. "ఈ పోలీసు కొడుకులకు స్టీరింగ్ ఎదురుగా కూర్చుంటే చాలు... ఎక్కడ లేని ఉత్సాహం, ఊపు ఉంటవి" అని తిరస్కారంతో అంటూ తను కూర్చున్న స్టీరింగ్ చెంతనుంచే కిటికీ నుంచి ఊసేందుకు ప్రయత్నిస్తున్న ఖుద్దూస్‌కు మరలా హారన్ చప్పుడు వినబడింది.

కండక్టర్ డ్రైవర్‌తో చెప్పిన సమాధానపు పలుకులు కుట్టీకి, దౌలత్‌రామ్‌కు విన్పించినవి. వాస్తవంలో ఆ మాటలు వాళ్ళకే చెప్పిన స్వాంతనంలోని మాటలులాగ

అన్పించినవి. వాళ్ళిద్దరి మనస్సులు అంతేకదా! ఎందుకు కాకూడదు దొంగోడి మనస్సు దొంగదే అనేటట్లుగా రోడ్‌లో పోతున్నోళ్ళంతా మనల్ని (దొంగల్ని) వెంబడిస్తున్నోళ్ళే అని అనుకొంటే అది మన భ్రాంతే కదా! భ్రాంతితో ప్రవర్తించుకొంటే మనంతటమనమే పోలీసోళ్ళ బేడీలకు చేతిని చాపినట్లేకదా! అని ఆ ఇద్దరూ తమలో తాము ఈ రీతిలో ఆలోచిస్తూ తమ భయాల్ని తగ్గించుకొనేందుకు ప్రయత్నించారు.

అయితే కంట్రోల్‌కు తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తున్న వాళ్ళ మనస్సులకు అప్పటికప్పుడే ఒక ఉరుము ఉరిమినట్లైంది. మొత్తం బస్సు వాళ్ళకు సాక్షాత్ ఒక ఎలుకల బోనులాగ అయ్యింది.

ముందుకే పోయిన పోలీస్ వ్యానును అనుమానపు చూపులతో పరీక్షగా చూస్తున్న కుట్టి మరియు దౌలత్‌రామ్ ముఖాలు ముడుచుకుపోయేటట్లుగా వాళ్ళ కళ్ళెదురే వాళ్ళు కొద్ది సేపటిక్రితమే అడవి లోపలికి నెట్టేసిన నల్లటి అంబాసిడర్ కారు బస్‌ను వెనుకకు నెట్టేసి పోలీస్ వ్యానును ఫాలో చేస్తూ ముందుకు పోయింది. కుట్టి తన మృత్యువునే చూసినట్లుగా తల్లడిల్లిపోయాడు. దౌలత్‌రామ్ కూడా కొద్దిగా అధీరుడైయ్యాడు.

ఇది నిజంగానే అపాయపు చిహ్నం! పోలీసులు ఏదో క్లూను పట్టుకొని మాకు ఎంతో దగ్గరకు వచ్చారు! మొత్తం ఈ వ్యవహారంలో ఏదో ఒక గూడు పుఠాణి ఉన్నట్లుంది! లేకపోతే మేము కారును నెట్టేసి బస్సును ఎక్కుతుంటే, ఎవరో ఆ కారును స్టార్ట్ చేసుకొని మమ్మల్నే ఓవర్ టేక్ చేసుకొని పోయేందుకు సాధ్యమేనా? భయాన్ని నింపుకొన్న కళ్ళతో దౌలత్‌రామ్ మరియు కుట్టి ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకొన్నారు.

కుట్టి ఆపుకోలేక "చేయబోయే పని వివరం ఏమిటని అడిగేలోపే, అతను ఒక్కొక్కరికీ ఇరవై వేలు అని చెప్పినప్పుడే నాకు అనుమానం అయ్యింది! దీన్లో ఏదో గూడుపుఠాణి ఉన్నట్లు అన్పిస్తుంది" అనే గుసగుసల్ని దౌలత్‌రామ్ చెవిలోకి వేసాడు. "ఎన్నోసార్లు బాస్... బాస్‌ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తి భక్తుల ప్రాణార్పణాలతో ముగింపును పొందుతవి! ఇప్పుడు ఇలాగనే ఏదో అయ్యి మనం ఈ ఎలుకల బోనులోకి చిక్కుకొని పోయాము!!" ఇటువంటి నూరారు ఆలోచనల నుంచి కుట్టీకి ఇక ముందేమి చేద్దాం అనేది మెరవలేదు.

*(సశేషం)*

# బస్స్టాండ్‌లోని అద్భుతం (పదవ భాగం)



ఎన్నోసార్లు దుష్టులు కష్టాలలో ఇరుక్కొన్నప్పుడు, ఆ దుష్టులు దొరికిపోయినప్పుడు చివరికి సత్యానికే జయం అయ్యిందని జనం అనుకొంటుండేవారు. భూ లోకంలో రాక్షసుల ఆర్భాటం అతిగా అయినప్పుడు, దేవుడే అవతారాన్ని ఎత్తి ఆ రాక్షసులందరికీ తగిన శిక్ష విధిస్తాడని దైవభక్తులు దృఢంగా నమ్ముకొంటారు. అయితే వాస్తవాన్ని గమనించితే సాధారణంగా రాక్షసులకేమో శిక్షైతే పడుతది. అయితే అది దేవుడి నుంచిగాని, న్యాయ (ధర్మ) దేవతనుంచిగాని గాకనే ఆ శిక్షకు ఇంకొక పెద్ద రాక్షసుడే కారణం అని జనాలలో ఎంతో కష్టంగా ఆ తర్వాత తెల్సివస్తది. దుష్టులను పెద్ద దుష్టులు, కేడిగాళ్ళను పెద్దకేడిగాళ్ళు, హంతకులను ఇంకా పెద్దగా ఉండే హంతకులు బలి చేస్తుండేదాన్ని 'ధర్మప్రతిష్ఠాపనాయ సంభవామి యుగేయుగే' అని తాత్కాలికంగా జనం తెల్సుకొంటారు. ఆ తర్వాత ఆ జనానికి ఆ భ్రమ నీరసాన్నే కలగజేస్తది. అప్పుడు పోయినకాలమే (వెనుకటి రోజులే ) ఎంతో మంచిగా ఉండేదని అనుకొంటారు. మన దైవభక్తుల ప్రపంచంలో శాస్త్రీయ తార్కికం గుర్తుకు రాదు. అయితే కుట్టి, దౌలత్ రామ్‌ల స్మగ్లింగ్ ప్రపంచంలో మాత్రం భగవంతుడు ఎప్పుడూ అవతరించి ధర్మ ప్రతిష్ఠాపనకు ప్రయత్నించేది లేదు. అక్కడ

పోరాటాలు అయ్యేవి ఎప్పుడూ రాక్షస – రాక్షసుల నడుమనే! ఈ దుర్మార్గుల కుతంత్రాలు బయటపడి అనేకులు బందిఖానాలోకి చేరబడింది పోలీసుల నుంచిగానీ, న్యాయాలయాల నుంచిగాని కానేకాదు! వాళ్ళ వాళ్ళ నడుమలోని వైమనస్సులే దీనికి కారణంగా ఉంటది. ఒకసారి కుట్టి జతగాళ్ళిద్దరు బయటఉంటే తమ ఖూని గ్యారెంటి అని భావించుతూ, కావాలనే పోలీసులకు దొరికిపోయి లేని కేసుల్ని తమ మీద మోపుకొని కటకటాల ఊచల్ని లెక్కబెట్టుకొంటూ ప్రాణాల్ని కాపాడుకొన్నారు. తాము అడవి లోపలికి నెట్టేసిన అంబాసిడర్ కారు హఠాత్తుగా తమ కళ్ళెదురే బస్సును ఓవర్‌టేక్ చేసి ముందుకే వెళ్ళినప్పుడు కుట్టీకి, దౌలత్‌రామ్‌కు ఆ క్షణాన మెరిసింది ఇదే అభిప్రాయం. పోలీసులు తమ జాడను తెల్సుకొన్నారని అంటే చాలు స్మగ్లింగ్ గ్యాంగ్‌లో దాని అర్థం ఏమిటంటే, తమలోనే ఎవడో ఒకడు ఇన్‌ఫార్మర్‌గా ఉన్నాడని, వాళ్ళిద్దరి మనస్సులలో, వారివారి తలల లోపల చిందరవందరగా ఆలోచనలు నిండి "తమను పట్టించితే ఎవరికి లాభం ఉంటది?" అని ఒకే లెవల్‌లో ఆలోచించసాగారు. తామెందుకు ఇక్కడికి వచ్చింది, ఈ ప్యాకెట్టులో ఏముంది, అది ఎవరికి కావాలి?... అనే ప్రశ్నలలో ఏ ఒక్కటి గుర్తుకు రాక (జవాబురాక), వాళ్ళకు ఆ దిక్కులో ఎంతగా ఆలోచించినా ఏమీ తెల్వనేలేదు. ఇంతగా ఆలోచించినా, వాళ్ళ మనస్సులకు ఒకేఒకసారి కూడా ప్యాకెట్టులోపల ఏముందని, దాన్ని పగలగొట్టి చూద్దామని వాళ్ళిద్దరిలో ఆ కోరిక జనించనేలేదు. మనస్సు చంచలంగా ఉంటదని జ్ఞానులు అంటారు కదా! అయితే అభ్యాసంలో పడిన మనస్సులను లొంగదీసుకొనేది ఉక్కుకన్నా గట్టిది అనేది వీళ్ళిద్దరి చిత్తవృత్తిని చూస్తే గుర్తు అవుతది కదా...!

బస్సు దేవపురంను సమీపిస్తుంది. పోలీసులకు ఏదో క్లూస్ దొరికినవి! వేటినో వెతుకుతున్నారు అనేది ఈ ఇద్దరికీ ఎంతగానో స్పష్టమైపోయింది. అది ఇది అని ఆలోచనలను చేసుకొంటూ కాలహరణం చేసేది సాధ్యమే లేదు. దేవపురంలో బస్సు ఆగితే చెకింగ్ జరుగుతది. బస్సును శోధించేది ఆ ఖాకీ బట్టలోళ్ళకు నీళ్ళను తాగినంత సులభంగానే ఉంటది. స్ట్రైట్‌గా డోర్ దగ్గర నలుగురు పోలీసులు వచ్చి, నిలిచి, ఒక్కొక్కరుగా ప్రయాణికుల్ని దిగమని చెప్తే చాలు మా కథ ముగిసినట్లే. కుట్టి, దౌలత్‌రామ్‌లలో ఆ స్వల్ప సమయావకాశంలోనే తప్పించుకొని పోయేందుకు ఏమి చేయొచ్చోనని స్పీడుగా ఆలోచించసాగారు. ఇక్కడే బస్సును నిల్పి దిగి పోదామని కుట్టి అన్నాడు. అందరెదురు బస్సును ఆపించి తమిద్దరమే దిగితే, పోలీసులకు అంతకన్నా మంచిజాడ ఇంకొకటి ఉండదు. ఒకసారి కండక్టర్‌ను పోలీసులు అడిగితే చాలు దేవపురంకని టికెట్లను తీసుకొని మధ్యదారిలో దిగిపోయినోళ్ళు ఎవరెవరని సులభంగానే గుర్తించుకొని చెప్పేస్తాడు కదా! అందుచేత బస్స్టాండ్‌కు ముందే తామిద్దరం దిగేది అత్యంత అపాయకరమని తీర్మానించుకొన్న దౌలతారామ్ ఆ ఆలోచన వద్దేవద్దు అని చెప్పాడు. దేవపురంకు

అనుకొనిఉండే 'కుంబారగుండి' దగ్గర ఎవరైనా బస్సును రిక్వెస్ట్‌గా ఆపుకొని దిగితే, మనం కూడా వాళ్ళ జతగా దిగిపోదామని చెప్పాడు.

'కుంబారగుండి' దగ్గర పడింది. కుంబారగుండి వద్ద ఉన్న పెద్దకొబ్బరి చెట్టే బస్‌స్టాప్. అక్కడ కుట్టీకి, దౌలత్‌రామ్‌కు రక్తం చల్లబడి పోయేటంతగా ఆ కొబ్బరి చెట్టుకు కొంచెమే దూరంలో పోలీస్‌జీప్ నిలబడింది వాళ్ళ కళ్ళలో పడింది.

బస్ట్యాండ్‌లో ఉండే గజిబిజిలో చెకింగ్ వ్యవహారం వద్దనుకొని, ఇక్కడే ఆ చెకింగ్‌ను చేసి తమను పట్టుకొనేందుకు సిద్ధమైఉన్నారని ఆ ఇద్దరికీ ఇప్పుడు ఎంతగానో స్పష్టమైంది.

యాలకుల మూట మీద కూర్చున్న దౌలత్‌రామ్ బస్సు కుదుపుకు కొద్దిగా జరిగినోడిలాగ సురేష్‌వైపుకు జరిగి, యాలకుల మూటలోని మూతికి కట్టి బిగించిన తాడు ముడిని గభాల్నే విప్పి, కుట్టి శరీరాన్ని తట్టుతూ సంజ్ఞను చేసాడు. కుట్టి లేచేందుకని చేతిని ఆసరాగా ఆ మూటమీద పెట్టినట్లుగా ప్యాకెట్ సమేతంగా ఆ చేతిని ఆ యాలకుల మూట మీద పెట్టి, చేతిని ఆనించి లేచాడు. లేచి నిలబడినప్పుడు ప్యాకెట్టు కుట్టి చేతిలో లేదు. ఆ ప్యాకెట్టును మెరుపు వేగంతో యాలకుల మూటలోని అడుగు భాగం వరకూ నెట్టి దౌలత్‌రామ్ ఆ మూటకు లూజుగా చేసిన తాడును బిగించాడు. ఎవరికీ (ఏ పాసెంజర్లకూ) ఏమీ గుర్తుకానేలేదు. అప్పుడప్పుడు మూటవైపే చూస్తున్న గౌరి కూడా ఆ సమయంలో ఎటో చూస్తుంది.

"కుంబారగుండి వచ్చింది... దిగేవాళ్ళు ఎవరూ" అని కండక్టర్ అభ్యాసబలంతో కేకల్ని పెట్టి, అటు ఇటు చూసి, ఎవరూ లేనిదాన్ని గమనించి, "ఎవరూ లేరు... రైట్‌రైట్" అంటూ అరిచాడు. బస్ 'కుంబారగుండి' స్టేజ్‌ను దాటి దేవపురంలో ఉండే బస్ట్యాండ్ వద్దకు పోసాగింది.

దౌలత్‌రామ్ వైపుకు ఇక ముందేంటి అనేటట్లుగా చూసిన కుట్టీకి, కొంచెం ఓర్పుతో ఉండు అనేటట్లుగా దౌలత్‌రామ్ సంజ్ఞల్ని ఇచ్చాడు.

దేవపురంలోని బస్ట్యాండ్‌లో కుట్టి కంటికి కన్పించిన ఖాకి యూనిఫాం వాళ్ళు ఇద్దరే ఇద్దరైనా, మఫ్టీలో మరి కొంతమందైనా ఉండే ఉంటారని అతనికి అన్పించింది. అయితే దారిపొడవునా వెనుకాముందూ అనేకసార్లు తిరిగిన పోలీసు వాహనాల ఊరేగింపును చూసిన ఆ ఇద్దరూ దేవపురంలోని బస్ట్యాండ్‌లో, పోలీసోళ్ళే నిండిపోయి ఉండొచ్చని ఊహించారు. అయితే వాళ్ళ ఊహలకు విరుద్ధంగా బస్ట్యాండ్ మామూలుగానే అంతా సాదాసీదాగా ఉన్నట్లు కనబడింది. అడవిలోపల నెట్టేసిన అంబాసిడర్ కారును వాళ్ళు చూడకనే ఉన్నట్లయితే, కండక్టర్ చెప్పినట్టుగానే దేవపురంకు ఎవడో మినిష్టర్ వచ్చిఉండొచ్చని, అందుకే పోలీసోళ్ళ హడావిడి అని నమ్మేటోళ్ళేమో ఆ మాటల్ని.

చేతిలో ఉన్న ప్యాకెట్టును యాలకుల మూటలోపలికి నెట్టి దూర్చిన మీదట కుట్టీకి కొద్దిగా సమాధానం అయ్యింది.

“ప్రస్తుతానికి ఎదురయ్యే అపాయంను తప్పించుకొని, ఆ అపాయాన్ని ఎవడి మెడకో చుట్టి వేసాము కదా! ఇక బస్సు నుంచి దూరంగా జరిగి చూడొచ్చు, ఎవడి మూటో ఏమిటో అనేది! మూటనేమైనా పోలీసులు సీజ్ చేసుకొంటే అప్పటికప్పుడే ఇక్కడ్నుంచి పారిపోతేసరి. అకస్మాత్‌గా పోలీసులు ఒకవేళ చెకింగ్ చేయకనే వదిలేస్తే ఆ తర్వాత ఎలాగునో ఆ ప్యాకెట్టును తిరిగి పొందేందుకు ప్రయత్నిద్దాం. అదేమి పెద్దపనే కాదు! అతడెవడో ఆ మూటను తెచ్చినోడ్ని గుర్తించి, అతను అడిగినంత డబ్బును వెదజల్లి మొత్తం మూటనే కొనేది చేయొచ్చు!” అని దౌలత్‌రామ్ అత్యంత వేగంతో ముందు చేయాల్సిన వ్యూహాలన్నిట్నీ ఆలోచించి కుట్టికి చిన్నగా చెప్పాడు.

కుట్టిలో తమకు ఈ పనిని అప్పగించిన లాట్రి టికెట్ శాస్త్రి మీద అపారమైన కోపం వచ్చింది. “నేను ఉరికంబాన్నెక్కినా పర్వాలేదు. ఆ భోసుడిగాడి ఎముకల్ని విరగగొట్టేది మాత్రం గ్యారెంటి. ఈ వెధవ లంజాకొడుకు మూలానే, ఆ కంబళ్ళ వ్యాపారైన సిద్దప్ప ఊరిని వదిలి పారిపోయాడు కదా! ఈ దందాలో ఉన్న మీదట ఎవడి నసీబు ఎలాగున అనేది చెప్పేందుకు లేదు. ఇటువంటోళ్ళను నాలుగుమందినైనా చంపేస్తే ఈ ఊరుకు పట్టిన పీడ తగ్గిపోతది (తొలగిపోతది)” అని దౌలత్‌రామ్ చెవిలో ఊదాడు.

“మొదలు మన కూలి ఇరవై, ఇరవై వేలను ఇప్పించుకొనే దారిని చూద్దాం. డబ్బు దొరికిన మీదట ఎవరి బొమికల్నైనా విరగగొడ్దాం. కూలి దొరకకుండా ఉండే పని నాకు వద్దు!”అంటూ దౌలత్‌రామ్ కరాఖండిగా కుట్టిలోని భావోద్వేగాల నిర్ణయాన్ని ఖండించాడు. అయితే కుట్టీకి మాత్రం కోపాన్ని అదుపులో పెట్టుకొనేందుకు అసాధ్యమైంది.

బస్టాండ్‌లో బస్సు నిలుస్తుంటే, కొంతమంది కిటికీల నుంచి జాగాల్ని బుక్ చేసేందుకని ఎంతెంతటి వాట్నో దూర్చేందుకు ప్రయత్నిస్తూ బస్సును ముట్టడించారు. భిక్షకులనేకులు తమ కరుణాజనకమైన ఫ్యాన్సీ డ్రెస్ సరిగానే ఉందా అని ఒకసారి అవలోకించుకొని, గొంతులను సరిజేసుకొంటూ భిక్షాటనకు సిద్ధమైయ్యారు.

కండక్టర్ బస్సు ఆగిన తక్షణమే క్రిందకు దిగి, ఎక్కబోయే ప్రయాణికులతో “ఏయ్ ఆగండి ఆగండి... చెకింగ్ వాళ్ళు బస్సును చెక్ చేయాలట” అంటూ అరిచాడు. అయినా ఖాకివాళ్ళను నెట్టుకొని బస్సులోకి చొరబడేవాళ్ళు దబాయిస్తూ ముందుకే దూసుకొస్తున్నారు. డోర్ ప్రక్కన కూర్చున్న కుట్టీకి, దౌలత్‌రామ్‌కు బస్సు ఆగుతుంటే బయటకు దిగేందుకు ఏమి కష్టం కలగలేదు. ఖాళీ చేతుల్ని ఊపుకొంటూ దిగిన వీళ్ళమీద ఇన్‌స్పెక్టర్ కన్నెత్తి చూడలేదు. ఇద్దరికీ బస్సు లోపల ఎంతోసేపు కూర్చుని ఉన్నందున మూత్ర విసర్జనకు పోయేందుకు యమ అర్జెంట్‌గా ఉంది. ఈ గజిబిజిలో ఎక్సైజ్

డిపార్టుమెంటోళ్ళు చెకింగ్ చేసి ముగించాలంటే ఎంతో సమయం పట్టుతదని, మూత్ర విసర్జన చేసుకొని, ఆ తర్వాత తిరిగొచ్చి ముందేమౌతదో అని దూరం నుంచే గమనిద్దామని తీర్మానించుకొని బస్టాండ్‌కు అటువైపునున్న కక్కస్ దొడ్డివైపుకు వెళ్ళారు.

"పాతవైన అమోనియం పాస్ఫేట్ గోనె మూటలు రెండింటిలోనే యాలకులు ఉన్నవి. జ్ఞాపకంలో పెట్టుకో" అని కుట్టి చెప్పాడు.

"మనిద్దరిలో ఇక్కడే ఒకరుంటే మంచిదికదా" అన్నాడు దౌలత్‌రామ్.

"ఎందుకు? ఆ మూటలమీద కూర్చున్నోళ్ళం మనిద్దరమే అని అందరికీ తెలుసు. పోలీసోళ్ళ నిఘా మనమీదే ఉండాలా?" అంటూ కుట్టి అపహాస్యంలోని ధ్వనితో ప్రశ్నించాడు అలాగున.

కొంతమంది వీళ్ళు దిగిన బస్సు వైపే చూస్తూ "ఓ! ఏదో చెకింగ్ జరుగుతూ ఉంది! అలాగైతే బస్సు బయల్దేరేది ఇంకా ఆలశ్యం అన్నట్లుగా కనబడుతుంది!" అని మాట్లాడుకొంటూ వీళ్ళు దిగిన బస్సు వైపుకు రాసాగారు.

* * *

కుట్టి దౌలత్‌రామ్ ఇద్దరూ అటువైపుకు (కక్కస్‌కు) పోయిన తక్షణమే బస్ డోర్ వద్ద పెద్దదొకటి అనాహుతం జరిగింది!

డ్రైవర్ సీటుకు వెనకనే కూర్చునిఉన్న రాయచూరుకు చెందిన బోళమ్మ, దుర్వాసనలను వెదజల్లుతున్న తన బట్టల మూటను అందరికీ తాకించుతూ, దబదభా అందర్నీ నెట్టుకొంటూ ముందుకు దూసుకుని వస్తుంది. అదేంటి విధవరాలు అనే తలను గుండుగా గీయించుకొందో లేకపోతే దేవస్థానంలో తల నీలాలను ఇచ్చి, నుణ్ణగా చేయించుకొందో ఎవరికి గుర్తు? దేవపురంలో ఆమె రాయచూరు బస్సును పట్టుకోవాల్సిఉంది. అయితే దఢదఢా దూసుకొచ్చింది రాయచూరు బస్సును పట్టుకొనేందుకు కాదులే. ఎందుకంటే రాయచూరు బస్సు ఇంకా రానేలేదు.

ఖుద్దూస్‌డి ఎక్స్‌ప్రెస్ బస్సు ఘాట్‌ను ఎక్కేది ప్రారంభించినప్పుడు ఎదురు రొప్పుల్ని పెడ్తూ, పొగను విరజిమ్ముతున్న ఆ డీజిల్ ఇంజన్ వాసనకు, ముసల్దాని పొట్టలో ఏదో గడబిడ శురువైంది. "కిటికీలను తెరుచుకొని వాంతులు వస్తే చేసుకోండి బయటకే" అనే మనవిని కండక్టర్ చేసినప్పుడు, ఆమె పొట్ట లోపల కారంను చిలికే చప్పుడు మొదలైంది. అయితే ఏమి చేయాలి! ఆ పొట్టలోని డుగుడుగు వాంతి ద్వారా పర్యావసానం అవుతదో, విరేచనం మార్గంలో బయటకు పోతదో తెల్వని ఆ ముసలి బోళమ్మ పిలిపిలిగా కంటిరెప్పల్ని కొట్టూ కూర్చునిఉంది. ఆ ప్రయాణంలో రాయచూరుకు ముట్టేవరకూ (సుమారుగా 355 కిలోమీటర్ల వరకూ) ఆకలి వేయకూడదని ముందుచూపుతో దేవస్థానంలోని ధర్మపు (ఉచిత) భోజనాన్ని పుష్కలంగా తిన్నది ఆ దేవస్థానంలోని

పరమాత్ముడికి ప్రీతికాలేదు అనేది ఆ ఘాట్‌రోడ్‌లోని మలుపులలో ప్రతిసారి బస్సు తిరుగుతుంటే, ఆ దేవస్థానంలో తను ఆబగా తిన్న తిండి అనుభవంలోకి రాసాగింది.

'దేవుడా' అంటూ భగవన్నామ స్మరణం చేస్తూ దేవపురం వరకూ ఎలాగనో ఆపుకొన్న ఆమె స్థితి బస్టాండ్‌కు చేరే వేళకు పరాకాష్ఠకు చేరుకొంది. ఇక ఆపుకొనేది అసాధ్యమై బస్సు నిలిచిందే ఆలశ్యం అన్నట్లుగా లేచి దూసుకొని బస్ డోర్ వద్దకు వచ్చింది. అయితే డోర్ మెట్లకు కాలిగిట్టల్ని పెట్టి జనం నిల్చినదాన్ని, కళ్ళకు కన్పించేవరకూ ఆ జనమంతా ఆతురతతో బస్సును ఎక్కాలనుకొంటున్న ప్రయాణికుల తలలను చూసిన మీదట, ఆమెలో రఘంగాబలవే అణిగిపోయింది. ''వాంతి అయ్యేటట్లుంది... దారి ఇవ్వండి" అంటూ మూడు నాలుగుసార్లు అరిచినా ఎవరూ ఆ ముసల్దాని మాటలను పట్టించుకోలేదు సీరియస్‌గా. దాని బదులుగా ఇన్‌స్పెక్టర్ పైనుంచి దిగేవాళ్ళను 'ఆగండాగండి' అంటూ జబర్దస్తు చేస్తూ వెనక్కే నెట్టున్నాడు. ముసల్ది మరలా ఇంకొకసారి దారి ఇవ్వండి అని అడుక్కొంది (వేడుకొంది). ఆమె మాటలు (ఆ తెలుగు మిళితమైన రాయచూరు కన్నడ యాస) ఏమిటనేది కూడా గమనించకనే ఆ ఇన్‌స్పెక్టర్ నిధానించు, నిధానించు అనే అధికార దర్పంతో ఉండే భాషను ఉపయోగిస్తూ తలను ఆడించాడు సుయోధన సార్వభౌముడిలాగ.

రాయచూరు బోళమ్మ మరొకసారి మనవి చేసుకొనేందుకు నోటిని తెరవగా, మాటలకు బదులు పొట్టలోపలినుంచి పైపై పగిలి ధారగా చిమ్మినట్లు భయంకరమైన వాంతిధార ఒకటి బయటకు చిమ్మింది. ఇన్‌స్పెక్టర్ సారు ఆమెకు ఎదురుగానే ఉన్నందున, ఆ వాంతిధార అనే పెద్ద వర్షంలో ఆయన చిక్కుకుపోయాడు. దూరంలో ఉండేవాళ్ళకు తుప్పరతుప్పరగా పడుతున్న వాన చినుకుల స్నానం! సగం బకెట్‌లో దుర్గంధ పూరితమైన వాంతి బోళమ్మ నోటినుంచి విస్ఫోటనంగా వెదజల్లబడిన తక్షణమే "అయ్యయ్యో... పాడుముండ... కక్కింది కదా... ఓరి నాయనో!" అని అరుచుకొంటూ బస్సును ఎక్కేందుకని దూసుకొస్తున్నోళ్ళంతా వెనుదిరిగి, ఎంతో బీభత్సంగా చుట్టుప్రక్కల ఉన్నోళ్ళనంతా నెట్టేస్తూ, పడదోస్తూ, ఛీకొట్టూ పారిపోయారు. అంతగాఅయినా ఇంకా ముసల్దాని కడుపులో, అక్కడ ఇంకా పారిపోకుండా ఉన్న జనంకు మరలా స్నానాన్ని చేయించేంతగా ఆ వాంతి ఇంకా ఆమె వద్దే ఉన్నట్లు కనబడసాగింది. ఎదురులో ఉన్న ఖాకి యూనిఫాం వాళ్ళ కత అంతా ముగిసిపోయింది. దుబ్బుగా ఉన్న వాళ్ళ మీసాల మీదంతా అరగకుండా ఉన్న శనగబద్దలు, కరివేపాకులు కూర్చునిఉన్నవి. వాళ్ళ జేబులలో వాంతి ధార నింపబడియుంది. ఈ అసహ్యంలోని పరమావధిలో వాళ్ళకు (ఆ పోలీసోళ్ళకు) వాళ్ళ కర్తవ్యంలోని ఉద్దేశాలన్నిటినీ మరిచిపోయారు. ముసల్ది మరోసారి నోటిని తెరిచేలోపే అందరిలో ఒకరిగా అయిపోయి, వాళ్ళూ పారిపోయారు. గుంపుమీద లాఠిచార్జీని చేసి

పారద్రోలినట్లుగా, అక్కడున్నోళ్ళంతా ఒళ్ళును, చేతుల్ని కడుక్కొనేందుకో, బట్టల్ని మార్చుకొనేందుకో, స్నానాల్ని చేసేందుకో... బస్టాండ్‌నే వదిలేసి పారిపోయారు. సురేష్, గౌరి నిధానంగా అందరితో కల్సిదిగుతుంటే, వాంతిని తొక్కినందున అసహ్యమై కాళ్ళను కడుక్కొనేందుకని గోనె మూటల్ని మోసుకొంటూ, వేగం వేగంగా ఎక్కడికో వెళ్ళిపోయారు.

కుట్టి, దౌలత్‌రామ్ ఇద్దరూ మూత్ర విసర్జన చేసి ప్యాంట్ గుండీలను పెట్టుకొంటూ ఆ వైపునుంచి వచ్చి బస్ వైపుకు చూసినప్పుడు వాళ్ళకు పార్శ్వ వాతం (పక్షవాతం) వచ్చినట్లైంది. వాళ్ళు దిగిన బస్సు ఒకటే ఖాళిగా నిలబడిఉంది. డ్రైవర్ లేదు! కండక్టర్ లేదు! పోలీసోళ్ళు లేరు! ఎక్సైజ్‌వాళ్ళు లేరు! ఎక్కేవాళ్ళు లేరు! దిగేవాళ్ళు లేరు! ఒక ట్రెండు కాకులూ కుక్కలూ బస్‌కున్న డోర్ మెట్ల వద్దకు వచ్చి, ఎంతటిదాన్నో మూతికి అంటించుకొని నాకుతూ నిల్చినవి. వాళ్ళిద్దరికీ ఒక్కసారిగా కళ్ళు బైర్లు కమ్మినవి. పోలీసులకు అకస్మాత్తుగా దొరికిపోయినా వాళ్ళలో ఇంతగా అఘాతం అయ్యేది కాదేమో... కదా!

*(సశేషం)*

# అబ్బాసాలి ఉపదేశం (పదకొండవ భాగం)



"సురేషణ్ణా, ఓ సురేషణ్ణా!" అంటూ దేవపురంలోని మండి (గంజ్) బజారులో పోతున్నప్పుడు ఎవరో గట్టిగా సురేష్ పేరును పట్టుకొని కేకల్ని పెట్టుంది విన్పించింది. ఆ సౌండ్లను వింటే అది యాలకుల వ్యాపారైనా అబ్బాస్ ఆలి గొంతే అని సురేష్‌కు స్పష్టమైంది. "ఇక ఇతని హరికథ ఒక పావుగంటైనా వినాలేమో" అనుకొంటూ మూటను దారి ప్రక్కనున్న చెట్టు నీడలో పెట్టూ గౌరి గొణుక్కోసాగింది. అతనెప్పుడూ యాలకుల్ని తక్కువ దరకే కొంటాడని అతని మీద గౌరికి అసహనం ఉండేది. ఎవరు ఎంత రేటుకు కొన్నా ఆమెలో మోసబోయామని ఎప్పుడూ అన్పిస్తూనే ఉండేది. అందులోనూ సురేష్ ఏమైనా కొంటే లేకపోతే అమ్మితే సరిగానే ఆ వర్తకుల నుంచి టోపి పెట్టించుకొన్నాడని ఆమెలో ఆచలమైన నమ్మకంగా ఉండేది ఆ అభిప్రాయం. సురేష్‌లో ఇదొకటి ఆమె మనస్సులో పాతుకుపోయిన మానసిక రోగం అనే తీర్మానాన్ని చేసుకొన్నాడు. ఆమె దగ్గర ఎంత డబ్బు ఉన్నా పది పైసలకి, ఐదు పైసలకి తక్కువలో దొరుకు తవేమోనని నూటపది దుకాణాలలో బేరాన్ని గీచిగీచి చేస్తూ తిరుగుతున్న విధాన్ని చూస్తే, ఎవరిలోనైనా ఆమెకొక లోభి గుణం ఉందని అనుకొనేది సహజమే! గౌరి, సురేష్ ఒక్కటై వేలవేల రూపాయల్ని దుబారాగా చేసుకొన్నా, చౌకాశీ చేయకుండా చెప్పిన రేటుకే తీసుకోండి అనే వ్యాపారస్తుల్ని చూస్తే గౌరికి ఎంతో కోపం వస్తుండేది. ఏమేమో కొనాలనే ప్రోగ్రాంను

పెట్టుకొని గౌరితో దేవపురంకు వచ్చినందున, ఈ రోజు ఆ అంగడి ఈ అంగడి అంటూ తిప్పి నాప్రాణాన్ని తోడేది ఖాయం అని సురేష్ బస్సును ఎక్కేటప్పుడే అనుకొన్నాడు.

అబ్బాసాలి అతని పెట్టెలాంటి దుకాణంనుంచి సురేష్ వైపుకు వస్తుంటే, “చూడండి... అతని దగ్గర మాటల పురాణాన్ని చేస్తూ ఇక్కడే దిగబడిపోతే నేను ఊరుకొనేదిలేదు. నాకు ఎంతో కొనేది ఉంది ఈ రోజున” అంటూ సురేష్ వైపుకు తిరిగి గొణిగింది.

“మూటల్ని ఒక నిమిషం చెట్టు నీడన పెట్టుకొని సుధారించుకొందాం... మహాతల్లి! ఎంతో కొనేది ఉంటదని అంటున్నావు. కొబ్బరి తురుమును తీసే పీతో, బ్లౌస్ పీసును వెతికేదోకదా! వాటికి సాయంకాలం వరకూ టైం ఉందికదా! అవసరం అని అనుకొంటే హోటల్‌లో రూమ్ తీసుకొని రేపు సాయంత్రం వరకూ షాపింగ్‌ను చేసుకోవచ్చు” అని ఆమెకున్న షాపింగ్ చపలత్వం మీద సురేష్ అపహాస్యాన్ని చేసాడు.

“ఏమిటమ్మా మీరు? నేను ఇక్కడే దుకాణంలోనే కూర్చుని ఉన్నాను కదా! నాకొక మాట చెప్తే మూటను మోసుకొని మీకు అప్పగించేవాడ్ని కదా! దుకాణం ఎదురులో మీరు పోతుంది నా కళ్ళకు కనబడనేలేదు” అంటూ గౌరి మూటను మోసుకొనిపోతుంది అదొక నామోషి అనేటట్లుగా మాట్లాడి, సురేష్ వైపుకు తిరిగి “చెల్లెమ్మతో మూటను మోయించుతున్నారు కదా...! నాతో చెప్తే నేనే ఆ మూటను మోసేవాడ్ని కదా...!” అంటూ అబ్బాస్ ఆలీ వస్తూ వస్తూనే ఎంతో విశ్వాసం ఉన్నోడిలాగ మాట్లాడాడు.

అతని నుంచి వచ్చిన ఆ విశ్వాసపు మాటల్ని విన్న గౌరికి అతని మీద ఉండే అసహనం కొద్దిగా తగ్గిపోయింది. “అలాగేమి కాదులే అబ్బాసాలి. మూటను చూస్తే ఇలాగున పెద్దదిగా కనబడుతుంది కదా! బరువేమి లేదులే” అంది గౌరి.

“మీ ఇంటికొచ్చి ఎన్నోసార్లు యాపారాన్ని చేసాను కదా! ఎన్నోసార్లు కాఫీ, టిఫిన్లను తిని, తాగి వచ్చాను కదా! ఒక రోజున మీ మూటను మోసుకొని వస్తే, నా భుజాలకు నెప్పులు కలుగుతవా! చెప్పండి?” అంటూ అబ్బాసాలి గౌరిని ప్రశ్నించాడు. అబ్బాసాలి లోని మాటలగారడి పరిచయం బాగానే ఉన్న గౌరికి అతను అంత వినయంతో ఉపచారం, ఆత్మీయతల్ని వ్యక్త పరుస్తున్న దాన్ని చూసి, ఏదో వ్యవహారం ప్రారంభించేందుకు ఈ పీఠిక వేస్తున్నాడని ఆమె అనుమానించింది. అయినా అబ్బాసాలి అక్కడుండే మిగిలిన అందరు యాలకుల దళారులకన్నా ఎంతో పరిచయం ఉన్నోడిగా గుర్తించుకోబడిఉన్నాడు ఆ దంపతులకు.

“అది అట్లా ఉండనీయి, ఇప్పుడేమి కావాలి నీకు?” అని నేరుగానే ప్రశ్నించింది గౌరి.

“నాకేమి కావాలి గౌరియమ్మా? ఈ అబ్బాసాలి యాలకుల్ని తన దగ్గరకే తెచ్చుకొనేందుకే, చనువుతో మాట్లాడేదానికి వచ్చాడని అనుకోకండి! ఇప్పుడు ఇక్కడిదాకా

వచ్చారుకదా! నాల్గు అడుగుల్ని నా అంగడి వరకూ వేసి, కాఫీ తాగి వెళ్ళండి. నాకు విశ్వాసం ముఖ్య. యాపారం ఆ తర్వాత" అని అంటూ అబ్బాసాలి ఆ ఇద్దర్ని ఆహ్వానించాడు. "ఇంకొకసారి వస్తాములే మహాశయా. ఈ రోజు మాకు విపరీతంగా ఎన్నో పనులు ఉన్నవి" అని సురేష్ బదులిచ్చాడు.

"సురేషణ్ణా... నేను యాపారంకని పిలవట్లేదు. విశ్వాసం అంతే. యాలకుల్ని నువ్వు నా దగ్గర పెట్టినా, నాకు ఇప్పుడు వద్దు. ఒక నెలనుంచి నేను యాపారాన్ని బంద్ చేసాను" అని చెప్తూ అంగడిలోకి రమ్మని అబ్బాసాలి సతాయించాడు వాళ్ళను.

"ఎందుకు మహాశయా! యాలకులకు మంచి రేటు గిట్టుబాటు అవుతున్నప్పుడు యాపారాన్ని బంద్ చేసానని చెపుతున్నావు" అని గౌరి కుతూహలంతో అడిగింది. ఉత్తిగనే కుతూహలాన్ని కల్గించి కబుర్లతో ముందుకు పోయేందుకనే అబ్బాసాలి ఇలాగున అంటున్నాడని ఆమె తెలుసుకొంది. ఎందుకంటే అబ్బాస్ ఆలి వంశం జన్మజన్మాంతరాల నుంచి, తల తలాంతరాలనుంచి యాలకుల వ్యాపారంలోనే పడిలేచిన వంశం అది. అబ్బాసాలి నాయన కాలంలో ఆయన శ్రీమంతతనాన్ని, ఆయన సంపాదించిన మరియు పోగొట్టుకొన్న డబ్బును గౌరి అతని నోటినుంచే హీనపక్షం నూరు సార్లైనా వినిఉండొచ్చు. ఇప్పుడు కూడా అతను పిలుస్తుంది వ్యాపారంకు గాకపోతే, తన గతకాలంలోని వైభవాలను వర్ణించి మరొకసారి తమిద్దరి ఎదుటన నిట్టూర్పులు వదుల్తూ కూర్చుండేందుకు కావచ్చేమోకదా!

"ఎందుకు యాపారాన్ని చేయటం లేదో చెప్తాను రండి. నడివీధిలో అడిగితే ఎలాగున చెప్పేది?" అంటూ మరొకసారి అబ్బాసాలి మరలా ఆహ్వానించాడు ఆ దంపతులను.

వాంతిని తొక్కిన (బస్సుడోర్‌లోని మెట్లలో) కాళ్ళను కడుక్కొనేందుకని సరసరా అడుగుల్ని వేస్తున్న ఆ దంపతులు బస్స్టాండ్‌నుంచి ఇక్కడున్న గంజ్ వరకూ నడిచి, అబ్బాసాలి దగ్గర మాటల్ని ప్రారంభించే వేళకు కాళ్ళను శుభ్రం చేసుకొనే విషయం మరిచిపోయినట్లే అయ్యింది. అప్పుడప్పుడు ఇద్దరి మనస్సులోనూ అది మెదిలినా అప్పటికే పేడను, బురదను, కుక్క పెంటనూ... ఇత్యాది ఇరవైయ్యారు రకాల్ని తొక్కినందున విశేషంగా ఆ కాళ్ళను కడుక్కోవాలనేది అన్పించలేదో ఏమో!

"మహాశయా... ఎందుకో ఈ రోజు ఇప్పటికిప్పుడే మబ్బులు ముసిరి వర్షం వచ్చేటట్లుగా ఉంది. ఇక చిరు జల్లులు పడినవంటే మాకు ఈ రోజున పని కంప్లీటుగా పాడైపోతది! నీతో చెప్పినా అర్థం అయ్యేది లేదు" అని గొణుగుతూ సురేష్ గౌరితో జతగా అయిష్టంగానే అబ్బాసాలి అంగడి వైపుకు అడుగుల్ని వేసాడు.

* * *

యాలకుల సీజన్‌లో దేవపురంలోని బస్టాండ్ వద్ద దళారులంతా కాకులు, కంత్రి కుక్కల మాదిరిగా పొంచియుండి కాసుకొనిఉంటారు. చిన్న చిన్న మూటలతో వచ్చిన ప్రతి యొక్కడ్ని, కళ్ళలో కళ్ళు పెట్టి చూస్తారు. వాళ్ళ వీళ్ళ తోటలలో అంతింతో దొంగతనం చేసి కిలో రెండు కిలోల మూటలతో వచ్చేవాళ్ళను, వాళ్ళ ముఖాల్ని చూసే దళారులు సులభంగా గుర్తించగలరు. ఒకట్రెండు కేజీలను తెచ్చేవాళ్ళకు, చిన్న రైతులకు దేవపురంలోని గంజ్‌లో నానారకాల బాధలు ఉంటవి. వచ్చినోళ్ళలో డబ్బు అవసరం ఉండేదాన్ని తెల్సుకొని, వాళ్ళ మాలును వేలానికి పెట్టకనే కమీషన్ అంగడి షావుకారే ఏదో ఒక రేటుచెప్పి అతడి మాలు (సరుకు) ఎలాగుందో అని కన్నెత్తి చూడకనే "అక్కడ పడేసిపో" అంటూ ఆ వచ్చినోడి మూటకు ఒక మూలను చూపించి పెట్తారు. యాలకుల్ని ఉదయాన ఎండలో ఎండబెట్టి, జనపనార గోనె సంచులలో వాట్ని అటు ఇటూ లోనికి బయటకు సుతారంగా పోసి, తీసీ... ఆ విధంగా సున్నితంగా పాలిష్ చేసి, దాన్ని అమూల్యమైన పదార్థంగా పరిగణించుకొని తెచ్చిన ఆ బక్కచిక్కిన రైతులకు ఈ గంజ్‌లోని షావుకార్ల తిరస్కారపు ధోరిణి షాక్ కొట్టినట్లుగా చేస్తది. ఎంతో మంది రైతులు ఎంతగా బీదోళ్ళైనా, ఆత్మ గౌరవం ఉన్నోళ్ళు. జమీనుకు యజమానైనందున తనొక జమీందారు అనే గర్వం అతని సుప్త ప్రజ్ఞలోని లోతులలో ఉండే ఉంటది. గంజ్ షావుకారు దగ్గర వ్యవహారంకని వెళ్తే తను పోగొట్టుకొనే లాభంకన్నా, ముఖ్యంగా తను పోగొట్టుకోబోయే ఆత్మగౌరవం అతడ్ని బాధిస్తది. గంజ్‌లో ఉండే షావుకారుకు, పెద్ద వర్తకులకూ రైతులో ఉండే ఆత్మగౌరవాన్ని తొక్కేసి తమ శ్రీమంతతనాన్ని ఎంతో అట్టహాసంతో మెరిపించేది లాభంకన్నా ముఖ్యంగా మానసికంకు అగత్యమైయుంటది. ఆ గంజ్‌లోని వారికి ఇదే గనుక లేకపోతే వాళ్ళ బ్యాంక్‌లలోని పాస్ బుక్‌లలో సంఖ్యల తరువాత చేరుకొంటూపోయే సున్నాలు తమ తమకున్న విశిష్ట అర్థాన్నే పోగొట్టుకొంటవి. సున్నాల వరసల మొదట్లో సంఖ్యను వేసిన తక్షణమే సున్నాలన్నీ ఎలాగున ఫలభరితమౌతవో, అర్థపూర్ణంగా అవుతవో ఆ విధంగానే డబ్బులున్నోళ్ళకు ఇతరులు ఇచ్చే మర్యాదలోని అర్థం, ఆ డబ్బున్నోళ్ళు ఆ బీదోళ్ళ మీద చూపించే తిరస్కారం మీద వాళ్ళ అహం నిలబడిఉంటది కదా!

ఈ గంజ్‌లో ఉండే షావుకార్లు మరియు చిన్న రైతుల మనోవికలతను యాలకుల దళారులకన్నా చక్కగా ఎవరూ అర్థం చేసుకొనేది లేదు. ఆ బక్క రైతుల్ని పొగిడి, అతనే తనకు యజమాని అన్నట్లుగా నమ్మకాన్ని కలిగించి, నిన్నే వచ్చిఉంటే నువ్వు అడిగే రేటే ఉంది... ఈ రోజు రేటు డౌనైంది. నిన్నటికి బదులు ఇవ్వాళ తెచ్చావు కదా... అని ఎంతో బాధపడుతున్నట్లుగా నటిస్తూ, పోనీ... నాలుగు రోజులు అట్టిపెట్టుకొనేటట్లుగా ఉంటే అట్టిపెట్టుకో, రేటు ఇంప్రూ అవ్వచ్చు అనే సలహా ఇచ్చి బోడినాయకనఊరు, సకలేశపురం, మడికేరి, మూడిగెరె మొదలైన చోట్లలోని రేట్లన్నింటినీ అతని (ఆ రైతు)

నెత్తికి రుద్ది, యాలకుల్ని తెచ్చినోడి తల ఝిమ్ అనే కకమక – తికమక ను పెట్టేటట్లుగా చేస్తారు. యాలకుల వ్యాపారాన్ని చేసేందుకనే ఆ దళార్లు విశిష్టమైన భాషను, నుడికట్లును రూపించుకొని, వాట్నే ఎంతో కళాత్మకంగా ఉపయోగంలోకి తెచ్చుకొంటుండేవారు. రైతులు నమ్మనీ, నమ్మకుండా ఉండనీ... వాళ్ళను పొగడ్తల సమ్మోహనంకు వశం చేసుకొనేది ఎలాగున అనేది తెల్సినవాళ్ళు ఆ బ్రోకర్ గాళ్ళు. దొంగలకి ఒక తంత్రం, పూర్తిగా చిన్నకారు రైతులకు ఒక విధానం, కొద్దిగా పెద్ద రైతులైతే వేరేవిధంగా మాట్లాడేది... ఇవన్నీ ఆ బ్రోకర్ల వద్ద మనం చూడొచ్చు. దీపావళి, ఉగాది పర్వదినాలలో తెచ్చిన యాలకుల్ని తిరిగి వెనక్కి మోసుకొని పొయ్యేది లేదని భావించుకొనే ఆ దుష్టజనంకు ఆడింది ఆట, పాడింది పాటగా ఉంటుండేది.

ఈ బ్రోకర్ల కంత్రి విద్య, మనస్సును మైమరిపించే మాటలు, రేటు డౌనైందని వాళ్ళు చెప్పే అబద్ధపు సమాచారం మొదలైనవన్నీ రైతులకు తెల్వనంతగా ఉండేది కాదులే. అందుకే సన్నకారు రైతులు గంజ్‌కు యాలకుల్ని తెచ్చేదానికన్నా, వాట్ని చిన్న మొత్తంలోనే కొనే చిల్లర వ్యాపారస్తులు (అబ్బాసాలి లాంటోళ్ళు) తమ ఇళ్ళ వద్దకే వస్తుంటే, అక్కడే తమ ముంగిళ్ళలోనే సరుకును వదిలించుకొనేదే ఎక్కువైంది. అక్కడ ఇంట్లోని రైతు మహిళలు పది పది పైసలకూ ఒక గంట గీచిగీచి బేరాన్నిచేసి ఆ చిల్లర వర్తకుల మెదళ్ళను తింటుండేవారు. ఒకట్రెండు కేజీల యాలకుల వ్యాపారంను చేసేది ఆ ఇరువురికి అర్ధదినం పనిగాఉండేది. ఆ వ్యవహారంలో సగంకాలం యాపారంకు వ్యయమైతే, మిగిలిన అర్ధకాలం ఊరు, తాలూకు పంచాయితి విషయాలకు వ్యయమౌతుండేవి. కోతలు, నురుపిళ్ళు అన్నీ ముగిసిన మీదట 'మళెనాడు'లోని రైతులందరికీ కావాల్సినంత పురసొత్తు (విరామం) ఉంటుండేది. ఖరీఫ్, రబి సీజన్లు ముగిసి, ఆ తర్వాత రోహిణి కార్తెలో (యాసంగికాలంలో) వచ్చే వర్షం వరకూ దొరికే విరామ సమయంలో ఎక్కువశాతం చుట్టాల ఇళ్ళకు తిరిగేదాన్లో కాలాన్ని గడిపినా, మిగిలినదాన్ని గడిపేది ఈ రీతిగా ఉపయోగానికి రాని బేరాలలోని గీచిగీచి చేసే చేష్టలలోనే కదా...!

సురేష్ బస్టాండ్‌లో దిగినప్పుడు, యాలకులతో దిగే ప్రతి యొక్కడ్ని కాకులు అలుముకొన్నట్లుగా గుంపుగూడే దళారులలో ఏ ఒక్కడు ఈరోజు కనబడని దానిని చూసి నిజంగా ఆశ్చర్యాన్ని పొందాడు. రేటు ఇష్టం వచ్చినట్లుగా క్రిందకు పడిపోతే, ఒకొకసారి గంజ్‌లో వేలాన్ని ముందుకే నెట్టి, వ్యవహారాన్ని నిల్పేస్తుండేవారు. అప్పుడు దేవపురంలోని బజార్లన్నీ కళాహీనమైయ్యేవి. బస్టాండ్‌లో దళారుల గైరుహాజర్ని చూసిన సురేష్, గంజ్ వ్యవహారం బంద్ అయ్యిందేమోనని శంకించాడు. అబ్బాసాలితో మాట్లాడుతున్నప్పుడు అతనికి నిజమైన కారణం తెల్సివచ్చింది.

* * *

"ఇక మా అంతోళ్ళకు యాలకుల యాపారం చేసేది లేదు చెల్లెమ్మా. మా అంత చిన్నోళ్ళు యాలకుల మీద చేతిని వేసేది లేదు. నిన్నటి కతను వింటే... ఇరాన్‌కు యాలకలకని షిప్‌ల ద్వారా అగ్రిమెంట్ అయ్యిందనే వార్త రావటమే ఆలశ్యం అన్నట్లుగా, ఆ వార్తకే యాలకుల రేటు కేజీకి నూరు రూపాయలు జంప్ అయ్యింది. ఈ రోజు రేటును చెప్తే మీరు నమ్ముతారా? నిన్న ఆరొందలుగా ఉన్నది, ఈ రోజున ఎనిమిది వందల నలభై రూపాయలుగా అయ్యింది" అంటూ అబ్బాసాలి విషాదంతో వివరించాడు.

సురేష్, గౌరి ఆ మాటను విని ఎంతెంతగానో ఉప్పొంగిపోయారు. ఒకరికి విషాదంగా ఉన్న సమాచారం, ఇంకొకరికి అది పరమానందమైన సమాచారంగా ఉంది. దేవపురం అనే జూద పట్టణంలోని రంగం మీద (స్టేజ్‌మీద) ఇటువంటివి సర్వసామాన్యమైన దృశ్యాలే కదా!

"నేను అందుకే యాలకుల వ్యవహారాన్నే బంద్ చేసుకొన్నాను సురేషణ్ణా! ఖాళీగా పదికేజీల యాలకుల వ్యాపారాన్ని చేసేందుకు ఎంత డబ్బు పెట్టుబడిగా కావాలనేది లెక్కించుకో? మా అంతోళ్ళు ఈ రేటులో యాలకుల్ని కొని పిల్లా జెల్లాను సాకుకునేది ఉంటదా... చెప్పండి? నాకేమో ఉన్నది ఒకడే కొడుకు. అయినా పాడు ముండాకొడుకు ఎనిమిది మంది ఆడపిల్లలు కలిగిన తర్వాత పుట్టాడు! ఏం చేస్తాను? వాళ్ళందర్నీ సాక్కొని వివాహాల్ని చేసి, పుట్టింటి గడపను దాటించాలంటే నా చర్మం నికాలు అవుతది (ఊడిపోతది) కదా! ఏదో ధైర్యం చేసి డబ్బు పెడ్దామంటే, రేటు ఎందుకో పిచ్చి కుక్కలాగ ప్రవర్తిస్తుంది. అందుకే ఇది మా అంతోళ్ళకు మంచి కాలం కాదని చేతుల్ని ముడ్చుకొని కూర్చున్నాను. దళారులు ఒక్కరైనా ఉన్నారా ఈ రోజున? యాలకుల బుల్ మార్కెట్ రోజు నుంచి రోజుకు నూరురూపాయలు జంప్‌ను చేస్తుంటే, కాకుల గుంపుకు రాళ్ళను విసిరినట్లుగా చెల్లాచెదురైపోయారు కదా ఆ బ్రోకర్‌గాళ్ళు" అంటూ అబ్బాస్ ఆలి తను తాత్కాలికంగా వ్యవహారాన్ని నిల్పేసిన కారణాన్ని వివరించాడు.

"అది కాదయ్యా అబ్బాసాలి... నీ దగ్గర సరుకును ఇచ్చి ఇచ్చి తలను గొరిగించుకొన్న మాకు విసుగేసిపోయింది. ఏదో ఒకసారి మంచిరేటు దొరుకుతుందని ఖుషీగా ఉంటే, నిన్ను చూస్తుంటే ఏదో జరగరానిది జరిగిపోయిందని అనేటట్లుగా మాట్లాడుతున్నావు కదా! ప్రతిసారి ఇంటివద్దే ఆముదం తాగినోడిలాగ ముఖాన్ని పెట్టుకొని వచ్చి "ఇప్పుడు రేటు డౌను" అంటూ పదిరూపాయలు, ఇరవై రూపాయలుగా తక్కువలోనే (మార్కెట్ రేటు కన్నా డౌను చేసి) కొనేవాడివి! ఇప్పుడు రేటు వచ్చినా నీ ముఖం పాత తరహాగానే ఉంది! నువ్వు ఉద్దారం (బాగు) అవకూడదు.... నీతో వ్యవహారం చేసేవాళ్ళు ఉద్దారం (బాగు) అవగూడదు... అనేదే నీలోని ఏడుపుతనం" అంటూ అపహాస్యాన్ని చేసే ధ్వనితో సురేష్ అబ్బాసాలి మీద జోరును చేసాడు.

"సురేషణ్ణా... మీకు రేటును ఎంతగా ఇచ్చినా, ఈ సాయబ్బు మోసాన్నే చేసాడని అంటుంటారులే. పోయినసారి నేను ఇస్తానన్న రేటుకు మీరు ఆ యాలకుల్ని ఇవ్వకుండా, ఇక్కడికి తెచ్చి, వేలంపాటకు పెట్టిన మీదట అయ్యిందేమిటి? నేను అడిగినదానికన్నా ఇరవైరూపాయలు తక్కువకే అమ్మేసుకొని వెళ్ళింది నాకు గుర్తే! ఈ సాయెబ్బు తిట్టించుకొనేందుకే దొరుకుతాడు కదా! అందుకే తిట్టున్నారు! గంజ్‌లోని షావుకార్లను తిట్టగలరా? వాడు ఇచ్చింది పుచ్చుకొని, జిలేబిని ఇంటోళ్ళకని కొనకనే ఊళ్ళకు వెళ్తారు కదా" అంటూ అబ్బాసాలి తన ప్రతివాదాన్ని ప్రతిపాదించాడు ఎంతో సమర్ధతతో.


దార్లో పోతున్నోళ్ళను పిలిచి కూర్చోబెట్టుకొని పాతపురాణాన్నే చెప్తున్న అబ్బాసాలి, పాత పంచాయితీని ప్రస్తావించి అపహాస్యాల్ని చేస్తున్న సురేష్‌ను చూసిన గౌరికి ఒక వైపున నవ్వు, ఇంకొకవైపు నుంచి కోపం వచ్చి "పొద్దు అవుతుంది... రండి. గంజ్‌లో వేలం ముగిసిన మీదట వెళ్తే కష్టం" అంటూ సురేష్‌కు తాము చేయాల్సిన పనులను జ్ఞాపకంలోకి తెచ్చింది.

"గౌరియమ్మా! మీరొక పని చేయండి. రేపటివరకూ వేచిఉండేందుకు వీలుంటే, హావేరి పట్టణంనుంచి ఒక పార్టి యాలకుల్ని కొనేందుకు వస్తారు. మీకు మంచి రేటును గ్యారెంటీగా ఇప్పించగలను. నాకు కేజీకి ఐదురూపాయలు కమిషన్‌గా ఇవ్వండి చాలు. నాకంటూ ఈ రోజులోని రేటుతో మీ మాలును కొనేందుకు అయ్యేది లేదు" అంటూ అలాగో ఇలాగో ఒక వ్యవహారాన్ని కుదుర్చుకొనేందుకని ప్రయత్నించాడు అబ్బాసాలి.

"నువ్వు ఊరుకో మహాశయా! రోజుకొక రీతిగా రేటు అవుతుందని వ్యాపారాన్నే నిల్పేసావు. మాకు మాత్రం నువ్వు పార్టీని పిల్చుకొని వచ్చేంతవరకూ వేచి చూడమని చెబుతున్నావు" అంటూ గౌరి అబ్బాసాలి మీద రేగిపడింది.

*(సశేషం)*

# ఒకే బాస్ (పన్నెండవ భాగం)



"బద్మాష్ కొడకా... ఎవడితో జతగూడి ఈ పనిని చేసింది చెపుతావో లేక చస్తావో" అంటూ కటకట పళ్ళు కొరుకుతూ అన్నాడు కోపంతో కుట్టి.

వీళ్ళిద్దరు శాంతంగానే లాటరి టికెట్ శాస్త్రి దగ్గర జరిగిన అనాహుతాన్నంతా వివరించి, ముందేమి చేయాలి అనే సలహాను అడిగేందుకు వస్తే, శాస్త్రి మెల్లగా తప్పంతా వీళ్ళమీద వేసినట్లుగా ఉల్టాగా మాట్లాడసాగాడు. "మిమ్మల్ని ఆ దొంగిలించిన కారులో పొమ్మని ఎవరు చెప్పారు? ఏదోదాన్ని చేసి, పోలీసోళ్ళ నిగాను వంటిమీదకు తెచ్చుకొని, ఇప్పుడు మేము పనిని దేవపురం అంచులవరకూ మంచిగానే చేసామని అంటుంటే ఎవురు నమ్ముతారు? ఇప్పుడూ చెపుతున్నా... మీకు చెప్పిన మాలు పోయిందానికి నేనంటూ జవాబ్దారిని కానే కాదు అని కచ్చితంగా చెప్పి, దాన్నుంచి అతనూ బయటపడేందుకు ప్రయత్నించాడు.

అప్పుడు కుట్టీకి నఖశిఖాంతం కోపం వచ్చింది. కుట్టి తనను చంపుతానని బెదిరింపు చేసింది చూసిన శాస్త్రిలో ఒకే ఒక శాతం భయం కలగలేదు. అటుఇటు చూసి, ఎవరూ లేనిదాన్ని దృఢపరచుకొని తేలికగా నవ్వుతూ "నీకు దేవుడు తలలోపల మెదడును ఇచ్చినట్లులేడా? లేక నీ గ్రహగతి బాగాలేదా? ఇప్పుడు కలిగే డేంజర్‌కు

నేనూ, నువ్వు బతికి బట్ట కట్టాలంటే అదెంతో కష్టం సుమీ. ఆ తర్వాత కావాలంటే చంపేదో, ముక్కలు ముక్కలుగా నరికేదో ఏదైనా ఉంటే ఆలోచన చేద్దువుగాని" అన్నాడు శాస్త్రి.

కుట్టి నుంచి వచ్చిన దుందుడుకు మాటలు దౌలత్‌రామ్‌కు అసహ్యమని పించింది. ఇప్పుడు తమను రక్షించేందుకు గాని, లేకపోతే ముందు క్రమం ఏమిటనేది చెప్పేందుకుగాని శాస్త్రి తప్పితే ఇంకెవరి గతి లేదు కదా! ఇటువంటి స్థితిలో అతడ్ని ఎదురు చేసుకొంటే మా కథేంటి అని దౌలత్‌రామ్ చింతించసాగాడు. అంతలో కుట్టీకి తాము ఇరుక్కొన్న సందిగ్ధ పరిస్థితి అతని తలలోకి వచ్చిందేమో... ఇక ఇప్పుడు జరిగిన అచాతుర్యమైన పనినుంచి అందరికీ ప్రాణం మీదకు వచ్చిందని శాస్త్రి సూచించుతుంటే, కుట్టీకి మైండ్ కంట్రోల్ లోకి వచ్చింది.

"అలాగైతే పోలీసోళ్ళు మమ్మల్ని వెంబడించినందుకూ, ఆ ప్యాకెట్‌కూ ఏమి సంబంధం లేదంటావా?" అని కుట్టి కొంచెం సమాధానమైన రీతిలో ఉండే ధ్వనితో శాస్త్రిని అడిగాడు.

"నాకు తెల్సినట్టుగా, నా బుద్ధికి తోచినట్లుగా ఇలాగున ఉండేది కనబడటంలేదు. దీని తర్వాత ఏమిటనేది ఎలాగూ నాకు తెల్వదు. ఈ వ్యవహారాలన్నీ ఎలాగున, ఎందుకు అనేది గుర్తుకాదు కుట్టి. ఎవరికేమి తెల్వదు. మొత్తానికి దేవుడే గతి అని ధైర్యాన్ని చెందాలి అంతే!" అన్నాడు శాస్త్రి.

శాస్త్రి చెప్పిందాంట్లో సత్యాంశాలు ఉన్నా, ఈ రకంగా తన ధోరిణిని పట్టుకొని అతను తమిద్దర్ని అపాయంలోకి దించేసాడని కుట్టీకి పట్టుకొన్న కోపం ఇంకా పూర్తిగా దిగిపోలేదు.

"చూడు శాస్త్రి... నువ్వు చెప్పేది చెప్పినా, నేను నమ్మను. దీన్లో ఎవడో లంజాకొడుకు మాకు ఉల్టాను కలగజేసాడు అని గ్యారంటీగా చెపుతాను నీకు. పోలీసోళ్ళు ప్యాకెట్ జాడను పట్టుకొని వచ్చారంటే, అక్కడ ప్యాకెట్‌ను పెట్టిన పార్టీదే ఈ పని! దాన్లో ఏముంది? అది పెట్టినోళ్ళు ఎవరు? వాట్ని చెప్పుచాలు... మిగిలిన దాన్నంతా మాకు వదిలేయి" అన్నాడు కుట్టి. దౌలత్‌రామ్‌కు కుట్టి వెర్రోడు లాగ మాట్లాడినట్లుగా అన్పించింది.

"నీకేమైనా బుర్ర ఉందటయ్యా! ఈస్మగ్లింగ్ దందాలో అదేంటి? ఎక్కడ? ఎవరు పెట్టారు? ఎవరికి కావాలి ఆ ప్యాకెట్? దానికెంత డబ్బు? అంతట్నిచెప్పి నీకు పని అప్పగిస్తారా? ఆ గుట్టుఅంతా గుర్తైతే, ఎవరికైనా చెప్తే, ఎంత డబ్బు అడిగినా ఇచ్చి ఆ కతంతా వినేందుకు తయారైయ్యే జనం ఉంటారనేది నీకు గుర్తేనా? మొత్తం ఈ వ్యవహారంలోని డబ్బు ఎంతెంతో కోట్లలో ఉంటవి. ఇప్పుడు నువ్వు అడిగిన రెండు ప్రశ్నలమీద నిలిచింది నా దృష్టి! నేను ప్యాకెట్‌ను విప్పి చూసినా, నాకేమి గుర్తు అయ్యేది

లేదు. నువ్వు అడిగిన మరో ప్రశ్నకు ఈ జన్మలో జవాబు దొరికేది లేదు అనేది మాత్రం చక్కగా తెల్సుకో" అంటూ  శాస్త్రి ఎంతో సహనంతో కొన్ని డేంజర్ ప్రశ్నలకు, కుట్టీకి సూక్ష్మజ్ఞానంతో జవాబులను చెపుతున్నాడని దౌలత్ రామ్‌కు అన్పించింది.

మరలా"కుట్టీ... నువ్వు ఈ విధంగా మాట్లాడితే, ఎక్కువరోజులు బతికేది లేదనేది మాత్రం తెలుసుకో. నీకు ఉత్తిగనే ఉదాహరణకని చెప్తాను. మొన్న కేరళలోని బీచ్ నుంచి యురేనియమ్‌ను సాగించేవాళ్ళను పట్టుకొన్నారు కదా! అదేంటనేది దాన్ని సాగించేవాళ్ళకు గుర్తా! చెప్పినా గుర్తు అవుతదా! వాళ్ళు... ఆ పట్టుబడినోళ్ళు చెప్పే మాటలకు ఏమైనా విలువ ఉంటదా?  ఇరాక్‌కు  వెళ్తుందని అంటారు, ఇరాన్‌కు వెళ్తుందని అంటారు, పాకిస్తాన్‌కూ వెళ్తుందని అంటారు. అది ఎక్కడికి పోతుంది?  ఎందుకు పోతుంది? దాని మౌల్యం ఎంత? ఇవన్నీ ఏ బ్రహ్మదేవుడికీ గుర్తు కాదు.  అది ఎక్కడికి ముట్టాలో అక్కడికి చేరిన మీదటే దానికొక వెల ఉంటది. నేను, నువ్వు ఆ పాకెట్‌ను దొంగిలించుకొని పారిపోయినా, దానికొక బీడీ సహితం దొరకదు" అని శాస్త్రి చెప్తుంటే, అతను (శాస్త్రి) ఈ స్మగ్లింగ్ వ్యాపారంను  ఎంతో లోతుగా అర్థం చేసుకున్నోడిలాగ ఆ ఇద్దరికీ కన్పించింది.

"ఎవరు ఆ ప్యాకెట్‌ను అక్కడ పెట్టారు? దాన్లో ఏముంది? అంతే మట్టంలో చెప్పు... మిగిలింది నేను చూసుకొంటాననే ఘీంకారాన్ని చేసావు కదా... అదేమైనా చెప్పేందుకు నాకు తెలుసా? ఒకవేళ చెప్తే మీకు తెలుస్తదా? చెప్పేదాన్ని మీరు నమ్ముతారా?" శాస్త్రి నుంచి ఈ ప్రశ్నల పరంపర ముగిసిపోయిన తర్వాత ముందేంటి అనే చింత ప్రారంభమైంది ఆ ముగ్గురిలో.

బస్సునుంచి దిగి వంటేలు పోసుకొని వచ్చేలోపే బస్సుకు ముసురుకొన్న జనం (పాసెంజర్లు), డోర్ వద్ద నిల్చిన చెకింగ్‌వాళ్ళు, డ్రైవర్, కండెక్టర్, భిక్షకులు... వీళ్ళంతా వెనకెప్పుడో కన్న కలలాగ గప్‌చిప్ అయినదాన్ని చూసినప్పుడు, ఏమి జరిగిందనేది ఊహించేందుకు వాళ్ళకు సాధ్యమే కాలేదు. చివరికి కండక్టర్ బస్టాండ్‌లో ఒక మూలనెక్కడో చిల్లర లెక్కించుతూ... తన పాలు ఎంత, గవర్నమెంట్ పాలు ఎంత అనే లెక్కను చేసుకొంటున్న దాన్ని చూసి, అతని దగ్గరకెళ్ళి "బస్సు బయల్దేరేది ఎంత టైముకు" అని అడిగితే "ఎలాగున బయల్దేరతది బస్సు! ఆ బోడిముండ బోళమ్మ ఒక కడవ మొత్తంగా కక్కింది కదా!  సపాయికామ్‌గారినోడ్ని (పాకి పనోడ్ని) పిల్చుకొచ్చి, క్లీనుగా చేయించేవరకూ బస్సు లోపల ఎవరు ఎక్కకండి, కూర్చోకండి" అని ఆజ్ఞల్నిచ్చింది  చెప్పాడతను.  కుట్టీకి, దౌలత్‌రామ్‌కు జరిగింది తెల్సి, బస్టాండ్‌లో జనం అప్పటికప్పుడే అంతర్ధానం అయ్యిందెందుకనేది అస్పష్టంగా తెల్వసాగింది. అలాగైతే తాము దాపెట్టిన ప్యాకెట్‌కు చెందిన మూట ఎవర్ది? దాన్ని మోసుకొన్నోడు ఎటు వెళ్ళాడు? ఇప్పుడతడ్ని ఎక్కడని వెతికేము? ఇవేవి అర్థం కాలేదు ఆ ఇద్దరికి.

వాళ్ళు కార్యానికని వెళ్ళే ముందు శాస్త్రి వాళ్ళతో స్పష్టంగా చెప్పాడు ఇలాగున: "ప్యాకెట్‌ను తెచ్చి డాక్టర్ రంగప్ప నర్సింగ్ హోమ్ వెనుక ఉండే చెత్తకుండీలో ఎవరు లేని సమయంలో పడేయండని, ఆ తర్వాత తను లాటరి టికెట్లను అమ్ముతూ బిజీగా లేనప్పుడు బేకరి మెట్లమీద కూర్చుని ఉంటాను, దాన్ని నాకు ఇచ్చి, ఈ పనిని నెరవేర్చేటప్పుడు ఏమైనా విఘ్నాలు కలిగినవేవో చెప్పి, ఆ తర్వాత మీకు ఇవ్వాల్సిన బట్వాడాను నేను చూసుకొంటా" అని సవివరంగా తెలిపాడు. అయితే అంతా తల్లక్రిందులైపోయింది. ఇప్పుడేమి చేయాలి? మొదట్లో శాస్త్రి దగ్గరకు వెళ్ళటానికి కూడా వాళ్ళలో దిగులు పట్టుకొంది. ఈ కంత్రీగాడే (శాస్త్రిగాడే) మమ్మల్ని పోలీసోళ్ళకు దొరికేటట్లుగా ఉపాయాన్ని చేసియున్నట్లైతే, వాడి వద్దకు వెళ్ళేది ఇంకా అపాయమే కదా! అయితే శాస్త్రి తప్పితే దీనిమీద ముందేంటనేది అడిగేందుకు వేరేగతే లేదు కదా! అతను మాకు పనిని అప్పగించలేదు అనేటట్లుగా ఉందామనుకొంటే, దాని పరిణామాలు ఎవరికి గుర్తు? ప్రాణాపాయం నుంచి పొట్ట కూటికి ఏ ఉద్యోగమూ లేకనే వీధిలో పడే వరకూ ఏదైనా జరగొచ్చు తమకు మున్ముందు.

ఇద్దరికీ చెరో ఇరవైవేల ఆశ చూపించి నిష్కారణంగా తమను ఇటువంటి కఠోరంలోని పేచీకి ఇరికించిన శాస్త్రిమీద ఎక్కడలేని కోపం వచ్చింది. చివరికి ధైర్యం చేసి, శాస్త్రి వద్దకు వెళ్ళి చెపుదాం... అతనేమైనా ఈ దగుల్బాజి పనిలో భాగం వహించాడనేది గుర్తైతే, అతనికన్నా మొదలే మనమే అతనికి నమక్‌హరామ్ చేద్దామని తీర్మానించుకొని శాస్త్రి ఇచ్చిన లాటరి టికెట్టును చేతిలో పెట్టుకొని, శాస్త్రిని వెతుక్కొంటూ సంతబజారులోని బేకరి వద్దకు వెళ్ళారు. "అతనేమైనా, నమ్మకద్రోహం చేసిఉంటే, నువ్వు చాకు, కత్తి... ఏమిట్నీ బయటకు తీయబోకు. నేనే చూసుకొంటా. వృషణాన్ని (బీజాన్ని) ఒకేఒకసారి పిసికితే, లంజాకొడుకు నిల్చిన భంగిమలోనే కమక్ కిమక్ అనకనే చనిపోతాడు" అని కరుణాకర కుట్టి ఎదురు దౌలత్‌రామ్ ప్రమాణం చేసాడు. తమ దగ్గర ఈరీతిలో అసంబద్ధమైన పనిని అప్పగించి, కష్టాలలోకి ఇరికించితే తామూ అపాయకారి మనుషులమే అని చూపించాలని ఆ ఇద్దరూ నిర్ణయించుకొని బయల్దేరారు.

అయితే శాస్త్రిని వెతికేందుకు వెళ్ళినప్పుడు ఆ ఇద్దరు నిజంగానే దిగ్భ్రాంతులైయ్యారు. తమ కథ ముగిసిన అధ్యాయమే అనేది కచ్చితమై, ఆ శాస్త్రిగాడి కథనూ పరిసమాప్తి చేయాలని తీర్మానించుకొన్నారు తప్పితే, వాడి వృషణాన్ని నొక్కి (పిసికి) చంపటం వలన తమకు ప్రయోజనం ఏమీ ఉండదని వాళ్ళకు మంచిగానే గుర్తైంది.

శాస్త్రికి వాళ్ళు లాటరి టికెట్‌ను ఇచ్చినప్పుడు, టికెట్‌ను చూస్తున్నట్లుగా నటించి, "ఒక టికెట్‌కు ఏదో వచ్చినట్లుంది, చూద్దాం... రూమ్ దగ్గరకు రండి" అని చెప్తూ, మరలా అక్కడ టికెట్లను చూపించేందుకు వచ్చినోళ్ళ టికెట్లను చూస్తూ కూర్చుని ఉన్నాడు.

జరిగిన అచాతుర్యం తెల్వని శాస్త్రి అనావశ్యంగా కాలాన్ని గడిపేసుకొంటున్న దాన్ని చూసిన వాళ్ళకు మనస్సు కసివిసిగా అవుతూ అతని పర్సనల్ రూమ్ వైపుకు నడిచారు.

* * *

శాస్త్రి రూమ్‌లో ఆ ముగ్గురు చింతాక్రాంతులై లోతైన ఆలోచనలలో మునిగిపోయారు. ముగ్గురూ మొత్తానికి ఆపదలలోకి నెట్టబడింది వాళ్ళలో కలిగింది.

"శాస్త్రి... నీకు ఈ పనిని చెప్పినోళ్ళు ఎవరు?" అడిగాడు కుట్టి.

దౌలత్‌రామ్‌కు కుట్టి ఈ రీతిలో అడుగుతుంది ఒక నిరర్థకమైన ప్రశ్నగా అనేది బాగానే గుర్తు.

"నువ్వింకా పసిపిల్లోడి ఆటలే అన్నట్లుగా ఉన్నావు కుట్టి. నీ మాటల ధోరిణిని చూస్తుంటే నువ్వు పనిమంతుడనే తరహాలో కనబడటం లేదు. ఆ ప్రశ్నను మరొకసారి అడగొద్దు" అంటూ శాస్త్రి మరలా గాఢమైన ఆలోచనలలో లీనమైయ్యాడు.

దౌలత్‌రామ్, కుట్టి... ఇద్దరూ ఆలోచించేవాళ్ళ లాగనే కూర్చున్నా వాళ్ళ తలల లోపల దిగులు తప్పితే మరేమి లేదు. ఎందుకంటే శాస్త్రితో ఇంతగా మాట్లాడిన మీదటా వాళ్ళు కటిక చీకట్లలోనే ఉన్నారు. బస్సును దిగేటప్పుడు ఉన్న దిగ్భ్రాంతే ఇంకా వాళ్ళలో ఉంది.

శాస్త్రి కొంచెంసేపు అయిన తర్వాత ఏదో తీర్మానాన్ని చేసుకొన్నోడిలాగ ఎచ్చరికను పొంది "ఇప్పుడు నేను చెప్పినట్లుగానే చేయండి. ఎక్కువ సమయంలేదు మనకు. ఇప్పటికే చేతినుంచి దాటిపోయినా పోయుండొచ్చు. మీరు మొదలువెళ్ళి ఆ యాలకుల మూట ఎవర్ది? గంజ్‌లో ఏ అంగడికి వెళ్ళింది అనేది కనుగొన్న తక్షణమే నాకు తెల్పండి. రెండు మూటల యాలకులు అని అంటున్నారు! నూరు కేజీలు అని అనుకొన్నా, ఈరోజున రేటులో ఎంతగా బేరాన్ని పొదుపుగా చేసినా దగ్గర దగ్గర ఒక లక్ష కావాల్సిఉంటది. మనకంటూ ఇప్పటి కిప్పుడే అంత డబ్బును ఒనగూర్చేది అయ్యేది లేదు. అందుకే ఒక పని చేద్దాం. నేను వెళ్ళి, ఆ రెండు మూటల్ని తెచ్చినోడి దగ్గర ఆ యాలకుల మూటల లోపల ప్యాకెట్ ఉందని, అక్కడికి వెళ్ళి ఆ వేలంపాటలో పాల్గొని, ఆ ప్యాకెట్‌ను పట్టుకోమని, వేరే ఇంకెవరికో చెప్తాను. ఎలాగున అవుతదో ముందే చూద్దాం...!" అన్నాడు శాస్త్రి.

"ఎవరికి చెపుతావు శాస్త్రి? మరలా గుట్టును తెల్సుకొనేందుకు వెతుకుతూ ఉన్నారని తెల్సుకొనేది వద్దు. ఇప్పుడు నువ్వు మా ఇద్దరిలో ఒకడి చేతినుంచి యాలకుల మూటలోకి ఆ ప్యాకెట్‌ను వేసి పంపాను అనేకదా నువ్వు చెప్పేది?" అని అడిగాడు దౌలత్‌రామ్. ఆ ప్లాన్‌ను స్పష్టంగా తెల్సుకొనేందుకు అతను ప్రయత్నించాడు.

"ఔను! ఇప్పుడు ఇంతకు మించి ఇంకేమి చేసేదానికి అయ్యేది లేనట్లుగా పరిస్థితి ఉంది కదా!"

"ఉండనీయి దాన్ని. ఇప్పుడు పైనున్నోళ్ళకు కబురు వెళ్తది. నర్సింగ్‌హోమ్ వెనుకనే ఉండే చెత్తగుండిలో ప్యాకెట్ లేదని! అవును కదూ....!

"కావొచ్చు"

అలాగైతే ఈ పనికి నువ్వు మమ్మల్ని పంపింది, మేము తెచ్చినదాన్ని (ఆ ప్యాకెట్‌ను) అక్కడ పడేయమని చెప్పింది, ఇదంతా నీకు తప్పితే వేరే ఎవరికీ గుర్తు లేదు కదా?"

"పోలీసోళ్ళు బస్సును వెంబడించింది వేరే ఏదో కేసుకు అని అనుకొంటే మాత్రం ఈ విషయం ఎవరికీ గుర్తుండేది వీలుకాదు. ఈ దందా జాడను పట్టుకొని వచ్చారని అనుకొంటే, వేరెవరికో వాసన దొరికిందనేది తెల్సుకొని మనం హుషారులో ఉండాలి! అయితే నా ఊహ ప్రకారం ఈ విషయం ఎవరికీ తెల్వదు అనేది కచ్చితం."

"నీ మాటను వింటుంటే ఆ ప్యాకెట్‌ను పొందాలనుకొనే పార్టి ఇక్కడే ఉండొచ్చేమో?" కుట్టి మరలా మూర్ఖంగా ప్రశ్న వేసాడు.

"పిచ్చోడా, ఒక చూరుపాలు నా చెవిలో పడిన ప్రకారం ఆ పాకెట్ పోవాల్సి ఉండేది ఎక్కడికో! వారంతా ఇక్కడివరకూ ఎందుకు వస్తారు? మనందరికీ చాకిరి, పొట్ట గడవాల్సింది నడవాలి కదా...!"

"ఆ పాకెట్ పోవాల్సిఉంది ఎక్కడికి?" కుట్టి అడిగాడు.

"ఆమ్‌స్టర్‌డామ్ (హాలెండ్)కు"

"ఎక్కడుంది ఆ ఊరు?"

"నీకెంతగా గుర్తుందో.... నాకూ అంతే గుర్తుండేది"

కుట్టి మధ్యమధ్యన నోటిని తెరిచి ప్రశ్నలతో మాటల దిక్కును తప్పించుతున్న దాన్ని చూసిన దౌలత్‌రామ్‌కు కోపం వచ్చింది.

"కుట్టీ... ఇలాగున మాట్లాడుతూ, మాట్లాడుతూ ఒక రోజున చేతికి బేడీలు పడేవి కచ్చితమే. అప్పుడు నీకు గుర్తొతది ఏఏ ఊళ్ళు ఎక్కడెక్కడ ఉన్నవని. శాస్త్రి... ఈ సమాచారాన్ని (గ్లోబ్ విషయాన్ని) ఆ తర్వాత చెప్పుకొందాం. ఇప్పుడు ముందున్న విషయం ఆ యాలకుల మూటను వేలంలో పాడి దాన్ని పట్టుకొంటే, ఆ డబ్బు దస్కం అంతా నీ నుంచే ఏర్పాట్లు అవుతవి కదా...?!"

"ఔను! మీ విషయ ప్రస్తాపం అయ్యేదేలేదు."

"సరిసరి, ఇప్పుడు ఆ పార్టీకి యాలకుల మూటను తెచ్చేవాడు మనోడే అని చెపుతావు! అప్పుడు మాకు ముట్టబోయే డబ్బు (సంబళం), ఆ మూటను తెచ్చినోడికి దొరుకుతదేమో కదా..."

"వాడికి డబ్బును ఎవరిస్తారు? ఆ డబ్బును యాలకుల రేటుకు చేర్చి నాలుగు కాసులు ఎక్కువగా ఇవ్వచ్చు. అంతే మరి! ఎక్కువుగా పెట్టి ఆ మూటను కొనేదాన్ని తప్పించేందుకు అయ్యేది లేదు. ఎందుకంటే మనం నాటకాన్ని ఆడిన మీదట సరిగానే ఆడాలి"

"సరి... సరి, నువ్వు నాటకాన్నైనా ఆడు, సినిమాన్నైనా ఆడు. మొత్తానికి కాకుల్ని పారద్రోలి గ్రద్దకు విసిరిన విధంగా ఎవడో వీధిలో పోతున్నోడికి, మాకొచ్చే డబ్బును ఇప్పించేదిగా ఉంటే ఇదేమైనా లాటరి టికెట్ల వ్యవహారం అని అనుకొంటున్నావా? ఇప్పుడు బేడీలు వేయించుకొని, ఊచల్ని లెక్కించాల్సినోళ్ళు ఎలాగునో వెంట్రుకవాసి అంతరంలో బయటపడి వస్తారనేది నీకు తెల్వదా?" అని దౌలత్‌రామ్ శాస్త్రి విరుద్ధంగా తిరగబడ్డాడు. అతనిలో కూడా ఇప్పుడు కుట్టీకి వచ్చినట్లుగానే కోపం వచ్చింది. దీనితోపాటు మాటల ధాటిలో ఈ వ్యవహారంలో తమిద్దరి భాగస్వామ్యం ఉండేది శాస్త్రికి తప్పితే ఇక ఎవరికీ తెల్వదు అనే గుట్టును శాస్త్రే వెళ్ళగక్కాడు. ఈ వ్యవహారంలో ఏమైనా ఉల్టా పుల్టా అయ్యి కష్టాలేమైనా వస్తే అది శాస్త్రి నుంచి మాత్రమే అనేది గుర్తైన పిమ్మట దౌలత్‌రామ్‌కు ధైర్యం వచ్చింది.

శాస్త్రి శాంతచిత్తుడిగా "ఇంతసేపు ఆలోచన చేస్తుంది దేనికని తెల్సుకొన్నా రటయ్యా? పనిని మీరు చేయండి. ఆ తర్వాతే డబ్బు విషయం. ఆ పాకెట్ ఎక్కడికి డెలివరి అవ్వాలో అక్కడికి అది చేరాలి. ఆ తర్వాతే మీకు డబ్బు. మధ్యలో ఏమైనా మరలా ఉల్టాఅయ్యి రుస్ అంటే నాకూ లేదు... మీకూ లేదు డబ్బు. అది మాత్రం నేను మీకు ఇప్పుడే చెపుతున్నా" అంటూ వాళ్ళను బుజ్జగిస్తూనే ఎచ్చరికపు మాటల్ని చేసాడు శాస్త్రి.

"ఓకే బాస్!" అంటూ ఇద్దరూ చెప్పి, ఆ పసుపు పచ్చని పాత అమోనియమ్ పాస్పేట్ గోనె మూటకు యజమాని ఎవడు? గంజ్‌లో, ఏ అంగడిలోకి ఆ మూటను మోసుకొని వెళ్ళాడు అనేదాన్ని కనుగొనేందుకని ఆ ఇద్దరు బయల్దేరారు తక్షణమే!

*(సశేషం)*

# చక్రవ్యూహం (పదమూడవ భాగం)



సురేష్ యాలకుల మూటల్ని హుచ్చేగౌడ గారి అంగడికి తెస్తున్నప్పుడు తనను ఎవరో గమనిస్తున్నారని తీవ్రంగా అనిపించింది. వెనుకొకసారి దోణినది ఒడ్డునా ఇలాగే అన్పించింది. అడవి మధ్యలో ఒక్కడే నిశ్శబ్దమైన ఏకాంతంలో కూర్చుని కాలప్రవాహం అన్నట్లుగా ప్రవహిస్తున్న నదినే దిట్టించి చూస్తూ ఆలోచనను చేయసాగాడు. ఏనుగులు నదిలో సగం సగంగా మునిగి జల క్రీడను చేస్తున్నట్లుగా అక్కడక్కడ నది మధ్యన భీమాకారంలో నున్నటి బండరాళ్ళు! నది అంచుకు చేరుకొని విస్తరించిన అడవిలోని నీడల నుంచి మసినే చల్లినట్లుగా నది ఒడ్డు కర్రికర్రిగా కనబడుతుంది. సురేష్ ఇసుక తిన్నెలమీద కూర్చుని అక్కడున్న పర్వతాగ్రాల లోని మహా అయస్కాంత శిఖరాల శిలల గురించి యోచిస్తున్నప్పుడు అతనికి హఠాత్తుగా తనను ఎవరో గమనించుతున్నా రనేది స్పష్టంగా తెలిసివచ్చేది ప్రారంభమైంది.

నిర్జనమైన, నిశ్శబ్దమైన అడవి అది! గాలికూడా చొరబడేందుకు వీలుకాని స్తబ్ధమైన జగత్తు అది! ప్రవహిస్తున్న నది ఒక్కటే ఆ స్థావరంలోని విశ్వంలో ఉన్న జంగమ సంకేతంగా నిల్చింది. అలాగున ఉన్నా, స్పష్టంగా అనుమానాలకు తావే లేకుండా తనమీద ఎవరో దృష్టిని కేంద్రీకరించారని సురేష్‌కు తీవ్రంగా అన్పించింది. సురేష్ వెనక్కి తిరిగి చూచాడు. ఏమిలేదు! నదికి ఆ వైపున ఉన్నట్లు గానే, తన వీపు వెనుకా దట్టమైన అడవి గడ్డ

కట్టుకుపోయిన ఒక ముద్దలాగ పైరుపచ్చ వర్ణంతో ఉంది. సురేష్‌కు ఆశ్చర్యమైంది. ఏమీ లేకపోయినా, తనలోని పంచేంద్రియాలకు తెల్సినట్లే స్పష్టంగా ప్రబలంగా ఇలాగున అన్పించినందుకు ఏమిటి కారణం అని లేచి వీపు వెనకనే ఉన్న అడవి వైపుకు రెండు అడుగుల్ని వేసాడు. ఏదో ప్రాణి అడవి లోపలికి చొరబడినట్లుగా ఉంది! వృక్షాల నుంచి ఫలాలు, ఆకులు జారిపడినప్పుడు చరక్ చరక్ అనే చప్పుళ్ళు మెల్లగా విన్పించినవి. సురేష్ ఇంకా నాల్గు అడుగులు ముందుకే వేసి అడవిలోపలకు వెళ్ళి చూసాడు. అక్కడ నేలంతా చిత్తడిగా ఉంది. వన్యమృగాలు తిరిగినట్లుగా ఒకట్రెండు పాదాల గుర్తులున్నవి. అడవిమేక, ముళ్ళపంది, పులి మొదలైన వాటి గుర్తులున్నవి అక్కడ. అయితే సురేష్‌కు అఘాతమైంది ఆ పాదాల గుర్తులను చూసికాదు! పులిపాదాల గుర్తులు పడిన ఆ అచ్చులలో జౌగునీరు పల్చగా ఇంకా ఇంకిపోకుండా ఉన్నదాన్ని చూసాడు. సురేష్ వచ్చేందుకు ఒకట్రెండు క్షణాల ముందు మాత్రమే పులి ఆ జౌగు జాగాను దాటి వెళ్ళిపోయింది! సురేష్‌కు అతనిలోని ఆరో ఇంద్రియం కల్గించిన ఎచ్చరిక అబద్ధంగా అవ్వలేదు.

ఇప్పుడు మరలా ఈ దేవపురంలో అలాగుననే అన్పించింది గమనించిన సురేష్‌లో అనుమానం అయ్యింది. తిరిగి చూస్తే వీపు వెనకాల ఎవరెవరో ఏమేమో చేస్తూ తమతమ పనులలో నిమగ్నమైఉన్నారు. అనేకమంది సురేష్‌వైపుకూ అప్పుడప్పుడు చూస్తూనే ఉన్నారు! వాళ్ళలో ఎవరు ఉద్దేశపూర్వకంగా చూస్తున్నారనేది అనుమానించేది ఎలాగున? అడవిలో పులి పాదాల అడుగుల్ని చూసి కనుగొన్న దానిలాగ సులభంతో ఊర్లోని జాడను పట్టేందుకు సాధ్యంగాదు. అంతేగాకుండా బస్సును దిగుతుంటే చెకింగ్‌వాళ్ళు, బస్ట్యాండ్‌లో గొడవ, గడబిడ చేసిన రాయచూరు బోళమ్మ... మొదలైనవన్నీ ఇంకా అతని స్మృతి పటలంలో ఉన్నందున తనకు అలాగున అన్పించి ఉండొచ్చని సురేష్ భావించి ఆ వెంబడించేదాన్ని కేర్ చేయకనే ముందుకే నడ్వసాగాడు వడివడిగా.

గౌరి మోస్తున్న మూటను మోసి, గంజ్ లో దింపి వచ్చేందుకని అబ్బాసాలి తన కొడుకును పంపించాడు. దార్లో నాల్గైదు మంది సురేష్‌కు, గౌరికి లోకంలోని సంగతుల్ని మాట్లాడేందుకని దొరికారు. యాలకుల రేటు వెర్రి వెర్రిగా పెరిగినందున సురేష్‌కు చెందిన ఆ మూటలను చూసి ఒకరిద్దరు తాము ఇంతకు ముందు రోజునే అమ్మినందుకు, వాళ్ళ కడుపుకాలి అయ్యయ్యో అని అనుకోసాగారు. కొంతమంది ఇంకా కొన్ని రోజులు అమ్మేదాన్ని ఆపుకొంటే మంచిదని, ఎందుకంటే యాలకులకు రేటు ఇంకా పెరగొచ్చని సలహాలను సురేష్‌కు ఇస్తున్నారు. దేవపురంలోని జనం తమకు దార్లో ఎదురైయ్యే వాళ్ళకు స్నేహితులలాగనో, హితైషులలాగనో అనేదాన్ని చూపించుకొనేందుకు ఉచిత సలహాలను ఇచ్చేది తప్పనిసరి అని అనుకొంటుండేవాళ్ళు. అబ్బాసాలి అంగడినుంచి గంజ్‌లోని హుచ్చేగౌడ అంగడికి చేరుకొనేవరకూ సురేష్‌కు పదహారు రకాల సలహాలను,

సదుపదేశాలను ఎదురించాల్సి వచ్చింది. ఇంతగా మాటల్ని వినుకొంటూ వచ్చినా సురేష్ మనస్సులోని లోతులలో తనను ఎవరో గమనిస్తున్నారని, వెంబడిస్తున్నారని అన్పించేది ఆగిపోలేదు. సురేష్ హుచ్చేగౌడ గారి అంగడివైపుకు తిరుగుతుంటే నాటకీయంగా అలాగున అన్పించేది అతని నుంచి మాయమై పోయింది.

హుచ్చేగౌడ ఆరోజున వేలాన్ని బరఖాస్తు (ఆపేది) చేసే యోచనలో ఉన్నాడు. సుమారుగా జనం పోగైఉన్నా ఆ రోజున ఆయన అంగడికి వేలంకని వచ్చింది ఎవర్నుంచో పదికేజీలు మాత్రమే. అక్కడ పోగైనోళ్ళంతా ఎవరెవర్ది ఎంతెంతకు పోతదనే తమాషను చూసే కుతూహలంకనే వచ్చి అక్కడ జమైయున్నారు. ఇక జనం అక్కడ్నుంచి బయటకు పోదాం అని అనుకొనేలోపు సురేష్‌డి మూటల్ని చూసిన మీదట వేలం ఇంకా నడవొచ్చని ఊహించుకొని అక్కడే నిలిచారు.

"ఏయ్... వెంకా! చున్నీలాల్ సేఠ్ గంజ్‌లోనే ఉండొచ్చని కనబడుతుంది. పరుగెత్తు... పరుగెత్తు... పరిగెత్తి, హుచ్చేగౌడ గారి అంగడిలో వేలం ఉందని చెప్పు... వేగంగా పరుగెత్తు" అని ఎవరో ఎవర్నో పరిగెత్తించారు.

ఆ చున్నీలాల్‌ను పిల్చేందుకు వెళ్తున్నోడితో "ఏయ్... అలాగనే ఆ మల్లినమడుగు అంగడికి, ఆ 'కల్లుకొప్ప'కు చెందిన కల్వకుంటోళ్ళ అంగడికి, అలాగునే పెమ్మసానోళ్ళకు, అల్లూరోళ్ళకు ఒక మాటను చెప్పి రారో" అంటూ హుచ్చేగౌడ గట్టిగా అరిచి, చెప్పి; ఆ తర్వాత వేలంకని జమైనోళ్ళవైపుకు తిరిగి "చెప్పేది బాగానే ఢంకా మ్రోగించే ప్రచారాన్ని చేసి, ఆ తర్వాత ఏమైనా ఎక్కువ తక్కువలు నడిస్తే, మాకెందుకు నిష్ఠూరం! మాకు చెప్పకనే లోన్లోనే వ్యవహారాల్ని నడిపారు అనే మాటలు తోటి వర్తకుల నుంచి ఎందుకు?" అని చెప్తూ సురేష్‌తో యాలకుల మూటల్ని లోనబెట్టేందుకు సూచించి, "ఎండబెట్టిన పాత యాలకులా... లేకపోతే నిన్నే కొత్తకాయల్ని (పంటను) పొందిన యాలకులా?" అని అడిగాడు.

"పాత యాలకుల్ని మూడొందలకు నెలక్రితమే అమ్మాను మీ వద్ద...! ఇంకేమైనా ఉందంటే అది కొత్త పంటకు చెందిన యాలకులే మా దగ్గర ఉంది" అని జవాబు ఇచ్చాడు సురేష్. సురేష్ వెనకనే గౌరి నిలబడిఉన్న దాన్ని గమనించిన హుచ్చేగౌడ "రండి రండి, మీరు లోనికే రండి, మీరు కూడా వచ్చారు కదా ఇంత దూరం వరకూ" అని అప్యాయంగా అడిగాడు. గౌరి ముసిముసిగా నవ్వుతూ "పేటలో కొనేది ఉంది. అందుచేత వచ్చాను" అని చెప్తూ ఆ మగోళ్ళ గుంపు నుంచి దూరంగా జరిగి నిలబడింది.

హుచ్చేగౌడ సురేష్ వైపుకు తిరిగి "పాతకాయ, తెలుపుకాయ, పైరు పచ్చకాయ... ఈ మూడు వెరైటీలకు మంచి రేటే ఉంది ఇప్పుడు. ఎక్కువ తక్కువగా అనుకొంటే ఐదురూపాయల వ్యత్యాసం అంతే. అయితే ఎన్ని రోజులు ఈ రేటు నిలుస్తదని మాత్రం

చెప్పేందుకు లేదు" అని అంటూ భరోసాను ఇచ్చినట్లుగా చెప్పాడు. వీళ్ళ మాటల నడుమే ఇంకా కొంతమంది వేరే వేరే అంగళ్ళలో వేలాన్ని నిరీక్షిస్తూ కూర్చున్న వ్యాపారులను పిల్చుకొచ్చేందుకు పరిగెత్తారు.

* * *

పైకి చూడటానికి దేవపురంలోని గంజ్ వ్యాపారస్తులు అని అనుకొన్నా, నిజంగా చెప్పాలంటే ఒక మాఫియా గ్యాంగోళ్ళగా వాళ్ళను చెప్పుకోవచ్చు. గవర్నమెంట్‌కు చెందిన రెగ్యులేటెడ్ మార్కెట్ యార్డ్‌ను, తోటలను పెంచే రైతు సహకార సంఘాన్ని, చివరకు యాలకుల కోసమని (స్పైసస్ బోర్డ్) సుగంధద్రవ్యాల సంస్థనుంచి స్థాపించబడిన కార్డమమ్ ట్రేడింగ్ కార్పోరేషన్‌నూ…వాటన్నిట్నీ నష్టాలపాలు చేసుకొని నాశనం అయ్యేటట్లుగా చేసిన కీర్తి ఈ ఖదీముల (మాఫియా) గ్యాంగ్‌కు చేరుతది. తమలో తమకు, ఒకరి గొంతును ఇంకొకరు కోసే కార్యాల్ని వీళ్ళు సతతంగా (ఎల్ల వేళలలో) చేసుకొని ఉంటున్నా, తమ సామూహిక వ్యాపారంలోని హితాసక్తికి అడ్డుకట్ట పడుతుందని తెలిస్తే చాలు, తక్షణమే అందరూ ఒకటై తమ విరుద్ధంగా జన్మించబోయే లేకపోతే జన్మించిన సంస్థను ముంచేస్తారు. ఇలాగున అడియింద ముడివరకు (కాలిపాదం నుంచి తలపైనున్న ముడి వరకూ) ఇటువంటి ఖదీములే (దుష్టులే) నిండిపోయినందున యాలకుల యాపారం అంటే అదొక కచ్చితమైన జూదం లాగనే ఉంటది. యాలకుల రేటు ఏ కారణంకని పెరుగుతుంది, ఏ కారణంకని జారుతుందని చెప్పేందుకు విజ్ఞులకు గాని, పరిణితులకు గాని, గవర్నమెంట్ లేకపోతే స్పైసస్ బోర్డ్‌కు గాని శోధించి చెప్పేందుకు సాధ్యమే లేదు. యాలకుల్ని పెంచి లాభాల్ని పొందుదామని ఎండమావుల వెంట పరిగెత్తి పరిగెత్తి సుస్తైపోయిన అనేక మంది రైతులకు యాలకుల పంటను వేసినోడుగాని, ఆ పంటను కొనేవాడు గాని ఎవడూ బాగుపడింది లేదనే సామెతకు కారణం శాపమూకాదు, శనిదేవతాకాదు… దేవపురంలోని జనంలో ఉండే జూద మనస్తత్వమే ఆ సామెతకు మూలకారణంగా ఉంటది.

యాలకుల వేలంకని యాలకుల్ని తీసుకొని వెళ్తే ఈ గంజ్‌లోని వ్యవహారం కేవలం యాలకుల్ని వేలంకు పెట్టి తమ కమిషన్ తీసుకొని, మిగిలిన మొత్తాన్ని (ఆ డబ్బును) ఇచ్చి పంపేదాన్లో పర్యవసానం అయ్యేదే లేదు. యాలకుల్ని తెచ్చినోడు ఇరవై కిలోల లోపు ఆ మాలు ఉంటే, ఆ మూలన పెట్టి పోండి అని ఆజ్ఞాపించేది ఉంటది. వందలకేజీలను తెచ్చే వాళ్ళకైతే అతడ్ని తమ బుట్టలో పడేసేందుకని వేరొక మార్గాన్నే అనుసరిస్తారు. యాలకుల్ని వేలంపాటకు పెట్టి,మంచి రేటు రాలేదని, పలకలేదని చెప్తే, ఆ యాలకుల్ని వాపస్‌గా తీసుకెళ్ళేందుకు గాని, వేరొక అంగడికి మోసుకొనిపోయేందుకు గాని వారు ఒప్పుకొనేదిలేదు. రేపు పెద్దగా వేలంపాట ఉంటదని, హైద్రాబాద్ నుంచి బిరియాని పొట్లాలను గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేసే హోటళ్ళవారి సంఘం వేలంలో

పాల్గొంటదని, మరొక రోజున ముంబై నుంచి, ఢిల్లీ నుంచి, చండీగఢ్ నుంచి ఎక్స్‌పోర్టర్లు వస్తారని... ఇలాగున ఇరవైయ్యారు రీతులుగా చెప్పి యాలకుల్ని తెచ్చినోడి మూటను అక్కడ్నుంచి తీసుకొని పోయేందుకు ఒప్పేవాళ్ళుకాదు. నూరు కే.జీలను తెచ్చినోడు ఖర్చులకు కాసులు లేకుండా ఎన్నిరోజులు ఓపికగా ఉండగలడు. రేటు మంచిగా వచ్చేవరకూ ఇక్కడే ఉంచండి అంటూ కొంత మొత్తంలో అడ్వాన్స్‌ను ఇస్తారు. అప్పుడిక ఆ పంటను పండించినోడికి, ఆ గంజ్‌లోని అంగడి షావుకారుకూ అంత్యమేలేని పరావలంబనలోని విచిత్ర బాంధవ్యం పుట్టి పెరగటం చేస్తది. ఎప్పుడూ పంటను పండించినోడి అప్పు వీళ్ళ వద్దనో, అదే గనుక లేనట్లైతే ఆ రైతుకు చెందిన యాలకుల మూటో అతని అంగడిలోనే ఉంటది. పండించిన రైతుకు గుండును చేయిస్తూ, ఆ గంజ్‌లోని అంగడి షావుకారు దగ్గర ఆ రైతులు అప్పో-సప్పో చేసుకొంటూ, ఒకరినొకరు నిరంతరంగా ద్వేషించుకొంటూ, దూషించుకొంటూ తరతరాలనుంచి ముందుకే సాగిపోతుండే కర్మ బంధం ఇది. ఈ ద్వేషపూరితమైన అన్యోన్యతను వ్యాపారపు పరిభాషతో వివరించేందుకు ప్రఖ్యాత మనో వైజ్ఞానిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ లాంటోడికి సాధ్యమేకాదు.

* * *

కైలాస్ బార్‌కు మేనేజరైన కున్ని సురేష్‌కు చెందిన యాలకుల వేలంపాటలో ఒక కే.జీ.కి వేయి రూపాయలుగా రేటు పెట్టి పాడినప్పుడు, ఆ వేలం పాటకు వచ్చిన ఒకరిద్దరు వ్యాపారులకు తిక్కరేగింది. 50 కే.జీల యాలకులకు ఏభైవేల రూపాయల్ని లెక్కించేందుకు సరిగా తెల్వని కున్ని పిచ్చోడిగా వెర్రోడిగా పాటలో కేకపెట్టి, వేలాన్ని పాడుచేసేందుకు వచ్చాడని తెల్సుకొన్న హుచ్చేగౌడకూ కోపం నెత్తికంటుకొంది. సెకెండ్స్ మద్యాన్ని అమ్మేది, పేకాట క్లబ్‌ను అనధికృతంగా నడిపించేది, వేశ్యా గృహాన్ని నడిపేది... ఇవన్నీ అతడి బార్‌లో నడుస్తున్నవని అతని హోటెల్ కమ్ బార్ మీద రైడ్ జరిగి అతడ్ని కొన్ని రోజులు లోనబడేసారు పోలీసులు. బెయిల్ మీద బయటకు వచ్చిన అతను దివాళిగా అయ్యి ఆ హోటెల్‌ను మూసేసే స్థితికి వచ్చింది అందరికీ గుర్తైన విషయమే. ఇటువంటి పశ్చార్థమైన చిల్లరోడు వేలంకు వచ్చి నోటికి వచ్చిన రేటును పాడితే, అక్కడున్న వృత్తి పరమైన వ్యాపారస్తులకు కోపం రాకుండా ఉంటదా?

అందరికీ, గంజ్‌లోని మర్చెంట్ అయిన హుచ్చేగౌడ మీద కోపం కలిగింది. ఎక్కడో తమ దుకాణాలలో ఉన్నోళ్ళను పిలిపించుకొని ఇక్కడ వినాకారణంగా ఉభయ సంకష్టానికి ఇరికించాడని వాళ్ళలో ఉంది. ఒక్కొక్కసారి గంజ్‌లోని వాళ్ళు తామే అనధికృతంగా కొన్న మాలును వేలంపాటకు పెట్టినప్పుడు రేటును పెంచేందుకని తమ వాళ్ళనే వేలంపాట పాడేందుకు నిలబెట్టి, ఎక్కువకు పాడించి, వ్యాపారాన్ని చేసేందుకు వచ్చిన అసలు వ్యాపారస్తులను పేచీకి ఇరికించేది ఉంటుండేది. కొంత మందికి హుచ్చేగౌడ

మీద ఈ రీతిలో అనుమానం వచ్చినా దేవపురం మొత్తానికి ప్రఖ్యాత ఫోర్‌ట్వెంటి (420) అని గుర్తించుకోబడిన కున్నిగాడి సహాయాన్ని తీసుకొనేందుకు, హుచ్చేగౌడ ముందుకు వస్తాడని భావించుకొనేందుకు సాధ్యమే లేదు. అయినా కొంతమంది కోపాన్ని ప్రదర్శించుకొనేందుకు "ఈ విధంగా చేస్తే ఇక ముందు మీరు పిలిస్తే వచ్చేది లేదు" అంటూ హుచ్చేగౌడకు ఎచ్చరికను చేసారు.

హుచ్చేగౌడ గంభీరుడై "ఏయ్ కున్ని నీ దగ్గర ఇప్పటికిప్పుడు లెక్కించుకోటానికి క్యాష్ ఉందా? అలాగైతేనే మాత్రం ఇక్కడ రేటును పెట్టు. ఏభై కేజీలకు ఎంత డబ్బును లెక్కించాల్సి ఉంటదో అనేదేమైనా అందాజ్ ఉందటయ్యా నీలో. ఇప్పుడు నువ్వు పిచ్చిపిచ్చిగా రేటును పెట్టే, నిజంగా కొనేందుకని వచ్చినోళ్ళు వాపస్సై వెళ్ళిపోతే, నువ్వేమైనా డబ్బుల్ని ఆ తర్వాత ఇస్తాను... టైమ్ ఇవ్వండి అని అడిగితే! పారాహుషార్" అని కటువుగా ఎచ్చరించాడు.

"వ్యాపారంకని ఉంచిన సరుకును ఎవరు పాడితే ఏమిటంట? వేలం వీళ్ళ అయ్యలదే అనేటట్లుగా మాట్లాడుతున్నారు కదా ఈ బ్రోకర్‌గాళ్ళు!" అని కున్నీకి లోలోపల ఎంతగానో కోపం వచ్చినా, చేయాల్సిన పని ఎంతో ముఖ్యమైనందున, ఆ కోపాన్ని అదుపులో పెట్టుకొంటూ, తనమీద రేగిపడుతున్న అందరి వైపుకు పళ్ళను ఇకిలిస్తూ "కోపాన్ని చేసుగోకండి... ఒక వ్యక్తి తిరుపతి వెంకటరమణుడి లడ్డు ప్రసాదంకు యాలకుల్ని ఇస్తాను అని మొక్కును చేసుకొన్నందున, ఎంతడబ్బైనా పర్వాలేదు... యాలకులు మాత్రం కావాల్సిందే అని పదే పదే అడిగినందున నేను వేలంపాటకు వచ్చాను. ఇదే గాకపోతే నేనెందుకు ఈ వ్యవహారంకు దిగుతాను... చెప్పండి మీరే? మీ దగ్గర పై పోటీని చేసేందుకు నాకు యోగ్యత ఉందా? మీరంతా పెద్ద మనస్సు చేసుకొని, ఆ మాలును వదిలేస్తే, నా వెనుకున్న వ్యక్తికి మ్రొక్కుకున్న ఆ భగవంతుడి కార్యం నెరవేర్చబడుతది. లేకపోతే అయ్యేది లేదు!" అని చెప్తూ అక్కడున్నోళ్ళ వైపుకు మరొకసారి తిరిగి పళ్ళు ఇకిలించాడు.

"వచ్చినప్పుడే ఒక మాటగా ఇది దేవుడి మ్రొక్కుకని చెప్పిఉంటే, మేమే ఆ పంట తెచ్చినోడి దగ్గరకు వెళ్ళి నచ్చ చెప్పి ఒప్పందాన్ని చేయించేవాళ్ళంకదా! ఏంటీ, నీ కొక్కడికేనా దేవుడి మీద భక్తి? అదెందుకు వేలంలో నోటిని తెరిచి వెర్రి వెర్రిగా పాటను పాడావు? ఇలాగున చేస్తే వ్యాపారులు ఏమనుకొంటారో కొద్దిగా యోచన చేయాల్సింది? మేము ఏదో గూడుపుఠాణి నడుస్తుందని అన్నాముకదా!" అలాగున వారు అంటుంటే హుచ్చేగౌడకు సమాధానం కలిగినా, జమైన వ్యాపారులలోని కోపాన్ని తగ్గించేందుకని వారి పరంగా కున్నీ మీద రేగిపడింది ఉంది కదా...!

హుచ్చేగౌడ ఆ మూటల్ని తూకం వేయించినప్పుడు "ఏభై మూడు కేజీలుగా ఉంది. ఆ మొత్తం తూకం నుంచి ఆ గోనె సంచుల తూకం అరకిలోను తీసేస్తే ఏభై

రెండున్నర కేజీల మాలు అది అంటే ఏభై రెండు వేల ఐదువందల రూపాయలు అయ్యింది. దానిలో అంగడి కమీషన్ కేజీకి నాలుగు రూపాయలని రెండువందల పదిరూపాయల్ని ఇక్కడ బెట్టి, ఆ తర్వాత మాలు తీసుకొని వెళ్ళండి. ఏమండి సురేష్‌గారు...? మీ ఒప్పుదల ఉందా? మాలును తెచ్చి, అంగడి వాళ్ళతో ఈరేటు వస్తదా అని ఒక మాటనూ అడగకనే వ్యవహారాన్ని చేసావు కదయ్యా...!" అని జోక్ చేస్తూ సురేష్ వైపుకు చూసాడు.

ఇంకేంటి వేలం బరఖాస్తు అయ్యిందని నిర్ణయించుకొని, అక్కడున్న వ్యాపారులలో కొంతమంది బయల్దేరేందుకు రెడీగా అవుతున్నప్పుడు... అంతలో "మల్లినమడుగు వారి అంగడిలో వేలం మొదలౌతుంది" అంటూ ఎవడో వచ్చి ఆ వర్తమానంను ఇచ్చాడు. లోడుకు ఒరిగికొని కూర్చున్న కొంతమంది వ్యాపారస్తులు అతని మాటను విని హడాహుడిగా లేచారు.

గౌరి సురేష్ వైపుకు తిరిగి చిన్నగా రేగిపోతూ ఉంది. "తూకంను సరిగా చూసారా అని అడుగుతుంటే 'హ్ణా హ్ణా' అని తలను ఊపుతున్నారు? నా లెక్కప్రకారంగా అనుకొంటే రెండున్నర కేజీలు పంగనామా అయ్యింది కదా!" అని ఆక్షేపించింది.

ఆమె ఆక్షేపణకు సమర్పకమైన జవాబు దొరకక "అంతేనే... అంతే" అని అన్నాడు సురేష్. "ఏంటి అంతే.... అంతే! రెండున్నర వేలు" అని మరలా గౌరి అతని వైపుకు తిరిగి గుర్ అంది. వీళ్ళిద్దరూ గుసగుసగా కిస్‌పుస్‌గా మాట్లాడుకొంటున్న దాన్ని చూసి, రేటు ఈ దంపతులకు నచ్చలేదేమో అనే విధంగా అర్థంచేసుకొన్న కున్ని వీళ్ళదగ్గరకొచ్చి మెల్లగా "ఈరేటును ఒప్పుకోండి. మరలా అక్కడ చెక్‌ను తీసుకొనేందుకు వచ్చినప్పుడు ఎక్కువ తక్కువల్ని సరిచేసుకొందా.... ఇక్కడ నేను మరలా పాటను పెంచితే జనం నావంటి మీదకు దాడి చేస్తారు" అని గుట్టుగా చెప్పాడు.

దేవపురంలోని లావాదేవీలలోని కుయుక్తులు, కుతంత్రాలలోని అధ్వాన్న స్థితిగతులతో సరైనంతగా పరిచయం ఉన్న సురేష్‌కుగాని, గౌరికిగాని కున్నీ నుంచి వచ్చిన ఆ చివరి మాటలు ఆశ్చర్యాన్నేమి కలిగించలేదు. ఎవరు ఏమైనా చేసుకోని... మాకంటూ మంచి రేటు దొరికితే చాలని తలలు ఆడించారు ఆ దంపతులు.

దేవపురంలోని వేలంపాటలో పాల్గొన్నోళ్ళకు మాలును తీసుకెళ్ళేందుకు, డబ్బును చెల్లించేందుకు ఆ గంజ్‌లోని అంగడి వ్యాపారస్తులు రెండు వారాల గడువును ఇస్తుండేవారు. అయితే యాలకుల్ని అమ్మినోళ్ళకు మాత్రం వ్యాపారుల పరంగా అంగడి షావుకారే చెక్‌ను ఇస్తుండేవాడు. కున్ని వ్యవహారంలో మాత్రం అతను ఫోర్‌ట్వెంటిగాడనేది గుర్తైనందున, అతను తక్షణమే చెక్‌ను ఇప్పిస్తానని చెప్పినందున, ఆ బాధ్యతనంతా సురేష్‌కే అప్పగించి, అంగడి కమిషన్‌ను ఇచ్చి మూటను మోసుకొని పోండని చెప్పి హుచ్చేగౌడ నిధానమైయ్యాడు.

(సశేషం)

# మన్మథ బీడాస్టాల్ (పద్నాల్గవ భాగం)



"కే.జీ.కి వేయి రూపాయలు పెట్టి పాటను పాడి, వీళ్ళను తీసుకొని వచ్చానని అతనితో చెప్తాను. మీరు మాత్రం కొద్దిగా టైట్‌గానే (బెట్టుగానే) ఉండండి! ఎంతైనా పర్వాలేదు... ఆ రెండు మూటల యాలకులు కావాల్సిందే అని చెప్పాడు పార్టి. ఏ చేస్తాం! వేలంలో పది రూపాయలు ఎక్కువగా పెట్టి పాడితే, దాడి చేసేందుకు వస్తారు వ్యాపారస్తులు! నాకేం వద్దు! మీకు నాలుగు కాసులు ఎక్కువగా లభిస్తే అదే సంతోషం. నా కమీషన్‌ను ఆ కొన్న పార్టీనే ఇస్తది" అంటూ ఫోర్‌ట్వెంటి కున్ని సురేష్‌కు ఎంతగానో ఆప్తుడిలాగ గుట్టుగా పలికాడు.

దేవపురంలో యాలకుల్ని అమ్మిపెట్టేందుకు ఎలాగున బ్రోకరుగాళ్ళు ఉన్నారో, అలాగనే కొనేందుకు దళారులున్నారు. ఎంతోమంది పెద్ద పెద్ద వ్యాపారులు దూరదూరాలలోని నగరాలనుంచి ఫోన్ల ముఖాంతరమే మాట్లాడి ఈ దళారుల చేతివాటం నుంచే కొనేందుకు పనులను అప్పగిస్తారు. అందుచేతనే కున్ని ఆ వేలంకు వచ్చిపాడింది, ఆ తర్వాత సురేష్‌ను పిల్చుకొని డబ్బు ఇప్పించేందుకు బయల్దేరింది అందరికీ మామూలు వ్యవహారంగానే కనబడింది. అయితే వ్యాపారంలో దగుల్బాజి ఎక్కువైపోతూ ఇప్పుడు ఆ పాతవన్నీ తగ్గిపోయినవి. అదీ కున్ని లాంటోడ్ని మధ్యవర్తిగా నియమించుకొన్నోడెవడో

తలమాసిన బక్రా (గొర్రె) లాంటోడైయుండొచ్చని హుచ్చేగౌడ ఊహించుకొన్నాడు. ఏమైనా అవ్వనీ... నా కమీషన్ ఇచ్చి మాలును మోసుకొనిపోతే మంచిదేకదా అని అనుకున్నాడు.

దార్లో కున్ని నుంచి వచ్చిన గుప్త సమాలోచనను విన్న సురేష్‌కూ అది అసహజంగా కనబడలేదు. ఈ మధ్యవర్తుల, బ్రోకర్‌గాళ్ళ నడత, మాటలు ఇలాగుననే ఉంటవి. వ్యాపారులు దూరంలో ఉన్నప్పుడు రైతులకు హితైషులన్నట్లుగా నటిస్తూ, వ్యాపారి విరుద్ధంగా పితూరి మాటల్ని చెప్పేవారు. రైతు ఆ మాటలకు ఉబ్బిపోయి ఆ ప్రక్కకు తిరగగానే; వ్యాపారులతో ఆ వెర్రి రైతుకు ఎలాగున టోపి వేయచ్చో చెపుతుండేవారు. ఇది ఆ బ్రోకర్ల, వ్యాపారుల నడత, మాటలలో మగ్గంలోని నూలు పోగు, దారం కండెలాగ చక్కగా ఒదిగిపోయి ఉండేవి. వ్యాపార ధర్మం అంటే ఇదే అనేదాన్ని నిస్సంశయంగా నమ్మి, తమ మాటలలో, నడతలో నిస్సిగ్గుగా దీన్ని అమలు చేస్తుండే వారు.అందుచేత గంజ్ నుంచి దూరం అయిన మీదట కున్ని సురేష్‌తో యాలకుల్ని చెప్పిన పార్టి దగ్గర ఎలాగున ఎక్కువగా డబ్బును గుంజుకోవాలో గుచ్చిగుచ్చి (టిప్పు సుల్తాన్ విరుద్ధంగా మీర్ సాదిక్ ఇంగ్లీషోళ్ళతో జతగూడి చేసినట్లుగానే)చెప్తున్నదాన్ని సురేష్ విశిష్టంగా గమనంలోకి తీసుగోకుండా తల ఆడిస్తూ అతనితో సరసరా ముందుకే నడవసాగాడు. కున్ని సురేష్‌కు ఇంతకు మునుపు ఎక్కువగా పరిచయం ఉన్నోడుకాదు. దేవపురంలోని స్థానికులకు కున్నిగాడి ఫోర్‌ట్వేంటి ఖ్యాతి తెల్సినట్లుగా సురేష్‌కూ తెల్సిఉంటే కొంచెం జాగ్రత్తతో ఉండేవాడేమో! అంగడిలో హుచ్చేగౌడ కున్నీని తిట్టిన విధం, మరియు కున్ని అంగలార్చుకుంటూ పలికిన మాటలనుంచి, అతనికేమి (కున్ని) గౌరవ, మర్యాదల్ని ఇచ్చేంత గట్టి వ్యక్తి కాదనేది మాత్రం అస్పష్టంగా గుర్తైంది సురేష్‌లో.

“చూడు కున్ని! మీ పార్టి బయట ఉండే నగరాల చెక్‌ను ఇస్తే నేను తీసుకొనేది లేదు. ఈ విషయాన్ని ఇంతకు మునుపే చెప్పాను. ఏదైనా ఉంటే లోకల్ బ్యాంక్ చెక్ మాత్రమే! అది సాధ్యం గాకపోతే పూర్తిగా క్యాష్”

“ఏమిటిసార్ ఇలాగున మాట్లాడుతారు! రేపు ప్రొద్దున మీ ముఖాన్ని చూడాల్సినోడ్ని నేను కదా! పార్టి ముఖ పరిచయం అయ్యి, నాకు ఇంకా అరగంట సైతం కాలేదు. అటువంటి సందర్భంలో దేశాంతరంలోని (ఔట్‌స్టేషన్) చెక్‌ను ఇప్పించి, అతను మాలు తీసుకొని వెళ్ళిపోతే, రేపొద్దున మీరు అడిగేది ఎవర్ని? నన్నేకదా! వేలంకు వచ్చే మునుపే, దీన్నంతా చెప్పేవచ్చాను. దేవుడికి మ్రొక్కును తీర్చుకొనేది ఉందని అన్నందుకు నేను ఇందులో చేతిని వేసా. ఇప్పుడు నేను ఎకనామికల్‌గా వీక్‌గా ఉండొచ్చు. అయితే మరొకరికి మోసాన్ని, అన్యాయాన్నిచేసే బుద్ధిని మాత్రం దేవుడు ఇప్పటివరకూ ఇవ్వలేదనేది తెల్సుకోండి”

“అలాగైతే నీకు వీళ్ళు గుర్తున్న పార్టీ కాదా?”

“గురుతును, పరిచయాన్ని కట్టుకుని ఏమి చేస్తాము సార్? గుర్తు పరిచయం ఉన్నోళ్ళేకదా నాకు బిజినెస్‌లో గొంతును కోసారు. అతని వద్ద డబ్బుంటే, మీ దగ్గర మాలు ఉంటే, బేరాన్ని కుదిర్చి వ్యవహారంను ముగించేది… అంతేకదా! ఇప్పుడు వేలంలో ఉన్నోళ్ళు అందరూ నాకు గురుతు, పరిచయం ఉన్నోళ్ళేకదా! ఎలాగున మాట్లాడింది చూసారు కదా! కే.జీ.కి నూరు రూపాయల్ని ఎక్కువగా చేసి కేక పెట్టినందుకే కదా! వ్యాపారంలో మాత్రం గుర్తు, పరిచయం, స్నేహం… ఇవన్నీ కట్టుకొని పోతే మీరు పాడైపోతారు” అన్నాడు కున్ని వేదాంతిలాగ.

‘గురుతు, పరిచయం లేని పార్టి’ అని సురేష్ అనుమానం పెట్టుకొని వ్యాపారం చేసేందుకు వెనుకడుగు వేయగలడేమో అనే ముందు జాగ్రత్తతో గురుతు, పరిచయం ఉండేవాళ్ళందరూ కేడీగాళ్ళు, దగాకోరులని కున్ని రోడ్ మధ్యలోనే చెప్పుకు పోసాగాడు. నీతి నియమాల్ని, న్యాయధర్మాల్ని, కేడీగాళ్ళు, ఖదీములు(దొంగలు), కపటంవాళ్ళు… దొంగస్వాముల కన్నా సమర్థంగా ఉపయోగించుకొంటారనేందుకు కున్ని ఒక మంచి ఉదాహరణగా అవుతాడు. అతని 420 (ఫోర్‌ట్వెంటి) వ్యవహారాలు సరిగా తెల్వని సురేష్‌కు, అతనిప్పుడు చెపుతున్న మాటలలో సత్యాంశాలు కనబడసాగినవి.

పైన మబ్బులు దట్టంగాసాగినవి. సురేష్ కున్నీతో సరసర అతని కైలాస్ బార్ వైపుకు నడవసాగాడు. కున్ని చెప్పే పార్టి ఎవడో ఏమో! లోకల్ చెక్‌ను ఇచ్చినా అది క్యాష్ అయితేనే మాత్రం నెమ్మదిఉంటది. చేతికి డబ్బు చేరిన తర్వాతే యాలకుల మూటను ఇవ్వండి అని అంగడిలో చెప్పి ఉండాల్సిందేమో! బ్యాంక్ టైమ్ అయ్యేలోపే వ్యవహారాన్ని ముగించుకోవాలి. గౌరి షాపింగ్ అంటూ ఆయా షాప్‌లకు తీసుకెళ్తది. ఎంతైనా కే.జీ.కి వేయి రూపాయలు దొరికినదాన్ని చూసింది. కొబ్బరిని తురుముకొనే పీఠో, బ్లౌస్‌పీస్ జతగా ఇంకా ఒకట్రెండు ఐటంలను ఇప్పటికే చేర్చుకొనిఉండొచ్చు…!

సురేష్ ఈ వ్యవహారాన్ని చటపటగా ముగించుకొని ‘జుగారి క్రాస్’ కు వెళ్ళే చివరి బస్సునైనా పట్టుకోవాలని అనుకొన్నాడు. అయితే, ఈ కున్ని వ్యవహారం ఆ రీతిలోముగిసే తరహాగా కనబడట లేదు. ఐదు వేళ్ళకు ఉంగరాలు, మెడలో రెండు వరసల బంగారపు చైన్… ఇత్యాది వాట్ని వేసుకొని టోపి ధరించిన వ్యక్తి ఒకడు మహిళతో చేరి కున్ని బార్ అండ్ రెస్టారెంట్‌లో కూర్చుని ఉన్నాడు. జతగా ఉన్నామె అతడి పెళ్ళామో ఏమో! ఆమె అంటూ నాటకంలోని రాణి పార్ట్‌ను (పాత్రను) వేసే దానిలాగ క్రిందనుంచి పైవరకూ నానా నమూనాలలో ఉండే గోల్డ్ నగల్ని ధరించుకొనిఉంది. అతడి టోపి మొదలైన వాట్ని అవలోకిస్తే మరియు ఆ స్త్రీ వేషభూషణాల్ని చూస్తే మార్వాడీలని ఊహించొచ్చు. సంసార సమేతంగా వచ్చినోడు ఈ కున్నిగాడి హోటెల్‌లో రూమ్ తీసుకొని ఉన్నాడని నమ్మేందుకు సాధ్యంలేదు. కున్ని సురేష్‌ను చూపెట్టూ “వీరే యాలకుల్ని

అమ్మింది" అని చెప్పిన తక్షణమే టోపిమనిషి మరో మాటను మాట్లాడకనే లేచి నిలబడి తనతో రమ్మని సంజ్ఞ చేసి హోటెల్ నుంచి, ఆ గంజ్‌లో ఉండే వీధి వైపుకు బయల్దేరాడు. మహిళ కూడా తలకు ముసుగు వేసుకొంటూ వీళ్ళిద్దర్ని వెంబడించింది. రెండు అడుగుల్ని వేసిన ఆ టోపి వ్యక్తి వెనక్కి తిరిగి మరలా హోటెల్ వద్దకు వచ్చి కున్నీతో ఏదో మాట్లాడాడు. బహుశః రేటు మొదలైన వాట్ని అడిగి తెల్సుకొంటున్నాడేమోనని సురేష్ ఊహించుకొన్నాడు. అతని మాటలు సురేష్‌కు విన్పించకపోయినా కున్ని "ఔనౌను, ఔనౌను... పసుపు వర్ణంతో ఉన్న అమ్మోనియమ్ ఫాస్పేట్ గోనె మూటలే" అని చెప్తుంది విన్పించింది.

సురేష్‌కు కున్నితో జతగా ఆ మార్వాడి వేలంకు రాకనే హోటెల్ లోనే ఉండిపోయింది, కున్నీకి చెందిన మురికైన థర్డ్ గ్రేడ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఈ స్త్రీతో అతను కూర్చుంది... ఇవన్నీ ఏదో విచిత్రంగా అన్పించింది. అన్నిటికన్నా "ఔనౌను, పసుపు వర్ణం మూటలు" అని కున్నీ చెపుతున్నాడంటే, ఈ టోపిమార్వాడి ఆ రంగు మూట గురించి ఏదో అడగాలికదా! అడగకనే, వేలంకు రాకనే, ఇతనికి ఆ పసుపు రంగున్న తన గోనె మూటలు గుర్తుకు వచ్చింది ఎలాగున? కున్ని బార్ నుంచి టోపి మార్వాడి జతగా గంజ్ వైపుకు నడుచుకొంటూ వస్తున్నప్పుడు సురేష్ కుతూహలంతో ఆలోచించసాగాడు. ఈ మార్వాడీలందరూ జైన మతస్తులు కదా! జైనులు తిరుపతి వెంకట రమణుడికి మ్రొక్కుల్ని చేసుకొంటారా? సురేష్ మనస్సులో నాటిన ఒక చిన్న డౌట్‌లోని గీత సహజమైన వాటన్నిట్నీ అసహజాలన్నట్లుగా పరివర్తింపజేసినవి. సురేష్ మరలా తనకు కల్గిన ఆలోచనా లహరికి విరుద్ధంగా ఆలోచనను చేయసాగాడు. కున్నీనే పసుపు వర్ణంతోఉన్న అమ్మోనియమ్ పాస్పేట్ మూటను గుర్తించేది సులభమే అని ఎందుకు ప్రస్తాపించగూడదు? జైనులు హిందూ దేవుళ్ళకు ఎందుకు మ్రొక్కుకోగూడదు? సాహెబ్బుల దేవుళ్ళకు మ్రొక్కుల్ని చేసుకొని, ఎంతో మంది హిందువులు దర్గాలకు, ఉరుసు ఉత్సవాలకు వెళ్ళి మ్రొక్కులను తీర్చుకొంటారు కదా! అనేవాట్ని ఆలోచించసాగాడు.

టోపిమార్వాడి సురేష్‌ను నేరుగా జీవన్‌లాల్‌కు చెందిన జ్యూయెలరి మార్ట్‌కు తీసుకెళ్ళాడు. జీవన్‌లాల్ జతతో అతని ప్రైవేట్ రూమ్‌లోకి వెళ్ళి, ఏమేమో మాట్లాడి బయటకు వచ్చిన తర్వాత, ఆ టోపి మార్వాడి సురేష్ వైపుకు తిరిగి "వీరి చెక్ మీకు సమ్మతమేనా?" అని అడిగాడు. మొత్తం దేవపురానికే శ్రీమంత వ్యక్తి అని పేర్గాంచిన జీవన్‌లాల్ చెక్‌ను తీసుకొనేందుకు ఏ కష్టాలు కన్పించలేదు సురేష్‌కు.

"ఎంత ఇవ్వాలి?" జీవన్‌లాల్ అడిగాడు.

"వేలంలో కే.జీ.కి వెయ్యి రూపాయలుగా పాడాడు కున్ని. మరలా చెక్‌ను ఇచ్చేటప్పుడు పార్టి దగ్గర సరిపడుచుకోవచ్చని చెప్పాడు." అని అన్నాడు సురేష్. బేరంతో

కొంచెం బిగువుగా (టైట్‌గా) ఉండండని కున్ని సురేష్‌తో సూచనను చెప్పినా, కే.జి.కి వేయి రూపాయలు దొరికినప్పుడు మరలా ఎక్కువగా డబ్బును ఏ ఆధారంమీద అడిగేందుకు సురేష్‌కు సుతరాం మనసొప్పలేదు. గౌరినన్నా హుచ్చేగౌడ గారి అంగడిలో కూర్చోబెట్టకుండా తనతో తీసుకొని వచ్చిఉన్నట్లైతే, ఈ మార్వాడీగాళ్ళిద్దరికీ విసుగేసి పోయేంతగా గీచిగీచి బేరాన్ని చేయించి ఉండొచ్చు అని మనస్సులోనే అనుకొంటూ, గీచిగీచి బేరాన్ని చేసేందుకు ఏమైనా కారణాలు దొరుకుతవేమోనని యోచించుతూ నిలిచాడు. ఆ మార్వాడీ లిద్దరే వాళ్ళ భాషలో ఏమేమో గొణుక్కుంటూ సురేష్‌ను అడగకనే ఏకపక్షంగా తీర్మానం చేసుకొని చెక్‌నురాసి సురేష్ చేతిలో పెట్టారు. సురేష్ చెక్ వైపుకు దృష్టిని పెట్టినప్పుడు అరవై వేలకు రాసినట్లుగా కన్పించింది.

"ఒక పని చేయండి. ఇప్పటికే బ్యాంక్ బంద్ అయ్యేటైమ్ అవుతుంది. ఈ చెక్‌ను కమిషన్ ఏజెంట్ దగ్గర క్యాష్ చేసుకోండి. బ్యాంక్‌కు ఇస్తే మా లెక్కలకు (ఎకౌంట్స్‌కు) కష్టం" అంటూ జీవన్‌లాల్ చెప్పాడు. ఏదో అడ్డును చెప్పేందుకు ఏదైనా ఒక కారణంను వెతుకుతున్న సురేష్‌కు, ఫక్కాగా ఇదొక కారణంగా మెరిసింది.

"ఏజెంట్ కమిషన్ ఎంతో ఉంటది. దాన్నీ చేర్చి రాయండి" అని అంటూ చెక్‌ను జీవన్‌లాల్ చేతికి తిరిగి ఇచ్చాడు. మరలా ఆ మార్వాడీ లిద్దరూ చెక్‌ను చూస్తూ మాట్లాడుకొని అనంతరం ఆ చెక్‌ను అలాగే సురేష్ చేతికి ఇస్తూ "తీసుకోండి... ఎక్కువగా ఆశ పడకూడదు. ఆ ఏజెంట్ కమీషన్ అదంతట్నీ చేర్చే చెక్ రాసారు. మరొకసారి మాలును తెచ్చినప్పుడు అడ్జెస్ట్ చేస్తారు. మీరు ఏమని అడగాలనుకొన్నా, చెక్ రాసే ముందే మీ రేటును, ఎమౌంట్‌ను చెప్పాల్సిఉంది. వారు ఒకసారి చెక్‌ను రాసిన తర్వాత మరలా రెండోసారి రాసేదిలేదు" అని మనవి చేసుకొనే ధ్వనితో మార్ధవంగా చెప్పాడు. సురేష్ డబ్బును చూడని వాడేమికాదు. అదేగాకుండా మార్వాడి అరవై వేలకు బదులు అరవై లక్షలు ఇచ్చినా, ఆ డబ్బును ఖర్చు చేసేందుకు సరైన దారులు సురేష్ – గౌరి తలల లోపల కావాల్సినన్ని ఉన్నవి. కమిషన్‌ను కల్పి చెక్‌ను ఇవ్వండి అని గీచి గీచి చేసేది కాలాన్ని గడిపేందుకే అని దృఢంగా సురేష్‌కు అన్పించింది. సురేష్ ఆ చెక్‌ను ఏజెంట్ దగ్గరే క్యాష్‌గా మార్చుకొనేవాడో ఏమో! ఎందుకంటే దేవపురంలోని బ్యాంక్‌లో సురేష్‌కు డెవలప్‌మెంట్ లోన్, క్రాప్‌లోన్ మొదలైనవి ఉన్నందున అక్కడ క్యాష్‌గా చేసుకొనేందుకు వెళ్తే, వారి వద్ద ఇక దీని మీద చర్చ, చౌకాశి నడపాల్సిఉంటది. ఏజెంట్‌దగ్గర చెక్‌ను క్యాష్ చేసుకొనేది మార్వాడీకి లభించబోయే ఎకౌంట్స్ కన్నా తనకే ఎంతగానో హితంగా కనబడింది. చెక్‌లో ఉన్న తారీఖు సరిగానే ఉందా అని ఒకసారి చూసి జేబులో వేసుకొని, అక్కడ్నుంచి బయటపట్టాడు. మార్వాడి మోడి అక్షరాలలో (గొలుసుకట్టురాతతో) రాసిన మొత్తాన్ని సరిగా చదివి చూడలేదు సురేష్. సంఖ్యలలో రూపాయిల్ని నమోదించేటప్పుడు

అరవై వేల ముందు చెక్ బాక్స్ ప్రింటైన చోట గీత ప్రక్కన ఒకట్ని రాసినదాన్ని గమనించలేదు. మార్వాడి ఏభై రెండున్నర కేజీలకు మొత్తం అరవై వేలనే రాస్తే అప్పుడు కేజీకి ఎంతౌతది? అనేది లెక్కేసుకొంటూ జీవన్‌లాల్ జ్యూయలరీ మార్ట్ మెట్లను దిగాడు సురేష్.

అతను చెక్‌ను సరిగా చూసిఉంటే ఆలోచించాల్సింది నిజంగా ఒక లక్షా అరవైవేలు! లేకపోతే తనకు తెలియదన్నట్లుగా తను కాలును నిల్పిన జఠిల రహస్యం ఒక దానిమీద అనేది తెల్సిఉండేది.

* * *

“మన్మథ బీడా స్టాల్” ప్రొప్రైటర్ శేషప్ప షెట్టి ఉరఫ్ శేషప్పే, దేవపురంలోని చెక్కులన్నింటికీ కమిషన్ ఏజెంట్‌గా ఉన్నాడు. మంగళూరు వైపున ఉండే షెట్టి జాతికి (ఐశ్వర్యరై, శిల్పాషెట్టి,ప్రకాష్‌రై) చేరిన శేషప్ప కామత్ హోటెల్‌కు ఎదురులో పాన్, బీడి, సిగిరెట్ల చిన్న అంగడ్ని పెట్టుకొని ఎన్నోరోజుల నుంచి అక్కడే వ్యాపారాన్ని నడిపిస్తున్నాడు. యాలకుల గంజ్‌లోని వ్యాపారులు మరియు ఆ అంగళ్ళ షావుకార్లు, బ్రోకర్లు... రైతులకు ఇచ్చే ఏ చెక్‌నైనా అవనీ, ఏ రైతు ఆ చెక్‌ను ఎంత ప్రొద్దులోనైనా దాన్ని తీసుకెళ్ళి అతడి అంగడి తలుపును తట్టితే, శేషప్ప చెక్ తీసుకొని డబ్బును ఇస్తుండేవాడు. అతను చెక్‌కున్న మొత్తంలో వందకు ఇంతని కమిషన్ తీసుకొంటున్నందున అతడ్ని కమిషన్ ఏజెంట్ శేషప్ప అంటూ పిలుస్తుండేవారు. శేషప్ప మీద అనేక తరహాల కంప్లైంట్లు, ఆరోపణలు ఉన్నా, యాలకుల్ని పండించిన రైతులకు అందులోనూ సన్నకారు రైతులకు చెక్‌లనుంచి డబ్బు ఇస్తున్నందున అతను ఎంతో ప్రియమైన వ్యక్తిగా నిలిచాడు వాళ్ళకు. అతను తన పనికి ప్రతిఫలంగా సరైనంత కమిషన్ తీసుకొంటున్నా, బ్యాంక్‌లో ఉండే అధికార గణంలోని లేనిపోని తంటాలు, తకరారుల మూలంగానే భయాన్ని చెందేటి రైతులు నేరుగా శేషప్పడి మన్మథ బీడా స్టాల్‌కు వెళ్ళి కమిషన్ ఇచ్చి డబ్బును దర్జాగా తీసుకొని వెళ్తుండేవారు. బ్యాంక్‌కు వెళ్ళిన చిన్న చిన్నోళ్ళతో ఆ బ్యాంక్ సిబ్బంది అకౌంట్‌ను తెరవండి అని పీడించేది, చెక్ కలెక్షన్‌కు వెళ్ళింది అని సతాయించేది, పాత కాలంలోని పందుల లోన్, బర్రెల లోన్, కోళ్ళగూళ్ళ లోన్... ఇటువంటి నానారకాల ఋణాలికి డబ్బును వసూలు చేసుకొంటుండే వారు. ఏజెంట్ శేషప్ప దగ్గర అయితే ఇవేవి గొడవలు ఉండేవి లేదు.

శేషప్ప అదృష్టం తిరగబడింది ఇందుచేతనే. గంజ్‌లోని మర్చెంట్లందరూ లెక్కల్నిచూపకనే బ్లాక్ మనీని కూడబెట్టుకొనేది ఆరంభించిన తర్వాత ఐ.టి. అధికార్లు, సేల్స్ ట్యాక్స్ అధికార్లు వాళ్ళ అంగళ్ళమీద దాడుల్ని చేసి, చివరకు నల్లడబ్బును నిలిపేందుకని, గంజ్‌లో వ్యాపారం ఏమైనా జరిగిందంటే చెక్‌ల మూలకంగానే

నడిపించాలనే కానూనును చేసారు. ఇలాగున చెక్ వ్యవహారాలే బిజినెస్‌కు ముఖ్యమైన మీదట శేషప్ప దశ తిరిగింది. వ్యాపారులు చెక్‌లతోనే వ్యవహారాన్ని చేస్తున్నారు. అయితే ఆ చెక్‌లు మాత్రం బ్యాంక్‌కు వెళ్ళి రికార్డ్‌గా అయ్యేది లేనట్లుగా చూసుకోసాగారు. అందరూ కావాలనే బ్యాంక్‌కున్న అవధి (టైమ్) ముగించబడిన తర్వాతే వేలంకు తెచ్చిన రైతులకు చెక్‌లను ఇస్తుండేవారు. దూరపు ఊళ్ళకు పోవాల్సిన రైతులు కేవలం చెక్‌ను నగదుగా మార్చుకొనేందుకు దేవపురంలోనే ఉండిపోయి మరుదినాన డబ్బును తీసుకొని వెళ్ళిపోవాలనుకొంటే అది ఆ ఖర్చు శేషప్పడి కమిషన్‌కన్నా దుబారిగా అయ్యేది. అందుచేతనే యాలకుల్ని తెచ్చిన రైతులు, వేరొక ఆలోచనను చేయకనే కమిషన్ ఇచ్చి డబ్బు తీసుకొని, కమిషన్ ఇచ్చేందుకు కొద్దిగానైనా గొణక్కుండానే నవ్వు ముఖాలతో ఇళ్ళకు చేరేందుకని బస్టాండ్‌కు వెళ్ళేవారు. డబ్బును ఇచ్చిన శేషప్ప ఆ తర్వాత రైతుల చెక్కుల్ని ఆయా అంగళ్ళకు పంపి డబ్బును తీసుకొంటుండేవాడుగా కనబడేది. ఈ లావాదేవీలలో ఆయా అంగళ్ళ షావుకార్ల దొంగలెక్కల, అబద్ధపు లెక్కల పరిచయం అతనికి తెల్సిఉన్నందున, వ్యాపారులు అతడ్ని మంచిగానే భావించుకొనేదాంట్లో ఏమి అసహజంగా లేదులే! చెక్‌ల నుంచి వ్యాపారమంతా నడుస్తున్నా, చెక్కులు మాత్రం షావుకార్ల మరియు శేషప్ప నడుమే తిరిగి తిరిగి ప్రదక్షిణలను చేసుకొంటూ చివరికి కసువు బుట్టలోకి చేరుకొనేవి. ఏజెంట్‌దగ్గర నగదు చేసుకోండి అని జీవన్‌లాల్ సురేష్‌తో మనవి చేసుకొంది ఈ కారణానికే.

*(సశేషం)*

# సురేష్ ఫర్ సేల్ (పదిహేనవ భాగం)



సురేష్‌డి యాలకులు అరవైవేలకు అమ్ముడుపోయినవని తెల్సిన తక్షణమే, శాస్త్రి సురేష్‌ను హెన్రీ మరియు జాని గ్యాంగ్‌కు ఇరవైవేలకు అమ్మి, కుట్టి – దౌలత్ రామ్‌లకు తన చేతి నుంచి చెరోపదివేలను ఇచ్చి ప్రస్తుతానికి అంతకే అడ్జెస్ట్ చేసుకోండని చెప్పి, చేతుల్ని దులిపేసుకొన్నాడు. ఈ వ్యవహారంలో శాస్త్రీకి కమిషన్ ఎంతో? దీన్లో అతనికి లాస్ అయ్యిందా? లాభం అయ్యిందా? కుట్టి, దౌలత్‌రామ్‌లకు తెల్సేది ఎలాగున? తాము చేసిన పొరపాటు పనికి ఎక్కడ తలదండంను ఇవ్వాల్సి వస్తదో అనే భయంతో ఉన్న వాళ్ళిద్దరూ, మరో మాటను ఎత్తకనే అతనిచ్చిన డబ్బును తీసుకొన్నారు.

మనుషులను మనుషులే అమ్మేసే వ్యవస్థ ఇంకా ఉందా అనేది మనకు ఆశ్చర్యాన్ని కలిగించొచ్చు! ఎక్కడో యాలకుల్ని అమ్మి, డబ్బును లెక్కించుకొనేందుకు హైరానాపడుతున్న సురేష్‌ను ఇంకెక్కడో శాస్త్రి హెన్రీకి, జానీకి అమ్మేదైనా ఎలాగున?

దేవపురం పూర్తిగా (సంపూర్ణంగా) తలక్రిందులుగా ఉండేటి ఒక త్రిశంకు ప్రపంచం. అక్కడ ఉండే న్యాయం, నీతి, సత్యం, సమయప్రజ్ఞె, నియమనిష్ఠ వేరెక్కడా ఉండేదిలేదు. అయితే అదంతా ఖదీముల చీకటి ప్రపంచంలోనే. తెల్లారిన తరువాయి లేస్తే మోసం, దగుల్బాజీ, వంచన, లంచం... ఇలాంటివి సర్వవ్యాప్తంగా ఉండేదాన్ని

దేవపురం లోని సామాజిక జీవనంలో మనం చూడొచ్చు. అయితే దానికి తద్విరుద్ధంగా ఏఏ మౌల్యాలు సామాజిక జీవనం నుంచి పోగొట్టుకోబడినవో, అవన్నీ కటునిష్ఠగా దేవపురంలోని చీకటి సామ్రాజ్యంలో (స్మగ్లింగ్‌లో) అనుసరించబడుతున్నవి అనేదాన్ని మనం గమనించవచ్చు. మనుష్యప్రజ్ఞలో ఏ వికృత కర్మం, ఏ మనోవికలత దేవపురంలోని సంస్కృతిని ఈ రీతిలో తలక్రిందులకు తిప్పిందో అర్థం అయ్యేది లేదు.

ఉదాహరణకు వ్యాపారులు క్యాష్‌గా మారని చెక్కులను ఇచ్చేది, కావాలనే తప్పుడు తేదీలతో చెక్‌లను ఇచ్చేది, ఇచ్చిన చెక్‌కు డబ్బును జమచేయకనే ఆలశ్యాన్ని చేసేది... మొదలైనవన్నిట్నీ యథేచ్చగా చేస్తున్నా, వాటిలోని తప్పుడు పనులను కమీషన్ ఏజెంట్ శేషప్ప అనుభవించింది గుర్తే లేదు మనకు. ఎవడి చెక్ అయినా కానీ; అది ఎంత డబ్బుతో ఉందైనాకాని, శేషప్పడి తలుపును తట్టే, డబ్బు ముట్ట చెప్పబడుతది. 'మట్కా, ఓసి' తరహా జూదాలన్నీ నోటి మాటల మీదే మొత్తానికి లక్షలలో వ్యవహారం అడ్డుఅదుపు లేకుండా సలీసుగానే (తేలికగానే) నడిచేదాన్ని మనం చూడొచ్చు. ఏ రసీదులు ఉండవు. ఏ విధమైన స్ట్యాంఫ్ పేపరూ ఉండేదిలేదు. ఎక్కువంటే నంబరును మర్చిపోకుండా ఉండేందుకు ఏదో, ఎవడో తాగిపడేసిన ఖాళి సిగిరెట్ ప్యాక్‌ల మీద గురుతును వేసి ఇస్తారు అంతే! ఉదయానే వాళ్ళు ఆ గురుతును చూపించే అగత్యమూలేదు. జూదానికి అంటుకుబోయినోళ్ళ నంబరుకు డబ్బు వస్తే, ఆ ఆసాములే వాళ్ళను పిల్చి డబ్బును బట్వాడా చేసేది నడుస్తుండేది. ఆడిన మాటకు కట్టుబడి ఉండేది, చెప్పిన టైమ్‌కు చెప్పిన చోటుకు దొంగమాలును (సరుకును) డెలివరి చేసేది, ఏదాన్నని వినగలరు మీరు? ఒక ఉచ్ఛ నాగరికతలోని అన్ని గుణ లక్షణాలు ఆ దేవపురంలో ఉన్నవి. అయితే అవన్నీ చీకటి సామ్రాజ్యంలోనే! అదే భూ అభివృద్ధి బ్యాంక్‌లో, ఇతర సర్కారి స్కీమ్‌లలోని డబ్బులలో చూస్తే, అధ్యక్షుడి నుంచి మొదలుపెట్టి కార్యదర్శి మరియు మెంబర్ల వరకూ ప్రతియొక్కడు, ప్రతి మలుపులోనూ తిని, తాగి, త్రేపి ఆయా సంస్థల్ని మూతబడేవిధంగా చేసారు. స్ట్యాంపు పేపర్లమీద దస్కత్ (సంతకాన్ని) పెట్టి రాసుకొన్న అగ్రిమెంట్లకు పంగనామాలను పెట్టినోళ్ళంతా, సిగిరెట్ల ప్యాక్‌లమీద, అగ్గిపెట్టెల మీద గీచిన, రాసిన సంఖ్యలకు ఏ విధమైన ఆక్షేపణలను ఎత్తుతుండే వాళ్ళుకాదు.

లాట్రి టికెట్ శాస్త్రి కూడా కొన్ని దినాల వరకూ ఈ జూదవ్యాపారాన్ని నడిపించినా అతను ఊరూరా తిరుగుతూ లాట్రి టికెట్లను అమ్ముతున్నందున 'మట్కా, ఓసీ'లను నడిపేందుకు కష్టం కలిగి, ఇప్పుడు పదహారు రాష్ట్రాల లాటరి టికెట్లను అమ్ముతూ, దాన్నే జోరుగా నడిపించసాగాడు. దానికన్నా ముఖ్యంగా ప్రభుత్వ లాటరి జతగా, దాన్లోనే తనదొక స్వంత సబ్ లాటరీని నడిపించ సాగాడు. దానికని అతనేమి స్వంతంగా లాటరి లైసెన్స్ పొందలేదు. కాకపోతే స్వంతంగానైతే లాటరి టికెట్లను ముద్రించలేదు. అతనమ్మే

సర్కారి లాటరి టికెట్ల నంబర్లను స్వంతంగా అతనివద్ద వేరే రీతిలో డబ్బును కట్టే సౌలభ్యాన్ని ఒదిగించాడు. గవర్నమెంట్ ప్రకటించే బహుమానంతో ఉన్న సంఖ్యల వెనుకున్న, ముందున్న నంబర్లకు ఇంత మొత్తంలో డబ్బును కట్టించుకొనే నూరారు రకాల స్పెక్యులేషన్ సౌలభ్యాన్ని అతను కల్పించినందున గవర్నమెంట్ లాటరీని అవలంబించుకొనే అతనిదొక ఉప లాటరి జాలం విస్తృతంగా పెరిగింది. ఇది అందరికీ తెల్సినా గవర్నమెంట్ లాటరీతో అతని ఉద్యమం పెనవేసుకొన్నందున ఎవరూ అతనికి ఏమీ చేసేటట్లుగా లేదు!

అయితే శాస్త్రి జనం ఊహించుకొన్నదానికన్నా ఎక్కువగా ఖదీమ్‌డనేది చీకటిసామ్రాజ్యంలోని కొంతమంది గణ్యులకు మాత్రమే గుర్తుంది. అతని లాటరీలో ఎవడికైన లక్ అయ్యి, బంపర్‌గా డబ్బును ఇవ్వాల్సివస్తే, గుట్టుగా ఆ లాటరి తగిలినోడ్ని పిక్‌పాకెట్ జానీకి సగం రేటుకే అమ్మేస్తుండేవాడు. పిక్‌పాకెట్టుగాళ్ళు డబ్బున్న ఆద్మీని (మనిషిని) వేరే వేరే గ్యాంగోళ్ళకు అమ్మేది, కొనేది ఆయా చీకటి ప్రపంచంలో అప్పుడప్పుడు నడుస్తుండేది. దీనికి కారణం వాళ్ళ చీకటి దందాలకు ప్రతి ఒక్క గ్యాంగ్‌కూ, వాళ్ళ వాళ్ళ కార్యక్షేత్రాల్ని కటునిష్టగా (సరిహద్దుల సమేతంగా) రూఢిని చేసుకొని పాటిస్తుండేవాళ్ళు. వేరే వేరే పేటలలో కార్యాన్ని నిర్వహిస్తుండే గ్యాంగులు తమ సరిహద్దులను దాటి, ఆ వైపున ఉండే పనులను నిర్వహించేది లేదు. అందుచేతనే ఇంతకు మునుపు ఒకసారి జాని గ్యాంగు దర్గా వద్దకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకొన్నారు అపాయాన్ని.

బస్సులలోనో, రైళ్లలోనో ఎవడిదో జేబుపర్స్‌ను, సూట్‌కేసులను లపటాయించేందుకు (ఎగరేసుకొని పోయేందుకు) వెంబడిస్తున్నోళ్ళు, వాళ్ళు దాన్ని ఎగిరించే మొదలే అతను (పార్టి) ఆ డబ్బుతో ఒకవేళ ఆ బౌండరీని దాటితే, అందుకు ఈ చీకటి దందాల ఖదీములు మంచి ఏర్పాట్లనే చేసుకొంటారు. వెంబడిస్తూ వచ్చిన మొదటిగ్యాంగోళ్ళు, వేరే ఊరికి చెందిన గ్యాంగోళ్ళకు ఆ ఆద్మీ (పార్టీ)ని బేరానికి పెట్టి సగం డబ్బుకో, పావుభాగం డబ్బుకో పర్సెంటేజ్‌గా మాట్లాడుకొని అమ్మేస్తుంటారు. పని ముగిసిన మీదట ఇవన్నీ మాట తప్పకనే బట్వాడా అయ్యేది దేవపురంలోని, చీకటి ప్రపంచంలోని నియమ నిష్ఠలకు ఇదొక ఉదాహరణగా నిలబడుతది. డబ్బులు ఉన్నవని భావించినోడ్ని కష్టపడి గుర్తించి వెంబడించి వచ్చినోడికీ, అతను పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దొరుకుతున్నందున గ్యాంగ్– గ్యాంగుల నడుమ వెనుకటి కాలంలో నడుస్తుండే టంతగా కొట్లాటలు, తోపులాటలు ఇప్పుడు జరిగేదే లేదు. ఈ వ్యవహారంను తెల్సుకొన్న శాస్త్రి పిక్‌పాకెట్ జానీతో అప్పుడప్పుడు వ్యాపారాన్ని చేస్తుండేవాడు. ఇతని లాటరీ దందాలో వేలకొద్దీ డబ్బును బట్వాడా చేసి, ఏమైనా చేతివ్రేళ్ళను చీపుకొనే సందర్భం వస్తే (కలిగితే) అంతోళ్ళను పిక్‌పాకెట్ జానీతో బేరమాడి ఎంతకు కుదిరిందో అంతకు అమ్మేసి,

దొరికినదాన్ని గిట్టించు కొంటుండేవాడు. ఇతనికి (శాస్త్రికి) టికెట్టును చూపించి, డబ్బు తీసుకొని, ఒకింతగా మద్యాన్ని తాగి బయల్దేరినోళ్ళు దారిలో డబ్బో, పర్సో అదృశ్యమై పోయిందాన్ని గమనించుకొని, "ఎంతైనా ఇది అన్యాయపు డబ్బే. ఇప్పటికాలంలో శ్రమించి పొందిన డబ్బే దక్కట్లేదు. ఇక లాటరీ డబ్బు దక్కుతదా! లాటరి డబ్బుతో బాగుపడినోడు ఒక్కడైనా ఉన్నాడా!"అని ఆధ్యాత్మిక సందేశాన్ని వెతుకుతూ మనస్సును ఓదార్చుకొనేవారు తమలో తామే అన్నట్లుగా. ఈ వంచనలో శాస్త్రిగాడి చేతివాటం ఉండొచ్చని ఆ కష్టమర్లలో కించిత్తూ అనుమానం పుట్టేదిలేదు. లాటరీలోని శిస్తు నియమాల్ని ప్రామాణికంగానే కట్టుబాట్లతో అనుసరిస్తుండే శాస్త్రికి, ఆ కస్టమర్ల అంధవిశ్వాసం ఎంతగానో ముఖ్యమైయుండేది. ఎందుకంటే ఇతడి లాటరి దందాకు ప్రామాణికత్వమే (గుడ్‌విల్) ఎంతో ముఖ్యమైన పెట్టుబడి. ఇతను ఫోర్‌ట్వెంటి (420) అనేది జనంలో కొంచెమే కొంచెం అనుమానం వస్తే, లాటరీలో డబ్బును బట్వాడా చేసేది కొంచెమే కొంచెము వెనకా ముందు జరిగినా, అతని మొత్తం లాటరీ సామ్రాజ్యమే పేరే లేకుండా ధూళిపటమైపోతది. ఈ కారణం చేతనే శాస్త్రి లాటరి దందాలో ఎల్లప్పుడూ మొత్తాన్నే దిగమ్రింగకనే జాని గ్యాంగ్ సహాయంతో ఎంత తిరిగి వసూలౌతదో అంతదాన్నే గిట్టించు కొంటుండే వాడు.

జాని గ్యాంగ్‌కు ఎవడి పర్స్‌లో డబ్బుంది? ఎవడి దగ్గర ఖాళి అని తెల్సుకొనేది అతి ముఖ్యంగా ఉంటుండేది. అందువలనే ఎవడి దగ్గర ఎంత డబ్బు ఉందని తెల్పినోడికి సగానికి సగం డబ్బును ఇచ్చి, ఆ డబ్బునోడ్ని ఒక సరుకుగా భావించి కొనుక్కొనేందుకు వాళ్ళు రెడీగా ఉంటుండేవాళ్ళు. మొదట్లో వీళ్ళు మహిళల మెడలలో ఉండే బంగారపు దండల్ని, చెవికుండే కర్ణాభరణాల్ని, చేతికి వేసుకొన్న గాజుల్ని, ముక్కుపుడకల్ని... మొదలైన వాట్ని నిర్దాక్షిణ్యంగా చెవి, ముక్కు, మెడలకు గాయాలైయ్యేటట్లుగా గుంజుకొని, పరారైయ్యే పనులను చేస్తుండేవాళ్ళు. పొడిచేందుకు, చంపేందుకు ఏ రీతి నుంచైనా భయాన్ని చెందని గ్యాంగ్‌గా ఉన్న వీళ్ళు, ఇప్పుడు మహిళల మీద చేతిని వేసేది మానుకొంది ధర్మబుద్ధి నుంచి మాత్రం కాదు. ఫకీర్ మహమ్మద్ దర్గాలో బుర్ఖాల్ని వేసుకొని, ఈ గ్యాంగోళ్ళు మహిళామణులు (బూబమ్మలు)లాగ గుంపు కట్టి దొంగతనాల్ని చేస్తున్నప్పుడు దొరికిపోయారు. ఎక్కువగా అనుకొంటే నాలుగు వేట్లును (దెబ్బల్ని) వేసి వదిలేయొచ్చు, కాకపోతే పోలీసోళ్ళకు అప్పగించొచ్చని వాళ్ళు భావించుకొన్నారు. అయితే సాధు జంతువులైన మహిళల వంటిమీద చేతుల్ని వేసినందుకు, వీళ్ళ గ్యాంగ్‌కు ఏ రీతిలో దెబ్బలు (వేట్లు) పడినవంటే మనుషులు ఇంత క్రూరులా అన్నట్లుగా తమ విరుద్ధంగా ప్రవర్తించినదాన్ని ఆ గ్యాంగోళ్ళు ఊహించనే లేదుకదా! వాళ్ళందర్నీ, ఆ దర్గాలో ఉర్స్ ఉత్సవం నడిచినన్ని రోజులూ చెట్లకు కట్టేసి, నీళ్ళను అన్నాన్ని ఇవ్వకనే, తినిపించకనే

దర్గాకు వచ్చినోళ్ళందరూ కాకులు, గ్రద్దలు లాగ కుళ్ళపొడిచారు. మహిళల వంటిమీద చేతుల్ని వేసిన ఈ నరమాధములను దండించేది తమ భగవతారాధనలో ఒక భాగమే అని ఆ జనం భావించుకొన్నారు. హత్యను, పొడవటాన్ని చేసినోళ్ళెవరైనా బయట పడొచ్చేమే! మహిళల చెవులను, ముక్కులను జఖం (విరూపం) చేస్తున్నోళ్ళకు బతుకే లేదన్నట్లుగా వాళ్ళను చితకబాదారు. ఆ ఉత్సవం నడిచినన్ని రోజులు ఉపవాసం, దెబ్బలు,ఎముకల్ని విరగగొట్టించుకొనేది ఇత్యాది దండనలతో సాక్షాత్ చావు ముఖాలనుంచే వాళ్ళు బతికి బయటపడ్డారు.

శాస్త్రి సురేష్‌ను అమ్మేందుకు వెళ్ళినప్పుడు, శాస్త్రి చెప్పే ఆ బడా ఆద్మి (మనిషి) శాస్త్రి వద్ద బంపర్ బహుమానాన్నే పొందిఉండవచ్చని జాని అనుకొన్నాడు. అయితే ఆ ఆసామి లాటరి టిక్కెట్టోడు కాదు. యాలకులకు డబ్బు (రేటు) ఎర్రిఎర్రిగా పైకి ఎగబ్రాకినందున బంపర్‌గా డబ్బును కొల్లగొట్టాడని తెల్సిన తక్షణమే జాని అదంతగా కుతూహలాన్ని చూపించలేదు. అందుకు ముఖ్యకారణం యాలకుల వ్యవహారం చెక్ ముఖాంతరంగా నడుస్తదని. చేతిలో క్యాష్ లేని పార్టీ ఎంత గొప్ప ఆద్మీగా ఉన్నా, జానీకి మూడు కాసుల ప్రయోజనం ఉండదు.

“అతని చెక్‌ను కాజేసి నేనేమి చేసుకొంటాను శాస్త్రి? చెక్ అంతగా కావాలని నువ్వు అడిగితే, దాన్ని ఎగరేసుకొని తెచ్చి నీకు ఇస్తాను. మాకు ఇరవై వేలను ఇచ్చి, మిగిలినదంతా నువ్వే అట్టిపెట్టుకో. అతని చెక్‌ను తీసుకొని బ్యాంక్‌కు వెళ్ళేది ఒకటే, నేరుగా లాకప్‌లోకి వెళ్ళేది ఒకటే. నీకేమి అంతగానైనా గుర్తు అయ్యేది లేదా” అంటూ జానీతో జతగా ఉన్న హెన్రీ శాస్త్రి వైపుకు గుర్రుగా చూసాడు.

“నోర్మూసుకొని చెప్పినదాన్ని వినండర్రా... చెక్‌లను తీసుకోన్నోళ్ళంతా ఏజెంట్ శేషప్ప దగ్గరే క్యాష్‌గా మార్చుకొని వెళ్తుండేది తెల్వదా మీకు... నేనేమైనా ఈ రోజే మీదగ్గర వ్యవహారాన్ని చేస్తున్నానా?” అన్నాడు శాస్త్రి.

“చూడు... ఆ మాటలన్నీ వద్దు ఇప్పుడు! నీ కమిషన్‌ను నీకు ఇస్తాము. చెక్‌ను ఏమైనా అతను బ్యాంక్‌లో జమచేసి బస్సును ఎక్కాడంటే మా డబ్బును వడ్డీ సమేతంగా వాపస్సు చేయాలి. ఒప్పుకొంటావా” అని కచ్చితం చేసినోడిలాగ జాని శాస్త్రితో అన్నాడు.

“ఒక పని చేయండి! మీరు ఇప్పుడు డబ్బును ఇవ్వండి అని నేను అడిగానా? అతను డబ్బును క్యాష్‌గా చేసుకొన్నదే చూసి, నాకు నా కమిషన్‌ను ఇవ్వండి. కాదు కూడదనుకుంటే మీరంతా పనిని పూర్తి చేసుకొనే నా కమిషన్‌ను చుక్తా చేయండర్రా! ఎవరు కాదన్నారు” అన్నాడు శాస్త్రి లౌక్యంగా. జాని గ్యాంగ్ దగ్గర పిల్ల చేష్టలు అపాయకరం అనేది తెల్సిన శాస్త్రి, జానీకి తనతో ఒప్పందానికి వచ్చేందుకు సరిపడినంతగా సమయావకాశాన్నే ఇచ్చాడు.

ఇంత జరిగినా జాని గ్యాంగ్‌కు అతను లాటరి ద్వారా డబ్బును పొందినోడు కాదని అనుకొన్నందున కొంచెం ఉత్సాహం తగ్గింది మాత్రం నిజం. శాస్త్రి అప్పగిస్తుండే కేసుల మీద వాళ్ళు ఆసక్తిని చూపెట్టేదెందుకంటే, సాధారణంగా జూదాల్ని ఆడేవాళ్ళంతా పణంగా పెట్టిన డబ్బు దొరుకుతుంటే, ఒకట్రెండు క్వార్టర్ల మద్యాన్ని తాగి, పడుతూ లేస్తూ ఇళ్ళకు చేరుతారు. ఖుషి, కోపం, సంతోషం, దుఃఖం, ఉన్మాదం... వీటిలో ఉండే ఆ జూదగాళ్ళ జేబులలోని డబ్బును ఎగరేసేది జాని గ్యాంగుకు ఏనాడూ కష్టం కాలేదు. శ్రమతో సంపాదించిన డబ్బైతే ఎల్లప్పుడూ జనం భద్రంగానే దాపెట్టుకొనేది ఉంటది. ఎన్నోసార్లు చాకును, కత్తిని సహా చూపించి దోచే ప్రమేయమే ఉండదు. అందువలనే జాని గ్యాంగోళ్ళు జూదగాడు కాదు అతను అని ఆ వ్యక్తిని గురించి విన్నప్పుడు కొద్దిగా ఆలోచనను చేసారు.

అయితే అలాగున ఉత్తిగనే విడిచేది లేదు! ఒకటి కాదు, రెండు కాదు అరవైవేలు! జతగా శాస్త్రి ఆ డబ్బంతా వచ్చిన తర్వాతే తన కమిషన్‌ను ఇవ్వండి అని అన్నాడు కదా!

*(సశేషం)*

# అగ్నిశిల (పదహారవ భాగం)



ఏజెంట్ శేషప్ప వినోదప్రియుడు. ఎల్లప్పుడూ బీడాను (పాన్‌ను) నములుతూ, ఉత్తర భారతీయుడిలాగ జుబ్బాను, కాశి పంచెను కట్టుకొని, నుదుట కుంకుమ పెట్టుకొని, అప్పుడప్పుడు అధ్వానమైన హిందీని ఉపయోగిస్తూ వచ్చేపోయే వాళ్ళ దగ్గర సతతంగా వదురుతూ వ్యాపారంలో నిమగ్నమై ఉండేవాడు. ఇరవైయ్యారు రకాల తమలపాకులు, డబ్బాలు, నవనమూనాల సుగంధభరితమైన పొడులు... అవన్నీ తళతళా మెరుస్తుండే ఇత్తడి పళ్ళెం చుట్టూ లైనుగట్టి నిలిచిఉండేవి. పది రకాల తీరుతో మసాలాలను బీడాలో వేసి, దాన్ని ఎలాగున నోట్లో పళ్ళ మధ్య పెట్టుకొని, నమిలి, రసాన్ని పీల్చేది అనేది సహితం అతను గిరాకీదారులకు చెపుతుండేవాడు. ఈ శేషప్పను ఒకసారి పోలీసులు స్టేషన్‌కు లాక్కొని వెళ్ళారు. అయితే ఎందుకనేది మాత్రం ఎవరికీ సరిగా గుర్తుకాలేదు. శేషప్పే మాదక వ్యసనంలో ఉండే వాళ్ళకు ఆ బీడాలో గంజాయిని, నల్లమందును వేసి ఇస్తున్నాడని, ఒకసారి ఒక తప్పు జరిగి అలవాటులేని ఎవడో ఒక వ్యక్తికి ఇవ్వగా, ఆ వ్యక్తికి దారి మధ్యన మతిభ్రమణం కలిగి, పిచ్చోడిలాగ ఎగిరాడట. అది పోలీసుల గమనంలోకి వచ్చి శేషప్పను స్టేషన్‌కు లాక్కెళ్ళి ఇకముందు ఏదైనా ఈ విధంగా జరిగితే లోపలికే పర్మనెంట్‌గా చేర్చుతామని బెదిరించి పంపేసారని ఒక వదంతి పుట్టింది దేవపురంలో. శేషప్ప ఆ వదంతినే తన వ్యాపారంకు అనుకూలంగా ఉపయోగించుకొన్నది మాత్రం అతని చాణాక్ష్యతనంకు సాక్షిగా నిలుస్తది.

"ఏమిటి శేషప్ప...నిన్ను పోలీసోళ్ళు లోనబడేసారట! ఎంథ పని చేసావు మహాశయా?" అని సురేష్ ఒకసారి అడిగాడు. అప్పుడప్పుడు సురేష్ అతని వద్ద చెక్ ఇచ్చి డబ్బు తీసుకెళ్తున్నందున అతనికి శేషప్పతో పరిచయం అంతో ఇంతో ఉంది. అనేక సంవత్సరాల క్రితమే శేషప్ప మైదాన ప్రాంతంనుంచి ఈ ఘాట్ ప్రదేశానికి వచ్చిన కొత్తలో గౌరి తండ్రి నుంచి కొద్దిగా సహాయం అతనికి లభించింది. ఈ పాత సంగతుల నేపథ్యం వలన అతను సురేష్‌తో, గౌరితో కొంచెం దగ్గరైనోడిలాగ స్నేహంతో వ్యవహరిస్తుండేవాడు.

"ఏమి చేస్తాం సురేషణ్ణా! ఇక్కడికి నూటఎనిమిది రకాల జనం వస్తారు పాన్‌లను తిందామని! ఒకడు బెనారస్ పానును అడుగుతాడు. ఇంకొకడు కల్కత్తాపాన్ అని అంటాడు, మరొకడు హెలెన్‌పాన్ అని, వేరొక రసిక శిఖామణి మన్మథ బీడా అని అడుగుతాడు! వాళ్ళందరికీ వివాహాలు అయినవా? పిల్లలున్నారా? ఆ జాతకాలన్నిట్నీ కనుగొని పానును ఇచ్చేందుకు అవుతదా? నువ్వే చెప్పు?"

సురేష్‌కు తన వివరణ అర్థంగానిదాన్ని చూసిన శేషప్ప ఇంకాస్త వివరంగా స్పష్టంగా వివరించాడు ఇలాగున: "ఎవడో మన్మథ బీడాను వేసుకొని, మత్తెక్కి కనబడిన (దారినపోతున్న) ఆడోళ్ళ వంటిమీద చేతిని వేసేందుకు ఉరుకులు పెట్టాడట. పోలీసోళ్ళు నాదే తప్పంటూ నన్ను లోన పడేస్తామని అంటుంటే నేనేమి చేసేది? అందుకే ఇక మీదట మాత్రం పెళ్ళైనోడని తాశీల్దారు దగ్గర సర్టిఫికేట్‌ను తెచ్చినోళ్ళకు మాత్రమే మన్మథ బీడాను ఇస్తాను. వేరేవాళ్ళకు ఇచ్చేదేలేదు. నీకొక్కడికి మాత్రం కావాలంటే సర్టిఫికెట్ లేకపోయినా ఇస్తాను. నీకు వివాహమైంది నాకు గుర్తే!" అని చెప్తూ సురేష్ వైపుకు చూసి ముసిముసిగా నవ్వుతూ కన్నుగొట్టాడు.

"శేషప్పా... తాశీల్దారు దగ్గర్నుంచి మాత్రమే ఒక సర్టిఫికెట్‌ను తెస్తే చాలదు... ఆ తెచ్చినోళ్ళు తమ భార్యల నుంచీ వీళ్ళకు మన్మథ బీడాలను ఇవ్వచ్చు అనే సర్టిఫికేట్లూ తేవాలి కదా!"

"కరెక్ట్‌గా అన్నావు సురేషణ్ణా..... ఈ పాడు బీడాల దశ నుంచే రేపు సంతానాన్ని పొందేది వాళ్ళే కదా! అందుకే ఒక పని చేద్దాం అని అనుకొంటున్నా... మన్మథ బీడాను, ఒకొక నిరోధ్ ప్యాకెట్‌ను, ఆ సర్టిఫికెట్‌ను తెచ్చినోళ్ళకు మాత్రమే అని బోర్డ్ పెట్తా. రెండూ ఖర్చు గానీయండి! ఏమంటారు?"

శేషప్ప దగ్గర ఈ తరహాగా తుంటరి, చిలిపి కబుర్లను వినేందుకు అక్కడికి బీడాను వేసుకొనేందుకని గిరాకిదార్లు వెళ్తుండేవారు. ఏ అవ్యవహారం దశ నుంచి ఇతడ్ని స్టేషన్‌కు లాక్కెళ్ళారో ఏమో! అడిగినోళ్ళందరికీ సురేష్‌కు చెప్పినట్లుగానే మన్మథ బీడా మీద ఒక కల్పిత కథను సృష్టించి తమాషా చేస్తూ ఆ మన్మథ బీడా ప్రకరణ ప్రచారాన్ని ఎంతో గొప్పగా చేస్తుండేవాడు శేషప్ప.

* * *

సురేష్ జీవన్‌లాల్ నుంచి చెక్ తీసుకొని హుచ్చేగౌడ గారి అంగడికి వెళ్ళి, హుచ్చేగౌడతో మాలును డెలివరి ఇవ్వమని చెప్పి, అంగడి కమిషన్‌ను తీర్చేసి, అక్కడ్నుంచి శేషప్పడి మన్మథ బీడాస్టాల్ వైపుకు నడ్వసాగాడు. చెక్‌ను చేతిలోనే పెట్టుకొని, ఎంత మొత్తంలో రాసినదాన్ని చూడకనే "అరవై వేలకు రాసారని" సురేష్ చెపుతుంటే, ఆ వాక్యాన్ని విన్న గౌరి ఎంతగానో పుళకించి పోయింది.

"ఏంటి సురేషణ్ణా! అర్ధాంగి సమేతంగా పానును కొనేందుకు వచ్చారు కదా! మీకైతే పర్వాలేదు. సర్టిఫికెట్ అవసరం లేదని ఆ రోజే చెప్పిఉన్నాను కదా!" అని సురేష్‌ను చూస్తున్నప్పుడు అలాగున శేషప్ప తమాషా చేసాడు. అయితే సురేష్ చేతిలో ఉన్న చెక్‌ను చూసిన తక్షణమే గంభీరుడైయ్యాడు. ఎప్పుడూ తమాషా చేస్తుండే శేషప్పడి ముఖం గంభీరంగా మారిన దాన్ని చూసిన గౌరికి సురేష్‌కూ ఆశ్చర్యం అయ్యింది. గౌరి, సురేష్ ఇద్దరూ పరస్పరం ముఖముఖాల్ని చూసుకొన్నారు. అంతలో ఎవడో గిరాకీదారుడు సిగరెట్లకని వచ్చాడు. శేషప్ప "ఆ... ఆ.. ఒక నిమిషంలో వస్తా" అని చెప్పి ఆ గిరాకిదారుడి వైపుకు చూపుల్ని నిలిపాడు. శేషప్పలోని ముఖకవళికలు మార్పులు చెందినదాన్ని చూసి కొంచెం ఆటంకాన్ని చెందిన గౌరి "ఏమండీ చెక్‌కు ఉన్న డేట్, సంతకం అన్నీ సరిగానే ఉన్నవని చూసారా?" అని సురేష్‌తో మెల్లగా అడిగింది. "చెక్‌ను నీ చేతిలోనే పెట్టాను కదా! నన్ను అడిగే బదులు నువ్వే చూడొచ్చు కదా" అని సురేష్ ఆమెకు ప్రత్యుత్తరం ఇచ్చినందున ఆమెకు తిక్కరేగింది. "చెక్‌ను తెచ్చినోళ్ళు నేనా... మీరా" అని అడుగుతూ పోట్లాటను ఆరంభించేందుకు ఆమె నోటిని పెగిల్చేందుకు సిద్ధమౌతుంటే, గిరాకీని పంపించేసిన శేషప్ప చూపులు తమ మీదకు ప్రసరించినందున ఆమె నిధానించింది.

చెక్‌ను తీసుకొన్న శేషప్ప "సురేషణ్ణా... కొద్దిగా లోపలికి రండి. క్యాష్ ఇస్తాను" అంటూ లోపలికి పిలుస్తూ, గౌరీ వైపుకు తిరిగి "రా.. తల్లీ... నువ్వెందుకు బయటే నిల్చావు" అంటూ సాదరంగా ఆమెనూ పిల్చాడు. సురేష్‌కు, గౌరికి ఎక్కువ మొత్తంగా డబ్బు అయినందున అలాగున పిలుస్తున్నాడేమోనని భావిస్తూ, మసకగా ఉన్న చీకటి వెలుగులో అతని అంగడి లోపలకు నడిచారు.

"ఎందుకు మహాశయా? ఏమైనా దొంగ చెక్కా? అంటూ లోపలికి చేరుతూనే ప్రశ్నించాడు సురేష్.

"ఛ ఛా! అలాగేమి కాదు సురేషణ్ణా! రండి రండి" అంటూ లోపలికి నడిచి గౌరి, సురేష్‌లను కూర్చోమని చెప్పి, చెక్‌ను చూస్తూ "ఎవరిచ్చారు మీకు ఈ చెక్‌ను?" అంటూ అడిగాడు సురేష్‌ను.

"జీవన్‌లాల్"

'ఎప్పటినుంచి ఇతడి వద్ద మీకు వ్యవహారముంది?"

"నా లావాదేవీలన్నీ బ్యాంక్ నుంచే శేషప్ప"

"మరి ఈ చెక్?"

"ఈ రోజున యాలకుల్ని వేలంకని తెచ్చాను. అతను ఖరీదించి డబ్బును ఇచ్చాడంతే"

"యాలకులు అంటే!"

"యాలకులే"

"నా దగ్గర దాపరికం లేకుండా చెప్పండి"

సురేష్‌కు, గౌరికి ఈ పాన్ డబ్బావాడి దగ్గర అతను అడిగే ప్రశ్నలన్నిటికీ సమాధానాన్ని చెప్పేది తమ ఆత్మగౌరవంకు భంగంగా అన్పించింది. అయినా అప్పటికే చిన్న కుతూహలంలోని ఒక ప్రశ్న వాళ్ళిద్దరి మెదళ్ళలో పడగ ఎత్తసాగింది.

"మరేంటిది, మీ ఊహాగానం?" గౌరి కుతూహలంగా అడిగింది.

"జుగారిక్రాస్'లో యాలకులు అని అంటే దానికి ఎంతో అర్థం ఉందమ్మా. యాలకుల సప్లై అంటే గంజాయి, నల్లమందు, రాళ్ళు – రతనాలు , గంధం... ఏవైనా కావొచ్చు. మీరు వేలంకని తెచ్చినది యాలకులే అన్న తర్వాత అవి యాలకులే అయ్యుంటవి" అంటూ అర్థమైన ధ్వనితో అన్నాడు శేషప్ప.

"శేషప్పా... ఇప్పటివరకూ నేను గంజాయి మొక్క ఎలాగుంటదో అనేది సహితం చూడలేదు. నువ్వేమైనా నీ మన్మథ బీడాలో వేసుకొనేందుకు అటువంటి వాట్ని పెంచుతున్నావేమో మాకైతే గుర్తులేదు. ఇక నల్లమందు అనే పేరును మాత్రం చదివింది గుర్తే. ఎర్రరాళ్ళు, రతనాలు, కెంపుల కతను సరైనంతగా విన్నాను. లారీని తీసుకొనిరా! దోణినది ఒడ్డున ఎరుపు, నీలి, పసుపు, పైరుపచ్చ, ధవళకాంతులతో వివిధరంగులలో ఉండే ఏయే రకాలు కావాలో చెప్పు. నింపి పెట్తాను. మరలా గంధంగింధం అవన్నీ దొంగిలించేవాళ్ళ కత ఇప్పుడు పూర్తిగా ముగిసిపోయింది. గంధపు వేరును కూడా మన అడవిలో లేకుండా చేసారు ఆ పుణ్యాత్ములు. ఆ కట్టుకతలన్నిట్నీ కట్టుకొని మాకు ప్రశ్నల్ని అడుగుతూ కూర్చోవద్దు. జనం చెప్తారు ఎంతగానో. ఖాళీగా ఉన్నోళ్ళకు వేరే పనులు ఏముంటవి చెప్పండి? శేషప్ప బీడాలో నల్లమందును వేసి ఇస్తాడని మాతో చెప్పారు కదా!" అంటూ సురేష్ శేషప్పడి ప్రశ్నలకు అసహనంతో జవాబు ఇచ్చాడు.

"దోణినది ఒడ్డున పగడాల్ని చూసారా?"

"పగడాల్నే కాదు! అన్ని రకాల్ని చూసా!"

"సురేషణ్ణా, ఉత్తిగనే బేజవాబ్దారి మాటల్ని పలకకండి. నేను ఎవరికీ చూపించలేదు ఇప్పటివరకూ. మీకు చూపిస్తాను ఆగండి" అని అంటూనే శేషప్ప బీరువా లోపలినుంచి ఒక చిన్న డబ్బాను తీసి దాని మూతను పైకి తెరిచాడు.

ఆ క్షణాన సురేష్‌కు తన మాట ఎంతగా బాధ్యత లేనిదనేది బాగా గుర్తైంది. ఎర్రరాయి అంటే అది పేరుకు మాత్రమే. అది సాక్షాత్ ఘనీభవించిన (లావారసం

వెడలినప్పుడు ఉద్భవించిన) అగ్నిశిల! ఆ గదిలోని మసక చీకట్లలో అగ్గిపుల్లను గీస్తే తక్షణం వెలిగిన మంటలాగ డబ్బీకి ఉన్న మూతను పైకెత్తుతుంటే అలాగునే జ్వాలలాగ అది వాళ్ళ కళ్ళెదురు కంగోళించింది (ప్రకాశించింది). గౌరి మరియు సురేష్ అవాక్కై, తమ అంబూకృతాన్నే (ఉమ్మినే) దిగమ్రింగుకొంటూ ఆ రక్తవర్ణంతో ఉన్న వెలుగును దిట్టించి చూసారు. ఆ ఒక్కక్షణం వాళ్ళు (సురేష్, గౌరి) ఆ రాయికని హత్య, ఖూనీ, మోసం, వంచన... ఇలాంటి వాటితో ఏ దాన్నైనా కావాలనుకొంటే చేసేందుకు తయారైయ్యారు ఆ ఇద్దరు. ఆకాంక్షలోని మంట (జ్వాల) వాళ్ళ కళ్ళలో మెరిసింది.

అది శేషప్పకు తెల్సిందేమో అన్నట్లుగా ఆ డబ్బా మూతను టప్పున మూసి సురేష్ వైపుకు చూసాడు శేషప్ప.

"శేషప్పా! ఇటువంటిదాన్ని నేను నా జీవితంలో ఇంతవరకూ చూడనేలేదు" అని చిన్నగా చెప్పాడు సురేష్.

గౌరి పానమత్తురాలు అన్నట్లుగా డబ్బీలో ఉన్న ఎర్రరాయినే దీక్షగా చూస్తున్నప్పుడు, ఆ శేషప్ప డబ్బీకు మూతను వేసిన తక్షణమే తేరుకొని వాస్తవ ప్రపంచంలోకి వచ్చింది. "అలాగైతే ఎర్రరాయి (అగ్నిశిల)దొరికేది అబద్ధమేమి కాదు!" అని తనలోతనే అనుకొంది.

"ఎర్రరాయి చూడటానికి బాగుంటదనేదే చాలదమ్మా. దాన్ని జాతకానికీ చూపించాలి. దాని జాతకాన్ని చూసి ఆ తర్వాత దానికి కటింగ్‌ను చేపించి, పాలిష్‌ను పెట్టించాలి. మంచిగా లక్షణం లేని రాయి అయితే మొత్తం వంశాన్నే నాశనం చేస్తది అది" అంటూ శేషప్ప వివరణ ఇచ్చాడు.

"మీకు ఎవరు ఇచ్చారు ఈ రాయిని?"

"ఆ మూగి ద్యావమ్మ మొగుడు!"

"ఎవరు, అడవిలో బుట్టల్ని అమ్ముతుంది... ఆమేనా?"

"హుం... ఆమె మొగుడే!"

"అరె! అతను చనిపోయాడని అంటున్నారు కదా శేషప్పా" గౌరి ఆశ్చర్యంతో అంది. ఆమెలో జనించిన కుతూహలం నిధానంగా ఆమెకు తెల్వనట్లుగానే "జుగారిక్రాస్" లోని మాయమైన సంగతులలోకి లాక్కొంది.

"కావొచ్చు గౌరియమ్మా! నేను మిమ్మల్ని లోనికి రండి అని పిల్చింది ఈ సమాచారాన్ని చెప్పేందుకనే. జీవన్‌లాల్ నుంచి చెక్‌ను క్యాష్‌గా చేయించుకొన్నోళ్ళలో ముగ్గురు, నలుగురు ఇప్పటికే మాయమైపోయింది ఉంది. వాళ్ళలో కంబళ్ళ సిద్దప్ప ఒకడు, ద్యావమ్మ మొగుడు ఒకడు. అలాగని మీరేమి భయపడకండి. చెక్‌లకు, వాళ్ళు అదృశ్యమైపోయిన దానికి ఏ సంబంధమూ ఉండొకపోవచ్చేమో! అయితే మీకు ఏమైనా గంధాంతరం ఉందని అన్పించితే, నాకు ఒక మాట చెప్పండి" అని శేషప్ప గంభీర వదనంతో భరోసా ఇచ్చేవాడిలాగ గౌరికి చెప్పాడు.

"ఏమిటి శేషప్ప... అలాగైతే దేవపురంలో నీదీ ఒక గ్యాంగ్ ఉన్నట్లుగా కనబడుతుంది" అనే ఆశ్చర్యంతో సగం తమాష, సగం కుతూహలం నుంచి అన్నాడు సురేష్. వీళ్ళిద్దరి ధ్వనిలో ఒకపాలైనా భయం, ఆందోళన లేనిదాన్ని చూసిన శేషప్పలో ఆశ్చర్యం అయ్యింది. దేవపురం, జుగారిక్రాస్‌ల లోని చీకటి సామ్రాజ్యం (అండర్ వరల్డ్) మరియు ఆ గ్యాంగుల గురించి జ్ఞానం వీళ్ళకు లవలేశమూ గుర్తుండకపోవచ్చని శేషప్ప భావించుకొన్నాడు.

"సురేషణ్ణా... నా గురించి మీతో కొద్దిగా చెప్పాల్సి ఉంటది. వినండి బాగా. నేను నా భార్యను, బిడ్డల్ని ఊర్లో వదిలిపెట్టి, ఇక్కడికి పొట్టకూటికని పనిని చేస్తుంటే, ఈ దేవపురం వాళ్ళు నాకు ఎంతో కష్టాన్ని కలిగించింది, పోలీసోళ్ళు నన్ను లాకప్‌లోనికి నెట్టింది నిజమేలే. అయితే మన్మథ బీడాకు, ఆ లాకప్‌లోకి నెట్టే ప్రయత్నానికి ఏ సంబంధమూ లేదు. నా దగ్గర చెక్‌ను ఇచ్చి, క్యాష్‌ను తీసుకెళ్ళినోళ్ళకు కొన్ని దొంగనోట్లు చేరుకొన్నవి. ఆ తీసుకెళ్ళినోడు అవి ఎలాగున దొంగనోట్లని కనుగొన్నాడో అది ఆ భగవంతుడికే గుర్తు. సెంట్రల్ గవర్నమెంట్ సి.ఐ.డి.లకు మాత్రమే ఆ నోట్లలోని తేడాలను కనుగొనేది సాధ్యమౌతది! చూడండి, ఎలాగున ఉందో ఈ బద్మాష్‌ల వ్యవహారం! చెక్‌ను నా నుంచే క్యాష్ చేయించుకొంటారు అనేదాన్ని ఉపయోగించుకొని లక్షలలోనే ఆ దొంగనోట్లను నాకు తెల్వనట్లుగానే నా హుండీలో జమ చేసారు కదా!"

"అలాగైతే ఇప్పుడు మేము నీ వద్దకు డబ్బుకని వచ్చాము మహాశయా" అంటూ సురేష్ తమాషా చేసాడు.

"థూత్... పూర్తిగా విను సురేషణ్ణా... నువ్వు తమాషాగా పలుకుతున్నావు ఇప్పుడు! నాకు వచ్చిన కష్టం పన్నెండు సంవత్సరాల వరకూ లోపలికి (జైలుకు) వెళ్ళే యోగం అది! నేను ఉన్నది ఉన్నట్లుగా చెప్పాను ఆ సెంట్రల్ సి.ఐ.డీ కు. దొంగనోట్ల ఖదీముల్ని పట్టుకొనేందుకు సహాయపడ్డాను...అప్రూవర్‌గా మారతాను అని చెప్పి బయటపడ్డాను సురేషణ్ణా. నేను ఎవరెవరి (వ్యాపారస్తుల) చెక్‌లను వాపస్సుగా ఇచ్చి, డబ్బును తీసుకొంటానో... వాటన్నిటీ్నీ సి.ఐ.డి.కి చూపించాను. అటువంటి దాన్నుంచి మీకెట్లా ఇప్పుడు దొంగ నోట్లను ఇచ్చేందుకు అవుతదో కొద్దిగా ఆలోచించండి? ఒక విషయాన్ని మనస్సులో పెట్టుకోండి. ఇప్పుడు నేను చెప్పిన దాన్నంతా, నేను బతికి ఉన్నంతవరకూ మీరిద్దరూ ఎవరి దగ్గరా చెప్పకండి. సరేకదా...! ఇదంతా నా భార్యాబిడ్డలకు సహితం గుర్తులేదు" అని శేషప్ప తన మన్మథ బీడాలోని వ్యవహారాల లోతు గుట్టును విప్పాడు. బయట అంగడిలో యజమాని లేనిదాన్ని చూసి కొంతమంది గిరాకీదారులు దగ్గి, క్యాకరించినా శేషప్ప అంగడి కమ్ హౌస్ నుంచి ఎవరూ రానిదాన్ని చూసి వెనుదిరిగిపోయారు.

"నేను అప్రూవర్‌గా మారతానని చెప్పి బయటకు వచ్చిన మీదట, అప్పటికప్పుడే

దొంగ నోట్లు నా హుండి వద్దకు వచ్చేదే నిల్చిపోయింది సురేషణ్ణా. అంటే దీని అర్థం చెప్పండి మీరే...! పోలీసోళ్ళలోనే ఎవడో నమక్‌హరామ్ (నమ్మకద్రోహి) ఉన్నట్లుగా నాకు తోచింది. దీన్నంతా చూసిన సెంట్రల్ సి.ఐ.డీ.లు, దీన్నంతా బాధ్యతతో పరిశోధించేందుకు కంప్లీట్‌గా వేరే జనాల్నే నియమించు కొన్నారు. వాళ్ళెవరు, ఏమిటి అనేవి మాత్రం ఇప్పుడు నాకు  గుర్తే! అందుకే చెప్పాను మీతో... మీకేమైనా గంఢాంతరం (అపాయం) ఉందని అనుకొంటే నాకు చెప్పండి అని. నేను రక్షణను కల్పిస్తాను." అని అంటున్న శేషప్ప మాటలలో ఒక విధమైన శౌర్యం ఉంది.


అంతలో ఎవడో గిరాకిదారుడు బయట్నుంచి శేషప్పను పేరుతో పిలుస్తుంది విన్పించింది. బీడి, సిగిరెట్టు, అగ్గిపెట్టె... వీటికైతే కొద్దిసేపు ఎదురుచూసి, ఎవరూ ఆ అంగడిలో లేనిదాన్ని చూసి బయటకే వెళ్ళిపోతారో ఏమో! ఎవడో చెక్‌కు డబ్బును పొందేందుకని వచ్చినోడే అయ్యుండొచ్చు! డబ్బును తీసుకొని, సంతానంకు జిలేబిని కొనుక్కొని, బస్సును ఎక్కేందుకని నిశ్చయించు కొన్నోడి లాగ ఆ గిరాకిదారుడు కేకను పెట్టసాగాడు. శేషప్ప లోపలినుంచే "వస్తున్నా... ఆ వస్తున్నా" అని అంటూ గజిబిజిగా లోపలున్న మరొక రూమ్‌కు వెళ్ళి డబ్బును లెక్కబెట్టి, నోట్ల కట్టల్ని ఒక నల్లటి ప్లాస్టిక్ సంచిలాంటి దాన్లో  నింపుకొని బయటకు తెచ్చి సురేష్ చేతిలో పెట్టూ 'లెక్కించుకోండి' అని చెప్పి, బయట అంగడి వద్ద గిరాకి దారులను పలకరించేందుకు వెళ్ళాడు.

సురేష్ ఆ సంచిలోపల ఉన్న నోట్ల కట్టల్ని ఒకసారి చూసి, మరలా మూసేసి బయల్దేరేందుకు లేచాడు. గౌరి తలలో శేషప్ప చూపెట్టిన ఎర్రరాయిలోని మనమోహకమైన రూపం ఇకనూ మత్తును పెట్టేటట్లుగానే కంగోళించుతూ ఆమెలో ఉంది. లేకపోతే ఆమైనా ఆ శేషప్ప ఇచ్చిన ఆ నల్ల సంచిలోని నోట్ల కట్టల్ని లెక్కించే చపలానికైనా ముందుకు రాలేదంటే, ఆ ఎర్రరాయి కల్గించిన మత్తే అది కదా...!

సురేష్, గౌరి... వాళ్ళిద్దరూ దేవపురంలో ఎక్కడో నడిచే చీకటి వ్యవహారాలలోని గొడవ మనకెందుకు అనే నిరాసక్తంలో ఉన్నారు. తమ యాలకులకు వచ్చిన ఆ అరవై వేలను భద్రంగా పట్టుకొని, మార్కెట్‌లో కొనే వాట్ని (షాపింగ్) చేసుకొని ఇంటికి వెళ్ళే దాన్నే వాళ్ళు చింతించుకోసాగారు. శేషప్ప ఇంతగా చెప్పిన మీదటా, వాళ్ళకు తాము ఇరుక్కొన్న చక్రవ్యూహంలోని జ్ఞానమే లేదు. జీవన్ లాల్ ఇచ్చిన చెక్‌ను స్పష్టంగా చూడకనే మొదటి తప్పును చేసినోళ్ళు, శేషప్ప ఇచ్చిన డబ్బును లెక్కించకనే రెండో తప్పును చేసారు కదా... ఆ దంపతులిద్దరూ!

*(సశేషం)*

# విచిత్ర దర్పణం (పదిహేడవ భాగం)



సురేష్ నోట్ల సంచిని పట్టుకొని గౌరితో బయటకు వస్తుంటే శేషప్ప ఎవరికో చెక్‌కు డబ్బును బట్వాడా చేస్తుంది కన్పించింది. "నాది రెండు శాతం (టు పర్సెంట్) కమిషన్ పట్టుకొని మీకు మిగతా డబ్బు ఇచ్చాను సురేషణ్ణా" అంటూ శేషప్ప సురేష్‌కు చెప్పాడు. సురేష్ మరో మాటను పలకకనే, తల ఆడిస్తూ ఆ అంగడి మెట్లను దిగాడు. ఇక గౌరి నుంచి షాపింగ్ మొదలౌతదనే ఆలోచిస్తూ, మానసికంగా ఆ షాపింగ్‌కు తయారౌతూ "నీ నుంచి కొనేది ఉంటే కొనేయ్" అంటూ గౌరి వైపుకు తిరిగి చెప్పాడు.

శేషప్ప అంగడి నుంచి నాలుగు అడుగుల్ని వేసాడు అంతే! అంతలో "సురేషణ్ణా" అంటూ శేషప్పే మరలా పిలిచేది విన్పించింది. సురేష్ అక్కడికి చేరుకోగా "ఇక్కడికి రండి" అంటూ దగ్గరకు పిల్చుకుని "ఒక బీడాను నోట్లో వేసుకొని వెళ్ళండి" అని చెప్తూ పాన్‌కని తమలపాకుల్ని తీసి దానికి సున్నాన్ని రాయసాగాడు. ఈ సారి శేషప్ప ప్రవర్తన సురేష్‌కు విచిత్రంగా కన్పించినా, శేషప్ప ఏదో దాన్ని చెప్పేందుకనే ఈ విధంగా నాటకాన్ని ఆడుతున్నాడని అతనికి స్పష్టంగా అన్పించిది. ఇప్పుడు అక్కడ అతనికి ఆ వైపున ఈ వైపున ఎవరూ లేరు. అయినా చెప్పేదాన్ని చెప్పేందుకు ఎందుకంతగా అనుమానిస్తుంది సురేష్‌కైతే అర్థం కాలేదు. బీడాను కట్టూ, ముఖాన్ని దగ్గరకు తీసుకొచ్చి "సురేషణ్ణా, వెనక్కి తిరిగి చూడకండి! నా వీపు వెనకే ఒక పెద్ద అద్దం ఉందికదా... దాన్లో చూడండి. నేను చెప్తాను ఆ తర్వాత" అని తల వాల్చుకొని పాన్ కట్టూ చెప్పాడు. ఒక నిమిషాన్ని

వదిలిపెట్టి, నోట్లోని తాంబూలాన్ని నములుతూనే రోడ్ వైపుకు ఒక కంటితో చూస్తున్నారా అంటూ బీడాకు గుల్కన్ వేస్తూ అడిగాడు.

సురేష్ శేషప్పకు వెనుకఉన్న పెద్ద నిలువెత్తు అద్దాన్ని చూసాడు. అతని అంగడి వెడల్పుకు ఉన్న ఆ అద్దం, అంగడి ఎదురులో ఉన్న సమస్తాన్ని చూపించుతుంది. ఆ అద్దాన్నే కొంచెం సేపు చూస్తుంటే, నిధానంగా మనం అంగడి లోపల ఉన్నామో బయట ఉన్నామా అనే భ్రమ మొదలౌతది. అయితే ఆ అద్దం దోషమో ఏమో! దాన్లో కదిలే బింబాలు అటుఇటు ప్రక్కకు పోతుంటే రబ్బరు వస్తువులులాగ పొడుగైపోతూ, ఒకొకసారి పొట్టివిగా ఆయిపోతూ, మరొకసారి ఇంకేంటి పీచులైపోయినట్లుగా వెడల్పైపోతూ, అద్దంలోని ఎక్కడో ఒక భాగాన్ని దాటినప్పుడు మరలా యథాస్థితిలోకి వస్తుండేవి. ఆ బింబాలు రోడ్‌లో కనబడుతున్న ఎన్నో ఫోన్‌స్తంభాలలో ఒకట్రెండు స్థంభాలు లతలులాగ ఈ విచిత్ర దర్పణంలో కనబడుతుంది. తీగలలోని మధ్య మధ్యన లైన్లు పాముల మాదిరిగా వేళ్ళాడించుకొని ఉన్నవి. సురేష్ కౌతుకంతో అద్దంలో చూస్తున్నప్పుడు రోడ్‌లో వస్తున్న బర్రె ఒకటి ముందుకే నడుచుకొంటూ వస్తున్నప్పుడు హఠాత్తుగా భూతాకారమైన ఏనుగులాగ... మరలా రెండు అడుగుల్ని ఆ బర్రె ముందుకే వేసి సాగుతుంటే కుక్కలాగా చిన్నదిగా అయిపోయి ఆ తర్వాత మరలా రెండు అడుగుల్ని వేయగా సాధారణమైన బర్రెగా ముందుకుపోతూ, అద్దం ఫ్రేమ్‌ను దాటి వెళ్ళిపోయింది. సురేష్‌లో నిజంగానే ఆ అద్దంలోని మ్యాజిక్ మీద కుతూహలం పుట్టింది. ఆ అద్దం నిజంగానే అతనికి దేవపురంలోని అంతరంగంలో ఉండేటి వైరుధ్యాలు అన్నట్లుగా అన్పించింది.

"చూస్తున్నాను మహాశయా, ఖాళీగానే రోడ్ కనబడుతుంది" అంటూ సురేష్ అద్దం వైపుకు చూస్తూ అన్నాడు.

"ఆ ఫోన్ స్తంభానికి వాలుకొని ఇద్దరు నిలబడి ఉన్నారు.... చూడు సరిగానే"

"హు.... చూస్తున్నా...!"

"మెడకు ఎర్ర మప్లరును చుట్టుకొని నిలబడ్డాడు కదా... వాడిలాగనే, ప్రక్కన ఉన్నోడ్ని సరిగా చూడు... పక్కా కేడీగాళ్ళు ఆ ఇద్దరు...!"

"ఛూత్ ఈ దేవపురంలో నువ్వు అద్దాన్ని ఏవైపుకు తిప్పినా కేడీగాళ్ళే కనబడతారు శేషప్పా... దాన్నే, అదేదో పెద్దదన్నట్లుగా చూసేందుకని చెపుతున్నావు నాతో... !"

"ఇప్పుడు ఈ ఇద్దర్ని చూసిన దాంట్లో నువ్వు కుశాలు చేయొద్దు సురేషణ్ణా. ఎంతో సేపట్నుంచి మూడునాలుగుసార్లు వాళ్ళు ఇక్కడే తిరుగుతున్నారు! గట్టిగా చెప్పాలంటే, వాళ్ళు ఉత్తిగనే రోడ్ మీద వెళ్ళే జనం అని మాత్రం అనుకోకండి. వాళ్ళకు ఏదో జాడ దొరికినట్లుంది...!"

"సరి...సరి! నన్ను ఇప్పుడేమి చేయమంటావు?"

"ఏమి చేయకండి. వాళ్ళు ఏమైనా మిమ్మల్ని వెంబడించుకొంటూ వస్తుంటే నాకు ఒక మాటను తెలపండి"

"ఏంటి శేషప్ప... ! ఉత్తిగనే దార్లో పోయేవాళ్ళను చూపిస్తూ, ఎందుకు కనిపిస్తున్నోళ్ళ మీదంతా అనుమానాల్ని చేసేటట్లుగా చేస్తున్నావు కదా మహాశయా! ఉత్తిగనే మనపాటికి మనం మన పనుల్ని చేసుకొందాం... అంతగా మీరిపోతే, పోయేది మన చేతిలో ఉండే డబ్బేకదా! ప్రాణమైతే కాదు కదా...?"

"నీ ధైర్యాన్ని మెచ్చుకొంటున్నా... దేవుడు మంచే చేస్తాడు మీ దంపతులకు. గౌరమ్మను వెంటేసుకొని వచ్చారు కదా! ఏ పిచ్చి పనులకు సాహసాల్ని చేసేందుకు వెళ్ళకండి. హుషారుతో ఉండండి! బట్వాడాను తీసుకొని వెళ్తున్న గుమస్తా నొకడ్ని ఖూనీగా చేసిందాన్లో ఈ ఇద్దరిలో ఒకడున్నాడు. ఎన్ని రూపాయలకని గుర్తా? రెండు వందల రూపాయలకే వాడు ఆ గుమస్తాను ఖూని చేసాడు కదా...!"

సురేష్ అక్కడ్నుంచి బయల్దేరుతూ, స్తంభానికి వాలుకొని నించొన్నోడ్ని చివరిసారిగా మరలా అద్దం వైపుకు దిట్టించి చూసినప్పుడు, వేరొక ముఖం అతని వీపుకు కొద్దిగా దగ్గర్లోనే చూసి, ఆశ్చర్యచకితుడై వెనుతిరిగి చూస్తూనే "హలో... ఇదేంటయ్యా ఇక్కడ" అని అన్నాడు సంతోషంగా గావుకేక పెట్టి!

సురేష్ వీపు వెనక నిల్చినతను, సురేష్‌కు మైసూరులో క్లాస్‌మేట్ అయిన 'నాగమంగల'కు చెందిన రాజప్ప!

దేన్లోనూ సీటు దొరకనందున, చివరగా కన్నడ సాహిత్యాన్నైనా చదివేందుకని వచ్చిన రాజప్ప నాలుగు సంవత్సరాలు సురేష్‌కు క్లాస్‌మేట్‌గా మైసూరులో చదివాడు. అయితే అనేక సంవత్సరాల తర్వాత, అన్నిట్నీ వదిలి దేవపురంలోని వీధిలో అతడ్ని కలుస్తానని మనస్సులోగాని కలలోగాని సురేష్ నిరీక్షించనేలేదు. అందువలనే అతని నోటి నుంచి ఆశ్చర్యంతో సంతోషపు గావుకేక బయటి కొచ్చింది. రాజప్పకైతే సురేష్‌ను చూసిన తక్షణమే షాక్ కొట్టినట్లైంది. ఇద్దరూ షేక్ హ్యాండ్లను చేసుకొంటూ యోగక్షేమాల్ని విచారించుకొన్న మీదట సురేష్ గౌరిని పిల్చి "నా అర్ధాంగి" అంటూ పరిచయం చేసాడు.

గౌరి నా సహధర్మచారిణి అనే మాటను విన్న రాజప్ప ఇంకాస్తగా ఆశ్చర్య చకితుడై "ఇదేంటయ్యా... విప్లవాన్ని చేస్తానని మా అందరితో చెప్పి, కనుమరుగై నోడివి... ఇక్కడ చూస్తే, వివాహం చేసుకొని సుఖ సంసారంలో ఉన్నావు కదయ్యా! ఇదేనా నువ్వు చేసిన క్రాంతి? నీ మాటల్ని కట్టుకొని నేనేమైనా చదువును వదిలేసిఉంటే ఎంతగా పాడైయ్యేవాడినో కదా! ఆ మూర్ఖుడైన గంగూలి మాటలకు నేను అప్పుడప్పుడు యథాస్థితిని మర్చిపోతుండేవాడ్ని! ప్రస్తుతానికి నిన్ను చూసిన తర్వాత (నా నిర్ణయం ఆ విప్లవంలో చేరనిది) రక్షించబడ్డాను వీధిన పడకుండా అనేది కల్గుతుంది నా మదిలో. అది సరే... పిల్లలెంతమంది?" అని అడిగాడు.

"పిల్లలు ఇంకా కలగలేదయ్యా" అంటూ సిగ్గుతో నిల్చిన గౌరి వైపుకు చూస్తూ అన్నాడు సురేష్.

"ఔనయ్యా... నిన్ను పాడుచేసేందుకు మాయాగుఱ్ఱం (రేస్ పందాలు) ఉండాలనుకొంటే గంగూలీనే ఎందుకు ఇక" అన్నాడు రాజన్నతో సురేష్ మళ్ళా.

"ఏంటయ్యా... నడివీధిలో నా మర్యాదను తీస్తున్నట్లుగా ఉన్నావు నువ్వు! అది అటుండనీ, ఎందుకు పిల్లలు కలగలేదని అంటున్నావు? ఏమి చేస్తున్నావు ఇన్ని రోజులు? అదెందుకు ఆ ఒక్క బాకీని (పిల్లలు లేనిదాన్ని) మిగుల్చుకొన్నావు? పెళ్ళై ఎన్ని నెలలైంది?" అని రాజప్ప అంటుంటే "ఇలాంటి ప్రశ్నలను దారి మధ్యనే వేసి నన్ను హింసించకు రాజప్పా.... అన్నిట్నీ వివరంగా ముమ్మందు చెప్తానులే..." అని అన్నాడు సురేష్.

రాజప్ప పాడైపోయింది రేసుల మూలాన. ఎప్పుడూ గుఱ్ఱం తోకను పట్టుకొని కల్కత్తా, బొంబాయి, మద్రాసు, ఊటి, హైద్రాబాద్... మొదలైన నగరాలకు విద్యార్థిగా ఉన్నప్పుడే ఎక్కడైతే రేసులు జరుగుతుండేవో అక్కడికి వెళ్ళి వస్తుండేవాడు. గుఱ్ఱాల (జాతకాల) నోట్‌బుక్ ఒకటి ఎల్లప్పుడూ అతని జేబులో ఉంటుండేది. సురేష్‌కు క్లాస్‌మేట్‌గానే కాకుండా, రాజప్ప కొంతకాలం సురేష్‌కు రూమ్‌మేట్‌గానూ హాస్టెల్‌లో ఉన్నాడు. హాస్టెల్‌లో కట్టేందుకు తెచ్చుకొన్న డబ్బంతట్నీ అతను గుఱ్ఱం పందాలకు కట్టి హాస్టెల్ బిల్‌ను చెల్లించనందున అతడ్ని హాస్టెల్ నుంచి బయటకు నెట్టేసే స్థితి వచ్చినప్పుడల్లా, ఎన్నోసార్లు సురేష్ అతని బిల్‌లను చెల్లించి రక్షించాడు. ఒకరోజు గాకపోయినా, ఏదో రోజునైనా జాక్‌పాట్‌ను కొట్టి కోటీశ్వరుడ్ని అవుతానని దృఢంగా నమ్ముతుండే అతడ్ని, ఈ జూదపు మాయనుంచి విముక్తుడిగా చేసేందుకు లెక్చరర్లు, ప్రొఫెసర్లు... ఎవర్నుంచి సాధ్యంకాలేదు. మిగిలిన విషయాలన్నిట్లోనూ మంచోడిగానే ఉన్నందున ఇతనిమీద ఎవరిలోనూ, ఏ ద్వేషమూ రాలేదు. అందుచేత ఇతని పరిస్థితిని చూసేందుకు మనస్సురాక ప్రొఫెసర్లు ఇతని తిండి ఖర్చులకని ఓరియంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో రీసెర్చి అసిస్టెంట్ అనే పనిని అప్పగించారు. తాళపత్రాల నడుమ ఎల్లప్పుడూ కూర్చోవాల్సిన రాజప్ప అదేమి రీసెర్చి చేస్తున్నాడో ఆ దేవుడికే ఎరుక? అక్కడున్నా గుఱ్ఱాల రేసులోని మోహం అతడ్ని వదిలేది లేదని తెల్సిన కొంతమంది అనుకొంటుండేవారు.

సురేష్ తన విషయాలను సంక్షిప్తంగా(క్లుప్తంగా) చెప్పిన తర్వాత, రాజప్ప "చూడయ్యా... మేమంతా నీనుంచి సమాచారమే లేనిదాన్ని చూసి, నీ గురువైన గంగూలి మహాత్ముడ్ని అడిగితే, ఆ క్ర్యాక్... ఆగండి ఆగండి, పేపర్ని చూస్తూ ఉండండి, గుర్తొతది మీకు. బెంగుళూరు – మంగళూరులో ఉండే రైల్వే బ్రిడ్జి బ్లాస్ట్ అవనీయండి... అప్పుడు గుర్తొతది అతనెక్కడున్నాడనేది... అని నీ గురించి అడిగిన అన్ని సందర్భాలలో కూడా బాధ్యతలే లేని మాటల్ని మాట్లాడేవాడు. ఎన్నిరోజులుగా పేపర్ని చూసినా, ఏ బ్రిడ్జ్ బ్లాస్ట్ అవలేదు. నీ జాడ తెల్వలేదు. ఎమర్జెన్సీని ఎత్తేసిన మీదటా నీ జాడే లేనిదాన్ని

చూసి, ఆ మూర్ఖుడైన గంగూలి మాటల్ని నమ్మి, ఏదో దాన్ని చేద్దామని వెళ్ళిన నువ్వు చనిపోయే ఉంటావని అనుకొన్నాము. అందుకే నువ్వు హలో అని అన్నప్పుడు ఒక క్షణం నువ్వేనా, లేక దెయ్యమా అనే అనుమానం కల్గింది నాలో. అయితే బతికే ఉన్నావు, వివాహమూ అయ్యింది, పిల్లల్ని కూడా కలిగించుకోవాలి అనేది నీ నోటినుంచి వినిన మీదట ఎంతో సంతోషంగా ఉందయ్యా" అని అంటూ గౌరి వైపుకు తిరిగి "ఏంటి మేడమ్! నేను చెప్పేది కరెక్టే కదా! యామ్ ఐ రైట్" అని ప్రశ్నించాడు.

ఏదో దాన్ని ఆలోచిస్తూ నిల్చిన గౌరికి ఏది రైటో, ఏది రాంగో అని బదులు చెప్పేది గుర్తుకురాక ముసిముసిగా నవ్వింది. ఆమెకు షాపింగ్ టైమ్ అవుతుందని మెల్లగా అసహనం కలగసాగింది. సురేష్‌లో, రాజప్పలో ఎన్నోరోజుల తర్వాత కల్సినందులకు సంతోషమైంది నిజమే. అయితే వాళ్ళిద్దరూ మాటల్లో వ్యక్తపరచినట్లుగా పరమాప్త మిత్రులైతే కాదులే. వాళ్ళ స్నేహ తీవ్రతలోని సగభాగం వాళ్ళలో వాళ్ళే ఆరోపించుకొన్నట్లుగా ఉంది. రాజప్ప సురేష్‌డి విద్యార్థి జీవితంలోని జ్ఞాపకాల్ని సరైనంతగా బయటకు తెచ్చాడు అంతే. మొత్తం యూనివర్శిటీలో ఇతడ్ని (సురేష్) ఎంతో ఇంటలిజెంట్‌గా జ్ఞాపించుకొంటూ, పాడు వ్యక్తైన గంగూలి ఉపదేశాల వలన సురేష్ ఈ ప్రాంతానికి వచ్చి ఇరుక్కొన్నదాన్ని చూసి గంగూలి సార్‌ను శపించాడు. "నువ్వు బ్రిలియంట్ అయినా నీకు కామన్‌సెన్సు లేదయ్యా. ఎందుకంటే, ఆ పిరికోడైన మూర్ఖ గంగూలి మాటలకు యథాస్థితిని మర్చింది ఒకటి, రెండోది నాకు నీ బుద్ధిని ఉపయోగించు కొని రేసులలో గెల్చేందుకు సహాయం చేయకుండా... ఈ రెండూ నీకు కామన్‌సెన్సు లేదనేదాన్కి సాక్ష్యం" అంటూ సురేష్‌ను ఆడిపోసుకున్నాడు. గౌరి అతని వాదంను సంపూర్ణంగా అనుమోదించిన దాన్ని చూసి మరింత ఉత్సాహంతో ఇప్పుడే ఇంటికొచ్చి, సురేష్ కత అంతట్ని చెపుతానని గౌరికి హామీ ఇచ్చాడు.

"ఇక్కడి దాకా వచ్చిందెందుకు రాజప్ప?" అని అడిగాడు సురేష్.

"టు బి ఫ్రాంక్ విత్ యు, ఒక జాక్‌పాట్‌ను కొట్టి ఇక్కడకు వచ్చానయ్యా సురేష్"

"నీ రేసుల వ్యవహారం ఇంకా మానలేదా. జాక్‌పాట్‌ను కొట్టేవరకూ వదల లేదా!"

"రేసులను వదిలేసి ఎన్నోరోజులైంది సురేష్. అయితే, దాని మహిమ నుంచి కంప్లీట్‌గా రోడ్‌న పడి ఆత్మహత్యను చేసుకొనేవరకూ నెట్టబడ్డాను. ఇది వేరే జాక్‌పాట్ సురేష్. ఒక పాతకాలంలోని గ్రంథాన్ని ఎడిట్ (సంస్కరించి) చేసి ఇవ్వమని ఎవరో అడిగారు. టెన్త్‌కో, ఇంటర్‌కో పాఠ్యపుస్తకంగా చేసేందుకని! ఆ ఎడిట్‌ను చేసేది నాకు సరిగా తెల్వదు. మొత్తానికి నాకు ఒకటిన్నర లక్ష ఇస్తామని అంతట్నీ ఎగ్రిమెంట్‌గా చేసారు. అంతట్నీ పోగొట్టుకొని బికారి అయిన మీదట ఏదో దేవుడు కళ్ళు తెరిచి చూసాడయ్యా నామీద. గాడ్ ఈజ్ గ్రేట్".

"అలాగైతే కొట్టావు ఒక చాన్స్‌ను! దాన్నటుంచు... ఆ పుస్తకాన్ని ఎడిట్ చేసేందుకు ఈ ఊరికే (దేవపురంకే)ఎందుకు రావాల్సి వచ్చిందయ్యా?"

“అయ్యో, ఏమి చాన్సో ఏమిటో? ఆ పుస్తకంలోని మ్యాన్యుస్క్రిప్ట్ చీలికలు, పేలికలుగా అయ్యింది. డబ్బుమీద ఆశతో ఒప్పుకొంది ఉంది కదా! ఇప్పుడు చూస్తుంటే మంచిగా వర్క్‌ను చేసేటట్లుగా కనబడుటలేదు. బైదిబై ... దాన్నంతా నీకు నిధానంగా చెపుతాను. నీదగ్గర ఎంతైనా నేను దాని గురించి డిస్కస్ చేసేందుకు రావాల్సి ఉంటుంది. ఇప్పుడు నీ అడ్రస్ ఇవ్వు” అని అంటున్న రాజప్ప సురేష్‌నుంచి అడ్రస్సు తీసుకొని దార్లో ఎదురైనట్లుగానే హఠాత్తుగా వెళ్ళిపోయాడు ఎక్కడికో.

రాజప్పకు బైబై చెప్పి అతను వెళ్ళిన తర్వాత, గౌరి “ఈ రోజున ఊర్నుంచి బయల్దేరిన గడియ సరిలేనట్లుంది కదా... ప్రియతమా” అని అంది.

“ఎందుకు సరిలేదు. పోయినసారి మూడొందలకు అమ్మిన యాలకుల్ని ఈసారి వేయిరూపాయలకు అమ్మాము. చేతిలో అరవైవేలను పెట్టుకొని, నీ షాపింగ్ ఆలశ్యం అవుతుందని బయల్దేరిన గడియ సరిగా లేదని అంటే ఎలాగున?”అని అన్న సురేష్ మరలా “హోటెల్‌లో కడుపుకు ఒకింతగా ఉప్మాన్నైనా చేర్చుకొని షాపింగ్ చేద్దాం” అని అన్నాడు.

“అరవైవేలు ఎలాగున? శేషప్పడి కమిషన్‌ను తీస్తే ఏభై ఎనిమిదివేల ఎనిమిది వందలు కదా....” అంది గౌరి.

“హోటెల్‌లో కూర్చుని వాటి లెక్కల్ని కట్టి, ఆ డబ్బును లెక్కించుకో. వీధిలో డబ్బు కట్టల్ని తీసి లెక్కవేస్తూ కూర్చుండేది వద్దు” అన్నాడు సురేష్.

ఇద్దరిలోనూ తమ వద్ద ఉన్నది దొంగిలించి తెచ్చిన డబ్బు అనేటట్లుగా, లెక్కించటానికి ఎవరూ లేని ఏకాంతాన్ని వెతుక్కొనేందుకు హోటెల్‌లో ఉండే ఫ్యామిలి రూమ్‌కు వెళ్ళారు.

* * *

హోటెల్‌లోని ఫ్యామిలి రూమ్‌లో కూర్చుని జీడిపప్పులతో చేసిన ఉప్మాకని ఎదురు చూస్తూ, బ్యాంక్ సీళ్ళతో ఉన్న నోట్లకట్టల్ని వంద రూపాయల కట్టలలాగనే భావించుకొని లెక్కించిన గౌరికి, లెక్కసరిగా రానందున మరొకసారి లెక్కించి చూసినప్పుడు చూసింది ‘ఐదువందల రూపాయల నోట్ల కట్టల్నే!’ మూడు కట్టల (బండెల్స్) నుంచి ఒకటిన్నర లక్ష! మిగిలింది చిల్లరవేలు! మొత్తం లక్షా యాభైయ్యారువేల ఎనిమిది వందల రూపాయలు!

గౌరి సురేష్‌కు ఈ మొత్తాన్ని చెప్పిన తక్షణమే ఒక్కసారిగా అతని తల దిమ్మెక్కిపోయింది.

శేషప్పకు తల సమంగా (బాలెన్స్‌గా) ఉందా? లేకపోతే ఇంకా దొంగనోట్లను పెట్టుకొని తొందర తొందరగా ఖర్చు చేసేందుకని అందరికీ ఒకటికి రెండుగా చేసి డబుల్‌గా ఇస్తున్నాడా? లేక అతనూ వందరూపాయల బండిల్స్‌గా అనుకొని, గజిబిజితో

ఇచ్చాడేమో! ఇప్పుడేమి చేయాలి? దొరికిందే లాభం అనుకొని ఆ డబ్బును జేబులో వేసుకొందామా! లేకపోతే శేషప్ప వద్దకే వెళ్ళి ఎందుకు ఇంతగా డబ్బు ఇచ్చావు మహానుభావా... అని అడుగుదామా? సురేష్‌కు ఏమి చేద్దామనేది తెల్వలేదు.

ఉత్తిగనే కూర్చోకుండా ఆ డబ్బును లెక్కించి ఒక సమస్యను సృష్టించిన గౌరిమీద అతనికి కోపం వచ్చినదాన్ని చూసిన గౌరికి కూడా అతని మీద కోపం పుట్టింది. వ్యవహార జ్ఞానం లేకుండా, ఏదో దాన్ని తలచి, ఆయా పనులను చేస్తుండే సురేష్‌డి చాళి నుంచి ప్రతిదినమూ అతను ఇటువంటి నెత్తినొప్పుల్ని సృష్టిస్తుండే మనిషే అని ఆమె భావించసాగింది.

“ధూత్... నిన్ను లెక్కించమని ఎందుకు చెప్పానో మహారాణి...? ఇప్పుడు చూడు ఎంతకష్టం ఎదురైందో” అని సురేష్ అసహనంతో గౌరి వైపుకు తిరిగి చూసి గొణుక్కొన్నాడు.

“ఔనండి...మీకేమైనా బుద్ధిగిద్ది ఉందా. ఉదయాన్నుంచి కళ్ళు మూసుకొని వ్యవహారాన్ని చేసినోళ్ళు మీరే! నేను లెక్కించిందే తప్పు అని అంటున్నారు కదా! మీ ఫ్రెండ్ ఇంతకు ముందే మీకు కామన్‌సెన్స్ లేదని చెప్పింది ఎంతో నిజమే కదా! ఈ రోజేమో డబ్బు ఎక్కువగా దొరికిందని వాపస్సు చేయొచ్చు! ఈ విధంగా వ్యవహారాల్ని చేసి ఎప్పుడూ ఎంత పోగొట్టుకొంటున్నారో ఏమో... ఆ భగవంతునికే గుర్తు”

“నీతో వ్యవహారాన్ని చేసేది వద్దని ఎవరు చెప్పారు? ఉదయాన్నుంచి చెక్ నీ చేతిలోనే ఉంది! డబ్బూ నీ చేతుల్లోనే ఉంది. ఆ వేళలో దాన్ని చూడకనే ఇప్పుడు తాపత్ర్యాన్ని తెచ్చి పెట్టావు కదా మహారాణి. నువ్వు లెక్కించకుండా ఉండుంటే హాయిగా బస్సెక్కి వెళ్ళేవాళ్ళం కదా?”

“ఇప్పుడు ఎవరు వద్దన్నారు... హాయిగా బస్సెక్కి వెళ్ళేదాన్ని! మిమ్మల్ని కట్టుకొని వేగేదంటే ఇదిగో ఇలాగునే...! డబ్బుదొరికినా ఏదో విధమైన గొడవే ఉంటది మీ నుంచి. డబ్బు పోయినా ఏదో రకంగా ఇంకొక రీతిలో సణుగుడు ఉంటది” అంది గౌరి.

“ఎలాగోలా చేద్దాం తల్లి... అతనెవడో డబ్బును ఎలాగున పోగొట్టుకొన్నాడో, అతనే వచ్చి అడగనీ. డబ్బును భద్రంగా లెక్కించనోడికి లేని బాధ్యత మనకెందుకంట?”

“అవును... పదో, నూరో, వేయో అయితే సరిగానే లెక్కించక జేబులో వేసుకొని పోయాడేమో అని అనొచ్చు. ఒక లక్ష అంటే తేల్సే చేసారని అనేది కుదరదు... తల్లి!”

“చూడు మహాశయా... ఎలాగున చెప్పినా, దానికి ఒక పెడ అర్థాన్ని చేస్తారు మీరు? డబ్బును కొల్లగొట్టి పోయేందుకు మనమేమి లక్షల్ని చూసిందేలేదా? ఇప్పుడేమి చేయాలో చెప్పండి?”

“వెళ్ళి శేషప్పకు ఈ విధంగా అయ్యిందని చెపుదాం”

“శేషప్ప ఎక్కువతో లెక్కించి ఇచ్చేది నాకు అనుమానం! అతను ప్రతిరోజు ఇటువంటి లక్షల్ని ఎంతగా లెక్కించి ఇస్తాడో! ఒకడికి ఒక లక్ష ఎక్కువగా ఇస్తే అతని

వ్యవహారంలోని రెండు సంవత్సరాల లాభం ఒకే దెబ్బకు కొట్టుకొని పోతది" అంది గౌరి.

ఇద్దరిలో ఒకరిమీద మరొకరికి కారణమే లేకుండా వచ్చిన కోపం దిగిపోతుండగా, తాము ఏదో ఒక రహస్యమైన సన్నివేశంలో ఇరుక్కుపోయి ఉండొచ్చనే అనుమానం చిన్నగా కలగసాగింది.

అలాగైతే జీవన్‌లాల్ ఒక లక్ష అరవైవేలకు చెక్‌ను ఇచ్చాడా! తిరుపతి ప్రసాదంకు ఒక లక్షా అరవై వేలను ఖర్చుగా చేస్తాడా! అదీ ఈ మార్వాడికి! లేకపోతే శేషప్పే సరిగా చూడకుండానే అంత మొత్తాన్ని లెక్కించి ఇచ్చాడా? గౌరి ఏమో శేషప్పే సరిగా చూడకుండా లెక్కించి ఇచ్చాడని దృఢంగా నమ్మింది. అయితే సురేష్ ఆమె వాదాన్ని సంపూర్ణంగా తోసేసాడు. శేషప్ప ఇటువంటి పెద్ద మొత్తంలో ఉండే లక్షల్ని ప్రతిదినం ఎంతెంతగానో లెక్కబెట్టి బట్వాడా చేస్తాడు. అరవై వేలను ఒక లక్ష అరవైవేలుగా భావించి ఇచ్చేంత మూర్ఖ శిఖామణి కానేకాడు శేషప్ప. ఒక లక్ష అరవై వేలకు సరిగానే రెండు శాతంతో తన కమిషన్‌ను పట్టుకొని శేషప్ప డబ్బును ఇచ్చినందునే, అతను చెక్‌ను చూసి మంచిగానే ఆలోచన చేసి డబ్బును ఇచ్చాడు కదా! ఇది శేషప్పడి కళ్ళ నుంచి తప్పించుకొని వచ్చిన డబ్బు కానేకాదు. జీవన్‌లాల్ ఇచ్చిందే ఆ పెద్ద మొత్తం. దాన్లో అనుమానమేమీ లేదు అని గౌరితో కచ్చితంగా చెప్పాడు సురేష్. సప్లైయర్ తెచ్చిన ఉప్మా చల్లబడిపోసాగింది. మొగుడు – పెళ్ళాం ఇద్దరూ ఎంతగా ఏమి చేసినా అర్థమే కానటువంటి పజిల్ ఒకదాన్ని ఇప్పుడు ఛేధించాల్సి వచ్చింది. ఉప్మా వైపుకు చూపులు పారేది ఎలాగున!

ఇంతెందుకు ఇచ్చాడు ఇలాగున? తలను తింటున్న ఈ జటిల రహస్యంలోని దశనుంచి సురేష్‌కూ, గౌరికి యాలకులకు మంచి రేటు వచ్చిందనే రోమాంచనం ఎగిరిపోయింది. ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకొంటూ, ఒక మాటను పలకకనే చల్లబడిన (అరిపోయిన) ఉప్మాను తినసాగారు. ఇద్దరిలోని కుశాగ్రబుద్ధి ఒకే విధంగా ఆలోచించసాగింది. తమకు తెల్వనట్లుగా ఏదో నడిచింది అనే భావం వాళ్ళిద్దరిలో ఉదయించింది.

అదేంటి?

తెలిసేదైనా ఎలాగున?

*(సశేషం)*

# సురేష్‌డి విశ్లేషణ (పద్దెనిమిదవ భాగం)



సురేష్ గౌరి హోటెల్ రూమ్ నుంచి బయటపడ్డాక, వారు లోని కెళ్ళినప్పుడు ఉన్నట్లుగా లేదు దేవపురం. వారికి మొత్తం బయట ప్రపంచమంతా ఒక పెద్ద ముసుగేసుకొన్న ప్రపంచంలాగ కనబడింది. రూమ్ నుంచి బయటకు అడుగుల్ని వేస్తుంటే అటు ఇటు చూసుకొంటూ, హోటెల్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారని గమనించుకొంటూ, హోటెల్ బిల్‌ను చెల్లించి, శేషప్ప అంగడి వైపుకు వెళ్ళసాగారు. దార్లో వాళ్ళకు శేషప్ప ఎంత నమ్మకస్థుడైన వ్యక్తి అనే అనుమానం ప్రారంభమైంది. దొంగనోట్ల ఖదీములను పట్టుకొనేందుకు సి.ఐ.డీలతో భాగస్వామ్యుడ్నైనానని అతనే చెప్పినందున, అతను తన ఉద్దేశాలకు మమ్మల్ని ఉపయోగించుకొని 'జుగారిక్రాస్'లో ఉండేటి స్మగ్లింగ్ వ్యవహారాలలోని అంతరంగంకు ఈడ్చుకొంటే, అప్పుడేమి చేయాలనే దిగులు పుట్టసాగింది. అలాగైతే ఇంకేమి చేసేది ఉంది?

గవర్నమెంట్ అధికార్లు, పోలీసులు... ఎవరి దగ్గరకు వెళ్తారో, వాళ్ళను రిసీవ్ చేసుకొనే జనం అపాయంలోకి ఇరుక్కున్నట్లే...! సెంట్రల్ సి.ఐ.డి.లే ఇక్కడ (ఈ దేవపురంలోని వారు) ప్రతి ఒక్కడు అన్నిట్లోనూ పాలుదారులై నారని తమ విచారణనే వేరొకరికి అప్పచెప్పారని తెల్సినమీదట, పోలీసుల వద్దకు వెళ్తే, ఇక పాడైపోయినట్లే తమ

జీవితాలు అని అనుకోసాగాడు సురేష్. దీనికి జతగా వీళ్ళ చేతిలోఉన్న డబ్బు ఒక లక్షా ఏభై ఎనిమిది వేలు వీళ్ళ సమస్యను ఇంకా కఠినతరం చేసింది. శేషప్ప అంగడి వద్దకు వెళ్తూ సురేష్, గౌరి ఇదంతట్ని యోచించారు.

అయితే ఆత్యాశ్చర్యమైన సంగతి ఏమిటంటే వీటన్నిట్నీ మించి వాళ్ళిద్దరిలో తాము ఇరుక్కొన్న విచిత్ర పరిస్థితి మీద కుతూహలం పెరుగుతూ పోవసాగింది. తమలోని అన్ని అనుమానాలు, డౌట్సులను ఒక ప్రక్కనపెట్టి, వాళ్ళు శేషప్పను కల్సి, ఆయనతో సమాలోచనను చేసేందుకని వెళ్ళారు అక్కడికి.

* * *

గౌరిని దారిప్రక్కన నిల్పి, శేషప్పడి అంగడి వైపుకు వెళ్ళిన సురేష్, పోయినదాని వేగం కన్నా, ఎంతో వేగంతో గలిబిలిగా భయంతో వాపస్సె వచ్చి, "శేషప్పను ఎవరో ఖూని చేసారని అనుకొంటున్నారు మహారాణి!" అంటూ చెప్పాడు గౌరికి.

గౌరి బెదిరిపోయి "ఏమిటండి... మీరు చెప్పేది... ఇప్పుడే కదా మాట్లాడించుకొని వచ్చాము!ఇప్పుడు చూస్తుంటే ఇలాగంటున్నారు మీరు?" అంది.

సురేష్ ఆ మన్మథ బీడాస్టాల్ వద్దకు వెళ్ళినప్పుడు ఆ బీడా అంగడిలోని ద్వారం సగంగా మూసియుంది. అంగడి ఎదురు ఒక పోలీసోడు... మరి కొంతమంది నిల్చొని, భయంగా, చిన్నగా, మెల్లగా సంభాషించుకొంటూ ఉన్నారు. వాళ్ళ మాటల నుంచి సురేష్‌కు తెల్సిందేమిటంటే, కొద్దిసేపటి క్రితమే ఎవడో శేషప్పను కత్తితో పొడ్చి చంపేసిన మీదట పారిపోయాడని, చుట్టుప్రక్కల ఉండే వాళ్ళంతా పోగై రిక్షాలో శేషప్పను ఆస్పత్రికి తీసుకెళ్ళారని తెలిసింది. శేషప్ప గాయపడ్డాడో! చనిపోయాడో సరిగా తెల్వని ఆ పోలీస్ జమైనోళ్ళకు శేషప్ప 'మర్డర్' అయ్యాడనే ఒత్తి చెపుతున్నాడు.

సురేష్ ఆ జరిగిన దాన్నంతా గౌరికి వివరించి చెప్పిన తర్వాత, ఆ ఇద్దరూ కింకర్తవ్య మూఢులులాగ దారి అంచున ఉత్తిగనే నిలబడిపోయారు. 'జుగారిక్రాస్'కు చెందిన స్మగ్లింగ్ వ్యవహారాల మీద ఏదేదో కతల్ని వినిన వాళ్ళిద్దరికీ ఇప్పుడు కుతూహలంతో పాటు కొంచెం దిగులూ అయ్యింది. వాళ్ళ జీవనయానంలో అనేక కష్టాల్ని ఎదుర్కొన్నా, ప్రస్తుతమున్న పరిస్థితికి పోల్చితే, ఆ పాతవన్నీ కేవలం తేలికపాటివే అనేది ఇప్పుడు వాళ్ళకు అన్పించింది. తమకు ఎదురౌతున్న విచిత్ర పరిస్థితిలోని సవాళ్ళను ఎదుర్కోకుండా ఉండే స్థితి లేదు కదా...!

ఎవరికి చెపుదాం? ఎవర్ని అడుగుదాం? ఇక్కడ ఎవర్నీ నమ్మేటట్లుగా లేదు! అలాగైతే ముందేంటి? తమ చుట్టూ ఉన్న సమాజ నాగరికతలో, నరభక్షకులైన క్రూర మృగాల నుంచి నిండిన అడవికన్నా ఘోరంగా అపాయకరంగా వాళ్ళిద్దరికీ అన్పించింది.

"ఇక్కడ ఎవర్నీ నమ్మేటట్లుగా లేదు ప్రియతమా. నువ్వేమో నన్ను, నేనేమో నిన్ను మాత్రమే నమ్మొచ్చు అంతే" అంది గౌరి. దేనికీ, ఏ రీతి నుంచీ బయటోళ్ళతో సంబంధాల్ని

పెట్టుకోని వాళ్ళిద్దరు యాలకుల్ని అమ్మి షాపింగ్‌ను చేసేందుకని మూటలను మోసుకొంటూ ఇంటినుంచి బయటపడిన వాళ్ళు, ఇప్పటికిప్పుడు దుఃస్వప్నం అనే ఒకదాన్లో ఇరుక్కొన్నదానికి గౌరీలో కుతూహలంతోపాటు భయాన్ని పుట్టించసాగింది.

చేతిలో సుమారుగా ఒకటిన్నర లక్షను పెట్టుకొని విచిత్రమైన మానసిక ఆటుపోట్లలో నిలిచిన వారిద్దరి స్థితి... మొత్తంగా మనుషుల నుదుటి రాతలలోని అసంగతమైన స్థితికి సంకేతం అన్నట్లుగా ఉంది. ఆస్పత్రిలో చేరిన శేషప్ప నుంచి అడిగేది లేదు తమకు ఎక్కువగా వచ్చిన డబ్బు గురించి. అతడ్ని వదిలేస్తే జీవన్‌లాల్‌నే అడగాలి. అక్కడ అడిగేందుకని (తెల్సుకునేందుకని) వెళ్ళిన తక్షణమే అతనికి తమ గుట్టు గుర్తైయ్యేది తెల్సివస్తది. అక్కడ్నుంచి ముందేమి అవుతదో చెప్పేందుకు వీలులేదు. ఆ జీవన్‌లాల్‌తో వ్యవహారమంటే అపాయాన్ని మేమే వంటిమీదకు లాక్కొన్నట్లుగా ఉంటదికదా! సురేష్ పరిపరి విధాలుగా ఆలోచిస్తూ ఉన్నదాన్ని చూసిన గౌరి "ఇప్పటికే ఏదో దారి తప్పింది అనేది వాళ్ళకు గుర్తుగాకుండా ఉంటదా" అని అంది. శేషప్పడి ఖూని ప్రయత్నం నడిచినదాన్ని ఆలోచించిన ఆమెకు ఆ విధంగా అన్పించింది. అయితే, జీవన్‌లాల్ ఏజెంట్ వద్దే (శేషప్ప వద్దే) క్యాష్‌గా మార్చుకోండి అనే చెప్పారు కదా! అందుచేత అతనెందుకు శేషప్పను ఖూని చేయించేందుకు ప్రయత్నాన్ని చేస్తాడు? శేషప్పకు కల్గిన అపాయం (హత్య) తమకూ కలగబోయే అపాయంలోని ముందు మాటగా భావించుకొనేందుకు ఎంతగా ఆలోచించినా, సురేష్‌కు ఆ కలగబోయే అపాయం ఏమిటనేది సాధ్యం కాలేదు.

సురేష్, గౌరి వీధిలో ఆలోచిస్తూ నిల్చియున్నప్పుడు, చిన్నగా పొగమంచే పడుతుందేమో అన్నట్లుగా వాన తుంపురు తుంపుర్లలాగ కురవసాగింది. "ధూత్, దీని తల్లి శిఖ తరగా... ఇదొకటి మధ్యలో"అని గొణుగుతూ సురేష్ గౌరితో ప్రక్కనున్న తలుపుల్ని మూసిన అంగడి ఒకదాని ముందు భాగంకు పరిగెత్తాడు. ఇద్దరూ అక్కడ వాన ఆగేదాన్ని ఎదురుచూస్తూ నిల్చి తమకు ఇక మిగిలిన ఈ రోజులోని అత్యల్ప కాలావకాశంలో ఇకముందేమి చేయాలని ఆలోచించారు. అప్పుడు హఠాత్తుగా గౌరికి మొగుడి గమనంలోకి ఇప్పటివరకూ రానటువంటి ఒక సంగతి జ్ఞాపకానికి వచ్చింది.

"ఔను ప్రియకరా... మనం తెచ్చిన యాలకుల మూటలలో ఒకటి రెండున్నర కే.జీలు ఎక్కువగా ఉందేంటి" అని అడిగింది.

"ఔను సుమీ!"సురేష్‌కు స్పష్టంగా ఆ జ్ఞాపకం మదిలోకి వచ్చింది ఇప్పుడు. తూకాన్ని సరిగా చూడకనే మాలును ఇచ్చానేమోనని గౌరి రేగిపోయినందున అది జ్ఞాపకంలోకి రావటం కష్టం కాలేదు ఇప్పుడు. సురేష్ ఆలోచిస్తూ గౌరి వైపుకు చూచాడు.

"తూకం ఎక్కువ తక్కువగా ఉంది మీ తప్పునుంచి జరిగింది కాదని ఇప్పుడు నాకు అన్పిస్తుంది ప్రియకరా! ఆ మూట లోపల వేరే ఏదో ఉంది. దాన్లో సంశయమే లేదు. మనం వేరే ఎవరిదో మాలును ఆమూటలో పెట్టుకొని ప్రొద్దుటి నుంచి ఎత్తుకొని తిరిగినట్లుగా కనబడుతుంది" అని గౌరి ఎంతో గుట్టును తెల్సుకొన్నదానిలాగ సంతోషంతో చెప్పింది.

గౌరి దీన్ని (కొత్తసంగతిని) చెప్తుంటే సురేష్‌కు ప్రొద్దుటినుంచి జరిగింది ఒక్కొక్కటిగా జ్ఞాపకానికి రాసాగింది. తిరుపతి మ్రొక్కును పార్టీ చేసుకున్నాడని కున్ని వేలంకు వచ్చి పాటను పాడింది, ఆ తర్వాత డబ్బును అడిగినప్పుడు రేటును సరిచేసుకోవచ్చని చెప్పింది, అన్నిటికన్నా కైలాస్ బార్‌లోనికి వెళ్ళినప్పుడు ఆ అగంతుకుడితో కున్ని "ఔనౌను...పసుపువర్ణంతో ఉన్న అమోనియం పాస్పేట్ గోనెమూటే" అని దృఢంగా చెప్పింది... ! ఇవన్నీ అర్థవంతంగా సరసరా జ్ఞాపకంకు వచ్చినవి.

"కరెక్ట్! మనం బస్సునుంచి దిగుతుంటే, ఆ గందరగోళంలో వేరే ఎవర్దో మూటను మోసుకొని వచ్చి ఉండొచ్చు... లేకపోతే ఎవరో మూటను మార్చేసియుండొచ్చు. ఆ త్రోపులాటలో మనకు తెల్వలేదు"అన్నాడు సురేష్.

"మూటను ఎవరు తారుమారు చేస్తారు? మీకళ్ళముందే పెట్టుకొని కూర్చున్నారు కదా! పాతదైన పసుపు వర్ణంతోఉన్న మరోమూట అక్కడ వేరేగా ఎవరివద్ద ఉంది? బస్సులోని గందరగోళంలో ఎవరో మన మూట లోపల ఎంతటిదాన్నో దాచి పెట్టారన్నట్లుగా ఉంది. మీ కళ్ళెదురుగా ఆ మూట ఉన్నా, అలాగున ఏదో దాన్ని మన మూటలో పెట్టేది, అదేమంతగా కష్టంకాదులే. మీ జేబు లోపల దాన్ని పెట్టినా మీకేమి గుర్తు అయ్యేది లేదు కదా...! ప్రొద్దుటినుంచి ఇవన్నీ మీ ముక్కు చెంతనే నడిచినవి! ఒక చూరైనా (శాతమైనా) అనుమానం రాకుండా ఉందా మీకు! అతను చెక్ ఇచ్చిన మీదటా, క్యాష్‌గా చేసుకొని, లెక్కించి చూసి ఇప్పుడు కంగారై కూర్చున్నాము కదా...!" అంటూ గౌరి జరిగిన అచాతుర్యాన్ని విషాదంతో వెల్లడించింది. ఆమె మాటలలో సురేష్‌డి వ్యవహారంలోని బేజవాబ్దారితనం మీద విసుగూ ఉంది.

పొగలాగ ఆవరించుకొన్న వానలోని పల్చటి తెర నిధానంగా తొలగిపోయి దూరంలో ఉన్న అడవి గిరి శిఖరాలు స్పష్టంగా కనపడసాగినవి. అయినా బయట తిరిగేటంతగా గట్టిపడలేదు నేల. గౌరి ఉదయం నుంచి నడిచిన ఘటనలలోని కొన్ని అంశాలను ఎత్తి చూపించిన మీదట సురేష్ గౌరితో మేధోమథనాన్ని చేస్తూ ఆ లెక్కలలో మునిగాడు.

"అలాగైతే ఎవరో మనల్ని తమ ఉద్దేశాలకు వాడుకొన్నారు! ఏదో దొంగరవాణాకు మన యాలకుల మూటల్ని వాడుకొని, నిరాయాసంగా ఆ మూటల్ని రవాణా చేసారు!

అంతేనేమో! ఎవరు ఏదైనా చేసుకొని చావనీ... అనుకొంటూ మనమెందుకు బస్సును ఎక్కి ఇంటికి పోగూడదు?” అంది గౌరి.

“అలాగున కాదు గౌరి. కొంచెం స్పష్టతతో సూక్ష్మంగా ఆలోచించు. ఇప్పుడు మన యాలకుల మూటల్ని కొన్నోడు వేలంలో పాడిన రేటును కాకపోతే ఆ రేటు కన్నా ఐదో పదో ఎక్కువలో ఇచ్చియుంటే తృప్తి చెంది బస్సు పట్టుకొని మరలా మన గ్రామానికి వెళ్ళేది ఉంటది కదా...! అతను పాడిన రేటుకన్నా రెండు రెట్లు ఎక్కువ ఇచ్చాడు! అంతగా డబ్బు వచ్చినందుకే కదా ఇప్పుడు ఈ తలనొప్పి? ఒక లక్షను ఎక్కువగా ఇచ్చింది ఎందుకో తెల్సా? యాలకుల మూటలో రెండున్నర కే.జీ.లు ఎక్కువగా తూకం ఉందని అందుకే...!”

“అతను దేనికోసమో అయినా కొనుక్కోనీయండి మనకేంటి? ఇప్పుడు మనమేమి అతనికి మోసాన్ని చేసి డబ్బును పొందినట్లుగా అయ్యేది లేదు కదా...!”

“ఇప్పుడుండే ప్రశ్న ఏమిటంటే... మన మూటను కేవలం ఉపయోగించుకొని ఉన్నట్లైతే, అతను యాలకుల రేటును మాత్రమే ఇచ్చియుండేవాడు. దొంగ రవాణాను చేసిఉంటే కూలి ఇచ్చేవాడు కాదు. మనమూ ఇదే దందావాళ్ళమని తెల్సే మనకు ఆ రవాణా కూలీని చేర్చి ఒకటిన్నర లక్షను ఇచ్చి ఉండొచ్చు!”

“ఔను! ఇప్పుడు మనపాటికి మనం ఆ డబ్బును జేబులో వేసుకొని బస్సెక్కితే ఏంటి కష్టం?”

“ఏమి కష్టం అనేది నాకు స్పష్టంగా తెల్వటం లేదు? అయితే, ఏదో అపాయం ఉంటదనేది మాత్రం అన్పిస్తుంది. ఎందుకని అడుగు? ఇప్పుడు అకస్మాత్తుగా వాళ్ళకు మనం వాళ్ళ దందాకు చేరినోళ్ళం కాదని గుర్తైతే, మన అరవై వేల రూపాయల యాలకుల మీద ఒక లక్షను ఎక్కువగా ఇచ్చి ఏదో స్మగ్లింగ్ గూడుపుఠాణి ఇక్కడ నడుస్తుందనే స్పష్ట జాడను వాళ్ళు మనకు తెలిపారు కదా! మనం ఇదంతట్నీ వెల్లడిస్తే మన నుంచి వాళ్ళకు గ్యారెంటిగా అపాయం కలుగుతదని ఊహిస్తారు కదా? అలాగైతే అటువంటి సందర్భంలో వాళ్ళేమి చేయొచ్చో ఊహించు?”

“మీరు చెప్పేది కరెక్ట్! ఏమి చేస్తారంటే కంబళ్ళ సిద్దప్పనూ, ద్యావమ్మ మొగుడ్ని అదృశ్యంగా చేసినట్లే మనల్ని చేయగలరు! ఎంతగానో పీకలలోతు కష్టాలకు జారాము. ఏమి చేయాలో చెప్పండి” అంది గౌరి.

“నాకు ఇప్పుడేమి చేయాలనేది నిజంగానే తోచట్లేదు. మనం స్మగ్లింగ్ వ్యవహారంలోని గ్యాంగ్ సభ్యుల లాగనే నటన చేయాల్సిఉంటది. అయితే ఎలాగున నటించగలము? వాళ్ళ దందా మనకేమి గుర్తు? ఎన్ని రోజులు చేసేందుకు వీలౌతది? ఇలాగున చేసేందుకు వెళ్ళి చివరికి నిజంగానే వాళ్ళ జతగా చేరుకోవాల్సిన పరిస్థితి

వస్తే! వాళ్ళతో చేరకుండా, వాళ్ళు ఊహించేదానికి విరుద్ధంగా మనం పనిని చేయాలి. పై నుంచి క్రింద వరకూ ఎవర్ని నమ్మేందుకు అవ్వకుండా ఉండే పరిస్థితిలో ఎవరి జతగా వాళ్ళకు బలి పశువులుగా మారుతామో కదా...!"

"ఛు, ఈ డబ్బుకు నిప్పు పెట్టనీ. అంతట్ని వదిలి, మా మూట లోపలికి ఎవడో శనిగాడు ఎంతటి దాన్నో దాచి చావాలా?" గౌరి అసహ్యంగా అంది.

"ఒకసారి ఆ కోణం నుంచి 'అంతట్ని వదిలి' అనే దాన్ని ఆలోచిస్తూ వెళ్తే గౌరి, మొత్తం మన జీవితం ఇదే ప్రకారంగా రూపుదాల్చుతుంది అనేది గుర్తొతది. అంతట్ని వదిలేసి నేనెందుకు ఇక్కడికి వచ్చాను? అందర్నీ కాదనుకొని (ఐ.ఎ.ఎస్‌లు, ఐ.పి.ఎస్‌లను) నువ్వెందుకు నన్ను కట్టుకొన్నావు? వాటిని అటుండనీ... ఇప్పుడు గొంతుకు బిగుసుకొన్న దాన్ని వదిలేసి, తత్వచింతన చేస్తూ నిలిచేది వద్దు...!"

"మనం కొద్దిగా హుషారై ఉండాలి కదండి. చూడండి... అప్పుడు మన పాటికి మనంగా ఉండే వాళ్ళం... ఇప్పుడు ఎలాగున కష్టాలకు నెట్టబడ్డామో కదా! అన్నిటికన్నా ఇప్పుడు ముందేమి చేయాలి అనేది తోచనట్లుగా ఉంది కదా...!"

"ఎంతగా హుషారులో ఉన్నా మనకు ఈ అపాయం తప్పేది లేదన్నట్లుగా అన్పిస్తుంది నాకు. మన మూటలో తూకం ఎప్పుడు రెండున్నర కే.జీలు ఎక్కువైందో, అప్పుడే మనం ఈ **సాలెగూడు**లో చిక్కుకుపోయాము కదా! మనం ఏమి తెలియనట్లే, సాధారణంగానే ప్రవర్తిస్తూ, అక్కడికి వెళ్ళి చెక్ తీసుకొని వచ్చింది ఒక విధంలో మంచిదే అయినట్లుగా కనబడుతుంది. ఇప్పుడు ఏదో గాడి తప్పింది అనేది వాళ్ళలో అనుమానం వచ్చేవరకూ మనకేమీ అపాయం అయ్యేది లేదు"

"అలాగైతే ప్రస్తుతానికి మనకేమి కష్టం లేదని అంటారా?"

"లేదనే అన్పిస్తుంది"

"అలాగైతే శేషప్పను ఎవరు పొడ్చి ఉంటారు?"

"అదే నాకు అర్థంగావట్లేదు. చెక్ ఇస్తూ జీవన్‌లాలే ఏజెంట్ (శేషప్ప) వద్ద క్యాష్‌గా మార్చుకోండి అని చెప్పాడు కదా! అతనెందుకు శేషప్పను ఖూని చేయించేందుకు సిద్ధమౌతాడు? శేషప్పే ఏ ఏ దంధాలలో నిమగ్నమై ఉన్నాడో ఎవరికి తెల్సు? డబ్బును పుచ్చుకొని అతని అంగడి నుంచి బయటకు వచ్చాం కదా...! అప్పుడు మరలా పిల్చి ఎవడ్నో నాకు ఆ మాయాదర్పణం నుంచి చూపించి, అతని నుంచి జాగ్రత్తతో దూరంగా ఉండండని చెప్పాడు కదా...! ఆ రాజప్పను చూసిన గలిబిలిలో ఈ విషయాన్ని నీకు చెప్పేది మర్చిపోయాను గౌరి"

"వాన ఆగినట్లైంది. వెళ్దాం నడవండి"

"ఎక్కడికి పోయేది చెప్పు"

"మరింకెక్కడికి? ఊరికే....!"

"షాపింగ్ వద్దా?"

"ఛు...ఛూ... ఎవరు చంపుతారో... ఖూని చేస్తారో... అని భయపడ్తూ షాపింగ్ చేసేది ఎలాగండి?"

"నీకు అంతగా భయం అవుతుందా?"

"నిజాన్ని చెప్పనా?"

"ఇప్పుడు మాత్రమే నేను నిన్ను మాత్రం నమ్మొచ్చు అని చెప్పగలను? ఇప్పుడు నిజాన్ని చెపుతానని అన్నావు కదా...!"

"చూడండి... ఎంతగా అపాయంలోకి నెట్టబడినా నాకేమి భయంలేదు. అయితే చివరి పక్షంగా ఈ రోజు మన ఇరుక్కుపోయిన రహస్యం ఏమిటనేది మాత్రం తెల్వాల్సిందే? ఉత్తిగనే కష్టాలలోకి నెట్టబడి చచ్చేందుకు నాకైతే ఇష్టం లేదు?"

ఆమె ధైర్యాన్ని, నిర్లక్ష్యాన్ని చూసిన సురేష్‌కు ఒకింతగా గర్వాన్ని కలిగించినా, ఆమెకున్న చపలాన్ని చూసిన మీదట ఒక విధంగా భయమూ కలిగింది. 'జుగారి క్రాస్'లోని స్మగ్లింగ్ దందాలోని చపలం అందరిలోనూ ఒకటీ, రెండు శాతంలోని పరిమాణంలో ఆయా వ్యక్తుల అంతరాళాలలో దాగుకొని ఉండొచ్చేమో అని అనుకొన్నాడు సురేష్. ఎందుకంటే అతని హృదయంలోనూ ఎక్కడో ఒక చోటున అలాగే అన్పించింది.

"అలాగైతే షాపింగ్‌కు ఎందుకు భయపడుతున్నావు? నడువు... అదేదో కొనాలని అన్నావుకదా... వాట్ని కొను. ఆశ పెట్టుకొని చస్తే మరొక జన్మను ఎత్తాల్సి ఉంటది. ఎంతైనా పుణ్యానికి దొరికిన డబ్బు ఉంది కదా...!" అన్నాడు సురేష్.

సురేష్ మాటల నుంచి గౌరికి ఆ సందర్భంలోనూ జోరుగా నవ్వు వచ్చింది. "షాపింగ్ అని తిరిగితే బస్సుకు టైమ్ అవుతదండి! ఇప్పటికే ఎంతో ప్రొద్దైంది. వాన ఆగినా, ఆకాశాన్ని చూస్తుంటే ఇప్పుడో అప్పుడో జోరు వానే పడేటట్లుగా కనబడుతుంది" అంది ఆమె.

"జుగారిక్రాస్ ఎంతదూరం ఉంది మహా! ఒకటిగాకపోయినా ఇంకొక బస్సైనా దొరికేది ఉంటది. అది ఉండనీ, మన మూటలోపల దేన్ని పెట్టి ఉంటారు వాళ్ళు...?"

"ఔనండి... తెచ్చి ఇచ్చినందుకే ఒక లక్షకూలి అంటే, ఆ మూట లోపల ఉన్న దానికి ఇంకెంతగా రేటు ఉండొచ్చు? ఒక కోటి అవ్వచ్చా?" అనే లెక్కల్ని వేసింది గౌరి.

"రెండున్నర కే.జీ.లకు ఒక కోటి రూపాయల రేటు దేనికుందో నాకైతే గుర్తులేదు. బంగారానికి ఉండొచ్చేమో?"

"బంగారం కేజీకి ఎంతండి?"

"ఎవరికి గుర్తు? బంగారాన్ని కేజి లెక్కలో అడిగితేనే కదా దాని రేటు ఎంత

అనేది తెలుస్తది! నీకున్న రెండు గాజులకు పదహారువేలని అన్నావు కదా మునుపెన్నడో. ఆ గాజులు ఎంత తూకంలో ఉన్నవి మహారాణి?"

"ఏమో...! పదో ఇరవయ్యో గ్రాములుగా ఉండొచ్చు!"

"అయ్యో... అంతేనా!"

"మరింకేంటి...! కిలోలలోనే బంగారపు నగల్ని చేయించి నాకు దిగేసారా?"

"నడువు... అలాగైతే! ఒకటిన్నర లక్షకు ఎంత బంగారం వస్తదో, అంత మొత్తాన్నే కొనుక్కొని మెడలో వేళ్ళాడేసుకో"

"ఛు... ఛూ... మీ తమాషా మాటలు చాలు. నేను ఆధునిక మహిళను. ఎవరికి కావాలండీ ఈ వెండి బంగారాలు అంతా. ప్రస్తుతానికి స్టైన్‌లెస్ స్టీల్‌తో ఉండే కొబ్బర్ని తురిమే తురుముపీటను కొందాం నడవండి"

*(సశేషం)*

# వగరుకాయ (పందొమ్మిదవ భాగం)



సురేష్ గౌరితో బస్ట్యాండ్‌కు ముట్టే వేళకు చీకట్లు ముసిరినవి.

దేవపురంలోని వీధులలో వాళ్ళిద్దరూ అంతగా జాగ్రత్తలతో ఏ రోజునా తిరిగింది లేదు. సురేష్‌కు శేషప్ప ఎవడ్నో చూపించి ఎచ్చరికలను చెప్పినందున సురేష్ గౌరి ఇద్దరూ చేతిలో చేతిని వేసుగోకుండా, అటు ఇటు వెనకాముందు ఒక కంటిని నిల్పే దుకాణం దుకాణాన్ని తిరిగారు. వాళ్ళకు తాము ఇరుక్కుపోయిన విచిత్ర సన్నివేశంలోని జ్ఞానం ఇప్పుడు కొంచెం ఉన్నా, ఎవర్నుంచి ఏకారణంకని ఎటువంటి అపాయం రావొచ్చేమోనని అందాజుగా చేసుకొనేందుకు సాధ్యమే లేదు. అందుచేత ఏ ఏ నిశ్చితమైన పూర్వోద్దేశాలు లేకుండానే ఉత్తిగనే అనుమానంతో అటుఇటు చూస్తూ షాపింగ్ చేస్తున్నారు అంతే.

ఈ మనఃస్థితి అంతా వాళ్ళకు కేవలం కొబ్బర్ని తురుముకొనే పీఠను కొనేందుకనే విసుగేసిపోయింది. సురేష్‌కు శేషప్ప చూపించిన ఆ మనుషులిద్దరూ ఆ అద్దంనుంచి చూసినందున డిఫరెంట్ డిఫెరెంటుగా, వెరైటీగా కనబడిన ఆ రూపాలలోని ప్రతిరూపాల్ని ఇక్కడ ఈ బయటనున్న వీధులలో కల్పించు కొనేందుకు ప్రయత్నించినప్పుడల్లా ప్రతి యొక్కడూ ఆ అద్దంలో కనబడినోళ్ళ లాగనే కనబడ్డారు. కొన్నిసార్లు తమ వెనుకే వస్తున్నోళ్ళు తమనే వెంబడిస్తున్నారో కాదో అన్నట్లుగా పరీక్షించాడు. ఎలాగున చూసినా

ప్రపంచమంతా తనపాటికి తాను అన్నట్లుగా తన విధుల కార్యాలలో నిమగ్నమై ఉందని అన్పించింది సురేష్‌కు.

అయితే అనుమానం అనే పిశాచి ఎటువంటిదంటే ఇతరులలోని నిరాసక్తి, అనాసక్తి... ఇవన్నీ ఎన్నో అనుమానాల్ని పుట్టిస్తవి. ఒక చుట్టు (రౌండ్) దేవపురంలోని మైన్ బజార్ అంతా తిరిగేలోపే వాళ్ళిద్దరికీ అటు ఇటు చూస్తున్నోడు వాడే అవ్వొచ్చు? వీడే అయ్యుండొచ్చు? అనే సంశయాలను పొందుతూ తిరిగే విధం మీద రోత పుట్టి తమ అతి జాగ్రత్తే జీవభయానికి మూలం అనేది కలిగి సిగ్గుపడ్డారు. ఆ తురిమే పీఠకు తమ షాపింగ్ వ్యవహారాన్ని ముగించి, ఇక ఇల్లు చేరితే చాలు అని బస్ట్యాండ్ వైపుకు బయల్దేరారు.

జగత్తంతా చీకట్లోని ముసుగులో కనుమరుగై, గౌరికి అటు ఇటు చూసి, వాళ్ళ వీళ్ళ మీద సంశయాన్ని చెందుతూ తిరిగే అవకాశం తప్పిపోయినందున ఒక విధమైన అసహనమే అయ్యిందని చెప్పొచ్చు! ఆమెలో అపాయంలోని భయానికన్నా ఎక్కువగా అపాయంనుంచి బయటపడే రోమాంచనమే ఎక్కువగా ఉందేమో! "ఔనండి, శేషప్ప చూపించిన మనుషులకూ, మీకు చెక్ ఇచ్చిన జీవన్‌లాల్‌కు సంబంధం లేదంటారా?" అంటూ ఉత్తిగనే నడుస్తున్న సురేష్‌ను అనావశ్యకంగా మాటలలోకి దింపింది.

"నేను ఎక్కడ అలాగున చెప్పాను?" అన్నాడు ఆశ్చర్యంతో సురేష్

"అలాగైతే సంబంధం ఉందనే అంటారా?"

సురేష్ ఆలోచించసాగాడు! అతనికి తెల్సిన కొద్ది సంగతులనుంచి గౌరి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేది ఎంతో కష్టంగా ఉంది. అయినా యోచించసాగాడు. శేషప్పకు తాము ఇరుక్కొన్న విచిత్ర ప్రకరణంలోని విషయాలేమి తెలిసేది లేదు. అందుచేత శేషప్ప అద్దం ద్వారా ఆ ఇద్దరు వ్యక్తుల్ని చూపించి, ఎచ్చరికల్ని చేసిన దానికీ జీవన్‌లాల్ నుంచి పొందిన చెక్‌కూ ఏ సంబంధమూ ఉండేది సాధ్యమేలేదు. అలాగైతే అద్దంలో కనబడినోడు దేవపురంలో చోరవృత్తిని చేసుకొంటున్న ఎవడో మామూలు దొంగో, రౌడీనో అయ్యుండొచ్చేమో! రెండు వందల రూపాయలకు ఖూనీ చేసాడని చెప్పిన మీదట అతని వృత్తి చంపటం, పొడవటంను చేసేది మాత్రం అయ్యుండొచ్చు. అలాగైతే వాడే శేషప్పను ఖూని చేసేందుకు వెళ్ళేది లేదా? మరిక ఎవరో, ఏదో కారణానికి శేషప్పను చంపేందుకు పోయి ఉండొచ్చా? అలాగైతే మేమెందుకు భయంతో, బాధతో తిరగాలి?

గౌరి ప్రశ్నను అడిగిన మీదట కొంచెంసేపు ఆలోచించి, "సంబంధం లేనట్లుగా కనబడుతుంది గౌరి" అని అన్నాడు సురేష్. అయితే గౌరి ఇంకా ప్రశ్నించేదిలాగ అతడ్ని చూసినందున "చూడు మహారాణి... మనమింకా జీవన్‌లాల్ ఇచ్చిన చెక్‌ను క్యాష్‌గా మార్చుకొని సగం రోజైనా కాలేదు. అంతలోనే అతనికి అనుమానం వస్తదా? ఆ

తర్వాత జీవన్‌లాల్‌కు దీనిలో నేరుగా ప్రమేయం ఉన్నది కనబడుటం లేదు. నేను ఆలోచించినట్లుగా, వేరే ఎవరి తరుపునో అతను నాకు చెక్‌ను ఇచ్చాడు. ఈ వ్యవహారంను ఇక్కడుండే వాడెవడో నడుపుతుంటే, వాళ్ళకు నేనెవరు, నేనేమిటి మొదలైనవి గుర్తైతే, అన్నిటికన్నా ముఖ్యంగా మనం వాళ్ళకు అపాయకారులన్నట్లుగా అనుమానాస్పదంగా వ్యవహరించితే, అప్పుడు కచ్చితంగా అపాయం రావొచ్చుకదా!" అంటూ సురేష్ మరలా ముందుకు చేరి వివరించాడు. అయితే, ఈ అన్ని వివరణలూ గౌరికి గాని, సురేష్‌కుగాని నిజంగానే తృప్తికరమైనవని చెప్పేది కష్టం. ఎందుకంటే ఈ అన్ని లెక్కాచారాలలో వారివద్ద ఉన్న ఇన్‌ఫర్‌మేషను ఎంతో తక్కువ కదా!

సురేష్, గౌరి బస్ట్యాండ్ వద్దకు వచ్చే వేళలోనే మరలా రెండోసారి వానొచ్చే సూచనలు కనబడినవి. దూరంలో ఎక్కడో వాన కురుస్తుంది అన్నట్లుగా మట్టి వాసన వస్తుంది. గాలిలో వాన నుంచి మట్టి వాసన రావటం మొదలైంది. అయితే అప్పటికే పూర్తిగా చీకట్లు కమ్మినందున వాళ్ళిద్దరికీ వానలోని తేలిక పరదా కళ్ళకు కన్పించలేదు.

"ఈశాన్య ఋతుపవనంలోని వానగా ఉంది కదండి... బంగాళాఖాతంలో ఎక్కడో డిప్రెషన్ పుట్టిఉండొచ్చు. లేకపోతే ఈ రకమైన జోరుగాలి వీసేది లేదు" అని తనలో తనే అనుకొంటున్నట్లుగా గౌరి నోటి నుంచి మాటలు బయటకు వచ్చినవి. సురేష్ ఆమె మాటలకేమి ప్రతిక్రియను వ్యక్తపరచలేదు. అతను దేన్నో యోచిస్తూ ఉన్నాడు. వాన చిన్నగా పొగమంచులాగ పడసాగింది. వీధి దీపాల చుట్టూ వెండితెర ముసుగులాగ వానలోని పరివేషం కనబడుతుంది. వాన ఎంతగా తుంపురు తుంపుర్లగా పడుతుందంటే బస్ట్యాండ్‌లో ఉన్న జనం సైతం కనబడేది లేదన్నట్లుగా ఆ వాన ఉంది.

బస్ట్యాండ్‌కు సమీపంలోనే వీధి దీపాల వెలుగుకు అడ్డంగా ఎవడిదో నీడ కర్రిగా పడింది. ఇద్దరూ నడుస్తూ, ఆ నీడ లోపలికి అడుగుల్ని వేస్తుంటే, సురేష్ సరసరా ముందుకే వెళ్తున్న గౌరి భుజాల్ని పట్టుకొని, ఆమెను నిలువరించి "గౌరి ఒక పని చేద్దాం. ఎంత లేదన్నా ఇంకొక అరగంటకు సముద్రం (మంగళూరు) వైపుకు వెళ్ళే మైల్‌ట్రైన్ వచ్చేది ఉంటది. హాయిగా దాన్లో ఎక్కి వెళ్దాం? ఏమంటావు?" అని అడిగాడు.

గౌరికి అర్థంకాలేదు. 'జుగారిక్రాస్' వైపుకు వెళ్ళే చివరి బస్సు ఇంకా పోలేదు. అదెందుకు డబల్ చార్జి ఇచ్చి ఈ రాత్రి రైలులోనే వెళ్ళేది అని అడిగేందుకు మాటలు ఆమె నోట్లోకి వచ్చినవి. అంతలో ఆమెకు తాము చిక్కుకుపోయి, ఎదిరిస్తున్న విచిత్ర సన్నివేశాలలోని సంక్లిష్టాలు జ్ఞాపకంకు వచ్చి, దాన్నంతా యోచించే సురేష్ ఈ సలహాను ఇచ్చిఉండొచ్చని మరో మాటను మాట్లాడకనే "ఓ యస్, దాని కేంటి, నా కంటూ రైల్లోనే వెళ్ళేదంటే ఇష్టమే?" అని అంది.

"ఎందుకనేది దార్లో చెప్తాను నీకు...పద ముందుకు. మనకు వగరుకాయని తిన్పించినోళ్ళకు,మనంకూడా ఆ వగరు కాయల్నే ఎందుకు తిన్పించకూడదు వాళ్ళకు...!"

అని చెప్తూ, సురేష్ బస్సును పట్టుకొనే తమ కార్యాన్ని సంపూర్ణంగా మార్చేసుకొని, గౌరితో బస్ట్యాండ్‌కు ఎడం వైపునున్న ఒక చిన్న బజారు నుంచి ఆ కారుచీకట్లో రైల్వే స్టేషన్‌కు చేరేదాన్ని పట్టుకొన్నాడు.

"వగరు కాయలను తిన్పించినా...డబ్బునూ ఇచ్చారు కదండీ. ఒక లక్షను ఇచ్చి వగరు కాయల్ని తిన్పించేది ఉంటే ఎంతోమంది సంతోషంగా తినేందుకు రెడీగా ఉంటారు కదా!" అంది గౌరి.

"ఆ తర్వాత ఉరితాడు పడేదుంటే?" అని సురేష్ ప్రశ్నించాడు ఆమెను.

"అయ్యో అదంతా ప్రస్తుతానికి మన ఊహే కదండి. గొంతుకు పడేటప్పుడు చూసుకుందాం ఆ వ్యవహారాన్ని" అంది గౌరి.

గౌరి అలాగనే చెప్పేదేదో చెప్పింది. అయితే రైల్వేస్టేషన్‌కు వెళ్ళే దార్లోని ఏకాంతం, మౌనం మరియు గాండాంధకారంను చూసిన మీదట ఆమెకు కొంచెం దిగులు కలిగింది. అలాగైతే ఖూనికోర్లు ఎలాగుంటారు? వాళ్ళను ఎలాగున కనిపెట్టొచ్చు? ఈ దార్లో మమ్మల్ని అడ్డగించి, చుట్టూ చేరి, ఏ రీతిలో చంపేయొచ్చు? మా ఇద్దర్ని గొంతు పిసికి చంపుతారా? లేకపోతే కత్తుల్ని పట్టుకొని, మెడను కోసేస్తారా? మాకు ఎందుకు అంతగా భయం కలగట్లేదు. చావు ఎంతో దూరంలో ఉందనే సాధ్యత అన్పిస్తున్నందునే కావొచ్చేమోకదా! ఖూనీలను, చంపటాన్ని కళ్ళారా చూస్తే ఇంతవేళలో భయంలోని అర్థం పుట్టేదేమో! గౌరి ఆ కటిక చీకట్లో నడుస్తూ ఆ విధంగా ఆలోచిస్తుంది.

* * *

వేరే ఏదైనా సందర్భంలో కూడా సురేష్ 'జుగారిక్రాస్'కు బస్సులో గాకుండా రైలులో వెళ్దాం అని అంటే గౌరి కచ్చితంగా మీకేమైనా పిచ్చిపట్టుకొందా? అని రేగేది గ్యారెంటీనే. ఎందుకంటే బస్సునుంచి కొన్ని గంటలలోనే దేవపురానికి వెళ్ళి దిగేది అవుతదైతే, 'జుగారిక్రాస్' కు రైలులో తిరిగి (ఎక్కి) చేరాలంటే మొత్తంగా ఒకరాత్రి పట్టుంది. అది కూడా 'జుగారిక్రాస్' నుంచి ఏడుమైళ్ళ దూరంలో ఉండే 'అంబళ స్టేషన్'లో దిగి, అక్కడ్నుంచి 'జుగారిక్రాస్' కు కాలిబాటలో నడిచో లేక స్టేషన్‌లో ఉండే ఐదారు ఆటో రిక్షాలలో ఒకదాన్ని పట్టుకొని, దాని సహాయంతో తమ ఊరును చేరేది ఉంటది. అయితే తాము ఇరుక్కొన్న విచిత్ర వ్యూహంకు ఏదో ఒక ప్రతి వ్యూహాన్ని చేయాలని సురేష్ ఊరికి వెళ్ళే ప్రోగ్రామ్‌ను మార్చేసినందున గౌరి మరోమాటను పలకకనే 'వెళ్దాం పదండి' అని అంది. దేవపురం నుంచి అదింకా ఒక రీతిలో టెంపరరీ రైలు మార్గం లాగనే ఉంది. 'జుగారిక్రాస్'కు పూర్తిగా విరుద్ధమైన దిక్కులో సాగే ఆ మార్గం సహ్యాద్రి పర్వతాలలోని భయంకరమైన లోయలలో, మలుపులలో తిరుగుతూ వెళ్ళి 'అంబళ స్టేషన్'కు ముట్టుతది. అందుచేతనే దేవపురం నుంచి 'జుగారిక్రాస్'కు రైల్లో వెళ్తే, బస్సు చార్జి

కన్నా డబల్‌గా డబ్బు అవుతది. ఇంతైనా ఉదయపు వేళలో ఆ రైల్లో వెళ్తే గనుక అంతగా ఆ డబ్బు ఖర్చైనా, ఆదారిని ఎంచుకొన్నది ఒక సార్థకంగానే ఉండగలదు. ఎందుకంటే రోమాంచకమైన నయన మనోహరంగా ఉంటది ఆ రైలుమార్గం.


దేవపురం నుంచి బయల్దేరిన తక్షణమే ఎదురైయ్యే పర్వతశ్రేణువులలో ఒకే మట్టంను కాపాడుకొంటూ ఆ రైలుమార్గాన్ని వేసినదానికి ఇంజినీర్లు పడిన శ్రమ అంతింతా కాదు. దోణినదిలో కల్సే వందలాది వాగులు, వంకలూ... వేలవేల ఏళ్ళనుంచి కోసిన భీకరమైన లోయలన్నిట్నీ రౌండ్ రౌండ్‌గా ఆ రైలు మార్గాన్ని మలుస్తూ పోవాల్సిన విధం ఉన్నందున, రైల్వేస్టేషన్‌నుంచి ఎంతో సమయం వరకూ దేవపురానికి చుట్టుప్రక్కలే పొగను విరజిమ్ముతూ, ఎదురు రొప్పుల్ని పెట్తూ, ఆ రౌండ్ల చుట్టూరా రైలు తిరుగుతుండేది. ఈ రైలు మార్గంలో ఇంతకు క్రితమే రైలును తిప్పేది ప్రారంభించినా, ఈరైలు మార్గాన్ని (హాసన్ నుంచి మంగళూరు వరకు) వేసే కార్యక్రమంలోని పనులు ప్రారంభమైంది మటుకు కొన్ని దశాబ్దాల క్రితమే. ఒక రెండు చోట్ల పర్వతం నుంచి పర్వతానికి రైలును దాటించేందుకు అసాధ్యమైన మైళ్ళ మైళ్ళ బారుగా ఉండే సొరంగాల్ని తోడాల్సి వచ్చింది. అయస్కాంత శిలలులాగ ఉండేటి ఈ మహా పర్వతాల కడుపులోపల సొరంగమార్గంలోకి ప్రవేశించిన రైలు, ఉదయపు వేళైనా పదైదు నిమిషాలు కారుచీకట్లోనే ప్రయాణాన్ని చేస్తుంటే, యాత్రికుల గుండెలు ఝుల్ మంటవి. రైలులో కూర్చున్నోళ్ళు ఎడంవైపుకు చూస్తే, ఒక్కసారిగా తల తిరిగినంతగా పాతాళంలోని లోయల్ని చూసి, నోళ్ళను తెరిచి విస్మయంగా, భయంగా తమతమ నోళ్ళను కొట్టుకొనేది కనబడుతది. భయస్తులెవరైనా, బి.పి. పేషెంట్లు... ఎందుకని ఈ రైలుకు టికెట్లను తీసుకున్నామో దేవుడా అనేటట్లుగా చింతాక్రాంతులై 'అంబళ స్టేషన్' వచ్చేవరకూ నిద్రపోతున్నోళ్ళలాగ నటిస్తూ, బలంగా కళ్ళను మూసుకొని భగవన్నామ స్మరణ చేస్తూ కూర్చుండేవారు. సెంట్రల్ గవర్నమెంటోళ్ళే అనేక సంవత్సరాల వరకూ ఈ లైనులో ప్యాసెంజర్ రైళ్ళను తిప్పేందుకు ఒప్పుకోలేదు. సొరంగాలు, లోయలు, కనుమలలో సాగిపోయే ఈ లైనులోని చుట్టుప్రక్కల ఉండే పర్వత శిఖరాలను రైలు మార్గ నిర్మాణంకని డైనమెట్లతో బ్లాస్ట్ చేసి చిన్నాభిన్నంగా విచ్ఛిన్నం చేసినందున, వానాకాలంలో అప్పుడప్పుడు రైలు మార్గంకు అడ్డంగా పెద్ద పెద్ద బండలు దొర్లిపడేది, ఆ పర్వతాల అంచులలోని ఎర్రమట్టి జారిపడి సొరంగాల మూతిని (ప్రవేశద్వారాన్ని) మూసేసేది, మరొకసారి అడవి ఏనుగుల మంద రైలు మార్గంకు అడ్డంగా గుంపుగా చేరి నిలబడేది... అనేక సంవత్సరాల నుంచి సంభవిస్తూనే (జరుగుతూనే) ఉందికదా. పాసెంజర్ రైళ్ళను ఆ మార్గంలో తిప్పేది అత్యంత అపాయకరంగా ఉన్నందునే మొదట్లో ఇక్కడ కేవలం గూడ్స్ రైళ్ళను మాత్రమే తిప్పుతుండేవారు. సరకుల రవాణాకు మాత్రమే అని రిసర్వేషన్ చేయబడిన ఈ మార్గంలో

పాసెంజర్ రైళ్ళను తిప్పేది ప్రారంభించింది కొంతకాలం క్రితమే. అయినా అది కూడా కేవలం వేసవికాలంలో మాత్రమే. వానాకాలం ఆరంభమైన తక్షణమే ఇక్కడి రైళ్ళ సంచారాన్ని కొన్ని సందర్భాలలో నిల్పేస్తారు. అనేకసార్లు రెండ్రెండు ఇంజెన్లను జోడించి, రైలును తిప్పే ప్రమేయం ఉంటుండేది. బ్రిటిషోళ్ళ కాలంలోని పాత 'YD', 'YB' ఇంజెన్లతో ఆ రైళ్ళను తిప్పుతుండేవారు. రాక్షసి బొగ్గును ఉపయోగించే పొగలను వెదజల్లే ఈ ఇంజెన్లు సముద్ర మట్టం నుంచి దేవపురం వరకూ సుమారుగా నాలుగువేల అడుగుల్ని ఎక్కాలంటే సుస్తైపోయి అప్పుడప్పుడు పరాజయాన్ని ఒప్పుకొంటుండేవి. ఆమార్గంలోని (లైనులోని) నేల ఇంకా స్థిరంగా లేని కారణాన కళ్ళకు అందాజుగా దొరకని (కనబడని) సూక్ష్మంగా అక్కడక్కడ అప్ అండ్ డౌన్స్(ఎత్తుపల్లాలు) ఉన్నందున బరువును లాక్కొంటూ, ఆపుకొంటూ ముందుకు సాగేది ఈ పొగబండ్లకు ఎంతో కష్టంగా ఉంటుండేది. వానాకాలం పోయిన తర్వాత అటువంటి కష్టాలు ఏమీ లేనందున పాసెంజర్ రైళ్ళను తిప్పుతుండేవారు.

సురేష్,గౌరి స్టేషన్‌కు చేరుకొన్నప్పుడు స్టేషన్‌లో ఒక నరపిండమూ కనబడలేదు. స్టేషన్ ఖాళీగా పాడుబడినట్లుగా పడియున్న దాన్ని చూసిన ఆ ఇద్దరికీ రైలు వెళ్ళిపోయి ఎంతో సేపు అయ్యుండొచ్చనే భావన వచ్చింది. టికెట్ కౌంటర్‌లో టికెట్లను ఇచ్చేవాడు లేడు. స్టేషన్ మాస్టర్ కూడా లేడు అక్కడ. ప్లాట్‌ఫామ్‌లో ఏ ప్రయాణికుడు లేడు. స్టేషన్ మొత్తం ఉసూరుమంటున్నది. స్టేషన్ క్యాంటిన్‌లో ఏకాకిగా పనేమిలేక కూలబడిన సప్లైయర్‌ను అడగగా, స్టేషన్‌లోని సిబ్బంది మొత్తం రైలువచ్చే కొద్దిసమయంకు ముందు మాత్రమే వస్తారని, అనేకసార్లు రైలుతో వచ్చే గార్డే టికెట్ కౌంటర్‌లో చేరి టికెట్లను ఇస్తాడని చెప్పాడు. జనంలేక పాడుబడిపోయిన ఆ దేవపురం స్టేషన్‌ను చూసిన గౌరికి సురేష్‌కు సంతోషమే అయ్యింది. చుట్టుప్రక్కలోళ్ళను అనుమానంతో చూస్తూ కాసే బదులు ఈ ఖాళిస్టేషన్‌లో నిశ్చింతగా కాలాన్ని గడపొచ్చని అనుకొంటూ క్యాంటిన్‌లో ఉన్న పెరుగు – పులిహోరతో ఉన్నదాన్ని చెరొకప్లేట్‌గా ఆర్డర్ చేసి, దాన్ని తింటూ కూర్చున్నారు. బయట వాన చిన్నగా మొదలై, ఆ తర్వాత కుండపోతగా వర్షించసాగింది.

*(సశేషం)*

# మెయిల్ ట్రైన్ (ఇరవయ్యవ భాగం)



గాఢాంధకారం! వాన పడుతున్నందున ఆకాశమంతా మబ్బులే కమ్ముకొని ఉన్నందున నక్షత్రాల వెలుగు కూడా లేదు. రైలు వచ్చేది దూరంలో కనబడే ఆ ఇంజిన్ లైటు వెలుగునుంచే తప్పితే, రైలు ఫ్లాట్‌ఫాంకు వచ్చేవరకూ దాని చప్పుడూ వినబడనేలేదు. అంతగా వానలోని జోరుగాలి చప్పుడు ఉంది. సురేష్ గౌరి ఇద్దర్ని మినహాయిస్తే అక్కడ రైలు ఎక్కే ఇంకొక వ్యక్తిలేదు. దిగేవాళ్ళు చాలామందే ఉన్నారు. ఆ ఇద్దరూ ఒక భోగి (కంపార్ట్‌మెంట్)లోకి ఎక్కి కూర్చున్నప్పుడు, ఆ భోగిలో ఇద్దరే ఇద్దరు బారు (దూరపు) ప్రయాణికులు మాత్రం జోలుతూ కూర్చునిఉన్నారు. ఆ ఉసూరుమంటున్న స్టేషన్‌లో తమను వెంబడిస్తున్నారని అనుమానించేందుకు కూడా గౌరికి ఒకరిద్దరు రైలు సిబ్బంది తప్పితే వేరే ఎవరూ కంటికి కనబడలేదు. అయినా గౌరి ఫ్లాట్‌ఫాం వైపు చూస్తూనే ఉంది. చివరి నిమిషంలో వచ్చి ఎక్కే కేడీగాడ్ని నిరీక్షిస్తుంది. అంతలో రైలు ఇంజన్ కిర్రోమంటూ ఒకసారి నిట్టూర్పును వదిలి, ఊపిర్ని కట్టుకొని లాగసాగింది బండిని. గౌరి కళ్ళెదురులోనే నిధానంగా స్టేషన్, దేవపురంలోని దీపాలు అన్నీ దూరం గాసాగినవి. గౌరీకి అప్పటికప్పుడే తాము యోచించింది , అనుమానించింది, నిరీక్షించింది... ప్రతి యొకటి భ్రాంతిలాగ అన్పించింది. రైలులోని లయబద్ధమైన చలనం, ఉయ్యాలతొట్టి

ఊగినట్లుగా ఊగుతున్న దాని పరుగు, ఆమెకు తాము ఏదో ఒక దాన్నుంచి బయటపడ్డాం అనే నమ్మకాన్ని కలుగజేసింది. చేతిలో భద్రంగా పట్టుకొన్న సుమారు ఒకటిన్నర లక్షకు ఎక్కువైన కట్టల్ని, ముందొచ్చే అగాధమైన ఏదైనా లోయలలోని ఒక దాంట్లో విసిరేసి నిశ్చింతగా 'అంబళస్టేషన్' వరకూ నిద్రపోతూ వెళ్తే ఎంత బాగా ఉంటుంది అనేదాన్ని యోచించసాగింది.

"రైలు కంప్లీటుగా ఖాళిగా ఉంది. బస్సుకు వెళ్ళి, దాన్లో ఎక్కినోళ్ళందర్ని అనుమానంతో చూస్తూ వెళ్ళే బదులు రైలును ఎక్కిందే మంచిదనిపించింది. ఆ తోటి ప్రయాణికులు ఇద్దర్ని తప్పితే, రైలు భోగీలో అడిగేందుకు, మాట్లాడేందుకు ఒక పురుగైనా లేదు" అని శాంతంగా అన్నాడు సురేష్.

"ఔనండి... ఉత్తిగనే భయాన్ని చెంది మనం రైలును ఎక్కామో ఏమో...! మనం భావించుకొన్నదంతా మన భ్రాంతిగా అయ్యుండొచ్చేమో?" గౌరి అడిగింది.

"మనం భావించుకొన్నది సరైందే కాకపోవచ్చు. అయితే నీ చేతిలో ఆ డబ్బు ఉన్నంతవరకూ నీలోని మనస్సు, మనలో జనించిన భ్రాంతికి వివరణలను అడుగుతది కదా! సరైన వివరణ దొరికేవరకూ మనం యోచించుకోవాల్సే ఉంటది. చివరిగా మనల్ని ఎవరూ వెంబడిస్తుంది లేదని తెల్సేందుకైనా, మనం రైలును పట్టుకొంది మంచిదే అవుతది కదా...!"

"నేను ఇంకొకసారి డబ్బును లెక్కించి చూడనా?"

"నీదెంత పాడు చపలం మహాతల్లి! ఒకసారి నువ్వు లెక్కించే ఇంతగా నొప్పిని కల్గించావు కదా!"

"ఇంకొకసారి లెక్కబెడితే ఖాళి ఏభై ఎనిమిది వేలే ఉండుంటే ఖుషీగా అవుతది కదండీ?"

"డబ్బును తక్కువగా చేసుకొంటే ఖుషీగా అవుతదా?"

"థూత్... ఆ పాడు డబ్బు ఒక లక్ష ఎక్కువగా ఉన్నందునే కదా... ఈ దుఃస్థితి మొదలైంది" – అంటూ గౌరి లెక్కబెట్టి చూసే ఆలోచనలో ఉంది.

"చూడు సుమీ... అక్కడ ఆ మూలలో కూర్చున్నోళ్ళు దొంగలో, ఖదీములో, కేడీగాళ్ళో, మర్యాదస్తులో అనేది గుర్తుకాలేదు. మరలా దారి పొడుగునా వాళ్ళ మీద అనుమానాన్ని చేసుకొని వెళ్ళేందుకు ఏర్పాట్లను చేస్తున్నావు అంతే"!

గౌరి కొద్దిగా యోచించి, ఆ వైపున కూర్చున్న బారు ప్రయాణికుల ఇద్దరివైపుకు ఒకసారి చూసి, "లెక్కబెట్టేది వద్దు లేండి... అకారణంగా వాళ్ళ వీళ్ళమీద అనుమానాల్ని చేస్తూ ప్రయాణించేది ఎందుకు" అని అంది.

రైలు వేగంతో వెళ్ళేటట్లుగా కనబడుటలేదు. వానవలన తడిసిన పట్టాలు జారుతున్నందున ఇంజిన్‌లోని చక్రాలు ఆ పట్టాల మీద స్లిప్ (జారుతున్నవి) అవుతున్నవి.

అప్పుడు చుస్ పుస్ అంటూ మెల్లగా లాగుతున్న ఆ ఇంజిన్, జుగుజుగుమనే వేగమైన సౌండ్లను చేస్తుంది.

దేవపురం స్టేషన్‌ను వదిలి పావుగంటైనా, రైలు దేవపురం నుంచి రెండుమైళ్ళ దూరంలోఉండే పాత (ఓల్డ్) దేవపురాన్ని గాని లేకపోతే 'కుంబారగుండి' స్టేషన్‌నుగాని దాటలేదు. రైలు ఇలాగున పోతూనే ఉన్నప్పుడు ఎవరో రైలు భోగీలోని డోర్‌ను తెరిచేందుకని ప్రయత్నిస్తూ దడదడ సౌండ్లను చేసాడు. సురేష్ లేచి డోర్‌కు లోన్నుంచి వేసిన గడిని తీసేందుకు ప్రయత్నించాడు. అయితే బయట ఉన్నోడు తలుపును బలంగా నెట్టినందునో ఏమో సులభంగానే డోర్ తీసేందుకు కుదరక, బయటనుంచి నెట్టున్నోడికి "కొంచెం ఓర్పు పట్టండి... ఎందుకు అలాగున గడిబిడి చేస్తారు... దొబ్బుతారు?" అని రేగాడు.

డోర్‌ను తీసినప్పుడు సురేష్‌కు ఆశ్చర్యం ఎదురైంది. సురేష్ 'అరె! అరెరే!' అంటూ ఉద్గారం చేయబోతుండగా, రాజప్ప భుజానికి వేళ్ళాడేసుకొన్న సంచితో గాబరాగా లోనికి చేరాడు. వానలో అతను ఎంతగానో తడిచినట్లుగా కనబడింది. రైలు చలిస్తూనే ఉంది.

"రైలు ఆగేవరకూ వెయిట్ చెయ్యొచ్చు కదయ్యా. ఎక్కువ తక్కువ అయితే ఈ ఊర్లో మంచి ఆస్పత్రి సైతం లేదు కదా" అని సురేష్ ఎచ్చరించాడు.

"నేను ఈ స్టేషన్‌లో (కుంబారగుండిలో) రైలు ఆగుతదని భావించుకొంటూ ఎంత సేపట్నుంచో వేచిఉన్నాను! ఇప్పుడు రైలు వచ్చే టైమ్‌కు మైల్ ట్రైన్‌కు ఇక్కడ స్టాప్ లేదని చెప్పారు. అందుకే వేగంగా పరిగెత్తుకొని వచ్చి ఎక్కాను" అంటూ తన సాహసాన్ని ఆ ఇద్దరూ ప్రశంసించవచ్చని ఊహిస్తూ రాజప్ప పళ్ళను ఇకిలించాడు.

"నిజంగా, నువ్వొక విచిత్ర వ్యక్తి కదయ్యా. మధ్యాహ్నంలో అటువైపుకు వెళ్ళినోడివి ఇంత ప్రొద్దువరకూ ఏమి చేస్తున్నావు. ఇదెందుకు ఇంత రాత్రి వేళలో వచ్చి వెళ్తుండే రైలును ఎక్కావు. ఎక్కడికి బయల్దేరావు?"అంటూ సురేష్ అప్పుడే లోపలికి వచ్చిన రాజప్ప మీద ప్రశ్నలతో ముంచేశాడు.

"శైరో శైరో! ఆగు ఆగు!! నిధానించు మహాశయా!!! మంచి క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ తరహాలో ప్రశ్నల్ని కురిపిస్తున్నావు కదయ్యా! కొంచెం ఊపిర్ని పీల్చుకొంటా. రైలుతో పోటీగా గంటకు ఇరవైమైళ్ళ వేగంతో పరిగెత్తాలంటే అదేమి తరుణ యువకులకే సరిపోతది? దమ్ము వస్తుంది మహాశయా" అంటూ రాజప్ప రైలు భోగీకున్న తలుపును మూసి, నిలబడి సహజస్థితిలోకి వచ్చేందుకని ప్రయత్నించాడు. అతను రైలుతో పాటు కొద్దిదూరం పరిగెత్తి నందున అల్సిపోయింది నిజమే.

"కూర్చోండి" అంటూ తమకు ఎదురులో ఉన్న బెంచిని (బెర్తును) చూపిస్తూ గౌరి రాజప్పతో అంది.

"ఓహ్! థ్యాంక్యూ థ్యాంక్యూ మేడమ్" అంటూ రాజప్ప "కూర్చుండటం ఏమిటి... పడుకొనేందుకూ సరైనంతగా జాగ ఉన్నట్లుంది కదా! ఈ కారణంకనే నేను ఈ వేళన

రైలుకని నిశ్చయించుకొన్నాను" అంటూ కూర్చున్న రాజప్ప సురేష్ వైపుకు తిరిగి "చూడయ్యా... జర్నీ మొత్తం మాట్లాడుకోవచ్చు. నీ ఇంటికొచ్చి డిస్కస్ (చర్చించే) చేయాలనుకొంది, ఆ చెప్పాలనుకొనేదానికి... ఇక్కడ నాకు మంచి అవకాశమే దొరికినట్లుగా అనిపిస్తుంది. అది అటుండనీ... ఈ మీ ఊరు రైలు... ఇదేమి రైలో! ఎద్దుబండో? నాలాంటి 'నాగమంగల'కు చెందిన గిత్త సైతం పరిగెత్తుకొచ్చి ఎక్కొచ్చు అని అంటే, ఇది ఎంత స్పీడ్‌గా వెళ్తుందో కదా" అంటూ రైలును గురించి తిరస్కారాన్ని ప్రకటించాడు రాజప్ప.

"మైడియర్ ఫెలో... ఇది వెళ్ళే దారే అలాగుంటది కదయ్యా! స్పీడ్‌గా వెళ్తే ఒకేసారి యమలోకానికి వెళ్తాం అంతే. ఈ రైలును రాత్రి వేళలో ఎక్కినందున నీకు గుర్తు కలగట్లేదు. ఉదయం వేళలో ప్రయాణించు. అప్పుడు నీకు తెల్సివస్తది ఎందుకు నిధానంగా పోతుందని. అదేగాకుండా ఎందుకని తొందరగా వెళ్ళాలో చెప్పు? అర్ధరాత్రిలో మనల్ని మోసుకొని వెళ్ళి, ఏదైనా మనం కోరుకున్న స్టేషన్‌లో దింపేస్తే, ఈ చిమ్మచీకట్లో, ఈ ఘోరారణ్యంలో మన కతేంటి? కొద్దిగా యోచించు. స్టేషన్‌లో దగ్గుతూ కఫాన్ని ఊసేస్తూ కూర్చునే బదులు రైల్లోనే హాయిగా నిద్రపోవచ్చు కదా!" అన్నాడు సురేష్.

"సరేనయ్యా... నువ్వు చెప్పేదంతా సరే. అయినా ఇంత నిధానంగా అంటే ఎట్లాగయ్యా? రైలు అనిన మీదట ఆ పేరుకు మర్యాద అక్కర్లేదా? థూత్... దీని యమ్మ కడుపుకాల! ఇది వెళ్ళే వైనం చూస్తుంటే ప్రభాతకాలంకు ఇది ఉన్నచోటే ఉండేటట్లుగా కనబడుతుంది కదయ్యా"అన్నాడు రాజప్ప. సురేష్ నుంచి వచ్చిన ఏ సమజాయిషీని అతను ఒప్పుకొనేవాడిగా కనబడలేదు.

రైలు నిధానంగానే చలిస్తుంది. దారి పొడువునా నిమిషానికొకసారి చక్రాలు స్లిప్ అవుతూ జుగుజుగుజుగు అనే సౌండ్స్ వస్తున్నవి.

గౌరిలో తమకు రైలులో కంపెనీ ఇచ్చేందుకు మరొక పరిచితమైన వ్యక్తి దొరికాడని సంతోషాన్ని కల్గించింది. ఏమైనా కానీ... దొంగలు ఇప్పుడేమైనా భోగిలోకి జొరబడితే మాదే మెజార్టీగా ఉన్నదాన్ని చూసి తగ్గిపోతారని (పారిపోతారని) యోచించింది గౌరి. రాజప్ప తను కూర్చోబోయే బెర్త్‌లోని దుమ్ము దులిపి, తన భుజానికున్న సంచిని ప్రక్కన బెడ్తూ కూర్చుని, "హ్లూ...ఇప్పుడు అడగవయ్యా నీ ప్రశ్నల్ని? జవాబులు చెప్పుతాను. రైలు భోగి తలుపును తీసేముందే ప్రశ్నలను వేసావు కదయ్యా. ఆ వానలో ఫుట్‌బోర్డ్ మీద నిలబడి నీకు ఎలాగున జవాబుల్ని చెప్పేది అవుతదయ్యా!' అని సావధానంగా అన్నాడు.

"వానలో బాగా తడిసినట్లుగా కనబడుతున్నావు కదయ్యా. నీ సంచిలోపల టవల్ ఏదైనా పెట్టిఉంటే, దాన్ని బయటకు తీసి తుడ్చుకో" అని రాజప్ప జుట్టంతా తడ్సిపోయిన దాన్ని చూసి అన్నాడు సురేష్.

"మహాశయా, బట్టలు (దుస్తులు) తడ్సిపోయినా పర్వాలేదు. సంచి మాత్రం తడవగూడదు. నా మాన్యుస్క్రిప్ట్ ఫైల్‌నంతా ఆ సంచిలోనే పెట్టుకొన్నాను. తల కొంచెం తడిసిపోయి ఉండొచ్చు. అదేమి మహాకష్టం. గాలికి దానంతటదే ఆరిపోతది" అంటూ దుస్తులు తడిచిపోయిన దానిమీద నిర్లక్ష్యాన్ని చూపెట్టూ రాజప్ప క్రాప్ మీద చేతిని ఆడించాడు.

"రాజప్పా... నీ వ్యవహారమేమీ నాకు అర్థం గావట్లేదు. మధ్యాహ్నంలో ఏదో ఫైల్‌ను ఎడిట్ (సంస్కరణ) చేయాలని చెప్పినోడివి, దాని సంగతి ముందేంటి అనేదాన్ని తెలపకనే గలిబిలిగా మాయమైపోయావు కదా! ఇప్పుడు చూస్తే వెళ్తున్న రైలు లోపల ఇప్పటికిప్పుడే ప్రత్యక్షమై నీ ఫైల్ యోగక్షేమాన్ని చూస్తూ ఉన్నావు కదా... ఇదేనా నీ కత? దాన్ని (ఆ ఫైల్‌ను) ఎందుకు మోసుకొంటూ తిరుగుతూ ఉన్నావు? విచిత్రమైనోడివి కదయ్యా నువ్వు!" అంటూ సురేష్ ఆశ్చర్యాన్ని వ్యక్త పరిచాడు.

"వెరీ సింపుల్ సురేష్! దాన్లో ఆశ్చర్యపడేంతది నీకు ఏముందో నాకు అర్థం గావట్లేదు. మధ్యాహ్నంలో నీకు చెప్పాను అంతా ఆ ఫైల్ గురించి. దాన్ని రెడి చేసి ఇద్దామనే నేను దేవపురానికి వచ్చింది. ఇప్పుడు లగెత్తుకొంటూ రైలును ఎక్కిందీ అందుకే. ఇప్పుడు నీ నుంచి ఒక పని అవ్వాల్సి ఉంది. ఇక్కడెక్కడో 'అమ్మాడల' అనే ఒక ఊర్లో దేవస్థానం ఉందట. నాకు ఒక పాలు కరెక్ట్‌గా గైడ్ చేయాలి మిత్రమా. నా దగ్గరున్న కాగితాలలో కొన్ని లైన్లు మిస్సింగ్ అయినవి అయ్యా. ఎంతగా తిప్పలు పడ్డా ఆ లైన్లను తెల్సుకోలేక ఆ పుస్తకాన్ని ఎడిట్ చేసేదే సాధ్యం గావట్లేదు. ఈ పుస్తకంకు ఇంకొక కాపి ఏమైనా ఉందా అని మొత్తం రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను తలక్రిందులుగా చేసి చూసాను. దీన్ని మైక్రో ఫిల్మ్‌గా కూడా తీయలేదు. దీన్ది ఇంకొక కాపి లేనేలేదు. ఈ పుస్తకాన్ని రాసిన కవి ఉండేది 'అమ్మాడల' ఊర్లోని దేవస్థానం చెంతనట. అందుచేత ఈ కవి ఇక్కడివాడే అని భావించుకోవచ్చు. 'అమ్మాడల' దేవస్థానంకు చెందిన కవిగా అయినందున ఈ కాగితాల ప్రతులు అక్కడుండేది గ్యారెంటీ. అది ఏ ఊరు? ఆ దేవస్థానం అక్కడ ఉందా? నాకు నువ్వే తెలపాలి అయ్యా. దీన్ని ఎడిట్ చేసి (సంస్కరించి), రెడి చేసి ఇచ్చేందుకు నీ చేతినుంచి ఏమి సహాయం అవుతదో దాన్నే చేసిపెట్టు. నీ నుంచి అవుతది కదా! నేను నీ దగ్గర డిస్కస్ చేసేందుకని వస్తానని చెప్పాను కదా! ఇంకేదానికి కాదు? దీనికి మాత్రమే!"

"రాజప్పా...! నేను యూనివర్శిటీని వదిలి ఎన్ని సంవత్సరాలో అయ్యిందికదా! ఇప్పుడు ప్రారంభకాలంలోని (పురాతన) కన్నడాన్ని చదివేది సహితం మర్చిపోయాను. అటువంటి నైజస్థితిలో నేను సహాయాన్ని చేయాలంటే ఎలాగున? నాకు ఇప్పుడు ఆ ప్రారంభకాలంలోని చంపూ కావ్యాలు, ఆ రళకుళక్షళాలు, షట్పదులు... అన్నిట్ని గుర్తు చేసుకొంటే ఇప్పుడు వణుకు వస్తది" అని సురేష్ చెప్తుంటే, కోపగించుకొన్న రాజప్ప అతడ్ని ఆ మాటల సగంలోనే మాట్లాడేది ఆపేయమంటూ, "చూడు... నీ నుంచి అవన్ని స్టంటులు అక్కరలేదు. నువ్వు ఇప్పుడు ఇక్కడెక్కడో కొంపలో (ఇంట్లో) చేరి ఉండొచ్చు. నీనుదుటి రాతకు నేనేమి చేసేందుకు అవుతది? అయితే నిన్ను పొగిడేందుకు కాదు... నిజంగా చెప్పాలంటే మన ప్రొఫెసర్ గతించిన మీదట పాతగన్నడంలో పాండిత్యం ఉన్నోళ్ళలో నువ్వు తప్పితే ఇంకెవరూ లేరు. నిజంగానే ఇంకెవరైనా ఉన్నారని తెలిస్తే వారి పేరును చెప్పు. నేను సంతోషంతో వారి వద్దకు వెళ్తాను. నీలాంటి కామన్ సైన్స్ లేనోడి దగ్గర ఏగే గొడవే నాకు వద్దు" అని కోపంతో పలికి, గౌరి వైపుకు మరలి "చూడండి మేడం... మీ యజమానిని (మొగుడ్ని) తిట్టున్నానని అనుకోకండి... మీరు ఇతడ్ని నిన్న మొన్నట్నుంచి చూసి ఉండొచ్చు. నేను మహారాజ కలాశాలలో చేరినప్పట్నుంచి చూస్తున్నాను. డబ్బు సంపాదనను చేసే ఆ ఒక్కదాన్ని వదిలి మిగిలిన వాటన్నిట్లోనూ ఇతను ప్రచండ వ్యక్తే. ఇదే నా ఫైలు ఇతనికి చిత్తుకాగితాల బుట్టలో దొరికియుంటే, జీవిత మొత్తం ఆ కాగితాల మీదే రీసెర్చి చేస్తూ కాలాన్ని గడిపేటోడు. ఇప్పుడు కొద్దిగా సహాయం చేయవయ్యా... నేనైనా నాలుగు కాసుల సంపాదన పొందుతానని అడుగుతుంటే ఎలాగున ఆక్షేపణను చేస్తున్నాడో చూస్తున్నారు కదా?" అంటూ గౌరి నుంచి సానుభూతిని పొందేందుకు ప్రయత్నాన్ని చేయసాగాడు.

"నువ్వు తేలికైన మనస్సుతోనే నన్ను తిట్టూ ఉన్నావు అనేది నాకు గుర్తే. ఎందుకని భావించుకొంటే, డబ్బును పాడు చేసేదాన్లో నీవే అందరికీ జగద్గురువు లాంటోడివి. నువ్వు వివేకమైన బోధనను చేస్తే ఎవరు వింటారు రాజప్ప. నాలోని ఈ సద్గుణాలన్నీ చూసే ఈమె నన్ను వివాహమాడినందున, కట్టుకొన్నదానికి కొంటెగాడు ముద్దే అనేలాగ నీ తిట్లన్నీ ఆమెకు పొగడ్తల తరహాగానే కనబడుతవి మిత్రమా..." అంటూ సురేష్ చెపుతుంటే గౌరి వీళ్ళిద్దరి మాటలూ తన వైపుకు తిరిగిదాన్ని చూసి, "చాల్లేండి... అదెక్కడి దేవస్థానం? అక్కడేమైనా రాజప్పగారికి కావాల్సిన ఫైలు దొరుకుతదేమో విచారించి సహాయపడ్తే మీకేమైనా తల తెగిపోతదా?" అంటూ జోరు చేసింది.

"'అమ్మాడల' అనే ఊరు పేరునే నేను వినలేదు. 'జుగారిక్రాస్'కు సమీపంలో ఏ దేవస్థానపు అవశేషాలు లేనేలేవుకదా! ఇతనేమైనా 'మాడ్ల' ఊరినే 'అమ్మాడల'గా అంటున్నాడో ఏమో!"

"కావొచ్చేమోనయ్యా! ఈ కావ్యం మూడు వందల సంవత్సరాల వెనకది. ఆ వెనుకటికాలంలో ఆ ఊరును ఎలాగున పిల్చేవారో ఎవరికి గుర్తు? అక్కడ ఏదైనా దేవస్థానం ఉందటయ్యా? దేవస్థానంకు చెందిన ఆస్తి అనేటట్లుగా ఏమైనా అదో ఇదో పుస్తకం ఉందటయ్యా...?"

"దేవస్థానం అదటుండనీ...అక్కడ ఏ నరమనిషి ఉండేటట్లుగా కనబడుటలేదు. ఏదో ఒక కాలంలో దేవస్థానం ఉందట. ఇప్పుడు అక్కడ అడవి తప్పితే మరేమి లేదు. ఆ దేవస్థానంకు చెందిన మాన్యం (భూమి) అని అక్కడొక పాడుబడిన వక్కల తోటను చూపిస్తారు. అది ఎవరికి చెందినదో, ఎవరు ఆ తోటను ఇప్పుడు చూసుకొంటున్నారో అనేది నాకు ఒక శాతమూ తెలియదయ్యా. అకస్మాత్తుగా నీ కోసం నేను దాన్ని వెతికినా, నీకు కావాల్సిన మూల ప్రతి దొరికేది అసాధ్యమనే చెప్పొచ్చు"

"నా ఉత్సాహంకు చల్లటి నీళ్ళను కుమ్మరిస్తూ ఉన్నావు కదయ్యా సురేష్. అంతదూరం నుంచి నేను వచ్చింది వ్యర్థం అవుతది కదయ్యా... నా కర్మను చూడు...ఎవడో ఇచ్చిన కాగితాల కట్టను మోసుకొంటూ ఊరూరూ తిరగాల్సి ఉంది కదా...!"

"నీ నెత్తినొప్పిని తెచ్చి నాకు అంటించాలని అనుకొంటున్నావు కదయ్యా? అడ్రస్సే లేని ఊర్లో ఒకానొక కాలంలో దేవస్థానం ఉందనే కతను నమ్మి ఇంతవరకూ వచ్చావు కదయ్యా...! వెనక (క్రితంలో) మాయాగుర్రం (హార్స్‌రేస్) మోహంలోపడి దాని వీపు మీద ఎక్కి దేశాంతరంగా తిరిగే ఆ అలవాట్లు నీ నుంచి పోయినట్లుగా కనబడటంలేదు కదయ్యా...!"

"చూడు సురేష్...నువ్వు మంచిగా నాకు దేవస్థానం చూపెట్టి, ఆ మూల హస్తప్రతిని వెతికి ఇచ్చేది చేయాల్సిందే. లేకపోతే ఇంకా పెద్దవైన కష్టాలలోకి ఇరుక్కుపోగలవు. ఆ హస్తప్రతిలో నాకు చెందిన ఫైల్‌లో లేనటువంటి లైన్ల (stanza) ను అన్నింటినీ నువ్వే కరెక్ట్‌గా ఛందస్సు, మాత్ర, గణ... మొదలైన వాట్ని చూసి రాసి ఇవ్వాల్సి వస్తది! ఇప్పుడే చెపుతున్నా కదా! పారా హుషార్" అంటూ సురేష్‌ను బెదిరిస్తున్నట్లుగా మాట్లాడుతూ రాజప్ప తమాషా చేసాడు.

కటిక చీకట్లో రైలు నిలిచిందో, ముందుకే పోతుందో అనేది సహా గుర్తు అవటం లేదు. "రాజప్పా... పాతకన్నడం (పురాతన కన్నడం)లోని కావ్యాలలో ఖాళీగా ఉన్నదాంట్లో ఏమేమి ఉంది అని శోధించి నింపేదంటే అదేమి అరటి పండు తిన్నట్లుగానే అని భావించుకొంటున్నావా? నేను, నువ్వూ చేరుకొని మనస్సుకు అన్పించిన దాన్ని నింపేసి (రాసేసి) ప్రకటించితే మన కన్నడ భాషా పండితులంతా కాసుకొని కూర్చుంటారు మన జన్మలలోని రహస్యాల్ని జల్లెడ పట్టేందుకు".


"ఇంకొక ప్రతి ఎవరి దగ్గరా లేకుండా ఉన్నందున, ఆ పండితులు మనల్ని జల్లెడ పట్టేది ఎలాగున అయ్యా? నువ్వు రాసి ఇచ్చేదే ఫైనల్ వ్యవహారం కదా...!" అంటూ రాజప్ప సురేష్‌కు సమజాయిషి ఇచ్చాడు.

"నీ దగ్గరున్న ఆ పాత కాగితాల కట్టను (ఫైల్‌ను) ఒకసారి ఇటు ఇవ్వు రాజప్ప. అదేమి విధంగా రాసాడో ఈ కవి అనేదాన్ని చూస్తాను. ఈ కవి పేరు (నామం) అదేమని చెప్పావు? మరచిపోయాను నేను" అంటూ జ్ఞాపకం చేసుకొనేందుకు ప్రయత్నిస్తూ సురేష్ ఆఫైల్‌ను తీసుకొనేందుకు ముందుకు వంగాడు.

"గురురాజ పండిత! ఇతని పేరును సహితం నేను ఇప్పటివరకూ విని ఉండలేదు ఎక్కడా. ఇతని పుస్తకాన్ని ఎడిట్ చేసి, ప్రకటించితే ఎవరికి ఏమి ఉపయోగమో... ఆ దేముడికే గుర్తు" అన్నాడు రాజప్ప.

*(సశేషం)*

## 'ఉత్తుంగ రాజు'డి కథ (ఇరవైఒకటవ భాగ)



వాన వచ్చేది ఉంటే దేవపురంలోని కొండ కోనలన్నీ మబ్బులతో కప్పబడేవి. తర్వాత మబ్బులు నిధానంగా ఆ కొండలలోని లోయలలోకి జారిపోతుండేవి. ఆ మీదట మొత్తం సహ్యాద్రి కనుమలంతా ఆ మంచు సముద్రంలో మునిగిపోయినట్లుగా ఉంటుండేవి. ఉదయపు వేళలో కూడా రెండు గజాల అవతల ఏముందనేది గుర్తుకురాదు. ఉదయపు వేళే ఇలాగున ఉంటే, ఇక రాత్రిని గురించి చెప్పేదేలేదు. రైలు భోగిలోని దీపాలు కిటికీల మూలకంగా బయటకు వెదజిమ్ముతున్న వెలుగులు సున్నాన్ని కొట్టిన గోడలమీద కాంతుల్ని ప్రసరించినట్లుగా కనబడుతుంది. కార్లు, బస్సులు లాగ దార్ని చేసుకుంటూ పోయే అగత్యం రైళ్ళకు లేనందున ఆ రైలు ముందుకు పోసాగుతుందంతే అశ్వమేథ యాగంలోని అశ్వంలాగ. రైలు నేలమీద పోతుందో, ఆకాశంలోని మేఘాల మాటున పోతుందో అనే భ్రమ వస్తుంది కిటికీ నుంచి తల బయటకు పెట్టి చూసినోడికి.

రాజప్పకు ఆ హస్త ప్రతిలోని విచారం కొరకకుండా ఉండుంటే, గురక పెట్టేందుకు సిద్ధమయ్యే వాడేమో! ఉభయ కుశలోపరి విషయాలను ఎంతసేపు మాట్లాడుకోగలరు. గురురాజ పండితుడి ఫైల్‌ను తీసి ఇస్తూ రాజప్ప అప్పుడే ఆ కాగితాలగురించి సురేష్ మెదడును కొరకసాగాడు. రాజప్ప ఇచ్చిన, ఆ పాతబడిపోయి జీర్ణావస్తలో ఉన్న ఆ ఫైల్‌ను చూసి దాన్ని విప్పితే ఇంకెక్కడ అది చూరుచూరుగా అవ్వచ్చేమో అని చదివేందుకు

విముఖుడైన సురేష్ "దేనిమీద ఈ పండితుడు కావ్య రచనను చేసాదయ్యా? దీని కథ ఏమిటి?" అని అడిగాడు.

"కొంచెం చదివి చూడవయ్యా కన్నడ పండితుడా! ఎం.ఎ.లో ప్రొఫెసర్ గార్కి ప్రతిపదార్థాన్ని చెప్తుండే వాడివి కదా! ఇప్పుడు దీన్ని విప్పి చదివితే ఇంకా ఎక్కడ నా తలకు కట్టబెడ్తానో అనే భయమా? ఆ పుస్తకాన్ని చదివి మాకూ కొద్దిగా కథను చెప్పు. నాకూ దాని మూలకథ కరెక్ట్‌గా తెల్వలేదు" అంటూ రాజప్ప పేచీ పెట్టాడు.

"ఔనయ్యా... ఎడిట్ (సంస్కరించి) చేసి ఇస్తానని, ఆ పుస్తకాన్ని పట్టుకొన్నోడివి నువ్వు. నీకే కథ సరిగా గుర్తులేదంటే ఇక అయిపోయినట్లే. కన్నడ సాహిత్యాన్ని చదివేందుకు ఐదు సంవత్సరాలుగా శ్రమించిన మీదటా ఇలాగున మాట్లాడితే మర్యాద ఉంటదటయ్యా? ఆ పాత కాగితాలు ఇంకేంటి ధూళుగా అయ్యేటట్లుంది కదా! దీన్ని పది సార్లు విప్పి మూసేస్తే గురురాజ పండితుడి కావ్యం, పండితుల ఊహలలో మాత్రమే నిల్చిపోగలదు. అందుకే దాని కథ ఏమిటి అని సంక్షిప్తంగానైనా చెప్పమని అడుగుతున్నాను మిత్రమా."

"మామూలు కథే మిత్రమా! అది అకస్మాత్‌గా నాశనం అయిపోయినా కన్నడ సాహిత్యానికి ఏమి అదెంతగానో అపార నష్టం కలగొచ్చునని నేను మాత్రం భావించుకొనేది లేదు సుమా...! దాని కథ సాధారణమైన జైన సాహిత్యానికి చెందిన కథే అది. ఒక రాజు ఉంటాడు. అతని ఆస్థానంలో ఒక నర్తకి ఒక రోజు నృత్య ప్రదర్శన చేస్తది. ఆ రాజు ఆమె నృతాన్ని చూస్తూ చూస్తూ అతనిలో ఆమె మీద అనురాగం కలుగుతది. అయితే, ఆమె తన నృత్యంలోనే ఎల్లప్పుడూ లీనమై ఉండేది. రాజు నుంచి వచ్చిన అనురాగానికి ఆమె ఏ రీతిలోనూ ప్రతి క్రియను చూపించేది లేదు. రాజు ఎలాగైనా చేసి ఆమెను జయించాల్సిందే అనే హఠం పెట్టుకొని, తన సంపదను, రాజ్యాన్ని సమస్తాన్ని ఒకొటొకటిగా వదిలేస్తూ ఆమెకని పరితపించసాగాడు. చివరికి ఒక రోజున ఆ నర్తకికి రాజులోని ప్రీతి, త్యాగం మొదలైనవన్నిట్నీ చూసి మనస్సు కరిగి ప్రేమించటాన్ని చేస్తది. అప్పుడు ఆమెకు ఒకటి గుర్తొతది. రాజు ప్రేమిస్తుంది తనను కాదని, తన శిరోజాల సిగలో ఉన్న ఎర్ర రాయినే (కెంపు మాణిక్యాన్నే) అనేదే ఆమెకు తెలుస్తది. దానికోసమనే రాజు ఇంతగా పరితపిస్తున్నాడని ఆమెలో అసహనం కల్గుతది. ఆ మాణిక్యాన్ని ఆమె ఇచ్చివేయగా, అప్పుడు రాజుకు జ్ఞానోదయం అవుతదట! ఈ మాణిక్యాన్ని పొందేందుకు పడిన శ్రమను కైవల్య (మోక్ష) ప్రాప్తి కోసం చేసియుండుంటే, ఈ వేళకు తనకు పరమపదమే (వైకుంఠమే) దొరికియుండేది కదా అని అనుకొంటూ తక్షణమే ఆమె పాదాల చెంతే తపస్సుకు కూర్చుని నిర్వాణాన్ని పొందుతాడట. ఇది నేను చదివినప్పుడు తెల్సుకొన్న కథ. ఈ రాజు జైనమునిగా మారి నిర్వాణంను పొందిన స్థళమే 'అమ్మాడల' దేవస్థానం ఉండే జాగ అయ్యుండొచ్చని నేను ఊహిస్తున్నానయ్యా... ఇదేమి అమోఘమైన సాహిత్యమైతే కాదులే. మన 'వడ్డారాధన'లో ఈ తరహాగా మునుల కథలు, దీనికన్నా బాగుగా ఉన్నవి కావాల్సినన్ని

ఉన్నవి కదయ్యా. స్కూల్ పిల్లల పాఠ్యపుస్తకంకని దీన్ని తప్పని సరిగా చదివించాల్సిందేగాని, డబ్బు పెట్టి పుస్తకాన్ని కొని దీన్ని ఎవరు చదువుతారయ్యా...? నేనంటూ ఒకటిన్నర లక్ష ఆశకని దీన్ని పట్టుకొని తిరుగుతున్నాను తప్పితే, దీన్ని పరీక్ష కోసమని నిర్భంధంగా చేసియున్నా... సత్యంగానే చెపుతున్నాను అయ్యా... నేనైతే చదివేది లేదులే" అంటూ రాజప్ప గురురాజ పండితుడి కావ్యంలోని కథను సూక్ష్మంగా చెప్పి ముగించాడు.

సురేష్‌కు కథను వినగానే ఆశ్చర్యం కలిగింది. ఈ కవి పేరును చూస్తుంటే ఇతను బ్రాహ్మణుడిగా అన్పిస్తుంది. అలాగైతే ఇతను ఈ జైనులకు చెందిన కథను ఎందుకు రాసాడు. అదీ జైన సంస్కృతి నశించిపోయి, మహమ్మదీయుల పరిపాలన కూడా అంతమైపోతున్న కాలంలోని ఇతను, తనకన్నా వేల సంవత్సరాల క్రితం (పూర్వం) 'వడ్డారాధన'లోని సాంప్రదాయబద్ధమైన కావ్యం లాగనే ఎందుకు రాసాడు? మొదలైన వాట్ని సురేష్ యోచించుతుంటే, అప్పటికప్పుడు తను గౌరికి తండ్రైన విఠలరై వద్ద పనికని జేరినప్పుడు చూసిన ఇదే విధమైన ఫైళ్ళు గుర్తుకు రాసాగినవి. తక్షణమే ఆ ఫైళ్ళను రచించిన కర్తృ యూరోపియన్ దొర ఉల్లేఖించిన కవి పేరుకని మనస్సులో వెతుకులాట ప్రారంభమైంది.

ఒకే ఒక క్షణంలో ఆ యూరోపియన్ ప్రస్తావించిన 'జిరాజకవి' ఇంకెవరో కాదు... అతను గురురాజకవే అయ్యుండొచ్చని సురేష్ మనస్సులో బలంగా నాటింది. ఆ యూరోపియన్ ఇంగ్లీష్‌లో జియు అని రాసిన స్పెల్లింగ్‌ను (spelling) అతని గొలుసు కట్టు రాత మూలాన నేను జిఇ అని చదువుకొని 'జిరాజకవి' అని భావించుకొన్నాను! ఆలోచిస్తూ ఆలోచిస్తుండగా సురేష్ అనుమానాలు స్పష్టం అవుతూ కొంచెం సేపట్లోనే నిస్సందేహంగా గురురాజు కవినే ఆ యూరోపియన్ తన డైరీలో రాసుకొని ఉంటాడని నిర్ణయించుకొన్నాడు. సురేష్ దీని మీద యోచిస్తుంటే, ఆ రాజప్ప ఏదేదో దాన్ని ఆ కవిని గురించే చెప్పుకొని పోసాగాడు. అయితే తన మెదడులో మెరిసిన దాని మీద గాఢంగా యోచిస్తున్న సురేష్‌డి చెవిలోకి ఆ రాజప్ప మాటలు చేరనేలేదు.

అలాగైతే ఇతని (గురురాజపండితుడి) కావ్యాన్ని చదివి చూడాల్సిందే. ఏమైనా కుతూహలభరితమైన సంగతులు ఈ కావ్యంలో ఒకటైనా ఉండే ఉంటది అని సురేష్ మైండ్‌లోనే నిశ్చయించుకొన్నాడు.

సురేష్ అంతర్ముఖుడిలాగ ఏదో దాన్ని యోచించుకొంటూ, చెపుతున్న మాటల్ని చెవిలోకి వేసుగోకుండా కూర్చున్నది రాజప్ప గమనంకు వచ్చినట్లుగా కనబడింది. అతను ఆ మాట ఈమాట పలుకుతూ చివరిగా గౌరి వైపుకు తిరిగి మాట్లాడేది చేయసాగాడు. సురేష్ తన ఆలోచనలలోనే నిమగ్నమైయ్యాడు. రాజప్ప గౌరి వైపుకు తిరిగి తమ స్టూడెంట్ లైఫ్‌లోని జ్ఞాపకాలన్నింట్నీ విపులంగా గౌరికి చెపుతుంది సురేష్ గమనంలోకి రాలేదు.

సురేష్ గాఢంగా ఆలోచించినట్లుగా, పాత గురుతులలోని లోతులలోకి మునిగినట్లుగా, అతని వర్తమానం (present time) లోని సమస్యలన్నీ దాగుకొని భయంలోని దిగుళ్ళన్నీ తగ్గిపోయి, లెక్కాచారంకు దొరికే అంకెలుగా, సంఖ్యలు లాగ కనబడినవి. ఏమైనాకానీ... ఈ గురురాజకవి రాసిందేమిటో ఒకసారి చదువుదాం అని ఆలోచిస్తూ ఆ కాగితాల కట్టను (ఫైలును) మెల్లగా విప్పాడు. మందపాటి(దళసరి) కాగితంలో రాసి, మడతల మడతల పుస్తకమన్నట్లుగా మడిచిపెట్టి కట్టినట్లుంది ఆఫైల్. దాన్ని విప్పినప్పుడు, దాన్ని ఎడిట్ చేసేది పెద్ద తలనొప్పి అని రాజప్ప అన్నది సరిగానే అన్పించింది సురేష్‌కు. అనేక పేజీలను చెదలు తిన్నవేమో... అక్కడక్కడ కంతలు పడియున్నవి. అంచులు అక్కడక్కడ చిరిగి జూలు జూలుగా ఉంది. దాని స్థితి చూస్తే, దాన్ని నకలుగా చేయకుంటే, దాని ఆయుష్యు కొన్ని రోజులు మాత్రమే అనేటట్లుగా ఉంది. దాని మొదట్లోనే "గురురాజకవి విరచిత ద్విసంధాన కావ్యం"అనేదాన్ని చదువుతూ సురేష్ ముందుకే సాగాడు

ఇద్ద నరసను రణ కదుగలియు
అరిశిర కఠోరను అసీమ
పరాక్రమి నా మన్నృప ధీర నుత్తుంగ రాజ
హేరడవిగళ ఉత్తుంగ శిఖరగళ
గిరి గహ్వర గళొడల విశాల
వారధియ విస్తార దూళు తుళునాడ రాజ్యదలి

శాంత కఠోర స్థిత కరుణా
రౌద్రాది సరస భరిత కావ్య
దొలు నడెదు దనుదినద నృపనిళెయ ఒడ్డోలగ
ఆస్థానదలి నెరెదు దున్నత
కవి వరేణ్యర పండితోత్తమర
సరస సన్నిధి యొళల్లి అగణిత నృత్య సల్లాప

సురేష్ అప్పటికప్పుడే ఆ పుస్తకాన్ని (ఫైల్‌ను) చదివే దాన్లో విలీనమైయ్యాడు. గురురాజకవి తుళునాడులో ఉత్తుంగరాజుడి ఆస్థానంను, అతని రాజ్య విస్తారాన్ని, దాని సరిహద్దులైన అరబ్బి సముద్రాన్ని, సహ్యాద్రికనుమలలోని దట్టారణ్యాన్ని, గిరి శిఖరాలను వర్ణిస్తూ ముందుకు సాగుతుంటే అదెంతో సాహిత్య మౌల్యాలున్న కృతి కాదని అన్పించినా, ఆ గురురాజకవి వాడిన శ్లేష, గమక, ప్రాసానుప్రాస మొదలైన వాట్ని ఉపయోగించుకొన్న దానిలో చూపించిన పాండిత్యం మాత్రం అమోఘంగా సురేష్‌కు అన్పించింది. అయితే ఈ విధంగా చిత్రమైన కవితల కసరత్తులను చేసే కవుల మీదగాని, సాహిత్యం మీదగాని

సురేష్‌కు అంతటి ఆసక్తేమి ఉండేది లేదు. పదాన్ని చీల్చకనే చరణాల్ని మాత్రం నిర్దేశించి, బారుగా రాసుకొంటూ వెళ్ళిన గురురాజకవిలోని కావ్య రచనా విధానమంటూ అతడ్ని సులలితంగా చదివేందుకు ఎంతో కష్టాన్ని కలిగించసాగింది.

ఏదో ఒక పద్యాన్ని చదువుతూ, దాన్లోని పదాలను విడదీస్తూ అర్థం చేసుకొంటూ చదివేందుకు సురేష్ హైరాణా పడుతుంటే, అతనికి హఠాత్తుగా మెరిసింది ఒకటి! ఇది లిపికారుడి తప్పుకాదు. కవే ఉద్దేశ పూర్వకంగా ఇలాగున రాసాడు! చదివేవాళ్ళు వేరే వేరే రీతిగా పదచ్ఛేదంను చేసేలాగున ఈ కావ్యం వేరే అర్థాన్ని ఇస్తది! అందుకే ఈ కవి దీని ప్రారంభంలోనే ద్విసంధాన కావ్యం అని చెప్పుకొన్నాడు. అలాగైతే ఇది కొంచెం క్లిష్టమైన కావ్యమేకదా...! రాజప్ప చెప్పినట్లుగానే ఇది కేవలం ఉత్తుంగరాజు జైన మునిగా కైవల్యాన్ని పొందిన కథ మాత్రం కాదు!

అలాగైతే ఈ కావ్యంలో ఇంకేమి అర్థం ఉంది! రాజప్ప చెప్పిన కథలోని పూర్వగ్రహ దశ నుంచి అది నాకు తెల్వటంలేదు! ఈ కావ్యాన్ని ఏ ఛందస్సులో రాసాడో? షట్పదిలోనా? సరళమైన రగళిలోనా? వృత్త కందంలోనా? సాంగత్యంలోనా? చదువును ముగించి ఎన్నో మాసాలు అయినందున ఇప్పుడు ఆ పాత చదువునంతా జ్ఞాపకంలోకి తెచ్చుకొనేది ఎలాగున? ఎక్కడో ఎలాగునో పదచ్ఛేదాన్ని బదలాయింపు చేస్తే వేరే అర్థాలు వస్తవి కదా...! కొద్దిగా బుద్ధికి కసరత్తు చేయించాల్సి ఉంటది.

సురేష్‌కు విచిత్రంగా అన్పించింది. ప్రపంచమంతా శేషప్ప గారి విచిత్ర అద్దంలోని ప్రతిబింబం అన్నట్లుగా కనబడుతుంది కదా... అంటూ యోచించుకోసాగాడు. ఈ గురురాజకవికి చెందిన విచిత్ర కావ్యాన్ని ఏ తరగతికని ఎవరు పాఠ్యపుస్తకంగా చేయగలరని ఒకటిన్నర లక్ష ఇచ్చి, ఈ రాజప్పనుంచే ఎడిట్ చేయించుతున్నారు? ఇతను ఎందుకు దీన్ని మోసుకొని 'జుగారిక్రాస్'లో తిరుగుతున్నాడు! రాజప్ప తను వచ్చిన దాన్కి చెప్పిన వివరణ సురేష్‌కు అదంతగా సమాధానాన్ని ఇవ్వలేదు. ఈ రోజు ఉదయంనుంచి సురేష్‌కు కలిగిన రహస్య మయమైన అనుభవాలలోని సందర్భాలలో అతను ఆలోచించుకొంటున్నందునో ఏమో, అతని చేతిలో ఉన్న గురురాజకవికి చెందిన కావ్యం కూడా ఏదో రహస్యాన్ని దాపెట్టుకొన్న దానిలాగ నిగూఢమై కనబడసాగింది.

నిధానంగా పోతున్న రైలు ఆ ముగ్గురికి నిలిచిందని అన్పించి, సురేష్ చదివేదాన్ని నిల్పేసి, ఆ కావ్యం నుంచి దృష్టిని ప్రక్కకు మరల్చి రాజప్ప, గౌరి వైపుకు చూచాడు. ఆ రైలు మార్గంలోని పర్వతాల నడుమ 'కుమరి' అనే స్టేషన్ ఒకటుంది. ఆ స్టేషన్‌నుంచి 'కుమరి' అనే ఊరు పదకొండు మైళ్ళ దూరంలో ఉన్నా, ఆ స్టేషన్‌ను మరింకే పేరుతో పిల్చేది తెల్వక దానికి 'కుమరి' అని పిలిచేది వాడుకగా అయ్యింది ప్రయాణికులకు. అక్కడ ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు ఎవరూ ఉండేది లేదు. అయినా ఆ స్టేషన్‌లో దొరికే మసాలాదోసె, ఇడ్లీలకు ప్రశిద్ధమైయుంది. ఆ స్టేషన్‌లోని హోటెల్‌కు యజమానైన ఉడుపి

బ్రాహ్మణుడు రైలు సిబ్బంది అందరికీ ఉచితంగా టిఫిన్‌ను చాలన్నంతగా తినబెట్టున్నందున రైలు తప్పని సరిగా అక్కడ ఆగేది. నోటి చపలాన్ని ఆపుకోలేని ప్రయాణికులు కేవలం ఒక గ్లాసు కాఫీని తాగుదామని దిగినోళ్ళు, అక్కడ దొరికే వేడి వేడి వడలకు, దోసెలకు, ఇడ్లీలకు మోహ విహశులై ముమ్మందు ప్రయాణంలో మంచి టిఫిన్, కాఫి దొరుకుతదో లేదో అనే ముంజాగ్రత్తతో, అక్కడ వండిన అన్ని ఐటంల రుచిని చేస్తూ (తింటూ) సాగిపోయేది ఆ రైలు మార్గంలోని ఒక సాంప్రదాయమన్నట్లుగా నడుస్తుండేది.

రైలు నిల్చిందని అన్పించినందున బహుశః 'కుమరి' స్టేషనే వచ్చి ఉండొచ్చని సురేష్ భావించుకొంటూ రాజప్ప వైపుకు తిరిగి "మహాశయా... ఉదయాన్నుంచి తిండిలేదు. కడుపులో ఆకలి 'రాగం, తానం, పల్లవి'తో ఉంది. ఈ 'కుమరి' స్టేషన్‌లో టిఫిన్లను చేసి మాట్లాడుకొందాం. మీ ఇద్దరికీ భోగిలోకే టిఫిన్ పంపిస్తాను. వానలో మనమందరం దిగి ఎందుకు నానాలి" అంటూ లేచి, స్టేషన్ వచ్చిందేమోనని డోర్ వైపుకు తిరిగాడు.

"ఏమి స్టేషన్ సురేష్? దేవపురాన్ని వదిలి ముందుకే సాగిందటయ్యా ఈ పాడు రైలు? చుట్టూరా మంచు ముసుగేసుకొన్నందున మనకు దేవపురంలోని పెద్ద బజారులో ఉండే దీపాలు కనబడుటలేదు అంతే. మంచు ముసుగుతో కప్పేయబడిన ఈ కటిక చీకట్లో, భోగిలోపల కూర్చుని ఎక్కడెక్కడికో వెళ్ళినట్లుగా ఏదో స్టేషన్ వచ్చినట్లుగా నువ్వు కలల్ని కంటున్నావు. కూర్చో కూర్చో" అంటూ రాజప్ప సురేష్‌ను హాస్యమాడాడు. సురేష్ భోగీకున్న తలుపును తెర్చి బయటకు చూసాడు. ఏ స్టేషనూ కనబడలేదు. స్టేషన్‌కు చెందిన సిగ్నల్ లైట్లు కూడా దూరంలో ఎక్కడో మిణుకు మిణుకుమంటూ కనబడలేదు. క్రింద నున్న అగాధమైన లోయల నుంచి 'గొ' అనే గంభీరనాదం, ఆ లోయల అస్థిత్వాన్ని శబ్దాల మాత్రంగా సూచిస్తుంది. డోర్ వద్ద నిల్చిన సురేష్‌కు రైలు మెల్లగా ముందుకుపోతుందని అన్పించింది. రాజప్ప చెప్పినట్లుగా నిల్చిన చోటే నిల్చి జుగు జుగు సౌండ్లను చేస్తూ రైలు మనల్ని భ్రమాలోకంలోకి మ్రోయకుండా ఉంటే ఎలాగుంటదో అని మనసులోనే కల్పించుకొంటూ డోర్‌ను మూసాడు సురేష్.

"ఏమయ్యా రైలు వెళ్తా ఉందా?" అన్నాడు రాజప్ప.

"వెళ్తాఉంది"


"వెనుకకా... ముందుకా?"

"ఈ రైలును ఇంతగా కొట్టిపారేస్తున్నావు కదయ్యా"

"మరింకేమి చేసేది. మా 'నాగమంగల'లోని రోడ్ రోలర్ దీనికన్నా జోరుగా వెళ్తదయ్యా తెల్సుకో మంచిగా ఫర్ యువర్ ఇన్‌ఫర్‌మేషన్" అంటూ రాజప్పరైలు వేగాన్ని తాబేలు పరుగులాగ భావిస్తూ ఇంకాస్తగా తిట్టసాగాడు.

*(సశేషం)*

# రత్నమాల (ఇరవైరెండవ భాగం)



మందలెయ బిళి నొరెయ తుహిన
మదగజ గమన దందదలి నెరె
బందళింద్ర నమరావతిగె తిరెయ మోహిని యాలు
అందదలి పెర్బండ కుచగళ సుర
సుందరియు...!...!
అంద వేనంబె శృంగ శృంగారశిఖియ పరియ

కావ్యాన్ని చదువుతున్న సురేష్‌డి రసాస్వాదనలోని 'సుందరియు' అనే పదం తర్వాత చెదలు తిన్నదో ఏమో అంత బారుకూ కంతలు (బెజ్జాలు) పడినందున రసభంగం అయినట్లుగా తలెత్తి మాట్లాడుతూ ఉన్న గౌరి, రాజప్ప వైపుకు చూసాడు.

"ఏమయ్యా, కావ్యాన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నట్లుగా ఉంది" అంటూ సురేష్ తలెత్తినదాన్ని చూసి అన్నాడు రాజప్ప.

"ఏమండి.. అంత గొప్పగా ఉంటే మాకూ ఒక శాతమైనా చదివి చెప్పండి" అని గౌరి కుతూహలంగా అడిగింది.

"మంచిగానే ఉంది. అయితే దీన్ని అందరెదురు చదివేటట్లుగా లేదు గౌరి. ఇది ఏమైనా వాళ్ళలో వాళ్ళే చదివి ఆనందాన్ని పొందే కావ్యం ఇది" అన్నాడు సురేష్ తమాషాగా.

రైలు నిధానంగా ముందుకే పోతుందని తెల్సిన మీదట మరలా కూర్చొని సురేష్ గురురాజ పండితుడి కావ్యాన్ని చదివేందుకు నిమగ్నమైయ్యాడు. గురురాజకవి కావ్యాన్ని అంతిమంగా వైరాగ్య ప్రతిపాదనకు ఉపయోగించుకొన్నా, కావ్యమంతా శృంగారపథంలోనే సాగిపోయి ఉంది. ఉత్తుంగ రాజుడి ఆస్థానంకు వచ్చిన మహానర్తకి లోని అంగాంగాల సవివర వర్ణనకే అతని కావ్యంలో ఎక్కువభాగం కేంద్రీకరించబడింది.

"అంతటి 'ఏ' సర్టిఫికేట్ వర్ణనలు ఏమున్నవి దాన్లో? ఒకింతగా మామూలు కవి చెప్పినట్లుగానే కుచ నితంబ వర్ణనలు ఉన్నవి. అవన్నీ మన పాత కవులలో ఎవరికీ లేదు ఈ అంటురోగం (స్త్రీని భోగమైనదిగా వర్ణించేది)? పంపకవి నుంచి నారణప్ప వరకూ అందరిలోనూ ఖాళీ దొరికితే చాలు కుచ నితంబాల వర్ణనకే దిగేటోళ్ళే కదా...! నువ్వు చెప్పేదాన్ని చూస్తుంటే, నీకేవో కొత్త అర్థాలు తెల్సినట్లుగా ఉంది. ఎవరికి తెల్సు మహాశయా? బ్రహ్మచారులకు ఒకరీతిలో అర్థం, వివాహమైనోడికి ఒక విధంగా అర్థం వచ్చేటట్లుగా రాసాడో ఏమో!"అంటూ రాజప్ప తమాషా చేసాడు.

"నువ్వు చెప్పేది కరెక్టే. నువ్వు వివాహం చేసుకొని ఆ తర్వాత ఎడిట్ చేసేది మంచిది రాజప్ప. లేకపోతే ఆ కవి చెప్పే డిటేల్స్ అన్నీ నీకు ఎలాగున గుర్తొతవయ్యా? చెప్పు" అంటూ రాజప్ప నుంచి వచ్చిన మాటల్నే ఆయుధంగా మలుచుకొని తమాష చేసాడు సురేష్.

"ఊరుకో అయ్యా. ఈ గురురాజ కవి కొద్దిగా సెక్స్ పర్వర్ట్ (Pervart) తరహాగా కనబడుతున్నాడు కదయ్యా. ఈ కామాంధుడైన కవిని అర్థం చేసుకొనేందుకనే నేను వివాహం చేసుకని పిల్లాజెల్లాను పొందాల్సి ఉందా? అతను కుచాల్ని బృహత్ గాత్రంలో ఉండే శిలలులాగ, కొండశిఖరాలుతో కూడా పోలుస్తున్నాడు కదా. ఇప్పుడు నువ్వు వివాహం చేసుకొని గృహస్తుడిలాగ ఉన్నావు కదా... ఏమి మెరిసింది కొత్త అర్థం... నీలో?" అని మొరటు మొరటుగా సురేష్‌తో రాజప్ప వాదానికి దిగినోడు మరలా ప్రక్కన గౌరి కూర్చుని ఉన్నదాన్ని గమనించి ఉత్తిగనే ఉండిపోయాడు.

"ఏమిటండి... ఏ కాలం నుంచైనా ఇదే అన్నట్లుగా కనబడుతుంది కదా...మహిళను భోగవస్తువులాగ ఉపయోగించుకొనేది..." అంటూ గౌరి కొత్తగా స్త్రీవాదం ఒకదాన్ని వివాదంగా మలిచేందుకు సిద్ధమైంది. అయితే ఆ లోపలే సురేష్ మరలా ఆ ఫైల్‌లో మునిగిపోయినదాన్ని చూచి మిన్నకుండిపోయింది.

రాజప్ప కోపంగా కుచ నితంబాల్ని పెద్ద శిలలులాగ, గిరి శిఖరాలు లాగ కవి వర్ణించినదాన్ని ఆక్షేపించిన ధోరిణికి, సురేష్ మనస్సులో ఏవేవో నూరారు విచిత్రమైన ఆలోచనల్ని ప్రచోధించినవి. గురురాజ కవి బారుకూ ఆనర్తకిలోని హావభావాల్ని, నడకను, తళుకును, వయ్యారాన్ని...మొదలైన వాట్ని కేవలం నదికి చెందిన ఉపమానాలలోనే

చెప్పుకుంటూ వెళ్ళింది సురేష్‌కు ఆశ్చర్యంగా కనబడింది. ఆలోచిస్తే ఇది కేవలం కవికి తన సమయాన్ని లేకపోతే రాజప్ప చెప్పినట్లే కవికి చెందిన సెక్స్ పర్వర్షన్ గాని కాదనేదే అతని (సురేష్) మనస్సు చెపుతుంది. ఏదో రహస్య సందేశాన్ని వెతుకుతూనే సురేష్ చదువుతున్నాడు ఆ కావ్యాన్ని. ద్విసంధాన కావ్యం అనిన మీదట ఈ కవి చెప్పిన ఉపమాన ఉపమేయాలన్నిట్లోనూ ఇంకేమైనా అర్థాలు ఉండొచ్చేమో కదా! సురేష్ మనస్సు ఒకే విధంగా చింతిస్తుంది. ఏమైయుండొచ్చు? రాజప్పను అడిగితే ఏమీ సుఖం లేదు. వీటన్నిట్లో ఇతను కొద్దిగా అవివేకే. ఎందుకంటే ఈ రీతిలోని గూఢార్థాల పద్యాల్ని రాస్తున్నారనే ఇతను (రాజప్ప) నవ్యకావ్యాల్ని, కన్నడ భాషలోని నవ్య కవులను నోటికొచ్చినట్లుగా తిట్టుతుంది ఉందికదా అనేదాన్ని ఆలోచిస్తూ మనస్సులోనే నెమరేసుకొంటున్నప్పుడు సురేష్‌కు ఒక యోచన మెరుపులాగ మెరిసింది. గురురాజ కవి నర్తకిని నదితో పోల్చుతున్నాడో లేకపోతే నదినే నర్తకితో పోల్చుతున్నాడో! ద్విసంధాన కావ్యం అనిన మీదట ఇతను (కవే) ఇక్కడే ఏదో కనికట్టు (కరామత్తు) చేసాడు కదా! అయితే ఏ నది ఇది. లేకపోతే ఈ నర్తకి పేరేంటి?

“అవును కదా రాజప్ప... ఈమె నర్తకే అనేది సరేలే. అయితే ఎవరయ్యా ఈమె? ఈమె పేరేంటి? ఈమె రంభయో... ఊర్వశియో? లేకపోతే నరులకు పుట్టిన మహిళనా. ఏవి లేవుకదయ్యా వివరాలుగా?” అంటూ మరలా రాజప్పతో సురేష్ మాటలను ఆరంభించాడు.

“ఏమిటయ్యా? ఎంతో సీరియస్‌గా చదువుతున్నట్లుగా ఉన్నావు కదయా! నువ్వు దాన్ని (ఆ ఫైలును) రిపేరి చేసి ఇస్తే నీకూ పర్సెంటేజ్ ఇస్తానయ్యా? నా హాస్టల్ బిల్‌ను కట్టిన ఋణం ఇకనూ నా మీదే ఉందికదయ్యా...”

“నీ బాకీని వసూలు చేసేదాన్ని అటుంచు. ఈమె పేరేంటి అని అడుగుతుంటే ఎంథటిదో పాత పురాణాన్ని చెపుతున్నావు కదా” అంటూ సురేష్ రాజప్పడి పిల్ల చేష్టల మీద అసమాధానంతో గొణిగాడు.

“ఎవరికి తెలుసో ఆమె పేరు? జైనుల కత అయినందున ఆమె పేరు నీలాంజనో, రత్నప్రభో అయ్యుండొచ్చు. కొద్దిగా నిశితంగా చూడు. ఆ కాగితాలలో ఆ పేరును ప్రస్తావించలేదా. నేను ఆమె పేరును చదివింది జ్ఞాపకంలో లేదు. ఇంతకీ ఆమె పేరును కట్టుకొని, నీకేమి ఒరిగేది ఉంది. ఎవతో ఎక్స్ అని పిలుచుకో. అదేమి నీకంతగా ముఖ్యమా” అంటూ రాజప్ప ఉత్తరించాడు. అతనికి ఆమె పేరు గురించి అంతగానైన ఆసక్తి ఉన్నట్లు లేదు.

అదెందుకో సురేష్‌కు ఆమె పేరును తెల్సుకొనేది ముఖ్యమని అన్పించింది. మొత్తం కావ్యాన్ని సరసరా తిరగేసాడు. ఎక్కడా ఏ మూలలోనూ ఆ నర్తకి నామధేయం మాత్రం

లేదు. అన్నిటికన్నా కావ్యంలోని ప్రారంభంలో నర్తకి పాత్రను కావ్యంలోకి ప్రవేశపెట్టినప్పుడూ ఆ నర్తకి పేరు లేదు. కావ్యాన్ని అక్కడక్కడ చెదలు తిన్నందున ముక్కలు ముక్కలుగా అయిన చోటులలో ఆమె పేరు ఉంటదేమోనని అనుమానిస్తూ, ఒక పద్యంను పురుగులు (చెదలు) తినిన చోట, కంతలు (బెజ్జాలు) ఏర్పడిన చోట కళ్ళలో కళ్ళు పెట్టి పరీక్ష చేసాడు. సురేష్‌లో అనుమానం జోరైంది! ఆరు మాత్రాగణంతో ఒక పదం ఉండాల్సిన చోట రంధ్రం ఉంది. ఇక్కడ ఈ రంధ్రంలోనే ఈ నర్తకి కాకపోతే ఈ నదిపేరు ఉండాల్సి ఉంది. అలాగైతే ముందెక్కడైనా ఇదే విధంగా బెజ్జాలు పడిన చోట పరీక్షిస్తాను అనుకొంటూ మూడు పుటల్ని (పేజీలను) ముందుకే జరిపి మరొక చోట కంతపడియున్న చరణాన్ని నిశితంగా పరీక్షించాడు. కరెక్ట్! ఇక్కడా ఆ పేరు ఉండాల్సిన జాగాలోనే ఆ భాగం చిరిగిఉంది. అలాగైతే ఇది పురుగుల నుంచి (చెదలనుంచి) తిన్నది మాత్రం కాదు! పురుగులే తినియుంటే అవి తిన్నబారుకూ అన్ని పేజీలలోనూ ఒకేచోట కంతలు పడి ఉండాల్సిఉంది. పురుగులు (చెదలు) ఎక్కడైనా పేజి పేజీలలోకి విడి విడిగా దూరుకొని, ఎంచుకొని నిర్థిష్టమైన పద పదాల్నే వెతికి తింటవా? అంతేకాదు ఈ కాగితాల లోపల ఉండే రంధ్రాల బారు, వెడల్పులను చూస్తే ఆరు మాత్రాగణంలోని ఏదో ఒక పదాన్ని (word)ను మాత్రమే గుర్తుకు రానట్లుగా నాశనం చేసారు! ఏదో రహస్యం ఉంది దీన్లో! ఈ ద్విసంధాన కావ్యంకు ఇంకొక అర్థం స్ఫురించేటట్లుగా చేసేదే ఈ కాగితాల కట్టలోని కొన్ని పదాలను తీసేసిన ఉద్దేశంగా ఉంది కదా! ఏమై ఉండొచ్చు ఆ ఉద్దేశం? ఎందుకు అలాగున చేసి ఉండొచ్చు? రాజప్పతో సమాలోచన చేయాలని తలెత్తినోడు హఠాత్తుగా జాగరూకుడైయ్యాడు. ఉదయం నుంచి తన బుద్ధి అంతా కంగారు కంగారుగా అయ్యినట్లుగా జరిగిన రహస్యమయమైన ఘటనలు అన్నింటిలోని మూలాధారం, దీన్లోనే (ఈ కావ్యంలోని నిగూఢత్వంలోనే) ఎక్కడో ఉందనేది అన్పించినందున సురేష్ దాని గురించి సమాలోచనను అతనితో (రాజప్పతో) చేయకుండా నోటిని గట్టిగా మూసేసుకొని రైలు భోగీలోని కిటికీకి బయట ముసుగేసిన మంచును తీక్షణంగా చూస్తూ, తాను అనుకొంటున్నది సరియేనా అని సింహావలోకనాన్ని చేసుకోసాగాడు. అతనికి నిధానంగా రాజప్పడి కార్యం, ఉద్దేశాల మీద సూక్ష్మ అనుమానాలు ప్రారంభమైనవి.

సురేష్‌కు తాము మోసుకెళ్ళి అమ్మిన యాలకుల్ని వెర్రి వెర్రిగా డబ్బు పెట్టి (రేటు పెట్టి) ఖరీధించిన జీవన్‌లాల్ సృష్టించిన రహస్యానికి, ఈ రాజప్ప గురురాజ కావ్యాన్ని మోసుకొంటూ 'అమ్మాడల' దేవస్థానంను వెతికి తిరిగే దానికి, నిగూఢమైన అంతరార్థాలతో ఉన్న కావ్యంగా గురురాజకవి కావ్యం కనబడుతున్న దానికి ఎక్కడెక్కడి నుంచి సంబంధం? ఇదంతా నాలోని అతి బుద్ధితనం నుంచే అవాంతరాలుగా ఉన్నవే తప్పితే మరింకేమి

కాదు అని మరొక పార్శ్వంలో అనిపించింది. అయితే...ప్చ్! మరలా యోచించుతుంటే వీటి నడుమ ఏదో ఒక చిన్న సంబంధంలోని గీత (రేఖ) ఉంది అనే అనుమానం కలుగుతుంది కదా... మరలా సురేష్‌కు!

ఎందుకు నా మనస్సు అన్నిట్నీ రహస్యమైనవిగా, నిగూఢమైనవిగా అర్థం చేసుకొంటున్నవి? ఉదయం నుంచి నేను ఎదురించాల్సి వచ్చిన విచిత్ర సన్నివేశాల దశనుంచి నాకు ఒనగూడిన భ్రాంతే ఇది? రాజప్ప మీద ఎందుకు నాకు అనుమానం ప్రారంభమైంది. 'జుగారిక్రాస్'కు చెందిన ఏదో చీకటి వ్యాపారంకు సంబంధం పొంది ఉన్నందునే ఇతను ఇక్కడ తిరుగుతూ ఉండొచ్చేమో? వెళ్తున్న రైలులో మేమున్న భోగిలోకి ఇతను ఎక్కిందాట్లో అది ఆకస్మికంగా జరిగిఉండొచ్చు. ఎందుకంటే మేము రైల్లోనే పోదామని తీర్మానించుకొందే చివరి గడియలో. దాన్ని ముందుగానే రాజప్పకు ఎవరూ తెలిపేందుకు సాధ్యమే లేదు. అయితే ఈ గురురాజు కవికి చెందిన కావ్యాన్ని ఒకటిన్నర లక్ష ఇచ్చి ఇతని చేతినుంచి ఎడిట్ చేయించేదాన్లో సత్యాంశం ఎంతగా ఉంటది? ద్విసంధాన కావ్యాన్ని ఏ తరగతికీ (క్లాస్‌కూ) పాఠ్యపుస్తకంగా చేసేందుకు కష్టమే కదా...! అతను దీని గురించి చెపుతుంది నిజమో అబద్ధమో? రాజప్ప మా భోగిలోకి ఎక్కింది నిజంగానే ఆకస్మికమే అని అనుకొంటే మిగిలిన అతని మాటలన్నిట్నీ మేము నమ్మొచ్చని కనబడుతుంది కదా!

సురేష్ కొంచెం సేపు కిటికి వైపుకు చూస్తూ ఆలోచించుకొంటున్నప్పుడు మరలా గురురాజ కవికి చెందిన కావ్యాన్ని చదివేందుకు నిమగ్నమైయ్యాడు.

ఇప్పుడు మాత్రం ఆ నర్తకి పేరును ఆరు మాత్రాగణంలోని ఏదైనా ఒకటి గావొచ్చని పరిభావించుకొంటూ (తలపోస్తూ), కావ్యాన్ని ఆమూలాగ్రంగా చదివి చూద్దాం అని ఎంతగా యోచించుకొన్నా ఆరు మాత్రాగణంతో ఉండేటి ఒక పేరూ సరైనది జ్ఞాపకానికి రావట్లేదు.

"రాజప్పా...ఈ కావ్యంలో ఎక్కడో ఈ నర్తకి నామాన్నే ప్రస్తాపించ బడినట్లుగా నాకైతే కనబడుట లేదయ్యా. ఎక్కడో పురుగులు తిన్నందున చిరుగులు పడి అదృశ్యమైపోయింది ఆ పేరు. ఆమె పేరు ఏమైఉంటదో అనేది ఊహించి చెప్పుచూద్దాం" అన్నాడు సురేష్.

"ఆడోళ్ళ పేర్లకేంటి క్షామం? నా పేరే పెట్టుకో ఆ నర్తకికి... లేకపోతే వైజయంతిమాల పేరునైనా పెట్టుకో... దానికి నేనేమైనా అడ్డు చెపుతానా" అంటూ వినోదంగా అంది గౌరి.

"పాపం... ఇంకా తల్లిపాలనే తాగే పిల్లోడండి. మహిళల వివిధ నామాలు సైతం గుర్తులేదండి. నాలాంటి బ్రహ్మచారి ఇతనికి చెప్పాల్సిఉంది ఆయా మహిళల పేర్లను" అంటూ రాజప్ప కూడా నవ్వసాగాడు.

"రాజప్పా... ఒక పురాతన కన్నడ కావ్యంలోని పద్యంలో నామాన్ని కనుగొని కూర్పును చేసేదంటే అదేమి పిల్లలాటగా అనుకొంటున్నావా? అది కూడా ఆరుమాత్రాగణంలోని పేరే అయ్యుండాలి. అందుకోసమనే అడుగుతుంది నిన్ను. ఆ పేరు ఏమిటనేది కరెక్టుగా జ్ఞాపకంకు రావట్లేదయ్యా" అన్నాడు సురేష్.

ముగ్గురూ కూర్చుని సమాలోచన చేసారు. రాజప్పేమో లీలావతి అనేది ఆరు మాత్రాగణంలోనిదే అనే సలహాను ఇచ్చాడు. మాత్రాగణంతో సరిగానే ఉంది ఆ పేరు. అయితే అది (ఆ లీలావతి) పద్యంలో ఒనగూడుతదా అని సురేష్ పురుగులు తిని రంధ్రాలుగా మారిన ఆ జాగాలో (స్థలంలో) ఆ పేరును చేర్చి పరీక్షించాడు. ఒకవైపున అంత్యప్రాస ఉన్నచోట లీలావతిలోని 'తి' అక్షరం సరిపోలేకపోయింది (ఇమడలేక పోయింది). అలాగైతే 'లకారాంత్య'లో ఉండే ఆరు మాత్రాగణంలోని పేరు ఏదై ఉండొచ్చు అని ఎంతోసేపు అనేక పేర్లను గౌరి, రాజప్ప సూచించినా సురేష్ ఆ పేర్లను ఛందస్సు, మాత్ర, లయ మొదలైన వాటితో సరిపోతవేమోనని రంధ్రాలు పడినచోట్ల ఆ పేర్లను జొప్పించి, ప్రక్కప్రక్కన పదాలతో పరీక్షించి, చివరికి తిరస్కరించింది నడిచింది. చివరికి విసుగేసి అందరూ మెత్తబడిపోయి అది ఇది మాట్లాడుకోసాగారు.

అయితే సురేష్ ఉత్తిగనే కూర్చున్నా గాఢంగానే ఆలోచిస్తున్నాడు. గౌరి మరియు రాజప్ప తమకు తోచిన పదాల్ని (నామాల్ని) సూచించి తమాషలను చేస్తుంటే , ఆ పదంలోని విశిష్టత ఏదని కనిపెట్టేందుకు సాధ్యం అనేది అస్పష్టంగా సురేష్‌కు అన్పించింది. ఇంకొకసారి ఆదిప్రాస విపుల ప్ర –యత్న అనే దాంట్లో యత్న క్రిందకు వచ్చింది. అలాగైతే ఆరు మాత్రా గణంలోని ఆ పదంకు చెందిన రెండో అక్షరం 'త్న' చివరి అక్షరం 'ల' కదా!

ఇంతగా శోధించి కనుగొనేదాంట్లో సురేష్‌కు తలభారమై, నొప్పి వచ్చి నంతగా యోచించాల్సి వచ్చింది. చదరంగపు ఆటగాడులాగ ఆ కాగితాల కట్టను చూస్తూ అంతట్ని మరిచి సురేష్ ఆ నర్తకి పేరును కనుగొనేదాన్లోనే మునిగిపోయాడు. అప్పటికప్పుడే అతనికి తను చేస్తున్న తప్పు ఒకటి గమనానికి వచ్చింది. ఇది ద్విసంధాన కావ్యం అనేదాన్ని మరిచి మహిళల పేర్లనే ఆలోచిస్తున్నాను కదా! నర్తకిని నదికి, నదిని నర్తకితో పోల్చితే నదిపేరునే పెట్టిఉండొచ్చు. ఏదై ఉంటది ఆ పేరు? సీతానది, దోణినది, కాళీనది, శరావతి, నేత్రావతి! ఏమిటి అన్నీ 'ది' 'త' 'ళి' ఇవే అంత్యాక్షరాలుగా ఉన్నవి కదా! 'ల' అంత్యాక్షరంగా ఉండే నది పేరు ఒకటీ లేదా?'ల' అంత్యాక్షరంతో ఉండేనది అంటే 'కపిలా' నది ఒకటి గుర్తుకు వస్తుంది కదా! 'నంజన గూడు'కు సమీపంలో ప్రవహించే ఈ నదిని 'జుగారిక్రాస్' వైపుకు ఎలాగున ప్రవహించేటట్లుగా చేసేది? ఇలాగున ఒక్కొక్కటిగా యోచించ సాగుతుంటే దఢాల్నే (చటాల్నే) మొత్తం పదం ఒకేసారి సురేష్‌డి

మెదడులో మెరిసింది. మూడు వందల సంవత్సరాల వెనక దోణినదికి ఇప్పుడు పిలుస్తున్న పేరే లేదు. అప్పుడు దానికి ఉన్న పేరు రత్నమూల! కరెక్ట్, రత్నమూల అని అంటే నదిపేరే కదా! రత్నమాల అంటే నర్తకికి చెందిన పేరు! ద్విసంధాన కావ్యంకు సరిగా ఒదిగిపోయే పదం ఇదే సరైంది! సురేష్ ముఖం హఠాత్తుగా ప్రసన్నంగా మారిన దాన్ని చూసిన గౌరి "ఏమండి? ఏదో మీ బుర్రలో మెరిసినట్లుంది కదా..." అని అడిగింది. "ఏమీ లేదు... యోచిస్తున్నాను అంతే" అని ముక్తసరిగా జవాబు చెప్పి, తన సంశోధనలోని తప్పుల్ని, ఒప్పుల్ని బేరీజు చేసుకొని చూసేందుకు మరలా సురేష్ ఆ కాగితాల కట్టలోనే మునిగాడు. "ఆ నర్తకి పేరు ఏదైతేనేమి... వదిలేయి సురేష్. పాత కన్నడాన్ని చదివేదే మర్చిపోయానని అన్నోడివి... ఇప్పుడు మాతో మాట్లాడే దాన్ని నిల్పేసి, చదివేందుకు ప్రారంభించావు కదయ్యా..." అని రాజప్ప సురేష్‌తో అంటుంది సురేష్ గమనంలోకి రాలేదు.

*(సశేషం)*

# నర్తకినా? నదియేనా? (ఇరవైమూడవ భాగం)



సురేష్ తనలో మెరిసిన ఆ పేరును ఖాళీగా పడిన ఆ రంధ్రాలలోని జాగాలో పెట్టి, చదివి పరీక్షించేందుకు ప్రారంభించిన కొద్ది సేపటిలోనే, ఇకదాన్ని పరీక్షించే అగత్యమే లేదనేది తెలిసొచ్చింది. ఆ కావ్యంలో కొన్ని రంధ్రాలు నిజంగానే పురుగులు తిన్నందున బెజ్జాలుగా పడిన జాగాలైనా, మూడొంతులు కన్నా ఎక్కువగా రత్నమూల పదం ఉండే చోట్లెల్లా చిరిగి బెజ్జాలుగా పడిఉన్నవి. అలాగైతే ఎవరు ఏ కారణంచేత ఈ కావ్యాన్ని ఈ రీతిగా చేసారు? సురేష్‌కు ఆశ్చర్యమైంది. ఆ కావ్యాన్ని మరొకసారి గబగబా చదవసాగాడు. నానా రీతులుగా పదచ్ఛేదాలతో పరీక్షించి ఈ ద్విసంధాన కావ్యంలోని శ్లేషార్థాలను, ధ్వనులలోని అర్థాలన్నింట్నీ కనుగొనేందుకు ధృఢ నిశ్చయాన్ని చేసుకొని చదివేది ప్రారంభించాడు మరలా.

కొంచెం చదువుతున్నప్పుడే సురేష్‌కు దిగులై (భయమై) వళ్ళంతా చెమట పట్టింది. ఎందుకంటే ఖాళీగా పడిఉన్న జాగాను సురేష్ ఆ కనుగొన్న పదంతో పూరించుకొని (నింపుకొని) చదువుతుంటే, సురేష్‌కు ఆ పదం కావ్యంలో నిగూఢంగా రాసిన రహస్య దాఖలాలు అన్నట్లుగా కనబడింది. దోణినది ఒడ్డులలో సరైనంతగా తిరిగిన పరిచయం ఉన్నందున గురురాజ కవి నర్తకిని లేకపోతే దోణినదిని ఉపమాన ఉపమేయాలలో

వర్ణిస్తూ పోతుంటే నదికి చెందిన ప్రతి ఒక్క మలుపును, ప్రతియొక్క గుండ్లను, జలపాత బండల్ని కచ్చితంగా నిర్దేశిస్తూ వెళ్తుంది సురేష్ గమనానికి వచ్చింది. అయితే దోణినది గాత్రాన్ని (బారును) సాధ్యంతంగా చూసి ఉండని సురేష్‌కు ఆ కావ్యంలోని వర్ణనలు తనకు గుర్తున్నంతవరకు మాత్రమే వెంబడిస్తూ అర్థం చేసుకొనేందుకు సమర్థుడయ్యేవాడేమో! సురేష్ తమాషా చేసినట్లుగానే, పెళ్ళికాని రాజప్పకు గురురాజకవి లోని వర్ణనను నర్తకిదే అని తెలుసుకొని అర్థంచేసుకొనేది సాధ్యంగాని పనే కదా! దోణినది పరిచయం లేనందున, దాన్ని నదే అని పరిగణించుకొని అర్థం చేసుకొనేది వీలేలేదు అతనికి. గురురాజ కవి కావ్యం ఒక అర్థంలో ఉత్తుంగ రాజుకు రత్నమాల (నర్తకి) తన శిఖ (సిగ) లోని కెంపు మాణిక్యాన్ని ఇచ్చిన కథగా కనబడుతుంటే, ఇంకొక అర్థంలో రత్నమూల (దోణినది) మూలస్థానంలోని ఎక్కడో సహ్యాద్రి కనుమలలోని శిఖలో కెంపు రతనాలు దొరికే జాగాన్ని (స్థలాన్ని) చూపెట్టే నీల నక్షె (Blue print) గా అయ్యింది.

తనకు దోణినది తెలిసినంతవరకూ, ఈ ద్విసంధాన కావ్యంలోని గుప్త నిర్దేశనాలు కచ్చితంగా అయ్యుంటే, ఇక ముందూ ఆ డైరెక్షన్స్ పర్‌ఫెక్ట్(perfect) గానే ఉంటవి కదా! అలాగైతే శేషప్ప ఈ రోజు మధ్యాహ్నంలో చూపించిన కెంపు రత్నం దోణినది మూల మలుపులలో, అదెక్కడో దొరికింది నిజమే అయ్యుండొచ్చు కదా! మూడొందల సంవత్సరాల వెనక నర్తకి సిగ నుంచి ఇవ్వబడింది రాజుకు అని చెప్పింది నిజమే... ఈరోజున తను చూచిందీ నిజమే. 'ఒరేయ్ పిచ్చోడా (సురేషా)...' ఈ గురురాజకవి ఎవడో పురాణకాలంలోని 'జుగారిక్రాస్'కు చెందిన చీకటి వ్యాపారంకు చెందిన స్మగ్లర్‌గానే అయ్యుండొచ్చుకదా! అయితే ఇతని (కవి) బుద్ధిని మెచ్చుకోవచ్చు. రెండు రకాల అర్థాల్ని పెట్టి ఉత్తుంగరాజ ఆస్థానంకు వచ్చిన నర్తకిలోని స్తనాల్ని (కుచాల్ని) నితంబాలను వర్ణిస్తూనే గూఢంగా (గోప్యంగా) దోణినదికి చెందిన ప్రవాహపు మలుపులలో ఆ కెంపురతనం దొరికే దొంగదారుల జాడను తెల్పుకొన్నాడు కదా! ఇతను ఎంతటివాడో... ప్రళయాంతకుడైన బ్రాహ్మణుడే కావొచ్చేమో కదా! అయితే ఈ కావ్యం నిజమేనా? లేక నా భ్రాంతా? ఈ రోజున నాకు, గౌరికి ఎదురైన ఘటనలన్నీ ఈ కావ్యంలోని అర్థాలు తెల్పుకొనేందుకనే మాకు ఎదురైన సంఘటనలుగా కనబడుతున్నవిలే. ఆకస్మికాలు ఇంత గొప్పగా అర్థపూర్ణంగా ఎక్కడైనా సంభవిస్తవా? ఎందుకంటే నేను ఈ టైమ్‌లో ఇక్కడ, ఈ సన్నివేశంలో ఈ కావ్యాన్ని చదవకపోతే, ఈ కావ్యానికున్న మరో పార్శ్వంలోని అర్థం సుతరాం తెల్సేది లేదు కదా! ఇది నిజమేనా లేక నా భ్రాంతేనా అంటూ యోచిస్తే ఏ ఫలమూ ఉండదు. గురురాజుకవి వర్ణన ప్రకారం ఆ జాడును పట్టుకొని పరీక్షించే చూడాలి. వేరే మార్గమే లేదు! సురేష్ ఎంత గాఢంగా యోచిస్తున్నాడంటే అతనికి రైలు, రాజప్ప, గౌరి... అంతట్నీ మరిచాడు కదా!

మరొకసారి వివరంగా చదివి చూద్దాం. కెంపులు, రతనాలు, వజ్రాలు... అవి ఎక్కడ దొరుకుతవి అని అడిగితే, జ్ఞాపకంలో పెట్టుకొని, ఒకసారి ధైర్యంచేసి, ఆ అడవి లోపలికి జొరబడి చూసేరావాలి అని, లోయల లాంటి కళ్ళను, నర్తకికి చెందిన నీళ కేశరాశిని, లేకపోతే బండల నుంచి దుమికే జలపాతాల్ని, ఆ నీటి అలల మీద ప్రజ్వలిస్తున్న సూర్య కిరణాల్ని, మందహాసంతో మెరుస్తున్న నర్తకికి చెందిన దంతాల పంక్తిని (వరుసను), జతజతగా వర్ణిస్తూ ఒకదాంట్లో ఇంకొకదాన్ని (నదిని-నర్తకిని) పెనవేస్తూ రచనను చేసాడు కవి. చదువుతూ ముందుకేపోతుంటే సురేష్‌కు విధి వైచిత్ర్యాన్ని ఆలోచించగా ఆశ్చర్యం అయ్యింది. ఎందుకంటే తను కన్నడ సాహిత్యాభ్యాసాన్ని చేయకుండా ఉన్నట్లైతే, 'జుగారిక్రాస్'లోని **సాలెగూడు** లాంటి మాయ మలుపులకు ఇరుక్కపోకుంటే, దోణినదిలోని ఒడ్డులో చేపల గాలాన్ని పట్టుకొని 'మహషీర్' చేపను పట్టేందుకని తిరుగాడకుండా ఉన్నట్లైతే, వీటన్నిట్లో ఏ ఒక్కటి లేకుండా ఉన్నట్లైతే ఈ వేళన గురురాజకవికి చెందిన ద్విసంధాన కావ్యంలోని గూఢార్థాలు తెల్సేదిసాధ్యమే లేదు. లేకపోతే పురాతన కావ్యాలలోని లోతుపాతుల నుదుటిరాతే ఇలాగేనేమో! చదివినోళ్ళకంతా వాళ్ళ వాళ్ళ సంస్కారం, ఆశ, అభిలాషలకు తగినట్లే అర్థాన్ని ఇస్తూ పోతుంటవేమో ఆయా కావ్యాలు?

సురేష్ దీక్షగా చదువుతూపోతుంటే, గురురాజకవి ఉద్దేశపూర్వకంగానే వివరాల్ని తెలిపాడు. బుడబుక్కలోళ్ళ భాషలాగున, వాళ్ళవాళ్ళకు వాళ్ళవాళ్ళ రీతులలోనే అర్థం వచ్చే విధంగా చెప్పేది లేదు అనేది స్పష్టమైంది. ఎందుకంటే కేవలం చదివి జ్ఞాపకంలోకి పెట్టుకొని ఆ నర్తకిలోని సిగను గాని, కెంపు రతనంను గాని వెతికి పట్టుకొనేది సాధ్యమే లేదు. గురురాజకవి కావ్యాన్ని నర్తకిలోని లక్షాంతరాల వెంట్రుకలలాగ జటిల జాలంగా అల్లుకుపోయి, దోణినదిలో కల్సే అసంఖ్యాకమైన ఉపనదుల (వాగులు-వంకలు) జాలాన్ని, వాటికి చెందిన అగమ్య మూలాల్ని వర్ణించటాన్ని ఆరంభించిన తక్షణమే సురేష్‌లోని బుద్ధి తల్లడిల్లిపోయి, అడవిలోపల దిక్కేతప్పినట్లుగా పుస్తకంలో దిక్కు (గురి) తప్పింది. ఒకటంటూ స్పష్టం. పుస్తకం నుంచి సహాయం లేకుండా అడవి లోపలికి వెళ్ళేదిగాని, రత్నమూలాలను వెతికేదిగాని సాధ్యమేకాదు అనేది స్పష్టమైంది అతనికి. ఇది ఒక నిధిని సంశోధించిన వాడి బ్లూప్రింట్. 'అమ్మాడల' దేవస్థానంకు చెందిన ఈ కవి నిధి సంశోధకుడిగానూ అయ్యుండొచ్చు. అందుకే ఒక డైరి లాగ ఈ కావ్యాన్ని రచించాడు. రత్నమూల గుట్టును రాసుకొన్నట్లుగానూ కనబడుతుంది. అందరూ దీన్ని కావ్యమనే భావించుకొంటున్నందున గుట్టు బయటపడే అపాయం లేనట్లుగా ఉంది. గురురాజ కవిలోని ఉపాయమైన బుద్ధివంతతనానికి సురేష్ లోలోపలే మెచ్చుకొంటూ తల ఊపాడు.

సురేష్ యోచిస్తూ కూర్చుంది ఎంత ప్రొద్దైందో ఏమో! గంటలే గడిచి పోయినవా లేకపోతే కొన్ని సెకండ్లలోనే ఇదంతటిన్నీ ఆలోచించి ఉండొచ్చా! అతను (సురేష్) తలెత్తి

చూసినప్పుడు రాజప్ప...తన మాటల్ని గౌరి వింటున్నదో లేదో అనేదాన్ని లెక్కించకనే నిరంతరంగా మాట్లాడుతున్నాడు. ఇప్పుడు గౌరి తలెత్తి ఒకసారి సురేష్ వైపుకు చూసి ముసిముసిగా నవ్వింది. సురేష్‌కు తన యోచనను మరియు తన సంశోధనను గౌరికి చెప్పాలని నాలుక ఆత్రం పడుతున్నా, ఈ విషయం ఎవరిదగ్గరా చెప్పగూడదని దృఢ నిశ్చయాన్ని చేసుకొన్నాడు. దానికి కారణం ఏమిటంటే ఈ గుట్టు ఎవరికి తెల్సినా అది ఇంకొకరికి గుర్తైతే ఆ తెల్సినోడికి ప్రాణాపాయం కచ్చితంగా ఉంటదని అన్పించింది అతనికి.

అయితే ఇది ఇప్పటికే ఎవరికో గుర్తైంది! అదీ ఈ ద్విసంధాన కావ్యంలోని ఉత్తుంగ రాజు కథే గాకుండా ఇంకొక కత ఉందనేది ఎవరికో గుర్తైంది! అందువలనే ఇంకొకరికి ఈ కథ తెల్సి, ఆ మార్గం (జాడ) దొరకకూడదనే రత్నమూల అనే పేరును కావ్యంలో ఎక్కడ కూడా కనబడనట్లుగా తీసేసారు (రంధ్రాల్ని సృష్టించారు). అయితే ఆ జాగాను వెతికేందుకు ఈ కావ్యం ద్వారానే సహాయం తప్పని సరైయుంటది. అందుకనే గురురాజకవికి చెందిన ఈ కావ్యాన్ని నాశనం చేయలేదు. అయితే ఇంకొక రీతిలో కనబడే అర్థాన్ని మాత్రం నాశనం చేసారు. అందుచేతనే ఇది తెల్సిందనేది ఎవర్కైనా కలిగితే మొదలుగా తెల్సుకొన్నోడు హుషారోడిగా అయ్యుంటే, ఆ తర్వాత తెల్సుకొన్నోడ్ని ఖతం చేసేది  ఉంటది. అలాగైతే  ఈ 'జుగారిక్రాస్' లోని గొలుసుకట్టు హత్యలన్నింటికీ ఇదే (కావ్యంలోని నిగూడార్థమే) కారణంగా అయ్యుండొచ్చు! అనేకులు అదృశ్యమైపోయినదానికి ఈ కావ్యమే కారణమై ఉండొచ్చేమోకదా!

ఇదంతట్నీ ఆలోచిస్తుండగా సురేష్‌కు ఒక్కసారిగా వళ్ళంతా వణికినట్లుగా భయం అయ్యింది. తన చేతిలోయున్న గురురాజ కవి కావ్యం అత్యంత అపాయకరమైన పేలే మందుగుండు పాతర లాగ కనబడింది. ఈ కావ్యాన్ని  భోగీలోని కిటికీనుంచి అవతలకు పారేయనా అని యోచించాడు. అయితే ఎంతగానో ప్రబలంగా ఆ హస్తప్రతి అమూల్యమైన, అనర్ఘ్యమైన... శేషప్ప చూపించిన కేంపు రతనంలాగ కంగోళించింది (ప్రకాశించింది)కదా!. 'జగారిక్రాస్'లోని  ప్రలోభాలు అందరి హృదయాలలోనూ ఎంతగా వేళ్ళూరినవనేది అతనికి వాటిమీద ఆశ్చర్యం అయ్యింది. అయస్కాంత శక్తిని పొందిన శిఖరాలలోని శిలలు విమానాల్ని వశం చేసుకొన్నట్లుగా, లోబరచుకొనే ఈ చాళి (తీట) ఎవర్ని ఎక్కడికి మోసుకుపోతుందో చెప్పేది కష్టమేకదా! ఇది తెల్సినమీదట మేము ముగ్గురమే ఏఏ రీతులతో ప్రవర్తిస్తామో చెప్పేటందుకు వీలేలేదని సురేష్ మనస్సులో లోతైన చింత దిగులును కల్గించింది. ఆ గుట్టును మనస్సులోనే అదిమి దాపెట్టుకొని సురేష్ ఏకాకిగా నిలిచాడు. తనెందుకు ఈ పుస్తకాన్ని చదివానో! ఎందుకని దాన్లోని ఇంకొక అర్థాన్ని సంశోధించే చపలం పుట్టిందో అని తనను తనే నిందించుకోసాగాడు.

సురేష్ శోధించిన కొత్త సంశోధన అనేకంగా జవాబులే దొరకనటువంటి ప్రశ్నలకు దారిని చేసినవి. వాటిలో ప్రబలంగా సురేష్ మనస్సును అల్లకల్లోలం చేసిన ప్రశ్న ఏమిటంటే,ఈ ఫైల్ అందర్నీ వదిలేసుకొని ఈ రాజప్ప (చెంతకు)చేతికి ఎలాగున వచ్చింది? రాజప్ప దీని గురించి ఇస్తున్న (చెపుతున్న) వివరణ అదేమో సుసంబంధంగానే కనబడుతుంది. ఒకవేళ ఈ కావ్యాన్ని ఇతనికి (రాజప్పకు) ఇచ్చినోళ్ళు రాజప్పకు అసలు సంగతిని చెప్పిఉండకపోవచ్చు! లేకపోతే రాజప్పే ఒక సుసంబంధంగా కనబడే కట్టుకథను అల్లి మాకు చెప్పియుండొచ్చు. అయితే, ఈ ఫైల్‌ను గురించి ఏమేమి ప్రశ్నలను వేసి వివరణను వినేది అత్యంతగా అపాయకరమే. అకస్మాత్తుగా రాజప్పే దుష్టుడిగా ఉండి ఈ కావ్యంలోని రహస్యాల మీద కొన్ని ఊహల్ని తెల్సుకొన్నోడిగా ఉండుంటే మేము (సురేష్–గౌరి) ఇంకాస్త ఎక్కువగా కష్టాల్ని ఒంటిమీదకు తెచ్చుకొన్నట్లుగా ఉంటదేమోకదా! క్షేమంగా ఇంటికి వెళ్దామని అనుకొని రైలు ఎక్కినా, ఇక్కడ కూడా కష్టాలలోకే చిక్కుకొన్నాం కదా! ఇప్పుడు రాజప్ప స్వచ్ఛమైనోడే అని ఎలాగున కనిపెట్టేది ఉందబ్బా?

'జుగారిక్రాస్' లోని స్మగ్లర్లలో ఎవరికో కెంపులు, మాణిక్యాలు దొరికే జాగ స్పష్టంగా తెల్సిఉండొచ్చేమో!లేకపోతే ఈ దందా (వ్యాపారం) ఇక్కడ నడిచేది సాధ్యమేలేదు. అది కూడా నాకు చెక్‌ను ఇచ్చిన జీవన్‌లాల్ జూయలరీ మార్ట్‌ను (బంగారం దుకాణాన్ని) నడిపించే షావుకారు అన్నమీదట ఇక్కడ్నుంచి వజ్రాల దొంగరవాణా నడవొచ్చని ఊహించొచ్చు. ఈ స్మగ్లర్లు ఆ రతనాలు దొరికే జాగా గుట్టు ఎవరికీ ఇక తెలిసేది లేనట్లుగా ఎంతో జాగ్రత్తలతో కాపలాను చేయిస్తూ, జాడ తెల్సుకొన్నోడ్ని ఖతం చేయటమో, కనబడకుండా చేయటమో చేస్తుండొచ్చు. ఈ చీకటిలోకానికి చేరినోళ్ళే వేరే ఎవరో ఆ రహస్యాన్ని తెల్సుకొనేందుకని రాజప్పకు ఈ ఫైలును ఎడిట్ చేసేందుకు ఇచ్చిఉండొచ్చు. రాజప్ప ఈ విషయం ఏమీ తెలియకనే శుంఠగా, శుంఠడిగా దీన్ని మోసుకొంటూ తిరుగుతుంటే అతనికి ప్రాణాపాయం అంటూ కచ్చితమే. అయితే జూదానికే జగద్గురువు లాంటోడైన ఈ రాజప్ప అంతగా మూర్ఖుడు, ముగ్ధ అని నమ్మేందుకు సాధ్యమేలేదు. అదేమైనా ఉండనీ...ఇతను (రాజప్ప) మూర్ఖుడు, ముగ్ధ అనేది ఋజువైనా, ఇతనిదగ్గర ఈ కావ్యానికి చెందిన గూఢార్థాలను ప్రస్తాపించగూడదు. వీటన్నిటి మూలాలు సమూలంగా తెల్సేవరకూ గౌరికి కూడా ఈ విషయాలను చెప్పేది మంచిదికాదు...!

ఇలాగున సురేష్ మౌనంగా ఆలోచించి, తీర్మానాన్ని చేసుకొని, ఆ ఫైలును నిధానంగా మడిచాడు. "ఏమిటయ్యా... చదివింది అయ్యిందా? ఎలాగుంది కావ్యం" అని అడిగాడు రాజప్ప. సురేష్ మాట్లాడలేదు. పర్వాలేదన్నట్లుగా తల ఊపాడు. రాజప్పేమో తన కావ్యాన్ని పొగుడుతున్నాడని భావించుకొంటూ "ఏమిటో సురేష్... నువ్వు సద్గుణ సంపన్నుడివి అయ్యా... పనికిరాని కఠినమైన పద్యాల్ని పర్వాలేదని అంటున్నావు.

విమర్శకుడన్న మీదట కొద్దిగా అపసవ్యం, అయిష్టంగా ఉందని అనాలి కదయ్యా! మా ఇన్‌స్టిట్యూట్‌కు రా...అక్కడున్న భూగృహంలో అంతా నింపబడిపోయినంతగా ఎంతో మొత్తంలో ఈ విధమైన ఫైళ్ళు చెల్లాచెదురై పడిఉన్నవాట్ని చూపిస్తాను" అని చెప్పాడు. సురేష్ ఆ ఫైల్‌ను రాజప్ప చేతిలో పెడ్తుంటే, చేయిజారి అది కిందకు పడి విప్పుకోబడింది.

"అయ్యయ్యో, జాగ్రత్త మహాశయా... అదెంతగా పాతబడిన ఫైల్ అయినా ప్రస్తుతానికి దాని విలువ ఒకటిన్నర లక్ష మిత్రమా!" అంటూ అరిచాడు రాజప్ప

"రాజప్పా... ఈ ఫైల్ విలువ ఒకటిన్నర లక్ష కాదయ్యా. ఒకటిన్నర కోటి" అని సురేష్ పలికాడు. సురేష్ రాజప్ప నుంచి రాబోయే ప్రతిక్రియను చూసేందుకనే ఆలోచన చేసి అలాగున బదులిచ్చాడు. అలాగున పలికి రాజప్ప ముఖాన్నే సూక్ష్మంగా పరిశీలించసాగాడు.

"కరెక్ట్‌గా చెప్పావు సురేష్. విలువను కట్టేందుకు ఏముందయ్యా. ఎవరూ ఇచ్చేది లేదు. పుచ్చుకొనేది లేదు. ఒకటిన్నరకోటి అని చెప్పినా నడుస్తది. వేయికోట్లు అన్నా నడుస్తది. ఇప్పుడు ఒక పని చేయి. నాకు ఒకటిన్నర లక్ష ఇవ్వు. దీన్ని నువ్వే తీసేసుకొని ఎంతకైనా అమ్ముకో. కోటికైనా అమ్ముకో... వచ్చేదంతా నీకే. నాకు ఇచ్చేందుకు అంతగా డబ్బు నీదగ్గర ఇప్పుడు లేకపోతే నిధానంగానే ఇవ్వు. ఈ దరిద్ర ఫైలును మోసుకొంటూ అడవి, గుట్టల్ని తిరిగేది తప్పిపోయి, హాయిగా ఇంటికి చేరుకొంటా. అంత ఉపకారాన్ని చేసిపెట్టు మహాశయా" అంటూ రాజప్ప, సురేష్ దాని రేటును కోటిన్నరగా అనిన దాన్ని అపహాస్యంగా చేసి చెపుతూ, సురేష్‌ను సరైనంత ఇబ్బందికే (మొహమాటానికే) ఇరికించానని అతని వైపుకు చూసి తుంటరిగా నవ్వసాగాడు. సురేషేమో తన నుంచి వచ్చిన అధిక మొత్తంలోని రేటును విని రాజప్ప అప్రతిభుడిగా కావొచ్చని ఊహించాడు. అయితే రాజప్ప నుంచి వచ్చిన ప్రతిక్రియను అతను నిరీక్షించలేదు.

రాజప్ప నుంచి వచ్చిన మాట సురేష్‌ను జూదపు ఆటలోకి లాగింది. "సరేనయ్యా... ఒకటిన్నర లక్షకు ఒప్పుకొంటావు కదా నువ్వు. కొంచెం ఆలోచించుకోవటానికి టైమ్ ఇవ్వు. దాన్ని కొంటాను. ఒప్పందం అయిన తర్వాత మాత్రం నువ్వు తంపులమారితనాన్ని చేయగూడదు! చెపుతున్నాను... ఇక సరేనా" అంటూ సురేష్ హెచ్చరించాడు.

"ఔనూ...నీకేమైనా పిచ్చిగిచ్చి పట్టుకొందా...? ఈ చిరుగులు పడిన పాతఫైల్‌ను నేను నీకు ఒకటిన్నర లక్షకు అమ్మితే వేరేవాళ్ళు ఏమని అనుకొంటారు నన్ను? నీ అర్ధాంగి ఇక్కడే ఉందికదా! ఆమేమి అనుకొంటదో కదయ్యా...! ఈ ఫైలును నీకు కావాలని అనుకొంటే ఫ్రీగా బహుమానంలాగ ఇచ్చేస్తాను మిత్రమా... డబ్బుమీద ఆశతో ఎడిటింగ్‌కు ఒప్పుకొన్నందున ఏమి చేసేది నువ్వేచెప్పు. నా నుంచి ఎడిటింగ్ ముగిసిన మీదట కచ్చితంగా దీన్ని నీకే ఇస్తానయ్యా. నేను నీతో తమాషాగా చెప్పిందాన్ని నువ్వు సీరియస్‌గా

తీసుకొని, ఆడిన మాటతప్పను అనేదానికి పోగాకు" అంటూ సురేష్ నిర్ణయంలోని మాటలను విని గలిబిలి చెందిన రాజప్ప ఆవిధంగా పలికాడు.

"ఓయ్...రాజప్పా... నేనింకా నీ ఫైల్‌ను కొనుక్కొనేందుకు తుదినిర్ణయాన్ని చేయలేదయ్యా...ఎందుకు అలాగున ఒక కంటినుంచి అశ్రుధారల్ని కురిపిస్తావు? నాదేగాని, నీదేగాని...ఎవరి బుద్ధివాదాన్ని వినేవాళ్ళు ఇక్కడ ఇప్పుడు ఎవరూ లేనేలేరు అనేది మనిద్దరికీ గుర్తే. అలాగున్నప్పుడు ఎందుకు కంఠశోషణను చేసుకొంటావు? నువ్వు ఎడిట్ చేసి దానికి చెందిన అనేక ఎడిషన్లు పబ్లిష్ అయిన తర్వాత ఆ ఫైలుకు ఏమి రేటు దొరుకుతది అనేది నువ్వే చెప్పు. నేను కొనుక్కొంటే నువ్వు ఎడిటింగ్ గిడిటింగ్ అంతట్నీ బిల్‌కుల్ (తప్పనిసరిగా) నిల్పేయాల్సి ఉంటది. గురురాజకవి కావ్యం ప్రపంచం మొత్తంమీద అదొక్కటే ప్రతి (కాపి) గా ఉందనేది అనుకొంటేనే మాత్రం నేను కొనేది ఉంటదని తెల్సుకో... వేరేప్రతి (కాపి) ఎక్కడున్నా దాన్ని వెతికి నాశనం చేసేది నీ జవాబ్దారి నుంచే సుమా..." అన్నాడు సురేష్.

"నీకు పెళ్ళైనా నీ మైండ్ ఏమి రిపేరు అయినట్లుగా కనబడటం లేదయ్యా. వివాహం అయిన మీదట మగోళ్ళు బాగుపడపోతారనేది నిన్ను చూస్తుంటే ఆ వాక్యం అబద్ధంగా కనబడుతుంది కదయ్యా. ఒకసారి మా నాయన వద్దకు నిన్ను పిలుచుకొని వెళ్ళి చూపించేది శ్రేష్టం. ఎప్పుడు చూసినా పెళ్ళిచేసుకో పుత్రా అని గోలపెడ్తుంటాడు" అన్నాడు రాజప్ప.

*(సశేషం)*

# కాళరాత్రి (ఇరవైనాల్గవ భాగం)



కుమరి స్టేషన్‌లో సురేష్ రైలు నుంచి దిగి క్యాంటీన్‌లో ఉండే పిల్లోడితో ఇడ్లీని, కాఫీని భోగిలోపల కూర్చున్న తన వాళ్ళకు ఇచ్చి రమ్మని చెప్పినప్పుడు అతని మనస్సు అస్తవ్యస్తమైనట్లుగా అటు ఇటు ఊగిసలాడుతుంది. రైలు భోగీలో సంభవించిన ఘటనలు కూడా రహస్యమైనవిగా ఉదయం నుంచి జరిగిన సంఘటనల దారిలోనే అవి ఉన్నట్లుగా అతనికి కనబడసాగినవి. గురురాజ కవికి చెందిన ద్విసంధాన కావ్యంలోని అర్థాన్ని కనుగొన్నమీదట, ఉదయం నుంచి నడిచిన సంఘటనల అర్థం తెల్సినట్లుగా మనస్సు కొంచెం తేలికబడినట్లుగా అన్పించినా, రాజప్ప చేతిలో ఉన్న ఫైలును ఒకటిన్నర లక్షకు కొందామా అని గౌరిని అడిగిన తక్షణమే, గౌరి సురేష్‌కన్నా జోరుగా ముందుకే దూకి తన చేతిలో ఉన్న డబ్బును రాజప్పకు ఇచ్చి అతనినుంచి ఫైలును తీసుకొని ప్లాస్టిక్ చేతి సంచిలోపలికి వేసుకొన్న దాన్ని చూసిన సురేష్‌కు కరెంట్‌షాక్ కొట్టినట్లుగా అయ్యింది. డబ్బును దుబారాగా పాడుచేసేదాన్లో, పిచ్చి కల్పనల మీద స్వారీ చేసి డబ్బును పుడిపుడిగా చేసుకొనేదాన్లో, తనకన్నా ఏ విధంగానూ ఆమె తీసిపోయేదిలేదనేది బాగానే గుర్తున్నా, రాజప్పేమో అవాక్కైనట్లుగా ఆ డబ్బును (ఒకటిన్నర లక్షను) అతని చేతిలో పెట్టి, అతని భుజం మీద వేళ్ళాడుతున్న సంచి లోపలినుంచి ఆ ఫైల్‌ను తీసుకొని, ఖాళీ అయిన తన చేతి ప్లాస్టిక్ బ్యాగ్‌లో వేసుకొంటదని సురేష్ ఊహించనేలేదు. రాజప్పకంటూ వీళ్ళిద్దరూ

ముందే కూడబలుక్కుని ప్రీప్లాన్డ్‌గా (ముందస్తు యోచనగా) నాటకాన్ని ఆడుతున్నారో ఏమో అనే అనుమానంకు ఇరుక్కుపోయాడు. రాజప్పేమో "ఇది కచ్చితంగా పిచ్చాట, ఇలాగున చేయకండి" అని గౌరితో ఎంత మొత్తుకొన్నా, గౌరి అతని మాటలను సరిగా చెవిలో వేసుగోకుండానే "డబ్బులు సరిగా ఉన్నవో లేవో అని లెక్కించుకోండి... మా డబ్బును పాడుచేసుకొంటున్నామని మేమేమి భావించుకోవటం లేదు...ఇక మీకెందుకు చింత (బాధ)" అని ఉపేక్షాభావంతో చెప్పిన ఆమే, ఆ ఫైలును దాబెట్టిన ప్లాస్టిక్ చేతిసంచిని, కొబ్బర్ని తురిమే తురుము పీఠ ప్రక్కనే పెట్టి, నిద్రపోయేందుకు సిద్ధమైంది. రాజప్ప సురేష్ వైపుకు తిరిగి "సురేష్... నువ్వు చెప్పింది కరక్టేనయ్యా – నీ పిచ్చి ఆటలన్నింట్నీ చూసి, మెచ్చుకొనే పెళ్ళి చేసుకొంది అని నువ్వు చెప్పింది నిజమే సుమీ. ఇంతగానున్న అపురూపమైన జోడీకి బుద్ధివాదం చెప్పేది ప్రయోజనకరమే కాదుకదా... ! అయితే మాత్రం నీనుంచి పొందిన ఈ మొత్తం డబ్బు నాచేతిలో ఎన్నిరోజులు ఉంటదనేది నీకు గుర్తే కదా! మనస్సు మార్చుకొని తిరిగి డబ్బును తీసుకోవాలనుకొంటే మీకు, మీ దంపతులకు 'అంబళి' వరకూ టైమ్ ఇస్తాను... చూసుకో సరిగా మిత్రమా" అంటూ ఎచ్చరించే వాడిలాగ అన్నాడు. "సరి సరి... లెక్కబెట్టుకొని చూసుకోవయ్యా డబ్బును... సరిగానే ఉన్నవని... ఆ తర్వాత వాపస్‌గా డబ్బును ఇవ్వమని అడిగితే ఆ డబ్బు తక్కువగా ఉంటే ఏమి చేయగలవు?" అంటూ ఆ రాజప్ప నుంచి వచ్చిన ఎచ్చరికపు మాటల్ని నిర్లక్షించి సురేష్ హాస్యాన్ని చేసాడు. "ఉండనీ.. వాట్ని! ఎంతైనా జాక్‌పాట్‌ను కొట్టినప్పుడు, పుణ్యానికి దొరికే డబ్బే ఇది కూడా అని అనుకొంటాను... వందో, రెండొందలో, ఒక వేయో ఎక్కువ తక్కువగా ఉండుంటే నేను పోగొట్టుకొనేది ఏముంది?" అంటూ రాజప్ప నవ్వాడు. "నువ్వు చెపుతున్నట్లుగానే మాకూ దొరికింది ఒక రీతిలో జాక్‌పాట్‌గానే అని మేమనుకొన్నా నడిచిపోతదిలే మిత్రమా... తీసుకో ఆ డబ్బును" అని బేఫికర్‌గా (నిర్లక్ష్యంగా) సురేష్ పలికాడు. అతని మాటను విని ఆశ్చర్యం చెందిన రాజప్ప "ఏమయ్యా... ఇలాగున అంటున్నావు? ఒకటిన్నర లక్షను చేతిలో పెట్టుకొని మీరు తిరిగేదాన్ని చూసిన నాకు ఇప్పుడు ఆశ్చర్యం కలుగుతుందయ్యా...! అదేమి శ్రమించిపొందిన డబ్బో లేకపోతే లాట్రీగిట్రీలో దొరికిన డబ్బో మహాశయా?" అని అడిగాడు. సురేష్ రాజప్ప వైపుకు తిరిగి "ఆ కథంతా ఇప్పుడు చెప్పేందుకు నాకు ఖాళీనే లేదు. అది శ్రమించిన డబ్బే. దొంగిలించి తెచ్చిన డబ్బుగాదు? యాలకుల్ని అమ్మితే వచ్చిన డబ్బు అది. భయపడకు. భద్రంగా నువ్వు తీసుకో.... ఇక మిగిలిన సంగతుల్ని నిధానంగా చెప్తానులే" అని అన్నాడు. ఆ ముగ్గురులోనూ డబ్బు మీద ఉన్న ధోరిణిని చూస్తే, వాళ్ళు కోటీశ్వరులేమో (టాటా, బిర్లాలు) కావచ్చని వేరేవాళ్ళు అనుమానించుకోగలరు.

కుమరిస్టేషన్‌లో గాఢాంధకారం అలుముకొనిఉంది. వాస్తవంగా రైలు భోగి కిటికీల నుంచి మిణుకు మిణుకుగా  బయటకు పడుతున్న ఆ దీపాల కాంతులే లేకున్నట్లైతే అక్కడ దట్టంగా పట్టుకొన్న మంచు సైతం ఎవరి గమనంలోకి వచ్చేది లేదు. స్టేషన్‌లోని క్యాంటీనులో పొగను వెదజల్లుతూ వెలుగుతున్న చిమణిబుడ్డి (కిరోసిన్ దీపం) నీటిలోపల కనబడే ప్రతిబింబం అన్నట్టుగా ఆ ముసుగేసుకొన్న మంచులో మసక మసకగా కనబడుతుంది. కడుపులో కాలుతున్న ప్రయాణికులందరూ కేవలం ఆ మసాలా వడల వాసన పట్టుకొనే ఆ దారిని (క్యాంటీనును)కనుగొని ముందుకు ఉరుకుతున్నారు  టిపెన్లను తినేందుకని. హోటెల్‌లోని యజమాని దూసుకొస్తున్నోళ్ళతో "నిధానం... నిధానం... ఓర్పు పట్టండి... ఎందుకలాగున దూసుకొస్తున్నారు. ఇంజిన్ డ్రైవర్  ఇంకా భోజనానికే రాలేదు. రైలు అంత లోపలే వెళ్తదా?" అంటూ దభాయిస్తున్నాడు.

సురేష్  తన ప్లేట్‌లోని నాలుగు ఇడ్లీలను ఖాళీచేసి, ప్లేట్‌ను వాపస్సుగా పెట్టి, కాఫి గ్లాసును పట్టుకొని దూరానికి వచ్చి, కాఫి గ్లాసులోని వేడిని చేతికి వెచ్చగా తాకించుకొంటూ నిలిచాడు. వాన దేవపురంలో పడినట్లుగానే ధూళులాగ పడుతుంది అతని గమనంలోకి వచ్చీరానట్లుంది. చీకటి ఎంత గాఢంగా ఉందంటే సమీపంలో ఉన్న రైలు భోగిలలోని దీపాలు మరియు క్యాంటీనులో ఉన్న చిమణిబుడ్డి లేనట్లైతే, ఏదో ఆకాశంలోని అంతరాళంలో నిల్చినట్లుగా భావం కలుగుతుంది. టిఫిన్ తింటూ మాట్లాడుకొంటున్న జనంలోని మాటలు శూన్యంనుంచి బయటకు జారిపడే నీటిబిందువుల లాగ వినబడుతున్నది. సురేష్ అదృశ్యమనిషిలాగ నిలబడి, ఆకాశవాణి నాటకాన్ని (రేడియో నాటకాన్ని) వింటున్నోడిలాగ, ముఖాలే కనబడకుండా ఉన్న ఆ కటిక చీకట్లలోని మనుషుల మాటల్ని వినసాగాడు. అప్పటికప్పుడే ఆ కారుచీకట్లో అతనిలో ఉన్న రోమాలన్నిట్నీ నిక్కబొడుచుకొన్నట్లుగా అతని చెవి వద్ద కొన్ని గొంతులు గుసగుసలాడినవి.

"అది సరే, అయితే నిన్ను కత్తితో పొడిచిరా అని చెప్పినోళ్ళు ఏవరు?"

"మరేమి చేస్తాను బాస్. ఏమి చేసినా నోటిని తెరవలేదుకదా"

"అయితే అతని వంటిని ముట్టుకొంది సరికాదు. అతని దర్పాన్ని చూస్తుంటే అతన్దీ ఒక గ్యాంగ్ ఉండొచ్చు"

"అందుకే మరలా అతనికి డిన్నర్‌ను (పొడిచేదాన్ని) ఇచ్చింది. ఏమి తెస్తాడో ఈ శేషప్ప నుంచి చూద్దాం... ఆ తెచ్చేదాన్ని?"

"మనోడు  బస్సును వదిలేసి రైలును పట్టుకొంది చూస్తుంటే... ఆ లంజాకొడుకు (శేషప్ప) ఏమేమో చెప్పి మన పిట్టల్ని (సురేష్, గౌరిలను) సురక్షితంగా పారిపోయేందుకు దార్ని చేసిఉండొచ్చేమో!"

"ఏమైనా చెప్పిఉంటే వదిలేయిదాన్ని...! ఇప్పుడేమైంది... తెల్లారేలోపే కేసు ఖలాస్ అవుతది కదా..."

"రైలు లేటుగా వచ్చింది. లేకపోతే మనం 'కుమరి'కి వచ్చేలోపే పిట్టలు తప్పించుకొని పోయిఉండేవి"

సురేష్ నోట్లోకి చేరిన వేడికాఫీని మింగకనే, ఒళ్ళంతా చెవిలాగ చేసుకొని విన్నాడు ఆ మాటల్ని. ఆ మాటలు ఎక్కడ్నుంచి వస్తున్నవి అనేది తెల్వటంలేదు. ఏదో అశరీర పిశాచం ఒకటి చెవి ప్రక్కన ఈ దిగులును కలిగించే గుసగుసమాటల్ని ఊదినట్లుగా కనబడింది. ఎవరైఉంటారని అనుమానిస్తూ, ఏమైనా కనబడ వచ్చేమోనని అనుకొంటూ చుట్టుప్రక్కల గాఢమైన చీకట్నే ధిట్టించి చూస్తూ వెచ్చగా ఉన్న కాఫి గ్లాసును చేతిలో ఒత్తిపట్టుకొని శిలలాగ నిలిచిఉన్నాడు. సంభాషణ ఆగిపోయింది. బహుశః మాట్లాడు తున్నోళ్ళు టిఫిన్‌ను ఏమైనా తింటున్నారో ఏమో! లేకపోతే ఇదంతా సురేష్‌లోని స్వకపోలకల్పితమైన భ్రాంతియేమో!

ఎవరో తమను వెంబడిస్తున్నారు. తాము బస్సును వదిలేసి రైలు ఎక్కినదాన్ని కనుగొని 'కుమరి' స్టేషన్‌కు వచ్చారు. ప్రస్తుతానికి కటిక చీకటే ఉన్నందున, నేను వాళ్ళ ప్రక్కనే నిల్చినా వాళ్ళకు కనబడలేదు. ఈ చీకటే లేకుంటే నా కథ ఇప్పుడే ఇక్కడే ముగించబడి ఉండేదేమో! అయితే ఈ చీకటి దశనుంచి వాళ్ళెవరనేది నాకు కనబడడంలేదు. వీళ్ళు మాట్లాడుతూ శేషప్ప పేరును ప్రస్తావించినందున ఇది కచ్చితంగా మమ్మల్ని వెంటాడుతున్న గ్యాంగే! ఇప్పుడు ఏమి చేయాలబ్బా! హఠాత్తుగా సృష్టించబడిన ఈ కొత్త భయంమీద వణుకుతూ సురేష్ దిగులుతో యోచించసాగాడు. రైల్లోనే వెళ్తే, క్షేమంగా ఏమేమి యోచనలు చేయకుండానే 'అంబళ' వరకూ వెళ్ళొచ్చనే అతని ఊహ తల్లక్రిందులైంది.

సురేష్ ఆలోచిస్తుంటే ఎవరో 'రఫ్' అని అగ్గిపుల్లను గీచాడు. అగ్గిపుల్ల భగ్‌మంటూ వెలిగినప్పుడు ఒక్కసారిగా అక్కడ నిలబడినోళ్ళ మీదంతా వెలుగు పడింది. అయితే, నిలబడిన అంత జనంలో ఎవరు మాట్లాడింది? ఎవర్ని అనుమానించేది? పుల్ల జాజ్వలమానంగా వెలిగి మండుతున్న ఆ ఒక్కక్షణంలో సురేష్‌కు ఇటుఇటు అనేకులు నిలబడి కాఫీ తాగుతూనో, టిఫిన్లను తింటూనో ఉన్నది కనబడింది. అయితే పడుతున్న తుంపర తుంపర వానకో లేకపోతే చలికో అందరూ ముసుగును వేసుకొన్నట్లుగా కంబళి, శాలువా, టర్కీ టవళ్ళు ...మొదలైనవాట్ని ముఖం కనబడనట్లుగా కప్పుకొని ఉన్నారు. అగ్గిపుల్లను గీచినోడు ఆ పుల్ల ఆరిపోకుండా ఉండేందుకని ఆ వెలుగు మంటకు చేతిని ముడిచి పెట్టుకొన్నందున సురేష్‌కు అక్కడున్నోళ్ళ ముఖరహితమైన ఆకృతులు తప్పితే మరేమి కనబడలేదు. ఆ పుల్లలోని మంట ఆరిపోయిన తర్వాత బీడీ చివర్న ఉండే నిప్పు

కణిక మాత్రం, ఎగురుతుండే మిణుగురు పురుగులాగ పైకి క్రిందకూ అటుఇటు తిరుగుతుంది ఆ కటికచీకటిలో కనబడుతుంది కదా.

శేషప్ప ఈ వెంబడించి వస్తున్న వాళ్ళ గురించి అనుమానంను వ్యక్తం చేసింది సరే. అలాగైతే ఎవరో మమ్మల్ని చంపేందుకనే శేషప్ప అంగడి వద్ద తచ్చుట్లాడింది కరెక్టే. శేషప్ప దగ్గర ఏదో సంగతిని కక్కించేందుకు వెళ్ళారు ఆ దుష్టులు. కెంపు రతనంలోని స్మగ్లింగ్ దందా గుట్టు శేషప్పకు ఏమైనా తెల్సి ఉండొచ్చేమో? 'జుగారిక్రాస్' లోని వ్యవహారాలు వాస్తవాలు తన కల్పనగా యోచించుకొన్నదంతా నిజమే అన్నట్లుగా చేస్తుంది కదా అనేది సురేష్‌లో కలిగి ఒక్కసారిగా కొంచెం దిగులైంది. అయితే దానితోపాటు ఉదయం నుంచి నడిచిన సంఘటనల మీద తాను యోచించుతుంది సరే అనే ఆత్మ విశ్వాసమూ అతనిలో కలిగింది. తను కనుగొన్న గురురాజ కవి కావ్యంలోని అర్థం అలాగైతే కచ్చితంగానే ఉంది కదా! వీళ్ళు నన్ను చంపేందుకు వెంటబడుతుంది ద్విసంధాన కావ్యంలోని మరొక పార్శ్వంలోని అర్థంగా మరింతగా కచ్చితమై వెళ్తుంది కదా! ఏమీ తెల్వని శుంఠనైతే నా కతేంటి? ఈ దుష్టుల దగ్గర నిస్సహాయకుడ్నై చిక్కుబడిపోయేవాడ్నేమో కదా! అని ఆలోచించసాగాడు. ఈ వ్యవహారాలలో ఏ సంబంధమూ లేని మేము ఎలాగున ఇరుక్కుపోయాము అని ఆలోచించుతూ విధి వైచిత్రంలోని మలుపుల మీద ఆశ్చర్యాన్ని పొందసాగాడు. వాళ్ళే తమ స్మగ్లింగ్‌లోని దొంగ రవాణాలో ఆ కెంపు రత్నాన్ని మా గోనెమూటలోకి దాపెట్టింది, వాళ్ళే దాన్ని (ఆ మూటను)పిచ్చిపిచ్చిగా రేటు పెట్టి కొనుక్కొని, వాళ్ళే ఎక్కడ తమ గుట్టు రట్టు అవుతదో అని భయపడి మమ్మల్ని లేపేసేందుకు (చంపేసేందుకు) వెంటబడి తిరుగుతున్నారు కదా! ఎంతమంది అమాయకులు ఏయే రీతులలో ఈ దందాకు చిక్కి ఆహుతైయ్యారో ఏమో కదా! ఆ చనిపోయినోళ్ళలో ఎంతమంది నిస్సహాయకులైన ముగ్ధులో ఎవరికి గుర్తు?

సురేష్ ఆ కారుచీకట్లో ప్రజ్ఞా పూర్వకంగా ఆలోచిస్తూ నిలిచాడు. ఈ రోజు ఉదయం నుంచి అతనికి ఎదురైన నూరారు సమస్యలమీద యోచనలను చేయగా అతనికి తల వేడెక్కిపోయింది. అయితే చేసేదేమిటి? ఇప్పుడు తెల్లారే లోపే మమ్మల్ని ఖలాస్ చేసేస్తామని వారు మాట్లాడుకొన్నారు కదా! అంటే వెలుగు వచ్చేలోపే ఏదో ఒక ప్రతి వ్యూహాన్ని మేము చేయాలి. ఏమి చేయాలబ్బా? అత్యుత్తమైన ఉపాయం అంటే, కళ్ళు కనబడని ఈ కటిక చీకట్లో మెల్లగా రైలునుంచి క్రిందకు దూకి అడవిలోకి జారుకొని అదృశ్యమై పోవచ్చు కదా! అయితే వందల మైళ్ళ విస్తీర్ణంలో పరుచుకొన్న ఈ దట్టారణ్యంలో వెళ్ళేది ఎక్కడికి? అంతటికన్నా గౌరి ఒకతి జతగా ఉందికదా! ఆమెను వెంటేసుకొని ఈ అడవిలో ఎక్కడని అడ్డదిడ్డంగా తిరిగేది? చూద్దాం! ముందెక్కడైనా ఈ దుష్టులకు చేతిని ఇచ్చి వగరుకాయల్ని తిన్పించేది సాధ్యమేనా? అని యోచిస్తుండగా రైలు బయల్దేర్తది

అని ప్రయాణికులకు హెచ్చరికను చేసేందుకో ఏమో ఒకసారి డ్రైవర్ గట్టిగా ఇంజన్ నుంచి హారన్ మ్రోగించాడు. ప్రయాణికులందరూ గడబిడగా ఆ టిఫిన్లు తినేది ముగించేసి మరలా తమతమ భోగీలలోకి ఎక్కేందుకు సిద్ధమైయ్యారు. సురేష్ బిల్ ఎంతైందని అడగగా, భోగీలో ఉన్నోళ్ళు డబ్బు చెల్లించారని ఆ మేనేజర్ చెప్పినందున హడాహుడిగా వచ్చి భోగీలోకి ఎక్కాడు. సురేష్ భోగిలోకి ఎక్కిందానికి ఆ భోగిలోని దీపాలు ఆరిపోయేదానికి సరిసమానమైంది.

"ఏమిటండీ... వానలోనే ఎందుకు నిలబడి కాఫీ తాగారు. బట్టలన్ని తడిసినట్లుగా కనబడుతుంది కదా" అంటూ గౌరి ఆక్షేపించింది.

"ఇంజిన్‌కున్న బ్యాట్రి డౌనైపోయిందో ఏమో? బస్సును స్టార్ట్ చేసినట్లుగా మీ ఊరి రైలునూ దొబ్బి (నెట్టి) స్టార్ట్ చేయాలన్నట్లుగా కనబడుతుంది" అని రాజప్ప భోగిలోని లైట్లు ఆరిపోయినందుకు గొణిగాడు.

అంతలో పలువురు భోగిలోకి ఎక్కుతున్నట్లుగా కనబడింది. కళ్ళు కనబడక కూర్చున్నోళ్ళందర్నీ డీకొట్టూ, తమకు చెందిన పరిచితుల పేర్లను ఆ భోగిలో పిలవసాగారు. తాము టిఫిన్‌ను తినేందుకు దిగినప్పటి భోగీనే ఇది అని గుర్తుంచుకొనేందుకు పలువురు పయత్నిస్తున్నారు. ఎవరో "ప్రస్తుతానికి కూలబడండి. మరలా ముందొచ్చే స్టేషన్‌లో మన భోగీకి చేరుకొందాములే" అంటూ గలిబిలిని పొందియున్నోళ్ళకు సమాధానాన్ని చెపుతున్నాడు.

రైలు బయల్దేరినా భోగీలోని లైట్లు వెలగలేదు. ఎక్కడో లూస్ కాంటాక్ట్ అయ్యుండొచ్చు. ఒకట్రెండు సార్లు మెరుపు వచ్చినట్లుగా దీపం మెరిసి మరలా ఆరిపోయింది. దీపం ఒక క్షణకాలం వెలిగి మరలా ఆరిపోయినప్పుడు అటుఇటు చూసిన సురేష్‌కు కొంతమంది కంబళ్ళను కప్పుకొన్నోళ్ళు, కొంతమంది తలపాగాలగా టవళ్ళను చుట్టుకొన్నోళ్ళు తమకు ఎదురుగా కూర్చుంది కనిపించింది.


గౌరి నిశ్చింతగా సురేష్ ప్రక్కన నిద్రపోతుంది. రాజప్ప కూడా నిద్రించేందుకు ప్రయత్నిస్తున్నాడో ఏమో! ఎందుకంటె అతని నుంచి మాటలు మాట్లాడేది సంపూర్ణంగా ఆగిపోయింది. సురేష్ ఉత్తిగనే కళ్ళు తెరిచి ఆలోచన చేస్తూ కూర్చుని ఉన్నాడు. ఇప్పటివరకూ గురురాజకవి కావ్యం గురించి చింతించుతున్న అతనికి కొత్తగా ఎదురైన దాన్నుంచి తమను వెంటాడుతున్న ఖూనికోర్లు ఎవరై ఉండొచ్చు? ఈ గలిబిలిలో వాళ్ళు మా భోగిలోకే ఎక్కారేమో? అనే చింత అతనికి కలిగింది. అయితే కారు చీకటి! ఈ కారుచీకట్లో ఎవరు ఎవరని తెల్సుకొని చంపగలరు మమ్మల్ని? వెలుగు ప్రసరించేవరకూ రైలు ఇలాగే కటిక చీకట్లో ముందుకే వెళ్తుంటే, మా ప్రాణాలకు అపాయం లేదు అని అనుకొంటూ ధైర్యంగా ఉండేందుకు ప్రయత్నించాడు. అయినా అతని లోని దిగులు ఎక్కువవుతూనే పోయింది.

చీకట్లో పరిగెడుతున్న రైలు, తడిసిన పట్టాలనుంచి పట్టు దొరకక జారిపోతున్నందుకో ఏమో అప్పుడప్పుడు జుగు జుగు జుగు అంటూ ఊపిర్ని వదుల్తూ బండిని లాగలేక ఆ ఇంజిన్ గొడవ చేస్తుంది. అన్నిటికన్నా కిలోమీటరు బారుకూ ఉండేటి తూగుటుయ్యాల లాంటి వంతెన మీద ఇంజిన్ ముందుకే బండిని లాగుతున్నా, భోగీల తూకం నిధానంగా ఆ ఇంజిన్‌ను ఆ వంతెన మధ్యభాగం వరకూ నెట్టుకొచ్చి నిల్పినవి. ఇంజిన్ డ్రైవర్ నాల్గైదు సార్లు రైలును వెనక్కి డ్రైవ్‌చేసి మరలా దూరం నుంచి భోగీలను లాక్కొంటూ ఆ వంతెనను దాటించేందుకని ఎన్నోసార్లు ప్రయత్నించి చివరికి సఫలుడైయ్యాడు. నిజంగా రైలు లోపలా, బయటా ముసుగేసిన చీకటి, భోగీలలో ఉన్నోళ్ళకు శ్రీరామరక్షలాగ అయ్యింది. తల తిరిగేటంతగా ఎంతో లోతులలో ఉండే ఆ లోయలలో రైలు స్లిప్ అవుతూ (జారుతూ) వంతెన వద్ద వెనుకకూ, ముందుకూ గుంజుకొనేదాన్ని పగటి వేళలో ప్రయాణికులు చూసిఉంటే సగం జనం మూర్ఛిల్లేవారేమో కదా! సురేష్ కంటికి ఏమీ కనబడకపోయినా ఆ పాతాళపు లోతులలో 'భోం' అంటూ ప్రవహిస్తున్న నది సప్పుళ్ళ నుంచే అంతట్నీ ఊహించాడు.

అంతలో భోగిలోపల ఎవరో బీడీని అంటించుకొనేందుకు మరలా అగ్గిపుల్లను గీసాడు. సురేష్‌కు అదేమి కుతూహలం లేకున్నా చీకట్లో కనబడే వెలుగైనందున అటువైపుకు చూడసాగాడు. పుల్లను గీసినోడు బీడీని వెలిగించుకొనేందుకు ఆ పుల్ల మంటను ముఖం దగ్గరకు తెచ్చుకొన్నప్పుడు, అతని ముఖం సురేష్‌కు బాగానే కన్పించింది. అంతకన్నా ముఖ్యంగా అతను మెడకు చుట్టుకొన్న ఎర్రటి రంగులో ఉన్న మఫ్లర్‌లోని ఒక భాగం ఆ కంబళి సందునుంచి స్పష్టంగా కనబడింది. శేషప్ప చూపించినప్పుడు టెలిఫోన్ స్తంభానికి వాలుకొని నిలబడిన వ్యక్తే ఇతను అని సురేష్‌కు కచ్చితమైపోయింది.

*(సశేషం)*

# చీకట్లోకి దూకటం (ఇరవైఐదవ భాగం)



రైలు నిశిరాత్రిలో పెద్ద గిరిశిఖరాల వద్ద మెల్లగా పోతుంది. 'బిరుమలె పర్వతం' అంచున త్రవ్విన నాలుగు కిలోమీటర్ల సొరంగాన్ని దాటితే, ఆ తర్వాత అక్కడ్నుంచి సుమారుగా నూరుమైళ్ళవరకూ సముద్రతీర మట్టం వరకూ దిగేదున్నందున (జారేది ఉన్నందున) అందుకు ఇంజన్ నుంచి అవసరమే ఉండేది లేదు. ఒకసారి అటువైపునుంచి వస్తున్న రైలుకు చెందిన చివరి రెండు భోగీలు 'అంబళె' స్టేషన్ దగ్గర ఎలాగునో లింక్‌లను (కప్లింగ్స్‌ను) పోగొట్టుకొని లోపల నిద్రిస్తున్న ప్రయాణికులు ఉదయాన లేచినప్పుడు (మేల్కొన్నప్పుడు), భోగీ వెనుకకే పయనిస్తూనే ఉన్నదాన్ని చూసి కంగారైయ్యారు. రాత్రి వేళ అయినందున మరియు వెళ్ళివచ్చే రైళ్ళు ఏవీ లేనందున ఆ భోగీలో ఉన్న ప్రయాణికులకు ప్రాణాపాయమేమీ సంభవించలేదు. అయితే ప్రస్తుతానికంటూ 'బిరుమలె పర్వతం' దగ్గరున్న సొరంగం వరకూ వెళ్ళేదే రైలుకు ప్రయాసకరంగా ఉంది. జోరుగా వాన కురిసి పట్టాల మీద నీళ్ళు పారుతుంటే ఇంజిన్‌లోని చక్రాలకు పట్టుదొరికేది ఉంటదిలే. అయితే చిన్నగా మంచు దట్టంగా పడినట్లుగా తుప్పర తుప్పరగా వానపడి రైలుపట్టాలమీద నీటి బిందువులు నిలిచితే మాత్రం, ఇంజిన్ చక్రాలకు బిగిపట్టు దొరకక జారిపోయేది (స్లిప్ అయ్యేది) ఉంటది కదా! అది కూడా పట్టాలు ఎత్తుగా ఉన్న ట్రాక్ వైపుకే పోతున్నవంటే ఇక ముగిసేపోతది ఇంజిన్‌కు ఉండే శక్తి. చక్రాలు పట్టాల మీద

స్లిప్ అయ్యి, అయ్యి, ఆ పట్టాలను కొలిమిలో ఎర్రగా కాల్చినట్లుగా ఎరుపెక్కుతవి ఆ పట్టాలు.

రాజప్ప నిద్రిస్తున్నాడు. గౌరి కూడా నిద్రపోతుంది. సురేష్ ఒక్కడే కళ్ళు తెరుచుకొని రెప్పల్ని ఆడిస్తూ యోచనలను చేస్తున్నాడు. అప్పటికప్పుడే సురేష్‌కు భయమైంది. ఎవరో తన ప్రక్కనే ఎంతో దగ్గరగా నిలబడినట్లు అన్పించింది. భయంతో వంటిని విరుచుకొన్నోడిలాగ చేతిని విదిలిస్తూ, తన సమీపంలో ఎవరైనా నిలబడిఉంటే చేతికి తగిలి గుర్తించుకోవచ్చని పరీక్షించాడు. చేతికి ఏమీ తాకలేదు (తగలలేదు). అంతా తన మనస్సులోని భ్రమ అని భావించాడు. అయితే మనస్సు భ్రమల్ని సృష్టించి వాటిని వదలటాన్ని చేయసాగితే, ఆ భ్రమల నుంచి తప్పించుకొనేది అదంత సులభంకాదు. అదీ ఉదయంనుంచి అనుభవించిన అర్థమేగానటువంటి నూరారు సంఘటనల ప్రభావలయంలో ఇంకా పరిభ్రమిస్తున్న (గిరికీలను కొట్టున్న) సురేష్‌డి మెదడుకు అది దుస్తరమే అయ్యింది. కొంతసమయం తర్వాత ఎవరిదో చేతులు, వేళ్ళు నిధానంగా సురేష్ గొంతును పట్టుకొన్నట్లుగా అన్పించింది. మెడ చుట్టూ చేతిని ఆడించుకొంటూ (సవరించుకొంటూ) ముఖంమీద వాలిన దోమను పారద్రోలేందుకని చేతిని ఊపాడు. ఉత్తిగనే గాలి అల్లాడింది. చీకట్లో విసిరిన తన చేయి సైతం అతనికి కన్పించలేదు. అలాగైతే తనకెందులకు ఈ రీతిలో భ్రాంతి అలుముకొని ఉంది! తాను ఇంతగా పిరికోడినా? అని యోచిస్తూ తన మనస్సులో ఉన్న సంశయాలన్నింట్నీ విశ్లేషించుకొని అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించాడు.

సురేష్ ఆలోచనలను చేసుకొంటునప్పుడు హఠాత్తుగా తాను నిజంగానే అపాయంలో (డేంజర్‌లో) పడిపోయానని అన్పించింది. మృత్యు పంజరంలాంటి రైలు భోగీలోపల ఈ కాళరాత్రిలో కూర్చుని, దొరికే అత్యల్ప కాలావకాశాన్ని పాడు చేసుకొంటున్నానని అనుకోసాగాడు. కాలం గడిచిపోయిన మీదట చింతించితే ఫలితం ఉండదు. రాజప్పనుంచి అతను చెప్పిన దాన్నంతా నమ్మేందుకు వీలేలేదు. ఎర్రటి మఫ్లర్‌ను కట్టుకొన్న ఆ ఖూనికోర్ల గుంపు మమ్మల్ని వెంబడిస్తూ 'కుమరిస్టేషన్' లో రైలు ఎక్కారంటే, రాజప్ప కూడా ఇదే విధంగా మమ్మల్ని ఫాలో చేసి రైలును ఎక్కిఉండొచ్చు. నేను 'కుమరి స్టేషన్' లోనే మెల్లగా గౌరిని దింపుకొని, అడవిలో అదృశ్యమైతే, ఎగిరి దూసుకొచ్చే ఆయుధంనుంచి సులభంగానే తప్పించుకోవచ్చు. ఈ వృత్తి ఖూనికోర్ల దగ్గర ధైర్యాన్ని, సాహసాన్ని, శౌర్యాన్ని... వీటన్నిట్నీ చూపించేది, నిరీక్షించేది మూర్ఖతనమే కదా! వారికేమి మా మీద ద్వేషంగాని, కోపంగాని ఉండదులే అని భావించుకొనేందుకు సాధ్యమే లేదు. ఉత్తిగనే కూరగాయల్ని కత్తిరించినట్లుగా కత్తిరించేసి, డబ్బు లాగేసుకొని మాయమైపోతారు. శేషప్పను కత్తితో పొడిచినదాన్ని గురించి వాళ్ళు మాట్లాడిన తరహాగానే, వీళ్ళూ పూర్తిగా పచ్చి రక్తాన్ని

తాగే ఖూనికోర్లుగా గట్టిగానే తెలుస్తుంది కదా! వెలుతురు వచ్చే లోపే కేస్‌ను (తమను) ఖలాస్ చేద్దామని వాళ్ళు తీర్మానించుకొన్న స్పష్ట సూచనలు దొరికినా, తాము తప్పించుకొని పోయేందుకు దొరికే అమూల్యమైన అత్యల్ప కాలంలోని అవకాశాన్ని ఆలోచనలతోనే గడిపేసుకొంటూ పాడుచేసుకొంటున్నాను కదా...! పిచ్చోడ్ని నేను. ఎవరు మా సమస్యల్ని పరిహరిస్తారో అని ఎదురు చూస్తున్నాను కదా...!

ఎంతో భయంతో సురేష్ ఆలోచించాడు. రైలు భోగీలో కూర్చుని యోచించేది తప్పితే మరింకేమి చేసేందుకు అవకాశం ఉన్నట్లుగా తోచట్లేదు. విధి రాతలోని చావు అతడ్ని వెంబడిస్తునట్లుగా కనబడింది.

తానింకా ఎచ్చరికగానే ఉన్నానని చూపించుకొనేందుకు గట్టిగా దగ్గి, క్యాకరించి కిటికి నుంచి బయటకు ఆ ఉమ్మిని ఊసేసాడు.

"ఏమిటండి...వానలో నాని జలుబు పట్టినట్లుగా కనబడుతుంది మీలో" అని గౌరి ప్రక్కనుంచి అంది.

గౌరి కూడా మేలుకొనే ఉన్నదాన్ని చూసిన సురేష్‌కు, అప్పటికప్పుడే ఏదో ఒక రీతిలో సమాధానం కలగసాగింది. తాను విశ్లేషించి తెల్సుకొన్న రహస్యాలన్నిట్నీ ఎవరికీ చెప్పుకోలేక తనలోనే దాపెట్టుకొని మానసికంగా అందరి నుంచి ప్రత్యేకమౌతూ, అపరిచితుడిగా మారుతూ, దూరంగా అవుతున్న అతనికి ఆ చీకట్లో గౌరి ప్రక్కనుంచి మాట్లాడింది ఒక విచిత్రమైన నెమ్మదిని కలిగించింది.

"గౌరి... ఇప్పుడు మనం ఇక్కడ్నుంచి బయటపడాలి. ఎందుకు? ఎక్కడికి? అన్నిట్నీ ఇప్పుడు అడగొద్దు?" అని సురేష్ రైలు చప్పుళ్ళలోనే కల్సిపోయేటట్లుగా క్షీణ ధ్వనితో గౌరి చెవిలో ఊదాడు ఆమాటల్ని.

"ఎలాగండి? భోగిలో కూర్చునిఉన్నాము కదా" అని గౌరి మెల్లగా అంది.

"ఎలాగైనా సరే, మొదలు ఈ రైలు నుంచి బయట పడేదుంది"

"తలుపు (డోర్‌ను) తెర్చి ఆ వైపుకు ఎగిరి దూకుదామా? కారు చీకటి! కళ్ళకు ఏమి కనబడుటలేదు. నేలో, రాళ్ళో, ముళ్ళో... ఒకటీ గుర్తైయ్యేది లేదు. ఎలాగున బయటపడ్తాం? మీరు ఎలాగున దూకుతారో నేను అలాగనే" అంది గౌరి. గౌరి మాటల్ని విని, ఈమె తనకన్నా ఎన్నో రెట్లు ధైర్యస్తురాలు అని అన్పించింది సురేష్‌కు. ఉదయాన "మీరు నన్ను, నేను మిమ్మల్ని తప్పితే వేరే ఎవర్ని నమ్మేటట్లుగా లేదు" అని గౌరి చెప్పింది సురేష్‌కు జ్ఞాపకం లోకి వచ్చింది. అయితే ఈ మట్టం వరకూ (ఇంతగాఢంగా) ఆమె విశ్వాసంతో నమ్మినదాన్ని చూసి గలిబిలి అయ్యాడు (చకితుడైయ్యాడు) సురేష్.

గౌరి నుంచి వచ్చిన ప్రశ్నను విని సురేష్ ఎంతోసేపు ఆలోచించాడు. కాలం గడుస్తుంటే సురేష్‌కు బయటపడే అవసరం ఎక్కువైపోసాగింది. రైలేమో ప్రాణాపాయం

కలగకనే దూకేంతగా నిధానంగానే పోతుంది. జతగా ఈ కటిక చీకట్లో ఎవరికీ, ఏమి జాడల్ని ఇవ్వకనే సులభంగానే దూకేందుకు సాధ్యమే అనేది ఉంది. అయితే కాళ్ళకింద ఏముంది అనేది తెలవకుండానే ఎలాగున దూకేదుంది? దూకి ఏదైనా లోయలోకి పడితే! వంతెన దగ్గరైతే ఇద్దరమూ జతగానే నదిలోకి దూకితే ఒకరు చచ్చి ఇంకొకరు బతికే అపాయం ఉండేది లేదు కదా! అయితే ప్రస్తుతం తాము ఇరుక్కుపోయిన ఈ **సాలెగూడు** నుంచి ఎలాగైనా దూకేయాల్సింది ఉందికదా! మేము చేసే ప్రయత్నం బతికేందుకు తప్పితే చచ్చి ఈ దుష్టుల దార్ని మరింత సుగమంగా చేసి పెట్టేందుకైతే మాత్రం కాదుకదా!

సురేష్ బాగా యోచించి 'బిరుమలె పర్వతం' లోని సొరంగం వస్తే, రైలు ఆ సొరంగం లోపలికి ప్రవేశించినప్పుడు, ఆ రైలు నుంచి వచ్చే చప్పుడు స్పష్టంగా గుర్తైయ్యేది ఉన్నందున, అక్కడే సమయం చూసి భోగినుంచి దూకుదామని నిర్ణయించుకొని "నేను నీతో చెప్తాను... రెడీగా ఉండు" అని గౌరికి చెప్పి, బయటకు ఉత్తిగనే ధిట్టించి చూస్తూ కూర్చున్నాడు. కళ్ళను మూసుకొని కూర్చున్నట్లుగానే ఉంది కటిక చీకటి! అతనికి ఇక ఆలోచించేది ఏమి ఉందన్నట్లుగా అన్పించలేదు. ఈ రోజు ఉదయం నుంచి సినిమాలో తెరమీద నడిచే దృశ్యాల లాగ జరిగిన అనుభవాలన్నీ మనః పటలం మీద మెరిసినవి. ఇవన్నిట్నీ చింతించి తీర్మానాన్ని చేసుకొన్న మీదటా అతని లోపల ఇంకా ఒక అనుమానం రేఖ ఒకటిఉంది. ఇదంతా నిజమేనా? లేకపోతే నా ఊహల భ్రాంతా? అయితే ఇది మా చావు –బతుకుల ప్రశ్నగా అయిన మీదట ఇక ఆగే రిస్క్‌ను తీసుకొనేటట్లుగా లేదు.

గౌరికూడా అప్పుడు సురేష్ లాగనే ఆలోచిస్తుంది. మేము ఊహించు కొన్నదంతా నిజమేనా? జీవన్‌లాల్ ఒకటికి రెండు రెట్లు డబ్బు ఇచ్చిందాన్ని తప్పితే ఇంకేమి గట్టి ఆధారమూ ఆమెకు కనబడలేదు. చేతిలోఉన్న ఒకటిన్నర లక్షను రాజప్పకు ఇచ్చి ఆ కావ్యంకు చెందిన ఫైల్‌ను తీసుకో అని చెప్పినప్పుడు మాత్రం ఆమెలో సురేష్‌కు మరింకేంటో తెల్సిఉండొచ్చు అనే అనుమానం వచ్చింది. అయితే వెళ్తున్న రైలు నుంచి సినిమా హీరోయిన్ తరహాగా దూకేందుకు ఆమెకు ఏ సాక్ష్యాధారాలు అగత్యంగా కావాలని అన్పించలేదు. ఆమె కూడా, దేగుకొంటూ పోతున్న రైలు లోకి రాజప్ప పరిగెత్తుకొంటూ వచ్చి ఎక్కి ఉండగా, ఇక రైలు నుంచి తను ఎగిరి దూకేది అదేమంత గొప్పదా? ఎంతైనా రైలు పట్టాలు ఉండనే ఉంటవి. ఆ పట్టాల్నే పట్టుకొని ఏ దిక్కుకు వెళ్ళినా, ఒకటి గాకపోయినా మరొక ఊరికైనా చేరొచ్చు. గౌరి ఇక ఎక్కువగానేమి యోచించలేదు. ఆ హస్తప్రతి ఉన్న ప్యాకెట్‌ను (సంచిని) సురేష్ చేతికి ఇస్తూ "ఇద్దరం ఒకొకదాన్ని పట్టుకొందామండి" అని చెప్పి తన చేతిలో కొబ్బర్ని తురిమే పీతను పట్టుకొని రెడీగానే నిల్చింది. భోగీలోని డోర్ ఎక్కడుంది అని తెలుసుకొనేది ఆ చీకట్లో దుస్తరం(కష్టం)గానే ఉంది.

వంతెనను దాటిన తక్షణమే దొరికే సొరంగమే 'బిరుమలె సొరంగం'. ఆ దుర్గమమైన రైలు దారిలో అదే చిట్ట చివరి సొరంగం. ఆ సొరంగానికి అవతలివైపున ఉండే 'అంబళె' కేవలం మూడు నాలుగు మైళ్ళలోపే ఉంటది. రైలు సొరంగంలోకి ప్రవేశించిన తక్షణమే దూకే దానికన్నా ఆ సొరంగంకు ఆ వైపున తుది (end) సమాప్తమైనప్పుడు దూకేదే మంచిదని, సుమారు దూరం నడిచేది తప్పుతదని సురేష్ భావించుకోసాగాడు.

* * *

సొరంగంకని ఎదురుచూస్తుంటే సొరంగం ఎక్కడో ఉన్నట్లుగా, ఎంతో సమయం వరకూ రానటువంటి అతి దూరంలోని వస్తువుగా సురేష్‌కు తోచింది. రైలంటూ ముందుకే సాగేకనే, వెనక్కే జారుతున్నట్లుగా భ్రమను పుట్టిస్తుంది. ఈ పాడు రైలు ఇలాగున దేగుకొంటూ సాగితే సొరంగం వచ్చేటప్పటికి తెల్లార్తది. మా బతుకులకు ఇదే చివరి రాత్రి అవుతది! అని సురేష్ ఉద్వేగంతో, భయంతో ఆలోచించాడు.

ఇంజిన్ సొరంగం లోపలికి జొరబడిన తక్షణమే దాని చప్పుడు బావిలోపలి నుంచి వచ్చినట్లుగా విన్పించింది. గుహలోపల ఉండే చప్పుడులాగ, ఆ ఇంజిన్ శబ్దం ఉల్బణించి (రీసౌండ్ చేస్తూ) ఒకటికి వంద రెట్లు ఎక్కువగా రాసాగింది. భోగీల చక్రాలు పట్టాల నుంచి పట్టాల్ని దాటుతున్నప్పుడు వచ్చే డబ్‌డబ్ చప్పుడు ఉరుములాగ ఫటాఫట్ అంటూ చెవులు చిల్లులు పడేంతగా విన్పిస్తుంది. ఆ సౌండ్ల భరాటాలో ఎవరికీ సురేష్ గౌరి మెల్లగా లేచిందిగాని, భోగీ డోర్‌ను తీసింది గాని విన్పించనే లేదు. రాజప్పకూడా గాఢ నిద్రలో రైలు చప్పుడ్నే విననప్పుడు, ఇక వీరు (సురేష్, గౌరి) లేచింది తెల్సేదైనా ఎలాగున. సురేష్, గౌరి ఇద్దరూ రైలు సొరంగాన్ని ప్రవేశిస్తుంటే డోర్‌ను తెరిచి ఫుట్ బోర్డ్ మీద నిలబడ్డారు. రైలు సొరంగం లోపలికి అదెంతో దూరంగా వెళ్ళిన తర్వాత దూకాలని సురేష్ కాసుకొనియున్నాడు. అయితే అంతా అతను ఊహించుకొన్నట్లుగానే నడిచే విధంగా కనబడలేదు. సొరంగానికి బయట ఉన్న వాన సొరంగం లోపల లేదు. అందుచేత రైలు చక్రాలు సొరంగంలో జారట్లేదు. రైలు వేగం నిధానంగా ఎక్కువ గాసాగింది. ఇక ఆలశ్యం చేస్తే రైలు వేగం పెరిగితే, తాము దూకి పడి కాళ్ళు చేతుల్ని విరగగొట్టుకొనేది కచ్చితం అని భావించి "దూకిన తర్వాత రైలుతో పాటే రెండు అడుగులు పరుగెత్తు. అప్పుడు దూకితే వచ్చే ఊపును ఆపుకోవచ్చు" అని గౌరీకి చివరి ఎచ్చరిక చేసి సురేష్ దూకనే దూకాడు. అతని వెన్నుకు అంటుకొనే నిలిచిన గౌరికి, సురేష్ దూకింది గుర్తైన తక్షణమే వెనుకా ముందు చూడకనే దూకేసింది.

రైలుకు జతగా నాలుగు అడుగుల్ని పరిగెత్తమని గౌరికి సురేష్ చెప్పింది తప్పితే, నేల ఎక్కడుంది అనేది తెల్వని ఆ కటిక చీకట్లో, ఆ చెప్పిన దాన్నంతా చేసేది సాధ్యమే

లేదు. ఇద్దరూ రైలు పట్టాల బారుకూ వేసిన కంకర రాళ్ళ ప్రక్కన నేల మీద పడ్డారు. సొరంగంలో పై నుంచి చుక్కలు చుక్కలుగా లీకై పడే నీళ్ళకు దారిని చేసి ట్రాక్ ప్రక్కన తోడిన చిన్న కాలువలోని బురదంతా ఆ ఇద్దరి వంటికి, చేతులకు అంటుకుంది.మోకాళ్ళకు, తొడలకు, ముంజేతులకు కొద్ది కొద్దిగా గాయాలు అయినవి. రైలులోని చిట్టచివర ఉండే గార్డ్ భోగి వెళ్ళేవరకూ ఆ ఇద్దరూ పడిన చోటునుంచి లెగవలేదు. రైలు వెళ్ళిపోయిన తర్వాత మెల్లగా లేచారు. గుహలాంటి సొరంగం లోపల కారు చీకటి. ఎవరు ఎక్కడ పడ్డారనేది ఇద్దరికీ అందాజులో లేదు. కొన్ని గజాల దూరంలోనే పడిన వాళ్ళిద్దరికీ ఒకరినొకరు కనుగొనాలంటే ఒక గంట పట్టింది. ఇద్దరూ ఒకరినొకరు పట్టుకొని మెల్లగా అడుగుల్ని వేస్తూ రైలు పట్టాల మీద కూర్చుని తమకు ఎక్కడెక్కడ దెబ్బలు తగిలినవో అనేదాన్ని అందాజుగా చేసుకోసాగారు.

"గౌరి" అని కొంచెం గట్టిగానే పిల్చాడు సురేష్. సురేష్ ఇంకా చెప్పి ముగించేలోపలే, ముందు చెప్పిన మాటలలో ఒకటి చెవిలోకి పడనట్లుగా సొరంగం లోపలినుంచి ప్రతిధ్వని కేసరి(సింహం) ఘర్జించిన రీతిగా మరలా చెవిలోకి రఫ్ అని తాకింది. "గౌరి గౌరి గౌరి గౌరి రిరిరి" అని మ్రోగి ఆగిన మీదట అవాక్కైన ఆ ఇద్దరూ స్థిమితంలోకి వచ్చేందుకు ఎంతో సమయం పట్టింది. తమకైన గాయాలనుంచి వచ్చే నొప్పులు,ప్రస్తుతం తాముండే చింతాజనకమైన స్థితి... అంతట్ని మరిచి ఆ ఇద్దరూ "గౌరి సురేష్" అంటూ ఒకరి పేరును మరొకరు అనేకసార్లు పిల్చుకొంటూ కేకల్ని పెట్టారు. సొరంగం లోపల ఒక శబ్ద ప్రళయమే సంభవించింది. సొరంగం లోపల చిక్కుకొన్న శబ్ద తరంగాలు ప్రక్కనున్న బండలకు, కంకరకు ఢీ కొట్టుకొని, మారు ధ్వనులను చేస్తూ మొత్తం 'బిరుమలె పర్వత' శిఖరాన్నే అల్లాడించినట్లుగా కనబడింది. శబ్దతరంగాల ప్రకంపనల నుంచి బయటున్న గిరి శిఖరాల రాళ్ళన్నీ దొర్లిపడతవేమోనని ఆ ఇద్దరికీ ఒకసారి భయం కలిగి అలాగున పిల్చుకొనే దాన్ని ఆపేసారు.

'ఔను ప్రియా, ఉత్తిగనే నోటి మాట మీదే నన్ను సురేష్ అని తెల్సుకొని దూకావు కదా... తెల్లారిన తర్వాత ఇంకెవడో అయ్యుంటే ఏమి చేసే దానివి?" సురేష్ కొద్దిగా గెలుపును సాధించినోడిలాగ తమాషా చేసాడు.

"దూకినామె గౌరీనే అని తెల్సుకొన్నారు కదా... ఉదయాన చూస్తే ఇంకెవతైనా ఉండుంటే?"

"మంచిదే అయ్యిందని అన్పించేదో ఏమో! దాన్ని అటుంచు గౌరి... ఇక్కడే కూర్చుంటే నేను ఎవరని నువ్వు, నువ్వెవరని నేనూ ఎప్పటికీ కనుగొనేది ఈ చీకట్లో సాధ్యంలేదనేది మరిచినట్లున్నావు! ఇప్పుడు మనం ఉంది సొరంగం లోపల. ఇక్కడ ఎప్పుడూ తెల్లారేదే లేదు అనేది గుర్తేనా? ఓసి పిచ్చిదానా! ఇప్పుడు 'బిరుమలె పర్వతం'

లోని గర్భం లోపలెక్కడో మధ్యలో ఉన్నాం మనము. మన తలల మీద కోట్ల కొద్ది టన్నుల మొత్తంలో ఉండే కఠిణ శిలలు కూర్చునిఉన్నవి! రైలు ఏ దిక్కులో పోయిందనేది మంచిగా జ్ఞాపకం పెట్టుకో. ఈ చీకట్లో దిక్కు తప్పితే వెనక్కు పోతున్నామో ముందుకే పోతున్నామో అనేది సహా గుర్తుకురాదు ప్రియా...!

కొద్దిగానే గట్టిగా మాట్లాడినా మారు ధ్వనులు ప్రారంభమౌతున్న సొరంగంలో గుసగుసలతో వాళ్ళిద్దరూ సంభాషించుకోసాగారు. రైలు నుంచి ఎందుకు దూకాల్సి వచ్చింది అని చెప్పేందుకుగాని, అడిగేందుకుగాని చేయకనే "ఔనండీ... ఈ సొరంగం లోపల పులి, సింహం ఇల్లులాగ చేసుగోకుండా ఉంటవా?" అని ప్రశ్నించింది గౌరి.

"పులి, సింహం ఉంటే ఏమిటి? మనిద్దరం గట్టిగా కుక్కలాగ భౌభౌ అంటూ మొరిగితే చాలు ఒక వేయి కుక్కలు మొరిగినట్లుగా అవుతది. పులి, సింహం చచ్చామో... బతికామో అంటూ పారిపోతవిలే" అన్నాడు

"మీరు చెప్పేది కరెక్టేనా" అంటూ గౌరి ఒకేసారి భౌ భౌ అని గట్టిగా కుక్కలాగ మొరిగింది. సొరంగంలో వేయి కుక్కలు మొరిగినట్లుగా రీసౌండ్లు వచ్చినవి.

"ఎందుకు నీకు అడవి జంతువుల భయం? రక్షించుకొనేందుకని మొరిగి రిహార్సల్ చేస్తున్నావు కదా!"

"అదేమి కాదులేండి. ఆ పాడుబడిన దేవపురం కన్నా ఈ అడివే వేలరేట్లుగా మంచిదిగా ఉంది. ఎవర్ని ఎవరూ నమ్మేదే లేనట్లుగా ఉంది కదండి ఆ ఊరిలో. నాకంటూ ఒక రోజుకే విసుగేసిపోయింది. ఈ సొరంగంలోపలే కావాలంటే కాపురాన్నే చేస్తానండి" అంది గౌరి.

"ఇప్పుడు వాళ్ళంతా అడవిలోకి చేరుకొని ఉండొచ్చు! లే... లెగువు. పోదాం పద. ఈ సొరంగం ఎంతో బారుకు (పొడవుకు) ఉంది. దూకే అవసరం ఎందుకు అనే కథనంతా నీకు నడిచేటప్పుడు చెపుతానులే" అంటూ సురేష్ చీకట్లో ప్రక్కన కూర్చున్న గౌరిని తడుముకొని, వెతికి లేపాడు. ఇద్దరూ లేచి తూలుతూ, వాలుకొంటూ రైలు పట్టాల నడుమ సొరంగంలోని చీకట్లో నడుచుకొంటూ వెళ్ళసాగారు.

*(సశేషం)*

# అశరీర వాణి (ఇరవై ఆరవ భాగం)



చేయి చేయి పట్టుకొని నడుస్తున్నా మౌనంగానే నడుస్తున్నందున వాళ్ళిద్దరిలోనూ ఏమిటో ఒకరీతిలో ఏకాకితనం (ఒంటరితనం) బాధించసాగింది. మాటల నుంచి సంవాదం లేనట్లైతే వంటికి వళ్ళు తగిలినా, అది సజీవమైన సాన్నిధ్యం అయ్యేది లేదని అన్పించసాగింది. సొరంగంలోని చీకట్లో కొంచెం దూరం నడిచిన మీదట మాట్లాడకుండానే నడిచేది విసుగేసి, గౌరి సురేష్‌తో ఆ కావ్యంలోని ఫైల్ అదంతగా అమూల్యమైనదో, కాదో అని అడిగింది.

"అమూల్యమైనదో... కాదో అనేదాన్ని ఎలాగున చెప్పేది గౌరి? మొత్తంగా ఉదయాన్నుంచి నడిచిన అనేక సంఘటనలలోని అర్థాలు ఆపాత కావ్యాన్ని చదివినప్పుడు తెల్సినవి అని చెప్పొచ్చు! దాన్ని చదివితే నాకు తెల్సింది దాని ముఖాంతరంగా ఈ రోజు ఉదయం నుంచి నడిచిన వాట్ని నేను అర్థం చేసుకొన్న రీతిని, నీకు చెప్పగలను. రైలు భోగిలో ఆ కావ్యాన్ని రాజప్ప నుంచి తీసుకొన్నప్పుడు నాకు అది తీరా అనర్ఘ్యంగా అన్పించింది. ఇప్పుడు ఈ సొరంగంలోని చీకట్లో నడుస్తూ ఆలోచిస్తుంటే ఇంతగా శ్రమపడేంతగా అది అమూల్యమైనదేనా! అనే సంశయం అవ్వొచ్చు. చేతిలో ఉన్న డబ్బును వృధాగా చేసామని నీకేమి అసహనం అవ్వట్లేదు కదా?"

"చూడండి... నాచేతిలో ఉన్న ఆ ముదనష్టపు డబ్బును గురించి మాత్రం నాలో ఏ మోహమూ లేదండి. అందుకే నేను... మీరు ఈ హస్తప్రతిని కొందామా అని అడిగినప్పుడు అలాగే అని ఆ డబ్బును ఆయన (రాజప్ప) చేతిలో పెట్టాను కదా! నా జీవితంలో ఏ వేళలోనూ నాకు డబ్బుమీద ఈరోజున అయినంత అసహ్యం మునుపెన్నడూ అయ్యుండలేదు. మీరు ఆ డబ్బును తీసుకొని భోగీలోని కిటికీ నుంచి బయటకు ఆ లోయలోకి విసిరేయి అని ఆజ్ఞాపించిఉండుంటే ఆ డబ్బును విసిరేసిఉండేదాన్నే" అంది గౌరి.

"అలాగైతే విసిరేసే ఉండాల్సింది. మరెందుకు చేతిలో పెట్టుకొని ఇంకొకసారి లెక్కబెట్టనా? అని అడిగావు" అంటూ సురేష్ తమాషా చేసాడు.

"పోండి! చిలిపిమనిషి మీరు. తమాషా చేస్తున్నారు. దాన్లో మనం శ్రమించి, పండించి, అమ్మిన మన డబ్బూ నైజంగా (నిజంగా) ఉంది కదండి! అందుకనే విసిరేసేందుకు మనస్సు కలగలేదు అంతే. ఆ డబ్బు పోయిందని కడుపును, నోటిని బాదుకొంటూ ఉండే ధన పిశాచిగా అనుకొంటున్నారా నన్ను?" అంటూ గౌరి కోపం చెందినట్లుగా సురేష్‌ను ఆ కటిక చీకట్లో ప్రక్కకు నెట్టింది.

"అయ్యో, నెట్టబోకే మహారాణి! మనిద్దరం ఒక గజం అటు ఇటు అయితే, మరలా ముందొచ్చే జన్మలోనే ఒకరి ముఖం ఒకరు చూసుకొనేది ఉంటది" అంటూ సురేష్ గౌరితో ఆక్షేపణ తెల్పాడు.

గౌరి ఆ డబ్బును రాజప్పకు బలవంతంగానే ఇచ్చి అతని నుంచి ఆ ఫైల్ తీసుకొన్నదే స్వతఃస్సిద్ధప్రమాణమైనందున సురేష్‌కు గౌరి చెప్పినదాంట్లో ఉత్ప్రేక్ష ఉందని అన్పించలేదు. ఉత్తిగనే అలాగున పలికి గౌరిని ఏడ్పించేందుకు తమాషా చేసాడంతే. రైలు పట్టాలక్రిందనున్న కంకరను తొక్కుతూ ఇద్దరూ చేతిలో చేతిని వేసుకొని, పట్టుకొని ముందుకు నడవసాగారు. సురేష్ 'కుమరి' స్టేషన్‌లో కాఫీని తాగుతూ ఉన్నప్పుడు తాను విన్న సంభాషణను, ఎర్రమఫ్లర్‌తో ఉన్న ఖూనికోర్ల గ్యాంగ్ తమను ఫాలో చేస్తూ వచ్చినదాన్ని గౌరికి చెప్పాడు.

"అది కాదండీ, ఆ దేవపురంలోని పెద్ద బజార్‌లో చెప్పారు కదా... ప్రస్తుతానికి మనకేమి అపాయం లేదని. ఇప్పుడు చూస్తుంటే రైలు లోపలా మనల్ని ఫాలో చేస్తున్నారని అంటున్నారు కదా! ఎన్నిరోజులు ఇలాగున వీళ్ళ నుంచి తప్పించుకొని పారిపోయేందుకు అవుతది? భోగీలో ఎక్కువగానే జనం ఉన్నారు. అందరితో చెప్పి, వాళ్ళను పట్టుకొని రైల్వే పోలీసులకు అప్పగించేందుకు అయ్యేది లేదా? గుండాగాళ్ళ విరుద్ధంగా సామాన్య జనానికి రక్షణ ఏమీ లేదా?"

"గౌరి... ఇక్కడ రెండు మూడు సమస్యలు ఉన్నవి. ఇప్పుడు మనం వాళ్ళను పట్టుకొనేందుకు పోలీసుల దగ్గరకు వెళ్దాం అని అనుకో... 'జుగారిక్రాస్'లోని మొదటి

సమస్య ఏమిటంటే పోలీసులు ఏ పక్షాన ఉంటారని అనుకొనేది, రెండోది వాళ్ళు (పోలీసులు) నిష్పక్షపాతంతో ఉండకుంటే మనం చెప్పినదాన్ని నమ్ముతారా అనేది? ఉంటవి. మనలో మనకే... మనం తెల్సుకొంది, యోచించుకొంది అంతా భ్రాంతియే అనే అనుమానం మనలో ఉన్నప్పుడు, మరొకర్ని (పోలీసోళ్ళను) మననుంచి ఇచ్చే కంప్లైంట్‌ను నమ్మేటట్లుగా చేసేది ఎలాగున? మూడోది మన వ్యక్తిత్వానికి సంబంధించిన ప్రశ్న. ఈ దుష్టులు మనల్ని వెంబడిస్తున్నారని, మనకు తెల్సిన కారణాన్ని బహిరంగంగా చేసేందుకు  మనం తయారై ఉన్నామా అనేది?"

గౌరి చకితురాలై "అలాగంటే! మీ మాటల్ని వింటుంటే మనమూ దుష్టగ్యాంగ్ కూటంకు చేరిన సదస్సులమే అనే అర్థం వస్తుంది కదండీ" అని అంది. తమకు కలిగిన సన్నివేశాలలోని సంకీర్ణత సురేష్‌కు తెల్సినంతగా స్పష్టంగా ఆమెకు తెల్వదు కదా!

సురేష్ ఉదయం నుంచి జరిగిన (నడిచిన) సంఘటలన్నింటిమీద వివరణను చెప్తూ గురురాజ పండితుడి ద్విసంధాన కావ్యంలోని మరొక పార్శ్వంలో ఉండే అర్థాన్ని తను కనుగొన్నది... అది 'జుగారిక్రాస్' లోని ధట్టారణ్యంలో ఎక్కడో కెంపు రతనాలను దొరికేదాన్ని నిర్దేశించే (చూపెట్టే) బ్లూప్రింట్‌గా ఉన్నదాన్ని గౌరికి చెప్పాడు.

"అలాగండి... సరిగా అర్థాన్ని తెల్సుకొని చెపుతున్నారో... లేకపోతే ఉత్తిగనే అందాజుగా చెప్పి నా తలను చెడగొట్టుతున్నారో" అని గౌరి పరమాశ్చర్యంతో అంది. ఆమె కళ్ళలో శేషప్పచెంత చూసిన కెంపు రత్నంలోని దివ్యప్రభ మిణుగుతున్న దాన్ని సురేష్ ఆ కారు చీకటిలోనూ సులభంగానే గ్రహించగలిగాడు.

"నాకూ నీలాగనే అనుమానం ఉంది గౌరి! అయితే మనకు అపాయం ఉందనేది కచ్చితమై మరియూ ఈ దుష్టులు మనల్ని వేటాడుతున్నందున... నాకు ఆ ద్విసంధాన కావ్యంలోని ఇంకొక అర్థం స్పష్టమౌతూ ఉంది కదా!"

"అలాగైతే మీరు ఈ అర్థాన్ని ఎవరికీ చెప్పకనే ఉన్నది మంచిదే అయ్యింది!" గౌరి తనలో పడగ ఎత్తుతున్న ఆశను అణచుకొనే ప్రయత్నాన్ని చేయకనే ఉప్పొంగిపోతూ, "చచ్చినా దుఃఖమేలేదు, దీని వెనుకున్న రహస్యం ఏమిటనేది తెల్సుకోవాలని అనుకొంటున్నాము కదా" అంది.

"ఏమి అర్థం తెల్సుకోవటమో! రైలు నుంచి సొరంగం లోపలికి దూకాల్సిన మన నుదుటి రాతను చూస్తుంటే ఎవరికి కావాలి ఈ అన్ని రహస్యాలలోని అర్థాలు అన్నట్లుగా తోచుతుంది. అది అటుండనీ... నీకేంటి ఆ కెంపురతనం ప్రాణంకన్నా మిన్నగా అని అన్పిస్తుంది కదా...!"

"అలాగున కాదండి... ఏ సాహసమైనా అనుకోండి... దాన్లో కొంచెమైనా రిస్క్ ఉంటేనే కదా అది మనకి ముఖ్యం అని అన్పించేది. ఉత్తిగనే నది ఒడ్డున ఉండే

రాళ్ళను ఏరుకోవాలనుకొంటే ఎవరికి కుతూహలం ఉంటది? ఇప్పుడు మీరే అన్నారు కదా... ఈ ఖదీములు (దుష్టులు) మనల్ని చంపాలని ఫాలోచేస్తున్నారని... అలాగే మీ ఊహ సరిగానే అని మీకు నమ్మకం వస్తుందని అంటున్నారు కదా. అలాగనే ఇది కూడా అంతే. ఈ కెంపు రతనంకని వందల జనం ప్రాణం మీద ఆశలను వదిలి ఈ అడవిలోనే తిరుగుతున్నందునే రాజప్ప దగ్గర మీరు ఒకటిన్నర లక్ష ఇచ్చి ఆఫైల్‌ను తీసుకొన్నారు కదా...?"

"ఈ కారుచీకట్ల గుహ లోపల చెప్పేది సులభమే గౌరి. అయితే నిజంగా ప్రాణానికి ఆపద ఎదురైనప్పుడు మనకి ఏమనిపిస్తదో ఎవరికి తెల్సు?"

"అలాగైతే రాజప్పకు ఈ కావ్యంలోని విచారధార ఒక శాతమూ గుర్తే లేదా?"

"రాజప్పస్థితిని చూస్తుంటే అతనికి ఈ ద్విసంధాన కావ్యంలోని మరొక పార్శ్వంలో ఉండేటి అర్థం గుర్తైనట్లుగా కనబడుటలేదు. అయితే అతను ఆ హస్తప్రతిని చేతిలో పెట్టుకొని ఇక్కడ తిరుగుతున్నదాన్ని చూస్తే ఏమేమో సందేహాలు (డౌట్స్) ఉంటవిలే. ఆ ఎర్రరంగు మఫ్లర్‌ను కట్టుకొన్న ఆ దుష్టులు మనం రైలు ఎక్కినదాన్ని కనుగొని వెంబడిస్తున్నారని అనుకొంటే, ఇతనూ మనం ఆ భోగీలోనే ఉన్నదాన్ని కనుగొని ఎక్కిఉండొచ్చేమో వారితో కలగలిసి అనేదాన్ని మనం అనుకోవచ్చుకదా"

చీకట్లో నడుస్తూ నిధానంగా పోతున్న వాళ్ళకు పట్టాల క్రింద వేసిన కలపదుంగల స్లీపర్లనుంచి స్లీపర్‌మీద అడుగుల్ని వేస్తూ నడిచేది అలవాటై, ఇప్పుడు సరసరా నడుస్తూ ఎంతోదూరంకు వచ్చారు. అయితే ఆ ఇద్దరూ ఉదయాన్నుంచి తమకు ఎదురైన అనుభవాల్ని, 'జుగారిక్రాస్' లోని నిగూఢాల్ని గురించి దీర్ఘంగా ఆలోచించుకొంటూ నడిచిపోతున్నందున వాళ్ళకు తాము నడిచిన దూరంగాని, నడవాల్సిన దూరంగాని వాళ్ళ మనస్సులలోకి రానేలేదు. ఉత్తిగనే చీకట్లో అది ఇదీ మాట్లాడుకొంటూ నడుస్తూనే ఉన్నారు. సొరంగంలోని చివర తుది దగ్గరకు చేరుకొంటుండగా గౌరి ఒక్కసారిగా మాటను నిల్పేసి సౌండ్ చేయకనే నిల్చింది. ఏమిటనేది అడిగేందుకు నోటిని తెరిచిన సురేష్‌ను తడ్తూ మాట్లాడవద్దని సూచించింది. ఇద్దరూ ఊపిరిని సహితం జోరుగా పీల్చుకోకుండానే 'గౌ' అంటున్న సొరంగంలో మౌనంగా నిల్చి విన్నారు.

ఘనీభూతమైన మౌనంలో అక్కడక్కడ సొరంగంలోని రాతి గోడల నుంచి జారుతున్న ఒకటొకటి నీటిచుక్కల టముక్ టుముక్ చప్పుళ్ళు తప్పితే మరేమి చప్పుడూ వినరాలేదు.

"ఎందుకు? ఏదైనా చప్పుడును విన్నావా?" అని అడిగాడు సురేష్.

"ఎవరో ఇక్కడా మనల్ని ఫాలో చేస్తున్నట్లుగా అన్పిస్తుంది. నేను స్పష్టంగా నిట్టూర్పుల్ని విన్నట్లుగా ఉంది. ఇది నాలోని భ్రాంతి అంటూ కానేకాదు. మీకు విన్పించలేదా?"

"కచ్చితంగా విన్పించనేలేదు. నువ్వు మాట్లాడుతున్నందున నీ మాటలు తప్పితే నాకు మరేమి విన్పించనేలేదు. ఈ సొరంగంలోపల ఏదైనా పులి, ఎలుగుగొడ్డు, తోడేలు దాక్కొని ఉండొచ్చు తప్పితే మనుషులు మాత్రం దీనిలోపల మనల్ని వెంబడించేదాన్ని నువ్వు ఊహించేందుకు లేనేలేదు. నడువు... నడువు ముందుకు" అంటూ సురేష్ ముందుకే పోయేందుకని తొందర చేసాడు.

మరలా ఇద్దరూ మాట్లాడుకొంటూ నడవసాగారు. సురేష్ గురురాజకవికి చెందిన ద్విసంధాన కావ్యంలోని ఇంకొక అర్థాన్ని కనుగొన్న విధంను వివరిస్తుండగా, ఆ కావ్యంలో అక్కడక్కడా తీసేసిన (చింపేసిన) పదం ఏదనేది గౌరి అడగగా, ఆ పదాన్ని మాత్రం (వర్డ్‌ను మాత్రం) ఇప్పుడు అడగొద్దని సురేష్ చెప్పినందున అతని మీద గౌరికి కోపం వచ్చింది. ఆ వాగ్వాదంలో వాళ్ళిద్దరకూ సొరంగం లోపల ఎవరో తమను వెంబడిస్తున్నారని అనుకొన్న అనుమానంను మరిచేపోయారు.

గౌరికి అప్పటికప్పుడే తను అనాథురాలైనట్లుగా అన్పించింది. కళ్ళు కనబడిన ఈ కారు చీకట్లో సురేష్‌తో రైలు నుంచి దూకినా, ఇప్పుడు ఈ కావ్యంలో పోగొట్టుకోబడిన పదం ఏమిటనేది చెప్పమని అడిగితే, తెలపకనే దాన్ని మాత్రం (ఆ పదాన్ని మాత్రం) గుట్టుగా దాపెట్టుతున్నాడు కదా సురేష్! అలాగైతే ఈ ప్రపంచంలో ఎవర్ని నమ్మాలి? అప్పటికప్పుడే అందరూ తనను తృణీకరించారని అన్పించి దుఃఖించసాగింది.

"మీకు నాదగ్గర దాపరికం ఉందనేది ఇప్పటి వరకూ తెల్వలేదండి. ఎందుకో కొత్తోళ్ళ తరహాగా కనబడుతున్నారు. సొరంగంలోని ఆ చివరన వెలుతురుకు వెళ్ళినప్పుడు మీరు చెప్పినట్లుగా వేరొకతె ఉంటదో ఏమో" అంటూ ఉబికి ఉబికి వస్తున్న దుఃఖాన్ని అణుచుకొంటూ అంది. ఆమెకు అలాగునే అన్పించొచ్చని సురేష్‌కు మొదటే అన్పించింది. సొరంగంలోని చీకట్లో ఆమెను బలంగా వాటేసుకొని "నీ దగ్గర దాబెట్టేది ఏదీలేదు ప్రియా. నీ మంచికనే ఇప్పుడు నీతో ఆ పదం ఏమిటనేదాన్ని చెప్పేందుకు లేదు సుమీ. ఉదయాన్నుంచి నాజతగా నువ్వు పడిన పాటులను చూసిన నాకూ మనస్సు అధీరమైపోతుంది. ఇప్పుడు దాన్ని (ఆ పదాన్ని) ఎవరికీ చెప్పేది ఎంతో అపాయకరంగా అన్పిస్తూ ఉన్నందునే చెప్పట్లేదు నేను అంతే. ఆ దరిద్ర పదం నీ నుంచి దాబెట్టేంతగా అదేమైనా అమూల్యమైనదా చెప్పు? దాన్ని చెప్తే ఏంటంట! కచ్చితంగా చెపుతాను. అప్పటివరకూ నిధానించుకో" అంటూ ఓదార్చాడు. గౌరికి ఏదో ఒక ఉద్దేశం నుంచే సురేష్ ప్రస్తుతానికి చెప్పట్లేదని అన్పించినా, తనకు పూర్తిగా సమాధానం అయ్యిందని చెప్పేందుకు కష్టంగానే ఉంది. సురేష్ చెప్పినట్లుగా ఆ పదం అంతగా అపాయకరమైన పదమేనా! అనేదాన్ని యోచించుతూ మెల్లగా ముందుకే అడుగు వేసింది. "మనకు ఆ పదం తేల్సిందనేది ఇతరులకు గుర్తైతే మన కథ ముగిసే పోతది. అందుకోసమే

కుతూహలాన్ని కొంచెం అదుపుతో ఆపుకో. ఆ తర్వాత చెప్పే చెప్పేస్తాను" అంటూ సురేష్ నడుస్తూ ఇంకాస్తగా ఆమెను ముద్దు ముద్దుగా అనునయించేందుకు ప్రయత్నించాడు. "దాన్ని నాకు చెప్పితే అకస్మాత్‌గా మీకు మతిమరుపై మర్చిపోతే నాకైనా జ్ఞాపకంలో ఉంటదికదా... ఆ పదం ఏమిటనేది తెల్వకుండా ఉండిపోతే ఆ ఫైల్ నిష్ప్రయోజకరంగా అవుతది కదా?" అంటూ మరలా గౌరి ఆ పదం గురించే అడిగింది.

"ఆ పదాన్ని నేనెట్లా మరువగలను? నేనే యోచించి ఆ పదాన్ని కనుగొన్నానుకదా! అంతేగాకుండా అకస్మాత్‌గా ఆ పదాన్ని నేను మర్చిపోతే ఆకాశమేమి విరిగి పడిపోయేది లేదు. ఆ హస్తప్రతిని తీసుకొని దోణి నదిలోకి విసిరేసి, డైరెక్ట్‌గా ఇంటికి వెళ్దాం. నీకు నీ చేతిలో ఉన్న డబ్బు కట్టల మీద ఎలాగున అప్పుడు అసహ్యం పుట్టిందో అలాగే నాకూ ఆ హస్తప్రతి మీద అంతగా రోత ఉందిలే" అన్నాడు సురేష్.

"ఏమండీ...మన జీవితాలలో మనం ఊహించేందుకు సాధ్యం గానటువంటి అవకాశం దొరికేది ఉంటే, దాన్ని వదిలేసేందుకు మనస్సు వస్తదా...! మీరు చెప్పేదంతా నిజమే అయితే ఎంత బాగుంటది"

"నీకేమి అన్పిస్తుంది? నిజం అని అన్పిస్తుందో అబద్ధం అని అన్పిస్తుందో?" అంటూ అడిగాడు సురేష్ ఆమెను.

గౌరి జవాబు చెప్పేందుకని తనకు ఏమని అన్పిస్తుందో అనేదానికని తన మనస్సునే అవలోకనం చేసుకొంటూ ఉంది. అంతలో మూడోదైన ఒక స్వరం 'నిజం' అని వెనకనుంచి చెప్పినట్లైంది. గౌరి సురేష్ ఇద్దరూ ఒక్కసారిగా బెదిరిపోయారు. వారికి తమ చెవులనే తాము నమ్మాలో వద్దో అనేది కలిగింది. తమ మాటలలోని ప్రతిధ్వనే సొరంగంలోపల ప్రతిఫలించి ఆ రీతిగా విన్నామేమో అనేది సంశయం కాసాగింది.

కొంచెంసేపు సంశయాభరితులైనందున మరలా వినేందుకని సురేష్ అక్కడెవరూ లేరని తీర్మానించుకొని, దాన్నే దృఢపరుచుకొనేందుకని "ఎవరది?" అంటూ వెనక్కి తిరిగి సొరంగంలోపల ఎగిసిపడే మరుధ్వనిని మరిచి కేక పెట్టాడు. సురేషుడి ధ్వని ఇనుమడించి, గట్టిగా మారుధ్వనితో సొరంగం లోపల పది నిమిషాలు మ్రోగి, ఆగింది.

"ఎందుకండి కేకల్ని పెట్టుతున్నారు? కుంటిరాముడి పేరును వినియుండలేదా? నా ఫోటో నూరురూపాయల నోట్లమీద ప్రింటై ఉందికదా! చూడలేదా? ఏ ఊరోళ్ళుమీరు?" అంటూ ఒక ధ్వని సొరంగంలోని చీకట్లో క్షీణంగా విన్పించింది. దేవపురంలోని వీధులలో నోటికి వచ్చినట్లుగా అరుస్తూ పెద్ద పిడుగులాగ అయిన ఈ పిచ్చోడి గురించి సురేష్ గౌరి ఇద్దరికీ ఏమి గుర్తులేదు. అయితే అతని మాటల ధోరిణినుంచి ఎవడో కొద్దిగా మెంటలోడనేది స్పష్టమైంది వారిద్దరికి. ఈ సొరంగం లోపల చేరుకొని ఇతను ఇక్కడ ఏమి చేస్తున్నాడని అడిగేందుకు ఆ ఇద్దరిలోనూ విపరీతమైన కుతూహలం

జనించినా, అతను మెంటలోడైనందున మాట్లాడించేది ఎలాగున? అతని మాటలలో సుసంబద్ధమైనవి ఎంతగా ఉంటవి? అనేదాన్ని యోచిస్తూ ఒకక్షణం నిలిచారు.

"ఎవరయ్యా నువ్వు? ఇక్కడెందుకున్నావయ్యా?" అని సురేష్ తనకు ఎదురుగా ఉన్న కారుచీకట్లోని  శూన్యాన్ని ప్రశ్నించాడు.

"అయ్యో! నా కత తెల్సుకొనేందుకని ఇంతదూరం రావాల్సిఉందా? 'అంబళ' స్టేషన్‌లో రాత్రైతే ఎప్పుడూ కూర్చుని ఉంటాను కదా. అక్కడే దొరికేటోడ్ని. నా సంగతి అటుండనీ! మీరు ఎవరు? మీపేరేంటి? చెప్పండి చాలు. మిగిలిన మీ కతను అంతా మీ వీపుల వెనకే నడుచుకొని వస్తూ విన్నానులే" అంది ఆ అశరీరవాణి.

*(సశేషం)*

# ప్రతిరూపం (ఇరవైఏడవ భాగం)



"మీరు నన్ను నిజంగానే మెంటలోడని తెల్సుకొన్నట్లుగా ఉందికదా! నేను నిజంగానే పిచ్చోడైనట్లైతే 'జుగారిక్రాస్' లోని స్మగ్లింగ్ గ్యాంగ్ నన్ను చంపేందుకని మూడుసార్లు ప్రయత్నాల్ని చేస్తారా? కొద్దిగా ఆలోచించండి. పిచ్చోడి మాటల్ని ఎవరు తలలోకి వేసుకొంటారు? మీరే చెప్పండి? అందరూ అనుకోవచ్చు నన్ను పిచ్చోడుగా అని. అందుకే స్వామి... ఒకసారి, రెండుసార్లు కాదు... మూడుసార్లు దుష్టులు వచ్చారు నన్ను ఖూనీ చేసేందుకని. మూడుసార్లు వచ్చినోళ్ళను మట్టుబెట్టాను ఇక్కడే ఈ సొరంగం లోపలే. పిచ్చోడిచేతిలో ఈ ఖూనీ కోర్లను ఖలాస్ చేసేందుకు అవుతదా? యోచించండి. ఆ నా కొడుకులకు ఈ పిచ్చోడి సాహసం, శౌర్యం ఏమిటనేది తెల్వాల్సిఉందికదా! మరలా ఖూనికోర్లను పంపనీ అని కాచుకొని ఉన్నాను. నిజం చెప్పాలంటే మీరు ఈ సొరంగంలోకి వచ్చినప్పుడు, వచ్చారు ఇంకొక పటాలం (బృందం) అని అనుకొంటూ మిమ్మల్నికైలాసంకు పంపేందుకనే రెడి అయ్యాను. అంతలో మహిళామణి ధ్వనిని (గొంతును) విన్నట్లైంది. ఎవరైఉండొచ్చు అని మీ వీపెనకే ఇక్కడివరకూ వచ్చాను. మీ మాటల్ని వింటూ ఇక్కడివరకూ వచ్చిన మీదట మీరూ నాలాగనే ప్రాణాన్ని నిలుపుకొనేందుకనే ఈ సొరంగం లోపలికి దూకి ఉంటారనేది గుర్తైంది. మీరు ఇక్కడ ఉన్నంతవరకూ మీ ప్రాణాలకు

అపాయం లేదని నేను గ్యారెంటీ ఇస్తాను. ఇక్కడ నాకు ఇష్టమైనోడు బతుకుతాడు. లేనోడు ఖలాస్. మీరైతే, మీ ప్రాణాలకు అపాయం లేదనేది గ్యారెంటీగా అయ్యేవరకూ ఇక్కడే ఉండొచ్చు. విరోధులు ఎంత జనంగా అయినా రానీ... కత్తి, గొడ్డలి, బాంబ్‌లు వేటినైనా తీసుకొని (పట్టుకొని) రానీయండి... నాలో ఉన్న ఒక రోమాన్ని (వెంట్రుకను) కదిలించేందుకు, పీకేందుకు అయ్యేదిలేదు. బిల్‌కుల్ అయ్యేది లేదు. ఇంతకీ నాదగ్గర ఏముందని అనుకొంటారా? కత్తీలేదు, గొడ్డలీ లేదు. నన్ను వెలుతురులో చూస్తే గుర్తౌతది మీకు! కాళ్ళూ చేతులూ సహితం సరిగాలేని మనిషిని నేను. కూర్చుంటే లేచేందుకు ఒక అరగంట. లేస్తే ముందుకు సాగేందుకు ఒక అరగంట. కేడీగాళ్ళను అటుండనీయండి... వంటిమీద కూర్చున్న ఈగను కొట్టేందుకు నా నుంచి అయ్యేదిలేదు. ఇటువంటి నన్ను ఖూని చేసేందుకు మూడుసార్లు నా వెనుకన వెంబడించారు కదా! అయ్యిందేంటి చివరికి? సొరంగం లోపలకి వచ్చినోళ్ళు వాపస్‌గా వెళ్ళిపోయిందిలేదు. అంతా నా బుద్ధిశక్తే. మరేమి లేదు. నా నుదుటిరాతలో ఈ సొరంగంలోని కటిక చీకట్లోనే నా అవసాన దశను గడపాలని రాసి ఉందేమో. ఎలాగనో నడుస్తుంది జీవితం. అయితే మీరు ఈ స్మగ్లర్లగ్యాంగ్ చేతులలో ఇరుక్కుపోయింది మాత్రం ఆలోచిస్తుంటే ఎంతగానో దిగులౌతుంది నాకు. ఈ మాదరచోత్ లంజాకొడుకులు ఇంకెంత జనంగా ఉన్నారో తెల్వదు కదా...! అందరూ కల్సికట్టుగా ఒకేసారి ఈ సొరంగం లోపలికి ప్రవేశిస్తే, అంత జనాన్ని చంపేసి, చేతిని కడుక్కొని, బయట ప్రపంచానికి చేరుకోవచ్చు. ఏమి చేస్తాను...ఈ ఉపద్రవాల్ని చేసే ఈ స్మగ్లర్లు అంతరించి పోయేటట్లుగా కనబడుటం లేదుకదా! అందుచేతనే నేను పగటివేళలో బయటకు వెళ్ళేది కుదరటం లేదుకదా...!”

పిచ్చిరాముడు మాట మాటకూ తాను పిచ్చోడ్ని కాదని చెప్పుకొన్నా, అతని నిరర్గళమైన వాగ్ఝరిలో పిచ్చి అంశం ఒకటి ఉన్నట్లుగా ఆ ఇద్దరికీ అన్పించింది. పిచ్చిరాముడి భయానకమైన దుర్దెశను చూసిన సురేష్‌కూ గౌరికి వణుకు పుట్టసాగింది. ఖూనికోర్లకు బెదిరి ఇతను శాశ్వతంగా ఇలాగైపోయిఈ సొరంగం లోని చీకట్లో కాలాన్ని గడుపుతున్నాడు కదా! అతనూ మా లాగనే ప్రాణాన్ని కాపాడుకొనేందుకు రైలునుంచి దూకానని చెప్పాడు కదా! మా భవిష్యత్ కూడా ఇక శాశ్వతంగా సొరంగం లోపలే బందీగా అవుతదేమో? చంపేందుకు వచ్చినోళ్ళందర్నీ చంపేసానని చెపుతున్నాడు. ఎలాగున చంపియుండొచ్చు? ఇద్దరికీ ఆ పిచ్చోడి అసంబద్ధ మరియు సగంసగంలోనే ఉన్న అసంబద్ధ ప్రలాపాల మీద లోతైన భయం, దిగులు, మరొక వైపున ఆపుకోలేని కుతూహలాలు పుట్టిస్తున్నవి కదా! పిచ్చోడి ప్రలాపాలకూ ఉదయం నుంచి వాళ్ళకు ఎదురైన విచిత్ర ఘటనలకు సంబంధం ఉన్నందున, అతని మాటలను అసంబద్ధ ప్రలాపంగా కొట్టిపారేసేందుకు వాళ్ళిద్దరికీ అసాధ్యమైంది. కళ్ళే కనబడని ఈ చీకట్లో

అతని ధ్వని వివరణల నుంచే అతని ఆకృతిని కల్పించుకొంటూ, అతనికి చెందిన మాటలను ఒక వైపునుంచి వినేందుకు సురేష్ యోచించసాగాడు. అయితే కుంటిరాముడు ఏమేమి ప్రశ్నల్ని అడిగేందుకు అవకాశమే ఇవ్వకుండా నిరర్గళంగా వాగ్ఝరిలోని ప్రవాహంను ప్రవహింపజేస్తున్నాడు కదా! ఎన్నో రోజుల నుంచి ఎవరితోనూ మాట్లాడకనే గుహలాంటి సొరంగంలో ఉన్నందుకో ఏమో, సురేష్‌గౌరి అతనెదురుగా ఉన్నారో లేరో అనేది సహితం లెక్కించకనే, ఇద్దరూ ఒకసారైనా 'హ్మ్' అని ఊగొట్టకపోయినా నిరంతరంగా మాట్లాడుతున్నాడు.

"నా దగ్గరున్న కెంపురాళ్ళు అన్నిట్నీ దొంగిలించిందే గాకుండా ఆ దొంగ లంజాకొడుకులు నన్ను చంపాల్సిందే అనేదాన్ని చేయసాగారు. నా దగ్గరున్న గంటుమూట సమేతంగా లాక్కొచ్చి రైలు లోపలికి నన్ను దొబ్బినందున, నాకు వీళ్ళ ఉద్దేశం ఖూనీ చూసేందుకే అయ్యుండొచ్చునని అందాజైంది. వాళ్ళు పేకాటను ఆడ్తూ కూర్చున్నప్పుడు నేను రైలు నుంచి దూకేసాను. మీరైతే కాళ్ళు, చేతులు గట్టిగా ఉన్నోళ్ళు. నేను కుంటోడ్ని. నా కత ఎలాగైందోనని అడగండి. ఆ రోజునుంచి నేను ఇక్కడే ఠికాణి పెట్టాను. అప్పుడప్పుడు భిక్షను వేడుకొనేందుకనే చీకటిపడిన తర్వాత 'అంబళ' కు వెళ్తాను. నేనెవరు? ఎక్కడుంటాను? అనేది ఏ ఒక్కరికీ తెల్వదు. అంతటి స్థితిలోనూ మూడుసార్లు నన్ను వెతుక్కొని వచ్చారు ఇక్కడికి. మూడుసార్లు వచ్చినోళ్ళు తిరిగి వెనుకకు పోలేదు. మీరు నేను అబద్ధాల్నే చెపుతున్నానని అనుకోవచ్చు. కుంటోడు దుర్బలుడే అని" అంటూ కుంటిరాముడు తనను చంపేందుకు వెంబడించి వచ్చిన పాపిష్టోళ్ళను నోటికి వచ్చినట్లుగా తిట్తూ ముందుకే మాటలను పొడిగించసాగాడు. అతడి మాటలలోని విధం ఎంతగా తర్క హీనంగా, విచిత్రంగా ఉందంటే, గురురాజకవికి చెందిన ద్విసంధాన కావ్యంలోని అర్థంను శోధించినట్లుగానే, కుంటిరాముడు నుంచి వస్తున్న విషయాల్ని క్రమబద్ధంగా జోడించాలని అనుకొంటే సురేష్‌కు ఎంతగానో ప్రయాస(కష్టం) మైంది.

కుంటిరాముడు అర్థాత్ రామప్రసాద్‌కు భారాబిడ్డలు లేరట. మంగళూరులో రత్నాల్ని పరీక్షించేవాడిగా 'డైమండ్ కన్సల్టెంట్'గా ఉండే రామప్రసాద్‌కు మూడుకాసుల ఖర్చేలేకుండా కొద్దిగానైనా చెమట పట్టకుండా కూర్చున్న చోటుకే డబ్బు వస్తుండేది. ఏ వజ్రాన్ని ఎవరు కొనాలనుకొన్నా, అమ్మాలనుకొన్నా వాళ్ళు రామప్రసాద్ నుంచి సలహాను అడగకనే కొనేది లేదు. రామప్రసాద్ సలహాను ఇచ్చి వ్యాపారాన్ని కుదిరించితే అమ్మినోడు, కొన్నోడు వజ్రంకున్న విలువలో ఒకట్రెండు శాతాన్ని రామప్రసాద్‌కు ఇవ్వాల్సి ఉంటుండేది. వజ్రానికి రేటును కట్టే దాన్లో రామప్రసాద్ ఎంతగా నిపుణుడంటే దేశవిదేశాల నుంచి అతని సలహాను పొందేందుకు గిరాకిదార్లు వజ్రాలతో పాటు వస్తుండేవారు మంగళూరుకు. అప్పుడే రామప్రసాద్‌కు 'జుగారిక్రాస్'లోని కెంపు మాణిక్యాల జాడ దొరికింది.

"దోణినది ఒడ్డులో కెంపురాళ్ళు దొరికే సమాచారం ఎవరికీ ఏమి గుర్తులేదనేది అటుండనీయండి. నా చెంతకూ అప్పుడప్పుడు ఎర్రరాళ్ళను పట్టుకొని వస్తుండేవారు కొంతమంది. వాట్లో మూడుపాళ్ళు అసలైన మాణిక్యాలు కావు. ఎంతో చీఫ్ (తక్కువ) క్వాలిటీలోనివి. మెషిన్ పాలిషింగ్‌కు, డూప్లికేట్ నగలకు సరిపోతవి ఆ రాళ్ళు. అలాగని వాటికి మూడుకాసుల విలువే అని అనుకోవద్దు. వాటికీ వేలవేల రూపాయలలోనే రేటు ఉండేది. అయితే అసలు రాయికి ఉన్నట్లుగా లక్షలలోగాని కోట్లలోగాని రేటు వచ్చేదిలేదు ఆ రాళ్ళకు..." మాట్లాడుతూ మాట్లాడుతూ కుంటిరాముడి మాటలలో స్పష్టత కొంచెం కొంచెంగా ఉదయించింది. ప్రాణాపాయం నుంచి బయటపడేందుకని బిలంలోకి చేరిన ఎలుక లాగనే సొరంగంలోకి దూరిన అతడ్ని సురేష్ గౌరి పిచ్చోడని పరిగణించుగోకనే అతను చెప్పే మాటలను వింటున్నారని అన్పించినందుకో ఏమో ఎక్కువగా తర్కబద్ధంగా మాట్లాడసాగాడు.

"నాకు నిజంగానే పిచ్చిపట్టేది ఉందని అన్పించింది ఒకసారి ఎవరో రత్నపరీక్షకని కళ్ళకు గంతల్ని కట్టి పిల్చుకొని వెళ్ళినప్పుడండి! ఎక్కడకు వెంటేసుకొని వెళ్ళారో ఏమో! ఇప్పటికీ గుర్తులేదు ఆ స్థళం. రోజంతా కళ్ళకు గంతల్ని కట్టించుకొని కూర్చున్నట్లుగానే ఇప్పటికీ నాకు అన్పిస్తుంది ఆనాటి విధానం. నా కళ్ళ గంతల్ని విప్పినప్పుడు రకరకాలైన తెల్లతోలుతో ఉండే మనుషులందరూ అక్కడున్నారయ్యా. డబ్బు, దస్కం అంతా నా దగ్గరే ఎంతగానో ఉన్నా, కళ్ళకు గంతల్ని కట్టించుకొని వాళ్ళతో జతగూడి వెళ్ళి అవేమిట్ని చూపించుతారో చూడాలనే చపలం నాలో మొదలైందే నాకు తెచ్చిపెట్టిన (కల్గించిన) దురదృష్టం అని ఇప్పుడు నాకు అన్పిస్తుంది. ఈ సొరంగంలోని చీకట్లో కాలాన్ని గడుపుతుంటే ఒకొకసారి వారి జతగా కళ్ళకు గంతల్ని కట్టించుకొనే ఇకనూ (ఇప్పుడూ) పోతున్నాననే అన్పిస్తుంటది. వాళ్ళు గంతల్ని విప్పినప్పుడు నా కళ్ళలో పడినదాన్ని ఇప్పటికీ నాకు నమ్మేందుకు అయ్యేదిలేదు. నిప్పుకణికల రాశే తోలుసంచిలోపల ఉన్నవి. వాటి ఎదురు మీ కోహినూరూ సరిపోదూ... గోల్కొండా సరిపోదు. వాటికి విలువను కట్టేందుకనే నన్ను పిల్చుకొని వెళ్ళారు కదా ఆ దుష్టులు. వాటి విలువ ఎంత అని నన్ను అడిగితే మొత్తం భూమండలమంతా ఆ రాళ్ళ విలువకు సరిపోదు కదండీ. అయితే ఏమి చేస్తాం! అలాగని చెప్పితే ఎవరైనా నమ్ముతారా! పిచ్చోడని అంటారులే... ఔనుకదా!?... చూసారా! నన్ను ఎందుకు పిచ్చోడని అంటారో ఇప్పుడు గుర్తొతుంది కదా మీకు. మీరూ ఇప్పుడు నా పరిస్థితిలోనే ఉన్నారని తెల్సుకోండి. దానికే మీకు తెలుస్తదనే, నేను చెప్పేదంతా పిచ్చే అని కాదుకదా...! ఆ రోజు ఆ కెంపు రతనాల రాశిని చూస్తూనే నాకు గుర్తైంది కళ్ళకు గంతల్ని కట్టించుకుని వీళ్ళ వెనకే వెళ్ళాలనేది నాకు అన్పించింది నా మంచి కోసం కాదని. అయినా మనః స్థిమతాన్ని పోగొట్టుగోకుండానే ఈ రాళ్ళ కటింగ్‌ను

(సానబెట్టేది) చూడకుండానే వాటికి రేటు కట్టేందుకు సాధ్యం లేదు. ఒకట్రెండింటినైనా కటింగ్ చేయించి, పాలిష్‌ను చేసి తీసుకురండి... ఆ తర్వాతే రేటును కట్తాను (చెప్తాను) అని చెప్పి ఆరోజు నా ప్రాణాన్ని నిలుపుకొన్నాను. అయితే రేటును నేను చెప్పి, శిఫారస్ లెటర్‌ను ఆ రోజున ఇచ్చియుంటే, ఆ తర్వాత వాళ్ళకు నేను బతికిఉండే అగత్యమే ఉండేదిలేదు. అయినా నాలోని అంతర్యం (లోపల మనస్సు) చెపుతూనే ఉంది... ఇది నా మంచికి కాదు అని. కళ్ళకు గంతల్ని కట్టించుకొని కెంపురాళ్ళను చూసివచ్చిన ఒక వారం లోపలే నా కన్సెల్టెన్సీ అంగడ్ని మూసేసి ఆ మంగళూరునే విడిచిపెట్టాను. అయితే నా గ్రహచారం నేను అంగడ్ని మూసేసి ఈ దందాను వదిలినా, దుర్బుద్ధి నన్ను విడవలేదు కదా! ఎలాగైనా చేసి ఈ ఘోరారణ్యంలోని ఎక్కడో ఉండే కెంపురాళ్ళకు చెందిన జాగాను కనుక్కోవాల్సిందేనని మిలటరీ విమానంలోని శిథిలాలను వెతికేందుకని బయల్దేరిన సెర్చిపార్టి జతగా వంటోడి వేషంలో (బట్లరుగా) ఆ బృందంలోకి చేరుకొన్నాను"

సురేష్‌కు, గౌరికి పిచ్చోడి స్వగతమైన భాషణం (మాటల్ని) వింటుండగా ఒళ్ళు జలదరించింది. తాము చిక్కుకుపోయిన పరిస్థితి, కుంటిరాముడి మాటలు ముందుకే సాగిపోతున్నందున, తమ ఊహలన్నీ మీరి జటిలంగా అయినదాన్ని తెల్సుకొన్నారు. 'జుగారిక్రాస్' లోని ప్రలోభాలు అతి సూక్ష్మంగా విచిత్రంతో ఎవరెవరినో ఏవేవో తరహాలలోనో చుట్టుకొని (పెనవేసుకొని) ఉన్నదాన్ని చూసి విని ఆ దంపతులిద్దరూ విస్మయంతో మూగోళ్ళైయ్యారు. కుంటిరాముడు (రామప్రసాద్) సెర్చిపార్టి జతగా అడవిలోకి ప్రవేశించి, ఆ ఘోరారణ్యంలో దారితప్పి, పొందరాని (పడరాని) పాట్లను పొంది చివరికి ఆ కెంపురాళ్ళు దొరికే జాగాను (స్థలాన్ని ) కనుగొన్నదాన్ని చెప్పాడతను. అయితే ఇక మరలా మరొకసారి ఆ జాగా తనకూ కనుగొనేందుకు సాధ్యమే లేదని చెప్పాడు. ఆ జాగా ఎక్కడుందో అని చెప్పొచ్చు అతను అని నిరీక్షించిన గౌరికి, సురేష్‌కు కొద్దిగా నిరాశే అయ్యింది.

"ఆ కెంపురాళ్ళను కంటితో చూసినోళ్ళకు శాపం ఉంటదని అన్పిస్తుంది. కాకపోతే చూడండి, వాపస్సై నాగరిక ప్రపంచంలోకి వస్తే ఒక్కరిలోనూ నా గుర్తే కలగలేదు. నేను పలికిన మాటల్ని విన్నోళ్ళంతా నవ్వుతున్నారు. స్కూలుపిల్లలు పిచ్చోడా అంటూ రాళ్ళతో కొట్టి నా దగ్గరున్న ఎర్రరాళ్ళలో కొన్నిట్ని గుంజుకొని పారిపోయారు. నా నష్టాన్ని ఎవరితో చెప్పుకోగలను? ఎవరికి కంప్లైంటు ఇవ్వగలను? ఆ పుండాకోర్ల (రాస్కెల్స్) నాయన – అమ్మలకు చెప్పేందుకని వెళ్తే, బూటుకాళ్ళతో తన్ని (పిల్లోళ్ళను మాయంచేసే వాడిగా భావించి) లాకప్‌లోకి నెట్టారు. అయితే నన్ను పిచ్చోడని వీళ్ళంతా నవ్వుతుంటే, అదే వాసిగా (మంచిగా) ఉందని అన్పించింది. ఎందుకంటే నామాటలలోని అర్థం ఎవరికో గుర్తై, ఈ పిచ్చోడు చెపుతుంది నకలి మాటలు కాదని, ఇతను ఈ ఘోరారణ్యంలో

ఎక్కడో అసలు రాళ్ళను చూసేసాడని వాళ్ళకు (ఆ స్మగ్లర్‌లకు) తెల్సింది. లేకపోతే నన్ను ఎందుకు చంపేందుకు ప్రయత్నాల్ని చేస్తారు? పిచ్చోడి మాటల్ని విని పడిపడి నవ్వేటోళ్ళ వెనకే ఏదో ఒక గుంద్రటి ముఖం నా అరుపుల్ని గమనంలోకి పెట్టుకొని వినిఉండొచ్చు. కాకపోతే నన్నే ఎందుకు చంపేందుకని రావాల్సిఉంది వాళ్ళు? అదీ ఒకటి, రెండు కాదు... మూడుసార్లు సుమా...!"

ఒంటిమీద దెయ్యం ఎక్కి స్వారీ చేసినట్లుగా ఒకేవిధంగా ఒదురుతున్న (వర్లుతున్న) కుంటిరాముడి మాటల్ని వింటూ, అప్పటికప్పుడే సొరంగంలోని గాఢాంధకారంలో ఆ నిరాకారమైన ధ్వని తమిద్దరి భవిష్యవాణిగా తలపోసిన ఆ ఇరువురిలోనూ చెమట్లు కారసాగినవి. గంగూలిసార్ మాటల్ని విని పిచ్చిసాహసాల గుర్రం నడుం మీద ఎక్కి బయల్దేరిన నాటినుంచి ఇప్పటి రాజప్ప... కుంటిరాముడు మాటల వరకూ సురేష్‌డి చరిత్రనంతా కుంటిరాముడి మాటలు కెలికి అపహాస్యాన్ని చేస్తున్నట్లుగా కన్పించినవి. ఏదో ఆకస్మిక సందర్భంలోని ఒక దాంట్లో తామిద్దరం అంతమేలేని ఈ సొరంగం ఒక దాంట్లోకి దూరామని అన్పించింది. "ఇంకా ఎంతదూరం ఉందో ఏమో ఈ సొరంగం... నడుస్తూనే మాట్లాడుకొంటూ పోదాం ప్రియకరా"అంటూ గౌరి సురేష్‌తో అంది.

కుంటిరాముడు ఆ మాటలు తన గురించే చెప్పిందని తెల్సిందో ఏమో! "నేను ప్రభాతకాలంలో బయటకు వచ్చేదే లేదు. రేపు తప్పితే ఎల్లుండు 'అంబళ'కు చీకట్లు ముసిరిన మీదట వెళ్తాను. పుణ్యాత్ములు ఎంతోమంది ఉన్నారక్కడ. ఒక వారంకు సరిపోయేంతగా బియ్యాన్ని భిక్షగా వేస్తారు. సొరంగం ఆ అంచు ఇంకేమి ఎక్కువ దూరంలో లేదు. రైలు పట్టాల మీదే ముందుకు వెళ్ళండి. పొరపాటున కూడా పట్టాల్ని వదిలి అటుప్రక్కకు, ఇటు ప్రక్కకు జారకండి. ఒకసారి ఇక్కడ దారి తప్పితే మరలా నేను కూడా మిమ్మల్ని రక్షించేందుకు అయ్యేది లేదు. మూడుసార్లు నన్ను ఖూని చేసేందుకు వచ్చినోళ్ళను నేను ముగించేసిందే అలాగున. దానికత మీకు చెప్పలేదుకదా...! ఈ సొరంగాన్ని రైల్వే డిపార్ట్‌మెంటోళ్ళు తోడారు. ఈ సొరంగం లోపల కొన్ని అడ్డసొరంగాలు (ఉపసొరంగాలు) ఉన్నవి. అవన్నీ ఎలాగున నిర్మించబడినవో, ఎందుకున్నవో, ఎక్కడికి పోతాయో ఎవరికీ తెల్వదు. ఇక్కడ అడ్డసొరంగాలు ఉన్నవనేదే మొదట్లో ఎవరికీ తెల్వదు. ఇక ఈ పర్వతంలోని పొట్టలోపల (గర్భంలోన) అవెక్కడికి వెళ్తవో అనేది ఎవరు చూసారు? ఈ అడ్డసొరంగాల లోనికి నాల్గు అడుగుల్ని వేస్తే చాలు... మరలా వచ్చిన దార్ని పద్మవ్యూహంలాగ, **సాలెగూడు**లాగ ఎంతగా శోధించి చేధించేందుకు అయ్యేదే లేదు. నా వెనకనే వెంబడించి వచ్చినోళ్ళను ముగించేసేందుకు (ఫినిష్) నేను చేసింది ఇంతే. వాళ్ళకు కనబడేటట్లుగా, ఆ అడ్డసొరంగాలలోకి ప్రవేశించి అక్కడే దాక్కొని నిలిచా.

తిక్కలోళ్ళు నేను సరిగానే దొరికిపోయాననే ఆత్రంతో లోనికి జొరబడినోళ్ళు ఇప్పటివరకూ మరలా తిరిగి రానేలేదు. అందుకే చెప్పాను రైలు పట్టాల్ని వదిలి అటు ఇటూ తిరగకండి, నడవకండీ అని. మీకు ఏమి అపాయం వచ్చినా ఇక్కడికేరండి. మిమ్మల్ని ఫాలో చేసినోళ్ళు ఒకరు కాదు, ఇద్దరు కాదు... వేలమంది వచ్చినా రానీయండి...! అంత జనాన్ని పాతాళలోకం లోకి రవాణా చేసి వదుల్తాను"

రైలు పట్టాల మీదే నడుస్తూ సురేష్ గౌరి సొరంగానికున్న బయట మూతి వైపుకు పోవసాగారు. కుంటిరాముడి స్వగత భాషణం ముందుకే సాగుతుంది. అతని మాటలలోని గొణుగుడులో వీళ్ళిద్దరూ దూరమైపోయింది అతని పంచేంద్రియాలకు రాలేదన్నట్లుగా కనబడుతుంది. వాళ్ళిద్దరూ ఇంకాస్త ముందుకే నడుస్తుండగా ఎదురునుంచి రైలు వస్తున్నట్లు కనబడింది. రైలు చక్రాలు గిరగిర తిరిగినందున తళతళగా మెరుస్తున్న పట్టాల మీద దూరం నుంచి పడుతున్న వెలుతురు కంటికి కనబడే వరకూ గీతల్ని గీసినట్లుగా సాగిపోయి, ఆ మీదట అక్కడెక్కడో సుదూరాన ఒకదానితో ఇంకొకటి విలీనమై (మిళితమై) పోయినవి. రైలు వెళ్ళిన మీదట ముందుకే నడుద్దామని ఆ ఇద్దరూ పట్టాల ప్రక్కన నిలబడి వేచి చూడసాగారు. ఎంతసేపు వేచిఉన్నా రైలుకు చెందిన హెడ్‌లైటు నిల్చిన చోటే నిల్చినదాన్ని చూసినమీదట ఆ ఇద్దరికీ అది రైలుకాదని, అది సొరంగంకు చెందిన బయట మూతి అని తెలిసివచ్చింది. మనకు దీపం లాగ కనబడుతుంది రైలుకు చెందిన హెడ్‌లైట్ కాదు ప్రియా. అది బయట ప్రపంచాన ఉన్న వెలుతురు సుమీ అని అన్నాడు సురేష్. నిచ్చెనలాగ కనబడుతున్న, మెరుస్తున్న ఆ జంట పట్టాల రెండిటి మధ్యన ఆ ఇద్దరూ చేయిచేయి కలగలిపి చిలుకాగోరింకల లాగ నడిచారు. దూరంలో చుక్కలాగ (నక్షత్రంలాగ) కనబడుతున్న వెలుగు నిధానంగా పెద్దదిగా అవుతూ వృత్తాకారంగా కనబడింది. సొరంగం లోపల చిక్కుబడిఉన్న కుంటి రాముడి నుదుటిరాతను జ్ఞాపకంలోకి తెచ్చుకొన్న గౌరి "ఔనండీ...అతడ్ని ఖూని చేసేందుకు వచ్చినోళ్ళను అడ్డసొరంగాలలోకి చిక్కించేసానని అంటున్నాడు కదా...ఇతనూ అలాగునే మైన్ (ముఖ్య) సొరంగంలోన చిక్కుకుపోయి ఉన్నాడుకదండీ...!" అంది.

*(సశేషం)*

# లోపలిదారి (ఇరవై ఎనిమిదవ భాగం)



సొరంగంలోని కటిక చీకటి నుంచి బయటున్న కాంతికి (వెలుగుకు), ఆకాంతులలోని చల్లటి గాలులకు ఒళ్ళును నిలిపి, కొత్త ఉత్సాహాన్ని చైతన్యాన్ని వారు పొందారు. అయినా మానసికంగా వాళ్ళకు సొరంగం లోపలే ముందుకే అడుగుల్ని వేస్తున్నామనే భావన ఇంకా పోనేలేదు. ఎందుకంటే వాళ్ళు ఎదురించుతున్న సమస్యలకు ఏ పరిష్కారమూ వాళ్ళకు కనబడలేదు. నూరారు వదంతులతో, జానపద కథలతో మిళితమైన ఆ కెంపు రతనాల దంత కథ కుంటి రాముడి వృత్తాంతం నుంచి, సొరంగం నుంచి బయటకు వచ్చే వేళకు, వాళ్ళకు వాస్తవమే అన్నట్లుగా అన్పించింది. అయితే కుంటిరాముడి అసంబద్ధ ప్రలాపాలలో ఈ స్మగ్లింగ్‌లోని వ్యక్తులు గాని, సూత్రధారులుగాని ఎవరనేది వాళ్ళకు స్పష్టం కాలేదు. అది ఆ కుంటిరాముడికి గుర్తైందో లేదో! లేకపోతే ఇదొకటి తనకు తనే జరిగిపోతుండే వ్యవస్థగా మారి జూదం మీద చపలం ఉన్న ఖదీమ్‌లందరూ కావాలనుకొన్నప్పుడు వచ్చి (ఇక్కడకు) చేరుకొని లాభాల్ని చేసుకొనో, ప్రాణాల్ని అర్పిస్తూనే నిర్గమించేదో అయ్యుండొచ్చుకదా!

ఇప్పుడు దాని రహస్యం అన్యులకు తెలవదన్నట్లుగా ఎంతో కటునిష్టతో కాపలా

కాస్తూ ఉండే ఆ ఖదీములనుంచి తప్పించుకొని జారేది ఎలాగున? తమకు ఈ వ్యవహారంలోని గొడవే వద్దనుకొన్నా, తమకు తామే తెల్సుకొన్న దీన్ని మరిచేది ఎలాగున? అలాగైతే పుట్టినోళ్ళంతా ఒక రోజు గాకపోయినా ఇంకొక రోజునైనా చావాల్సే ఉంటుందన్నట్లుగా ఈ దుష్టుల చేతులలో చావాల్సియున్న దాన్ని విధిరాతే అని ఒప్పుకోవాల్సిఉంటదా? ఇదొకటి చిత్త స్థైర్యాన్ని అల్లాడించేంత సన్నివేశం అయినా తమ జీవితాలలో అనేకానేక ఇక్కట్లకు ప్రతిరోధాల్ని ఎదురించి ఎదురించి ముదిరిపోయిన గౌరి సురేష్‌లు పరాజయాన్ని ఒప్పుకొని శరణులయ్యే వ్యక్తిత్వాలుగా ఉన్నోళ్ళైతే కాదులే. జతగా వారి చేతిలోఉన్న ఆ కావ్యప్రతి మరొక విధంగా వాళ్ళలో అనేక సాహసాల్ని రేపెట్టింది. మొదట్లోనేమో గౌరి తన తండ్రైన విఠలరై వద్దకు వెళ్ళి సలహాను పొందుదామని అనుకొన్నా, కుంటిరాముడు ఆ రత్నాల్ని చూసినోడి మాటల్ని, ఎవరూ నమ్మరనే శాపంకు చిక్కుకుపోతారని చెప్పింది గుర్తుకొచ్చి, అక్షరశః ఆ మాటలు (ఆ శాపం) నిజమేనని అన్పించి ఎవరితోనూ చెప్పుగోకూడదని ఆమె తీర్మానించుకొంది. తమను ఫాలో చేస్తున్నోళ్ళ విరుద్ధంగా ఎవరినుంచి సహాయం తీసుకోవాలని అనుకొన్నా, తమ గుట్టును ముందుగానే విప్పుకోవాల్సి ఉన్నదాన్ని ఆ ఇరువురు కనుగొన్నారు. అందుచేత ఎవరికీ చెప్పకనే, ఎవర్నుంచి సహాయాన్ని యాచించకనే, ఉన్న పరిస్థితిని ఎదురించాలని ఆ ఇద్దరూ నడుచుకుంటూ బాగా లోతుగా మాట్లాడుకొని తీర్మానించుకొన్నారు. వాళ్ళిద్దరిలోనూ అందరిలాగనే భయం, సంశయం, ఉద్విగ్నత.... ఇవన్నీ ఉన్నా, మృత్యునీడలో సాహసాల్ని చేసే ఒక విచిత్ర మాదకమైన మత్తు సూక్ష్మంగా వాళ్ళ మస్తిష్కాల లోపలికి చేరి గూడుకట్టుకొని కూర్చుండి పోయిందికదా!

గౌరేమో కుంటిరాముడి నిస్సహాయక స్థితిమీద మరియు అతను బిలంలో ఎలుక లాగ కాలాన్ని గడుపుతున్న దానిమీద అనుతాపం (కనికరం) చూపించినందుకు, సురేష్ "అతనే ఈ కష్టాలకు తెలిసే వెళ్ళి చిక్కుకున్నాడు గౌరి. అయితే మన పరిస్థితి ఆ విధంగా కాదు. మనం దీన్ని కోరకనే ఉన్నా ఆకస్మికంగా దీన్లోపలికి నెట్టబడ్డాం. ఇదొక బయట దారే లేని సొరంగం అని మనకేమి గుర్తు. నువ్వే చెప్పు?" అని అడిగాడు.

గౌరి యోచించసాగింది. ఈ దంధాలోని చీకటి ముఖాలు తమకు తెల్వదు అనేది నిజం. అయితే గుర్తైతే తాము దీని నుంచి దూరంగా ఉండుంటే? ఈ ప్రశ్నకు జవాబు మాత్రం ఆమెకు ఆలోచించేది కష్టమైంది. "ఔనండీ.. మనకు తెల్వదు అనేది నిజం. అయితే, తెలిస్తే మనం వేరే రీతిలో ప్రవర్తించేవాళ్ళమా? కొంచెం సరిగా యోచించండి. ఇప్పుడు మన చేతిలో ఉన్న డబ్బునంతట్నీ ఇచ్చేసి, ఆ రాజప్ప నుంచి ఆ ఫైలును కొనుక్కొంది ఎందుకు? దాన్ని చదువుతూ, దాన్లోని ఇంకొక పార్శ్వంలోని అర్థాన్ని తెల్సుకొన్నప్పుడు మీకు అపాయంలోని సాధ్యతలు తెలవాల్సే ఉంది కదా? కెంపు రత్నాలను కనుగొనాలని మనకూ ఇష్టం ఉంది కదా..." అంటూ సురేష్‌ను అడిగింది.

సురేష్ మాట్లాడలేదు. అయితే రైలు పట్టాల ప్రక్కన నడుస్తూ ఆమె అడిగినదాన్ని గురించి గాఢంగా యోచించాడు. గౌరి మాటలలో ఒక విధమైన నిర్భీతి, ఇటువంటి అపాయకరమైన సాహసంకు చావుభీతి అనివార్యం అని ఒప్పుకొనే ధోరిణి ఉంది. 'జుగారిక్రాస్' లోని చావుబతుకుల జూదక్రీడలోని ప్రచంఢమైన గురుత్వాకర్షణలో, తప్పించుకొని పోయేదే లేదన్నట్లుగా తాము చిక్కుకుపోయింది అతనికి గౌరి అడిగిన ప్రశ్నల మీద ఆలోచిస్తుంటే ఆ ప్రశ్న బాగానే అర్థం అయింది. అయితే ఇప్పుడు చేసేదేంటి?

"అదంతా ఏమైనా అటుండనీ. ఇప్పుడు చేయాల్సిందేంటి? దాన్నే యోచించు. అక్కడ ఎన్ని కోట్ల రూపాయల మాణిక్యాలు ఎన్నైనా ఉండనీ. ఏడు పడగల పాములు ఆ నిధిని కాసినట్లుగా ఈ ఖూనీకోర్ల గ్యాంగ్ మన కోసం ఎదురుచూస్తున్నారు కదా..." అని సురేష్ గౌరితో అన్నాడు.అతని మాటలలో కెంపు రాళ్ళ మీదో లేక వాట్నుంచి దొరకబోయే కోట్లకొలది రూపాయల మీదో గౌరికి ఆశ ఉందనే ఛాయ కనబడింది.

"ఔనండీ...ఆ కోట్లరూపాయలు ఎవరికి కావాలండి. అంత పెద్దమొత్తంలో డబ్బును కట్టుకొని మనమేమి చేస్తామో చెప్పండి? ఇప్పటివరకూ దొరికిన డబ్బంతటికీ మనం కొనుక్కొంది గంఢాంతరాల్నే (కష్టాల్నే) కదండీ. కెంపు రత్నాలు దొరికి, మనం డబ్బు పోగోసుకున్నా దాన్నుంచి మనకు నెమ్మది దొరుకుతదనేది నేనంటూ తెల్సుకొంది లేదులే. నాకు డబ్బు మీద ఆశో లేకపోతే ఆ కెంపు మాణిక్యాల మీద ఆశో ఉన్నందున ఇలాగున మాట్లాడుతున్నానని మీరు అనుకోకండి. ఇన్నిరోజుల మన నుదుటి రాతను చూస్తుంటే ఈ తరహాగా ప్రకరణలలోనే బతికేది మన రక్తంలోనే ఉందన్నట్లుగా కనబడుతుంది. ఇప్పటివరకూ మారకుండానే ఉన్న మన గ్రహగతి ఇప్పటికిప్పుడే గభాల్నే దిక్కులను మార్చుకొంటదా? ఇంతగా ఇవన్నీ అనుభవించి ఇప్పుడు మన పాటికి మనం ఎక్కడో నెమ్మదిగా ఉండిపోదాం అని తలను తప్పించుకొని వెళ్ళేది అవుతదా? ఎక్కడికి పోతాం? ఎన్నిరోజులు పరుగెత్తుతామో చెప్పండి?" అని గౌరి కొద్దిగా ప్రతిఘటించే ధ్వనితోనే మాట్లాడింది. ఇంతగా కష్టాల్ని, తాపత్ర్యాల్ని అనుభవించినా గడుసుగానే మాట్లాడుతున్న ఆమెను చూసిన సురేష్‌కు ఆమె అందరిలాగ 'ఏడ్చే' ఆడదైతే కాదు అని తీర్మానించుకొన్నాడు.

"గౌరి... ఇప్పుడు నాకు నిజంగానే మనల్ని చంపేందుకని ఫాలో చేస్తున్నారనే దానిమీద అనుమానం పుట్తుంది. అయితే ఇక్కడ పెద్ద తాపత్ర్యం ఏమిటంటే మన సంశయాలు (డౌట్స్) రుజువైయ్యేది మనల్ని చంపేందుకు వాళ్ళు వచ్చినప్పుడే. అప్పుడు మనకు సత్యం గుర్తై ఏమి ప్రయోజనం ఉండదు. ఈ కెంపు రాళ్ళ సంబంధంలో ఇంతగా ఆపద ఉండేందుకు మూలం అదొక పరమ రహస్యమైనందునే అని అన్పిస్తుంది నాకు ఇప్పుడు."

"అలాగైతే ఒక శాతం జనానికి చెప్పేద్దాం"

"ఎవరికి చెపుతాం? ఏ కారణం కని చెపుతాం? కుంటిరాముడి తరహాగా సంతలో నిలిచి అరుద్దామా? ఇప్పుడు మనం ఒకే ఒక తప్పటడుగు వేసినా స్కూలు పిల్లల చేతులనుంచి రాళ్ళతో కొట్టించుకొని కుంటిరాముడి లాగ సొరంగ వాసంకు వెళ్ళాల్సి ఉంటది. లేకపోతే స్మగ్లర్ల చేతికి దొరుక్కొని పోవాల్సి ఉంటది"

"అలాగైతే ఈ ప్రపంచంలో మన మాటను నమ్మేటోళ్ళు ఒకరూ ఉండరా?"

"బయట ప్రపంచంలో ఒకడే ఒకడున్నాడు"

"ఎవరు?"

"కుంటిరాముడు"!

"థూత్ మీ తల చెడ... మీరు కావాలనుకొంటే అతని జతగా వెళ్ళి ఆ బిలంలోనే దాక్కొండి. నేను మాత్రం చచ్చినా ఫర్వాలేదు. అక్కడికైతే వచ్చేదేలేదు. తల తప్పించుకొని ఎక్కడో బతికి ముసల్దాన్నైపోయి, కారణమే లేకుండా చచ్చే బదులు సకారణంగానే చావును ఎదురించేదే ఎంతో వాసి (మంచిది) అని నాకు నిజంగానే అన్పిస్తుంది. అతడ్ని వదిలి వేరే ఎవడైనా ఉండుంటే చెప్పండి" అంది గౌరి.

"వేరే కావాల్సినంత జనానికి మనం చెప్పేది నిజం అనేది గుర్తేలే... అయితే వారంతా చీకటి లోకంలోని వ్యాపారాలలో ఉండేటోళ్ళు. దీన్ని బహిరంగ పరిచేందుకు ఒకే ఒక సరైన ఉపాయం నాకు గుర్తుకు ఉందనేది అంటే, ఈ గురురాజ కవికి చెందిన ద్విసంధాన కావ్యాన్ని సరిగా ఎడిట్ చేసి వ్యాఖ్యానంతో ప్రకటించుదాం. మొత్తం లోకానికి ఈ చీకటి దందాల కత గుర్తొతది"

"ఔను కదండీ...! అబ్బో చూసారా మీ బుద్ధి! ఆ హస్తప్రతిలో తీసేసిన పదం ఏదనేది చెప్పండి అని నేను అడిగితే నాకు సహితం చెప్పకనే, ఇప్పుడు లోకానికంతా చెపుతానని అంటున్నారు కదా! నాకు తెలిస్తే ఏమిటి, అక్కడుండే కెంపురాళ్ళన్నిట్నీ నేనే వెళ్ళి నింపుకొని వచ్చేస్తానని కదా?" అంటూ చిరుకోపంతో కొద్దిగా అలక చేసుకొన్న ధ్వనితో అంటూ జగడాన్ని చేసేదానిలాగ సురేష్ వైపుకు తిరిగి నిలిచింది గౌరి. జగడంలోని సాంప్రదాయమన్నట్లుగా గౌరి చీర చెరగును నడుంలోకి దోపుకొన్న దానిని చూసిన సురేష్‌కు ఆ పరిస్థితిలోనూ జోరుగా నవ్వు వచ్చింది.

"గౌరి... నేను దాన్ని ఎవరికి చెప్పినా అపాయం అని నిజంగానే తెల్సుకొని ఉన్నాను. శేషప్ప గతి (చావు), కుంటిరాముడి అవస్థ... అన్నిట్ని చూసిన నీకు, నేను గుట్టుగా చేసుకొన్నానని అన్పించితే, నువ్వూ ఆ కెంపురాళ్ళ ఆకర్షణకు సంపూర్ణంగా లోబడిపోయావని అనుమానించేది ఉంటది ప్రియా"

"అలా కాదండి, మనం ఇంతగా కష్టపడి, ఎన్నో పాట్లుతో, ఘోరారణ్యంలో పడి

చేతిలో ఉన్న డబ్బు ఇచ్చి ఆ ఫైల్‌ను ఖరీదించి, ఇప్పుడు దాన్ని మీరు పబ్లిష్ (ముద్రించి) చేసి మొత్తం లోకానికి చెప్పేస్తాను అని అంటున్నారు కదా! అలాగైతే మనకు మన కూలి సైతం ఉండదా? మీ మాటే నడవాలి అనుకొంటే, చివరి పక్షంగానైనా ఒక పని చేద్దాం. ఆ తర్వాత ప్రకటించుకుందా. ఎందుకంటే దీన్ని కూడా కుంటిరాముడి వృత్తాంతం లాగనే ఎక్కడ ఆలక్షిస్తారో కదా!"

"నీకు ఇప్పుడు ఆ రతనాలు దొరికే జాగాను వెతికిపెట్టి పది రాళ్ళనైనా తీసుకొని రావల్సినట్లుంది కదా! అందుకే దారి మధ్యన జగడాన్ని చేస్తున్నావు అంతే. ఆవిధంగా నువ్వు అనుమానించే అగత్యమే లేదు. మన సాహిత్యలోకంలో కుంటిరాముడ్ని మీరిన పిచ్చోళ్ళూ ఉన్నారు కదా! కెంపురత్నాలు ఉన్నవని చెప్పినా గమనాన్ని పెట్టనోళ్ళు గురురాజ కవికి చెందిన ద్విసంధాన కావ్యంలోని అర్థాన్ని కనుగొనేందుకనో లేకపోతే దాన్ని పరీక్షిద్దామనో చెబితే ఎంతగా ఘోరారణ్యం ఉన్నా ముందుకే దూకేందుకు తయారులో ఉండే సవాలక్షమంది మూర్ఖులు ఉన్నారులే. తెల్సుకో ప్రియా!"

"ఉండొచ్చులేండి! మిమ్మల్ని రాజప్పనూ చూస్తే గుర్తొతది కదా సాహిత్య లోకంలోని స్థితిగతులు!" అంటూ గౌరి సురేష్ మాటలకు హాస్యాన్ని చేసింది.

ఇద్దరూ మాట్లాడుకొంటూ పరిసరాల గొడవే లేనట్లుగా సొరంగం బయట్నుంచి ఎంతో దూరం వరకూ నడిచి వచ్చారు. హఠాత్తుగా రైలింజన్ నుంచి వచ్చిన కూతను విని తమకే చెందిన ఆలోచనలలో మునిగిన వాళ్ళిద్దరికీ తక్షణమే ఎచ్చరిక అయ్యింది. ఏదో రైలు వస్తుందని ముందుకు చూచిన ఆ ఇద్దరికీ తాము ఎక్కిన రైలే అక్కడెక్కడో దూరంలో నిలిచి కూత పెడ్తుంది వినబడింది. సురేష్‌గౌరి ఇద్దరూ భయంతో తొందర తొందరగా రైలు పట్టాల పక్కనున్న పొదల చాటుకు సర్దుకొన్నారు.

"ఇదేంటి అదే రైలా? వేరే రైలా?" అని భయం, దిగులుతో అరిచిన గౌరి మరలా "ఔనండి, మనం సొరంగం లోపలినుంచి ఇక్కడివరకూ నడుచుకొని వచ్చినా అది స్టేషన్‌ను కూడా తలుపలేదు కదా! రాజప్ప అందుకనే దీన్ని రోడ్ ఇంజిన్ (రోడ్ రోలర్) కన్నా హీనమే అని కండెమ్ చేసాడు కదా" అంది.

సురేష్‌కు ఏమి తోచలేదు. భోగీలో మేమిద్దరమూ లేనిదాన్ని చూసిన తక్షణమే, ఎవరైనా తోటి ప్రయాణికుడు తమకు ఏదో యాక్సిడెంట్ జరిగియుండొచ్చని అనుమానించి, తమకు ఆపద ఎదురైందని చైన్ లాగి రైలును నిల్పేసారేమో? లేక రైలే చెడిపోయి నిల్చిందా? కాకపోతే ముందుకే పోయేది లేనట్లుగా పట్టాలు ఏమైనా పాడైపోయినవా? ఈ ప్రశ్నలలో ఏ ఒకటీ అర్థం కాలేదు సురేష్‌కు. కొంతమంది అక్కడే పట్టాల ప్రక్కన కూర్చుని లోకాభిరామాయణం చేస్తున్న దాన్ని చూస్తుంటే రైలు నిలిచిపోయి ఎంతోసేపు అయ్యుండొచ్చని వాళ్ళకు అన్పించింది.

రైలుకు ఏమైతేనేమి అని ఉపేక్షించి వాళ్ళు (సురేష్‌గౌరి) దారిని పట్టుకొని వెళ్ళేదంటూ లేనేలేదు. ఎందుకంటే రైలు ఆగిన చోటునుంచి కొంచెం ముందే 'జుగారి క్రాస్' వైపుకు వెళ్ళే అడవిలోపల ఒక కాలిబాట ఉంది. ఏమి చేయాలనేది తోచక ఆ ఇద్దరూ నిల్చి దాగుకొని, రైలు చెంతన నడుస్తున్న కార్యక్రమాల్ని చూసేందుకు దొంగచాటుగా సిద్ధమైయ్యారు. రైలు ఇంకా ఐదారుసార్లు దీర్ఘంగా కూత పెట్టిన మీదట, దూరం నుంచి ఎవరో ఒకరు కట్టె పట్టుకొని మెల్లగా వస్తుంది కన్పించింది. స్టేషన్ నుంచి ఎంతో దూరాన రైలు నిలిచినచోటుకు నాలుగు ఫర్లాంగుల అవతల రైల్ సిగ్నల్ స్తంభం ఉంది. దాన్ని చూసిఉంటే సురేష్, గౌరికి రైలు నిల్చిపోయిన దానికి కారణం సులభంగానే గుర్తైయ్యేది. ఆ సిగ్నెల్ స్తంభంలోని చేతి సూచిక క్రిందకు వాలకనే ఉన్నందున, రైలు ముందుకే పోయేందుకు సిగ్నల్ దొరకలేదు అంతే! 'మలెనాడు'లోని వానాకాలంలో స్టేషన్ నుంచి అక్కడివరకూ లాగిన కేబుళ్ళలో ఎన్ని తుక్కు పట్టుకొనిఉంటవో లేకపోతే స్తంభాలే తుక్కుపట్టుకొని ఉంటవో... సాధారణ ప్రయాణికులకు ఎలా తెలుస్తది! అప్పటికీ అప్పుడప్పుడు మంచిగా కేబుల్‌వైర్లు ఉన్నా, అవి స్టేషన్ నుంచి సిగ్నల్స్‌ను స్వీకరించేది లేదు వానల వలన. ఈ స్తంభంలోని చేతి సూచికకు అయిన సిగ్నల్ నుదుటిరాతను తెలుసుకొన్న డ్రైవర్లు, ఆ చేతి సూచిక సిగ్నెల్‌ను అలక్షించే రైలును నిధానంగా స్టేషన్‌వరకూ నడిపిస్తుండేవారు. అయితే ఈ దినచర్యలో ఒకే ఒక చిన్న యాక్సిడెంట్ జరిగి, విచారణలో (ఎంక్వైరిలో) దాని పూర్తి తప్పు సిగ్నల్‌ను అలక్షించే స్టేషన్‌కు వచ్చిన డ్రైవర్‌దే అనితీర్మానించబడి అతను (డ్రైవర్) నౌకర్ని పోగొట్టుకోవాల్సి వచ్చినందున, ఇప్పుడు డ్రైవర్లందరూ సిగ్నల్‌ను ఇవ్వకపోతే ఎంతసేపైనా గాని బిల్‌కుల్ బండిని (రైలును) ముందుకే నడిపేవాళ్ళు కాదు. ఎంత పొద్దైనా రైలు స్టేషన్‌కు రాకనే అడవి లోపలెక్కడో కూతల్ని పెట్తూ నిలిస్తేనే స్టేషన్ మాస్టార్‌కు సిగ్నెల్‌లోని చేతి సూచిక పనిచేయటంలేదని అందాజుగా చేసుకొని, స్టేషన్ నుంచి ఒక గ్యాంగ్‌మెన్‌కు ఒక కట్టెనిచ్చి పంపుతుండేవాడు. గ్యాంగ్‌మన్ గొణుక్కుంటూ, తిట్టుకుంటూ ఇంజిన్ నుంచి కూతల్ని కూయిస్తున్న డ్రైవర్ అసహనానికి ప్రతీకారాన్ని తీర్చుకొనేటట్లుగా మరింతగా నిధానంగానే వస్తుండేటోడు. వచ్చి కట్టెనుంచి స్తంభానికి ఐదారుసార్లు కొట్టి, చేతి సూచికను క్రిందకు వాలేటట్లుగా చేస్తుండేటోడు. కొన్నిసార్లైతే స్తంభాన్ని ఎక్కి స్తంభంలోని చేతి సూచికను అక్షరశః క్రిందకు వాల్చేది చేయాల్సి వస్తుండేది.


చెట్ల చాటున నిల్చి చూస్తున్న ఆ ఇద్దరికీ, డ్రైవర్ గ్యాంగ్‌మన్‌ను బూతుల పురాణంతో ప్రవచనాన్ని విప్పటం, ఆ తర్వాతనే గ్యాంగ్‌మ్యాన్ స్తంభాన్ని ఎక్కి సిగ్నల్‌లోని చేతి సూచికను క్రిందకు వాల్చి రైలును ముందుకే పోయేందుకు అనువుగా చేసింది కనబడింది.

రైలు వెళ్ళిన తక్షణమే  సురేష్, గౌరి సమాధానంతో నిట్టూర్పులను వదుల్తూ ముందుకేసాగారు.

సిగ్నల్ స్తంభంకు కుడివైపున 'జుగారిక్రాస్' కు వెళ్ళే అడవిబాట నేరుగా అడవిలోని లోయలలోకి జారి మూడుమైళ్ళు క్రిందక్రిందకే వెళ్తది. ఆ లోయలోని అడుగుభాగంలోనే దోణినది రాళ్ళు, శిలల నడుమ బుసగొడ్తూ ప్రవహిస్తుండేది. అయితే దాని 'భోం' అనే నాదానికి చెవిని నిలిపి వింటే రైల్వేలైన్ వరకూ దాని సౌండ్లు విన్పిస్తుండేవి. నదికి ఆ ప్రక్కనున్న ఒడ్డునుంచి నేరుగా 'జుగారిక్రాస్' మూడు మైళ్ళే అయినా, పెద్దపులిలాగ అబ్బరిస్తూ  ప్రవహిస్తుండే ఆ నదిని దాటేందుకు ఎక్కడా సాధ్యం లేదు.  నది ఒడ్డులోనే రెండు మైళ్ళు నడిచి వెళ్ళి  'అంబళ' నుంచి 'జుగారిక్రాస్' కు వెళ్తుండే గవర్నమెంట్ రోడ్‌కు చేరి వంతెనను దాటి అవతల ఉన్న  ఒడ్డుకు వెళ్ళాల్సి ఉంటది.

*(సశేషం)*

# కమానుల వంతెన (ఇరవైతొమ్మిదవ భాగం)



'అంబళ' నుంచి 'జుగారిక్రాస్'కు వెళ్ళాలంటే పర్వతాల లోయలలో పదిహేడు మూలమలపులను (హేర్‌పిన్) దాటుకొంటూ, క్రిందకే మరింతగా జారుతూ ఆ దారి దోణినది మీద కట్టిన వంతెన వద్దకు వస్తది. లోతైన లోయలలో, కఠిన శిలలలో దోణినది ఇక్కడ అక్షరశః కుతుకుతలాడుతూ ప్రవహిస్తది. ఇదొక కమానులతో ఉన్న వంతెనే (సేతువే) లేనట్లైతే ఆవైపునుంచి ఈ వైపుకు, ఇటునుంచి అటువైపుకు ఏ సంపర్కాలు సాధ్యమయ్యేది లేదు. సాధారణంగా నదులన్నిట్నీ సులభంగానే ఈదుకొంటూ దాటుకొంటూ తిరిగే వన్యప్రాణులు కూడా దోణినదిని ఈ భాగంలో ఈదుకొని దాటేందుకు సాధ్యంగాకనే గవర్నమెంట్ కట్టించిన వంతెనను ఉపయోగించుకొంటుండేది మనకు కనబడుతది. ఎందుకంటే కమానులతో ఉన్న వంతెన ఆ వైపు, ఈ వైపున ఏనుగులు, పులులతో ప్రారంభించి ప్రతి యొక్క అడవి జంతువుల కాలిగుర్తులను తడిసిన (నానిన) మట్టిలో పడిన దాన్ని మనం చూడొచ్చు. నదేమో దాని బారుకూ ధుముకుతూ ధుముకుతూ నురగల్ని సృష్టిస్తూ సాగుతున్నందున, సురేష్ గౌరి దోణినది ఒడ్డు ప్రక్కన నడుచుకొని వెళ్ళే కాలిబాట ఎప్పుడూ నదినుంచి ఎగిసెగిసి పడుతున్న నీటి ఉద్భృతికి (ఉరవడికి) తుంపర తుంపర వానలాగ ఆ దారిమీద పడుతుండేది. ఎల్లప్పుడూ తేమనుంచే ఉండే ఆ

దారి బాట పాచిపట్టి నేలంతా పైరుపచ్చ జంపఖానాను పరిచినట్లుగా చేసి, అక్కడ ఎవరైనా కాలి అడుగుల్ని వేస్తే జారుతున్నట్లుగా ఉంటుండేది. చుట్టూరా ఉన్న పర్వతాలు, కిక్కిరిసిపోయిన వృక్షాలతో దట్టంగా అడవి అలుముకొని ఉంది. తలెత్తి పైకి చూస్తే, అంగిట ప్రమాణంలోనే కనబడే ఆకాశం! ఈ రౌద్రతకు శ్రుతిని చేసినట్లుగా నిరంతరంగా బుసగొడ్తూనే ఉండేటి నదిలోని 'భోం' అనే శబ్దాలు నిరంతరాయంగా వస్తుండేవి. ఆ నది ఒడ్డున ఆ అడవిబాటలో మనషులకన్నా ఎక్కువగా అడవి మృగాలే తిరుగుతుండేవని చెప్పొచ్చు. ఆ మృగాలు తమకు అనుకూలంగా మలచుకొన్నదారినే ఒక దిక్సూచి లాగున చేసుకొని మనుషులు అప్పుడప్పుడు ఉపయోగించుకొంటుండేవారు. అక్కడ ఆ దారిలో జారుతూ, పడుతూ ప్రక్కనున్న వృక్షాల్ని, లతల్ని పట్టుకుని అపసోపాలతో రెండుమైళ్ళు నడిచేటప్పటికే అక్కడంతా పొగమంచులాగ ముసిరిన తుంపరలలోని బిందువుల నుంచి వాళ్ళిద్దరి బట్టలూ వంటికి అతుక్కుపోయేంతగా తడిసిపోయినవి. గురురాజ పండితుడి కావ్యాన్ని పట్టుకొని కెంపురత్నాలను వెతికేందుకు వెళ్తే ఇటువంటిదే అయిన దుర్గమమైన దారిలో గుర్తు, గురి (గమ్యం) లేకుండానే వందలమైళ్ళు తిరిగాల్సిఉంటదనే యోచనలో వాళ్ళిద్దరు ఒకరినొకరు గిల్లుకొంటూ, గిచ్చుకొంటూ వస్తుండగా, అక్కడ బండతో బండలాగా నిలిచిన రెండు అడవి ఏనుగుల వద్దకు ఎంతో దగ్గరకి వచ్చేవరకూ వాళ్ళిద్దరూ చూడనేలేదు. అయితే రంగుబట్టల్ని (డిజైన్డ్ డ్రెస్‌లను) వేసుకొని మాట్లాడుకొంటూ త్రుళ్ళుతూ వస్తున్న వీళ్ళిద్దర్నీ ఆ ఏనుగులు కొంచెం దూరం నుంచే చూసినవో ఏమో! ఎందుకంటే సురేష్ కళ్ళలో అవి పడిన టైమ్‌కే, ఆ ఏనుగులు వీళ్ళవైపుకు తోకల్నే చూపించి, ఈ మానవులూ గొప్ప జంతువులే అని భావించుకొన్నవో ఏమో వడివడిగా వెళ్ళిపోయినవి. దోణినదిలోని పెద్దశిలలకు కాళ్ళూ, చేతులు వచ్చి పరిగెత్తిపోతున్నట్లుగా కనబడిన ఆ ఏనుగుల బృహదాకారం తమిద్దరికీ అంత సమీపంకు వచ్చేవరకూ కనబడినది ఎలాగున అబ్బా అని ఆ ఇద్దరూ ఆశ్చర్యాన్ని పొంది, వెళ్తున్న ఆ ఏనుగులు ఎంతగానో దూరమై పోయినవిలే అని కచ్చితం అయ్యేవరకూ దూరంగానే దాక్కొని ఆ తర్వాత ముందుకే సాగారు.

ఇద్దరూ అడవిని దాటి పి.డబ్ల్యు.డి. రోడ్‌కు దిగినప్పుదు (పట్టినప్పుడు) తమ వంటికి తడిసి అతుక్కుపోయిన తడిబట్టలనుంచి, క్రితంరాత్రి రైలునుంచి దూకినప్పుడు సొరంగం సైదున ఉన్న కాలువలో అంటించుకొన్న బురద ఆ దుస్తుల నుంచే కారుతున్న నీటితో చేరి క్రిందకు పడ్తుంది ఆ మురికి. కాళ్ళు చేతులు సరిగానే ఉందనేవి తప్పితే వాళ్ళను చూస్తే కుంటిరాముడి అపరిష్కృత అవృత్తిగానే కనబడుతున్నారు ఆ ఇద్దరూ. ఇంత అసంస్కృతమైన దుస్తులతో ఆ గవర్నమెంట్ రోడ్ (పబ్లిక్‌రోడ్)లో నడిచేది గౌరికంటూ ఎంతో సిగ్గుబడిపోయే విషయంగా ఉంది. స్పీడ్ స్పీడ్‌గా దోణినది కమానుల

వంతెనను దాటి, మరలా అడవిదారిలోనే నడిచి ఎలాగైనా ఎవరికీ కనబడనట్లుగా 'జుగారిక్రాస్' ను చేరుకొందామని వాళ్ళు ఉపాయం చేసుకొని సరసరా కమానుల వంతెన వైపుకు అడుగుల్ని వేస్తున్నారు. అంతటైమ్‌లో సరిగా ఏదో వాహనం వచ్చే చప్పుడు అయ్యింది. అది వెళ్ళేవరకూ రోడ్‌ప్రక్కనుండే పొదలలో నిలబడుదాం అని భావించుతుంటే వంతెన వద్దకు చేరుకొన్నట్లైంది. క్రింద భీకరంగా నది గుర్ గుర్ అంటూ ప్రవహిస్తుంది. ఏమి చేసేది లేదు! వంతెనను సరసరా దాటేదొకటే మార్గం అని తీర్మానించుకొని మెల్లగా పరిగెత్తినట్లుగా కాళ్ళ అడుగుల్ని వేసారు.

వాళ్ళు కమానుల వంతెనను పావుభాగంకు ముట్టలేదు. అంతలో ఒక ఆటోరిక్షా వేగంగా వాళ్ళ సమీపానికి చేరినట్లైంది. అది ఎంతో దగ్గరకు వచ్చినప్పుడు ఆ ఆటోరిక్షా లోపలున్న ముగ్గురిలో ఎవడో ఒకడు "వీళ్ళే వీళ్ళే! ఆపు, ఆటోను నిలుపు" అంటూ గట్టిగా చెప్తుంది విన్పించింది. వీళ్ళకన్నా నాలుగు గజాలు ముందే ఆ ఆటో నిల్చిందే ఆలశ్యం, దాన్లోంచి ముసుగుల్ని వేసుకొన్న ముగ్గురు దూకినట్లుగా ఎగిరి వీళ్ళిద్దరి వైపుకు పరిగెత్తుకొని వచ్చారు. ఎటువైపుకూ పరిగెత్తి తప్పించుకొనేది అసాధ్యమై కమాను వంతెనలో ఆ (గౌరి సురేష్) ఇద్దరూ చివరికి పట్టుబడ్డారు. రాజప్ప నుంచి తీసుకొన్న ఫైల్‌ను ఎడిట్‌చేసి, ప్రకటించి, లోకాని కంతా తెలియజెప్పే లోపే,ఈ దురాత్ముల చేతికి పట్టుబడి పోయాం కదా అని గౌరికి సురేష్‌కూ ఒక్కసారిగా అసహ్యం వేసింది. "ఏమి చేస్తారు వీళ్ళు... చూద్దాం! నడవండి. బెస్ట్ ఆఫ్ లక్" అంటూ గౌరి రైలునుంచి దూకటానికి రెడి అయిన విధంగానే సిద్ధమై ఒక ట్రెండు అడుగుల్ని ముందుకు వేసింది. గౌరికున్న మొండి ధైర్యాన్ని చూసిన సురేష్‌కు ఒక్కసారిగా ఆ దురాత్ముల మీద కోపం వచ్చింది. వీళ్ళు మమ్మల్ని చంపేదే నిజమైతే, వీళ్ళలో ఒక్కడ్నైనా వంతెన నుంచి క్రిందకు పడదోసి, క్రిందున్న పెద్ద శిలల మీద వాడ్ని పడేటట్లుగా చేయాలని అతను ఉపాయాల్ని చేస్తుంటే గౌరి ముందడుగు వేసింది.

ముందుకే దూసుకొస్తున్న ముసుగు వీరుడు (దొంగ) దఢాల్నే గౌరిని పట్టుకొని ఆమె చేతిని మెలిబెట్టి, ఆమె ముఖాన్ని సురేష్ వైపుకు మరలించి, ఆమె వెనుక నుంచి "బద్మాష్ మేము చెప్పినట్లు వింటే, మీరిద్దరూ జీవసమేతంగా వెళ్ళొచ్చు" అని అన్నాడు. అతని గొంతులో ముఖానికి కప్పుకొన్న ముసుగు క్రింద ఎఱ్ఱరంగు మప్లర్ చక్కగా కనబడుతుంది. గౌరి మెడ దగ్గర అతను తళాతళా మెరుస్తున్న చాకును పట్టుకొన్నదాన్ని సురేష్‌కు కనబడేటట్లుగా చేసాడు. గౌరి ఒకే ఒకనిమిషం ఆపుకోగలిగితే, సురేష్ ఆ ఎఱ్ఱరంగు మప్లర్‌తో ఉన్న కేడీగాడ్ని ఎత్తి బ్రిడ్జ్ నుంచి విసిరేసి కోడిగుడ్డులాగ వాడి తల అప్పచ్చిగా అయ్యేదాన్ని చేయాలని యోచించాడు. అయితే గౌరి ధీర వనితలాగ ధైర్యాన్ని చూపించబోయి ఆ కేడిగాళ్ళ కత్తికి గొంతును అప్పజెప్పింది కదా! అని ఒకసారి ఆ

పరిస్థితిలో ఆమె మీద కోపం రుయ్ మని వచ్చింది. అయితే వాడి మాటను వినిన తక్షణం ఒకసారి సురేష్‌కు ఆశ్చర్యమూ అయ్యింది. “జీవసమేతంగా వెళ్ళొచ్చు! ఏమిటి దీని అర్థం? అలాగైతే ఏదో బేరాన్నిచేసేందుకని వచ్చినోడేనా?” అతని పట్టును వదిలించుకొనేందుకు పెనగులాడుతున్న గౌరితో ఒక నిమిషం నిధానించు అనేటట్లుగా సంజ్ఞ చేస్తూ వాళ్ళ ముగ్గుర్నీ ఒకసారి తీవ్రంగా చూసాడు. గంగూలి జతగా విప్లవానికని అండర్‌గ్రౌండ్ వ్యవహారాలలో నిమగ్నమైనప్పుడు సురేష్ ఎంతోమంది రౌడీలను చూసాడు. గౌరి గొంతుకు కత్తిని పెట్టి నిల్చిన ఇతను చల్లగా కార్యసాధనను చేసి, పని ముగించేసుకుని వెళ్ళిపోయే వృత్తిపరమైన ఖూనికోర్లకుండే జబర్దస్తు కనబడలేదు. ఏదో హిందీ సినిమాలను చూసి కమానుల వంతెన మీద రిహార్సల్స్ చేస్తున్నోడిలాగ కనబడ్డాడు సురేష్‌కు. తాము ‘జీవసమేతంగా వెళ్ళొచ్చు’ అనే ఒకే ఒక క్షీణమైన సాధ్యత ఉన్నా ప్రయత్నిద్దామని అతనికి అన్పించింది. అయితే గౌరికి ఏదైనా అపాయం అయితే నేను చచ్చే మొదలు వీళ్ళలో ఒక్కడ్నైనా చంపే చంపుతానని నిశ్చయించుకొని “ఎవరు మీరు? ఏమి కావాలి మీకు?” అని  అడిగాడు.

“మేము ఎవరు? మాకేమి కావాలి? నీకు తెల్వదా? తెల్వకపోతే ఇలాగున ప్లాస్టిక్ సంచిలో ప్యాకెట్‌ను పెట్టుకొని తలమరచి పారిపోతారా?” అని ఎర్రరంగు మఫ్లర్‌ను కట్టుకొన్నోడి వెనుకన నిల్చినోడు అన్నాడు ఆ విధంగా.

“ఏయ్… నడిరోడ్‌లో నిల్చి టైమ్‌ను గడిపేస్తున్నావా” అంటూ వెనక ఉన్నోడి మీద ఆ ఎర్రరంగు మఫ్లర్‌గాడు రేగిపడ్డాడు. వెనుకన నించున్నోడు ముందుకొచ్చి సురేష్ చేతినుంచి నల్లటి ప్లాస్టిక్ సంచితో ఉన్న ప్యాకెట్‌ను గుంజుకొన్నాడు. ప్లాస్టిక్ సంచి ప్యాకెట్ అతని చేతిలోకి వచ్చిన తక్షణమే ఎర్ర మఫ్లర్‌ను కట్టుకొన్నోడు గౌరిని తనపట్టునుంచి వదులుతూ, కోపంగా భుసపెట్టున్న ఆమెను సురేష్ వైపుకు నెట్టాడు. సురేష్‌కు మరలా మనస్సులో విచారధార ప్రారంభమైంది. వీళ్ళు మా చేతిలోఉన్న ప్లాస్టిక్ సంచిలో ఉన్న ప్యాకెట్‌ను గుంజుకొంది చూస్తుంటే ఆ కెంపు రత్నాల రహస్యం ఈ కావ్యంలో ఉందనేది వీళ్ళకు గుర్తు ఉన్నట్లుగా కనబడుతుంది. అలాగైతే వీళ్ళు మమ్మల్ని వెంబడించి వచ్చింది ఆ ఫైలును (ఆ రహస్యాల్ని) నాశనం చేసి వెళ్ళేందుకు మాత్రమేనా?నాశనం చేస్తే చేసుకోనీయండి! అదేమి జీవానికన్నా అమూల్యమైనదేనా. అయితే ప్లాస్టిక్ కవర్‌లో ఉండే ప్యాకెట్‌లో ఆ ఫైల్ ఉండేది వీళ్ళకు ఎలాగున గుర్తైంది? మేము రాజప్ప వద్ద దాన్ని తీసుకొంది ఎవరూ చూడనేలేదు కదా! దీన్నుంచి ఏదో అపాయం ఉంటదనేది తెల్సే, దాన్ని మాకు దాటించాడా రాజప్ప! సురేష్ మనస్సు మెరుపు వేగంతో ఇప్పటివరకూ సంగ్రహించుకొన్న ఇన్‌ఫర్‌మేషన్స్‌ను కొత్త రీతిలో పేర్చుకోవాల్సివచ్చింది. అంతలో సురేష్ చేతినుంచి ప్లాస్టిక్ సంచిలో ఉన్న ప్యాకెట్‌ను

గుంజుకొన్నోడు “దీంట్లో ఏమి లేదు బాస్... ఉత్తిగా ఎంతటిదో పాత కాగితాల కట్ట ఉందని” అరిచాడు. ఎర్రమప్లరోడు దాన్ని తీసుకొని లోపలికి ఒకసారి చూచి రెండు మూడు నిమిషాలు అంతర్ముఖి అన్నట్లుగా ఏమేమో వాట్ని ఆలోచిస్తూ నిలిచాడు. అతని ముఖంలో విసుగేసిపోయినోడిలాగ ముఖ భావం ఉంది. అంతలో దూరం నుంచి ఎక్కడో ఏదో వాహనం వచ్చేచప్పుడు మెల్లగా విన్పించింది. ఎర్రమప్లరోడు ఆ సౌండ్ నుంచి ఎచ్చరికను పొందినోడిలాగ సురేష్ వైపుకు తిరిగి కత్తిని చూపెట్టుతూ “ఏమైనవి అరవైవేలు?” అని అడిగాడు.

“అరే అదేంటి అరవైవేలు? దాన్లోపల ఒకటిన్నర లక్ష చిల్లరకదా? ఓహో! ఇతను అరవైవేలు అనేదాన్ని పలుకుతుంటే ఇతనికి గుర్తైంది మా యాలకులకు వేలంలో పాడిన మొత్తం అది అనేదే. ఇతను కెంపు రత్నాల స్మగ్లర్ల గ్యాంగ్‌కు చేరినోడైతే, వీళ్ళకు దాన్లోపల ఉంది ఒకటిన్నర లక్ష చిల్లర అనేది గుర్తుగా ఉంటుండేది! అది రాజప్ప సంచిలోపల ఉందనేది తెలియక మమ్మల్ని వెంబడించి వచ్చారు తిక్కలోళ్ళు! శేషప్ప చెప్పినట్లుగానే వీళ్ళు డబ్బుకోసమని వచ్చిన దారిదోపిడీ దొంగలే కదా. ఏదైతే అది అవనీ...డబ్బైతే మావద్ద లేదు కదా” ఉత్తగనే నించొన్న సురేష్‌లోని మనస్సు ఆ ముసుగు దొంగల ప్రతి ఒక ప్రవర్తనలోని కొత్త కొత్త సమీకరణాల్ని రచించుకొంటూ అర్థం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నాడు.

ఎర్ర మప్లరోడి ప్రక్కన నిల్చినోడు అక్కడెక్కడి నుంచో వస్తున్న వాహనంలోని చప్పుడు దగ్గర పడుతుంటే గలిబిలితో తొందరతొందరగా గౌరి చేతిలో ఉన్న కొబ్బర్ని తురుముకొనే పీతను ఒక సంచిలో దాచిన ప్యాకెట్‌ను గుంజుకొని చూసి, అవజ్ఞతో (అవాక్కై) వంతెన ప్రక్కకు విసిరేసాడు. ఎర్రమప్లరోడు ముసుగును కప్పుకొన్న ఇరుకు సంధునుంచి కోపంతో అతడి కళ్ళు ఎరుపెక్కిన దాన్ని సురేష్‌కూ, గౌరీకీ బాగానే కనబడింది. కత్తి పట్టుకొని అతను రెండడుగులతో ముందుకు వచ్చాడు. వీళ్ళు కేవలం రెండొందల రూపాయలకే మర్డర్‌లను చేసే నీచులు అని శేషప్ప చెప్పంది సురేష్‌కు జ్ఞాపకంలోకి వచ్చింది. మరలా గౌరి ముందుకు సాగి అతడి రెక్కలలోకి ఇరుక్కుపోయే మూర్ఖపు పని ఏమైనా చేస్తదేమోనని తన ప్రక్కన నిలిచిన ఆమెను సురేష్ కొద్దిగా వెనక్కి నెట్టాడు. “అరవై వేలు ఎక్కడికి పోయినవి” అంటూ అతను ఇంకొకసారి సురేష్‌ను అడిగాడు. అతని ధ్వనిలో ఉన్న నిర్వేదనాన్ని చూసి చకితుడైన సురేష్ అతనితో సమాధానంలోని ధ్వనితో “అంతట్నీ ఇచ్చేసి ఇదిగో దీన్ని తీసుకొన్నాం” అని తన చేతిలో ఉన్న ప్లాస్టిక్ సంచిలోని ప్యాకెట్‌ను చూపిస్తూ చెప్పాడు.

“ఇదేంటి!” అని ఆశ్చర్యంతో అవాక్కై జుగుప్స, తిరస్కారాలతో కలగా పులగం చేసుకొన్న ధ్వనితో అరిచి ‘థుత్” అంటూ అతను ఆవైపున ఊసి, ఆ ప్లాస్టిక్ సంచిలో ఉన్న ప్యాకెట్టును బయటకు లాగి ప్రక్కకు విసిరేసాడు. అటు ఇటు గోడ కట్టినట్లుగా

నిల్చిన పర్వతాల మధ్యన వీస్తుండేగాలి, బజారులాగ ఉండే దోణినది వైశాల్యంలో నూకుకొని సాగిపోతున్నందున వంతెనమీద భర్రో అంటూ వీస్తుంది. ప్లాస్టిక్ సంచితో సమేతంగా ఆ ఫైల్ కొట్టుకుపోయి (గాలివాటుకు) ఆ కమానుల వంతెన నుంచి క్రిందనున్న లోతైన లోయలో కుతకుత నురుగులతో ప్రవహిస్తున్న దోణినదిలోపలికి బారుగా విప్పుకొని పడింది. మొదలే జూలుజూలుగా జర్జరితమైన (పీలికలు పీలికలుగా చిరిగిపోయిన) ఆ హస్తప్రతి భీకరంగా ప్రవహిస్తున్న నదిలోని నీట్లో పేజి పేజిగా (పుటపుటగా) చీలిపోయిన విధాన్ని ఒకట్రెండు సార్లు పై నుంచి వంతెనకున్న కటకటాల్ని (ఊచల్ని) పట్టుకొని క్రిందకు చూస్తున్న గౌరి సురేష్ కళ్ళలో పడింది. ఆ తర్వాత ఆ ఫైల్‌లోని కాగితాలు నదిలోని భయంకరమైన అడుగుభాగంలోకి చేరి ఆ తర్వాత కనుమరుగైంది శాశ్వతంగా. వెనకనే ఉన్న ఎర్రమప్లరోడు “రండర్రో రండి” అంటూ మిగిలినోళ్ళకు చెప్తూ “ఆ గాడిద లంజాకొడుకు (శాస్త్రిగాడు) మీకు డబ్బుదొరికిన మీదటే నా పాలును (భాగంను) ఇవ్వండి అని చెప్పింది దీనికే అవ్వచ్చు” అని శాస్త్రిని దూషించుతుంది సురేష్ గౌరి చెవులలో పడింది. వాళ్ళు వెనుదిరిగి చూసే సమయంకు అక్కడ ఆ ముసుగువీరులు ఎవరూ లేరు. వాహనం ఒకటి దూరమైపోతున్న చప్పుడు మాత్రం విన్పిస్తుంది. కొన్ని నిమిషాల తర్వాత ఆ చప్పుడు నదినాదంలో లీనమైపోయే సమయంకు మరేదో వాహనం వస్తున్న చప్పుడు.

కమాను సేతువులోని ఊచలకు వాలుకొని నిల్చిన ఆ ఇద్దరూ మౌనంగా కొంచెంసేపు ఒకరి ముఖాన్ని మరొకరు చూసుకొన్నారు. ఆ ఫైల్ (కావ్యం) దోణి నదిలో పడి కరిగిపోయిన మీదట తమ జీవితంలో ఏదో ఒక అధ్యాయం ముగిసింది అన్నట్లుగా అన్పించింది వాళ్ళకు.

“అలాగైతే వీళ్ళు ఎవరండి?” అని తనలో తనే అనుకొంటున్నట్లుగా గౌరి మాట్లాడింది. ఇంతకు మునుపే పిచ్చి ధైర్యంతో ముందుకు వెళ్ళి, ఆ ఎర్ర మప్లరోడికి చిక్కిన ఆమె దుస్థితి సురేష్ జ్ఞాపకంలోకి వచ్చి, ఆమెను నోటికి వచ్చినట్లుగా తిట్టాలనేంతగా కోపం వచ్చినా, నిన్నటినుంచి తన జతగా ఆమె కూడా పడిన పాట్లు జ్ఞాపకంలోకి రాగా కోపాన్ని ఆపుకొన్నాడు.

“నిన్నటి నుంచి నూరారు రకాలుగా యోచనలను చేసి చేసి నా తల ఒక పశువుల పెంటకుప్పలాగ అయ్యింది. నాకు ఏమి తెలుస్తనేలేదు. వాళ్ళు వచ్చి అది ఇదీ మాట్లాడి చాకు చూపెట్టి బెదిరించి, చివరికి ఆ ఫైల్‌ను నదిలోకి విసిరేసి పరారైంది చూస్తుంటే, ఆ కెంపు రత్నాల దందాకు చెందినోళ్ళే వాళ్ళు కాదేమోనని అన్పిస్తుంది. దాని లోపల (సంచిలోపల) డబ్బు ఎక్కడుందని అడిగింది చూస్తుంటే, వీళ్ళు దోపిడి దొంగలుగా కనబడుతుందికదా! ప్లాస్టిక్ సంచిలోపల అరవై వేలు అని వాళ్ళు చెప్పిందాన్ని

చూస్తే వీళ్ళు ఆ కైలాస్ బార్‌కు చెందిన కున్నీకి సంబంధించినోళ్ళులాగ అన్పిస్తుంది! ఈ నీచులు మనల్ని ఖూని చేసేందుకు వెంటబడుతున్నారని మనం ఊహించుకొంది తప్పేమో! నేను ఏ విధంగానైనా యోచించినా అది సరైంది కాదన్నట్లుగా ఏదైనా నడుస్తుంది. మొత్తంగా నిన్నట్నుంచి నడిచినవాటి నన్నిట్నీ జ్ఞాపకంలోకి తెచ్చుకొంటే ఒక పెద్ద దుః స్వప్నం తలలోపల అడ్డదిడ్డంగా తిరిగినట్లుగా అవుతుంది" అని అంటున్న సురేష్ తమకు ఏదో వాహనం దగ్గరౌతున్న సౌండ్లను విన్పించుకొని "నడువు నడువు, ఏదో బస్సోకారో వస్తున్న చప్పుడు అది. తొందరగా రోడ్ దాటి కాలిబాటను పట్టుకొందా' అన్నాడు.

"అయ్యో పోండి... ఎవరు చూస్తే ఏమిటట మనకు! వస్తే రానీయండి, పోతే పోనీయండి. ఇక్కడున్నోళ్ళు ప్రతియొక్కరూ దొంగలు, దగుల్బాజీలు" అని ఒక విధమైన విరక్తధ్వనితో గౌరి చెప్పింది.

"ఏమిటో ప్రియా? ఉత్తుంగ రాజుకు కెంపు మాణిక్యాలు దొరికిన మీదట విరక్తి కలిగితే, నీకు ఇప్పుడే అయినట్లుగా కనబడుతుందికదా!" అంటూ సురేష్ తమాషా చేసాడు.

"ఏమండి, ఆ కాగితాల కట్టను ఉంచుకొని కలలలోనైనా చూస్తూ కాలాన్ని గడిపేయవచ్చు. ఇప్పుడు అదీ లేదుకదా"అని గౌరి ఖిన్నురాలై ఆ ఫైల్ నీటిపాలైనందుకు విషాదాన్ని చూపెట్టింది.

అంతలో సౌండ్ దగ్గరై మరొక ఆటో రిక్షా రోడ్ మలుపులో కనబడింది. దాన్ని చూసిన గౌరి "మరలావచ్చారు అన్నట్లుగా కనబడుతుంది వాళ్ళు" అంది. "అది ఈ ఆటోకాదులే ప్రియా. వాళ్ళు తమ గురుతులను తెల్సుకొనేందుకు దొరికేదే లేదన్నట్లుగా నెంబరు ప్లేటుకు బురదను పులుముకొని వచ్చారు అప్పుడు" అని సురేష్ గౌరికి కలిగిన శంక (అనుమానం) కు సమాధానాన్ని చెప్పాడు.

ఆటోరిక్షా వీళ్ళను దాటుతుంటే దాన్లోపల ఎవరో కూర్చున్నది కనబడింది తప్పితే ఎవరనేది ఆ ఇద్దరికీ గుర్తుకాలేదు. అయినా ఆటో రిక్షా వీళ్ళను దాటుతుంటే దాన్లోపల నుంచి "అరెరెరె! కొద్దిగా నిలుపు, ఆపు!!" అంటూ ఎవరో ఎవరితోనో చెపుతుంది గౌరి, సురేష్ ఇద్దరికీ విన్పించింది. ఎంతో వేగంగా వస్తున్న ఆటో తక్షణమే ఆపేందుకు కుదరలేదు. అది వంతెనను దాటి ఒక అర ఫర్లాంగ్ ముందుకే వెళ్ళి నిల్చింది. గౌరి, సురేష్ ఇద్దరూ ఆ ఆటోలో ఉన్నోడు ఎవరై ఉండొచ్చని కుతూహలంతో చూస్తుంటే "హల్లో! ఇదేంటయ్యా ఇక్కడ! ఈ అవతారంలో!" అని పళ్ళను ఇకిలిస్తూ రాజప్ప యథాప్రకారంగా భుజానికి బ్యాగ్‌ను వేలాడేసుకొని ఆటోనుంచి దిగాడు.

*(సశేషం)*

# ఇరవై నాలుగో గంట (ముప్పైయవ బాగం)



“ఔనయ్యా! నువ్వు మంచి రుస్తుంవే కదయ్యా. ‘అంబళ’ స్టేషన్ వచ్చినప్పుడు ఒకసారైనా తట్టి లేపాల్సింది కదయ్యా? ఉత్తిగనే మీ పాటికి మీరు రైలును దిగి నడిచిపోవటమేనా? నాకు మెలకువ వచ్చేది ఒక చూరూ ఆలశ్యం అయ్యుంటే ముందు స్టేషన్ నుంచి ఆటోను మాట్లాడుకొని రావాల్సి వచ్చేది! అది ఉండనీ అటు. ఇదేంటి మీ అవతారాలు? తడిసిన బట్టలు... వళ్ళంతా బురద! ఎక్కడ జారి పడ్డారు? ఏమిటి కత. మీ నడవడికను చూస్తుంటే అనుమానాస్పదంగా కనబడుతుంది” అంటూ ఆటో వాడికి బాడుగ ఇచ్చి, అతను వెళ్ళేవరకూ సహా ఆగలేక, ఆటో దిగిన తక్షణమే ప్రశ్నలతో ముంచేస్తూ సురేష్, గౌరి నిలిచిన చోటుకు నడిచివచ్చాడు రాజప్ప. రాజప్ప మాటల నుంచి రాత్రి రైలులో జరిగినదంతా నిద్రపోతున్న ఈ కుంభకర్ణుడికి గుర్తే కాలేదని సురేష్‌కు అన్పించినా, అతని మీద ఏదో నిర్దిష్ట కారణమూలేని విచిత్ర అనుమానం సూక్ష్మంగానే ఉండే ఉంది. తమలోని ఈ అవతారంకు నిజమైన కారణం ఏమిటనేది రాజప్పకు చెప్పాలో వద్దో అనేది సురేష్‌కు చింతగా అయ్యింది. ఎవరినుంచీ కనుగొనేందుకు అసాధ్యమైన ప్రచండ నాటకాన్ని ఇతను ఆడుతూ ఉండొచ్చేమో! అని సురేష్ యోచించాడు. ఎందుకంటే రాజప్పను ఎదురుగా చూసినప్పటి నుంచీ అతన్ది

నటనే అనేది శోధించేందుకు సురేష్ తనలోని సమస్త బుద్ధి శక్తినీ ఉపయోగించి గమనించాడు. అయితే సురేష్ అడిగిన దానికంతా రాజప్ప సమర్పకమైన సమంజసమైన జవాబుల్నే ఇచ్చాడు. ఇతన్ది ఏదో నాటకం అనే అంతఃప్రేరణ ఒక దాన్ని తప్పితే సురేష్ తన అనుమానాలకు ఏ కారణాల్ని రాజప్ప మీద మోపేందుకు సాధ్యం లేదు. నిన్నట్నుంచి వీపు వెనక బేతాళుడన్నట్లుగా ఎందుకు ఇతను మేము వెళ్తున్న చోట్లకెల్లా ప్రత్యక్షమౌతున్నాడు? ఏదైనా అడిగితే అనుమానించేందుకు సాధ్యంగానటువంటి సమర్పకమైన సమస్త (అన్ని) జవాబులు ఇతని తలలోపల రెడీగా ఉంటున్నవి కదా! ఇంతగా అనుమానంకు అతీతంగా నడుచుకొనేందుకు మొదలే అభ్యాసాన్ని చేసుకొన్న నటులకు మాత్రమే సాధ్యంకదా! మా నడతే అనుమానాస్పదంగా ఉందని అంటున్నాడు కదా! దొంగోడి మనస్సు అనుమానం, అనుమానాలతోనే ఉంటదన్నట్లుగా, ఇతను నాటకాన్ని ఆడుతున్నందునే ఇతనికి మా మీద అనుమానం... అనే విధంగా యోచించిన సురేష్ "రాజప్పా...మా నడివడిక అనుమానాస్పదం అని నీకు అన్పించినట్లుగానే, మాకూ నీ గురించి అలాగే ఉందయ్యా. నువ్వు మమ్మల్ని ఫాలో చేస్తూ ఇక్కడి వరకూ ఎందుకు వచ్చావో చెప్పు? ఆ తర్వాతే మా కత చెపుతాం" అని అన్నాడు. అయితే సురేష్‌కు తమను వెంబడిస్తూ వచ్చిన ఎర్రరంగు మప్లరోడి కేడి గ్యాంగ్ కేవలం డబ్బును దోచేందుకే వచ్చినోళ్ళుగా తెల్సిన మీదట, దానికన్నా ఎక్కువగా గురురాజకవి కావ్యం దోణినదిలో అంతర్ధానమైపోయిన తర్వాత ఇక దాపెట్టుకోవాల్సిన గుట్టు ఏదీ లేదని అన్పించింది. రాజప్ప గుట్లును బయట పడేసేందుకు మాత్రమే సురేష్ జరిగిన వాటన్నిట్నీ నేరుగా చెప్పకనే రాజప్పనే ప్రశ్నించాడు.

"నేను చెప్పాల్సింది ఎంతో ఉందయ్యా. అదేమి తొందరగానే ముగిసే పురాణం కాదు. అందుకే ఆటోరిక్షా వాడికి బాడుగ ఇచ్చి వాపస్‌గా పంపింది. నేను వచ్చింది మీ డబ్బును మీకు ఇచ్చి, ఆ ఫైల్‌ను తిరిగి తీసుకొని వెళ్ళేందుకే మిత్రమా!"

"ఔనయ్యా... నీకు ఎడిట్ చేస్తే దొరికేంత డబ్బు మా నుంచి నీకు దొరికింది కదా! మరెందుకు నీకు ఇప్పుడు ఆ ఫైలు గొడవ? దురదృష్టపు సంగతి ఏమిటంటే ఇప్పుడు మేము నీకు ఆఫైలును ఇవ్వాలనుకొన్నా దాన్ని నీకు ఇచ్చే స్థితి లేదు".

"దాన్ని ఎడిట్ చేయించాలని నేను తీసుకొంది అబద్ధమే మిత్రమా? దాన్ని నువ్వు ఇచ్చినా సరే ఇవ్వకపోయినాసరే. ముఖ్యంగా మీ డబ్బును మీరు తీసుకోండి. నన్ను శేషప్ప పంపించిందే మిమ్మల్నీ, మీ డబ్బును సురక్షితంగా చేయటానికనే. పట్టుకోండి, ఈ డబ్బును మీరు తీసుకోండి. ఆ తర్వాత మిగిలిన సమాచారం" అంటూ రాజప్ప డబ్బు కట్టల్ని వారి చేతిలో పెట్టాడు.

"ఆగు ఆగు, ఆ డబ్బు కట్టల్ని ప్రస్తుతానికి నీ సంచిలోపలే పెట్టుకో. ఇక్కడెక్కడైనా చేజారితే నేరుగా అవి దోణినదికి వెళ్ళి పడిపోతవి. నీ ఫైల్ నీటిపాలైందే అలాగున. నాకు నీ వ్యవహారాలన్నీ పూర్తిగా అర్థం అయ్యేది అయిన తర్వాతే నీ డబ్బును ముట్టుకొంటాను. శేషప్ప ఎందుకు పంపించాడు నిన్ను? మేము శేషప్ప అంగడి వద్దకు వెళ్ళినప్పుడు అతను మర్డర్ అయ్యాడని అక్కడ కాపలా ఉన్న పోలీసోడు చెప్పాడులే."

"కరెక్ట్... నువ్వు డబ్బు పుచ్చుకొని ఆవైపుకు (బస్టాండ్‌కు) వెళ్ళిన తక్షణమే ఎవడో శేషప్పకు చాకు చూపించి మీకు ఎంత డబ్బు ఇచ్చారని చెప్పు అంటూ బెదిరించాడట. మాటకు ప్రతిమాటలు వచ్చి, శేషప్ప ఆ దుష్టులను లోన పడేయించేది (లాకప్‌లోకి నెట్టించేది) ఎలాగున అని తనకు తెలుసులే అని భయపెట్టినందులకు, ఆ దుష్టుడు చాకుతో అతడ్ని (శేషప్పను) పొడిచి పారిపోయింది సత్యమే. అయితే శేషప్ప చనిపోయింది నిజంకాదు. నేను ఆస్పత్రిలో శేషప్పను చూసేందుకు వెళ్ళినప్పుడు పిక్‌పాకెట్ జాని గ్యాంగోడే తనను కత్తితో పొడిచి యుండొచ్చని చెప్పాడు. వాళ్ళు, ఆ పిక్ పాకెట్‌గాళ్ళు మిమ్మల్ని ఫాలో చేసేది కచ్చితమేనని, ఎలాగైనా సరే మిమ్మల్ని సురక్షితంగా ఊరుకు ముట్టించి రమ్మని నాతో చెప్పాడు. మీ మామ నుంచి శేషప్పకు ఎంతగానో ఉపకారం లభించినదట. ఆ ఋణాన్ని తీర్చుకొనేందుకే నా తలమీద ఈ జవాబ్దారి బాధ్యతను మోపాడు. నేను ఊరంతా మీకోసమని వెతికి, చివరికి మిమ్మల్ని రైల్లోనే కనుగొన్నాను అంతే. ఇప్పుడైనా పరిసమాప్తం అయినవా నీ అనుమానాలు? ఇకనైనా డబ్బును వాపస్‌గా ఇవ్వొచ్చా నేను"? అన్నాడు రాజప్ప.

"ఏమి చెపుతున్నావు నువ్వు? అనుమానాలు పరిష్కారమయ్యేవి ఎలాగయ్యా. శేషప్ప నీకు ఎలాగ తెల్సినోడు? అతనెందుకు నీతో మా యోగక్షేమాల జవాబ్దారీని అప్పగించాడు? నువ్వు అతని అంగడి ముందు తిరుగుతుంటే అతను నీవైపుకు కన్నెత్తి చూడలేదు. ఇరవై నాలుగు గంటల నుంచి రకరకాలుగా యోచనలను చేసిచేసి నా తల పాడైపోయింది. వీటన్నింటికీ సమంజసమైన జవాబులనే ఇవ్వాల్సి ఉంది నువ్వు?"

"ఓయ్ సురేష్...నిజం చెప్పాలంటే తల వేడెక్కిపోతుంది నాకే... ఎందుకు అని అడుగు. నీకు ఒకటిన్నర లక్ష చిల్లరను నిన్న ఇచ్చినోడు నాకు కావాల్సిన వ్యక్తే! 'వాంటెడ్ పర్సెన్'. నువ్వు నా విషయాన్నంతా తెలుసుకోవాలనుకొంటే, ఆ చెక్‌నే అతను నీకెందులకు ఇచ్చాడు? అతని వద్ద నువ్వు ఏమి వ్యవహారాల్ని నడిపిస్తున్నావు అనే ప్రశ్నకు, ఆ తర్వాత ఆ డబ్బును అనామత్తుగా నువ్వు... నీ భార్య చేరుకొని నా భుజాల సంచిలోకి నెట్టేసి ఆ ఫైల్‌ను కొనుక్కొన్నారు కదా అదెందులకు? అనే నా ప్రశ్నలకు జవాబును ఇవ్వాల్సిఉంది. మీరిద్దరూ పైకి కనబడుతున్నట్లుగా అంతగానేమి ముగ్ధలు (అమాయకులు) కారని నాకు డౌట్ అవుతుంది అందుకే?"

"అలాగేమి లేదు రాజప్పా! మేము ఏ దుష్టగ్యాంగ్‌లకు చేరినోళ్ళం కాదని ప్రమాణాల్ని చేస్తాము. అయితే అదంతా నీకు చెప్పే మొదలు, నువ్వు ఏ గ్యాంగ్‌కూ చెందినోడివి కాదని నాకు గ్యారెంటి అవ్వాల్సి ఉంది. నాకు చెక్‌ను ఇచ్చిన జీవన్‌లాల్ మాకు కావాల్సినోడని అన్నావు కదయ్యా... ఎవరయ్యా ఈ బహువచనంలోని మేము? ఎంత జనం ఉన్నారయ్యా నాతో? కావాల్సినోడు అని అంటే ఏమిటి దాని అర్థం? ఎంతో ఆప్తుడు అనా? లేక ఇంకేదానికన్నా సహకరించేవాడు అనా? ఈ అన్ని అనుమానాలకు జవాబులు దొరకాలి. అప్పటి వరకూ నువ్వేకాదు.... నీ తాత దిగివచ్చినా నా నోటిని విప్పేందుకు సాధ్యంలేదు. ఏ రిస్కునూ తీసుకొనేందుకు నేను తయారైలేను. తెల్సుకో! నువ్వు అబద్ధాన్నైనా చెప్పు... నిజాన్నైనా చెప్పు. మొత్తంగా నా తలలో ఉండే సమస్యలు పరిష్కారం అయితే సరి!"

"లేదయ్యా, నిజాన్ని చెబుతాను విను. నీ తల లోపల ఉన్న సమస్యలన్నీ నా నిజాలనుంచి పరిష్కారం అవుతదనే అన్నట్లుగా గ్యారంటీని మాత్రం ఇచ్చేందుకు అయ్యేది లేదు. నువ్వు నీ సమస్యలన్నిట్నీ కూలంకషంగా చెప్తే, మనిద్దరం కూర్చుని 'జుగారిక్రాస్'లోని చిక్కుముడులన్నిట్నీ విప్పేందుకు ప్రయత్నించొచ్చు. నేను నా ఓరియంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ పనిలో నువ్వు మైసూరు విశ్వవిద్యాలయాన్ని వదిలేసిన ఆరు నెలల తర్వాత నేను అక్కడ్నుంచి, ఆ ఇన్‌స్టిట్యూట్‌ను వదిలేసి 'విఘ్నేశ్వర సెక్యూరిటీస్' అనే ఒక డిటెక్టివ్ సంస్థను తెరిచాను. ఈ పనికి నేనే ఎందుకు పూనుకొన్నాను? ఆ ప్రశ్నల వివరాలు ఇప్పుడు వద్దు. నేను ఇన్‌స్టిట్యూట్‌ను వదిలేసిన తర్వాత ఆ పనికని రామానుజం అనే వాడొకడు చేరుకొన్నాడు ఆ పోస్ట్‌లో. నీకు తెలిసే ఉండొచ్చు, మనకన్నా ఒక సంవత్సరం జూనియర్ అతను. పిలకముడితో కాలేజ్‌కు వస్తాడని మనమంతా అపహాస్యాల్ని చేస్తుండే వాళ్ళం కదా అతనే రామానుజం. అతను నౌకరీకి చేరిన ఒక నెలలోనే అతడ్ని ఎవరో మర్డర్ చేసారు. 'బెళ్ళియప్ప' అనే కూర్గ్ ప్రాంతంవాడు ఈ అయ్యంగార్ శ్రీమతితో అనైతిక సంబంధాన్ని కలిగి ఉన్నాడట. అతనే ఆ స్త్రీతో కూడి ఇతని చావుకు కారణం అని పోలీసోళ్ళు అతని మీద కేస్‌ను మోపేందుకు సిద్ధమైనప్పుడు, అతను (బెళ్ళియప్ప) నా దగ్గరకు వచ్చి తను నిరపరాధినని, ఎలాగైనా ఆ స్త్రీ జతగా తనను రక్షించాలని వేడుకొన్నాడు. అందుచేత నేను ఈ కేస్‌ను స్వీకరించాను. అతడ్ని, ఆమెను ఏదోవిధంగా నా సూక్ష్మ పరిశోధనల సహాయంతో రక్షించా. ఎందుకంటే ఆ అనైతిక జంట మీద కేస్‌ను మోపేందుకు నిజంగానే పోలీసులకు ఏ సాక్ష్యాధారాలు లేనే లేవు. అయినా ఆ అనైతిక జంట నిరపరాధులు అనే దాన్ని బలపరిచిన నాకు ఒక సమస్య ఉద్భవించింది! అలాగైతే ఎవరు ఎందులకని ఈ అయ్యంగార్‌ను ఖూని చేసారు? అనేదాన్ని తనిఖీ చేస్తుంటే, నీకు ఇచ్చిన ఆ హస్తప్రతి దొరికింది నాకు అప్పుడే మిత్రమా.

రామానుజం ఆ హస్తప్రతి మీద చేసిన సంశోధనలోని రఫ్ ప్రతులను నోట్సులను... అన్నిట్నీ నాశనం చేసారు. ఇక ఈ హస్తప్రతి ఆ తర్వాత దీన్ని సంస్కరించేందుకు (ఎడిట్) ఎవరో ఆ రామానుజంకు ఇచ్చిన అడ్వాన్స్ డబ్బు...ఇవే నాకు దొరికినవి. అతనికిచ్చిన డబ్బుమీద ఖూనికోర్ల చేతివ్రేళ్ళ ముద్రలు ఏమైనా పడియుండొచ్చేమోనని పరీక్షించితే, ఏ వేలిముద్రలు దొరకకపోయినా, ఇంకొక పెద్ద జాలంను కనిపెట్టాను. ఆ నోట్లు అద్భుతమైన దొంగనోట్లు అని నేనుగాని, బ్యాంకోళ్ళుగాని కనిపెట్టేందుకు సాధ్యమే ఉండేది లేదు. దాని జాలంను అలాగే శోధించేందుకే ముందుకు పోవసాగాను. ఆ నోట్లు బెంగుళూరు లోని పుస్తకాల వ్యాపారైన 'మంగారామ్' నుంచి వచ్చినవని, అక్కడ్నుంచి ముందుకు సాగిపోతుంటే ఆ నోట్ల జాడు ఎక్కడెక్కడికో తిరిగి చివరికి 'జుగారిక్రాస్'లోని జీవన్‌లాల్ వరకూ వచ్చి నిలిచింది. నేను దాని జాలంను పట్టుకొని ఇక్కడి వరకూ వచ్చేది లేదు. కేంద్రప్రభుత్వ గూఢచారి శాఖ నాకన్నా ముందే దీని మూలాన్ని పట్టుకొని తనిఖీ చేస్తూ ఉన్నారు. అయితే వాళ్ళకు (సెంట్రల్‌వాళ్ళకు) లోకల్ పోలీస్ డిపార్ట్‌మెంటోళ్ళు, స్థానిక రాజకీయ నాయకులు... అందరూ ఈ దందాలో చేరుకొని ఉన్నందున తనిఖీ ఎంతో క్లిష్టమై, మా ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీ సహాయాన్ని కోరారు. లక్షలలో ఫీజు ఇస్తామని చెప్పినందున నేనే ఖుద్దు (డైరెక్ట్)గా ఆసక్తి వహించి పనిని చేస్తున్నాను. ఈ దందాలో అప్రూవర్‌గా అయ్యేందుకు శేషప్ప ఒప్పుకొన్నందున అతని పరిచయం అయ్యింది. ఈ కేస్ ఈ రోజో, రేపో క్లోజ్ అయ్యి, ఆపాధితులంతా (ముద్దాయిలంతా) లోపలికి వెళ్ళే సమయం ఆసన్నమైనందున నీకు చెప్తే కష్టమేమి ఉండదని చెపుతున్నాను అంతే. ఇప్పుడు నీ సంశయాలన్నీ సరైనంతగా పరిష్కారం అయ్యుండొచ్చేమో?"

"లేదు ఏమి క్లియర్ కాలేదు. నా డౌట్స్ ఎక్కువైపోతున్నవి."

"అలాగైతే సంశయాత్మా వినశ్యతి! నీ కథే ముగిసిపోయింది. నేనంటూ అబద్ధాల్ని చెప్పట్లేదయ్యా"

"నీకైతే అయ్యంగార్ ఆ కావ్యాన్ని ఎడిట్ చేస్తూ ఉన్నదానికి , ఖూనీకి ఏమి సంబంధం అనే అనుమానం రాలేదా? ఆ కావ్యాన్ని చదివి చూసినప్పుడు ఏమని అన్పించింది?"

"అన్పించేది ఏమిటి? అదొక ప్రాచీన కాలంకు చెందిన కన్నడ కావ్యం. ఈ దరిద్ర ఫైల్ నుంచి ఆ చిక్కుముడులను తప్పించుకొనేందుకనే కదయ్యా... నేను సాహిత్య లోకంలోని నౌకరి వదిలేసి సెక్యూరిటీ ఏజెన్సీని తెరిచి దొంగల్ని కాస్తూ కాలాన్ని గడిపేస్తున్నాను. నువ్వు ఒకటిన్నర లక్ష ఇస్తానని అన్నప్పుడే నాకు అర్థమైంది..... మొగడు-పెళ్ళాం ఇద్దరూ జంటపిచ్చోళ్ళేనని"

"పిచ్చోళ్ళమూకాదు...తిక్కలోళ్ళమూకాదు. నువ్వు జీవన్‌లాల్ గ్యాంగ్ మీద ఇది

కూడా ఒకటని కేస్ ఫైల్ చెయ్యొచ్చు. రామానుజం అయ్యంగార్ రీతిగా ఇక్కడ ఎంతో మంది అదృశ్యమైపోయినదానికి సంబంధం ఉన్న కేసే ఇది" అంటూ సురేష్ నిన్నటి రోజున క్యాప్టెన్ ఖుద్దూస్‌డి ఘాట్ ఎక్స్‌ప్రెస్ బస్‌ను ఎక్కినప్పటి నుంచి కమాన్ల వంతెన వరకూ జరిగిన సంఘటనలను, వాట్ని తను విశ్లేషించుకొని అర్థం చేసుకొన్న వివరాల్ని రాజప్పకు వివరించాడు.

"జీవన్‌లాల్ మీద ఎలాగున కేస్ దాఖలు చేస్తారు? ఆ హస్తప్రతి నదిలో కొట్టుకొని పోయింది కదా! ఎవిడెన్స్ లేదుకదా ఇప్పుడు" అంది గౌరి.

"ష్! ష్!!" అని గట్టిగా మాట్లాడకూడదన్నట్లుగా గౌరీకి సూచించుతూ రాజప్ప "జీవన్‌లాల్ నోట్లో మట్టిని నింపనీ. అతనూ, అతని గ్యాంగ్...మొత్తం అందరూ లోనికే (జైలుకే) వెళ్తారు. అతని ఇంట్లో లెట్రిన్‌కు చెందిన సెప్టిక్ ట్యాంక్ లోపల దొంగనోట్లను ముద్రించే హైడెల్‌బర్గ్ ప్రింటింగ్ మిషిన్, ఎన్‌గ్రేవింగ్ చేసే సాధనాలు అన్నీ ఉన్నవనేది కనుగొన్నాను. అందర్నీ రౌండాఫ్ చేస్తున్నాము. రేపటిలోపే దేవపురం లోని పావుభాగం జనం లాకప్‌లోకి చేరుకొంటారు! అందుచేత మీకు ఇక ప్రాణభయంతో తప్పించుకొని పారిపోయే ప్రమేయం ఉండదు" అని రాజప్ప గౌరికి, సురేష్‌కూ కెంపురత్నాల గుట్లు గుర్తైనందున ఉండే ప్రాణభీతి నిరాధారమైనదని చెప్పాడు.

"అలాగైతే నడవండి! డబ్బును తీసుకొని చల్లగా ఇంటికెళ్ళి బట్టల్ని మార్చుకొని సుష్టుగా తిని హాయిగా నిద్రపోదాం" అనే నిశ్చింతభావంతో గౌరి అంది. రాజప్ప బదులు మాట్లాడకనే నదివైపుకు దీక్షగా చూస్తూ ఉత్తిగనే నిలబడ్డాడు. సురేష్ "ఏమయ్యా... ఎంతో లోతుగా ఏదో దాన్ని ఆలోచిస్తున్నట్లుగా కనబడుతుంది"అని రాజప్పతో అన్నాడు. "నువ్వు చెప్పిన (విశిదపరిచిన) గురురాజకవి కావ్యంలోని అర్థం నిజమేనా అని యోచిస్తున్నానయ్యా. ఔనో కాదో అనేది చూద్దాం అంటే దాన్ని నదిలో పడేసారుకదా! అదేదో పదం...ఆ కావ్యంలో మిస్ (తప్పిపోయి) అయ్యింది కదా?" అని అడిగాడు రాజప్ప.

"దాన్ని నేను నా భార్యమణికి సైతం చెప్పలేదయ్యా! అంతదాన్లో నీకు చెప్తానా. చెప్తే దాన్ని మొత్తం లోకానికంతా చెప్పాల్సి ఉంది. లేకపోతే ఎవరికీ చెప్పరాదు. మరలా కొత్త గంధాంతరాల్ని వంటిమీదకు లాక్కొనేందుకు నేనంటూ సిద్ధంగా లేను. నువ్వు దీన్ని జీవన్‌లాల్ కేస్‌లో చేర్చి కోర్ట్‌లో అడిగినా నేను నోరు విప్పేందుకు చేసేది లేదనేది తెల్సుకో మిత్రమా!"

"ఇక అటువంటి మూర్ఖపు ప్రశ్నను నీనుంచి అడిగి తెల్సుకొనేందుకు నేను వెళ్ళేది లేదు. చూడు సురేష్... సర్కారుకే ఇంట్రెస్ట్ లేనటువంటి కేస్‌ల తంటకు వెళ్ళకూడదయ్యా. వాటి వెనుకన ఏయే గట్టి పిండాల కృపాకటాక్షం ఉంటదో ఎవరికి

తెలుసు అయ్యా? జనాల కంటి ధారల్ని తుడిచేందుకే మనకు ఈ వైపు నుంచి ఆ దుష్టుల్ని పట్టుకోండి అని చెప్తారు అంతే. అయితే, ఆ వైపు నుంచి గట్టోడైన ఒక ఆసామి వచ్చి వదిలేయండి అనే కబురునూ ఇస్తాడు. అందుకే అధికార్లంతా పై నుంచి ఆర్డర్ లేకుంటే, తమ కళ్ళెదురుగానే అన్యాయం జరుగుతున్నా నిధానించి ఉంటారులే. పైనోళ్ళకు ఇదంతా అవసరమే అనేటట్లుగా ఈ నాటకం ఉంటది. ఇలాగున ఉంది మనదేశంలోని పరిస్థితి! ఇలాగున ఉన్నందునే నేను ఎందుకు హైరాణాపడి ఎవరికీ అక్కరలేని కేస్‌ను ఫైల్ చేసేందుకు వెళ్ళాలి...! నువ్వే చెప్పు. నువ్వా ఆ కావ్యాన్ని పబ్లిష్ చేయించి ఉన్నట్లైతే పెద్ద తిక్కలోడిగా అయ్యే వాడివి. అవును కదయ్యా... ఇంతటదొక సీక్రెట్ మనకు తెల్సింది మన పూర్వ జన్మలోని పుణ్యఫలమే కాదంటావా మిత్రమా? నిజం చెప్పాలంటే నువ్వు చెప్పే ఆ కావ్యంలోని ఇన్‌ఫర్‌మేషన్ కోట్లలోనే రేటుగా ఉంటది."

"అలాగైతే ఒక కోటిని ఇవ్వండి మాకు" నవ్వుతూ అంది గౌరి.

"అందుకు అడ్వాన్స్‌గా ఈ ఒకటిన్నర లక్షను వాపస్‌గా తీసుకోండి. ఒకసారి వెళ్ళి ఆ కెంపు రతనాలు ఎక్కడ దొరుకుతవో చూసుకొని వద్దాం. ఆ తర్వాత మీరు కోరే ఒక కోటిని ఇచ్చేది కష్టమా? అక్కడే స్పాట్‌లోనే ఇచ్చేస్తాను" అనే కొత్త దొకదాన్ని (ప్రాణాంతకమైన) యోచనను (ప్లాన్‌ను) రాజప్ప తమాషాతో వాళ్ళముందు పెట్టాడు. ఆ కల్పనకు గౌరిలో రోమాంచనమై "ఆ కెంపు మాణిక్యాల విలువ మొత్తం ఈ భూమండలం అంత కదండి. కుంటిరాముడు (రామప్రసాద్) మనతో సొరంగం లోపల చెప్పాడు కదా. రాళ్ళు దొరికిన తరువాయి శిఫారస్ పత్రంను పొందేందుకు అతడ్ని పిలుచుకొని రావాల్సి ఉంటది" అంది.

కుంటిరాముడు ప్రాణాన్ని నిలుపుకొనేందుకనే ఆ సొరంగంలో దాక్కొని కాలాన్ని గడుపుకొంటున్నాడు. ఈమె ఇక్కడ అతని సంగతిని టాంటాం చేస్తుంది. నేను గురురాజకవి కావ్యంలో పోగొట్టుకోబడిన పదం ఏమిటనేది ఎవరితోనూ చెప్పనిది... ఇప్పుడు ఈ ఇరువురికి (గౌరికి, రాజప్పకూ) గుర్తైంది లేదు కదా!

"ఒక విషయంను మీరిద్దరూ స్పష్టంగా తెల్సుకోండి. గురురాజకవి కావ్యం చేతిలో లేకుండా ఉన్నట్లైతే ఏ బ్రహ్మకూ ఆ జాగాను కనుగొనేందుకు సాధ్యమే లేదు" అన్నాడు సురేష్.

"థుత్, నువ్వొక నెత్తినొప్పిని పుట్టించే వాడివి కదయ్యా" అని నిరుత్సాహంను కల్గించినందుకు రాజప్ప రేగిపోయి సురేష్‌ను తిట్టాడు.

"నెత్తినొప్పిని కలిగించే వాడినైతే కాదులే. కుంటిరాముడే స్పష్టంగా చెప్పాడు కదా! అతనికి సహితం ఆ జాగాను మరొకసారి కనుగొనేందుకు సాధ్యమే లేదని. కావాలంటే మీరు గౌరినే అడగండి. ఇదొక కారు చీకట్లతో ఉండే ఘోరారణ్యం మిత్రమా!

సరైన నకాశే లేకుండా లోనికి వెళ్ళినోడు వజ్రాల్ని కనుగొనేది అటుండనీ, అక్కడి నుంచి తిరిగి వచ్చేది అయ్యేది లేదు. ఈ పర్వతాలన్నీ అయస్కాంత పర్వతాలైనందున నువ్వు కాంపాస్ (దిక్సూచిని) ను తీసుకొని వెళ్ళినా దారి దొరికేది లేదు. అందుకే ఇక్కడ సంవత్సరాలు సంవత్సరాలు విమానాలు ఢీగొట్టుకొని పడిపోతవి. ఇప్పటివరకూ పడిపోయిన శవాల అవశేషాలు గాని దొరికినవా?"

"చూడు సురేష్... నీకు 'జుగారిక్రాస్' లోని మత్తు నాకూ పట్టుకొందని అనుకొన్నా పర్వాలేదు. నేనంటూ దీన్ని (ఈ సీక్రెట్లను) ఇంతటికే వదిలేందుకు తయారై లేను" అని రాజప్ప దృఢనిశ్చయంలోని ధ్వనితో చెప్పాడు.

"కరక్టే మీరు అనేది. నేను అడిగితే నాకు ధనపిశాచి పట్టుకొంది అని అంటున్నాడు. డబ్బు ముఖ్యంకాదు ఇక్కడ. ఇంతటి ఒక అద్భుత సంగతి ఉన్నప్పుడు దాని మీద కుతూహలమైనా అక్కరలేదా మనకు. నది మూలాన్నీ కనుగొనేందుకు , ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కేందుకు ఎంతమందో ప్రయత్నాల్ని చేసారు కదా! వాళ్ళందరికీ డబ్బు ఆశఉందా" అంటూ గౌరి రాజప్ప అభిప్రాయాన్ని బలంగా ప్రతిపాదించింది.

"చూడూ! ఆ గురురాజకవి కావ్యంలో నువ్వు కనుగొన్న అర్థం సరిగానే ఉందని అన్పిస్తుంది. ఈ జీవన్‌లాల్‌కు ఎక్కడెక్కడో దేశాలలోని సంబంధాలు ఉన్నవాట్ని కనుగొన్నమీదట నాకు కేవలం దొంగనోట్ల వ్యవహారంకు ఇతనికి ఇంతగా కనెక్షన్ అవసరం ఉందా అనే ఆశ్చర్యం అయ్యింది. కెంపు వజ్రాల దందా విచారం నువ్వు చెప్పగా, ఇప్పుడు అంతా అర్థం అవుతూ ఉంది" అని రాజప్ప సురేష్ ఊహించిన ఆ కావ్యంలోని అర్థం సరి అని అనేందుకు తనదే అయిన ప్రతిపాదనలను ఇస్తూ అప్పటికప్పుడే మరలా సంశయాకులితుడై "ఔను సురేష్... ఇప్పుడు ఈ దొంగనోట్లు ఖూని చేయబడిన రామానుజ అయ్యంగార్ వద్ద దొరికినందున గురురాజకవి కావ్యంలోని హస్తప్రతిని జీవన్‌లాలే అతనితో ఎడిట్ చేయిస్తున్నాడని భావించుకొనేది ఉంటే, ఆ కెంపు రత్నాల దందా గుర్తున్నోడికి ఆ ఫైల్‌ను కట్టుకొని ఉండే అవసరం ఏముందయ్యా?" అంటూ సురేష్‌ను అడిగాడు.

"దాన్ని నేను యోచించానులే మిత్రమా. రెండు రకాల సాధ్యతలు నాకు తెలుస్తున్నవి. ఒకటి జీవన్‌లాల్‌కు దీని విషయం గుర్తులేదని. ఎవరో తీసుకొచ్చి ఇచ్చారని, ఇతను ఈ స్మగ్లింగ్ దందాలోని సూత్రాన్ని పట్టుకొన్నాడు అంతే మరి. ఇదే సరి అనుకొంటే జీవన్‌లాల్ తానే కనుగొనేందుకు ప్రయత్నాన్ని జేసియుండొచ్చు. ఇంకొకటి ఏమిటంటే అతనికి అంతా తెల్సినదాన్ని నియంత్రిస్తూ ఉన్నాడని అనుకొంటే, ఇతని దంధాలోపల ఇంకెవరో స్మగ్లర్ దీన్ని తెల్సుకొనేందు కని ప్రయత్నాల్ని చేయవచ్చు. ఇతను ఆ ప్రయత్నాల్ని అణిచివేసాడు. మొత్తంగా ఈ వ్యవహారంలో రెండు పార్టీలు ఉండొచ్చు. వీళ్ళ గుంపులో

చలామణి అయ్యే దొంగనోట్లు రామానుజ అయ్యంగార్ వద్ద దొరికిన దాంట్లో ఆశ్చర్యమేమీ లేదులే!"

"అలాగైతే ఆ బుట్టల్ని అల్లుతది కదా మూగిద్యావమ్మ మొగుడు కెంపు రాళ్ళను తీసుకొచ్చి ఇస్తుండొచ్చు ఆ స్మగ్లర్లకు. అతడ్ని ఎలాగైనా మన వైపుకు చేర్చుకొంటే మనకు అనుకూలమేకదా" అని గౌరి మధ్యలో కల్పించుకొని అంది.

"ఏయ్ పిచ్చిదానా! ఇన్ని రోజులు అతను బతికి ఉన్నాడనే అనుకొంటున్నావా? అప్పుడప్పుడు ఒకరొకరు మాయమైపోయేదాన్ని చూస్తే, ఆ రాళ్ళలోని మౌల్యాన్ని, తెచ్చి ఇచ్చినోళ్ళకు గుర్తైపోతదని ఆ తెచ్చినోళ్ళను కైలాసంకు పంపుతున్నారనేది నాకు అన్పిస్తుంది. ద్యావమ్మ మొగుడు అకస్మాత్‌గా ఇంకా బతికి ఉంటే నువ్వే ఏనాడైనా ఈ విషయాన్ని అతనితో అడిగితే లేక అతను బుద్ధిమంతుడైతే నిన్ను ఖూని చేసేదో లేక అతను తిక్కలోడైతే అతనే ఖూని అయ్యేదో అవుతదంతే. తెల్సుకో మరిక"

"కరెక్ట్ మిత్రమా నువ్వు చెప్పేది. ఏమైనా ఉంటే స్వంత బాధ్యత మీదే ఎవరిదగ్గరా చకారాన్ని ఎత్తకనే మనం ఏమి చేయాలో దాన్ని చేసుకోవాల్సింది ఉంటదిలే" అని రాజప్ప సురేష్ మాటలకు సమ్మతిని తెలుపుతున్నోడిలాగ అన్నాడు.

"సరిసరి. ఇప్పుడు ఆ కావ్యం దోణినదిలో చూరుచూరుగా కరిగిపోయింది కదా" అన్నాడు సురేష్.

"చేతిలో ఉండుంటే వెతికేందుకు వచ్చేవాడివా?"

"మరిక ఇంట్లో ఉండి ఏమి చేస్తారు?" అంది గౌరి.

"హా! అలాగున రా దారికి. ఇంతగా తెల్సుకొని ఈ హంతంలోనూ, దాన్ని చేతినుంచి వదిలేది సాధ్యమే లేదు. నేను మొత్తం భూమండలాన్ని తలక్రిందులుగా చేసి, దానిదొక కాపి ఎక్కడైనా దొరుకుతదేమోనని వెతికి ఇంతకే వదిలేసే మనిషినైతే కాదు నేను. అప్పటివరకూ ఆ పోగొట్టుకోబడిన ఆ పదాన్ని కనుగొన్నదాన్ని మాత్రం మరవకు మహాశయా! మాకెవరికీ చెప్పకపోయినా ఫర్వాలేదు. నువ్వు ఒకచోట ఎక్కడైనా గుట్టుగా రాసుకొని ఉంటే మంచిది. ఇప్పుడే ఒప్పందాన్ని చేసుకొందాం. నిధి దొరికితే మనిద్దరికీ ఫిఫ్టీ ఫిఫ్టీ. ఏమంటావు?" అని అంటున్న రాజప్ప మాటలకు ఉబ్బిపోయిన గౌరి "ఏమండీ, మహిళ అని మీరు నన్ను లెక్కలోకి తీసుకొన్నట్లుగా కనబడుట లేదు" అంది నిరశనగా.

"అయ్యయ్యో సారిసారి మేడం. మిమ్మల్ని మరిచేందుకు ఔతదా! ఒన్‌బై త్రీ చేసుకొందాం" అని నవ్వుతూ అన్నాడు రాజప్ప.

"ఏమిటి ఆ వజ్రాలన్నీ మీ నాయనలకు చెందిన ఇంటి ఆస్తే అన్నట్లుగా పంచుకొంటున్నారు కదా. ఆ పుస్తకంకు చెందిన ప్రతి ఇంకొకటి దొరికేదాంట్లో నాకు ఒక పాలు నమ్మకం లేదు. అప్పటి వరకూ మీరు పంచుకొంటున్నదంతా పేలాల పిండే...

తెల్సుకోండి" అన్న సురేష్, హఠాత్తుగా మాటలను నిల్పేసి దూరంలో వస్తున్న వాహనంలోని చప్పుడుకు చేతిని నిలిపి "ఏదో బస్సో కారో వస్తున్నట్లుంది. నడవండి ఇంటికి. వెళ్ళి మాట్లాడుకొందాం" అని రాజప్పతో అన్నాడు. ముగ్గురూ నడుస్తూ కమాన్ల వంతెనను దాటారు. అంతలో వాహనం చప్పుడు దగ్గరై రోడ్ దిగువున మలుపులో క్యాప్టెన్ ఖుద్దూస్‌డి ఘాటి ఎక్స్‌ప్రెస్ వస్తుంది కనబడింది.

"కరెక్ట్‌గానే నిన్నటి టైమ్‌కే ఈ రోజూ వచ్చింది. మనం ఊరు విడిచి సరిగా ఇప్పటికి ఇరవై నాల్గు గంటలైంది. అంటే ఒకరోజు గడిచింది అంతే" అన్నాడు సురేష్.

"నాకంటూ ఒక సంవత్సరం అయ్యిందనే భావన వస్తుందండి" అని గౌరి చెపుతుంటే ఖుద్దూస్ బ్రేక్ నొక్కి బస్సును ఆపాడు.

కండక్టర్ వేళ్ళను నాలికమీద రాసుకొంటూ సురేష్ వైపుకు టికెట్ పుస్తకాన్ని పట్టుకొని –

"ఎన్ని టికెట్లు? అని అడిగాడు.

"మూడు"

"ఎక్కడికి?"

"జుగారిక్రాస్‌కు!"

*(సమాప్తం)*

**<u>అనుబంధం</u>**

# కృష్ణారెడ్డి గారి ఏనుగు

పాతబడిపోయిన నా ఫోర్డ్ జీప్‌లోని గేర్ బాక్స్ అప్పుడప్పుడు రిపేరుకు వస్తూ నాకు కష్టాల్ని ఇస్తూనే ఉంది. దాన్ని నేను ఎన్నోసార్లు రిపేరు చేసేదాన్ని చూసిన కొంతమంది "పాత మిలటరీ జీపుల నుదుటిరాతే ఇంత; దాని గేర్ బాక్స్‌ను తీసేసి కొత్త మోడల్‌లోని విల్లీస్ జీప్ గేర్ బాక్స్‌ను జోడించండి" అని సలహాలను ఇస్తుండేవారు. అయితే నాకు ఈ పురాతన కాలంలోని జీపుకు చెందిన పాత భాగాలను తీసేసి దాని ఒరిజినాలిటీని పాడుచేసేది సరైనదిగా అన్పించలేదు. నా ఈ ఒరిజినాలిటీని ఉంచే ప్రయత్నాల మూలాన నెలకొకసారి జీపు అడుగు భాగంలో ఉండే గేర్ బాక్స్‌ను విప్పి రిపేరు చేసే పని ఖాయమైంది.

ఆ రోజు జీపు అడుగు భాగాన గేర్ బాక్స్ రిపేరులో నేను నిమగ్నమై ఉన్నప్పుడు రెండు ఖాకీ ప్యాంటుల కాళ్ళు నా దగ్గరకు వచ్చేది కనబడింది. నాకు పోలీస్‌డిపార్ట్‌మెంట్ తక్షణమే జ్ఞాపకంకు వచ్చి భయాన్ని చెందినా, ఆ వచ్చినోళ్ళ కాళ్ళకు బూట్లు లేనందుచేత, వేరే డిపార్ట్‌మెంట్‌కు చెందినోళ్ళవ్వచ్చని భావిస్తూ బోల్టులను విప్పసాగా. వచ్చినోడు నేను జీపు అడుగు భాగాన ఉన్నందుచేత అతనొచ్చినదాన్ని గమనించలేదేమోనని తలంచుతూ ఒకట్రెండు సార్లు దగ్గాడు.

మా ప్రాంతంలో దగ్గు అనేది కాలింగ్ బెల్ లాగ ఇంటి వద్ద ఎవరూ కళ్ళకు కనబడకపోతే, దగ్గి క్యాకరించి చప్పుళ్ళను చేస్తూ ఆ వచ్చినోళ్ళు తమ ఉనికిని తెలియజేస్తారు. బహుశః భాషను ఉపయోగించి పిలవాలని అనుకొంటే కొన్ని కష్టాలు ఎదురౌతవేమో! ఇంట్లో వాళ్ళ పేర్లు ఏమిటి? పేరుతోనే పిలవొచ్చా? స్వామి అని సంబోధించాలా? సార్ అనాలా? బహువచనం ఉపయోగించాలా? ఏకవచనంతో పిలవొచ్చా? ఇలాగున భాషను ఉపయోగించి పిలవాలంటే ఎన్నో అడ్డంకుల్ని ఎదురించాల్సి వస్తుంది. దానికి విరుగుడుగా ఒకట్రెండుసార్లు దగ్గితే ఈ సమస్త కష్టాలు ఉండవు కదా! అందుచేతనే వచ్చినోడు ఒకట్రెండు సార్లు దగ్గాడు.

"ఎవరయ్యా నువ్వు?" అని అడిగా

"నేను స్వామి"

"నేనంటే ఎవరయ్యా? నాకు ఇక్కడ నీ కాళ్ళు మాత్రమే కనబడుతున్నవి"

"నేను లైన్‌మ్యాన్ స్వామీ"

"ఎవరు లైన్ మ్యాన్ తిప్పణ్ణేనా?"

"థు థూ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ కాదండి. నేను కరెంటోడ్ని. లైన్‌మ్యాన్ దుర్గప్పనండి"

"అదెందుకు టెలిఫోన్ డిపార్ట్‌మెంటోళ్ళను థుథూ అంటావు? వాళ్ళను చూస్తే నీకు సహించదా? ఇద్దరి డ్యూటీ స్తంభాల్ని ఎక్కేదేకదా?"

"అదొక నెత్తినొప్పి డిపార్ట్‌మెంట్ సార్. మా తీగల దగ్గరకు మీ తీగల్ని తేకండి, టెలిఫోన్ గొరగొర అంటది...అలా ఇలా అంటూ రోజూ మాతో తగాదా పడ్తానే ఉంటారు."

నేను జీపు అడుగు భాగాన్నుంచి బయటకు వచ్చా. దుర్గప్ప తన చేతిలో కటింగ్ ప్లేయర్, తీగల చుట్టను పట్టుకొని నిలబడ్డాడు.

"ఏంటయ్యా... ఏంటి విషయం?" అని అడిగా

"విషయం ఏమి లేదండి"

"మరెందుకు వచ్చావు?"

"ఊరికే వచ్చా ఇలాగున" అన్నాడు దుర్గప్ప.

అతని మాటలను వింటుంటే పనేమి లేకనే ఖాళీగా ఉన్నందుచేత ఇక్కడి వరకూ వచ్చాడనే అర్థం కలుగుతుంది. అలాగైతే ఏదో ఇనామునో లేక చందా వసూలుకో, అదీ కాకపోతే ఇంటి అవసరానికని కాఫీ గింజలనో, యాలక్కి(ఇలాచి)నో అడిగేందుకు ఈ రీతిగా పీఠిక వేస్తున్నాడని ఊహించసాగా. మా దగ్గర ఇదొక పెద్ద నెత్తినొప్పి. వచ్చినోళ్ళు వచ్చిన పని ఏమిటనేది జటాపటంగా చెప్పేది లేదు కదా! మా మూడ్ (స్వభావం) ఎలాగుందోనని లెక్కవేస్తూ, చెప్పాలో వద్దో అని నిర్ధారించుకొంటూ, అది ఇదీ మాట్లాడుతూ నించొంటారు. మేమే నానా విధాలుగా వాళ్ళను అడిగి వాళ్ళ నోటిని విప్పాలి. అంతవరకూ వాళ్ళు వచ్చిందానికి సంబంధం లేని విషయాలను మాట్లాడుతూ అన్యమనస్కులై నించోనే ఉంటారు. నాకు ఇదంతా సహించుకొనే ఓర్పు ఉండేది లేదు.

"ఎందుకని ఇక్కడి వరకూ వచ్చావు ఇలాగున? వచ్చిన విషయం ఏమిటని తొందరగా చెప్పు మహానుభావా! నీ దగ్గర మాట్లాడుతూ నించోటానికి నాకు ఖాళీనే లేదు" అంటూ అసహనమైన ధ్వనితో చెప్పాను.

"ఏమి లేదండి... కొంచెం గొడ్డలి ఉంటే ఇవ్వండి స్వామి"

"ఓస్... ఇంతేనా! మరెందుకు ఏమీలేదని చెప్పావు?"

"ఇదేమైనా పెద్ద విషయమా చెప్పేందుకు... సార్"

"కరెంట్ పనికి గొడ్డలెందుకు?"

"ఒక చెట్టు విరిగి తీగల మీద పడింది సార్... దాన్ని కొట్టి లైన్ క్లియర్ చేయాలి... ఆ దరిద్ర కృష్ణారెడ్డి గారి ఏనుగు చేసిన పనే అయ్యుండొచ్చు... చెట్టు చెంతనే... దాని లద్దీ(పెంట) పడి ఉంది. చెట్టు ఆకుల్ని తినేందుకు వెళ్ళి, కొమ్మల్నే విరగొట్టింది".

"అది ఎలాగున ఏనుగే చేసిన పని అని అనగలవు. తీగల మీద నుంచి కొమ్మల్ని లాగితే దానికి కరెంట్ షాక్ కొట్టి చనిపోతది కదా?"

"మరింకేంటి... దాన్దే ఆ పని. ఆ చెట్టు కింద తట్టబుట్టంత పడి ఉంది... దాని పెంట. ఆదివారం రిపేరు పనులకని లైనును ఆపుచేస్తాం. లైను చార్జ్‌లో ఉండుంటే ఈపాటికది భస్మమై ఉండేది. కిలాడి ముండ ఆ ఏనుగు. నేను ఉదయాన్నుంచి నాలుగైదు సార్లు చార్జ్ చేశా. ఏమి చేసినా ఫీజు నిల్వటలేదు. లైను ట్రబుల్‌లో ఉందని తీగల వెంబడే చూసుకొంటూ వచ్చాను. శివనాయుడి గారి సామిల్ దగ్గర కొమ్మ ఒకటి లైను మీద పడి ఉంది."

"గొడ్డల్ని అటక మీద (మచ్చు మీద) వేసాము దుర్గప్పా. నువ్వే ఎక్కి వెతుక్కొని తీసుకెళ్ళు" అని చెప్పి మరలా నేను జీపు అడుగు భాగంకు చొరబడ్డాను. దుర్గప్ప అటకెక్కి దడబడ చప్పుళ్ళను చేస్తూ గొడ్డల్ని వెతికాడు. కొంచెం సేపు అయిన తర్వాత గొడ్డలి దొరికిందని చెప్పి దాన్ని తీసుకొని వెళ్ళిపోయాడు.

దుర్గప్ప గొడ్డలిని తీసుకొని నిర్గమించిన తర్వాత మరలా రానేలేదు. మూడు నాలుగు రోజులు గడిచినా దుర్గప్పడి జాడేలేదు. గొడ్డలి సంగతి అంతే ఇక.

ఆ గొడ్డలైనా అబద్ధాల్ని చెప్పి దోచుకొని పోయేంతగా అదెంతో అమూల్యమైనదేమి కాదులే. చెఱువు పనికని వచ్చిన వడ్డెరలు మట్టిని తోడేటప్పుడు (తవ్వేటప్పుడు) అడ్డుపడే వేర్లను కొట్టేందుకని నా గొడ్డల్ని తీసుకొని, రాళ్ళను మట్టిని వేరే వేరేగా చూడకనే ఎర్రి ఎర్రిగా ఆ గొడ్డల్ని వాడి దాని అంచు ఎక్కడ, తల భాగం ఎక్కడ అనేది తెల్వనట్లుగా మొండిదానిగా పాడు చేశారు. ఇప్పుడు దాన్ని సుత్తిగా పిలవొచ్చు. దాన్తో దుర్గప్ప ఏ విధంగా చెట్టును నరుకుతాడో తెల్వదు కదా! ఏమైనా కానీ... దాన్నే అతడు వెతికి తీసుకొని వెళ్ళినందున మొండు గొడ్డల్ని ఇచ్చానని నన్ను అతను దూషించేది లేదులే. దాన్ని అతను అకస్మాత్తుగా దొంగిలించినా నాకేమి గొడ్డలి పోయిందనేది దుఃఖాన్ని కలుగజేయలేదు. అందుచేత నేను దుర్గప్పను వెతికి గొడ్డల్ని వసూలు చేసుకొనే గొడవకు వెళ్ళనే లేదు.

అలాగైతే దుర్గప్ప గొడ్డల్ని తీసుకొని ఎక్కడికి వెళ్ళాడు? ఆలోచిస్తుండగా నాకు అతను కృష్ణారెడ్డిగారి ఏనుగును దూషించింది జ్ఞాపకానికి రాసాగింది.

2

కృష్ణారెడ్డిగారి ఏనుగు అడవి నుంచి పట్టుకొని వచ్చి ట్రైనింగ్ ఇప్పించిన ఏనుగైతే కాదులే. పర్వత ప్రాంతంలో క్రిందనున్న గూళూరు మఠంలోని ఏనుగుకు చెందిన సంతతిలోనిదే కృష్ణారెడ్డిగారి దగ్గరున్న ఏనుగు కదా! అది పుట్టింది, పెరిగింది అంతా ఊరిలోని జనాల నడుమే. అందుచేత దానికి అడవి గురించి కాని, అడవిలో ఉండేటి ఇతర అడవి ఏనుగుల మీద కాని ఏమి తెలిచింది లేదనేది కనబడుతుండేది మాకు. ఆ ఏనుగు 'మూడిగెరె' పట్టణంలో ఎంతగా కల్సిపోయిందంటే ఊర్లోని పశువుల రీతిగానే ఏ విధమైన సంకెళ్ళు, ఇనుప గొలుసులు లేకుండానే పట్టణంలో తిరుగుతుండేది. స్కూల్ పిల్లలు దాని దగ్గరకు వచ్చేందుకు బెదురుతున్నా వాళ్ళు దూరం నుంచే 'గౌరి' అంటూ కేకల్ని పెట్తే చాలు తొండాన్ని ఎత్తి నమస్కారాన్ని చేస్తుండేది. దారి అంచున డబ్బా పెట్టెల అంగడోళ్ళు మిగిలిపోయిన అరటి పండ్ల గెలలను, పాడైన ఇతర ఫలాలను దానికిచ్చేందుకు నిల్వ చేసుకొనేవారు. ఈ ఏనుగు కచ్చితంగా అన్ని డబ్బా పెట్టెల అంగళ్ళ వద్దకు వెళ్ళి వాటన్నింటిని తొండంతో తీసుకొని తింటుండేది.

మఠంకు పీఠాధీశుడైన జగద్గురువును జనం అడ్డ పల్లకిలో తమ తమ భుజాల మీద పెట్టుకొని మోయటం చేయసాగినందున, ఏనుగుకు జగద్గురువును మోసేపని తప్పిపోయింది. అందుచేత నిరుపయుక్తంగా ఉన్న ఈ ఏనుగును, దాని కన్నా ముఖ్యంగా దాని మావుటోడ్ని బయటకు సాగనంపి చేతుల్ని దులుపుకొనేందుకు మఠంవాళ్ళు ప్రయత్నాలను చేయసాగారు. మావుటోడైన వేలాయుధంను సాకేది, ఆ ఏనుగును సాకేదానికన్నా ఎంతో కష్టదాయకంగా ఉండేది మఠం వాళ్ళకు. ఇరవై నాలుగు గంటలూ సురాపానంతో ఉండేటి ఈ మావుటోడు, మఠంలోని సాత్విక వాతావరణంకు పెద్ద తలనొప్పిగా అయ్యాడు. అతడి దుర్నడతను చీదరించుకొని ఒకసారి అతడ్ని బయటకు గెంటివేయగా ఏనుగు అనేక దినాల వరకూ ఎవరి మాటలను వినకనే తిండి తినటమే ఆపేసింది. చివరికి ఏనుగు ఉండేంతవరకూ తన అనివార్యతను తెలుసుకొన్న ఆ మావుటి, మఠానికి ఇంకా అధికంగా కిరికిరి ఇవ్వనారంభించాడు. ఇదంతా ఎంతో వెనుకటి సుద్ది. ఏనుగు మా పట్టణమైన మూడిగెరెకు చేరేముందు నడిచింది ఈ సుద్ది.

'చార్మాడిఘాట్' దగ్గర దట్టమైన అడవిని సర్కారోళ్ళు విమ్‌కొ(WIMMCO) కంపెనీకి అగ్గి పుల్లల్ని చేసుకొనేందుకని కాంట్రాక్ట్‌ను ఇచ్చారు. చార్మాడిఘాట్ లోయలలోని పాతాళంలో ఉన్న వృక్షాలను లారీల దారికి తెచ్చేందుకు ఏనుగులు లేకుండా మరి దేనితోనూ ఆ రవాణా సాధ్యం లేదు కదా! కేరళ నుంచి ఏనుగులను బాడుగకని తీసుకొచ్చేదాన్ని యోచించుతున్న విమ్‌కొ కంపెని వాళ్ళ వద్ద, కృష్ణారెడ్డి ఆ ఏనుగుల

పనిని తనకే కాంట్రాక్ట్ ఇవ్వమని అడిగాడు. కృష్ణారెడ్డి దూరంలోని గూళూరు మఠంకు చెందిన ఈ ఆడ ఏనుగును ఖరీదించి మూడిగెరెకు తెచ్చింది కొన్ని రోజుల క్రితమే. ఏనుగుకు జతగా మావుటోడైన వేలాయుధం సంసార సమేతంగా 'మూడిగెరె'కు వచ్చాడు. ఆ ఏనుగును, ఎంతో డబ్బు పోసి కొనుక్కొచ్చానని కృష్ణారెడ్డి బడాయిగా చెప్పుకొంటున్నా, అతను ఇచ్చిన డబ్బు నిజంగా ఆ ఏనుగు తోకకూ అది సరిపోదు. మఠం వాళ్ళు మొదలే ఈ ఏనుగును మావుటోడితో సహా ఎవరికైనా ఇచ్చేసేదాన్ని ఎదురు చూస్తుండటం చేత కృష్ణారెడ్డి ఆ ఏనుగును ఖరీదుకని అడిగిన తక్షణమే వేలాయుధం మఠంలో చేసిన నాల్గైదు వేల రూపాయల అప్పును తీరిస్తే చాలనుకొని ఆ ఏనుగును అమ్మేందుకు ఒప్పుకొన్నారు.

అన్ని రకాల వ్యాపారాలను చేసి, అన్నిట్లోనూ నష్టాల్నే అనుభవించి అలిసిన కృష్ణారెడ్డి ఏనుగును తెచ్చినప్పుడు ఇంతటితో ఇతని కథ ముగుస్తదని అందరూ తీర్మానించుకొన్నారు. ఏనుగును సాకేదంటే ఎలక్షన్‌కు నించొన్నట్లుగా ఉంటది. ఇంటిని గుల్లచేసుకొని, భార్యాపిల్లల నోళ్ళలో మట్టిని వేసే క్షిప్ర మార్గం ఇదని అందరూ దృఢంగా నమ్మారు. అయితే అయ్యింది దీనికి తద్విరుద్ధంగా! మఠంలో ఎప్పుడూ ఎండుగడ్డిని, దద్దోజనంను తిని కృశించిన ఏనుగుకు అడవిలోని పచ్చిక, జొన్నపిండి, బెల్లం ముద్దలు, చెరుకు గడలు, అరటి గెలలు, చిలకడ దుంపలు (గెణసుగడ్డలు) వీటితో కృష్ణారెడ్డి దాన్ని భలేగా పెంచసాగాడు. ఏనుగు వృక్షాలను గుంజుకొని (లాక్కొని) తెచ్చిన బాడుగ కృష్ణారెడ్డికి మంచి లాభాల పంటనే కలిగించింది. కృష్ణారెడ్డి లాభాలలోని డబ్బు మూటల ముఖాన్ని చూసిందే ఏనుగు వచ్చిన పుణ్యానే కదా!

అయితే ప్రతి వేసవి కాలంలో ఈ ఏనుగు నుంచి ఏదో ఒక రాద్ధాంతం గ్యారెంటీగా ఉండేది. ఏనుగు ఏమైనా తుంటరి పనులను చేస్తుందో లేక భగభగలాడే వేసవి వేడికి సహనాలను కోల్పోయిన జనాలలోని అసహనమో వీటితో కారణాలను నికరంగా చెప్పేది కష్టమే కదా!

ఏనుగొకసారి రెహమాన్‌సాబ్ డబ్బా పెట్టె అంగడ్ని నెట్టి పడదోసిందని గలాటా అయ్యింది. జనం గుంపుగా చేరిందాన్ని చూసి స్కూటర్‌ని నిలిపేసి నేనూ ఆ గుంపు దగ్గరకు వెళ్ళా. గుంపుకు ప్రక్కనే ఏనుగు నిలిచి ఉంది. జనం రెహమాన్ చెప్పేదాన్ని వింటున్నారు. అరటి పండ్లను ఇవ్వలేదనే అక్కసుతో అంగడ్ని దొబ్బి పడేసిందట. దానికంతకూ కృష్ణారెడ్డే నష్టాన్ని కట్టాల్సిందే అని పెద్ద గొంతుతో అరుస్తూ పగిలిన సోడా బాటిల్స్‌ను, చెల్లాచెదురై పడిన బీడీ కట్టలను, అగ్గి పెట్టెలు, పిప్పర్‌మెంట్స్‌ను గుంపులోని జనానికి చూపిస్తున్నాడు. కొంతమంది ఏనుగును దూషించటం తప్పని, తాగుబోతోడైన వేలాయుధంగాడి నిర్లక్ష్యమే దీనికి కారణమని తిట్టుతూ అతడికని గుంపు

మధ్యలో వెతకసాగారు. కొంచెంసేపు మాటలు నడిచిన మీదట ఎక్కడ్నుంచో వేలాయుధం వచ్చాడు. అపరాధిగా ముఖాన్ని పెట్టుకొన్న ఏనుగును మళయాళ భాషలో ఏమిటేమిటో తిట్టాడు. ఏనుగు ఏమి ప్రతిక్రియను చేయకనే చెవులను విసురుకొంటూ, తొండాన్ని ఆడిస్తూ అటుఇటు చూసింది. వేలాయుధం రెహమాన్ వైపుకు తిరిగి "ఏనుగు అరటి పండ్లకనే నీ అంగడ్ని పడేసింది అనేది శుద్ధ అబద్ధం. ఇక్కడంతా అరటి పళ్ళు సహజ స్థితిలోనే చెల్లాచెదురై పడి ఉన్నవి కదా! ఒక పండునైనా ఏనుగు ముట్టిందా చూడు... ఇంతకూ ప్రతిదినం అరటి పండ్లు ఇచ్చేదాన్ని అభ్యాసం చేసింది ఎవరు? నేనా... నువ్వా?" అని అరిచాడు. అక్కడున్నోళ్ళంతా ఏనుగు పరంగా కొంచెం సానుభూతి ఉన్నోళ్ళలాగ కనబడింది. వేలాయుధం వచ్చిన తర్వాత ఆ జగడం పరిష్కారమౌతదనేది నాకైతే కనబడలేదు.

"కావాలంటే ఈమెనే అడగండి. ఏనుగుకు నేనేమి చేసాను" అంటూ రెహమాన్ అక్కడే నిలిచిన జుబేదా వైపు చేతిని చూపించాడు. జుబేదా నా తోట పనులకు అప్పుడప్పుడు వస్తుండేది. రెహమాన్ ఆమెను 'ఐ విట్‌నెస్'గా చెప్పినందున నేను "ఏమి జరిగిందో చెప్పమ్మా" అంటూ అడిగాను.

దురదృష్టవశాత్తు రెహమాన్ నిరీక్షించినదానికి వ్యతిరేకంగా "అనకూడని రెండు మాటలను రెహమాన్ పలికాడు" అంది ప్రత్యక్షసాక్షి ఐన జుబేదా.

"ఏమని అన్నాడతను?" అని నేనెంతగా అడిగినా "అనకూడని మాటల్ని నేనెట్లా చెప్పేది?" అని ఆ మాటలను చెప్పనే లేదు జుబేదా. ఏనుగు మర్మానికి తాకేంతగా ఉన్న ఆ తిట్లు ఏమిటనే కుతూహలంతో నేను రెహమాన్‌ను ఆ మాటలు ఏమిటని అడిగా. రెహమాన్ తనేమి అనలేదని ప్రతిఘటించుతూ జుబేదా మీద జగడానికి వెళ్ళాడు. జనమంతా "ఏనుగుకూ మానమర్యాదలు ఉంటవి... తెలుసుకో మూర్ఖుడా" అంటూ... రెహమాన్ మీద "ఛీ...ఛీ...నీ బతుకు చెడ" అంటూ ఉమ్మేస్తూ ఏనుగుకూ ఒక వ్యక్తిత్వం ఉంటదని అనుకోసాగారు.

3

వేసవిలో రెండోసారి రాద్ధాంతం నడిచింది మా తోటకు ఎక్కడ్నుంచో నాలుగు అడవి ఏనుగులు వచ్చినప్పుడు కదా! మొదటగా నాకు గుర్తు అవలేదు. ఎందుకంటే అప్పటివరకూ నేను అడవి ఏనుగుల ఉపద్రవం ఏ తరహాగా ఉంటదనేది చూసిందే లేదు కదా!

ఇంట్లో కుళాయికని వేసిన పైపులలో నీళ్ళు వచ్చేది ఆగిపోయింది. ఇంటి ప్రక్కన కొండపై నుంచి వచ్చే జోము నీళ్ళకు (స్పటికమైన నీళ్ళకు) నేరుగా పైపులను వేసి నీళ్ళ

ఇంట్లోకి ధారాళంగా వచ్చేదాన్ని చేసుకొని ఉన్నాను. పైపుల లోపల అప్పుడప్పుడు కప్పలో, నీటి పాములో చొరబడి చిక్కుకుపోయి నీళ్ళువచ్చేందుకు అడ్డం పడుతుండేవి. అలాగనే అయ్యుండొచ్చని భావిస్తూ, వేసిన పైపుల బారుకూ చూసుకొంటూ వెళ్ళాను. కొంచెం దూరంలో పైపులకు వేసేందుకు చేసిన దారి అంతటా గుంతలు పడి పైపులు ముక్కలు ముక్కలుగా గుంతల లోపలకు పూడ్చబడినవి. గుంతలలో నీళ్ళు నిండుగా చేరుకొని ఉన్నవి.తేవుడు తేవుడిగా ఉన్న నేలలో ఏనుగులు అడుగుల్ని కనుక వేస్తే చిన్న చిన్న బావులే నిర్మాణం అవుతవని, పైపులు ముక్కలు ముక్కలుగా విరిగి పాతాళంలోకి పూడ్చబడుతవని నాకు అప్పటివరకూ తెల్వదు. అందరూ ఏనుగుల దాడే ఇది అని చెప్పేవరకూ నా పైపులకు ఈ విధంగా నష్టాన్ని చేసింది ఎవరు అనేదే నేను యోచిస్తున్నాను.

ఈ ఏనుగుల మంద నుంచి జనానికి ఏమి కష్టాలు అయినవో అనేది నాకైతే సరిగా గుర్తేలేదు. నాకంటూ నా పొలంలోని కంచె కొన్ని చోట్ల పాడైంది, పైపు వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది తప్పితే హెచ్చుగా హాని ఏమి కాలేదు. అయినా అప్పుడప్పుడు 'హళకొప్ప' దగ్గర ఎవడో సైకిలోడ్ని పరుగులు పెట్టించినట్లు, 'బిదరళ్ళి'లో కాఫీ తోట లోపలికి చొరబడి పనులను చేస్తున్నోళ్ళను బెదిరించి కష్టాల్ని చేసినవి అనే వార్తలు వచ్చినవి. 'మూడిగెరె'కు పరిసర తజ్ఞుడు (ఇకాలజిస్ట్), స్నేహితుడు ఐన ప్రకాశ్ వచ్చేంత వరకూ అడవి ఏనుగుల దాడిని గురించి గొణుక్కొనే లెక్కలలోనే జనం నుంచి ప్రతిక్రియలు ఉండేవి.

ఎగువ భద్రా (అప్పర్ భద్రా) ఆనకట్ట వలన మునిగిపోయే అరణ్యాన్ని సర్వే చేసేందుకు వచ్చిన ప్రకాశ్‌ను, పరిసరం మీద ఒక ఉపన్యాసాన్ని ఇవ్వమని నేను అభ్యర్థించాను. అడవి ఏనుగులు ఊళ్ళవైపుకు వచ్చి రైతుల పైర్లు, పంటలకు హాని చేయటానికి కారణం ఏమిటంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంటోళ్ళు సహజ సిద్ధమైన అడవిలోని వృక్షాలను కొట్టేసి, వాటి స్థానంలో నీలగిరి, అకేశియా మొదలైన ఏనుగులకు నిరుపయుక్తమైన చెట్లను పెంచుతున్నందున ఈ ఉపద్రవాలు జరుగుతున్నవని సరైన ఉపన్యాసాన్ని ఇచ్చాడు. ప్రకాశ్ ఉపన్యాసంలో సహజమైన, నిజాయితీతో ఉన్న మాటలు జనం మీద ప్రభావితమై ఒక పెద్ద ఆందోళనకు గురిచేసింది. గంధపు చెట్లను పెంచేందుకు ఆటంకాన్ని కలుగజేసేది, ఇళ్ళకని చెట్లను పొందే పర్మిట్లకు సతాయించేది, వేటకు అడ్డుపడేది... మొదలైన పలుకారణాలచేత జనానికి అరణ్య ఇలాఖె (డిపార్ట్‌మెంట్) మీద కోపం ఎంతగానో ఉండేది. రైతుసంఘం వాళ్ళు చేసే పోరాటంలో అడవి దొంగలూ (స్మగ్లర్లు) చేరి ఫారెస్ట్ డిపార్ట్‌మెంటోళ్ళు పెంచుతున్న నీలగిరి మొక్కల నర్సరీని పాడుచేసి ఆఫీసు ముందే నల్లజెండాలను పట్టుకొని సత్యాగ్రహానికి కూర్చున్నారు. ఫారెస్టరైన

నాగరాజు, కృష్ణారెడ్డికి చెందిన ఆడ ఏనుగు మూలానే అడవి ఏనుగులు ఊర్లోకి వస్తున్నవని అనవసరంగా ఏనుగు మీద కంప్లైంట్ ఇచ్చాడు. అయితే జనం నాగరాజు మాటలకు వంత పాడకనే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు విరుద్ధంగా గలాటాను ముందుకే సాగించారు.

భద్రా అరణ్యంలో ప్రకాశ్‌తో జతగా నేను తిరుగుతుంటే 'మూడిగెరె'కే చెందిన కాడప్ప షెట్టిగారు ఒక కొత్త సమాచారాన్ని మాకు చేరవేసాడు. షెట్టిగారు వేలాయుధంతో జీపులో అడవి లోపల మాకు భేటి అయ్యి "కృష్ణారెడ్డి గారి ఏనుగు మీద అయ్యప్పస్వామి ఫొటో పెట్టి అంబారితో ఊరేగింపు చేస్తుండగా, ఆ ఏనుగుకు అప్పటికప్పుడే తల చెడి అంబారి సమేతంగా అడవిలోపలికి పారిపోయింది" అని చెప్పాడు.

ఊరేగింపు చేస్తున్నప్పుడు దాని వీపు మీదున్న అంబారి, దారి మధ్యలో తక్కువ ఎత్తులో ఉయ్యాలలాగ వేలాడుతున్న కరెంటు లైన్లకు (ఆ అంబారి) తాకి ఫటార్ అనే పటాకి మ్రోగినట్లుగా శబ్దాలురాగా, భయపడిన ఏనుగు వేలాయుధం మాటను వినకనే దారిని వదిలి పొలాలలోకి చొరబడి, ఆ తర్వాత అడవిలోకి పారిపోయిందట. ఏడెనిమిది వేల రూపాయల ఇత్తడి ఆభరణాలతో దానికి శృంగారాన్ని చేసారట. ఆ ఆభరణాలన్నింటిని కాడప్ప షెట్టే ఎక్కడ్నుంచో టెంపరరీగా తెచ్చినందుచేత, వాటిని దక్కించుకొనేందుకని అడవిలో ఆ ఆడ ఏనుగు కోసమని వెతుకులాడుతున్నాడట. "కృష్ణారెడ్డి గారి ఏనుగు ఇంత తుంటరి ఏనుగని తెల్వలేదు. గూళూరు మఠాధీశుడు ఏ ధైర్యంతో దీని మీద కూర్చుంటుండేవాడో" అంటూ అడవిలో ఏనుగును నోటికొచ్చినట్లుగా తిట్టాడు. ఏనుగు పరారై, అడవి ఏనుగులతో చేరుకొన్నదేమోనని ఊహిస్తూ అడవిలో వేలాయుధంతో చేరి వెతకసాగాడు. ఒంటి నిండా అలంకరించుకొని వెన్నుమీద అంబారిని పెట్టుకొన్న ఈ ఏనుగును అడవి ఏనుగులు తమ గుంపులోకి చేర్చుకొంటవా అనే అనుమానం నాలో కలిగింది.

అది అడవిలోకి పారిపోయిన వైనాన్నే నెపంగా పెట్టుకొని, ఎదకొచ్చిన ఆడదైన ఏనుగుగా కావటం చేతనే అడవి ఏనుగులు ఊర్లోకి వచ్చి కష్టనష్టాల్ని ఇస్తున్నవని నాగరాజు చెప్పాడు. అయితే పోరాటగార్లు (రైతు సంఘపోళ్ళు) ఏనుగుకు కరెంట్ షాక్ అవ్వటం చేతనే అది పారిపోయిందని చెప్తూ అంత తక్కువ ఎత్తులో తీగల్ని వేసిన ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంటోళ్ళ మీద శాపనార్థాల్ని పెట్టారు.

అడవి ఏనుగుల ఆగమనంతో ప్రారంభమైన రాద్ధాంతాలన్ని కృష్ణారెడ్డిగారి ఏనుగు పారిపోయినందున నిలిచిపోయినవి. వానాకాలం మొదలౌటంతో జనాల కోపతాపాలు చల్లబడినవి. వాళ్ళు గలాటాలను నిలిపేసి వ్యవసాయ పనుల మీద దృష్టిని నిలిపారు. ఏనుగు లేనందుచేత పనే లేని వేలాయుధం శివనాయుడుగారి సామిల్‌లో పనికి కుదురుకొన్నాడు.

జులైలోని జడివానలో ఒక రోజున కృష్ణారెడ్డిగారి ఏనుగు పోయిన విధంగానే మరలా ప్రత్యక్షమైంది. ఉదయం లేచి చూడగా ఖాళీగా ఉన్న కొట్టంలో కృష్ణారెడ్డిగారి ఏనుగు 'నా మాన మర్యాదకు ఏమీ కాలేదు' అనేటట్లుగా తొండాన్ని ఆడిస్తూ నిలబడింది. మొదట్లో దాని దగ్గరకు వెళ్ళేందుకు జనం భయపడసాగారు. అది మునుపటి రీతిగానే అంగళ్ళన్నిటి దగ్గరకూ వెళ్ళి అరటి పండ్లను కోరుకుంటుండటంతో జనంలో నెమ్మదితనం కలిగింది. అయినా తనదే అయిన వైయక్తిక ఆశ, ఆకాంక్షలు దానిలో ఉన్నవేమోనని జనం భావిస్తూ మొదట్లో ఉన్నట్లుగా దాని దగ్గరకు వచ్చి మసలుకోవటం లేదు.

4

నా వద్ద గొడ్డల్ని తీసుకొన్న దుర్గప్ప మూడు రోజులు గడిచిన మీదట, నేను పోస్టాఫీసు దగ్గరకు వెళ్ళగా, లైన్‌మ్యాన్ నారాయణతో తన వంటిని, చేతిని గోక్కుంటూ నిలబడి ఉన్నదాన్ని చూచి...

"ఏమయ్యా దుర్గప్ప... గొడ్డల్ని తీసుకొని ఎటు వెళ్ళావు? పత్తానే లేవు కదా?" అంటూ ప్రశ్నించాను.

"అందుకే స్వామి ఇక్కడ నించొని ఉంది"

"ఇక్కడ! ఇక్కడెందుకు నించొన్నావు?"

"కొమ్మల్ని సవరించి లైను క్లియర్‌గా చేయాలనుకొంటే ఫారెస్టోళ్ళు వచ్చి డిపార్ట్‌మెంట్‌కు చెందిన చెట్టును ఎందుకు నరుకుతున్నావు అంటూ గొడ్డల్ని లాక్కొన్నారు సార్. అడిగితే కోర్టులో కేసు వేసాము. కోర్టు నుంచే ఇప్పించుకో అని అంటున్నారు."

"అరె! గొడ్డలి నాది కదా!"

"అలాగున చెప్తే వినాలికదా వాళ్ళు. నా డ్యూటీ నేను చేసాను అని అన్నా వినకుండానే జబర్‌దస్తు చేసి గొడ్డల్ని లాక్కొని ఆఫీసులో దాచారు సార్"

నా గొడ్డలి మీద నాకేమి వ్యామోహం లేదులే. అయినా న్యాయం ముఖ్యం కదా! ఇటువంటి నెత్తి నొప్పి కేసుల మూలాల్ని పట్టుకొని, విషయాల్ని తెలుసుకొనే కుతూహలం నాలో ఉంటది ఒక రచయితగా. నేను రాసిన ఎన్నో కతల మూలాలు ఇటువంటి తేలికైన గొడవలలోనే మునిగియున్నవిలే.

"నా గొడ్డల్ని వాళ్ళు ఏ విధంగా లాక్కొన్నారు. ఒక మాట అడుగుతాను రా" అంటూ దుర్గప్పను పిలుచుకొని నాగరాజు ఆఫీసుకు నడిచాను.

లోపల ఫారెస్టర్ నాగరాజు పోలీస్ ఇన్‌స్పెక్టర్ తరహాలో డ్రస్సు వేసుకొని ఫైళ్ళ గుట్టల ప్రక్కన కూర్చున్నాడు. యూనిఫాం వేసుకొన్న తక్షణమే మనిషి వ్యక్తిత్వంలో ఏవో మార్పులు అవుతవి అనేది ఈ నాగరాజు మూలాన కనబడుతుంది. విచిత్రమైన రీవితో నా వైపు చూసాడు.

"ఔనండి నాగరాజు గారు... మీ డిపార్ట్‌మెంటుకు చెందిన చెట్టును నరికితే మీరు అతడి మీద చర్యలు తీసుకోండి. అయితే నా గొడ్డల్ని ఆఫీసుకు తెచ్చుకొని ఎందుకు అట్టిపెట్టుకొన్నారు?" అని అడిగాను.

"కూర్చోండి" అంటూ తనకెదురులో ఉన్న కుర్చీని చూపిస్తూ నాగరాజు తన సన్నాయిని ఊదేందుకు పీపీని సరిచేసుకోసాగాడు.

"వెపన్ సార్... వెపన్ (ఆయుధం) మాకు ముఖ్యం. ఏ విధమైన అపరాధాన్ని... చేసినా దానికి సంబంధించిన ఆయుధం మాకు ఎంతో ముఖ్యం. కోర్టు వ్యవహారం మీకు తెల్వదన్నట్లుగా నాకు కనబడుతుంది. రేపు కోర్టులో అతను దేన్నుంచి చెట్టును నరికాడు అని అడుగుతారు. మడ్డుకత్తితోనో, గొడ్డలితోనో, రంపంతోనో దాన్ని (చెట్టును) వినాశనం చేసాడా? అని అడుగుతారు. అప్పుడు మేము జప్తుచేసిన ఈ వెపన్‌ను హాజరుపరచాలో కాదో మీరే చెప్పండి...? మీరెందుకు ఇటువంటి చట్ట వ్యతిరేక పనికి గొడ్డల్ని ఇచ్చారు? ఒక రీతిలో మీదీ తప్పు?"

"అదికాదండి... లైనుమీద పడిన చెట్టును తీసేసేది చట్ట వ్యతిరేక పని అని మీ నోటినుంచే మొదటిసారిగా వింటున్నాను నాలైఫ్‌లో. మీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన చెట్టు అతడి డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్తంభం మీదపడితే అతను దాన్ని తొలగించాలా...వద్దా...మీరే చెప్పండి?" అన్నాను నేను.

"చూడండి సార్... తెల్లగా ఉన్నదంతా పాలనే నమ్మేటోళ్ళు మీరు. ఇదంతా మీరు చెప్పినట్లుగా అంత సింపుల్‌గా ఉండదు సార్. మీరు అలాగునే అడుగుతున్నందు చేత విధిలేకనే చెపుతున్నాను. పి.డబ్ల్యు.డి. వాళ్ళు, కరెంటోళ్ళు, టెలిఫోన్ వాళ్ళు ఈ మూడు డిపార్ట్‌మెంటోళ్ళు మాకు ఎనిమి (శత్రువు) నంబర్‌వన్. వీళ్ళకు బుద్ధి నేర్పేది మాకు గుర్తే. రోడ్డుకు తారును వేసేటప్పుడు ఆ రోడ్డు ప్రక్కనున్న చెట్లను దారుణంగా కొట్టి తారును కాయించుకొంటారు పీడబ్ల్యుడీ వాళ్ళు. కరెంటోళ్ళు, టెలిఫోనోళ్ళు వాళ్ళ లైనులను లాగేందుకని ఎక్కడంటే అక్కడ వేల ఎకరాల అడవిని నరికి పాడుచేస్తారు. ఇప్పుడు పల్లె పల్లెకూ కరెంట్, టెలిఫోన్‌ను ఇవ్వాలని సర్కారోళ్ళు పాలసీ చేసుకొన్నందున, ఈ డిపార్ట్‌మెంటోళ్ళ రొట్టె జారి నేతిలో పడింది సార్. లైన్లను క్లియర్ చేసే నెపంతో చెట్లను నరుకుతూ వీళ్ళెవరూ తమ ఇళ్ళకని కట్టెల్ని కొనేది లేదు. మీరు చెప్పినట్లుగానే వీళ్ళూ గవర్నమెంట్ డిపార్ట్‌మెంటోళ్ళే. అయితే వీళ్ళు ఇలాగున తోక ఆడించేదాన్ని ఒప్పుకొంటే మా డిపార్ట్‌మెంట్ ద్వారాల్ని మూసుకోవాల్సివస్తది. వీళ్ళకు బుద్ధిని చెప్పాలో వద్దో మీరే చెప్పండి"

నాకు నాగరాజు కొంచెం పరిచయం ఉన్నోడు. నా వెనకనే నించొన్న దుర్గప్పను చూసే ఈ రీతిగా తేంకారంతో మాట్లాడుతున్నాడని ఊహించాను నేను. దుర్గప్ప చేసిన పనిలో ఎంతటి దురుద్దేశం ఉందనేది నాకైతే కనబడలేదు. నాగరాజు అతడ్ని కోర్టుకు లాగి కేసువేసేది అసంభవమే అనేది నాకన్పించింది. దుర్గప్పలో భయాన్ని పుట్టించేందుకనే ఇతను ఇలాగున చేస్తున్నాడని నేను ఊహించాను.

"అలాగైతే నా గొడ్డలికి తర్పణాన్ని వదిలేదే మంచిది" అని అన్నాను నేను.

"అదెందుకు తర్పణాన్ని వదుల్తారు? కేసును నడవనీయండి సార్. నాది తప్పో అతన్ది తప్పో తీర్పు కానీయండి" అన్నాడు నాగరాజు.

"ఔనండి నాగరాజుగారు... ఇవన్నీ ఎప్పటికైనా తీర్పులను చూసే కేసులేనా? మీరు వేరే డిపార్ట్‌మెంట్‌కు బుద్ధి నేర్పుతాను అని అన్నారు కదా! అలాగునే వాళ్ళూ మీకు బుద్ధి నేర్పాలని అనుకొంటున్నారు. నేర్చుకొనేందుకు ఎవరైనా తయారుగా ఉంటే కదా కేసు పరిష్కారం అవుతది" అన్నాను నేను.

నాగరాజు నోటి నుంచి "చూడండి సార్... ఇప్పుడు గొడ్డల్ని ఇచ్చేది సాధ్యంకాదు. మా ఆఫీసు బయట నిలిచిన అంబాసిడర్ కార్లను చూసారా... అవన్నీ మీ గొడ్డలి తరహానే జప్తు చేసుకొని తెచ్చినవి. గంధం చెక్కల దొంగ రవాణాకని స్మగ్లర్లు వినియోగించిన కార్లు అవి. ఎక్కడి నుంచో కార్లను దొంగిలించి, ఫారెస్ట్ సరుకునూ దొంగిలించి, రవాణా చేసేటప్పుడు మా దాడిలో చిక్కిన కార్లు అవి. ప్రస్తుతానికి మీ గొడ్డలి దొంగిలించబడినది కాదులే. ఆ కార్లను, కేసులు పరిష్కారం అయిన మీదట రిలీజ్ చేస్తాము. వారసుదార్లు లేకపోతే వేలం వేస్తాము" అంటూ తను వశపరుచుకొన్న కార్ల గురించి చెప్పాడు.

మళెనాడులోని బీభత్స వానలకు కార్లన్నీ తుప్పుపట్టిపోయినవి. ఒక కారు చక్రం మీద పుట్టే పెరిగింది. ఇంకొక రెండిటి మీద ఏవో అడవి జాతికి చెందిన లతలు తీగలతో అలుముకొన్నవి. వాటి ప్రస్తుత శోచనీయమైన స్థితిని చూస్తుంటే అవి ఎప్పుడైనా రోడ్ల మీద పరిగెత్తినవి అని తలంచేదే సాధ్యం గావట్లేదు. వాటి మీదున్న కేసులు పరిష్కారం అయ్యేలోపు అవన్నీ తుక్కుగా స్క్రాప్ దుకాణం వాళ్ళకూ పనికొచ్చేటట్లుగా నాకు అన్పించడం లేదు.

"సరే నాగరాజు గారు... నేను ఇంకొక గొడ్డల్ని ఖరీదించుకొంటానులే. నేను వచ్చింది ముఖ్యంగా మీరిద్దరూ సర్కారి డిపార్ట్‌మెంట్లకు చెందినా, ఒకరి మీద ఇంకొకరు కేసుల్ని వేసుకొనేదాన్ని సవివరంగా వినేందుకు వచ్చా. మీరు నిధానంగా కేసు పరిష్కారం అయిన మీదటే, అందరికీ బుద్ధిని నేర్పించిన మీదటే గొడ్డల్ని ఇవ్వండి" అంటూ లేచాను.

నాగరాజుకు ఏమని అన్పించిందో ఏమో, దుర్గప్ప వైపుకు తిరిగి "ఏమిరా... చెట్టును ఎందుకు కొట్టావు అని అడిగితే, పైనున్న పెద్ద సార్లను అడగండి అనే బేజవాబ్దారి (నిర్లక్షపు) మాటలను మాట్లాడుతావా? చెప్పకనే, అడగకనే డిపార్ట్‌మెంట్ చెట్లను ఇంకొకసారి కొత్తే మరింకేమి లేదు నిన్నే లాకప్‌లోకి నెట్టా. ఏమని అనుకొంటున్నావు నన్ను" అంటూ గార్డ్ రామప్పను పిలిచి నా గొడ్డల్ని ఇచ్చేయండి అంటూ ఆజ్ఞను జారీ చేసాడు.

దుర్గప్ప మరలా చెట్టును తాను నరకలేదని కృష్ణారెడ్డిగారి ఏనుగే దాన్ని పడదోసిందని పాత పురాణాన్నే మరలా చెప్పాడు.

అతను చెప్పిందాన్నే మరలా మరలా చెబుతున్నందున, నాగరాజు రేగిపోయి "చెప్పిన దాన్నంతా రాతమూలకంగా రాసిస్తావా? అలాగైతేనే చెప్పు. దాన్ని (ఏనుగును) గుంజుకొచ్చి అంబాసిడర్ కారుకు జతగా కట్టేసి వాతల్ని వేస్తాను. నీ ఫిర్యాదు ఏమైనా ఉంటే రాతమూలకంగానే ఉండాలి. అలాగుంటేనే నేను యాక్షన్ తీసుకొంటా" అంటూ గర్జించాడు.

దుర్గప్ప తను కంటితో చూడకనే ఎలాగున కంప్లైంట్ రాసిచ్చేదని గొణుక్కొంటూ గార్డ్ రామప్పతో స్టోరు దగ్గరకు వెళ్ళాడు. ఏనుగును కాన్ఫిస్‌కేట్ చేసి తెచ్చేది అంబాసిడర్ కారును తెచ్చినట్లుగా సులభమేమి కాదని నాకు అన్పించింది.

5

ఆ ఏనుగు చేసే పనిని చూస్తే దాన్ని తెచ్చి కట్టేసి వాతల్ని వేద్దామనే నాగరాజు మాటల్ని నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. మా ఊర్లోని కలప వ్యాపారులు, సామిల్ వాళ్ళు ఆ ఏనుగుకు బాడుగను (కిరాయిని) ఇచ్చి పనులకని పిలుచుకొని వెళ్తుండేవాళ్ళు. ఏనుగుకు ఉన్న అపారశక్తి అది పనులను చేస్తున్నప్పుడు చూస్తే మాత్రం ఊహకు చిక్కదన్నట్లుగా ఉంటది. వేలాయుధం వెనకనే తల వాల్చుకొని నడిచి వెళ్తున్నప్పుడు చూస్తే మనకు దాని శక్తిమీద అందాజు చిక్కేదేలేదు. పెద్దపెద్ద మానులకు (వృక్షాలకు) తల నుదురును తాకించి అది ఒక్కసారిగా నెట్టే చాలు, వేర్లన్నీ పటపట మంటూ నేలనుంచి మొదలుతో సహా పల్టాయించేవి. ఎంతో భారీ వృక్షాలైతే వాటి మొదలు భాగంలో మట్టిని తోడి ప్రక్కనున్న వేర్లను కొట్టి ఏనుగుకు దాన్ని పడదోయమని చెప్తే, ఎంతటి వృక్షమైనా ఏనుగుకు ఉన్న రాక్షసశక్తి ఎదురులో చీత్కారాన్ని చేస్తూ నేలమీద పడిపోయేది.

ఏనుగు మ్రానులను పడదోసే విధానాన్ని చూస్తే, అడవిలో ఏనుగుల దాడి నుంచి తప్పించుకొనేందుకని చెట్లను ఏక్కేటోళ్ళు శుద్ధ మూర్ఖులే అనేది నా అభిప్రాయం. నిజంగా చంపాలని ఏనుగు మనస్సు చేసుకొంటే, చెట్టు మీదకు ఎక్కినోడ్ని చెట్టు సమేతంగా

నేలకు పడదోసేది కచ్చింతంగా దానికేమి కష్టమైన పనికాదులే. వెనుకటి కాలంలో రాజ మహరాజులు గజదళాన్ని పెట్టుకొనేవారు అని విన్నాము కదా! ఇప్పటి కాలంలోని యుద్ధంకు చెందిన ఫరాం ట్యాంక్‌లన్నట్లుగా ఆ ఏనుగులు సైతం శత్రు సైన్యాల్ని ధ్వంసం చేసేవని నాకైతే కనబడుతుండేది.

బలభీముడన్నట్లుగా ఉండే ఈ ఏనుగు బక్కటోడైన నరమానవుడి రూపంలో నారాయణుడిగా ఉండే వేలాయుధం ఆజ్ఞలకు తలొంచి అతను చెప్పినట్లే వింటుండేది మాత్రం నాకు భలే తమాషాగా కనబడుతుండేది. 'మూడిగెరె' ప్రక్కన ప్రవహించే వాగుకు అడ్డంగా వారానికొకసారి పెద్ద గుండులాగ ఏనుగు పడుకొని ఉండేది. వేలాయుధం దాని వంటిమీదకు ఎక్కుతూ దిగుతూ కొబ్బరి పీచుతో గీకి గీకి(గోకి గోకి) స్నానాన్ని చేయించేవాడు. అయితే పైకి వచ్చిన తర్వాత దారిలో ఉన్న ధూళిని తొండంతో తీసుకొని ఒంటి మీద పౌడర్‌లాగా చిమ్ముకొనే ఈ ఏనుగుకు స్నానాన్ని ఎందుకు చేయించేవాడో? ఏనుగుకు ఎక్కువగా పని మీదపడినప్పుడు, దాన్కి రెండు లీటర్ల విప్పసారాయిని బహుమానంగా కృష్ణారెడ్డి గారు ఇస్తారని వేలాయుధం చెపుతుండేవాడు. వేలాయుధం ఆ ఇచ్చిన సారాయిలో ఎంత భాగాన్ని ఆ ఏనుగుకు తాగించేవాడో, తానెంతగా దాన్ని తాగేవాడో ఆ పెరుమాళ్ళ స్వామికే ఎరుక!

అయితే ఈ ఇరువురి (వేలాయుధం, ఏనుగు) మధ్యపాన సేవనం మూలాన ఈ వేసవి కాలంలో మరలా వేరే పురాణం చాల్తి అయ్యింది. ఏనుగు ఒక లారీ డ్రైవర్ మరణానికి కారణమైందనే గుసగుసల సుద్ధి వ్యాపించింది.

## 6

ఒక రోజు శివనాయుడుగారి సామిల్‌లో దొంగ కలపను దించేందుకని రాత్రికి రాత్రే ఏనుగును పిల్చుకొని వెళ్ళారట. ఇప్పుడు చెట్లను నరకటం మీద, దొంగ రవాణాను (స్మగ్లింగ్) చేయటం మీద గవర్నమెంట్ కానూను నిబంధనలు విపరీతంగా కటునిష్ఠగా అమలు చేయబడుతుండటంతో సామిల్లు వాళ్ళు సగం సగం పనులన్నీ రాత్రులలోనే నడుపుకోసాగారు. ఏనుగు మరియు మావుటైన వేలాయుధం ఇద్దరూ తమ తమ కోటా సారాయిని తాగి గట్టిగా ఉన్నారు. వేలాయుధంకు నిషా ఎక్కి రాత్రుళ్ళలో కూడా పనులను చేయాలికదా అనుకొంటూ కోపాన్ని తెచ్చుకొన్నాడు.

సామిల్ ప్రాంగణంలో లోడులారి నిలబడి ఉంది. క్లీనరైన నాయర్, హోటల్‌లో చాయ్ తాగేందుకు వెళ్ళాడు. డ్రైవర్ ఒక్కడే నిద్రమంపులో ఆవులిస్తూ స్టీరింగ్ చక్రం మీద తల వాల్చుకొని అరకొర నిద్రలో ఉన్నాడు.

సారాయి నిషాలో ఉన్న వేలాయుధంకు, లారీలో దుంగలకు బిగించి కట్టిన

మ్రోకుల్ని (త్రాళ్ళను) విప్పకుండా ఉన్నదాన్ని మర్చిపోయాడు. వెనక ముందు చూడకనే ఏనుగుకు లారీలో ఉన్న దుంగల్ని దొర్లించేందుకు ఆజ్ఞ ఇచ్చాడు. నిద్ర మత్తులో ఉన్న లారీ డ్రైవర్‌కు మెలకువ వచ్చినప్పుడు ప్రపంచం ఎందుకో తలక్రిందులుగా అవుతుందని అన్పించింది. లారీకున్న దుంగలు త్రాళ్ళతో బిగించి కట్టబడినందున దుంగలు దొర్లకనే లారీ సమేతంగా మెల్లగా ఒక ప్రక్కకు వాలిపోతూ దఢాల్నే పడింది. లారీ మెల్లగా వాలి ఒక్క ప్రక్కకు దొర్లినందున డ్రైవర్ మహాశయుడికి ఎక్కువగా ఏమీ అపాయం అయ్యే సంభవమే లేదు. అయితే క్యాబిన్‌లో ఉంచిన బరువైన జాకి ధప్పంటూ డ్రైవర్ తల మీద పడటం చేత కలిగిన దెబ్బకు అతడి తల పగిలి కిర్రో మొర్రో అనకనే పరంధామంకు చేరుకున్నాడు.

సారాయి నిషాలో ఉన్న వేలాయుధంకు దుంగలు దొర్లేబదులు లారీనే ఎందుకు దొర్లుతుంది అనేది అర్థం కాలేదు. మొదలు ఏనుగునుంచే ఏదో అయ్యిందని కోపాన్ని పొందాడు. అయితే నిధానంగా మెరిసింది ఆలోచన అతడి మెదడులో. “క్లీనర్ ముండాకొడుకు దుంగలకు కట్టిన మ్రోకును (తాడును) విప్పకనే ఎక్కడికో వెళ్ళాడు” అని ఊహించాడు మావుటి. లారీ ధప్‌అంటూ దొర్లిపడిన చప్పుడు విని ఏమైందోనని భయంతో శివనాయుడుగారు, లారీ క్లీనర్ మొదలైనోళ్ళంతా పరిగెత్తుకొని వచ్చారు. దొర్లిపడియున్న లారీని చూసి, కంగారయ్యారు. దుంగలకు కట్టిన తాళ్ళను విప్పి లారీని సరైన స్థితిలో ఉంచేందుకు ప్రయత్నించ సాగారు.

క్లీనర్ మ్రోకుల్ని విప్పే బదులు ఎవర్నో వెతుకుతున్నది కనబడింది. “ఏమిటి? డ్రైవరన్న ఎక్కడికి పోయాడో? క్యాబిన్‌లోనే ఉండాలి కదా”...అని గొణుక్కోసాగాడు.

డ్రైవర్ శవాన్ని చూసి అందరూ మరింతగా భయాన్ని చెందారు. ముందేమి చేయాలనేది తోచకనే మూగబోయి నిలిచారు. లారీలో తెచ్చిన దొంగ మాలును రాత్రికి రాత్రే అన్‌లోడ్ చేసేందుకని ఏనుగును పిలిచారు కదా! పోలీసులకు ఈ ఆకస్మిక దుర్ఘటన తెలిస్తే వాళ్ళ విచారణలో ఈ దొంగ రవాణా బయటపడి లారీని సీజ్ చేస్తారు. ఏనుగునూ జప్తు చేస్తారు. సామిల్‌కు తాళాలు పడుతవి. మావుటికి, క్లీనర్‌కు బేడీలు...

“తాగుబోతు లంజాకొడకా... ఎంత గంధాంతరాన్ని తెచ్చావు కదరా” అంటూ వేలాయుధంను తిట్టాడు శివనాయుడు. “తను తాగనేలేదని ఏనుగే తాగిందని దానిమీద అపరాధాన్ని వేసి, పగ్గాల్ని విప్పకనే ఎక్కడికి వెళ్ళి చచ్చావు?” అంటూ క్లీనర్ మీదకు జగడానికి వెళ్ళాడు వేలాయుధం.

ముందేమైంది అనేది వాళ్ళకు తప్పితే మిగిలినోళ్ళకు సరిగా గుర్తేకాలేదు కదా!

తెల్లవారిన మీదట చూస్తే లారీ సరిగానే నిలపబడిఉంది. శివనాయుడు, కృష్ణారెడ్డి ఇద్దరూ చేరి ఈ చావును గుట్టుగానే భూస్థాపితం చేసారు. ఎవరూ ఫిర్యాదును ఇవ్వనందున కానూనుకు చెందిన క్రమం ఎవరి మీద జారీ కాలేదు. లారీ ట్రిప్పులకని వెళ్ళిన దిక్కులన్నిట్లోనూ ఆ డ్రైవరన్నకు ఒక్కొక్క సంసారం ఉన్నందుచేత ఆ పదిహేడు మందిలో ఎవరు అధికృతమైనోళ్ళు. అనధికృతమైనోళ్ళు ఎవరు అనేది నిర్ణయించకనే క్లీనరుతమ్మి ఎవరికీ ఈ విషయాన్ని చెప్పకనే మిన్నకుండి పోయాడు.

గొడ్డల్ని వాపస్సుగా ఇచ్చేందుకు వచ్చిన దుర్గప్ప కృష్ణారెడ్డిగారి ఏనుగును మనసారా శపించటమే కాకుండా, అది చంపిన డ్రైవర్ శవాన్ని కట్టెలలో దాచి అప్పటికప్పుడే నిప్పుపెట్టి బూడిదగా చేసారని చెప్పాడు.

"ఆ ఏనుగుకు సారాయిని తాపించితే ఏమౌతదో మీరైనా చెప్పండి... పిల్లలు తిరిగే జాగాలలో అది తిరుగుతది... జోరుతో, మత్తుతో తొండాన్ని ఊపితే ఏమౌతదో ఒక్కసారి ఊహించండి... మా అంతోళ్ళు నమశ్శివాయ అనేది కచ్చితమే కదా... అన్నాడు తర్కంతో దుర్గప్ప.

"ఏమిటి దుర్గప్పా... ఇంత జీవ భయం నీలో ఉంది! మా తోటకు అడవి ఏనుగుల మంద వచ్చినవని నీకు తెలుసా...?" అన్నాను నేను.

"చచ్చేదానికి భయాన్ని చెందేటోడ్ని అని మీరు అనుకొంటున్నారా... స్వామి? లైన్‌మన్ పనికి కుదిరిన మీదట ప్రాణం మీద ఆశ పెట్టుకొంటే అది జరిగేదేనా? మా డిపార్ట్‌మెంట్‌లోని లైన్‌మెన్లు ఎవరూ ఇప్పటి వరకూ సర్వీస్ ముగించి క్షేమంగా రిటైర్ అయినోళ్ళను మీరెక్కడైనా చూసారా... సార్? కరెంటుతో జతగా కూడిన నౌకరి మాది. ఒకరోజైనా ఎచ్చరికను మరిచితే అంతటితో మా 'జీవితావధి' ముగిసినట్లేకదా!" అంటూ దుర్గప్ప తన నౌకరి మొత్తం జగత్తులోనే అత్యంత అపాయకారి నౌకరి అని వివరించాడు.

దుర్గప్పకు లైన్‌మన్ డ్యూటి రోసిపోయినట్లుగా కనబడింది. అందుకు ముఖ్యకారణం అతనికి శివనాయుడు గారి సామిల్‌కు ఎదురుగా పోతున్న 'కళసా' లైనును చూడమని డిపార్ట్‌మెంటోళ్ళు బాధ్యతను ఇచ్చారు. ఆ 'కళసా' విద్యుత్ లైను మొత్తం 'మూడిగెరె'కు నెత్తినొప్పి లైనుగా ప్రసిద్ధి పొందింది. ఒక చెంత హళెకోట, గౌడళ్ళి, భైరాపురం వరకూ, మరొకవైపు బణకల్లు, నిడువాళె, జావళి వరకూ ఎక్కడెక్కడికో ఆ లైను వేయబడిఉంది. ఈ దరిద్రపు లైను యోగక్షేమాన్ని చూసేందుకు డ్యూటీని పొందిన అతనికి బతుకు మీద ఆశ ఉడిగిపోయింది. అడవిలో ప్రయాణం, ఏ మూలలోనైనా కొమ్మలు విరిగి పడితే, ఎక్కడైనా గబ్బిలాలు లైనుకు వేళ్ళాడినా మొత్తం లైనే కట్ అవుతుండేది. పొద్దు ప్రొద్దునేలేచి తీగల చుట్టను, కటింగ్ ప్లేయర్ను పట్టుకొని ఎక్కడ ట్రబుల్ ఉందోనని వెతుక్కొంటూ

వెళ్ళేటోడు దుర్గప్ప. జనంకుగాని, డిపార్ట్‌మెంటోళ్ళకు గాని, ఫారెస్టోళ్ళకు గాని అతడి కష్టాలు ఏమని తెలుస్తవి? నాగరాజులాంటోళ్ళు తను చెట్లునరికి వంటచెఱుకు సంగ్రహిస్తానని తిట్టటం, స్వంత డిపార్ట్‌మెంటోళ్ళు లైనును సరిగా మెంటేన్ చేయట్లేదని తిట్టటంను చూసాడు కదా దుర్గప్ప!

ఒట్టిగా చెప్పాలంటే సాలెగూడు లాగ 'సహ్యాద్రి' అడవిలోపల వ్యాపించిన ఈ విద్యుత్ లైనులో పుచ్చిపోయిన దేహంతో ఉన్న దుర్గప్ప, కారణం ఉన్నా లేకపోయినా కృష్ణారెడ్డి గారి ఏనుగును తిట్టడం మరియు ఏనుగునుంచి వచ్చేటి తిక్కలు పనులకు అతను రేగిపోయేది ఉందిలే.

7

నేను ఎలక్ట్రిక్ బిల్లును కట్టేందుకని వెటర్నరి ఆస్పత్రి ఎదురులో పోతుండగా పోస్ట్‌మెన్ జబ్బార్‌డి లూనా దారి ప్రక్కనే నిలపబడి ఉన్నదాన్ని చూసా. పోస్ట్‌ను ఇచ్చే జతగా అతను అనేక పేపర్లు మరియు మ్యాగ్‌జైన్ ఏజెన్సీని తీసుకొన్నందున వాటన్నిట్నీ గోనె సంచులలో నింపి, రజకులు గాడిద మీద మూటలను మోపినట్లుగా లూనాకు రెండు వైపులా వేలాడదీసేవాడు. మూడు రోజుల నుంచి పోస్టును ఇవ్వలేదు. ఎప్పుడు ఆక్షేపించినా "అయ్యో... ఏదో వివాహ పత్రికే కదా సార్... మీరేమి హాజరయ్యేది లేదు కదా! వాటిని ఈ రోజు ఇచ్చినా ఒక్కటే, రేపు ఇచ్చినా ఒకటే" అంటూ అనాసక్తితో అంటుండేవాడు. వెటర్నరీ ఆస్పత్రి ఎదురులో నన్ను చూసి కుంటుతూ నా దగ్గరకు వచ్చాడు.

జబ్బార్ కూడా లైన్‌మన్ దుర్గప్ప రీతిగానే కష్టాల్లో చిక్కుకొన్న మనిషే! పేరుకు మాత్రం ఇతను కేంద్ర ప్రభుత్వ నౌకరోడే. పదహారు సంవత్సరాల నుంచి ఉద్యోగాన్ని వెలగబెడ్తున్నా ఇంకా టెంపరరీగానే ఉన్నందువలన అతడి జీతం నాలుగు అంకెలకు చేరలేదు. ఆ జీతం నుంచి పొట్ట నింపుకొనేది సాధ్యంగాక ఎన్నో పత్రికల ఏజెన్సీ పొంది పోస్ట్‌ను ఇచ్చేచోటెల్లా చందాదారులుగా చేసుకొనేందుకు ప్రయత్నిస్తుండేవాడు. పోస్ట్ జతగా పత్రికల మూటనూ వేసుకొని అతను తిరగాల్సియుండేది. నేనొకసారి కొత్తగా కొనుక్కొన్న క్యాలిక్యులేటరులో లెక్కల్ని వేసి 12 సంవత్సరాలకు తక్కువగా అనుకొన్నా రెండు లక్షల కిలోమీటర్లు తిరిగి ఉంటావని అన్నాను. నీ ముక్కుకు నేరుగా కచ్చితంగా నడిచి ఉంటే మొత్తం భూమండలాన్ని చుట్టి రావచ్చని చెప్పాను. నేను చెప్పిన ఆ లెక్కల్ని విని అతని ముఖం వెలవెలబోయి తనను ఈ దుర్దెశలో ఉంచిన కేంద్ర సర్కారును, ప్రధానమంత్రిని, పరిపాలన చేసే రాజకీయ పార్టీని శపించసాగాడు.

కుగ్రామంగా ఉండేటి 'మూడిగెరె' ఆధునీకరణం చెందుతూ టెలిఫోన్ ఎక్స్‌చేంజ్, కరెంట్ అన్నీ వచ్చినట్లుగా పోస్టలోళ్ళు తమ సేవను విస్తరిస్తూ వెళ్ళారు. హ్యాండ్ పోస్ట్‌ను వేసేందుకని అక్కడక్కడ ఎర్రటి తపాలా పెట్టెల్ని వేలాడదీసారు. పోస్టాఫీసు బ్రాంచిని ఏర్పాటు చేసే దానికన్నా పోస్ట్ బాక్స్‌లను వేలాడదీస్తే తక్కువ ఖర్చులోనే వెళ్ళమారుతది అనేది ఆ తపాలాశాఖ వారి ఆలోచన. ఈ విస్తరణ కార్యం నుండి కష్టాలకు నెట్టబడినోడెవడంటే పోస్ట్‌మన్ జబ్బార్ సాహెబ్ మాత్రమే. పోస్ట్‌ను ఇచ్చేదే గాకుండా ప్రతిరోజూ పోస్ట్ బాక్స్‌లు ఉండేటి చోట్లకెల్లా వెళ్ళి పోస్ట్‌ను సంగ్రహించి హెడ్ ఆఫీసులో ఇవ్వాల్సి ఉండేది. నడక నుంచి, సైకిల్ నుంచి తిరిగేది సాధ్యం గాక సుస్తైన అతను ఒక సెకెండ్ హ్యాండ్ లూనా (మోపెడ్) కొన్నాడు. అదీ అతనికి లూనాను కొనేందుకు ఫైనాన్స్ స్కీం వచ్చినందున. 'మూడిగెరె' నుంచి 'బిదరళ్ళి' వరకూ పల్లంగా (డౌన్) రోడ్డు ఉన్నందుచేత లూనాను స్టార్ట్ చేయకనే దానిమీద కూర్చొని చప్పుడు లేకుండానే అతను 'బిదరళ్ళి'ని చేరుకోవొచ్చు. ఇందుచేత తనకు సగానికి సగం పెట్రోలు కల్సివస్తదని అతను భావించాడు. అయితే వాపస్సై వెళ్తునప్పుడు అతడ్ని, అతడి పుస్తకాల భారాన్ని మోసే లూనా 'మూడిగెరె' వరకూ ఉన్నటువంటి ఎత్తు దారిలో కిర్రో, కుర్రో అంటూ దారిమీద అరుస్తూ వెళ్తుంటే వచ్చినప్పుడు మిగిల్చిన పెట్రోలు అంతటిని తాగుతుంది అనేది అతని అంచనాలకు దొరకలేదు.

వెటర్నరి ఆస్పత్రి ఎదురులో కుంటుతూ అతను నా దగ్గరకు నడిచి వచ్చినప్పుడు "ఏమయ్యా జబ్బార్? నాలుగు రోజుల నుంచి నీ ముఖాన్నే చూడలేదు కదా" అని అడిగాను.

"హ్యాండ్ పోస్ట్ దగ్గర పిచ్చికుక్క ఒకటి కరిచింది సార్. దానికని ఇంజెక్షన్లను వేసుకోవాల్సి ఉంది" అంటూ జబ్బార్ నాల్గు రోజుల పోస్ట్‌ను ఇచ్చాడు.

"ఔనయ్యా... కుక్కకరిచి ఇంజెక్షన్ తీసుకొనేదాన్కి, పోస్ట్‌ను బట్వాడా చేయకుండా జోలిలోపల వేసుకొని తిరిగేదాన్కి ఏమి సంబంధం అయ్యా" అంటూ గదిరించే ధ్వనితో అడిగాను.

జబ్బార్‌కు తను కుంటుతున్నది నాలో సరైనంతగా కనికరం పుట్టించలేదని అన్పించింది. "ఏమి చేయాలి సార్... పిచ్చికుక్క దారిలో వెళ్ళే వాళ్ళందర్ని కరిచింది... మన ఊర్లోని ధర్మాసుపత్రిలో ఇంజెక్షన్లు లేవట. దానికని సెలవు అడుక్కొని 'చిక్కమగళూరు'కు వెళ్ళాను. అక్కడా ఇంతకు మునుపే ఖర్చు అయిపోయినవట. ఎవరో వెటర్నరి ఆస్పత్రిలో ఉండొచ్చని చెప్పారు. అందుకనే ఈ వైపుకు వచ్చాను. పోస్ట్‌ను బట్వాడా చేసేందుకని వెళ్తే అందరి ఇళ్ళ ముందు మూడు నాలుగు కుక్కలు పడుకొని

ఉంటవి. ప్రతి సంవత్సరమూ ఏదో ఒక ఇంటి ముందు కుక్క కరిచేది ఉంది కదా! పిచ్చి అంటూ మనిషికి పట్టే దానికి నాటు ఔషధమే లేదట. అందుకే నేను పిచ్చికుక్కగా ఉన్నాను కదా! మొత్తంగా పద్దానుగు సూదుల్ని బొడ్డు (నాభి) చుట్టూ పొడిపించుకోవాల్సి ఉంది కదా!"

వెటర్నరి స్టాక్‌మన్ పుట్టయ్య అక్కడే గేటుకు వాలుకొని వచ్చేపోయే వాళ్ళను పళ్ళు ఇకిలిస్తూ చూస్తూ నించొని ఉన్నాడు. జబ్బార్ ఇంజెక్షన్ గురించి మాట్లాడేదాన్ని విని మాతో మాటలను కలిపాడు.

"పిచ్చికుక్క కాటుకు విరుగుడైన ఔషధం ఏదో ఉంది మా దగ్గర. అయితే గ్యారెంటీ లేదు. పశువులకైతే గుచ్చొచ్చుదాన్ని. అయితే మనుషుల విషయంలో కొంచెం యోచన చేయాల్సి ఉంటది. ఒక వారం నుంచి మాకు కరెంటు లేదు. రెఫ్రిజిరేటర్‌లో వేల రూపాయల ఔషధాలను ఉంచాము. కరెంటు వాళ్ళకు దాన్నంతా చెప్పినా ఏమి గుర్తొతది. లైను ట్రబుల్‌లో ఉందని కరెంటు తీసేస్తారు. ఎవరెవరికి ఎంతెంత నష్టం అవుతదనేది ఎప్పుడైనా లెక్కల్ని వేసుకొన్నారా వాళ్ళు? మీ అంతోళ్ళు కటువుతో ఉమ్మేయ్యాలి వాళ్ళ మీద సార్. లేకుంటే పరిస్థితులు సరయ్యేది లేదుసార్. మా అంతోళ్ళ మాటలకు వాళ్ళు 'బిల్‌కుల్' లొంగేది లేదు సార్. ఈ రోజు పిచ్చికుక్క కరిచిందని ఎన్నో పశువులు వచ్చినవి. రిఫ్రిజిరేటర్ పనిచేయటంలేదు... సిరం చెడిపోయిందని చెప్పి వాళ్ళందర్ని వెనక్కే... పంపించాము. కొత్త సిరం పంపమని కూనూరు (ఊటి)కు ఇండెంట్ పెట్టాము. ఎప్పుడు కన్‌సైన్‌మెంట్(సరుకు) పంపుతారో వేచి చూడాల్సిందే" అని పుట్టయ్య మాటల ప్లేటును తిప్పసాగాడు.

వీళ్ళ మాటల నుంచి మా ఊరిలోని కంత్రి కుక్కల సమూహం అంతా కళ్ళెదురు ప్రత్యక్షమైంది నాకు.

ఇక్కడ దారిలో నడిచివెళ్తుంటే అక్షరాల మూల మలుపులలో కంత్రి కుక్కలు నిర్లక్ష్యంగా పడుకొని గురకలు పెట్టేదాన్ని చూడొచ్చు మనం. ఒకొక ఆడకుక్క వెనకే మైథునంకని పది పదిహేను కుక్కలు పరస్పరం కలహించుకొంటూ కరుచుకొంటూ ఎన్నోసార్లు లారీలను, బస్సులను నిలిపి వాహన సుగమ సంచారంకు అడ్డుపడుతుండేవి. రాత్రులలో అడవిలోని నక్కలకన్నా భయంకరంగా ఊళలను పెట్తూ ఊరికి శ్మశానం కళను తెస్తుండేవి. వానాకాలంలో పండ్లై క్రింద పడిన పనస తొనలను తింటూ మూతుల మీద ఆ తొనలను అంటించుకొని వికారంతో అన్నీ పిచ్చికుక్కల తరహాగా కనబడేవి. పనసపొట్టును తినేందుకని వచ్చే పశువులను కరిచి ఎన్నో పశువులను ర్యాబిస్ వ్యాధితో చచ్చేందుకు దోహదపడేవి. ఇలా అన్ని జ్ఞాపకాల నుంచి మరియు తేలికగా వ్యవహారాన్ని

తీసుకొంటున్న పుట్టయ్య ప్రవర్తనం నుంచి నాకు అందరి మీద కోపం అధికమైపోయింది.

"చూడండి సార్! ఈ ఊర్లోని మునిసిపాలిటీ వాళ్ళు కొద్దిగానైనా జవాబ్దారి తనంలేని మనుషులే. వీళ్ళనుంచి మరింకేమి ఘనకార్యాలు అవ్వకపోయినా పర్వాలేదు. ఈ ఊర్లోని కంత్రి కుక్కల్ని తగ్గించేందుకు వారినుంచి (మునిసిపాలిటీ) అవ్వటం లేదుకదా! మేము పిచ్చి కుక్కకాటు నుంచి వేయించిన సూది మందుల ఖర్చులో నూరులోని ఒక భాగం ఖర్చుగా మా డిపార్ట్‌మెంట్‌కు కేటాయించినా ఎన్నో జీవాల ప్రాణాల్ని కాపాడొచ్చులే. మేమైనా ఎన్ని పశువులకని చికిత్స చేసేము?" అంటూ పుట్టయ్య తన వాగ్ధాటిని ముందుకే సాగించాడు. అతని వాక్ ప్రవాహంకు నాలోని కోపం తనంతతనే యాంత్రికంగా పెరుగుతూ ముందుకు పోయేదాన్ని చూసిన వాళ్ళిద్దరికీ లోలోపల ఖుషి అవుతూ, కరెంట్ బిల్ కట్టి ఇంటికి వెళ్ళేందుకని ఉద్యుక్తుడ్నైన నన్ను ఆ ఇద్దరూ వదలకనే 'సమాజ సుధాకరుడి'గా అవ్వాలని బలవంతం చేయసాగారు.

"మీ డాక్టర్‌కు చెప్పి మున్సిపాలిటి అధ్యక్షుడికి ఒక కంప్లైంట్ ఇప్పించకూడదా? చూడండి జబ్బార్‌కు పిచ్చి కుక్క కరిచిందట" అన్నాను నేను.

"ఔనా... ఎక్కడి కరిచింది జబ్బార్?" అడిగాడు పుట్టయ్య.

జబ్బార్ ముఖం కొంచెం అసహనంకు లోనైందని అన్పించింది నాకు. కుక్క కరిచిందనేది అబద్ధమేమోననే అనుమానం నాకు కలిగింది. "వదిలేయండి దాన్ని. ఆ గాయాన్ని వీధిలో చూపించేందుకు కుదరదుకదా! నా దేహంలోని గుప్త భాగంలో అది కొరికింది. ప్యాంటును విప్పాల్సే ఉంటది" అని తక్కువ ధ్వనితో చెప్పాడు జబ్బార్.

"చి...ఛీ, నేను అడిగింది ఎక్కడ ఏ వీధిలో అనే కదయ్యా... అందుకు నువ్వు... ఎందుకు ప్యాంటు విప్పుతావు" అని పుట్టయ్య తొందర తొందరగా తన ప్రశ్నను వివరించి, జబ్బార్ ప్యాంటు విప్పే ప్రోగ్రామ్‌ను ఆపాడు. నా వైపుకు తిరిగి "ఇక ముందట మున్సిపాలిటీ వాళ్ళే పిచ్చి కుక్కకాటుకు ఇంజెక్షన్లను తెప్పించి, కరిపించుకొన్నోళ్ళందరికీ ఉచితంగా సూది మందులను వేయించమని అడుగుతారట రాష్ట్రప్రభుత్వాన్ని. ఎలాగుందో చూడండి వీళ్ళ ఆలోచన" అన్నాడు పుట్టయ్య.

నాకు మరింత కోపం వచ్చింది. వీళ్ళిద్దరూ కొంచెమూ బుద్ధి, జ్ఞానం లేని అవివేకులు అని నా బుద్ధికి తెల్సినా, వీళ్ళ మాటలకు నా భావనలను యాంత్రికంగా ప్రతిక్రియిస్తూ పోతున్నదాన్ని తరచి చూస్తే పొగడ్తలకు తిట్లకు చాడీలకు మా మనస్సుల మీద ఎంతగా పట్టును పొందుతాయనేది నాలో ఆశ్చర్యాన్ని కలుగ జేయసాగింది.

"ఔనండి మున్సిపాలిటీ వాళ్ళు పాషాణాన్ని (విషాన్ని) తెప్పించి ఆ కంత్రి కుక్కల్ని చంపేది వదిలి, వేల వేల రూపాయల్ని ఖర్చు చేసి ఇంజెక్షన్లను తెప్పించి 'మూడిగెరె'లోని

సార్వజనికులందరికీ పుణ్యానికే పద్నాలుగు సూదుల్ని గుచ్చేది అంటే ఏమిటి అర్థం" అంటూ అరిచాడు జబ్బార్.

"చూడండి పెద్దసారూ... నిన్న పిచ్చికుక్క ఒకటి ఏడుగురు జనాన్ని మరియు... పదుల సంఖ్యలో పశువులనూ కరిచిందట. వారందరికీ ఎక్కడ్నుంచి ఇంజెక్షన్లను సప్లై చేయాల్సి ఉంటదో చెప్పండి..." అని నాతో అంటున్న పుట్టయ్య మరలా కొంచెం ధ్వనిని తగ్గించి "కృష్ణారెడ్డిగారి ఏనుగునూ కరిచిందనే వార్త ఉందట. వారి ఏనుగును తీసుకొచ్చి ఇంజెక్షన్‌ను చేయండి అని అడిగితే మేము ఏమి చేయాలో మీరే చెప్పండి. దానికి గుచ్చే సూది మా దగ్గరలేదు... ఏనుగుకు ఇచ్చే డోసు గుర్తులేదుకదా! దేహతూకం... ఆధారంగానే డోసేజు తీర్మానించ బడుతదట. దుండుగా ఉన్న ఆ ఏనుగును తూచేందుకు తరాజును (కాటాను) ఎక్కడ్నుంచి తెచ్చేము మేము?" అన్నాడు పుట్టయ్య.

"ఏనుగుకు పిచ్చిపడితే ఏంటి కత?" అనేదాన్ని యోచించగా నాలో గుబులు కలగసాగింది.

"పొండి పొండి! ఏనుగు వద్దకు వెళ్ళేందుకు కుక్కలకు ధైర్యం ఉంటదా? కుక్క కరిస్తే ఏనుగు చర్మానికి గాట్లు నాటుతవా? ఉత్తిగనే ఊహాపోహలను వ్యాపింపజేయరాదు" అన్నాను కటువుగా నేను.

"పిచ్చి కుక్క దగ్గర ధైర్యపు ప్రశ్నలే రావు సార్. వాటికి తలచెడిపోయి చూసిన చోటల్లా కరుస్తవి అంతే. ఆస్పత్రికి తీసుకొచ్చినోళ్ళను చూసాను కదా. మేజాకు, కుర్చీలోని కాళ్ళకూ గాట్లను వేసినవి. ఏనుగు చర్మానికి పళ్ళు నాటవనేది నిజమే. అయితే పళ్ళు నాటాలనేది లేదులే. వంటి మీద ఒక చిన్న గీటు గాయం ఉన్నా చాలు... పిచ్చికుక్క జొల్లుతాకితే ఈ రోజు గాకపోయినా ఒక సంవత్సరానికైనా పిచ్చిరానే వస్తది" అన్నాడు ధన్వంతరిలాగ పుట్టయ్య.

నాకు మున్సిపాలిటి వాళ్ళమీద రోషం ఎక్కువైనదాన్ని చూసి "మీ అంతోళ్ళు ఒక ఘాటు మాటను ప్రెసిడెంట్ గార్కి చెప్పాలి సార్. రేపు పేపర్‌లో రాస్తానని చెబితే అందుచేతనైనా బెదిరిపోయి ప్రజలకు ఉపయోగాల్ని చేసేందుకు ముందుకు రాగలడు సార్" అన్నాడు జబ్బార్.

"ఈ ఊర్లో ఎవరూ చెప్పేటోళ్ళుగాని అడిగేటోళ్ళుగాని ఉన్నట్లుగా కనబడుట లేదు... నడవండి, ఒక మాటను సరిగ్గా చెప్పివద్దాము అధ్యక్షుడికి" అంటూ నేను తీర్మానానికి వచ్చాను.

"ఒక్కళిగులు, లింగాయితులు జగడం చేసుకొని మధ్యేమార్గంగా ఆ ఖాన్‌సాబ్‌ను అధ్యక్షుడిగా చేసారు. ఆ మనిషి ఇరవైనాల్గు గంటలూ నమాజ్ చేస్తూ మసీదులోనే

ఉంటాడు. ఏమన్నా అడిగితే ఖురాన్ ప్రకారమే నడుచుకొంటున్నాను అని అంటాడు. మున్సిపాలిటి నౌకరోళ్ళంతా మసీదు చెంతనే తిరుగుతూ పురసభ వ్యవహారాల్ని చూస్తుంటారు.” అని అంటూ నిరర్గళంగా చాడీలను వల్లెవేస్తున్న పుట్టయ్య మాటల మధ్యలో తన ప్రక్కనున్న జబ్బార్ ముసల్మాన్ అనే దాన్ని గమనించిన తక్షణమే “అలాగని సాహెబ్ మీద నాకేమి కోపం లేదులే... నాదేంటంటే ఉన్న విషయాన్ని నర్మగర్భంగా ఉండకుండా చెప్పేస్తాను... వెనకొకటి, ముందొకటి చెప్పేవాళ్ళను చూస్తే నచ్చేది లేదు నాకు” అంటూ మాటల ప్లేట్‌ను తిప్పాడు.

“మేమూ వస్తాము. మీరు ముందే ఉండండి సార్... ఈరకంగా కష్టాలు కలుగుతున్నవని చెప్పేందుకు మాకేమి భయము? పిచ్చికుక్క దాడి నుంచి కరిపించుకొని చచ్చేటోళ్ళం మేమే కదా! అధ్యక్షుడికి ఏమి గుర్తొతది చెప్పండి?” అనే గట్టి ధ్వనితో జబ్బార్ చెప్పాడు.

నేను స్కూటర్ స్టార్ట్ చేసుకొని వాళ్ళిద్దర్ని రమ్మని చెప్పి మున్సిపల్ ఆఫీసు వైపుకు బయల్దేరా. కొంచెం దూరం పోయిన మీదట, వెనుకకు తిరిగి చూస్తే జబ్బార్, పుట్టయ్య ఇద్దరూ సంపూర్ణంగా విరుద్ధ దిక్కులో నడుస్తున్న దాన్ని చూసా. నాకు తక్షణమే ఈ అవివేకుల మాటల తాళంకు తగినట్లుగా నాట్యాన్ని చేసిన నా నడవడిక మీద నవ్వు వచ్చింది. వీళ్ళిద్దరికీ లేని ఆసక్తి నాకెందుకని చింతించాను. అయినా ప్రెసిడెంట్ దగ్గర జగడాన్ని చేసేందుకని మానసికంగా సంసిద్ధుడిగా అయినందుచేత నా కోపానికి ఒక దారి చూపించాల్సిందేనని ధృడ మనస్సుతో మున్సిపల్ ఆఫీస్ వైపుకు వెళ్ళాను.

8

“మంచిగానే చెప్పారు. నాకేమి ఈ శునకాల్ని చూస్తే ప్రీతా సార్...! ఖురాన్ ప్రకారం ఈ కుక్కలూ మాకు పందుల లాగనే సమంగా ఉంటవి. నిజమైన ముసల్మాను కుక్కను ముట్టుకోకూడదు. దాన్ని ముట్టించుకొంటే వంటికంతా ఎర్రటి మన్ను పట్టించుకొని స్నానాన్ని చేయాలట. అటువంటి వాళ్ళకు చెందిన నన్ను, కుక్కల్ని వృద్ధి చేస్తున్నారని అంటున్నారు కదా! వాటన్నిట్ని ఎరాడికేట్ (నిర్నామం) చేసేందుకు మేము చేతనైనదంతా చేసాము. షూట్ చేయించాము. పాషాణాన్ని తెప్పించి వాటికి తినిపించాము. ఒక మున్సిపాలిటి అధ్యక్షుడైనోడు ఇంకేమి చేయగలడో చెప్పండి సార్... ఈ సారి మేము... తెప్పించిన పాయిజన్ అదంత ఎఫెక్టివ్‌గా అయినట్లు కనబడలేదు. దాన్ని కూడా కల్తీ చేస్తారో ఏమో? అయినా ఈ సంవత్సరం రెండొందలో మూడొందలో కుక్కల్ని చంపామనేది మీరు గమనించాలి సార్. ఏమన్నా అంటే అవి (కుక్కలు) మున్సిపాలిటీ పరిధిలో ఉంటేనే మాత్రం మేము యాక్షన్ తీసుకోవాల్సి ఉంటది.” అంటూ తెల్లటి వెండి గడ్డంతో ఉన్న

ఖాన్ సాబ్ తన గడ్డాన్ని నిమిరుకొంటూ తమ కుక్కల ఏరివేత ప్రోగ్రామ్‌ను వివరించారు నాకు.

"మీ నౌకర్లు ఒకే ఒక శునకాన్ని చంపకనే మీకు తప్పుడు లెక్కల్ని ఇచ్చారు ఖాన్ సాబ్. ఒకే ఒకసారి మీరు పేటలోని వీధులలో తిరిగితే గుర్తొతది. ఒక పని చేయండి. ఇక ముందు కుక్కను చంపితే దాని తోకను తెచ్చి చూపించాలి అని చెప్పండి. అప్పుడు వాళ్ళ లెక్కలు నిజమో అబద్ధమో మీకు గుర్తొతది."

"మూడిగెరె లోపల ఇంకా ఎన్నో కంత్రి కుక్కలు ఉండేది నిజమే. అందుకు కారణాన్ని చెపుతాను మీకు. ఇవన్నీ ఇక్కడికి చెందిన కుక్కలు కావు. బయట్నుంచి ఇక్కడకు ఎక్స్‌పోర్ట్ అయినవి. 'ధర్మస్థళ' నుంచి లారీలో కుక్కల్ని నింపుకొని ఇక్కడికి రాత్రికి రాత్రే తెచ్చి వదిలి పెట్టి వెళ్ళారు. వాళ్ళు జైన మతస్థులైనోళ్ళు కదా! వారి ధర్మం ప్రకారం ప్రాణిహింసను చేసేది లేదు. అందుకే వారి ఊర్లో కుక్కల బెడద విపరీతం అయిన వెమ్మటే లారీలో నింపి దూరంలో ఎక్కడెక్కడో వదుల్తారు" అని చెప్పసాగాడు చైర్‌మెన్.

"ధర్మస్థళ వాళ్ళకూ, స్టేట్ గవర్నమెంటోళ్ళకు మీరెందుకు కంప్లైంట్ ఇవ్వకూడదు" అన్నాను నేను.

"నేను యాక్షన్ తీసుకొంటాను. అయితే వీటన్నిట్ని ఎవరు గమనిస్తారు? ఏమి దాఖలాలు ఉంటవి? ఎవరొచ్చి సాక్ష్యాల్ని చెప్తారు? అంతా రాత్రికి రాత్రే గుట్టుగా నడిచే కార్యం ఇది" అన్నాడు ఖాన్‌సాబ్.

"వాళ్ళ అహింసా తత్వానికి అగ్గి పెట్టనీయండి. నిన్న ఏడుగుర్ని మరియు ఎన్నో పశువులను పిచ్చి కుక్క కరిచిందట. మీరు పైవాళ్ళకు కంప్లైంట్ ఇవ్వకున్నా సరేలే. మీకు కచ్చితంగా గ్యారెంటీగా ఆ జైన ధర్మం వాళ్ళనుంచే ఈ బాధ వస్తుందంటే టూకీగా చెప్పండి... నేనైనా పత్రికలలో రాస్తాను ఈ విషయాన్ని" అన్నాను సానునయంగా.

"అయ్యయ్యో అలాగున చేయకండి సార్. ఇదెంతో సెన్సిటివ్ (సూక్ష్మ) మ్యాటరు. నేను ముసల్మాను అయినందున ధర్మస్థళం వారి విరుద్ధంగా ప్రకటన ఇస్తే ఎంతో అపార్థం రాగలదు. జైనధర్మంవాళ్ళ మనస్సులకు ఎందుకు కష్టాన్ని, బాధను చేయాలి. వాళ్ళ వాళ్ళ ధర్మం వాళ్ళకు గొప్పేకదా!

"ఔనండి ఖాన్‌సాబ్‌గారు... ఆ కుక్కల నుంచి కరిపించుకొని, ఆ తరువాయి బొడ్డు చుట్టూ పద్నానుగు సూదుల్ని పొడిపించుకోవాలంటే, అప్పుడు బాధితులలో నొప్పి హింసగా అవకుండా ఉంటదా?" అన్నాను నేను.

"ఏమి చేయాలండి? జనంలో సూక్ష్మజ్ఞానం తక్కువ. అంతా మాబ్ మెంటాలిటినే. ధర్మస్థళం మీద అసత్య ఆరోపణలను చేస్తున్నానని అంటారు తేలికతనంతో. ఎన్నో కుక్కల్ని

చంపినా మరలా కొత్త కుక్కలు ఎక్కడ్నుంచి వస్తున్నవని ఒక చూరూ (పాలూ) ఆలోచన చేసేది లేదు" అన్నాడు ఖాన్‌సాబ్.

నానుంచి వచ్చిన అన్ని ప్రశ్నలకు, ఆక్షేపణలకూ ఇతని దగ్గర (ఖాన్‌సాబ్ దగ్గర) రెడీమేడ్ జవాబులు సిద్ధమై ఉన్నవనేది కనబడింది నాకు. గవర్నమెంటోళ్ళ నిర్భావుక వ్యవహారపు రీతితో ఇతను నాతో మాట్లాడుతున్నాడు. స్టాక్‌మన్ పుట్టయ్య నాలో నిప్పుల్ని ఎగదోసి మంటను వృద్ధిచేసి పెంచిన కోపాన్నంతా ఈ ఖాన్‌సాబ్ నుంచి వస్తున్న జవాబులు మూలంగా అదంతా తగ్గిపోయింది కదా!

"ఖాన్‌సాబ్‌గారు...మీరు చిన్న చిన్న విషయాలన్నిట్నీ తీసుకొచ్చి మతంతో జతగలిపి ఉత్తిగ ఉత్తిగనే కాంప్లికేట్(సంక్లిష్టం)గా చేసారు కదా! మున్సిపల్ అధ్యక్షుడిగా ఊరును స్వచ్ఛంగా ఉంచేది మీ కర్తవ్యం. దాన్ని వదిలి, దాన్నుంచి వచ్చే రోగాలకు ఉచిత ఔషధిని పంచుతామని అంటున్నారు కదా..."

"ఈ ఊళ్ళో వాళ్ళంతా మీ తరహాగానే యోచన చేస్తే నాకెందుకు కష్టం ఉంటది సార్. ఈ కుర్చీమీద కూర్చొన్నోడు అందరికీ చెందినోడిలాగ నడుచుకోవాల్సి ఉంటది. అందుకే వచ్చే కష్టాలన్నీ నా మీదే మోపబడుతవి. నేనంత నేనుగా విషయాల్ని కాంప్లికేట్ చేసేందుకు ఎందుకు వెళ్తాను? మీరే చెప్పండి సార్! చూడండి మొన్న ఆ కృష్ణారెడ్డి గారి ఏనుగును పేటలోని రాజవీధిలో (మేన్‌రోడ్డులో) తోలుకొని వెళ్ళకండి అని అన్నందుకు, మీరైతే రంజాన్ దినంలో ఒంటెను మేన్‌రోడ్డులో తోలుకొని వెళ్ళొచ్చు... మేము దసరా ఉత్సవాలలో రాచవీధిలో (మైన్‌రోడ్డులో) ఏనుగును తోలుకొని వెళ్ళకూడదు అని చెప్పేందుకు నువ్వెవడివి బోసుడీ అంటూ కొంతమంది జగడానికి వచ్చారు. ఏనుగు నగర ముఖ్య వీధిలో వెళ్తూ పండ్లంగడి వాడి ఆపిల్ పండ్లను, ద్రాక్షనూ, కూరగాయలోడి ముల్లంగిని, కొత్తిమీర, పుదీనా మొదలైన ఆకు కూరల్ని తిందట. ఇక్కడ తిప్పకండి ఏనుగును అని చెప్తే దాన్ని హిందూ – ముస్లింల సంఘర్షణగా చిత్రిస్తారు. ఇటువంటి జనానికి ఏమి చెప్పాలి? సింపుల్ విషయాన్ని కాంప్లికేట్‌గా చేస్తున్నానని అంటున్నారు మీరు. ఈ కుర్చీలో మీరు ఒక రోజైనా కూర్చుంటే ఏ విధంగా సమస్యలు కాంప్లికేట్ (చిక్కుముడి)గా అవుతవనేది మీకే తెలుస్తది" అన్నాడు ఖాన్‌సాబ్ బాధతో.

"నిన్న పిచ్చి కుక్కదాన్నీ (ఏనుగును) కరిచిందని అంటున్నారు జనం. దానికేమైనా పిచ్చివస్తే ఏమేమి కతలు జరుగుతవో యోచించండి ఖాన్‌సాబ్. మీ మాటల్ని వింటుంటే ఇంథా పరిస్థితులలో ఒక మున్సిపల్ ప్రెసిడెంట్‌కు ఏమి అధికారాలు లేవనేది నాకు తెలుస్తుంది. ఉత్తిగ ఉత్తిగనే ఉన్న అధికారాన్ని ముందుకే నెట్టుకొని పోయేదాన్ని వదులు కోవద్దని అనాల్సి వస్తుంది నాకు"

"సరైన మాటనే చెప్పారు సార్. ఒప్పుకొనేంత మాట అది. ఉత్తిగనే ఉన్న అధికారాన్నే నడుపుకొని వెళ్ళేదే కష్టంగా ఉంది. జనంలోని విశ్వాసాన్ని నిలుపుకొంటూ, కుర్చీని కాపాడుకొంటూ టర్మ్‌ను (అవధిని) ముగించేదే కర్తవ్యంగా ఉందిలే నాకు."

9

ఎక్కడంటే అక్కడ లాగబడిన రకరకాల నూరారు తీగలు 'మూడిగెరె' ఆధునికం అయ్యిందనేదాన్కి సాక్షిగా నిలిచినవి. మల్యగారి నాలుగు అంతస్తుల లాడ్జింగ్‌ను ఎక్కి క్రిందకు చూస్తే ఈ తీగల జాలంలో మొత్తం 'మూడిగెరె' వలలో చిక్కుకొని విలవిల కొట్టుకొంటున్న మృగంలాగ కనబడుతుంది. కరెంటు ఆఫీసోళ్ళ ప్రైమరి లైన్లు, సెకండరి లైన్లు, టెలిఫోన్ వాళ్ళ కనెక్షన్ లైన్లు, ట్రంక్‌లైన్లు, వీటి మధ్యలో డిష్ అంటెనా కెబిల్‌లు... ఇలా ఈ వైర్ల స్తంభాల దొబ్బులాటలలో కాకులు, పిచ్చుకలు సహా కొన్ని పక్షులు క్రింద మట్టంలోనే ఎగిరేదాన్ని వదిలేసినవి. గాలి వీసేది, ఉరుములు అబ్బరించేది అవి అట్లా ఉండనీయండి... ఎవరైనా గట్టిగా చీదితే , దగ్గితే సహా ఊగే తీగలు ఒకదానికొకటి తగిలి డిపార్ట్‌మెంట్ల మధ్యన జగడాలకు నాంది అయ్యేవి. ఎప్పుడు చూసినా టీవీలో బొమ్మలు సరిగా వస్తుండేవి కావు అని టెక్నీషియన్లు, ఫోన్ గొరగొర అంటుందని లైన్‌మెన్లు, ఫ్యూజులు నిలవటలేదని కరెంటు వాళ్ళు, తమ తమ చేతులలో కటింగ్ ప్లేయరు, స్క్రూడ్రైవర్నును పెట్టుకొని ఆకాశాన్ని చూస్తూ, ఎదురులో వస్తున్నోళ్ళకు ఢీ కొట్టూ పరిగెత్తేది సర్వసామాన్య దృశ్యంగా ఉంటుండేది మా మూడిగెరె పట్టణంలో.

'మూడిగెరె' నుంచి 'నుగ్గెహళ్ళి' వరకూ వెళ్ళిన టెలిఫోన్ స్తంభాలు పూలను తొడిగిన చెట్లులాగ పైన తెల్లటి పింగాణి ఇన్‌స్లేటర్లను పెట్టుకొని నిలబడ్డవి. సుమారు ముప్పయ్యో, నలభైయ్యో కనెక్షన్లను ఆ చోటుకు లాగారు. మూరకు దూరంలో ఒకటన్నట్లుగా ఆ వైర్లు కొంచెం తీక్షణమైన ఎండకు అంటుకొంటే చాలు ఒకరికి చేసిన ఫోన్ ఇంకొకరికి వెళ్తుండేది. ఎవరితోనో మాట్లాడితే ఇంకెవరికో వినబడుతుండేవి. అక్కడ (నుగ్గెహళ్ళి) ఉన్నోళ్ళంతా ఒకరికొకరు సంబంధీకులుగా ఉన్నందుచేత వాళ్ళలో ఫోన్ ఆ వైపునున్నోళ్ళు ఎవరైనా హలో అన్నా పర్వాలేదులే. ఆ విషయాలేమి సీక్రెట్ కావులే వాళ్ళ మధ్యలో.

ఈ మార్గంలోని లైనులలో ఉన్న జంక్షన్ బాక్స్ పదిహేడోస్తంభం చీకటి పడుతుంటే మెల్లగా పైకి లేచి ఆకాశంలో వేలాడే దాన్ని అనేకులు గమనించిన ఒక విచిత్రంగా ఉంది. ఈ చిత్రం మొదలైంది ఎప్పుడంటే తీగలు శిథిలమై ఒకదాని కొకటి మిలాకత్ అవుతున్నవని వాటిని లాగి బిగువుగా చేసిన మీదట పదిహేడో స్తంభం ప్రక్కప్రక్కన ఎత్తులో ఉండేటి రెండు స్తంభాలలో ఈ చర్య ఉండేది. రాత్రి అవుతుందంటే చలికి

తీగలు బిగుసుకుపోయి స్తంభాన్ని మెల్లగా పైకెత్తేవి. ఉదయపు ఎండ వేడిమి తగిలితే తీగలు తేలికబడి మెల్లగా స్తంభం గుంట లోపలకు కూర్చుంటుండేది. ఇందుచేత లెక్కప్రకారం ఉదయాన అన్ని స్తంభాల తీగలు క్రిందకు ఉంటుండేవి. రాత్రి అంతా తీగే స్తంభాన్ని ఎత్తి యుంచేది నడిచింది ప్రకృతి ధర్మం (సంకోచ వ్యాకోచాల) మూలాన.

టెలిఫోన్ లైన్‌మాన్ తిప్పణ్ణ ఈ పదిహేడోస్తంభంను ఎక్కేటప్పుడు ఇది అతనికి మృత్యు స్తంభంగా అవుతదని ఊహించనేలేదు. అతను ఉదయాన్నే ఎక్స్‌చేంజ్ వద్దకు వెళ్తే 'నుగ్గెహళ్ళి'లో ఎన్నోలైన్లు డెడ్ అయినవని మేంటెనెన్స్ వాళ్ళు చెప్పి అతడ్ని సరిచేయమని పంపారు. ఊరినుంచి సరైనంత దూరంలో ఉన్న ఆ పదిహేడో స్తంభం జంక్షన్ బాక్స్‌ను పరిశీలన చేసి ఏ ఏ లైను డెడ్ అయ్యిందని తెల్సుకొనేందుకు తిప్పణ్ణ ఆ స్తంభాన్ని ఎక్కాడు. ముప్పయ్యో, నలభైయ్యో తీగల మధ్య దూరి తిప్పణ్ణ జంక్షన్ బాక్స్‌ను విప్పి స్క్రూడ్రైవర్‌తో ఎంతటి దాన్నో టైట్‌గా చేయబోతుండగా సడెన్‌గా అక్కడే చనిపోయాడు. సాలెగూడులాగ ఉన్న అనేక తీగలలో చిక్కుకొన్న తిప్పణ్ణడి శవం రిపేరు చేస్తున్న భంగిమలోనే కూర్చొనిఉన్నదాన్ని చనిపోయినట్లుగా ఎవరికీ కనబడలేదు. చూసినోళ్ళంతా ఎందుకో స్తంభాన్ని ఎక్కి రిపేరు చేస్తున్నాడనే భావించి తమ పాటికి తాము అన్నట్లుగా అలక్షించారు.

ఎంతో పొద్దైన తర్వాత 'నుగ్గెహళ్ళి రామానాయుడుగారు' ఇంకా తమ ఫోన్ ఎందుకు సరికాలేదు అని అనుకొంటూ ఎక్స్ఛేంజ్‌కు వచ్చి కేకల్ని పెట్టినప్పుడు మాత్రమే జూనియర్ ఇంజినీర్ ఐన రమేష్‌బాబు గమనం అటువైపుకు మళ్ళింది.

రమేష్‌బాబు తిప్పణ్ణడి సోమరితనాన్ని శపించుతూ లైన్‌మన్ శంక్రప్పను వెంటేసుకొని 'నుగ్గెహళ్ళి' లైనును చూసుకొంటూ వెళ్ళాడు. పదిహేడో స్తంభం దగ్గరున్న జంక్షన్ బాక్స్ మీద తిప్పణ్ణ కూర్చొని ఉన్నాడు. కేకల్ని, అరుపుల్ని పెట్టి అరిచినా ఉలుకూ, పలుకూ లేదు.

చేతిలో ఉన్న (వైరు మీద నుంచే ఆఫీసుకు మాట్లాడే) ఫోన్‌ను క్రిందకు పెట్టూ "ఏంటి సార్ ఇది? ఏమైంది ఇతనికి? స్తంభం మీద ఎందుకో కైలాసాన్ని చూస్తున్నోడిగా ఉన్నాడు కదా!" కలవరపడ్తూ అన్నాడు శంక్రప్ప.

"ఎక్కిచూడు మహాశయా! అకస్మాత్‌గా ప్రాణం ఉంటే మోసుకొని వెళ్ళి ఆస్పత్రిలో వేద్దాం. ఎవరి నుదుటిలో ఏమేమి రాసి ఉందో చెప్పేందుకు ఎవరికీ అయ్యేదిలేదు" అన్నాడు రమేశ్‌బాబు.

స్తంభాన్ని మూడుసార్లు కళ్ళకు చేతులతో అద్దుకొని శంక్రప్ప స్తంభాన్ని సగం వరకూ ఎక్కాడు. అంత లోపలనే అతడి కాళ్ళు, చేతులకు ఏమో జుమ్మంటూ మొత్తం

ప్రాణమే ఒక్కసారిగా నలిగినట్లుగా భావం రాగా 'అయ్యయ్యో' అంటూ అరిచాడు. పట్టుతప్పి స్తంభం నుంచి జారి ధప్పంటూ క్రిందకు పడి, ఎర్రి ఎర్రిగా లేచి నించొని తొందర తొందరగా స్తంభం నుంచి దూరంలో నిలిచాడు.

"ఏంటి? ఏమైంది శంక్రప్పా?" అంటూ రమేశ్‌బాబు అతని దగ్గరకు పరిగెత్తుకొంటూ వచ్చాడు.

"ఇప్పటికిప్పుడే ఉరుములు ఉరిమి, పిడుగులు పడి షాక్ కొట్టినట్లైంది సార్. ఈ స్తంభంలోపల ఏదో చేరుకొంది" అని దెయ్యాన్ని చూసినోడిలాగ గడగడ వణుకుతూ శంక్రప్ప నత్తి నత్తిగా అన్నాడు.

రమేశ్‌బాబు అనుభవానికి తక్షణమే అతడి మెదడులో ఒకటి మెరిసింది. "ఇది దెయ్యమూ కాదు... పిశాచమూ కాదు. ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంటోళ్ళ హైవోల్టేజ్ లైను ఎక్కడో టెలిఫోన్ లైనుకు తాకింది. అందుకే 'నుగ్గెహళ్ళి' డెడ్ అయ్యింది".

"స్తంభం లోపల దెయ్యంగాని, భూతంగాని లేదు. ఆ పాడు ముండా కొడుకులైన కరెంటోళ్ళతో మీ లైను మా లైను వద్దకు తీసుకురాకండి అని ఎన్ని విధాలుగా చెప్పినా వినేది లేదు. వాళ్ళ లైనే ఎక్కడో మన లైనుకు టచ్ అవుతా ఉంది. తిప్పణ్ణ చనిపోయింది అందుకే. నీలో ప్రాణం కొంచెం తేడాతో మిగిలిందనేది తెల్సుకో" అన్నాడు రమేశ్‌బాబు.

"అన్యాయంగా తిప్పణ్ణ ప్రాణాల్ని తోడారు కదా సార్... వాళ్ళను (కరెంటోళ్ళను) పిల్చుకొచ్చి ఈ స్తంభానికి కట్టి బలి చేయాలి" అంటూ గట్టిగా విద్యుత్ డిపార్ట్‌మెంటోళ్ళను తిట్టూ గాలిలో ఊసాడు శంక్రప్ప.

"కళసా" లైనును ఓపెన్ చేయకుండా తిప్పణ్ణ శవాన్ని తీసేది కుదిరే పనికాదు. ఇద్దరూ విద్యుత్ ఇలాఖాను నోటికొచ్చినట్లుగా తిట్టూ మూడిగెరె దార్ని పట్టారు. విద్యుత్ ఇలాఖావాళ్ళు కావాలనే కరెంటును ప్రసారం జేసి తిప్పణ్ణను చంపారన్నట్లుగా ఎక్స్ఛేంజ్‌లో ఉన్న అందరితో చెప్పారు.

టెలిఫోన్ సిబ్బంది మొత్తం ఈ సుద్ధి(సమాచారం) విని అగ్గి బుగ్గై రేగిపోయారు. నేను పోస్ట్ చేద్దామని 'మూడిగెరె'కు వెళ్తే అందరూ చేరి డౌన్ డౌన్ కరెంటోళ్ళు అని అరుస్తూ పెద్దగా జమై రోడ్డులో వెళ్తున్నారు. నారాయణ, దుర్గప్ప ఇద్దరూ రోడ్ అంచున భయాన్ని చెంది నిలబడియున్నారు.

నారాయణ, దుర్గప్ప ఇద్దరూ నన్ను చూసి, నమస్కారం చేస్తుంటే "ఇదేంటయ్యా సమాచారం. మీకు ధిక్కారం అని కేకల్ని పెట్తున్నారు కదా!" అంటూ అడిగాను.

దుర్గప్ప ధీర్ఘంగా ఒక నిట్టూర్పు వదిలి "ఏమి సమాచారాలు అని చెప్పాలి సార్, ఒక మాటలో చెప్పాలంటే అంతా మా గ్రహచారం" అంటూ తిప్పణ్ణ స్తంభం మీద చనిపోయిందాన్ని సవిస్తారంగా నాతో చెప్పాడు.

“ఔను దుర్గణ్ణా... కరెంట్ లైను కట్ అయి టెలిఫోన్ లైను మీద పడ్తే ట్రాన్స్‌ఫార్మర్ సెంట్రల్ ఫీజు ఎగిరిపోవాలి కదా... అదెలాగున తిప్పణ్ణ చనిపోయాడు... మన నుంచే జరిగిందని అంటున్నారు కదా” అంటూ నారాయణ దుర్గప్పను ప్రశ్నించాడు.

“నువ్వు అడిగేది కరెక్టే. అయితే పాడుబడిన లైను తెగిపడి ఉంటే తిప్పణ్ణ స్తంభం మీదకు ఎక్కేవాడో, లేదో? స్తంభాన్ని ముట్టితేనే షాక్ అయ్యేది. ఇప్పుడు జరిగిందేమిటో తెల్సా. తిప్పణ్ణ స్తంభాన్ని ఎక్కేంతవరకూ బాగున్న కరెంట్ లైను ఆ తర్వాత టచ్ అయ్యింది. తిప్పణ్ణ గ్రహచారం అలాగైంది అంతే” అంటూ దుర్గప్ప టెక్నికల్ పాయింట్లను వివరించాడు.

“అది ఏ విధంగా టచ్ అవుతది అన్నా... మనమేమి టెలిఫోను తీగల్ని, కరెంట్ తీగల్ని ఒకే స్తంభం మీద లాగలేదు కదా! ఊరికి ఊరికనే టచ్ అవుతదని అంటున్నావు కదా...” అన్నాడు నారాయణ.

“అవుతదయ్యా అవుతది. ఆ దరిద్ర కృష్ణారెడ్డి గారి ఏనుగు పుణ్యాన అవుతది” అని అన్నాడు దుర్గప్ప.

ఏనుగు విషయం ఎత్తబడగా నాకు కొంచెం కుతూహలం అయ్యి “అదేం చేస్తదయ్యా ఆ ఏనుగు... ఎక్కడో స్తంభం మీద చనిపోయిన తిప్పణ్ణకూ ఎక్కడో తిరుగుతుండే ఏనుగుకూ లంకె ముడిని కట్తున్నారు కదా! నోరులేని జీవాలకు బ్రతికే హక్కు లేదా?” అన్నాను నేను.

“దానికేమైంది సార్ రోగం... కొవ్వుపట్టి గుండ్రాయిగా ఉంది కదా. బతికేదానికి గంధాంతరం వచ్చింది తిప్పణ్ణకా... ఏనుగుకా చెప్పండి మీరే? ఏనుగు ఏమి చేస్తదని అంటున్నారు కదా... వినండి చెపుతాను. ఏమి చేస్తది అని అంటే వళ్ళు దురదపెట్టినప్పుడు స్తంభానికో, తీగలకో వీపును రుద్దుకొంటుంది. అది ఒకసారి వీపును రుద్దుకొంటే ఇక్కడ్నుంచి “కొట్టిగహార” వరకూ వైర్లు అంతా గలగల బుడబుడా తరహాగా అల్లాడుతవి. స్తంభాలన్నీ గజ్జెల్ని కట్టుకొని ఎగిరినట్లుగా ఊగుతవి. గుర్తైందా సార్. మొన్న అడవి లోపల వైర్లు అన్నీ పెనవేసుకోగా పరికరాల్ని తీసుకొని సరిచేసేందుకు వెళ్ళా. గొడ్లను కాసే పోరగాళ్ళు చెప్పిందేంటంటే అది వంటిని రాపించుకొన్న దెబ్బకు వైర్లంతా అల్లాడిపోయి ఫట్‌ఫట్ అంటూ లైను బారుకూ ఉరుములు మెరుపులతో పిడుగులు పడినట్లైందట. పోరగాళ్ళంతా చచ్చామ్రో నాయనో, దేవుడో అంటూ అడవిని వదిలి పారిపోయారంట” అని దుర్గప్ప వివరించాడు.

“అలాగైతే ఒక రోజున దానికీ ఉంటది గ్రహచారం” అన్నాడు నారాయణ.

“అది చస్తే చావనీ... దానికేమి పిల్లలా... సంసారమా? కిలాడి ముండ అది. ఇప్పుడు తిప్పణ్ణే పైకి పోయాడు కదా! నాకు మంచిగానే గుర్తు. దాన్దే ఈ పని” అన్నాడు దుర్గప్ప.

"అలాగని చెప్పి ఫారెస్టోళ్ళకు కంప్లైంట్ ఇద్దామా" అన్నాడు నారాయణ.

"గబ్బోడైన ఆ నాగరాజు మీ అందరికీ బుద్ధి నేర్పిస్తా, బేడీలను వేయిస్తా అంటూ ఎగురుతుంటాడయ్యా. అతడి దగ్గర మాట్లాడేది ఎలాగయ్యా? ఏమి ఉన్నా రైటింగ్‌తో ఇవ్వాలట. నేనేమైనా చూసానా ఏనుగే అల్లాడించిందని. రాత మూలంగా కంప్లైంట్ ఇచ్చి, కోర్టు చుట్టూ తిరుగుతూ కాలాన్ని గడిపేదా?" అన్నాడు దుర్గప్ప విషాదంతో.

"అలాగైతే ఇప్పుడేం చేద్దాం దుర్గణ్ణా" దుఃఖంతో అడిగాడు నారాయణ.

"అక్కడికి వెళ్ళి లైను దార్ని మళ్ళించి, తిప్పణ్ణ శవాన్ని క్రిందకు దింపాలి. అదేమి సలీసుగా అయ్యేది కాదు తీయటం. మనిషి చనిపోయి రెండు రోజులైతే శవం నీలుక్కొని రాయిలాగ అవుతది. ఇరవైయ్యారు వైర్లలో చిక్కుకొని ఉన్నాడు. వైర్లను కట్ చేయకుండా తీసేదానికి అయ్యేది లేదు. "అంటూ స్వగతంలోని ధాటితో చింతాక్రాంతుడై చింతించాడు దుర్గప్ప.

10

ఏనుగుకు జాతివంతుల బలంగాని, రాజకీయాలోళ్ళ అభయ హస్తంగాని రక్షణకని దొరకలేదు. ఏమీ కాలేదు అనే విధంగా తొండాన్ని ఆడిస్తూ తన దినచరిలో అది నిమగ్నమై ఉంది. ఎవరికీ ఏనుగు మీద క్రోధంగాని, ద్వేషంగాని లేదు. అదే రీతిలో ప్రీతి, విశ్వాసాలు మునుపటి మాదిరిగా ఇప్పుడు లేవులే. అందరి నిర్లక్ష్యపు మాటల మూలాన, తమ సంభాషణలలోని చివరిలో దాన్ని తేలికగానే ప్రస్తాపించటం చేత ఏనుగు నిధానంగా అనాథగా అపరాధిగా మార్పుకు గురైంది. ఏనుగు మునుపెన్నడో ఒకసారి అడవికి వెళ్ళి వచ్చిన తర్వాత ఎందుకో ఊర్లోని జనాల ధోరిణి మారిపోయింది. ఎవరికీ సత్యం ఏమిటనేది అక్కరలేదు. న్యాయమూ అక్కర్లేదు. ఏనుగుకు అంటూ సత్యం న్యాయం అనే గొడవే లేదు కదా! అది సెగల్ని భరించుకోలేక దార్లో దుమ్మును మీదకు ఎత్తి పోసుకొంటూ చేటలంత చెవుల్ని అటు ఇటు ఆడించుతూ తనపాటికి తను అన్నట్లుగా తిరుగుతుండేది. ఊర్లోని జనానికందరికీ తమ తమ మనో వికలతకు బయలు దారిని వెతుక్కొంటున్నట్లుగా నాకు కనబడింది. ఒకసారి అందరూ సభగా చేరి, ఈ ఏనుగును షూట్ చేయాలనే కోరికకు మొదలు ఒకట్రెండు సంగతులు నడిచినవి మూడిగెరెలో.

'హళెకొప్ప'లో సుబ్బణ్ణ (సుబ్బానాయుడు) గారి ఇంటి వెనుక ఒక విచిత్రమైన విద్యామానం జరిగింది. మూడిగెరెకు, దాని వెనుకనుండే 'మన్నా జంగ్లి'కూ మధ్యలో 'హళెకొప్ప' ఉంటది. తోటలోని ఇంట్లో పడుకొన్న సుబ్బణ్ణకు (సుబ్బానాయుడుకు) ఇంటి వెనకాల రాత్రిలో అప్పటికప్పుడే ఎన్నో కుక్కలు అరిచేది విన్పించసాగింది. ఇన్ని కుక్కలు ఎక్కడ్నుంచి తన ఇంటి వెనుకకు వచ్చి మొరుగుతున్నవని ఆశ్చర్యపడ్తూ లాంతరు పట్టుకొని

ఆ శబ్దాలు, ఆ దృశ్యాలు ఏమిటని, చూసేందుకు బయటకు వచ్చాడు. చావిడి దగ్గర గొడవ చేస్తున్న కుక్కల్ని పారద్రోలేందుకని 'హైహై' అంటూ అరుస్తూ సుబ్బణ్ణ ఆ వైపుకు సాగేందుకని అడుగుల్ని వేసేలోపు చావిడిలోని స్తంభాలు లటపట మంటూ విరిగిన చప్పుడును, ఎంతగానో కటిక చీకటిలో ధడ, ధడ అంటూ నడిచిన చప్పుడ్నూ, దాని వెనుకే కుక్కల దండు మొరుగుతూ పరిగెత్తిందాన్ని విన్నాడు సుబ్బణ్ణ. భయంతో చూస్తున్న సుబ్బణ్ణకు కళ్ళెదురే మొత్తం చావిడిలోని పై కప్పు ధప్పంటూ కూలిపోయింది. చావిడి లోపల ఉన్న ఎన్నో మేకలు అరిచేందుకు నిలవగా చుట్టు ప్రక్కల ఇళ్ళలోని జనం, జీతగాళ్ళు జమై కూలిన చావిడి పై కప్పును ఆ ప్రక్కకు, ఈ ప్రక్కకూ నెట్టి మేకల్ని బయటకు లాగేలోపే కొన్ని చనిపోయినవి.

చావిడ్నే పడదోసి పోవాలంటే ఇది ఏనుగంత ప్రాణికి మాత్రమే సాధ్యం అని ఊహించిన ఆ జనం, మేకల మేతను దొంగిలించాలంటే ఇది కృష్ణారెడ్డి గారి ఏనుగు నుంచే అయ్యుంటదని నిర్ణయించుకొని, చచ్చిన మేకల్ని ఎదురులో పెట్టుకొని కృష్ణారెడ్డిగారి ఏనుగును పలు విధాలుగా నిందించసాగారు. "ఇంకొకసారి అది ఇటువైపు ముఖాన్ని పెట్టనీ, దాన్ని తుపాకితో చంపుతానని" అంటూ సుబ్బణ్ణ అక్కడ అనుకంప మాటలను పలుకుతూ నిలిచిన ప్రక్కప్రక్కన ఇళ్ళలోని ప్రేక్షకుల ముందు కేకల్ని వేసాడు.

తప్పో ఒప్పో అతనికైన అన్యాయంకు ఎవరికైనా శిక్ష గాకుంటే అతని మనస్సుకు సమాధానమే అయ్యేటట్లుగా కనబడలేదు.

అదేరోజు రాత్రి శివనాయుడుగారి సామిల్‌కు దొంగరవాణాను చేస్తున్న అబ్బాస్ లారీ, రోడ్డు ప్రక్కనున్న రావి చెట్టుకు ఢీ కొట్టబడి లారీలోని దుంగలకు, రావి చెట్టుకూ నడుమ చిక్కుకొని డ్రైవరైన అబ్బాస్, క్లీనరైన కృష్ణ ఇద్దరూ అప్పచ్చి అయ్యారు.

లోడు లారీని నింపుకొని వస్తున్న అబ్బాస్‌కు అప్పటికప్పుడే రెండు దమ్ములు బీడీ పొగను పీల్చే కోరిక మొదలైంది మనస్సులో. క్లీనర్ కృష్ణతో "స్టీరింగ్‌ను పట్టుకో, బీడీ వెలిగించుకొంటాను... నోరు ఎందుకో ఒక తరహాగా అయ్యింది" అంటూ కృష్ణ చేతికి స్టీరింగ్ ఇచ్చి జేబులోనుంచి బీడీ తీసుకొని నోట్లో పెట్టుకొని, అగ్గి పుల్లను గీరి ఒక దమ్ము లాగి, పొగనే రింగురింగులుగా పోయేదాన్ని చేస్తూ, అకస్మాత్‌గా తలెత్తి ఎదురులో చూచాడు. లారి ఎదురులో చెట్టుకున్న పెద్ద కొమ్మ ఒకటి నేరుగా తగిలేందుకు రాసాగింది. అయినా పరిస్థితి చేజారలేదు. "హే కృష్ణా స్టీరింగ్ వదులూ" అని అరుస్తూ స్టీరింగ్ మీద చేతిని పెట్టి లారీ మూతిని దారివైపు మరల్చేందుకు ప్రయత్నించాడు అబ్బాస్. స్టీరింగ్‌ను పట్టుకో అని డ్రైవరన్న చెప్పిందొకటే కృష్ణ తలలో ఉందేమో... స్టీరింగ్‌ను అటు ఇటు కదల్చకుండా వజ్ర ముష్ఠి ధాటిలో పట్టుకొని ఉన్నాడు కృష్ణ. ఆ గడబిడలో నిస్సహాయుడిగా

గిలగిల లాడుతున్న అబ్బాస్‌కు బ్రేక్ వేయాలనేది అతని తలలోకి ఎంతో ఆలస్యంగా వచ్చింది. లారి అశ్వత్థ(రావి) వృక్షంకు ఢీ కొట్టుకున్న తక్షణమే లారీ బాడీలో ఉన్న అపారమైన తూకంతో ఉన్న దుంగలు క్యాబిన్‌కు గుద్దుకొన్నవి. చెట్టుకు, దుంగల నడుమ క్యాబిన్‌లో ఉన్న క్లీనర్, డ్రైవర్... ఆ ఇద్దరూ ఆక్కడికక్కడే చనిపోయారు.

ఉదయం 'మూడిగెరె'కు వెళ్తున్న సుబ్బణ్ణ (సుబ్బానాయుడు) యాక్సిడెంట్ జరిగిన చోట నాకు చిక్కాడు. అతను ఉదయమే లేచి తన చావిడ్ని పడదోసిన ప్రాణి ఏదనేదాన్ని చూసేందుకు వెళ్ళినప్పుడు అక్కడున్న అడుగుల (పాదాల) గుర్తులతో అతనూహించినట్లే అవి (పాదాలు) ఏనుగుకే చెందినవనేది గ్రహించాడు. కృష్ణారెడ్డి గారి తోటవైపుకు సాగిన ఆ అడుగుల గుర్తులను చూస్తూ అతను రావి చెట్టు దగ్గరకు రాగా అక్కడ అప్పచ్చి అయిన లారీ కనబడింది. తన చావిడ్ని పడదోసింది కృష్ణారెడ్డిగారి ఏనుగేనని తీర్మానించుకొని, అడుగుల గుర్తులను అనుసరించేదాన్ని వదిలి లారీ ప్రమాదం జరిగిన చోట జమౌతున్న జనానికి నిన్న రాత్రి తన ఇంటి వెనుక జరిగిన స్టోరీని వివరిస్తూ నిలబడ్డాడు.

సుబ్బణ్ణ తన వరధి అంతట్ని చెప్పిముగించిన మీదట లారీ లోపలికి తరచి తరచి చూడగా క్లీనరు డ్రైవర్ల రెండు శవాలు స్టీరింగ్‌ను బిగిముష్ఠితో పట్టుకొనే చనిపోయింది కనబడసాగింది. అబ్బాస్ బీడీని నోట్లోనే పెట్టుకొని ప్రాణాన్ని వదిలాడు. చూసినోళ్ళెవరికైనా యాక్సిడెంట్ ఎందుకు అయ్యుండొచ్చు అనేది తేలికగానే గుర్తు అవుతుంది కదా!

పోలీసోళ్ళు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంటోళ్ళు మహాజర్ చేసేందుకు వచ్చారు. జరిగిన ప్రమాదానికి కనికరం, సహానుభూతి చూపించకనే దొంగ రవాణాను వెనుకనుంచి నడిపించినోళ్ళు ఎవరు? దుంగలు ఎక్కడ్నుంచి వచ్చినవి? మొదలైన వాటినే తనిఖీ చేస్తూ కేసును పటిష్టంగా చేసేందుకు నాగరాజు ఉద్యుక్తుడైనదాన్ని చూసిన అక్కడి గుంపులోని జనం అందరికీ కోపాన్ని కలిగించింది. డ్రైవర్, క్లీనర్ ఇద్దరి చావు ఎదురులో మిగిలినవన్నీ క్షమకు అర్హమైనవిగా కనబడినవి ఆ గుంపు వాళ్ళకు.

అశ్వత్థవృక్షం దగ్గరున్న ఏనుగు అడుగుల గుర్తులను చూపిస్తూ "ఏనుగును తప్పించేందుకనే లారి వెళ్ళి చెట్టును ఢీ కొట్టింది, ఏనుగు బెడదకు బందోబస్తు చేసేదాన్ని యోచించికనే దొంగ రవాణా ఎవర్ది? అని ఫారెస్టోళ్ళు తనిఖీ చేస్తున్నారు కదా! నాగరాజుకు బుద్ధిగిద్ధి ఉందా? తను, తన కానూను అంటూ వేరే వాళ్ళ కష్టకార్పణ్యాలు ఇతని కళ్ళకు కనబడేదిలేదు. నా చావిడ్ని పడదోసి నాలుగైదు మేకల్ని ఏనుగే చంపింది. డిపార్ట్‌మెంటోళ్ళు నష్టాన్ని కట్టిస్తారా" అని మెల్లగా గొణుగుతూ సుబ్బణ్ణ అక్కడున్నోళ్ళందర్ని నాగరాజు మీదకు ఎగదోసాడు.

"చచ్చిన మేకల్ని మీరు ఈరోజు గాకపోయినా రేపైనా చంపి తినే ప్రాణులే కదా! వాటికెందుకు నష్టపరిహారాన్ని ఇవ్వాలి? రేపు చేసుకోబోయే పలావును ఈరోజే చేసుకోండి" అంటూ నాగరాజు సుబ్బణ్ణ మాటల్ని తిప్పి కొట్టగా, ఆ మాటలు అక్కడ నిలిచినోళ్ళను ఇంకొంచెం రేగించాయి.

పోలీసు ఇన్‌స్పెక్టరే లేకుంటే మాటకు మాట పెరిగి అక్కడే గలాటా, కొట్లాట అయ్యే సంభవం ఉంది. వేసవి వస్తే చాలు జనమంతా పోట్లాటలను చేసుకొనే మూడ్‌లో ఉంటారు. దానికి సరిగా తోడైనట్లుగా సర్కారోళ్ళ నుంచి లెవి ధాన్యం వసూలు, భూమి శిస్తు వసూలు, రబీ సేద్యంలో అడవి జంతువుల దాడి, ఇలాగున అనేక కష్టాలు మండే మంటలో ఇంకాస్త ఆజ్యం (నేతిని) పోసినట్లుగా ఉంటుండేది మా 'మూడిగెరె'లో.

11

ఒక మధ్యాహ్నంలో మున్సిపల్ ప్రెసిడెంటైన ఖాన్‌సాబ్‌గారు పుర ప్రముఖుల మీటింగ్‌ను ఏర్పాటు చేసారు. ఖాళి (పురుసొత్తు) గా ఉన్నోళ్ళంతా మీటింగ్‌కు హాజరై, పుర ప్రముఖులుగానే గుర్తించుకోబడ్డారు మా 'మూడిగెరె'లో. సభకని పిలిస్తే జనం వచ్చేదే తక్కువగా ఉండటంతో, సంతకు అని వచ్చిన చుట్టుప్రక్కల పల్లెలలోని జనం వేసవి తాపాన్ని భరించలేక మీటింగ్‌కు వచ్చి కుర్చీలలో సుఖాసీనులై తమ తలపాగాల్ని బయటకు తీసుకొని గాలికోసం విసురుకొంటుండేవాళ్ళు.

ఆ మీటింగ్‌కు జిల్లాకు చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కూడా వచ్చి కూర్చొన్నందున కృష్ణారెడ్డిగారి ఏనుగుదే అజెండాలో ప్రధాన విషయంగా అయ్యింది.

కంత్రి కుక్కల బెడదను ప్రస్తావించేందుకు వెళ్ళిన నాకు నోటిని విప్పేందుకు అవకాశమే దొరకలేదు. కృష్ణారెడ్డి గారి ఏనుగు విషయాన్ని ప్రస్తావించిన ఖాన్‌సాబ్ "దాన్ని అదుపాజ్ఞలలో ఉంచేది మీ జవాబ్దారి. ఏనుగంతటి ప్రాణిని పట్టుకొని కట్టి వేసేందుకుగాని, బందెల దొడ్డిలోకి నెట్టేందుకు గాని సామాన్యుల నుంచి అయ్యేది సాధ్యమేనా?" అంటూ రేంజర్‌కు వివరించాడు. ఏనుగును హిందూ మతస్తుల మతాంధకారానికి సంకేతంగా చెప్పేవాడేమో... అంత లోపలే గంధపు చెక్కల స్మగ్లింగ్‌ను చేసే గంగాధర్ "ఫారెస్టర్ నాగరాజు కలప వ్యాపారుల నుంచి, సామిల్ వాళ్ళ నుంచి లంచాల్ని తింటూ ఏనుగు మీద ఏ విధమైన యాక్షన్ తీసుకోవటం లేదంటూ" సభలోని సార్వజనికుల ఎదురు చెప్పాడు. జతగా కరెంటోళ్ళు, టెలిఫోనోళ్ళు ఏనుగుకు విరుద్ధంగా తమ ఫిర్యాదులను చేసారు ఆ సభలో.

అన్ని డిపార్ట్‌మెంటోళ్ళకు బుద్ధిని నేర్పి కేసులను ఫైల్ చేసి బేడీలను వేయిస్తాను అని జబర్‌దస్తీ చేస్తూ, స్మగ్లరోళ్ళ కార్లను జప్తుచేసి స్ట్రిక్ట్ ఆఫీసర్ అని పై అధికారుల

మెప్పును పొందేందుకు ప్రయత్నించే నాగరాజుకు, తనకే సంబంధం లేని ఆ దరిద్ర ఏనుగు ఒకదాని గురించి మాట్లాడే సందర్భం అతనిలో అసహనాన్ని కలిగించింది. అక్కడ నిజంగా సభలోని నడవడికలను గమనిస్తుంది అతనొక్కడే. మిగిలినోళ్ళంతా కుర్చీలలో ఇష్టం ఉన్నంతవరకూ కూర్చొని, ఎండ వేడిమి తగ్గిన మీదట వెళ్ళొచ్చనే సభలో పాల్గొని ఉన్నారు. ఏనుగును ఉపయోగించుకొని తన శత్రువులు అందరూ ఒకటైన దాన్ని గమనించిన నాగరాజు రేగిపోయాడు.

కృష్ణారెడ్డితో కొంత మంది ఆ ఏనుగు కాళ్ళకు మీరెందుకు ఇనప గొలుసులను వేయటం లేదు అంటూ ఆక్షేపించారు. కృష్ణారెడ్డికీ ఏనుగు నుంచి తనకు అవుతున్న తగాదాలకు రోసిపోయాడు. వెనకొకసారి మఠం వాళ్ళు ఏనుగును ఎవరికైనా అంటగట్టేటట్లుగా, తను కూడా ఎవరికైనా అంటగట్టి వదిలించుకునేందుకు యోచించిసాగాడు. అయితే ఎవరికి అమ్మేది? సర్కస్ కంపెనీలు దివాళా అయినవి. జగద్గురువులందరూ జనం నుంచి యోయించుకొనే పల్లకీలను, లేకపోతే బెంజ్ కార్లను వాడుతున్న దాన్ని గమనించాడు. కలప వ్యాపారస్తులు, సామిల్ వాళ్ళు... ఫారెస్టోళ్ళ బిగువైన ధోరిణి మరియు లంచాల నుంచి సుస్తైపోయారు కదా! కృష్ణారెడ్డికి ఏనుగును మెడకు కట్టుకొన్న గుదిబండ లాగ కనబడసాగింది. గతంలో ఇంట్లోకి మహాలక్ష్మి నడిచివచ్చినట్లైందని భావించే అతను, ఇప్పుడు ఆ వెనకటి భావంకు సంపూర్ణంగా వ్యతిరేకదిశలో యోచించసాగాడు. అడవిలో వదిలేద్దామని అనుకొంటే అది ఊర్లోనే పెంచబడిన ఏనుగు కదా! వెనకొకసారి అది అడవిలోకి వెళ్ళినా మరలా వచ్చి గజశాలలో (కొట్టంలో) చేరుకొంది కదా!

ఏనుగు కాళ్ళకు గొలుసుల్ని కట్టేచోట కొంచెం గాయాలు ఉన్నందుచేత ఆ గాయాలు నయమయ్యే వరకూ గొలుసుల్ని కట్టేది కుదరదని వేలాయుధం చెప్పినదాన్నే సభలో కృష్ణారెడ్డి పునఃఉచ్చరించాడు.

వెటర్నరి స్టాక్‌మన్ పుట్టయ్య "పిచ్చికుక్క జొల్లు ఆ గాయానికేమైనా తగిలితే ఆ ఏనుగుకు పిచ్చిరానే వస్తది" అంటూ ప్రక్కనున్నోళ్ళ చెవులలో గుసగుసలాడేది వినబడింది నాకు.

ఏ లాభమూ లేనటువంటి ఆ ఏనుగుకు కీడును చేసే సదవకాశాన్ని ఉపయోగించుకొనేందుకు కొందరు ఉత్సుకతో ఉన్న దాన్ని నాగరాజు గమనించాడు. "నాకు సరైన ఆయుధాన్ని ఇస్తే దాన్ని ఇప్పటికిప్పుడే షూట్ చేస్తాను. ఊర్లో అడవి ఏనుగుల దాడికి ఈ ఆడ ఏనుగే కారణం" అంటూ జిల్లా ఫారెస్ట్ రేంజర్ ఎదుట స్పష్టం చేసాడు నాగరాజు.

"ఏనుగు కొట్టాన్ని వదిలి బయటకు వెళ్ళేదేలేదు" అని అందరి ఆరోపణలను త్రోసిపుచ్చాడు కృష్ణారెడ్డి. చివర్లో గుంపులోని కోపాలను తగ్గించేందుకని ఏనుగు రాత్రి వేళలలో కొట్టాన్ని వదిలి బయటకు వస్తే ఎవరైనా ఏమి చేయాలనుకొన్నా చేసుకోవచ్చు, చంపినా పర్వాలేదని అన్నాడు. దాన్ని షూట్ చేస్తామని కేవలం సభలో చెప్పటమే గాని, దాన్ని చంపేందుకు ఎవరూ ముందుకొచ్చేదే లేదు అనేది కృష్ణారెడ్డికి కచ్చితంగా గుర్తేలే.

చంపేందుకు పర్మిషన్ దొరికిందాన్ని చూసిన తర్వాత సభ ముగించబడింది. ఫారెస్ట్ పెద్దసారు "అది తుంటరి ఏనుగు అని తెల్సినా, దాని మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? సరైన సందర్భం వస్తే కాల్చేయి దాన్ని" అని నాగరాజుతో చెప్పాడు.

"ఏనుగుకు ఏమైనా గాయాల్ని చేసి, అది నడవకుంటే, దాని బాగోగులు చూసేది దానికి గాయాల్ని చేసినోళ్ళ బాధ్యతేగాని తనకేమి సంబంధం ఉండదని, ఒక వేళ అది చనిపోయినా దాని కళేబరాన్ని సాగించేది తన నుంచి అయ్యేది లేదని" కృష్ణారెడ్డి అందరెదురు చెప్పాడు.

## 12

గజశాస్త్ర జ్యోతిష్కుడొకడు కృష్ణారెడ్డి ఏనుగును కొనక మునుపు, మఠం వాళ్ళతో అది మఠంలోనే శాశ్వతంగా ఉంటే ఈ ఏనుగు మూలంగా ఐదు మంది ప్రాణాల్ని పోగొట్టుకొంటారని చెప్పాడట. మఠం వాళ్ళు దాన్ని ఎవరికైనా అంటగట్టేందుకు యోచించింది ఈ గజశాస్త్ర జ్యోతిష్కుడి మాటల మూలంగానే ఒక కారణమైయ్యింది. వేలాయుధం ఇటువంటి మాటల్ని నమ్మేటోడుకాదు. అయితే కృష్ణారెడ్డి మీటింగ్‌ను ముగించుకొని ఇంటికొచ్చి వేలాయుధంతో ఈ ఏనుగును అదుపాజ్ఞలలో ఉంచనందుకు నోటికొచ్చినట్లుగా తిట్టిన తర్వాత ఏనుగు శాస్త్రపోడు అన్న మాటల మీద నమ్మకం కలగకపోయినా, ఆ మాటలు వేలాయుధంకు జ్ఞాపకంకు వచ్చినవి. వేలాయుధం ఇప్పటి వరకూ ఏనుగు మూలాన జనం నోళ్ళనుంచి చచ్చినోళ్ళు ఎంత జనమని లెక్కవేసాడు. అయితే డ్రైవర్ అబ్బాస్ మరియు క్లీనర్ కృష్ణ చనిపోయింది మాత్రం ఏ రీతిలో ఆలోచించినా ఏనుగు ఖాతాలో జమచేసేది ఎలాగని అతనికి తెలుస్తనేలేదు. ఎందుకంటే అతను లారీ నుంచి వస్తున్న దొంగ కలపను శివనాయుడుగారి సామిల్‌లో అన్‌లోడు చేయటానికని ఏనుగుతోనే మిల్ వద్దే కాలాన్ని గడిపాడు ఆవేళలో. అయితే ఈ విషయం (దొంగకలపను అన్‌లోడ్ చేసేది)ను చెప్పి ఏనుగుకూ, వారిద్దరి చావుకు సంబంధం లేదని ఎవరికీ చెప్పేది కుదిరేది లేదు కదా! ఎందుకంటే ఈ వ్యవహారమే అటువంటిది.

అయితే కృష్ణారెడ్డిగారు చెడామడా తిట్టినందున ఈ రోజు కొట్టం (గజశాల)లోనే పడుకొని, అదేమైనా దొంగ తిండికని బయటకు వెళ్ళేదాన్ని చూసి గట్టిగా అంకుశంతో

గుచ్చి, బుద్ధిని నేర్పేందుకని వేలాయుధం తీర్మానించుకొన్నాడు. అది ఒకసారి అడవికి వెళ్ళి వచ్చినప్పటి నుంచి దానిలో ఏదో దుర్బుద్ధి మొదలైంది అనేది అతనిలో సంశయంగా ఉంది. ఏనుగు కొట్టంలో పడుకొనేందుకు వెళ్తానని చెప్పినప్పుడు అతడి భార్య కోపంతో ఊగిపోయింది. వేలాయుధం రాత్రిళ్ళలో సామిల్‌లో అన్‌లోడు చేసేందుకు ఏనుగును తోలుకొని వెళ్ళేదానికి ఆమె గొణుగుతుండేది. ఇప్పుడు కొట్టంలో పడుకొనేందుకు వెళ్తానని చెప్పిందాన్ని విని "ఏనుగుతో జతగా పడుకొంటావా... నువ్వెంత (గజాసురుడివి) మగోడివి" అంటూ మార్మికంగా తిట్టింది.

ఏనుగు కాళ్ళ వేళ్ళ సందులలో అంకుశంతో పొడిస్తే దానికి ప్రాణమే పోయేంతగా బాధ కలుగుతదని, నాలుగు సార్లు ఆ విధంగా అంకుశంతో గుచ్చితే ఆ బీభత్సనెప్పులకు ఎంతటి మత్తగజం అయినా శరణం అయ్యి నేల మీద నిధానంగా మూలుగుతూ పడియుంటదని వేలాయుధం తండ్రి అతనితో చెప్పాడు బాల్యంలో. ఈ రోజు ఏనుగేమైనా రాత్రి కొట్టం నుంచి బయటకు కాలు పెట్టే దానికి అంకుశంతో గుచ్చి బుద్ధిని నేర్పాలని యోచించుకొన్న వేలాయుధంకు భార్య నుంచి వచ్చిన చీదరింపు మాటల వలన కోపం మరింతగా పెరిగింది. మొదటగా ఏనుగుకు బుద్ధిని నేర్పి, ఆ తర్వాత నీకు బుద్ధిని నేర్పుతా అని జోరుతో అన్నాడు. "అలాగే చేయి... నేను మాత్రం కొంచెం తప్పుచేసినా దండించేందుకు వస్తావు... ఏనుగు మాత్రం ఏమి చేసినా ఊరుకొంటావు... అది ఆడ ఏనుగని తెల్సుకో! సరసాన్ని చేస్తే ఏమైనా చేయగలదు" అని అంది ఆమె. ఆమె నుంచి వచ్చే చెడు విమర్శకు షరాబు(సారాయి) తాగుతున్న వేలాయుధంలో కోపం ఎక్కువై నెత్తికి అంటుకోసాగింది.

అయితే దురదృష్టవశాత్ వేరే ఒకటైంది. వేలాయుధం సారాయి మత్తులో తూలుకుంటూ వెళ్తే కృష్ణారెడ్డి గారి కంచె బయటనే ఏనుగు అతడి చేతికి చిక్కింది. వేలాయుధంలో కోపం నెత్తికి అంటుకొన్నందున అంకుశం పట్టుకొని ఏనుగు కాళ్ళ వేళ్ళనే చూస్తూ ముందుకు ఉరికాడు.

మనుషుల నుదిటిరాతను ఎంతటివో చిన్నవైన సూక్ష్మ సంగతులు నియంత్రిస్తవని యోచించితే భలేగా ఆశ్చర్యాలు కలుగుతవి కదా! పిల్లలు కలగని వేలాయుధం మనస్సులోతులలో ఏమేమి బాధలుండేవో మనకైతే గుర్తులేదు. కృష్ణారెడ్డి గారి ఆడ ఏనుగును వెతుక్కొని మైథునం కని అడవి ఏనుగులు ఊరి చెంతన తిరిగిన దాన్ని అతనిలో ఏనుగు మీద ద్వేషసాధనను చేసేందుకు ప్రేరణమైందేమో! మఠం వాళ్ళు ఇతడ్ని వెళ్ళగొట్టినప్పుడు ఆ ఏనుగు తిండిని తినకుండా కృశించింది, కొంత కాలం క్రితం మైథునం కని అడవికి వెళ్ళి రావటం అదొక పెద్ద అధిక ప్రసంగంగా కనబడేది వేలాయుధం ఇల్లాలికి. ఆ

ఏనుగుకు మావుటి అయినందునే ఇతనికి జీతం వస్తున్నా. అది ఆడ ఏనుగు కావటం చేతనో మరియు పగలు, రాత్రి అనకనే దాన్ని పిలుచుకొని పనులకు వెళ్ళాల్సి ఉండటంతో వేలాయుధం భార్యకు మాత్రం ఒక రీతిలో విచిత్రమైన మాత్సర్యం ఆ ఏనుగు మీద ఉందనేది నిజం. ఎన్నో సంవత్సరాలు గడిచినా గర్భిణి కానందుకు, ఆమె సంసారంకు అన్నపానాలు దాన్నుంచే లభిస్తున్నా, ఈ ఏనుగు విషయంలో సూక్ష్మమైన ద్వేషం ఆమెలో ప్రోది చేసుకొంది. కారునో, లారీనో, ట్రాక్టర్నో... దేన్నైనా కానీయండి... తమ భర్త గాఢంగా వాట్ని ఆలంభనం చేసుకొంటే కొంతమంది భార్యలకు కోపం వస్తది అనేది మనస్తత్వ శాస్త్రజ్ఞులకు వైజ్ఞానికంగా తెలుసట. తమలో ఉండేటి సమ్మోహనాకర్షణ శక్తికి ఇవి (భర్తలు ఆలంబనం చేసుకొన్న వాహనాలు) సవాలును ఒడ్డుతున్నట్లుగా ఆ మహిళలు భావించుకొంటారట. అటువంటి వాటిలో ఏనుగంతటి ప్రాణి, అదీ ఆడ ఏనుగు వేలాయుధంను వశం చేసుకొంటే ఆమె సహించుకోగలదా?

వేసవి వచ్చిందంటే చాలు 'మూడిగెరె'లోని మనుషులలో నూరారు రకాల తీటలు, కామ భావాలు, ద్వేషాలు, మాత్సర్యాలు కెలుకబడుతుండేవి. వేలాయుధం భార్య నుంచి వచ్చిన ఆ చెడు మాటలు, (ఆమె మనస్సులోపల) దాగున్న సుప్త భావనలు, కామకేళి విలాపాలు కారణం లేకుండానే కేవలం వేసవి తాపం, ధూళు, నిశ్చలమైన రాత్రుళ్ళ మూలంగా బయటకు దొర్లి పడినవి కదా!

వేలాయుధం భార్య మాటల నుంచి జనించిన కోపంతో రెండు లోటాల సారాయిని త్రాగకుండా ఉండుంటే, అతడి భార్య అతని మర్మానికి తగిలేటి అతని మగతనంను విమర్శించకుండా ఉండుంటే, అంకుశాన్ని పట్టుకొని ముందుకు దూకిన వేలాయుధంకు, ఆ ఏనుగుకు ఉన్న రెండు దంతాలు కనబడి ఇదేదో మగ ఏనుగు అనేది కచ్చితంగా గుర్తే అయ్యుండేది. అయితే ఏనుగు కాళ్ళ వేళ్ళ వైపుకే దృష్టిని నిలిపి రోషంతో తిట్టూ ముందుకురికిన అతడ్ని, ఆ మగ ఏనుగు తొండాన్ని పై కెత్తి మీద కొచ్చింది గుర్తేకాలేదు కదా!

## 13

కృష్ణారెడ్డిగారి తోట కంచె(పెన్సింగ్)లో ఉన్న బూరుగు చెట్టు మొదలులో ఉన్న గుంతలో నాగరాజు ఒక్కడే తుపాకి పట్టుకొని కూర్చొన్నాడు. అతను మాటు వేసిన గండి(గుంత) వేటకు ఎంతగానో ప్రసిద్ధి పొందిన మదుపు అది. అడవి నుంచి వేరే ప్రాంతాలకు సంచరించే ఏ అడవి జంతువైనా ఈ గండి మూలకంగానే వెళ్ళేది ఉంది. అడవి జంతువులు ఈ గండినుంచే వందల, వేల సంవత్సరాలు నడిచి, నడిచి సాగిపోతున్నందున ఆ గండి గట్టిపడి సిమెంట్ నేలలాగ అయ్యింది. బహుశః వందల

సంవత్సరాల వెనక తమిళనాడులోని మధుమలై నుంచి దండకారణ్యం వరకూ వలసకని పోయేందుకు అడవి జంతువులే చేసుకున్న పెద్దదారి (సులభమైంది) ఇదే కావొచ్చేమో. అడవి జంతువుల నిగూఢమైన మెదళ్ళ ప్రజ్ఞలలో దాఖలైన ఈ దారిలో ఇప్పుడు అక్కడక్కడ తోటలు, వరి మడులు, ఖనిజాన్వేషణ మొదలైన విఘ్నాలు ఆ అడవి జంతువులకు ఎదురౌతున్నవి కదా! అలాగని వాటి చిత్తాలలో (మెదళ్ళలో) దాఖలైన ఈ నకాశ(ప్లాన్) రూటును(దార్ని) అవి మార్చుకొనేది సాధ్యమేనా? ఇప్పుడూ ఆ అడవి జంతువులు ఈ దారి నుంచే తిరుగుతుండేవి.

ఏనుగు ఎంతో పెద్ద జంతువైనా జాడల్నే ఇవ్వకుండా నిశ్శబ్దంతో తిరగగలదు అనేది నాగరాజు తన ఉద్యోగపర్వంలో ఎన్నో సార్లు గమనించాడు. అందుకే అతను ఒళ్ళంతా కళ్ళుగా చేసుకొని కూర్చున్నాడు. ఇది (ఈ ఆడ ఏనుగు) సాకుకొన్న ప్రాణికావటంచేత, ఏమైనా గాని అడవి ఏనుగుకు ఉన్నంత సూక్ష్మ బుద్ధి దీనికి ఉండేది లేదు అనేది అతనిలో ఉంది.

దారిలో అప్పటికప్పుడే ఏదో అయినట్లుగా చప్పుడైంది. ఉలికిపడిన నాగరాజు తుపాకి పట్టుకొని చుట్టూ చూస్తుండగా చీకట్లు కమ్ముకుంటున్న ఆ వేళలో రామప్ప తుపాకి పట్టుకొని పరిగెత్తుకొంటూ "ఏనుగు కంచెను దాటి పోయింది సార్" అంటూ అతని వద్దకు  వచ్చాడు.

నాగరాజు ఉడిగిపోతూ "నువ్వేమి గాడిదలను కాపలా కాస్తున్నావా? షూట్ చేసేందుకు ఏమి అడ్డొచ్చింది నీకు?" అంటూ రేగిపోయాడు.

"చంపే ఉండాల్సిందా?" భయంతో అన్నాడు గార్డైన రామప్ప.

"చేతిలో తుపాకీని పెట్టుకొన్నావో లేకపోతే తుమ్మకట్టేనేదైనా పట్టుకొని ఉన్నావో బేవకూఫ్" అంటూ ఉరిమిపడ్డాడు నాగరాజు.

రామప్ప అవాక్కైయ్యాడు. అతనికి ఏనుగును చంపాల్సిందేనని నాగరాజు తీర్మానించుకొంది తెల్వనేలేదు. ఊరికే ఆత్మ రక్షణకోసమని తుపాకిని చేతిలో పెట్టుకొని ఈ ఏనుగే అన్ని గొడవలకు కారణమౌనో కాదో అనే దాన్ని కనుగొనేందుకు నాగరాజు వచ్చి ఉండొచ్చని ఊహించాడు రామప్ప. నాగరాజు నుంచి వచ్చిన మాటలు అతనికి పిచ్చి మాటలులాగ కనబడినవి. "ఏమిటి సార్ మీరు చెప్పేది? రెండు మూడు ఏనుగులు ఉన్నట్లుగా కనబడింది. ఈ తుపాకీతో వాట్ని పేల్చి, వాటికేమైనా సంగం సగంగానే తూటాలు తగిల్తే నాగతేంటి?" అన్నాడు భయంతో రామప్ప.

"ఛూత్... నీ అంతటి భయస్తుడ్ని పిలుచుకొని వచ్చింది నా నుంచి తప్పే? ఏ దిక్కుకు వెళ్ళినవి అవి. అదన్నా సరిగా చెప్పు?" అన్నాడు కోపంతో నాగరాజు.

కృష్ణారెడ్డిగారి తోట వెనుకన చీకట్లో ఇంకా నల్లగా, కర్రిగా వ్యాపించిన పర్వత పంక్తులను, అడవిని చూపించుతూ ఆ దారిలో వెళ్ళినవని నాగరాజుకు చెప్పాడు రామప్ప.

నాగరాజు ఆలోచించాడు. అతనికి ఒక క్షణం ఈ ఏనుగు మీద ద్వేషాన్ని సాధించేది అర్థహీనంగా అన్పించింది. అయితే మరుక్షణమే అతడి శత్రువుల ముఖాలన్నీ ఒక్కొక్కటిగా మనస్సులోకి చొరబడ్డాయి. మరలా నాగరాజుకు కోపం ఉప్పొంగింది.

జతగా తనూ వస్తానని చెప్పిన గార్డు రామప్పతో "నేను వచ్చేవరకూ నువ్విక్కడే పడి ఉండు" అని ఊస్తూ తుపాకీని పట్టుకొని అతను చూపించిన దిక్కువైపుకు పరిగెడ్తూ రామప్ప కళ్ళెదురే చీకట్లో కరిగిపోయాడు. అదే చివరిసారిగా రామప్ప నాగరాజును చూసింది.

14

కృష్ణారెడ్డి గారి ఏనుగుకు జతగా మరికొన్ని ఏనుగులు ఉన్నవా? అవి అడవి ఏనుగులేనా? నాగరాజును అవి చంపినవా? అతడి శవం ఏమైంది? ఈ ప్రశ్నలకు ఎవరూ సరైన సమాధానాల్ని కనుక్కొని ఇచ్చేందుకు ప్రయత్నించలేదు.

మరుదినం ఉదయాన ఏనుగు నుంచే తొక్కించుకొని మాంసపు ఉండగా ఐన వేలాయుధం శవాన్నే నాగరాజు శవంగా చెప్పి పోలీసోళ్ళు కేసును క్లోజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే వేలాయుధం భార్య గోల పెట్టూ అంకుశాన్ని, బట్టల్ని ఋజువుగా చూపెట్టి అరుస్తుండటంతో పోలీసోళ్ళ ప్రయత్నాలకు బ్రేక్ పడింది.

"అడవి ఏనుగుల వెనక వెంబడిస్తే బతుకు అనేది ఉంటదా? రామప్ప అడవి ఏనుగుల జతగా ఆ ఆడ ఏనుగు ఉన్న దాన్ని చూసాను అని చెప్పిన మీదటా నాగరాజు ఆ వైపుకే వెళ్ళిందాన్ని చూస్తే అతనికి బుద్ధి కంట్రోలులో లేదనేది కనబడుతుందికదా" అని కొంతమంది అనుకోసాగారు.

వెటర్నరి స్టాక్‌మన్ పుట్టయ్య "బుద్ధి స్థిమితంలో లేకుండా ఉన్నది ఏనుగుకు మాత్రమే. మావుటోడ్ని చంపింది చూస్తే దానికి పిచ్చి కుక్కకాటు గ్యారంటిగా పడిందేమో" అంటూ తన వాదాన్ని సమర్థించుకొన్నాడు.

కొంత మందైతే, సార్వజనికుల సభలో జరిగిన అవమానాన్ని (ఏనుగును కంట్రోలు చేయలేదు అని అన్నందున) సహించుకోలేక నాగరాజు ఆత్మహత్యను చేసుకొన్నాడని చెప్పుకోసాగారు.

ఏనుగుతో పిసుకించుకొని, విసిరి వేయించుకొన్న మాంసం ఉండ తన మొగుడుదేనని గుర్తించి గొల్లుమంటూ ఏడుస్తూ కూర్చొన్న వేలాయుధం భార్య, పోలీసోళ్ళు పంచనామాకని రాగా గట్టిగొంతుతో కుర్రో మొర్రో అంటూ ఏడుపును చేయసాగింది.

బహుశః తనకైన భయంకర అన్యాయంను సర్కారోళ్ళకు తెలుపుకొంటే తనకేమైనా పరిహారం దొరకొచ్చేమోనని ఆమె ఆలోచించుకొందో ఏమో? పోలీసోళ్ళు అడిగిన ప్రశ్నలకు గుండెను బాదుకొంటూ గట్టి ధ్వనితో చెప్పసాగింది. తనకు సంతానం కలగనది, తనేమో వేలాయుధం కొట్టంలో పడుకొనేందుకు బయల్దేరినప్పుడు పలికిన మాటలు, వేలాయుధం ఏనుగు కాలి వేళ్ళకు అంకుశంతో గుచ్చుతానని చెప్పింది ఇలాగున అవసరమైంది, కానిది అంతట్ని చేర్చి చెప్పసాగింది. మధ్య మధ్యలో కృష్ణారెడ్డి గారి ఏనుగుకూ శాపాల్ని పెట్టింది. ఆమె ఏడుస్తూ చెప్తున్న దాన్ని పోలీసులు రాసుకొంటూ నిలబడింది ఒక ప్రహసనం లాగ కనబడింది నాకు. నా స్నేహితుడైన ప్రకాశ్ స్థల పరిశీలన చేస్తూ ఏనుగు దంతం నేలకు తగిలి గడ్డపారతో త్రవ్వినట్లుగా మన్ను తొలగించ బడినదాన్ని చూపుతూ ఇది కృష్ణారెడ్డి గారి ఏనుగు దుష్కృత్యం కాదని నా చెవిలో ఊదాడు. వేలాయుధం భార్య నుంచి వచ్చిన మాటలు మరియు ప్రకాశ్ విశ్లేషణను విన్న మీదట నాకు నిన్న రాత్రి అక్కడేమి జరిగియుండొచ్చు అనే స్పష్ట చిత్రణ మదిలో నాటింది. అయితే మేము దాన్ని ఎవరి వద్దా చెప్పేందుకు వెళ్ళలేదు. అందరూ కృష్ణారెడ్డి గారి ఏనుగు నుంచి అయిన ఘటనల వరసను తమలో తమకు తోచినట్లుగా విశ్లేషించుకొంటూ దీన్లో కూడా ఏదో నీతిపాఠం ఉండొచ్చేమోనని భావిస్తుండగా, మేమెందుకు (నేను, ప్రకాశ్) మధ్యలో జొరబడేది అని అన్పించింది.

వేలాయుధం అవసానం(చావు) ఎలాగైందని స్పష్టం అయిన తర్వాత, పోలీసుల పీకలాటంకు వచ్చింది నాగరాజుడి అంతర్ధానం. నాగరాజుడి అంతర్ధానం చావో, హత్యో, ఆత్మహత్యో ఏదైనా ఒకటైయుంటే అందరూ చేరి అయ్యో పాపం అంటూ కన్నీరును కురిపించి తిథి శాస్త్రాన్ని చేసి చేతిని కడుక్కొనేవాళ్ళు. జనాలు నూటెనిమిది రకాలుగా నిర్లక్ష్యపు ఊహాపోహల వెనకకే వెళ్ళి వెతికినా నాగరాజుడి నిగూఢమైన చావు ఊరోళ్ళకు అర్థమే కాలేదు. మొదటగా కృష్ణారెడ్డిగారి ఏనుగే అతడ్ని దుర్గమమైన అడవిలో ఎక్కడో ఒక చోట చంపి నేలలోకి నెట్టి త్రొక్కియుండొచ్చని అనుమానించారు. అలాగే అయ్యుంటే ఆ ఏనుగు నిమిత్తం నడిచిన అన్ని సంఘటనలకు ఒక అర్థం స్ఫురించేదేమో. పోలీసోళ్ళు అడవినంతా గాలించి తుపాకైతే దొరికింది గాని నాగరాజు శవం దొరకలేదని పంచనామా రాసుకొన్నారు. తుపాకి దొరికింది 'మూడిగెరె' నుంచి పదిహేను కిలోమీటర్ల దూరంలో. మళ్ళా జనంలో ఊహాపోహల దిక్కులు బదలీ అయ్యి నాగరాజుకు చెందిన తుపాకి అక్కడి వరకూ చేరింది ఎలాగున? అనే ప్రశ్నలు మొదలయ్యాయి.

బాధ్యతలే లేని జనాలలోని మాటలలో నిజం ఏమిటి? అబద్ధం ఏమిటి? అనేది వేరు చేసేది కాలేదు నాకు. నాగరాజులో అప్పటికప్పుడే మనస్సు పరివర్తనం కలిగి ఆ

తుపాకిని కాలువలోకి విసిరేసి ధర్మస్థళంకు బస్సును ఎక్కాడని, తలను గొరిగించుకొని ధర్మస్థళ క్షేత్రంలోనే తిరుగుతున్న దాన్ని తాము కళ్ళారా చూసామని కొంతమంది చెప్పగా, గార్డు రామప్ప ఈ వార్తలు నిజం అవ్వొచ్చని ధర్మస్థళంకు వెళ్ళి గుండు గొరిగించుకొన్నోళ్ళ వెనుక తరచి తరచి వెంబడించి చూసి వచ్చాడు తన సాధైన నాగరాజు కోసమని.

కొంతమంది అయితే నాగరాజు ఏనుగును వెంబడిస్తూ అడవి దారిలో తిరుగుతుండగా అతని ఎదురుగా గంధపు చెక్కల స్మగ్లర్ గంగాధరుడి కారు వస్తుంటే, ఆ కారుకు చేతిని అడ్డంగా పెట్టి వెనకాముందు చూడకనే ఆ కారులో కూర్చుని ఏనుగుకని కారును వెళ్ళమని ఆజ్ఞను చేసాడని, నాగరాజును ఆస్మగ్లర్ల గ్యాంగే ఖూనీ చేసి శవాన్ని అదృశ్యం చేసారని చెప్పుకోసాగారు.

నాగరాజుకు చెందిన తుపాకి చిక్కి శవం దొరకనిదాన్ని చూస్తే ఇది ఏనుగు నుంచి జరిగిన పని కాదని నాకు, ప్రకాశ్‌కు అన్పించింది. అతని తుపాకి 15కిలోమీటర్ల దూరంలో దొరికినదాన్ని మరియు అతను స్మగ్లర్ల కారును ఎక్కి ఉండొచ్చనే వదంతులను విన్న మేము గార్డు రామప్పకు ఈ విషయాన్ని తెలిపాము.

అయితే రామప్పతో ఈ సమాచారాన్ని చెప్పగా, మాకన్నా అతనికే ఈ విషయం మీద ఎంతో ఎక్కువగా తెల్సినోడిలాగ మాకే పూర్తి సమాచారాన్ని తెలిపాడు.

నాగరాజు గంగాధరంకు చెందిన గ్యాంగ్ వాళ్ళ కారును ఆపి లోన ఏముందోనని చెకింగ్ చేసేందుకు తొంగి చూచాడట. లోనున్న ఒక కేడీగాడు నాగరాజు తలను బయటకు పోనట్లుగా జుట్టును పీకుతూ గొంతును లాగుతూ కారుకున్న గాజు అద్దాల్ని పైకి లేపి గొంతును బిగించినట్లుగా చేసాడట. కిటికీలో గొంతు చిక్కుకొని నాగరాజు విలవిలా కొట్టుకుంటుండగా కారు 'చార్మడిఘాట్' వైపుకు ఉరుకులు పెడ్తుంటే, 'మరెగెద్ద' దగ్గర నైట్‌బస్సు కోసం కాచుకొంటూ నిలిచిన కొంతమందిలో ఎవరో ఒకడు కారు బయటకు, లోనకూ చేరకుండా గిలగిలా కొట్టుకొన్న దాన్ని చూచారని గార్డు రామప్ప మాతో చెప్తూ "దొంగరవాణాను చేసేవాళ్ళు దేనికీ భయపడరు... వాళ్ళను ఎదుర్కొనేది ప్రాణాలతో చెలగాటం ఆడినట్లుగా ఉంటదని మేమెంతగా మొత్తుకొన్నా వినలేదు నాగరాజు... పైపెచ్చు మా నిజాయితీని ఈ కాలంలో పైనున్నోళ్ళు ఎవరు గుర్తిస్తారో మీరైనా చెప్పండి" అంటూ మాతో విషాదంగా అన్నాడు రామప్ప.

బాధతో ఉన్న నాగరాజు కుటుంబం వాళ్ళకు ఈ రీతిగా గాలిలో తేలాడుతున్న వార్తలను విని వారు ఎంతగా కలత చెందుతారోనని లెక్కించకనే జనం ఏవేవో మాట్లాడుకోసాగారు.

డిపార్ట్‌మెంటోళ్ళు దినపత్రికలలో అతని ఫోటోను అచ్చువేయించి, ఇంట్లోని వాళ్ళు,

పై అధికార్లు, మరియు ఊర్లోని జనం అందరూ నీ కోసం నిరీక్షణలో ఉన్నారని, నీ విరుద్ధంగా ఏమి చర్యలు, షోకాజ్ నోటీసులు లేకపోతే తనిఖీ నడిచేది లేదని ఈ మనవిని చూసిన తక్షణమే ఎక్కడున్నా తిరిగి రావాలని ఒక పెద్ద ప్రకటన ఇచ్చి ఈ రోజుగాకపోయినా రేపైనా నాగరాజు రావొచ్చని ఎదురు చూడసాగారు.

కృష్ణారెడ్డి మాత్రం ఆ ఏనుగు మరలా తన దగ్గరకు (ఊర్లోకి) తిరిగివస్తే ఏమిటయ్యా కత అనే కలవరంతో రోజుల్ని గడుపుతున్నాడు.

(సమాప్తం)

(కన్నడ భాషలో 'కృష్ణే గౌడర ఆనె' అనే ఈ కథను రచించినవారు దివంగత శ్రీ కె.పి.పూర్ణచంద్ర తేజస్విగారు. వీరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నా, హఠాత్తుగా 05-04-2007న ఇంట్లోనే గుండెపోటు వలన మరణించినారు. వ్యవసాయాన్నే ముఖ్యవృత్తిగా చేసుకొని, అప్పుడప్పుడు రచనలను చేస్తుండేవారు. తెలుగులో బమ్మెరపోతన సాహిత్యకృషిని, వ్యవసాయకృషిని నమ్మినట్లుగానే తేజస్విగారు తన జీవితకాలం మొత్తం ఈ రెండిటికే అంకితమయ్యారు. తేజస్విగారికి తండ్రిగారైన కు.వెం.పు.గారు కన్నడ భాషలో రాష్ట్రకవిగా, భారత ప్రభుత్వం నుంచి జ్ఞానపీఠ ప్రశస్తి పురస్కారాన్ని పొందియున్నారు. ఖ్యాతిగాంచిన కు.వెం.పు.పుత్రుడిగా గుర్తించుకొనేందుకు ఇష్టపడక బెంగళూరు, మైసూరు, ధారవాడ్ మొదలైన నగరాలలో ఉండి కాలాన్ని గడిపేందుకు ఇష్టపడక, తన స్వస్థలం నుంచి దూరంగా జరిగి, 'మూడిగెరె' అనే చిన్న పట్టణం చెంత బీడుభూమిని కొని, దాన్ని సుందరమైన, సంపద్భరితమైన తోటగా మలిచింది నేను ఖుద్దుగా చూచియున్నాను.

(వ్యవస్థను(సంఘంను) సాయదంతె మాడువ కృషియే వ్యవసాయ) వ్యవస్థను చావనీయకుండా చేసేదే వ్యవసాయం అనేది వీరి నుంచి మనకు కనబడగలదు. అద్భుతమైన కథలను ముఖ్యంగా తన ముందున్న గ్రామీణుల ఇతివృత్తాలనే వీరు కథలకు ఎన్నుకోవటం అదెంతో ముదాహం మనందరికి. ఒక శతాబ్దంలోని అత్యుత్తమ కన్నడ కథలలో వీరి కథలు ఎన్నో గుర్తించుకోబడినందున ఈ కథను నేను అనువదించటమైనది. 'రసవే జనన... విరసవే మరణ... సమరసవే జీవన సమర' అనే జనపద మాటలను నమ్మి జీవితాన్ని గడిపిన పూర్ణ మహోదయుడు వీరు. 08-09-1938లో శివమొగ్గ జిల్లాలోని కుప్పళ్ళిలో జన్మించారు.

# ఆత్మకూరులోని పోస్టాఫీసు

కొత్తగా ప్రారంభించబడిన ఆత్మకూరులోని పోస్టాఫీసులో టెంపరరీగా పోస్ట్‌మాస్టర్ డ్యూటీ చేస్తున్న బోబణ్ణ ఇప్పుడు అత్యంత అసంతుష్టుడిగా కష్టాల కొలిమిలో చిక్కుబడిపోయాడు. మొదలు అతను ఆత్మకూరులోని మోతుబరి ప్లాంటరైన అలీజాన్ సాహెబ్‌గారి తోటలో గుమాస్తాగా ఉండేవాడు. పోస్టాఫీసు ఆత్మకూరులో కొత్తగా తెరవబడినప్పుడు బోబణ్ణ ఉదయంలో ఒక గంట, సాయంకాలంలో ఒక గంట టెంపరరీగా పోస్ట్‌మాస్టర్ డ్యూటీ చేసేందుకు ఒప్పుకొన్నాడు. బోబణ్ణ ఒప్పుగోకుంటే ఆత్మకూరుకు పోస్టాఫీసు వచ్చేది సాధ్యమే అయ్యుండేది కాదు. ఎందుకంటే అక్కడ ఇక ఎవరికీ ఇంగ్లీష్ అక్షరాలు తెల్వవు కదా! అలాగే ఇంగ్లీష్ భాష తెల్సినోడెవడూ ఆ పల్లెకు అదంత తక్కువ జీతంకు వచ్చి ఉద్యోగం వెలగబెట్టేందుకు తయారైలేరులే! బోబణ్ణ ఒప్పుకొన్న మీదట అతనుండే ఇల్లరికం ఇల్లే టెంపరరి పోస్టాఫీసుగా రూపాంతరం చెందింది. ఇందుచేత పోస్టాఫీస్ ప్రారంభించబడిన కొన్ని రోజులలోనే బోబణ్ణ పోస్టాఫీసులోని అవిభాజ్య అంగమయ్యాడు.

పోస్టాఫీసు ప్రారంభమైంది. అందరూ బోబణ్ణను పోస్ట్‌మాస్టరు గారు అని గౌరవంగా సంబోధిస్తుండేవారు. బోబణ్ణలో తానొకడే ఢిల్లీ సర్కారు (కేంద్ర ప్రభుత్వం)తో సంపర్కాన్ని పొందిన ఇండియన్ అనే గర్వం తొణకిసలాడుతుండేది. బోబణ్ణ చేయాల్సి ఉన్న ఎన్నో పోస్టాఫీసు పనులకు ఎస్.ఎస్.ఎల్.సి.(S.S.L.C) వరకూ లభించిన ఇంగ్లీష్ భాష సహాయం సరిపోనట్లుగా ఉంది. అందుచేత అతను ఒక పాతదైన ఇంగ్లీష్ – కన్నడ భాషా నిఘంటువు (మనకు తెలుగులో శంకర నారాయణ డిక్షనరి ఉన్నట్లుగా)ను ఖరీదించాడు. బోబణ్ణ అత్త ఇంట్లోనే ఇల్లరికపు అల్లుడిగా ఉండేవాడు. అతని అత్తైన మాచమ్మ, భార్య కావేరి... అలీజాన్ సాహెబ్‌గారి ప్లాంటేషన్ (తోట)లో ఎంతోకాలం నుంచి పనులు చేసుకొంటూ వస్తున్నారు. బోబణ్ణ సకలేశపురం (హాసన్ జిల్లాలోని తాలూకా కేంద్ర పట్టణం)కు దగ్గరుండే కొడలిపేట అనే గ్రామంకు చెందినోడు. అతను ఎస్.ఎస్.ఎల్.సి. పాసైనా ఉద్యోగం సద్యోగం లేక పోకిరీగా తిరుగుతుంటే, బోబణ్ణకు అత్తైన మాచమ్మ అతడ్ని కనుగొని ఇంటికి తోలుకొచ్చి కూతురుకు జతగా లగ్నంచేసి ఇల్లరికపు అల్లుడిగా ఇంట్లో అట్టిపెట్టుకొంది. చదివిన పోరడని అలీజాన్ సాహెబ్ వద్ద మొరపెట్టుకొని ఒక గుమాస్తా ఉద్యోగం ఇప్పించింది. బోబణ్ణకు తల్లి – తండ్రి ఎవరూ లేరు. ఇద్దరు అన్నలు మాత్రం ఉన్నారు. బోబణ్ణ అత్త ఇంటికి ఇల్లరికపు అల్లుడిగా

వెళ్తానని చెప్పినప్పుడు అన్నలు సంతోషబడి మరోమాట ఎత్తకనే ఒప్పుకొని సాగనంపారు. స్వభావతః మంచోడిగానే ఉండే బోబణ్ణ పనిపాటాలేక కొడలిపేట గ్రామంలో జులాయిగా తిరుగుతుండేవాడు కదా! ఇప్పుడు వివాహమై ఉద్యోగం కూడా దొరికినందున ఈ పోకిరిగా తిరిగే ఆట సంపూర్ణంగా నిల్చిపోయింది. గృహస్థుడిగా సుమారు మూడు నాలుగు సంవత్సరాల వరకూ నెమ్మదితనంతో కాలాన్ని గడిపిన బోబణ్ణ విధి వక్రించి ఇప్పుడు అత్యంత అసంతుష్టుడిగా దుఃఖం మడుగులో ఉన్నాడులే!

ఎందుకు దుఃఖం మడుగులో ఉన్నాడనేది అతనికి తెల్వనట్లుగా ఉంది. సంకష్టాలకు అతను కారణం కనుగొనేది అటుండనీయండి; అసలు ఆ సంకష్టాలనేవి ఏమిటనేది అతనికి అర్థం అయి లేదుకదా!

బోబణ్ణ పోస్ట్‌మాస్టరుగా పని చేస్తున్నప్పుడు ఒక రోజున అలిజాన్ సాహెబ్‌గారి కొడుకుకు వచ్చిన ఒక లెటర్‌ను దొంగిలించాడు. తను చేసిన ఈ కృత్యం నుంచి పోస్టాఫీసుకు సంబంధించిన ఏదైనా దెయ్యమో, దేవుడో కోపగించుకొన్నారేమోనని ఒకొకసారి ఆలోచన చేస్తుండేవాడు.

మంగళూరులో చదువుతుండే అలిజాన్ సాహెబ్‌కు కొడుకైన అజీజ్ సెలవలకని స్వగ్రామంకు వచ్చినప్పుడు ఎవరో స్నేహితుడొకడు అతనికి ఒక కవర్‌ను పోస్ట్ చేసాడు. బోబణ్ణలో ఆ కవరేంటో అనే ఒక కుతూహలం ఆరంభమైంది. మొదలు డబ్బేమైనా ఉండొచ్చేమో ఆ కవర్‌లో అని శంకించాడు. అయితే చివరికి అదొక ప్రేమ పత్రం కావచ్చనే అనుమానం అతనిలో జనించింది. బోబణ్ణ అప్పటివరకూ కూడా కావేరితో తప్పితే వేరెవరితోనూ ఒక ప్రేమ సల్లాపం చేసియుండలేదు. అంతేగాకుండా పెళ్ళైన తర్వాత కూడా ఒకే ఒకరోజు భార్యతో విరహ తాపాల నుంచి వ్యవహరించి ఉండలేదు. అత్త కూడా ఉండే ఆ ఇంట్లో, బోబణ్ణకు అటువంటి వాటికి అవకాశాలు ఎంతో తక్కువగా ఉండేవి. బోబణ్ణకు అర్ధాంగిలోని నగ్న స్పర్శ సౌఖ్యం దొరికినా, ఏ వేళా వెలుతురులో ఆ స్పర్శ సౌఖ్యాన్ని కనుగొన్నదే లేదు. అజీజ్‌కు వచ్చిన కవర్ ప్రేమ పత్రం కావచ్చనే సంశయం బుర్రలోకి దూసుకొచ్చిన తక్షణమే బోబణ్ణకు కుతూహలం తలమీదకు ఎక్కి కూర్చుంది. హృదయం దవదవగా కొట్టుకోసాగింది. ఆ కవర్‌ను కాజేసి జేబులో వేసుకొన్నాడు. ఆ రోజంతా బోబణ్ణ నడవడిక ఒక తరహాగా అయ్యింది. ఎన్నోసార్లు దాన్ని బట్వాడా చేయాలని యోచించాడు. కవర్ను చించి చూస్తే మరికదాన్ని ఎప్పటికీ బట్వాడా చేసేందుకు అసాధ్యమౌతదని భయపడి దాన్ని చించకనే, బట్వాడా చేయకనే ఏదో ఒక ఆందోళనా పథంలో కూరుకుపోయాడు.

బోబణ్ణ భార్యపేరు కావేరి కదా! కావేరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. రెండో కాన్పు అయిన పిమ్మట కుటుంబ బాగోగులలో మునిగిన కావేరి ఇష్టపడినప్పుడు మాత్రం

ఎస్టేట్ పనులకు వెళ్తుండేది. మాచమ్మ ఒకతే సతతం తోటపనికి వెళ్తుండేది. బోబణ్ణలోని ప్రస్తుత స్థితిని సూక్ష్మంగా గమనించిన కావేరిలో ఏదో ఒక సంశయం ఆరంభమై మనియార్డరు డబ్బునేమైనా స్వంతానికి ఉపయోగించుకొన్నాడా అని భయపడింది. ఒకసారి బోబణ్ణ మనియార్డరు నుంచి ఒక రూపాయి స్వంతానికి ఉపయోగించుకోగా అదొక పెద్ద రాద్ధాంతంగా అయ్యింది. బోబణ్ణ స్వంత జీతం నుంచే ఆ రూపాయి చెల్లించి జనం ఎదురు అవమానాన్ని అనుభవించాడు. అందుచేత బోబణ్ణ ఎస్టేట్‌లో గుమాస్తా పనికి వెళ్ళినప్పుడు, పోస్టాఫీసు దగ్గర ఎవరు తచ్చాడుతున్నా మీకేమైనా మనియార్డరు వచ్చేదుందా అని అందర్నీ గుచ్చి గుచ్చి అడుగుతుండేది కావేరి.

ఐదారు రోజులు గడిచిన తర్వాత మరిక ఆ కవర్ను బట్వాడ చేస్తే అప్పుడు ఆ నిధానద్రోహంకు అనుమానం క్లైంట్ నుంచి వస్తదని భావించిన బోబణ్ణ మరి ఇకదాన్ని చించి చదివేందుకు నిశ్చయించుకొన్నాడు. ఆ రోజు తోటకు (ఎస్టేట్‌కు) వెళ్ళిన అతను ఏదాన్నో చూడాలి అన్నట్లుగా కూలీలు కనబడని ఒక పెద్ద వృక్షం చాటుకు వెళ్ళి దాన్ని చించి చూసాడు. ఆ కవర్ లోపల ఒక ప్రింటెడ్ కార్డ్ మాత్రం ఉంది. ఆ కార్డ్ మీద ఉర్దు లిపిలో ఏమేమో రాసియుంది. బోబణ్ణకు నిరాశైంది. ఆ కవర్ గురించి ఏమేమో ఇప్పటివరకూ కల్పనల్ని చేసుకొన్నందుకు తనమీద తనకే కోపం వచ్చి అసహనం చెందాడు. అంతలోపే ఆ ప్రింటెడ్ కార్డ్‌ను పట్టుకొన్న అతను దాన్లో ఉన్న మరొక పార్శ్వంను తిప్పాడు. బోబణ్ణకు ఆ కార్డ్ వెనక నడుంవరకూ నగ్నంగా ఉన్న నీలికనుల సుందరి చిత్రం ఒకటి కనబడింది దేదీప్యమానంగా. ఆ సుందరిలోని గులాబి రంగు శరీరం, గుండ్రంగా పెద్దవిగా ఉన్న పరిపూర్ణ కుచాలు (వక్షోజాలు), దొరసానిలాగ ఉన్న ముఖం...వీటన్నిటినీ చూసిన బోబణ్ణ ఆశ్చర్యంతో విస్తుబోయాడు. కొంచెంసేపు ఆ ఫొటోలోనే తల్లీనుడైన అతను, ఆ తర్వాత తక్షణమే ఎచ్చరికను పొంది, దాన్ని జేబులో భద్రంగా దాబెట్టుకొని పనికి హాజరైయ్యాడు. డ్యూటీ చేసేచోటుకు వెనుదిరిగి వచ్చిన బోబణ్ణలోని సిగ్గు ముఖాన్ని చూసిన పనోళ్ళందరూ చకితులైయ్యారు. అయితే బోబణ్ణకు ఆ కవర్ లోపలున్న నిగూఢత బట్టబయలైనందుకో ఏమో నిధానంగా తన ఉద్విగ్నతను కంట్రోల్‌లోకి తెచ్చుకొన్నాడు. చేయాల్సి ఉన్న డ్యూటీలోని వేగంలో ఉద్విగ్నతను మరిచేందుకు ప్రయత్నించాడు.

ఆత్మకూరులోని పోస్టాఫీసులో సరైనంతగా పనేమి (వర్క్) లేదు. అందుచేత హెడ్ పోస్టాఫీసు నుంచి సరైనంతగా పోస్టల్ సేవా వినియోగం లేనట్లైతే ఆ ఊరి పోస్టాఫీసును మూయాల్సి ఉంటదని బోబణ్ణకు ముందస్తు ఎచ్చరిక నోటీస్ వచ్చింది. బోబణ్ణ అప్పుడు అందుకని విశేష శ్రద్ధ వహించి చుట్టుపక్కలుండే పల్లెలకు వెళ్ళి తమ పోస్టాఫీసు

ముఖాంతరమే వ్యవహారాల్ని నిర్వహించుకోండని, సేవల్ని ఉపయోగించండని జనంకు మనవి చేసుకొన్నాడు. ఈ ప్రచార దశ నుంచి చుట్టుపక్కల పల్లెలలో ఉండే నిరక్షరాశుల తరుపున ఉత్తరాల్ని రాసేది మరియు వాళ్ళకు వచ్చిన పత్రాల్ని చదివి వినిపించేది చేయాల్సి వస్తుంది. ఈ దశ నుంచి అతనికి చుట్టుపక్కల ఉండే పల్లె జనంకు సంబంధించిన అన్ని వ్యవహారాలు మరియు వాట్ని నిర్వహిస్తుండేటప్పుడు ఎన్నోసార్లు బోబణ్ణ వాళ్ళ వ్యవహారాల్ని నియంత్రిస్తూనూ ఉంటుండేవాడు. ఈ విధంగా పోస్టాఫీసులోని వ్యవహారాలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూ పోసాగగా అతనిలో మనఃశాంతి కరువైంది.

బోబణ్ణ తన మనసులోని అశాంతికి, కిరికిరికి కారణాలు ఏమిటని అనేకసార్లు ఆలోచించాడు. ఈ పాడుబడ్డ జన సందడితో ఉన్న పోస్టాఫీసే తనలోని అశాంతికి మూలమో లేకపోతే అజీజ్‌కు వచ్చిన ఆ నగ్న సుందరి చిత్రమో అని ఆలోచించాడు. అదొక అనిష్టమైన చిత్రమని ఆ ప్రింటెడ్ కార్డ్‌ను అటెటో దూరంగా విసిరేద్దామని ఆలోచించాడు. దాన్ని భద్రంగా దాబెట్టుకొన్న రోజు నుంచి అప్పుడప్పుడు దాన్ని బయటకు తీసి చూస్తూనే ఉండేవాడు. ఆ నగ్నసుందరి కుచాలు (స్థనాలు), మనోహర నయనాలు మొదలైన వాట్ని చూసినప్పుడల్లా దాన్ని విసిరేయాలనే నిర్ణయం బోబణ్ణ నుంచి మాయమై పారిపోతుండేది. ఈ చిత్రానికి, ఇప్పుడు నాలో జనించిన విసుగుకు ఏమి సంబంధం అని తర్కించి దాన్ని (ఆ ప్రింటెడ్ కార్డ్‌ను) మడిచి దాబెట్టుకొనేవాడు.

పాఠకులారా ముందే చెప్పానుకదా బోబణ్ణ స్వభావతః చెడ్డోడేమి కాదని! అతడు ఆ చిత్రాన్ని చూసి ఉద్రేకితుడై వేశ్య కొంపకు వెళ్ళేది చేయలేదు. మరలా ఏ స్త్రీ మీద అన్యాసక్తుడిగానూ కాలేదు. అయితే తన అర్ధాంగి కావేరిని చూసినప్పుడల్లా అతనికి నిజంగానే మన్మథతాపం కావెక్కుతుంది (ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది). స్త్రీ మూర్తిలోని నగ్న స్వరూపంలోని అనంత సాధ్యతల్ని భార్యైన కావేరి ముద్దు వదనం మీద, రూపం మీద రచించుకొంటుండేవాడు.

ఇద్దరు పిల్లల తల్లైన కావేరికి బోబణ్ణలోని ఇప్పటి చేష్టలు, చర్యలు సిగ్గుపడేటట్లుగా చేయసాగినవి. పాప మొదటి సంతానంగా ఒకింత పెరిగి పెద్దదైనందున సిగ్గుతోపాటు భయమూ కావేరిలో అవుతుండేది. ఒకసారి బోబణ్ణ కావేరిని ముద్దుపెట్టుకోవాలని పట్టుకొన్నప్పుడు, ఆమె భయంగా అటు ఇటు ఉన్న కిటికీలను, సింహద్వారాన్ని చూస్తూ మొగుడి కబంధ బాహువుల్నుంచి తప్పించుకొనేందుకు పెనుగులాడింది. బోబణ్ణ తన బాహువుల పట్టును సడలించినప్పుడు కావేరి కొంచెం కోపంగానే “ఇలాగెందుకు రతి కార్యానికని పగటిపూటే పీడిస్తున్నారు” అంటూ తూలనాడింది. ఎందుకు తననుంచి ఈ చేష్ట అని బోబణ్ణ ప్రీతి పలుకుల నుంచి వివరించలేకపోయాడు కదా! మొత్తానికి

గతకాలంలోని పోకిరి, తుంటరి చేష్టలు బోబణ్ణలో మరలా జొరబడి విజృంభిస్తున్నవేమో అని కావేరి నిజంగానే అనుమానించసాగింది.

మాచమ్మ ఎన్నోసార్లు బోబణ్ణలోని ఈ విధమైన కామ చేష్టల్ని సూక్ష్మంగా గమనించింది. తను ముట్టు ఉడిగిపోయి వయస్సైన వృద్ధురాలినని, బోబణ్ణ తన పెద్దరికాన్ని గౌరవించాలని ఆమె భావిస్తుండేది. మాచమ్మ, భర్త మరణానంతరం పసికూనైన కావేరిని ఏకాకిగా శ్రమించి సాకింది. దానికన్నా మిగులుగా కావేరి వివాహమైన తదుపరి భర్త మాటనే పరిపాలిస్తూ, అతడ్ని సుఖ సాగరంలో సంతోషబెడ్తూ వేరే కాపురంగా వెళ్ళిపోతే, ఈ వయోభారంలో తనేమి చేసేదుంటది అనేభయం, దిగులు ఆమెలో ఉంటుండేది. అందుచేత మొదలు మొదలు కావేరికి వివాహం చేసేందుకు మాచమ్మలో ఇష్టంలేదు. అయితే ఇరుగుపొరుగోళ్ళ మాటలకు భయపడి మరియు ప్రాయంకు వచ్చిన కావేరే అడ్డదారి (పక్కదారి) పట్టితే... ఓరినాయనో ఏమి గతి అనేభావం కలిగి బెదిరిపోయి కావేరికి సరైన వరుడ్ని వెతికేందుకు శ్రమించింది. బోబణ్ణకు తల్లి – తండ్రి లేక కౌమార దశలో ఉన్నందున మరియు అతను ఆ కుటుంబంలో కనిష్ఠుడైనందున మాచమ్మ ఇంటికి ఇల్లరికపు అల్లుడిగా వచ్చేందుకు ఒప్పుకొన్నందున అతనే కావేరికి అనుకూలుడైన వరుడిగా మాచమ్మ కనుగొంది. అయితే ఆమె సూక్ష్మంగా కావేరి మీద ప్రీతిని మరియు తనమీద గౌరవభావం... రెండిట్నీ జతజతగా వృద్ధి చెందేటట్లుగా చూసుకోసాగింది. తన ఇంటిని ఎల్లప్పుడూ ఒక విధమైన గాంభీర్యంతో ఉండే ఇల్లుగా పూజలు వ్రతాలలోనే మునిగి ఉండేటట్లుగా చేసుకొంటూ బోబణ్ణ నుంచి హాస్యాలు, కుచేష్టలు లేనట్లుగా చూసుకొంటూ గంభీరురాలుగా మాచమ్మ ఉంటుండేది. ఇలాంటి గంభీర వాతావరణ నిర్మాణంలో ఇప్పుడు బోబణ్ణ నుంచి కొత్తగా దాపురించిన చేష్టలు, కాముకత్వం మాచమ్మకు భయంకరమైన యువక చేష్టలుగా కనబడినవి. ఇది ఇలాగే ముందుకు సాగితే బోబణ్ణ తన ఇంట్లోనే ఉన్నా తన పెద్దరికానికి మున్ముందు ధిక్కారం వస్తదేమో లేకపోతే బోబణ్ణే కావేరిని వెంటేసుకొని వేరుకాపురం పెట్టి తనను అనాథగా చేస్తాడేమో... ఈ రెండు విధాలలో ఏదో ఒకటి జరుగుతదేమో అని ఊహించింది మాచమ్మ. కావేరి నుంచి ఒక మగ శిశువు జన్మించే వరకూ కూడా బోబణ్ణ కావేరిని వదిలి వెళ్ళిపోతే అనే దిగులు మొదట్లో మాచమ్మకు ఉంటుండేది. అయితే ఇప్పుడు కావేరిని విడిచి వేరెక్కడికో వెళ్ళినా పర్వాలేదులే అనే ధైర్యం కొత్తగా ఆ ఇంటి పరివారంలోకి ప్రవేశించిన నవజాత మగశిశువు మూలాన ఆమెలో దిగులు పటాపంచలైంది. తను, మొగుడు గతించినా కావేరిని పెంచి పోషించలేదా... కావేరి కూడా తనలాగనే బతుకు బండిని లాగనీ అని అనుకోసాగింది. అందుచేత ఒక రోజున ‘‘కావేరి... ఎన్నో రోజుల్నుంచి ఒక మాట నీతో

చెప్పాలనుకుంటున్నాను; బోబణ్ణ అలాగెందుకు ఇప్పుడు జొల్లు కార్చుకొంటున్నాడు. పిల్లలెదురు, దేవుడి పటాలెదురు ఎందుకు అలాగున కామ చేష్టలతో ప్రవర్తిస్తున్నాడు. నేనేమి ఎక్కువగా నీకు చెప్పే అవసరం లేదు. నేను పడిన, ఎదుర్కొన్న కష్టసుఖాల పాట్లను నువ్వు చూసియున్నావు కదా! మీనాయన చనిపోయిన పిమ్మట, ఏ ఆర్థిక ఆధారమూలేని నేను ఎంతెంతగా సంపాదనకని కష్టపడింది, నిన్ను ఎలాగున కంటికి రెప్పలాగ కాసి సాకింది నువ్వే చూసావు కదా! అలాగే నీ సంతానాన్ని నువ్వే బరువు బాధ్యతలతో ముందుకే సాకి పోషించాలి జాగురూకతో... మనంప్రమీలా రాణి వారసులం" అంది మాచమ్మ.

"ఔనమ్మా... నువ్వే కంటికి రెప్పలాగ నన్ను భద్రంగా సాకావు. ఎక్కడెక్కడో వేరే ఏదో జిల్లాలో సైతం గాలించి నాకు భర్తను వెతికి కుదిర్చావు. నా మీద నీకే సర్వాధికారం ఉంది. నువ్వే ఒక ఎచ్చరిక సూచనను వారికి (బోబణ్ణకు) చెప్పు... వారికి బుద్ధివాదం చెప్పేందుకు నాకు ఒక తరహాగా కంగారు పుట్టది" అంది కావేరి.

"ఇల్లరికంలోని మజా అనుభవిస్తూ, దేహంను వృద్ధి చెందించుకొని ఇంట్లో వేరెవరూ లేరన్నట్లుగా ఆ పాడు మన్మథలీలల్ని అల్లుడుగారు ఆడకూడదు పుత్రీ" అంది మాచమ్మ కటువుగా.

తల్లి నుంచి జాలువారిన ఈ పలుకుల నుంచి కావేరికి విపరీతమైన సిగ్గు అయ్యింది. తల్లి ఏమేమి చూసిందో అని మొగుడి (బోబణ్ణ) మీద కోపం కలిగింది. మగమహారాజుల ప్రవర్తనే ఇలాగున ఉంటదేమోనని వ్యథ చెందింది. పిల్లలు ఏడ్చితే సముదాయించేందుకు వెళ్ళేది ఒప్పని బోబణ్ణలోని శృంగార చేష్టలు గుర్తుకొచ్చి మరింతగా కోపం పెరిగింది కావేరిలో.

"నాకైతే మన ఇంటిని పోస్టాఫీసుకు ఇచ్చింది సరైందిగా కనబడట్లేదు. వీరిలో తనొక పెద్ద గొప్ప ఆఫీసర్ అనే జంభం వచ్చింది. ఈ నెల జీతంలో ఒక నల్ల కళ్ళద్దాల చలువ జోడును కొంటానని చెప్పారు" అని తల్లి వద్ద బోబణ్ణను తిట్టింది అపరోక్షంగా కావేరి.

బోబణ్ణలో వాళ్ళవీళ్ళ పోస్ట్ కార్డులను చదివేది; ఎవరికైనా ఏదైనా పుస్తకం పోస్ట్‌మూలంగా వస్తే దాన్ని ఉపాయంగా విప్పి చదివేది; తర్వాత పంపేది... మొదలైన చేష్టలు సప్పసప్పగా ఉండే ఆ పోస్టాఫీసు డ్యూటీలో ఒక విధమైన మనోరంజనను కల్గిస్తుంది. అజీజ్‌కు వచ్చిన నగ్న చిత్రాన్ని చూసిన తర్వాత పోస్ట్ కవర్లలో దాబెట్టి వచ్చినవన్నీ నగ్న చిత్రాలే అని అతను భావించేవాడు. వారపత్రికలు, పక్ష పత్రికలు, మాస పత్రికలు... ఎవరికైనా వస్తే వాట్లోని మూల మూలలలో నగ్న చిత్రాలకని వెతుకుతుండేవాడు.

ఇటువంటి సందర్భంలో ఎక్కడ్నుంచో ఒక కార్డ్ 'బేలాయ' అనే పేరుతో ఉన్న ఒకడి అడ్రెస్‌కు వచ్చింది. బేలాయ కల్లుకాంట్రాక్టరైన మరసప్పగౌడగారి వద్ద పనిచేస్తుండేవాడు. బేలాయ చేసే పనేమిటంటే ప్రభాతఝాములోనే మేల్కొని మరసప్పగారు కాంట్రాక్ట్‌గా పట్టుకొన్న (పాడిన) ఈత చెట్లనుంచి కల్లు కుండల్ని దింపి కొత్త కుండల్ని కట్టేది చేయాల్సి ఉంటుండేది. అతను ఎంతగానో వయస్సైనోడైనందున కల్లుగీత వృత్తి నుంచి విరామం పొందండని అందరూ చెపుతుండేవారు. ఇదే తన కుల వృత్తి అని, తన ప్రాణమే పోయేదుంటే ఈ వృత్తి పనిలోనే పోవాల్సి ఉంటదేమో భగవంతుడి రాతనుంచి అని చెపుతుండేవాడు. అతని భార్య రత్తమ్మ మరియు కూతురైన పద్మ ఆత్మకూరుకు చెంత ఉండే ఇంకొక ఊరైన మూగూరులోని ప్లాంటర్‌గారి కాఫి ఎస్టేట్‌లో పనులు చేస్తుండేవారు. ఆ ఊరికీ ఆత్మకూరుకు మూడు మైళ్ళే దూరం ఉన్నందున బేలాయ సమయం దొరికినప్పుడల్లా భార్య వద్దకు వెళ్ళి వస్తుండేవాడు. వెళ్ళినప్పుడు ఒక కుండ తాటికల్లు తీసుకెళ్ళి భార్యకిచ్చి, దేహంకు ఆముదం నూనెను మర్థించుకొని సరిగంగ స్నానం చేసి విశ్రాంతి చేసుకొని మరలా తను పని చేసే చోటుకు చేరుకొనేవాడు.

బేలాయకు వచ్చిన పోస్ట్ కార్డును యథాప్రకారం చదివాడు బోబణ్ణ.

బేలాయడి బిడ్డైన పద్మ విపరీతంగా దారి తప్పి వెళ్తుందని, తక్షణమే వచ్చి పద్మను బందోబస్తులో పెట్టాలని, బేలాయడేమో భార్యాబిడ్డల చెంతకు మూగూరుకు రాకనే ఎన్నో రోజులైనందున ఈ కార్డ్‌ను రాయాల్సి వచ్చిందని, మూగూరులోని కాఫీ ఎస్టేట్ మేస్త్రీ పద్మను ఒక నెలకాలం తన ఇంట్లో అట్టి పెట్టుకొనేందుకని పద్మ తల్లికి నూరు రూపాయల్ని ఇచ్చాడని ఆ కార్డులో రాయబడి ఉంది. బోబణ్ణ నిర్వికార చిత్తం నుంచి ఆ పత్రాన్ని చదివి దాన్ని ఒక పెద్ద జాయికాయ పెట్టెలో పడేసాడు. డెలివరి సౌకర్యం ఆ పోస్టాఫీసుకు లేనందున వచ్చిన ఉత్తరాలన్నిట్నీ ఆ పెట్టలోపల వేసేది అతని పద్ధతిగా ఉండేది. ఉత్తరాలు వచ్చినోళ్ళు తమకు విరామం దొరికినప్పుడు ఆ పెట్టెలోపల ఆయా ఉత్తరాల్ని వెతికి తమకు చెందిన ఉత్తరాల్ని తీసుకొని వెళ్తుండేవారు. ఈ సుసందర్భాలలోనే అడ్రెస్‌లను చూసే నెపంతో ఇతరుల పత్రాల్ని చదువుతుండేవారు. కొంతమందైతే తమకు వచ్చిన పత్రాలలో తమకు ఘనత తెచ్చేంత ఉత్తరాలేమైనా ఉండుంటే, అవి మరింత ఘనతగా ఇతరులకు తెల్వాలని వచ్చిన తమ పత్రాన్ని చదివి మరలా అక్కడే ఆ పెట్టెలోనే వదిలేసి వెళ్తుండేవారు. ఇటుకల్ని తయారుచేసే బంజారా జింబణ్ణ నాయక్‌కు మూడిగెరె (చిక్‌మగళూరు జిల్లాలోని తాలూకా కేంద్ర పట్టణం)లో జరగబోయే తాలూకా స్థాయిలోని కర్నాటక రాజ్యోత్సవ కార్యక్రమంలో జానపద పాటల్ని పాడేది చేయాలనే ఆహ్వాన పత్రం కలెక్టర్ ఆఫీసు నుంచి వచ్చింది. ఆ ఆహ్వాన పత్రాన్ని చదివిన జింబణ్ణ నాయక్ దాన్ని

మరలా ఇంకా ఎంతో మంది చదివి తన ఘనతను తెల్సుకోవాలనే ఉద్దేశంతో అక్కడే ఆ పెట్టెలోనే ఉంచేసాడు. ఒకతను ఎవరో జింబణ్ణ నాయక్‌కు వచ్చిన ఆహ్వాన పత్రాన్ని మోసుకెళ్ళి మరుదినం అతని చేతికి ఇచ్చినప్పుడు, జింబణ్ణ నాయక్ లోలోపలే అసహనం చెంది మరలా తన ఉత్తరాలు మరేవైనా ఉన్నవేమో చూడాలనే నెపంతో పోస్టాఫీసుకు వెళ్ళి ఆ ఆహ్వాన పత్రాన్ని మరలా పెట్టెలోపల పడేసాడు. కొంతమందైతే అతని వద్దకు వచ్చి "మీకొక కవర్ ఉంది పోస్టాఫీసులో" అని తెల్పితే నిర్భావుకంగా "ఎవర్నుంచి వచ్చింది? ఏమిటట సమాచారం?" అంటూ ఆ వచ్చినోళ్ళ నుంచే ఆ ఆహ్వాన పత్రంలోని సారాంశాన్ని అడిగి వింటుండేవాడు ఖుషీగా.

ఆ రోజు వచ్చిన ఆ బేలాయడి ఉత్తరాన్ని ఆ జాయికాయి పెట్టెలో పడేసాడు బోబణ్ణ. మరిక ఏమి ఎక్కువగా తపాలా లేదు. ఎస్టేట్‌లో డ్యూటీకి పొద్దైందని పంపించాల్సిన కార్డ్లన్నిటి మీద తపాలా ముద్రను ఒత్తి పోస్ట్ సంచిలో పడేసి ఆ సంచికి సీల్ వేసాడు. కావేరితో బస్‌లో ఆ సంచిని భద్రంగా వేసి పంపమని చెప్పి సరసరా వెళ్ళిపోయాడు ఎస్టేట్‌కు. ఇప్పుడు బోబణ్ణ తల లోపల పద్మ తల్లికి నూరు రూపాయల్ని ఇచ్చిన మేస్త్రి ఎంతటి రసికుడో, స్త్రీలోలుడో అని కుతూహలం నిండిపోయింది. ఆ మేస్త్రి బ్రహ్మచారో లేకపోతే తనలాగే వివాహితుడో అని ఆలోచించాడు బోబణ్ణ.

ఎస్టేట్‌కు చేరుకొన్న బోబణ్ణ, ఆ ఎస్టేట్‌కు మేస్త్రి అయిన కుళపయ్యతో మూగూరులో ప్లాంటర్ వద్ద పని చేస్తున్న మేస్త్రి ఎవరని అడిగాడు. కుళపయ్యేమో ఆ మూగూరు మేస్త్రి ఎవడో తనకు తెలవదని, కావాలంటే సంతరోజు విచారించి వివరాల్ని తెల్సుకొని చెపుతానని అన్నాడు. బోబణ్ణ ప్రశ్నకు జతగా "ఏమిటి విషయం? ఎందుకు అడుగుతున్నారు అతడి గురించి?" అని అడిగాడు. కుళపయ్య నుంచి జాలువారిన ప్రశ్నలకు జవాబుగా బోబణ్ణ విషయమంతా సమగ్రంగా తెల్పాడు. అయితే బోబణ్ణ ఈ పద్మ వ్యవహారాన్ని బహిరంగపరిచేలోపే ఎంతోమంది ఆ జాయికాయి పెట్టెనుంచి ఈ విషయాన్నంతా సమగ్రంగా తెల్సుకొని పుళకితులైయ్యారు. మొత్తానికి ఆ పోస్టాఫీస్ టౌన్‌లో క్యాబరా హోటెల్ చేసేటంతగా కోలాహలంను కల్గించింది ఆత్మకూరులో.

బేలాయుడు ఊళ్ళో లేడు. అందుచేత కార్డును తీసుకొనేందుకు అతను రాలేదు. పెళ్ళాం ఉండే ఊర్లోనే ఉండొచ్చని కొంతమంది, లేదు లేదు వేరేదో ఊరికి వెళ్ళాడని కొంతమంది, అతనికి ఆరోగ్యం సరిగాలేదని చనిపోయాడేమోనని మరికొందరు... ఇలాగున నానా రకాలుగా శంకించారు. అతని ఉత్తరం వారసుదారులు లేనందున పోస్టాఫీసులోని జాయికాయి పెట్టెలాంటి అత్యంత అపాయకరమైన సార్వజనిక స్థలంలో పడిఉంది కదా!

సాయంకాలం అయిన తర్వాత మరుసటి రోజు ఎవరైనా ఉత్తరాల్ని రాయించుకొనేదుంటే, బోబణ్ణ ఆ నిరక్షరాసులకు ఉత్తరాల్ని రాసిపెట్టే పనినో లేదంటే చదివి చెప్పేదుంటే చదివి తెలిపే కార్యాన్నో చేస్తుండేవాడు. ఐదారుగురు కూలబడి తలొకరీతిలో అభిప్రాయాల్ని చెప్పిన పిమ్మట ఆ విషయాన్నంతా క్రోడీకరించుకొని అలాగైతే, ఇలాగున రాసిపెట్టనా అని అడిగి అందరూ ఆ సరెసరే అంటూ తలలు ఊపిన మీదటే ఆ ఉత్తరాన్ని రాసి ఇస్తుండేవాడు. ఆ వచ్చినోళ్ళ వద్ద ఇప్పుడు కొత్తగా మరు జవాబుకని ఉత్తరాన్ని రాయించుకొనేందుకు ముందస్తు చర్యగా అంతకు మునుపు వచ్చిన ఉత్తరాల దాఖలాలు ఉంటుండేవి. అవసరపడినప్పుడు బోబణ్ణ వాట్ని విప్పి చూస్తుండేవాడు.

ఇటువంటి సమాలోచన గోష్ఠి ఒకటి ఆ నిరక్షరాసులతో జరుగుతుండగా, అప్పుడు మూగూరు గ్రామంకు చెందిన ప్రైమరి స్కూల్ మాస్టారైన దాసణ్ణ పంతులుగారు హాజరయ్యాడు అక్కడ.

"ఏమండి పోస్ట్‌మాస్టరు బోబణ్ణగారు... మా ఊరికి చెందిన తపాలా ఏమైనా ఉందా?" అని అడిగాడు.

"ఏమి లేవండి. మీ ఊరినుంచే ఇక్కడకు వచ్చిన ఒక ఉత్తరం ఉంది."

"ఏమి ఉత్తరం అండి అది; ఏముంది దాన్లో సమాచారం?"

"ఏమని చెప్పేదండి; మీరే తీసి చదవండి. ఆ తర్వాత మరే విషయాన్నైనా మాట్లాడుకొందాం."

"అయ్యోదేవుడా... ఎటువంటి గ్రహచారం ఉందో ఆ ఉత్తరంలో" అంటూ దాసణ్ణ పంతులు యమస్పీడుగా ఆ జాయికాయి పెట్టె లోపల చేతిని జొనిపాడు.

ఆ పెట్టెలో దాసణ్ణ పంతులు వెతుకుతుంటే, "పెట్టెంతా గాలించండి... ఆ ఆ ఇదిగో ఇదే ఆ ఉత్తరం" అంటూ బోబణ్ణ ఆ ఉత్తరాన్ని చూపించాడు. దాసణ్ణ పంతులు బ్రహ్మచారి. మూగూరులో అతని స్కూల్ ప్రైమరి స్కూల్ అయినా కొద్దిమంది రజస్వరాలైన బాలికలు చదువుకని వస్తుండేవారు. దాసణ్ణ ఇకేమి చేయకున్నా ఆ బాలికల అంగాంగాల మీద స్వేచ్ఛగా చేతుల్ని ఆడిస్తూ తన బ్రహ్మచారి చపలాన్ని తీర్చుకొంటున్నాడనే భారి అపకీర్తిని మూటగట్టుకొన్నాడు. అతను గుంటనక్క లాంటోడని అతను వ్యాహ్యాళికెళ్తుంటే మహిళలు మూతి ముక్కుల్ని విరుచుకొంటుండేవారు (మెటికలు విరుస్తుండేవారు)

దాసణ్ణ పంతులు బేలాయడి ఉత్తరాన్ని చదివి, 'భలేగా ఉందే ఈ పద్మ జోరు' అంటూ ఆ ఉత్తరాన్ని తిరిగి జాయికాయి పెట్టెలో పడేసి బోబణ్ణ గుంపులో పోకిరి కబుర్లకని కూలబడిపోయాడు.

"ఔనండి దాసణ్ణ పంతులుగారు... మూగూరులో ఉత్తరాన్ని రాయాలంటే మీరు

తప్పితే మరొకరెవరున్నారు ఆ ఊర్లో. మీరే ఆ ఉత్తరాన్ని రాసి ఏమి తెలియనోడిలాగ కపట నాటకాన్ని ఆడుతున్నారులే” అని బోబణ్ణ అన్నాడు.

“ఛి... ఛీ... నేను రాస్తే ఇక్కడికి వచ్చే పోస్ట్ చేయాలి కదా! మీరే మొన్న మా ఊరికొచ్చి ఉత్తరాల్ని ఇక్కడి పోస్టాఫీసులో వేయమని చెప్పియున్నారు కదా! మీరు చెప్పినదాన్నంతా ఖుద్దుగా మా ఊరోళ్ళందరికీ నేనే చెప్పాను కదా తపాలా సేవను ఉపయోగించుకోండని. ఇప్పుడు ఆ విషయాన్ని అటుండనీయండి. మొదలు ఆ ఉత్తరం పట్టుకొని అదెక్కడి నుంచి వచ్చిందో దాని తపాలా ముద్రను చూడండి” అని దాసణ్ణ పంతులు చెప్పాడు. ఈ విషయం ఇంతవరకూ బోబణ్ణ మదిలోకి రానేలేదు. తక్షణమే పెట్టెనుంచి దాన్ని బయటకు తీసి ఎక్కడ్నుంచి అది వచ్చిందోనని పరీక్షించాడు. పోస్టాఫీసులోని ముద్రలో దినాంకం నమోదైంది తప్పితే మరేమి కనబడుట లేదు కదా!

ఆ ఉత్తరంలోని ముద్రను పరీక్షించే నెపం నుంచి మరోమారు గోష్ఠిలోని సదస్యులందరూ దాన్ని చదివి వికృతానందం పొందారు. వాళ్ళలో ఒకడు “బేలాయుడి భార్యకు ఏదో ఈ రకమైన అనైతిక రతి చాళి ఉండుండొచ్చు. అందుకే బేలాయడు భార్యను మూగూరులోనే వదిలి మన ఆత్మకూరులో ఉంటున్నాడని అనుకొంటున్నారు కొందరు” అని గొణిగాడు.

“ఛి... ఛీ... పోండి అటు; వయస్సై నడుం వంగిన ముదుసలి కదా బేలాయడి శ్రీమతి. అటువంటి మహిళలో ఎంతగా రతికేళి మీద ఊపు, ఉత్సాహం ఉంటది? మీరు పలికే మాటల్ని ఎవరూ ఒప్పుకొనేదిలేదు” అని అన్నాడు దాసణ్ణ పంతులు.

ఆ పంతులుగారి మాటలకు మొదటగా మాట్లాడినోడు “హ్హు... హ్హా... మీకు తెల్వదండి వయసైనోళ్ళలో ఉండే మనో వికల్పవాంఛలు” అంటూ ముసిముసిగా నవ్వాడు. ఆ గుంపులో వేరొకడు కొద్దిగా వయసైనోడు కదా! ఈ మాటలు తనకే అన్వయిస్తున్నవని పరిభావిస్తూ, ఆ మాటల్ని తనమీద ఒక పొగడ్తగా, ప్రశంసగా భావించుకొని గర్వపడుతూ నవ్వాడు.

మరలా గోష్ఠిలో మొదటగా ఈ ప్రస్తాపం తెచ్చినోడు “బోబణ్ణగారు... ముసలోళ్ళకు ముసల్దానుల మీద చపలం ఉండుంటే పర్వాలేదు. అయితే ముసలోళ్ళకు ప్రాయంలో ఉన్నోళ్ళను చూస్తే మన్మథతాపాలు అధికం అండీ” అని అన్నాడు.

“అలాగైతే ముసలోళ్ళతో సాహసం కష్టమే సుమీ. ఈ వృద్ధుల మీద కొంచెం నిగా పెట్టాల్సే ఉంటది కదా!” అన్నాడు బోబణ్ణ. అతని మాటకు గోష్ఠిలో ఉన్నోళ్ళందరూ మారోమారు ముసి ముసిగా నవ్వారు.

ఇక వాళ్ళ గోష్ఠి చెదిరింది. అయితే ఆ రోజు బోబణ్ణ ఇంట్లో మాత్రం ఒక

ప్రకరణమే నడిచింది. ముసలోళ్ళమీద, ముసల్దానులమీద పోస్టాఫీసు అరుగు వద్ద కూర్చుని లోకాభిరామంగా ఆడిన మాటలు వృద్ధురాలైన బోబణ్ణ అత్తకు తాకినవి ఘాటుగా.

ఇంటిని పోస్టాఫీసుగా మార్చిన తదుపరి ఉత్తరాల్ని రాయించుకోవాలని వస్తుండే వినియోగదారుల గుంపు క్రమేణా పేకాట క్లబ్‌లో మజా అనుభవించే గుంపులాగ పరివర్తనం అవుతున్నదాన్ని మాచమ్మ గమనించసాగింది. మొదలు మొదలు ఉత్తరాన్ని మాత్రమే రాసి ఇస్తుండే బోబణ్ణ చివరిచివరికి ఉత్తరాల్ని రాయించుకొనేందుకు వచ్చినోళ్ళతో రాయాల్సి ఉన్న సమాచారం మీద కబుర్లలో మునిగేవాడు. ఆ తర్వాత రాయాల్సి ఉన్న ఈ పని విస్తారమై పోతుంటే ఆ ఇద్దరూ (ఇతను అతను) ఆలోచనల్ని చేసి మిగిలియున్న సభ్యులనుంచి అభిప్రాయాల్ని పొంది ఆ ఉత్తరాన్ని ముగించేవారు. మాచమ్మ, కావేరి...ఎన్నోసార్లు ఈ విధంగా జనం జమై పోకిరి సంభాషణలలో మునిగి ఉండరాదని ఎచ్చరించినప్పుడు పోస్టాఫీసు వినియోగం తక్కువైతే పోస్టాఫీసును మూసేస్తారని, అందుకే తను ఇతరులను ఎక్కువ ఎక్కువగా ఉత్తరాలు రాసేందుకు ప్రోత్సహించేదుందని భార్యకు, అత్తకు చెపుతుండేవాడు బోబణ్ణ. ఇక ఆ రాసేది విజృంభించి ఇతరుల ఉత్తరాలలోని సమాచారాల మీద పోకిరి కబుర్లను చెప్పుకొనే మట్టం (స్థాయికి)కు ముట్టింది బోబణ్ణ వ్యవహారం. మాచమ్మకు ఈ పోకిరి కబుర్లను ఆపేది మాత్రం సాధ్యపడట్లేదు. కావేరి వద్దకు వచ్చి "చూడు పుత్రీ ఆ పోకిరి దాసణ్ణ పంతుల్ని కూర్చోబెట్టుకొని మురికి మాటల్ని మాట్లాడుతున్నాడు కదా బోబణ్ణ...! ఎక్కడ్నుంచి ఎక్కడికి జారింది మన ఇంటి అవస్థ!" అని పళ్ళు పటపటా కొరికింది. అప్పుడు కావేరికి కూడా ఆపుకోలేనంతగా కోపం వచ్చింది.

బోబణ్ణ ఇంట్లోకి వచ్చాడు. ఎవరూ ఏమి మాట్లాడలేదు. కొన్ని రోజుల్నుంచి ఈ విధంగా బిరుసు వాతావరణం ముందుకే సాగిపోతూ ఉంది. బోబణ్ణ అటువంటి బిగువు వాతావరణంలోనూ కొద్దిగా పెరిగి పెద్దదైన తన పుత్రి చెంత మాట్లాడుతూ ఆటల్ని ఆడుతుండేవాడు. కావేరి మాచమ్మ సానిధ్యంలో మరింతగా ఒదిగిపోయింది. తన తల్లి ప్రీత్యర్థం కని ఇలాగుంది కదా అని అనుకొన్న బోబణ్ణకు విపరీతంగా దుఃఖం అవుతుండేది. బోబణ్ణ తన మనసులో ఉన్న అసమాధాన వాతావరణాన్ని కొంచెం తగ్గించుకొనేందుకు ప్రయత్నిస్తే, అది ఎటెటో తిరిగి మరెన్నో కొత్త కష్టాలకు, జటిలత్వంకు దారి చేసి అతడ్ని మరితంగా కుంగదీసింది.

బోబణ్ణ ఒకరోజు ఇంట్లోకి చేరినప్పుడు అందరూ అన్యాసక్తంగా తమ తమ పనులను తాము చేసుకొంటూ మౌనంగా ఉన్నారు. కూతురైన సీత బోబణ్ణ వద్దకు వచ్చి "నాయనా... నాయనా... చూడు ఇటు" అంటూ పట్టులంగా ఎత్తి పోస్టాఫీస్‌లోని ముద్రను పొట్టమీద, తొడమీద ఒత్తించు (ముద్రించు) కొన్న దాన్ని చూపించింది. "అయ్యో పుత్రీ...

నువ్వు పోస్టాఫీసులో ఆ ముద్రను ఒత్తేందుకు దిగావటే"? అని బోబణ్ణ ఆ బాలికను అడిగాడు.

అంతలో మాచమ్మ దుడుకుగా వచ్చి "బాలికలు ఈ రీతిగా లంగా ఎత్తి తొడల్ని చూపించేది అసభ్యమని" ధఢాల్నే ఆ బాలిక (మనుమరాలు) ఎత్తి పట్టుకొన్న లంగాను క్రిందకు గుంజి జాడించింది. "చాలు చాలు, ఇప్పటికి ఈ పిచ్చి పని" అంటూ గొణుగుతూ లోపలికి నడిచింది.

బోబణ్ణకు ఆ రాత్రి వేళ తిండి తినేందుకు మనసొప్పలేదు. ఇప్పటి దాకా తనకొచ్చే ప్లాంటేషన్‌లోని జీతం, పోస్టాఫీసులోని పార్ట్‌టైమ్ నౌకరీ నుంచి వచ్చే వేతనం... అంతట్నీ...ఇంటి ఖర్చుకని వినియోగిస్తున్నా, ఆ రోజు అతనికి అదంతా తను సంపాదించి తినే అన్నంలాగ కనబడలేదు.

అయితే ఆరోజు బోబణ్ణ గడుసుగానూ ముంగోపిగానూ దుందుడుకు స్వభావాన్ని పెట్టుకోలేదు. తన బతుకు బాటలో ఏదైనా క్రాంతికారిక మార్పుల్ని అతను చూసింది మరియు కోరింది చేయలేదు. అందుచేతనో ఏమో గంభీరంగా తిండి తిన్నాడు.

"బోబణ్ణే అమ్మకు బేజారును కలుగజేస్తున్నాడు కదా" అని కావేరి అనుకోసాగింది. బోబణ్ణ మీద ఒక విధమైన ప్రతీకారాన్ని చేయాలని అనుకోసాగింది. బోబణ్ణను ప్రీతితో ఆలింగనం చేసుకొంటే అర్జునుడి భార్యైన ప్రమీలాదేవికి వారసులమైన నేను, అమ్మకు ద్రోహమే చేసినట్లౌతదని భావించుకోసాగింది. ప్రతి రాత్రి ఏదో ఒక క్షుల్లక కారణం నుంచి జగడం చేసి ముఖం మరోవైపు తిప్పుకొని పడుకొంటుండేది. బోబణ్ణ ఎటువంటి సందర్భంలోనూ తన కామ తృష్ణను తీర్చుకొనే మృగంగా మారలేదు. అందుచేత కావేరితో ప్రీతిగానే మసలుకొనేందుకని ప్రేమ వాతావరణంను సృజించేందుకు ప్రయత్నించసాగాడు. ఒకరోజు కావేరి నిద్ర మత్తులో బోబణ్ణను బలంగా వాటేసుకొని పడుకోగా, ఎప్పుడు మేలుకొందో తక్షణమే బోబణ్ణను ప్రక్కకు నెట్టి మరోవైపుకు మరలి పడుకొంది.

కావేరి ఒక రోజున "ఆ ముదనష్టపు దాసణ్ణ భాడకోవ్‌తో అదంతగా మీరు కుశాలుగా మాట్లాడేది ఏముంది" అంటూ జగడం చేసి మరోచోట పడుకొంది. బోబణ్ణ దుఃఖంతో ఇంటి పైకప్పునే ధిట్టించి చూస్తూ పడుకొనేందుకు ప్రయత్నించాడు. అజీజ్‌కు వచ్చిన నగ్న స్త్రీ చిత్రం ఒక దేవత (వీనస్)లాగ, ఏదో ఇంకిపోని కామసంకేతంగా బోబణ్ణడి కల్పనలలో తళుక్కునే మెరవసాగింది. తను ఇంత మట్టంలో దుఃఖితుడైయ్యేందుకు కారణం ఏమిటనేది మాత్రం ఇప్పటికీ బోబణ్ణలో తట్టట్లేదు కదా!

బేలాయ ఉత్తరాన్ని తీసుకెళ్ళేందుకు రానేలేదు. అతను ఉజిరె (దక్షిణ కన్నడ జిల్లాలోని పట్టణం)కు వెళ్ళాడని ఎవరో ఒకతను అన్నాడు. ఆత్మకూరులో యథేచ్ఛంగా

ఇప్పుడు జనమంతా బేలాయడి కూతురు విషయాన్ని పెరుగన్నంలో ఊరగాయ తొక్కును నంజుకొన్నట్లుగా చెప్పుకోసాగారు. తాంబూలంలో యాలకుల్ని చేర్చి నమిలినట్లుగా ఆ పద్మ ప్రకరణాన్ని నమలసాగారు. బోబణ్ణడి పోస్టాఫీసులోని సామూహిక గోష్ఠిలోపల నిత్యం పద్మ విషయమే దూసుకొని వస్తుంది. విన్నోళ్ళంతా ఆ ఉత్తరాన్ని జాయికాయి పెట్టెనుంచి బయటకు తీసి పర్యాలోచనం చేస్తున్నారు. అందుచేత ఆ ఉత్తరమంతా చీలిక పేలికలై దాన్లోని అక్షరాలన్నీ కనబడకుండా పోయే దుఃస్థితికి వచ్చింది.

ఒకరోజు సాయంత్రం బోబణ్ణడి పోస్టాఫీసులో ఐదారుగురు గోష్ఠిలో జమై ఆ ఉత్తరానికైన దుఃస్థితి మీద చర్చించుకోసాగారు.

"ఈ ఉత్తరాన్ని అటెటో విసిరి పారేస్తే ఈ గొడవ (లొల్లి) తప్పుతది. బేలాయడు వచ్చిన మీదట మనమే అతనికొక ఉత్తరం వచ్చిందని చెప్తే సరిపోతది కదా" అని ఒకడు అన్నాడు.

గుంపులోని గోవిందయ్య నుంచి వచ్చిన ఈ మాటలకు ఆ గుంపులో ఉన్న మిగిలినోళ్ళందరూ ఏక్థం తమ అసమాధానాన్ని అసమ్మతిని సూచించారు.

"ఏంటి... పోస్ట్‌మాస్టరు డ్యూటీ అంటే, అది బీడి అంగడిలో ఉండే పనిగా భావించుకొన్నట్లుంది నువ్వు. పోస్టాఫీసును ప్రారంభించిన రోజు నువ్వు హాజరైనట్లుగా కనబడట్లేదు. ఇది గవర్నమెంట్ డ్యూటీ. ఒక శాతం ఎక్కువ తక్కువైతే ఢిల్లీ సర్కారు నుంచి సిపాయిలు వస్తారు. ఊరోళ్ళందరికీ బేడీలు వేసి పట్టుకెళ్తారు. గవర్నమెంట్ ఎంతో ఘనంగా నిగా, నమ్మకం పెట్టుండగా బోబణ్ణ ఆకార్డ్‌ను అటెటో విసిరేసే పిచ్చికార్యం చేయకూడదు" అని మరొకడు అన్నాడు. అతని నుంచి వచ్చిన ఈ ఘనందారి మాటలు బోబణ్ణకు మంచి ఊపు, ఉత్సాహంను ఇచ్చినవి. దొంగతనాలు, దొంగసారా మొదలైన వాట్ని ఏవైనా పోలీసోళ్ళు నిలువరిస్తే, పట్టుకొంటే మహజర్‌కని బోబణ్ణను పిలుస్తుండేవారు. దీన్నుంచి బోబణ్ణలో పోస్ట్‌మాస్టరు డ్యూటీ మీద మంచి అభిప్రాయం, గౌరవం ఉంటుండేది. అందుచేత:

"మీరు మరిక చూడలేదా... వేలవేల రూపాయల సారా మాలు (గుడుంబా) ను నా పర్యవేక్షణలోనే పోలీసోళ్ళు అట్టిపెట్టారు కదా! ఇతరులెవరు ఇలాగున మరిక నా వద్ద ఎందుకు అట్టి పెట్తారు" అని జంభంతో అన్నాడు బోబణ్ణ.

"అంతే! అంతే!! అంతేకదా మరి!!! పోస్ట్ మాస్టర్ డ్యూటీ అంటే" అనే ఘోషణలు ఆ గుంపునుంచి వచ్చినవి.

"ఎవరు ఎవరికి ఏదాన్నైనా ఉత్తరాల ముఖేణా రాసుకోనీయండి. పోస్ట్‌మాస్టర్ డ్యూటీని అతను సక్రమంగా చేయాలి కదా! పోస్ట్‌మాస్టరు అంటే అదేమి ఇస్కూల్ పంతులుగా అనుకొంటున్నారా?" అన్నాడు వేరొకతను.

"పోస్ట్‌మాస్టరు అంటే మినిస్టర్ లాగనే... పోలీసోళ్ళు సైతం అతడ్ని ముట్టేది లేదు" అన్నాడు ఇంకొక వ్యక్తి.

ఇలాగున ఒక్కొక్కరు ఒకొక విధంగా పోస్ట్‌మాస్టరు ఉద్యోగాన్ని పొగిడారు. అప్పటికీ బేలాయడి ఉత్తరంకు ఏమి చేయాలనే విధంమీద ఎవరిలోనూ ఏ ఒక్క సుసంబద్ధమైన అభిప్రాయం ఉన్నట్లు కానరాలేదు.

ఇక బోబణ్ణకు ఏమి చేయాలనేది తోచలేదు. అయినా ఆ బేలాయుడి ఉత్తరాన్ని అటెటో విసిరేసి దాన్ని గతకాలంలోని గోరీల లోపల పాతిపెట్టేందుకు అతను సిద్ధమైలేదు. నగ్న చిత్రం, పద్మ... అన్నీ ఏదో ఒక అసంతృప్త సముద్రంలోపల్నుంచి ఎగిసిన కెరటం లాగ అతనికి కనబడింది.

ఒకరోజు బోబణ్ణ బేలాయడి ఉత్తరంలోని దుఃస్థితిని చూడలేక దానికి నకలుగా మరో ఉత్తరాన్ని యథాతథంగా రాసి బేలాయడు వెళ్ళిన ఉజిరె పట్టణంలో ఉండే చిరునామాకు పోస్ట్ చేసాడు. ఏదో ఒక అధ్యాయం ముగిసిందని అన్పించి అప్పటివరకూ వ్యాకులగ్రస్తుడైన బోబణ్ణ ఒక క్షణం కర్తవ్యాన్ని నెరవేర్చినోడిలాగ నెమ్మదయ్యాడు. మాచమ్మ ఒకరోజున ఏదో దానికి కిసికిసిగా అనినదానికి "డ్యూటీ అంటే డ్యూటీనే. నా డ్యూటి నాకు. నీ డ్యూటి నీకు. నా డ్యూటి పనులకు నువ్వు అడ్డుపడకు. నీ డ్యూటీకి నేను అడ్డుపడేది లేదు" అంటూ ఘాటుగా రేగాడు అత్తమీద.

కావేరికి ఆ రోజు హద్దులే లేని క్రోధం వచ్చింది బోబణ్ణ మీద. అయితే బోబణ్ణ ఆ రోజు తన నుంచి అత్తమీద జారిన మాటల్నే మరిచాడు. రాత్రి పడుకొన్నప్పుడు అభ్యాసమో, చపలమో, తీటో, వాంఛో... బోబణ్ణ కుడిచేయి కావేరి వక్షోజాల మీదకు వెళ్ళింది. కావేరి విపరీత కోపం నుంచి నాగినిలాగ బోబణ్ణడి చేతిని బలంగా ఝాడించి పక్కకు నెట్టేసింది.

అప్పుడు బోబణ్ణకు ఎన్నో రోజుల్నుంచి ఆపుకొన్న కోపమంతా ఒక్కసారిగా నోట్లోకి వచ్చినట్లైంది. తనను అనవసరంగా కనివిసిలో విలవిలలాడిస్తూ జీవాన్ని తింటున్న శని దేవతగా కావేరి ఉందని అనుకొన్నాడు. అందరి ఇళ్ళలోని వైవాహిక మహిళలు ఇలాగే ఈమె లాగానే ఉంటారా అని తనను తనే ప్రశ్నించుకొన్నాడు. ప్రీతిని పక్కకు నెట్టి రోషం, మగతనం నుంచైనా కావేరి మీద అత్యాచారం చేసి సంగమించాలని యోచించాడు. ఒక కాలంలో ప్రీతితో అనురక్తితో రతికేళిలో మునిగించిన భార్య శరీరాన్ని పశువులాగ మారి శిక్షించేది న్యాయమా అనేది కలిగి అతని మనస్సును తూగు ఉయ్యాలలాగ చేసింది.

"ఛూత్! దరిద్రపుదానా... నీకు క్రితంలో కామతీట ఎక్కువైనప్పుడు ముసల్దానికి కనబడనట్లుగా దొంగ దొంగదానిలాగ వస్తుండేదానివి రతికేళికని! ఇప్పుడెందుకు ఇలాగున ప్రవర్తిస్తున్నావు. నీకన్నా వేశ్యలు ఎంతో మంచిగా ప్రవర్తిస్తారు. కోపంతో రుసరుసలాడకనే

డబ్బును పొంది చీర, కుప్పసం విడిచి సంభోగ క్రీడలో అమరసుఖాన్ని ఇస్తారు" అంటూ రేగిపడ్డాడు. బోబణ్ణైతే ఇంతకు ముందెన్నడూ వేశ్యావాటికకు వెళ్ళనేలేదు. కావేరి మనస్సును క్షోభపెట్టేందుకనే ఒక పద్ధతిలో ఆ మాటల్ని మాట్లాడాడుకదా! కొంగుచాటు మొగుడే బోబణ్ణ అనేది కావేరికి బాగానే తెలుసు. అయితే కావేరిలో ఇప్పుడు అదేదో అనుమానం వచ్చి కోపంగా, "వెనకెన్నడో అలాగునే పదిచోట్ల కామ తీటను తీర్చుకొన్నందునే, ఇప్పుడు ఇంట్లో ఇలా ప్రవర్తిస్తున్నారు కదా" అంది జోరుగా.

బోబణ్ణ కోపం నుంచి మరలా ఏమేమో అన్నాడు. ఆ సతి–పతి నడుమ మాటల బాణాలకు ప్రతి అస్త్రాలు దూసుకొచ్చి అగ్నివర్షం కురిసింది. మరి కొద్దిసేపు గడచిన మీదట కావేరి నుంచి ప్రతి మాటలు రాకనే మౌనంగా రోదించసాగింది.

ఇక అప్పటి నుంచి ఆ ఇంట్లో రోజురోజుకూ పరిస్థితి దిగజారిపోసాగింది. బోబణ్ణ జతగా ఇప్పుడు ఆ ఇంట్లో మేజర్రైనోళ్ళెవరూ (మాచమ్మ, కావేరి) మాట్లాడటలేదు. పోస్టాఫీసు ఒక విధంగా సూతక గృహంగా మారింది. సూతకం ఆచరిస్తున్నోళ్ళులాగ విషణ్ణ వదనులై ఉన్నారు ఆ ఇంటి సభ్యులు ఇప్పుడు.

బోబణ్ణ మీద మొదలు మొదలు ఉన్న ప్రీతి అంతా కావేరి నుంచి మటుమాయమై ఇప్పుడతనితో సహజీవనం, సరస సల్లాపం, సంభోగం మొదలైనవన్నీ అర్థాలే లేకుండా అసంబద్ధంగా అయినవి. బోబణ్ణ ఆపుకోలేని కామతృష్ణతో కావేరిని వాటేసుకొంటే, ఆమేమో గొంగళిపురుగు ప్రాకినట్లుగా దేహాన్ని అటు ఇటు కదిలించుకొని లేచి పోతుండేది. బోబణ్ణ ఇప్పుడు చేస్తున్న ఇవే పనులు ఒకానొక కాలంలో కావేరిని కామంలోని జ్వాలాముఖిగా చేస్తుండేవి. బోబణ్ణ ఇప్పుడు నిస్సహాయకుడైయ్యాడు. తను ఇక ఎన్నటికీ ఈమెలో చైతన్యాన్ని రగిలించి స్ఫూర్తిని ఇవ్వనోడిలాగ అన్పించి దిక్కుకానని వాడిలాగ అయ్యాడు.

సంవత్సరాంతం కాసాగింది. ఎస్టేటులో పాతోళ్ళ లెక్కల్ని సరిజేసి వాళ్ళకు ఇవ్వాల్సిన డబ్బును చుక్తా చేసి మరలా కొత్తగా వాళ్ళ నియామక పత్రాల్ని, ఎకౌంట్స్‌ను చూసే బరువు బాధ్యత బోబణ్ణ మీద పడుతుంది.

ఇదే సందర్భంలో కావేరి – బోబణ్ణల వివాహంకని అడ్వాన్స్‌గా పొందిన అప్పును బోబణ్ణే తీర్చాలని ప్లాంటేషన్‌కు యజమానైన ప్లాంటర్ అలిజాన్ సాహెబ్‌గారి వద్ద మాచమ్మ మొరబెట్టుకొంది. ఆమె నుంచి వచ్చే వాదం ఇలా ఉంది: ఆమె "ఆ అప్పు మొత్తాన్ని బోబణ్ణ వివాహ వేడుకలకు ఖర్చు చేసింది తప్పితే తనొక పైసాను స్వంతానికి వాడలేదని, కావేరి పెళ్ళైన మీదట మొగుడి బాగోగులలో తలదూర్చినందున అప్పటి నుంచి ఎస్టేట్ పనులకు రాకనే కావేరి నుంచి వచ్చే సంపాదన నిల్చిపోయిందని, బోబణ్ణకు ఎస్టేట్‌లో వచ్చే నౌకరి జీతమే గాకుండా, పోస్ట్‌మాస్టర్‌గా వచ్చే వేతనం మరియు పోస్టాఫీసులోని

నెలసరి బాడుగ మొదలైన ఇతర నెలసరి ఆదాయాలు ఉన్నవని ఎస్టేట్ యజమానికి చెప్పింది వినయంగా".

ఇక బోబణ్ణ ఏమేమో వాదనల్ని చేసినా, అప్పు బాకి మాత్రం బోబణ్ణ లెక్కనుంచే తీర్చాల్సి ఉంటదని తీర్మానించబడింది. మాచమ్మ తన బిడ్డ వివాహంకు చేసిన అప్పుకు తను ఎలాగున బాధ్యుడ్నని బోబణ్ణ అన్నందుకు, ఎస్టేట్ యజమాని అలిజాన్ సాబ్ "ఆమె బిడ్డ ఎవరు? నీకు భార్యే కదా!" అని దబాయించాడు.

బోబణ్ణలో కోపం కట్టలు తెంచుకొని, అలాగైతే తను వేరు కుంపటి (కాపురం) పెట్టుకొంటానని ఎస్టేట్ ఓనర్ ముందు అరిచాడు.

అప్పుడు మాచమ్మ "ఇన్ని రోజులు సాకింది కావేరిని నీ వెనకే వీధిపాలు చేసేందుకేనా?" అని కొంకిరి మాటల్ని మాట్లాడింది. కావేరి కూడా అప్పుడు అక్కడే ఉంది. మాచమ్మ అలాగని అన్నప్పుడు బోబణ్ణ కావేరి వైపుకు చూసాడు. కావేరైతే బోబణ్ణ ఎవడో అన్నట్లుగా మొగుడిమీద శూన్య దృక్కుల్ని నిల్పింది.

కావేరిలో మొగుడు వదిలేసి వెళ్ళిపోతే, ఆ విధంకు సై అన్నట్లుగా స్థిర చిత్తంతో ధృడంగా ఉన్న విధంను చూసిన బోబణ్ణ హతాశుడైయ్యాడు. తన ముద్దుల కొడుకును, కూతుర్ని గుర్తుకు తెచ్చుకొన్నాడు. తన పోస్ట్‌మాస్టర్ డ్యూటీని గుర్తు తెచ్చుకొన్నాడు. చివరికి ఆ అప్పును తనే తీరుస్తానని వాగ్దానం చేసి చెపుతున్నప్పుడు అతని కంఠం గద్గదితమైంది.

ఆ రోజు సాయంకాలం వరకూ బోబణ్ణ ఉత్తిగనే అడవి సుమంలాగ ఉన్నాడు. జీవనంలో తను ఇక ఏ ధోరణిని అనుసరించాలనేది అతనికి తోచనట్లైంది. అన్నిటికి హ్హూ... ఉహ్హూ... అనే రెండు పదాల్నే జవాబుగా చెపుతున్నాడు. ఎవరో వచ్చి ఉత్తరం రాసి పెట్టండని అడిగాడు. ఉత్తిగనే యాంత్రికంగా రాసి ఇచ్చాడు. సాయంకాలం గడిచి చీకట్లు ముసిరినవి. ఇంట్లోకి వెళ్ళొచ్చో లేదో అనే డోలాయమానంలో ఏదేదో దాన్ని యోచిస్తూ పోస్టాఫీసు నుంచి లేచాడు.

ఆ వేళకు సరిగా దూరంలో ఎవరో మాట్లాడుకొంటూ వస్తునట్లుగా కనబడింది. పదో పదైదు మందో గుంపుగా రోడ్ మలుపున కనబడ్డారు. వాళ్ళెవరైయుండొచ్చని బోబణ్ణ దిట్టించి చూస్తూ నిలబడ్డాడు. గుంపు నిధానంగా పోస్టాఫీస్ వద్దకే వచ్చింది. బోబణ్ణ చూస్తూనే ఉన్నాడు. చీకట్లు బాగా కమ్మినందున ఎవరూ ఎంత దగ్గర నుంచైనా స్పష్టంగా కనబడట్లేదు. ఎవరో ఒక ఆడ కూతురు రోదిస్తుంది మాత్రం వినబడింది. బోబణ్ణైతే ఆ గుంపులో ఉన్న ఒకడికి స్పష్టంగా కనబడిన తక్షణమే, "ఈ పక్కలేసే కేడిగాడే పోస్ట్‌మాస్టర్ డ్యూటీని చేస్తుంటే మరిక ఏమి మంచి జరుగుతది జనంకు" అని అరుస్తూ

ముందుకొచ్చాడు. ఇంటి పరివారంతో జరిగిన ఘర్షణ నుంచి కుంచించుకుపోయిన బోబణ్ణ మనసుకు ఆ మాటలు ఆవిర్లు పెడ్తున్న నీళ్ళను తలమీద కుమ్మరించినట్లుగా భాసమైంది. గుంపు చెంతకు చేరుకొంటుండగా మూగూరు గ్రామంలోని ప్లాంటేషన్ (ఎస్టేట్) మేస్త్రి, "ఎవడ్రా లంజాకొడుకు... లేనిది, జరగనిదీ నామీద చెప్పినోడు. వాడు నికార్సైన మొగోడైతే ఇప్పుడు చెప్పమనండి ఆ మాటల్ని" అంటూ అరిచాడు. ఇప్పుడు బోబణ్ణ కంటికి ఆ గుంపులో ఉన్న బేలాయ, అతని భార్య, కూతురైన రత్తమ్మ, పద్మ మొదలైనోళ్ళంతా ఒక్కొక్కరుగా దృగ్గోచరమైయ్యారు.

ఆ గుంపంతా విప్పసారా తాగినట్లుగా ఘుమ ఘుమల కంపు వాసన వారి నుంచి వస్తుంది. వచ్చిన తక్షణమే వారంతా హీనంగా, నీచంగా బోబణ్ణ మానాన్ని తిట్టూ రేగిపడుతున్నారు. బోబణ్ణ క్రుద్ధుడై మూగూరు మేస్త్రీతో "వళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు కొడకా... నీలాంటోళ్ళు పదిమంది నా చేతికింద ఈ ఆత్మకూరులోని ఎస్టేట్‌లో తోట పనుల్ని చేస్తుంది తెలుసా నీకు?" అంటూ రేగాడు.

"నువ్వు ఘనమైన వ్యక్తివే అయితే ఈ ఉత్తరాన్ని రాసి మా యువతి మర్యాద తీసే పాడు పనికి ఎందుకెళ్ళావు?" అని అంది ఏదో ధ్వని.

"ఎవడు రాసాడో అతడ్నే అడుగు. నా దగ్గర ఎందుకు పొగరు, వగరు చూపిస్తావు?" అంటూ బోబణ్ణ ఆ గుంపు నుంచి వచ్చిన ఆ శరీరవాణితో అన్నాడు కటువుగా.

బోబణ్ణ అలాగని మాట్లాడిన తక్షణమే "ఇంకెవడు రాసాడు నీ అయ్య! అబద్ధాల్నే మొరుగుతున్నావు కదా" అంటూ బేలాయడు ఒక కార్డ్‌ను బోబణ్ణ ఎదురులో పట్టుకొని చూపించాడు. బోబణ్ణ అప్పుడు ఆ కార్డ్‌ను చూసాడు. చూడగా అది మొదటగా బేలాయకు వేరెవరినుంచో ఆకాశరామన్న రాసిన ఉత్తరంకు నకలుగా తను మరొక ఉత్తరం రాసి పోస్ట్ చేసింది గుర్తుకొచ్చింది. అది తను రాసిందేనని, అయితే అది మొదలు బేలాయకు వచ్చిన ఉత్తరం చీలిక పీలికలైపోయినందున అది మరలా అతనుండే చోటుకు పోస్ట్ చేస్తే సరిగా ముట్టుతదో లేదో అని భావించి దాన్ని నకలుగా మరో కొత్త ఉత్తరంను యథాతథంగా రాసి పోస్ట్ చేసానని ఆ గుంపుకు చెప్పాడు. గుంపులో ఎవరూ అతడి సవివరమైన మాటల్ని వినేందుకు సిద్ధమై లేరు కదా!.

ఆ జనంకు ఈ కార్డ్‌లోని సమాచారాన్ని అబద్ధమేనని నిరూపించి, రాసిన బోబణ్ణను శిక్షిద్దామనే ఆతురత వాళ్ళ ప్రవర్తన నుంచి కనబడుతుంది కదా! అంతేగాకుండా మూగూరు గ్రామం మేస్త్రి మరియు కొంతమంది ఈ సందర్భాన్ని తమకు అనుకూలంగా చక్కగా ఉపయోగించుకొని బేలాయడి కూతురైన పద్మ హృదయంలో ప్రేమ ప్రభావంను పొందేందుకని ప్రయత్నిస్తున్నారు.

ఈ గలాటా విని కావేరి, మాచమ్మ మరియు పిల్లలు... లోపల్నుంచి బయటకొచ్చి నిలిచారు. బేలాయ జరిగిందంతా వివరించసాగాడు. బోబణ్ణే తన కూతురైన పద్మను మూగూరు మేస్త్రి ఉంచుకొన్నాడని లేనిపోని అసత్యాల్ని ఊరంతా చాటింపు వేసిందే గాకుండా, ఆ ఉత్తరాన్ని ఉజిరె పట్టణంకు పంపాడని, తను ఉజిరెలో లేకుండా బెళ్తంగడికి వెళ్ళినందున ఆ ఉత్తరాన్ని అక్కడికే పంపారని, అయితే ఉత్తరం అక్కడికి వచ్చి తనకు చేరే సమయంకు తను అక్కడ ఉండకనే బంట్వాళకు వెళ్ళానని అందుచేత మరలా ఆ ఉత్తరం బంట్వాళ వరకూ వచ్చి తనకు చేరిందని, ఆ ఉత్తరం వెళ్ళిన వెళ్ళిన 'దక్షిణ కన్నడ' జిల్లాలోని ప్రధాన పట్టణాలన్నిట్లోనూ తిరుగుతూ అక్కడుండే వాళ్ళందరూ చదివి చదివి తనుండే అడ్రెస్‌కని పంపినందున తన బంధుబళగం, కుల వర్గం ఎదురు తన మర్యాద సంపూర్ణంగా నశించి పోయిందని బేలాయ మాచమ్మకు వివరించాడు విషాదంగా.

తన కూతురుకు వరుడ్ని చూసి వెతికేందుకని వెళ్ళానని, అయితే ఇప్పుడు ప్రస్తుత పరిస్థితిలోనూ భవిష్యత్‌లోనూ ఎవరూ తన పుత్రిని వివాహం చేసుకొనే సంభవమే లేదని, వరుడు దొరకక తన జాతి(కులం)లో ఎంతో మంది కన్యలు దారి తప్పి వెళ్ళారని భోరునే విలపిస్తూ చెప్పాడు బేలాయ.

దీనితో పాటుగా మూగూరు మేస్త్రి మరలా ముందుకే దూసుకొచ్చి ఉత్తరం ద్వారా తప్పుగా విషయాన్ని తెల్సుకొన్న బేలాయ తన కూతుర్ని చంపి ఉప్పుపాతరేస్తానని అందరెదురు ప్రమాణం చేసింది; అంతలో పుణ్యానికి విషయమంతా తన చెవికి సోకినందున పరిగెత్తుకొని బేలాయడి ఇంటికి వెళ్ళి ఆ సుందర యువతి ప్రాణం కాపాడానని ఆత్మ ప్రశంసతో పాటు చాడీల్ని చెప్పాడు మాచమ్మకు.

ఇక మాచమ్మ కూడా వైరి పక్షమైన ఆ మూగూరు మేస్త్రి జతగా "ఊర్లోని అనైతిక పంచాయితికి బోబణ్ణ ఎందుకు ముందుకొచ్చాడు. మా ఇల్లును పోస్టాఫీసుగా మార్చి మా మర్యాదంతా బజారు పాలు చేస్తున్నాడు. ఆ పోస్టాఫీసు వచ్చిన తర్వాతే ఈ ఆత్మకూరుకు అనిష్టం పట్టుకొంది" అని అరవసాగింది.

బోబణ్ణ పరంగా మాట్లాడేవారెవరూ ఆ గుంపుకు కనబడలేదు. ఒకరిద్దరు బేలాయడికి వచ్చిన మూల ఉత్తరాన్ని చూసి చదివి ఉన్నారు. వాళ్ళకూ బోబణ్ణే ఆ మొదలు ఉత్తరాన్నీ ఎందుకు రాసి ఉండకూడదు అనే అనుమానం ప్రారంభమైందో ఏమో... ఇక వాళ్ళెవరూ ఆ మాటల యుద్ధంలో నోటిని విప్పలేదు. అందుచేత అక్కడికి బేలాయడి తరుపున వచ్చినోళ్ళందరూ విజృంభణంగా బోబణ్ణమీద యథాతథంగా తిట్టసాగారు.

బోబణ్ణకు తన తప్పైనా ఏమిటనేది అర్థంగాక ఉత్తిగనే మూగ పశువులాగ

నిలబడ్డాడు. అందరూ తిట్టి తిట్టి నిషా తగ్గిన మీదట చల్లబడుతారులే అని భావించుకోసాగాడు. అంతటికీ సమాప్తమనే అంకం అనేది ఒకటి ఉంటదిలే అని ఊహించాడు. ఈ రంప రాద్ధాంతంకన్నా ఎక్కువగా దుఃఖాన్ని కలుగజేసిందేమిటంటే కావేరిలోని మౌనమే కదా అని అతను వ్యథచెందాడు. ఒకే ఒక ఆక్షేపణా పలుకును పలకకనే ఆమె స్తబ్దుగా ఉంది. అవమానంను సహించేదానికన్నా రౌరవ నరకం మరొకటి ఉండదు అని అన్పించింది బోబణ్ణకు.

"చూడు బేలాయా... నా డ్యూటీ నేను చేసాను. నీ ఉత్తరం ఇక్కడ చీలిక పేలికలై పాడుబడిపోతూ ఉంది. దాన్ని నకలు చేసి సుభద్రంగా పంపాను నువ్వు ఉన్నచోటుకు. నీ పుత్రి ఎటువంటిదో, నువ్వెటువంటోడివో నాకెలా తెల్సు" అన్నాడు బోబణ్ణ సమచిత్తంగా.

"ఔనౌను... నువ్వొక్కడివే పెదరాయుడిలాంటోడివి. ఊర్లో మిగిలినోళ్ళందరూ పోకిరి ముండాకొడుకులే. ముందుగా నీ ఇంటిని, నీ ఇల్లాలును బందోబస్తులో పెట్టుకొని మిగిలిన ఊరి జనం గురించి మాట్లాడు. నీ చేతిని పట్టుకొన్నామె మొదలు మొదలు ఎంత మంది ఇళ్ళలో గడిపి వచ్చిందో విచారించు వివరంగా" అని మూగూరు మేస్త్రి బోబణ్ణ మనసును గాయపరాలన్నట్లుగా మాట్లాడాడు.

అప్పటి దాకా ఓర్పు, సహనం నుంచే మాట్లాడుతున్న బోబణ్ణకు ఒక్కపాటుగా కోపం కపాలంకు ప్రాకింది.

మూగూరు మేస్త్రి పిచ్చి మాటలకు అక్కడున్నోళ్ళందరూ అప్రతిభులైయ్యారు. ఒక క్షణకాలం అక్కడ మౌనం ఆవరించింది. అందరూ బోబణ్ణ ఏమి చేసాడని ఆపాదన మోపి అక్కడికి వచ్చారో, అటువంటిదే అయిన హీనకృత్యానికి మూగూరు గ్రామం మేస్త్రి తమ ఎదురే దిగజారాడని అనుకొన్నారు. అయితే అతను అనినదానికి విరుద్ధంగా ఎవరూ ఏమి మాట్లాడలేదు. ఎందుకంటే మూగూరు మేస్త్రి ఎవర్ని ఉద్దేశించి అన్నాడో, ఆ మాటలు తాకినోడ్నుంచే(బోబణ్ణనుంచే) ప్రతిభటనను ఆపేక్షించారు. బోబణ్ణ కావేరి వైపుకు చూసాడు. కావేరి కళ్ళలో ఏదో దిగ్మూఢత ఆవరించి ఉంది కదా! ఆమె ఏమి మాట్లాడకనే తన తల్లివైపుకు తిరిగింది. మాచమ్మ కూడా బోబణ్ణ మీదుండే ద్వేషం నుంచి ఏమి మాట్లాడకనే నిలిచింది.

వీళ్ళందరూ (కుటుంబం అంతా) తన మీద తిరస్కార భావం నుంచి ఆ ఆపాదనమూ మోసేందుకు తయారై ఉన్నదాన్ని చూచిన బోబణ్ణ నేత్రాలు చింత కణికలైనవి. "ఏమన్నావురా... లంజాకొడకా" అంటూ ముష్ఠి బిగించి మూగూరు మేస్త్రి మూతిమీద బలంగా గుద్దాడు. మేస్త్రి వికారంగా అరుస్తూ దప్పనే నేలమీద పడ్డాడు. అతను పడిన

రీతిచూసి మంచిగానే అతనికి ఒక గతి చూపెట్టానులే అని బోబణ్ణ అనుకోసాగాడు. గుంపులో ఉన్నోడెవడూ మూగూరు మేస్త్రికి శైత్యోపచారం (శుశ్రూష) చేసేందుకు ముందుకే రాలేదు. అతని తరుపున మరెవరు వస్తారో రానీయ్ అని ముష్ఠి బిగించి కోపావేశం నుంచి బుసగొడ్తున్నాడు బోబణ్ణ.

బోబణ్ణడి పరాక్రమం అత్యున్నతంగా ఉన్నదాన్ని కనుగొంది మాచమ్మ. ఆ మొత్తం గుంపులో బోబణ్ణ గొప్ప వీరాధివీరుడిగా పెరిగాడనే అనుమానం మాచమ్మలో ఉంది. ఇప్పుడు కావేరి మనసు పరాక్రముడైన వీరాధివీరుడైన బోబణ్ణ మీద ఎక్కడ మరలుతదో అనే భయం అయ్యింది ఆ ముసల్దానికి. మౌనంగా చుట్టూ చేరి నిలబడ్డ గుంపులోకి సర్రునే దూరుకొని పడిఉన్న మూగూరు మేస్త్రి వద్ద కూలబడి "అయ్యయ్యయ్యో... చంపేసాడు కదా... నీజన్మ పాడుగాను! నీలాంటి వెధవకు కూతుర్ని కట్టబెట్టి, బిడ్డనోటికి మట్టిని వేసాను కదరో!" అంటూ పొర్లి పొర్లి తిట్టసాగింది. ఆమెతో పాటుగా మరిద్దరు అప్పటికప్పుడే మూగూరు మేస్త్రికి తాము పరమాప్తు లన్నట్లుగా భావించుకొంటూ, అయ్యయ్యో... వెళ్ళిపోయాడు కదా పైకి! వస్తారులే పోలీసోళ్ళు రేపు అంటూ వదరసాగారు.

బోబణ్ణ చుట్టూరా చూసాడు. పరిస్థితి వికోపంకు జారుతుంది అన్నట్లుగా కనబడింది. మూగూరు గ్రామం మేస్త్రీకి శ్వాస నిల్చిపోయిందేమో అనే అనుమానం అతనిలో జనించింది. అనిరీక్షిత అనపేక్షిత కష్టాల అఘాతంకు జర్జరితుడైన బోబణ్ణలోని బిగించిన పిడికిలి (ముష్ఠి) తేలికపడసాగింది.

కావేరి పడిపోయిన మేస్త్రి మీద నీళ్ళు చిలకరించేందుకని ఇంట్లోకి వెళ్ళింది. "చచ్చాడులే దొంగలంజాకొడుకు" అంటూ ఇద్దరు ముగ్గుర్ని నెట్టేసి ఆ గుంపు నుంచి బయటపడ్డాడు బోబణ్ణ.

"అరెరే... ఎక్కడికి వెళ్తున్నారు?"

"అరెరే... ఆపండి కొంచెం అతడ్ని"

"నిలబడయ్యా"

"ఓయ్... ఓయ్... ఆపండి పోస్ట్‌మాస్టర్‌గార్ని"

ఇటువంటి మాటలు గుంపు నుంచి వస్తుండగా బోబణ్ణ అందర్నీ నెట్టేస్తూ వేగంవేగంగా వెళ్ళిపోయాడు.

"ఓయ్... ఓయ్... పట్టుకోండి వారిని" అని ఎవరో ఎవరికో కేక పెట్టి చెప్పారు. ఎవడో దారిలో వస్తున్నోడు బోబణ్ణను ఆపేందుకు అడ్డుగా నిలిచాడు. బోబణ్ణ ఝూడించి అడ్డు వచ్చినోడి పొట్టమీద, ముఖం మీద బలంగా బాక్సర్‌లాగ ముష్ఠి ఘాతాల్ని కురిపించాడు. అతను ఎక్కువ తక్కువగాకుండా కమక్ కిమక్ అనకనే మరోమాటను

పలకకనే నేలమీద పడ్డాడు. అతని వెనకే వస్తున్న ఇంకొకడు తన ముందున్నోడికైన గతిని చూసి కాలికి బుద్ధి చెప్పాడు. ఇద్దరు ముగ్గురు ఆ రోడ్‌లో పరిగెత్తుతున్న దాన్ని చూసిన ఊరి జనంకు ఎవర్ని పట్టుకోవాలో ఏమేమి కతో తెల్వక చుట్టు పక్కలున్నోళ్ళు కంగారై నిలిచారు స్తబ్దుగా. కోపం నుంచి జమదగ్నిలాగ అగ్నివర్షంనే కురిపిస్తున్న బోబణ్ణ ఇప్పుడు కొత్తగా అడ్డుగా వస్తున్న నాగల్ని మోస్తున్న రెండు కాడి ఎద్దులలో ఒకదాని కడుపులో ఉన్న తిండంతా కక్కేటట్లుగా గుద్దాడు. వాటికి ఈ హఠాత్ పరిణామం నుంచి తలచెడి నాగలి సమేతంగా గుంపుమీదకు దూసుకొచ్చి ఐదారుగుర్ని పడదొక్కి అటెటో పరిగెత్తినవి. బోబణ్ణ వెనుదిరిగి చూడకనే పరిగెత్తి పరిగెత్తి కటిక చీకటిలో కరిగిపోయాడు.

మరుసటి రోజే పోస్టాఫీసు విద్యుక్తంగా మూయబడింది. కావేరి మాచమ్మతో కల్సి బతుకుబండి నిర్వహణకని ఎస్టేట్‌లోని పనులకు వెళ్ళసాగింది.

(సమాప్తం)

1973లో పూర్ణచంద్ర తేజస్వీగారు కన్నడభాషలో రచించిన ‘అబచూరిన పోస్టాఫీసు’ అనే కథకు యథాతథా తెలుగు అనువాదం.

ఈ కథ చలనచిత్రంగా నిర్మించబడి, జాతీయస్థాయిలో ఉత్తమ ‘ప్రాంతీయ చిత్రం’గా బహుమతి పొందింది.

# హులియూరులోని సరిహద్దు

"సమకేంద్ర వృత్తదాచంద్ర తారకమాలె
ఒందరొళగొందు కూడి క్రమబద్ధ పరిధి ప్రపంచ
చెన్నాగి ఎణ్ణెయుజ్జిద చక్రసంతాన,
ఉరుళుతివె నిరాయాస, హళి తొగలుపట్టి
చైనిన సరళ దారియలి"

–గోపాలకృష్ణ అడిగ

వర్తుల, వర్తుల, వర్తులంగా గరుడ (గద్ద) నీడొకటి దభీల్నే లోయలోపడి, మరలా చటాల్నే పర్వతాన్ని ఎక్కి, తుంగానదిలోని నీటిలో తేలి ఆడి, ఆగసం నుంచి అరకొరగా జారిపడిన సూర్యకిరణాలలో తన దేహాన్ని నిర్దేశిస్తూ చుట్టూరా తిరుగుతుంది (గిరికీలు కొట్టుంది). పైకి, ఇంకా ఎంతో పైకెళ్ళి హాయిగా తన రెక్కల్ని పరచుకొని (విశాలంగా చేసుకొని) ఎక్కడెక్కడికో గిరికీలు పెట్టూ పెట్టూ తేలిపోతుంది ఆ గద్ద. పైకి ఎగురుతుందో క్రిందకు దిగుతుందో... దాన్లోని మాంత్రిక వర్తుల విన్యాసం భూగ్రహంలోని తార (నక్షత్రా)ల దైత్యరాసక్రీడకు అద్దం పట్టినట్లుగా ఉంది. దాని నీడ హులియూరులోని గృహాల మరియు బృహదాకారమైన వృక్షాల ఎద (హృదయ) భాగంలో చొరబడి ఎటో వెళ్ళిపోయినా అది (గద్ద) ఇంకా ఆకాశంలోనే, ఇది (నీడ) ఇక్కడే ఉంది కదా! పొలం మడుల్ని చదును చేస్తున్న లింగడితో పాటుగా ఎవరు కూడా తలలెత్తి ఆ గద్దను నిశితంగా చూడలేదులే. ఆ గద్ద (గరుడ)మాత్రం ఏదాన్నో ఒత్తి ఒత్తి మరల మరలా (పునఃపునహా) చెపుతున్నట్లుగా హులియూరులోని నెత్తిమీద గిరగిరగిర తిరగనే తిరుగుంది.

"అల్పప్రాణుల్ని ఎగరేసుకెళ్ళే ఈ క్షుద్రపక్షి దేవుడితో సమానమట వెధవముండాకొడుక్కి. కులగోత్రాలు లేనిదాన్ని పెళ్ళిచేసుకొనే యత్నంలో ఉన్న ఈ తిక్కలోడికి, జంతుకళేబరాల్ని పీక్కుతినే ఈ పక్షి ఇక దేవుడితో సమానమట" అంటూ రంగప్పగౌడగారు గరుడడ్ని (గద్దను) దేవుడితో పోల్చి దాన్ని కొట్టగూడదని (చంపగూడదని) అనిన కొడుకైన సోమును హీనామానంగా తిట్టారు.

ఆగసంలో వందలకొద్ది మేఘాలు ఒకదానికొకటి పెనవేసుకొని, చూసేందుకు ఆ దృశ్యం పిచ్చోడి మెదడులాగ ఉంది. అడవినుంచి జీరుండ పురుగుల 'జీ' అనే రొద ఒకే సమంగా వస్తుంది. దూరానున్న పర్వత శిఖరాలు, లోయలు తమ తమ చంకలలో చీకటిని ఎత్తుకొని స్తబ్దుగా నిలిచినవి. హులియూరులోని చుట్టుపక్కల ఒక విధమైన హతమారి వాతావరణం కప్పేసి యుంది. సోము వరండా ముందున్న మెట్లమీద కూర్చునియున్నాడు. ఎదురులో చచ్చిపడియున్న కోడిపిల్ల వైపుకు అతని చూపు కించిత్తైనా ప్రసరించినట్లుగా లేదు.

ఆకాశం వైపుకు చూస్తూ అనుకోసాగాడు. "కావాలనుకొంటే అమ్మనాయనలు సాకిన కోడిపిల్లలన్నీట్నీ తన్నుకుపోనీ. ఈ ఇంటిని, ఇంట్లోని మణిమాణిక్యాల్నంతా మోసుకొనిపోనీ! అమ్మ నాయనల్ని మోసుకొనిపోనీ, నేను మాత్రం ఈ రాజగరుడను చంపేదిలేదు. దీన్ని చంపి నేనెందుకు నరకానికి వెళ్ళాలి? ఈ విష్ణు వాహనాన్ని చంపితే మొన్న మల్లినమడుగు గ్రామంలోని పూజారయ్య చెప్పినట్లుగా రోహిణి కార్తెలోని మటమటలాడే ఎండలో నడుచుకొనే నరకానికి వెళ్ళాల్సి ఉంటదట హంతకుడికి". నీలాకాశంలో నీలవర్ణంతో ఉండే నారాయణుడు ఈ గరుత్మంతుడి (గద్ద) మీద ఎక్కి స్వారీ చేస్తాడని పూజారయ్య చెప్పినదాంట్లో సోముకు ఇక ఏ అనుమానం మిగిలి ఉండలేదులే.

"ఇంథటి పూజనీయమైన గద్దను చంపేది లేదని నేను చెప్పగా, నేను నా ప్రియతమరాలైన ముద్దుల నళినాక్షిని ప్రేమిస్తున్నదానికి, ఈ గరుడ పక్షి పురాణంకు ఏమి సంబంధముంది? థూత్, వెధవముండా కొడుకునట! ఈ అయ్య, అమ్మ ఇద్దరూ ఈక్షణమే చచ్చినా నాకేమి దుఃఖం ఉండదులే. అయ్యో, ఈ ఇంటి సరిహద్దు నుంచి బయటకు వెళ్ళేదెప్పుడు? నా మలమూత్రాల ప్రవృత్తీ నాయన ఆజ్ఞ నుంచే అవుతుంటవా? ఇక ఇక్కడ నా వయోమానధర్మంకు అనుగుణంగా ప్రేమించే ఒక హక్కు ఉందనే దాన్లో అర్థమేమి లేదు కదా!"

"ఔనౌను, నాయన చెప్పిన కుల వనిత సీతను నోర్మూసుకొని వివాహమాడితే ఈ హులియూరులోని సరిహద్దు నుంచి నేను బయటపడొచ్చేమో! ఔను, అదేంటి ఆమెనే పెళ్ళి చేసుకోమంటున్నాడు?నాయన ఆరోజు ఆ కన్యామణిలోని శరీరసౌష్టవాన్నంతా నోటినిండా పొగిడి, వర్ణించి వివాహమాడమని నన్ను ప్రలోభించాడు కదా! ఆమేమో నాలుగుసార్లు మామా మామా అంటూ ప్రీతిగా పిల్చినదానికి వాత్సల్యపూరితుడై నాకామెను అంటకట్టాలని భావించాడు కదా నాయన"

"నేను ఈ అయ్య (నాయన) ఇచ్చకోసం బతుకుతున్నాను.

ఆయనేమో నా తాత ఇష్టప్రకారంకని బతికాడు.

నాకు జనించబోయే వాడు నా ఇష్టంకని బతికేది ఉంటది కదా"

"అయ్యో, ఈ హులియూరులోని సరిహద్దులో ఒకటి ఇంకొకదానికని బతుకుతుంది కదా! గాలికూడా ఈ అడవిలో పెనవేసుకొన్న లతలనుంచి కాళ్ళు చేతులకు బేడీలు వేయించుకొన్న ఖైదీలాగ ఉంది కదా!" ఇక ఇప్పుడు మెడపట్టినందుకో ఏమో తల వాల్చిన సోముకు చనిపోయి పడియున్న కోడిపిల్ల ఒకటి కనబడింది.

"ఈ అమ్మ నాయనల పీకలకు ముక్కునుంచి పొడిచి ఆకాశంకు ఎగిరి వెళ్ళిపోవాలి" అని అన్పించింది సోముకు.

"నేనే గురుత్మంతుడ్ని. అడ్డు అదుపులేని ఊపు ఉత్సాహం నుంచి ఆకాశంలోకి ఎగిరి వెళ్ళిపోవాలి తక్షణమే" అని అనుకోసాగాడు సోము.

చనిపోయిన కోడిపిల్లలోని మృదువైన రెక్కల ఈకలు పిల్లగాలికి అటు ఇటు కదులుతున్నవి. దానిమీద ఐదారు గండుచీమలు తిరుగుతున్నవి. దాని దగ్గరలోనే టామి (కుక్క) నాలుగు కాళ్ళను ముడుచుకొని నిద్రపోతున్నట్లుగా నటిస్తుంది. అయితే వాస్తవంగా అది తన ఎడం కంటిని వెంట్రుకవాసి అంతరంలో తెరిచి కోడిపిల్ల వైపుకు తన చూపును ప్రసరిస్తుంది. బహుశః ఈ కోడిపిల్లను తను తినొచ్చో, ఒకవేళ తింటే ఎవరైనా కొట్టారేమో అని యోచిస్తున్నట్లుగా దాన్నుంచి కనబడుతుంది. అక్కడే తల్లి కోడి చనిపోయిన తన పిల్ల ఎదురే ఉసుళ్ళు, మరియు చెదపురుగులు బుళుబుళుమంటూ ఒక పుట్టనోటినుంచి బయటపడేందుకు ఆత్రం ఆత్రంగా వస్తుండగా, ఆ పురుగులన్నిట్నీ ఒకే విధంగా గుళుం అన్నట్లుగా గుటకాయ స్వాహా చేస్తుంది.

ఉసుళ్ళలోని లయబద్ధాన్ని చూస్తుండగా నూరారు ఆలోచనలు సోము తలలోకి దూసుకొస్తున్నా, అతను చిత్తశూన్యుడిలాగ ఎదురులో జరుగుతున్న తతంగాన్ని గమనిస్తున్నాడు. బిలం నోటినుంచి బయటకొచ్చిన ఉసుళ్ళన్నీ క్షణార్థంలోనే మాయమౌతున్నవి. ఒక పురుగైతే బయటకొచ్చి ఇంకేంటి ఎగరొచ్చులే అని రెక్కల్ని విప్పనే విప్పింది. మరుక్షణానే దాని రెక్కలోని అంచు కోడి ముక్కునుంచి మాయమౌవ్వగా సోము లోలోపలే రోమాంచితుడై తల ఊపాడు. వ్యోమ (గగన) విహారిగా ఉన్న అతని మనస్సు (చిత్తం) అప్పటికప్పుడే ఈ క్షుద్ర తతంగంలో తాదాత్మ్యమైంది ఎలాగోకదా! మరింత తదేకంగా మరో పురుగు బయటకొచ్చేదాన్నే ఉత్సాహంగా చూస్తూ ఉండిపోయాడు. చీకటినిండిన ఆ శూన్యబిలం (కంత) నోటిచెంత చెదపురుగులు క్రితం రాత్రంతా మోసుకొచ్చి తెచ్చి పడేసిన ఎర్రమట్టి కుప్పలు, దానిమీదంతా కోడి కాలివేళ్ళ అడుగుల గుర్తులు ఉన్నవి కదా! అప్పటికే ఎంతో సేపట్నుంచి జరిగిపోయిన నూరారు దురంతాలకు

ప్రతీకలన్నట్లుగా అక్కడంతా చెల్లాచెదురై పడియున్నవి ఉసుళ్ళలోని రెక్కలు. బిలం నోటిచుట్టూ ఆ ఎరుపుమట్టిలోని పుట్ట పరిధినుంచి బయటే నిల్చి మెడవాల్చి ఆ చెదపురుగులు బయటకొచ్చేదాన్ని ఏకాగ్రతాదృష్టినుంచి చూస్తుంది తల్లికోడి. అక్కడే ఆ పుట్ట ప్రక్కనే నిద్రపోతున్నట్లుగా నటిస్తూ పడుకొని ఉంది కుక్క (టామి). ఆ చెదల పుట్ట చెంతే ఈ అల్పజీవుల పోరాటంలోని పుణ్య ముహూర్తం చూసేందుకని ఎన్నో సంవత్సరాల్నుంచి పెరిగి పెద్దదై నడుం వంగి వాలి నిల్చాను అన్నట్లుగా బిలం వైపుకే ఒరిగి నిల్చిన ఒక మోదుగ వృక్షం ఉంది. సోముకైతే ఇవన్నీ సూదిమొనమీద నిల్చి తల్లి కోడినుంచి జరగబోయే ముందు కార్యాన్ని చూడాలనే ఆత్రంలో ఉన్నట్లుగా అన్పించింది.

"హ్షుక్" అంటూ టామి అప్పటికప్పుడే తుమ్ముతూ లేచి నిలబడింది. భయపడిన కోడి ఇటువైపుకు చూసినప్పుడు రెండు పురుగులు (ఉసుళ్ళు) బతికాములే అని ఎగిరి, ఐదారు గజాల దూరం ఎగిరిపోయేంతలోనే ఎక్కడ్నుంచో ఒక నల్లపిచ్చుక వచ్చి, ఆ రెండిట్నీని అంతరిక్షంలోనే మింగేసింది. హులియూరులో తమ బిలం పరిధి మీరే ఈ క్షుద్రపురుగులకు అయ్యే గతిని చూసి అంతా అర్థమైన దానిలాగ స్తబ్దుగా నిలబడ్డ ఆ మోదుగ చెట్టులోని వెడల్పాటి కొన్ని ఆకులు మృదుగాలికి అటుఇటూ ఊగినవి.

కుక్క (టామి) తుమ్ముకు బెదిరిన సోము దానివైపు చూసాడు. అది లేచి వళ్ళు విరుచుకొని గోడచాటుకు చూస్తూ ఎవర్నో కనుగొని తోక ఊపసాగింది. ఆవైపు నుంచి ఎవరో వస్తున్నట్లని భావించి సోము చూడసాగాడు. అయితే ఒకట్రెండు నిమిషాలు గడిచినా ఎవరూ రానేలేదు. టామి మాత్రం కుశాలుగా తోక ఊపుతూనే ఉంది. అరే, ఇదేంటి? సోముకు ఇక కచ్చితంగా అర్థమైంది గోడచాటున ఎవరో నిలబడ్డారని.

"ఏయ్, ఎవరు నించొన్నారురో అక్కడ?" అన్నాడు బిగ్గరగా

"హిహి నేనయ్యా" అంటూ రంగప్పగౌడగారి జీతగాడైన లింగడు వెల్లవేసిన గోడ పక్క తన బొగ్గు లాంటి నల్లటి ముఖాన్ని బయటకు చాపాడు.

"అక్కడెందుకు నించున్నావురో కోతి?" సోము దబాయించాడు.

"హి హి, ఉత్తిగనే చిన్నదొరా"

"ఏంటి నీ నెత్తి, ఉత్తిగ ఉత్తిగనే ఎందుకు నిల్చావు అలాగున?"

"హి హి, ఉత్తిగనే"

"అలాగైతే అక్కడ నిలబడొద్దు, వాన వచ్చేటట్లుగా ఉంది. వెళ్ళు"

"హి హి, ఉత్తిగనే"

"ఏంట్రో హిహి! ఏందిరా ఉత్తిగ ఉత్తిగనే, వెళ్ళు ఇక్కడ్నుంచి... నా నెత్తి తినే కొడకా"

సోముకు  కోపం వచ్చింది. సోములోని సూక్ష్మదృష్టికి లింగడు నాలుగైదుసార్లు తన ఓరచూపును చచ్చిన కోడిపిల్లవైపుకు నిల్పినప్పుడే అతను వచ్చింది దేనికనేది అర్థమైపోయిందిలే. లింగడొచ్చింది కోడిపిల్లకనే.  గోడదాపున ఎంతో సేపట్నుంచి నిలబడి తదేకదృష్టినుంచే దాన్ని ఎగరేసుకెళ్ళే వాడిలాగ ఆత్రం ఆత్రంగా పొంచి చూస్తున్నాడు కదా! ఉత్తిగ ఉత్తిగనే అని అంటే చిన్నదొర  నిధానించేదిలేదు. ఒకవేళ చిన్న దొర తిట్టే పటేల్‌కు వినబడొచ్చేమో అనే భయం పుట్టింది లింగడిలో. విధిలేక గోడచాటునుంచి బయటకొచ్చి నెత్తిని పర్రపర్రా గోక్కుని కోడిపిల్ల వైపుకొకసారి సింహావలోకనం చేసి "హిహి, ఉత్తిగనే..." అంటూ సాగదీసాడు. అయితే సోముకు అతను (లింగడు) పాతరాగంనే మరలా ఎత్తిన దాన్ని చూసి నఖశిఖాంతం కోపం వచ్చింది.

"బోడిముండాకొడుకా, గుద్దుతా, ఇంకొకసారి ఉత్తిగ ఉత్తిగనే అని అంటే" అన్నాడు కోపంగా.

లింగడు కంగారైయ్యాడు. లింగడి మనస్సులో అతనన్న మాటకు మరో అర్థమే లేనట్లుంది. అతనేమో ఊపిరాట అన్నట్లుగా సహజంగానే ఉత్తిగ ఉత్తిగనే అంటూ ఒదురుతున్నాడు. తాను అలాగున అంటే సోముదొర ఎందుకు రేగిపడుతున్నాడనేది అతనికి తెల్వనట్లుంది కదా!

"ఆ కోడిపిల్లకు గండు చీమలు పట్టున్నవి".

"పట్టనీ"

"హి హి ఉత్తిగనే చీమలు తిని పాడైపోతది"

"పాడైపోనీ"

"నాకైనా ఇస్తే తీసుకెళ్తాను దాన్ని"

"అందుకేనా గోడచాటు నిలిచావు గాడిదా, మొదటే మొరిగి ఉంటే నీ ప్రాణం ఏమైనా పోయిఉండేదా?"

సోము ఇలాగున అనినందున కోడిపిల్ల ఇక తనకు దక్కుతదని లింగడు మరో మారు దానివైపుకు చూసాడు. టామి లింగడ్నుంచి తన భక్తి ప్రదర్శనకు ఏమి ఉత్తేజనం కాని ప్రతిఫలం కాని దొరకనందున అనాసక్తియోగం వహించి మరలా పడుకొని నిద్రపోతున్నదానిలాగ నటిస్తూ పడియుంది.

"ఔన్రోయ్, ఆ కోడిపిల్ల ఒక పిచ్చుకంత పరిమాణంగా కూడా లేదు కదా! అంతటి చిన్నదాన్ని ఎట్లా తింటావ్రో?" అని సోము ప్రశ్నించగా లింగడికి ఎంతో నిరాశైంది. "ఈ పాడుబిడ్డ చిన్నదొర మాటలే అర్థంగావట్లేదు కదా! అన్యాయంగా ఆ కోడిపిల్ల నాకు దొరికేది లేదు కదా" అనుకొన్నాడు విచారంగా లింగడు. మడిలో నాగలికి ఎద్దుల్ని కట్టాల్సినోడు గౌడగారి ఇంటిమీద గద్ద ఎగిరింది, పటేల్‌నుంచి చిన్నదొర (సోము) మీద పడిన మొరటు (ముతక) మాటలు... వీట్ని చూసి నాగలిని పొలం మడిలోనే వదిలేసి, గౌడగారి ఇంటివైపుకు పరుగులు పెట్టి వచ్చాడు. పటేలేమో చిన్నదొరను హీనామానంగా తిట్తుంది చూసి, తననూ తిట్టొచ్చేమోనని భావించి గోడచాటున దాగాడు. ఇప్పుడేమో సోము ఇలాగున చెప్పింది విని, ఆ తదుపరి అతనికి ఇంకాస్తగా కడుపుమండింది. "ఇక్కడే ఈ కోడిపిల్ల ఇలాగున పడియుంటే ఆ గద్ద ఇంకొకసారి వచ్చినప్పుడు తన్నుకొని ఎగరేసుకెళ్తది చిన్నపటేలా" అంటూ తలెత్తాడు లింగడు.

అది మరలా ఆగసంలోనే గిరగిరా తిరుగుతుంది. ఆగసంలోని అభయహస్తం క్రింద భుగ్గనే రెక్కవిప్పి పిడికెడంత రొమ్మును నభం (ఆకాశం)లోని నీలివర్ణంకు ఎదురొడ్డి తిరగనే తిరుగుతుంది ఆ గద్ద. పైనేమో ఆగసంలోని అభయ హస్తం, క్రిందేమో అరణ్యంలోని వృక్షాల తళిరతోరణం. నడుమనున్న అంతరాళంలో ఒకే విధంగా సాగుతుంది దాని వర్తులనృత్యం. తలెత్తి చూసాడు సోము. గిరులు, శిఖరాలు, పనస, అరటి, పోక, కొబ్బరి, టేకు, కర్పూరవృక్షాలు... వీటిమీద ఎందుకు ఇది ఒకే సమంగా (విధంగా) సున్నా చుట్టినట్లుగా గిరికీ కొట్టుతుంది? తలెత్తిన సోముకు ఈ గద్ద ప్రవర్తన వేధించే యక్షప్రశ్నలాగ భాసమైంది. దాని ఒకొక గిరికీ చుట్టుకు బుద్ధుడు ప్రత్యక్షమై 'సర్వం శూన్యం, సర్వం శూన్యం, సర్వం శూన్యం' అని వ్యాఖ్యానించినట్లైంది.

"పూర్ణ మదః పూర్ణమిదం
పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ
పూర్ణ మేవావ శిష్యతే...

ఉపనిషత్‌ను ఋషి తన చెవిలో చెప్పినట్లుగా ఉంది. సోము ఒక విధమైన భక్తి నుంచి గద్ద వైపుకు చూస్తూ ఉన్నాడు.

అంతలో రంగప్పగౌడగారు అప్పటికప్పుడే "ఎవర్రో అది బయట?" అంటూ కేకపెట్టాడు. ఇంటెదురులో ఉన్న లింగడి ముఖం భయంతో చెమటపట్టి తడిసినట్లైంది. సోము ఏదో ఒక తరహాలోని అన్య మనస్సు నుంచి "ఎవరూ లేరు, నేనే ఉన్నాను" అని

బదులిచ్చి మరలా యోచనలో మునిగాడు. ఎవరు అని అడిగినప్పుడు నేనే గరుడలాగ మారి నాయన గొంతు నొక్కి చంపాల్సింది. ఎందుకు నాయనకు భయపడాలి? ఇక్కడుండే అందరూ నాయనకు గులామ్ (జీహుజూర్) గాళ్ళే, అందరూ పక్కాగా హల్కా (అలగా) జనమే. వీళ్ళనూ చంపి పడేయాల్సిందే. ఈ సోమరి లింగడ్నుంచి, తాము కోరుకొన్నామెనే తెచ్చి నాకు ముడిపెట్టాలనే ఈ అయ్య అమ్మ... ఈ అందర్నీ చంపేయాల్సిందే. వీళ్ళంతా మలమల మాడి శవాలై ఎందుకు నా ఎదురులో పడిపోకూడదు. నేనైతే వీళ్ళందర్నీ ద్వేషించే ద్వేషిస్తున్నానులే. ఇప్పటి ఈ నా ప్రవర్తనంతా నళినాక్షి మీద నాకున్న గుడ్డి ప్రేమని భావించుకొంటున్నారు ఈ మంకయ్యలు. ఆరోజు బస్టాండ్ దగ్గర మేనత్త ఉందని చెప్పి నళినాక్షి నా చెంతనుంచి జారుకొన్నప్పుడు గాఢంగా నన్ను ప్రేమించే ఆమె మీద ఎంథటి రోషం నాకొచ్చిందో కదా! అందుకే ఈ హులియూరులోని పిశాచాల పరిధినుంచి ఇప్పుడున్న ఈ సృష్టిని రక్షించుకోవాల్సే ఉందిలే నాకు! సోము గొంతు దురహంకారం నుంచి ఉబ్బి సృష్టికర్తలాగ అక్కడున్న జగత్‌మీద దృష్టి మరల్చాడు. ఒళ్ళంతా గద్దలాగనే గరగర రెక్కలు కట్టినట్లైంది. "నేనే శ్రీమన్నారాయణుడ్ని మోస్తున్న గరుత్మంతుడ్ని. వీళ్ళంతా కోడిపిల్లలే. ఆహ్, గద్దనైతే భలే మజబూత్‌గా ఉంటది" అని అనుకొన్నాడు.

"గద్ద దేవుడితో సమానమా?" లింగడు ముగ్ధుడిలాగ (అమాయకుడిలాగ) అడిగాడు.

అప్పటికప్పుడే ఉన్నపళంగా వాస్తవంలోకి జారి చెప్పాడు ఇలాగునః "ఒరేయ్ బోడిముండాకొడుకా. విను మంచిగా... చచ్చిన పిమ్మట మన ఆత్మల్ని మోసుకొని స్వర్గానికి చేర్చే వాళ్ళెవరు? గరుడ దేవుడే కదా! గద్దను చంపిన పాపంకు ప్రాయశ్చిత్తం ఏమిటంటే మటమటలాడే రోహిణి కార్తె ఎండలో నడుచుకొనే వెళ్ళే శిక్ష ఉంటది. పైనేమో నిప్పులవాన. క్రిందేమో కాలుతున్న ఇసుక. తాగేందుకు ఒక నీటి బొట్టు ఉండదురో" అని మల్లినమడుగు గ్రామ పూజారయ్య చెప్పిన మౌఢ్యంలోని మాటలకు మరికొన్నిట్ని ఉప్పుకారం కల్పి లింగడి తలకు యథావత్‌గా, నాయన విన్నా వినేది మంచిదేలే అని గట్టిగానే చెప్పాడు. అయితే ఈ మాటల్ని విన్న లింగడి ముఖం ఎందుకో ముడుచుకుపోయింది. గౌడగారు ఎక్కడ్నుంచో తమిద్దర్నీ చూడొచ్చేమో అని సోము భావించుకొన్నా, లింగడి మనస్సుకు అది కారణమై ఉండలేదులే.

కొన్ని వారాల క్రితం గౌడగారి పశువుల కొట్టంలో బర్రె ఒకటి ఎదకొచ్చినప్పుడు, దాన్ని జాతి దున్న నుంచే దాటించేందు(గర్భధారణం)కని తీర్థహళ్ళికి తోలుకెళ్ళినప్పుడు, ఒక చిన్న గద్దపిల్ల సర్కారి దవాఖానా (ఆసుపత్రి)పై భాగం నుంచి సుయ్‌నే ఎగిరెగిరి రెక్కలోని శక్తి క్షీణమైనప్పుడు, హఠాత్తుగా సైడుకాలువలోని బురదలో కూలిపోయింది.

అదెందుకు లింగడికి ఆ చెడు బుద్ధి వచ్చిందో ఏమో, కంకరరాయి పట్టుకొని దాని దగ్గరకొచ్చాడు. ఒక పెద్ద నల్లకాకి అన్నట్లుగా రాయిపట్టుకొని వస్తున్న లింగడ్ని చూసిన ఆ గద్దపిల్ల తన ఎ(ర్రగులాబి మొగ్గలాంటి నోరును తెరిచి "చీవ్, చీవ్" అంది. ఆవేశంగా నిష్కరుణతో లింగడు ఆ రాయిని గురిపెట్టి దాని వీపువైపుకు బలంగా విసిరాడు. "చీవ్" అంటూ, మరోమారు కూతపెట్టి ఆ గద్ద పిల్ల అచేతనంగా పడిపోయింది. సైదుకాలువలోని చల్లటి నీరు దాని తలను సవరిస్తూ ప్రవహించసాగింది.

తలలో ఈ పాత జ్ఞాపకం జాగృతం అవగా లింగడి ముఖం సప్పగైంది. తేనెవర్ణంతో వున్న కాఫి డికాక్షన్‌లాంటి చెమట బిందువులు అతని ముక్కుమీద కూర్చున్నవి. మొదట్లో విస్తుబోయి పెద్దగా నోరెళ్ళబెట్టినప్పుడు ఉన్న నోటి పెదాలు చివరి చివరికి సన్నబడిపోయి సాధారణ గాత్రంలోకి జారినవి. చైతన్యం కోల్పోయినోడిలాగ బుద్ధి మాంద్యుడై తలెత్తి సోము జతగా ఇప్పుడు మబ్బులు పట్టిన గగనాన్ని చూడసాగాడు. లింగడూ సోములాగనే "ఈ గద్ద ఇక్కడే ఎందుకు గిరికీలు కొట్టుతుంది?" అని భావించుకోసాగాడు.

"ఎందుకు?ఎందుకు? ఎందుకెందుకు? ఈ చెట్లు వృక్షాలు కొండలు కోనలు లోయలు ఎందుకు ఇలాగున మూక విస్మితంగా కూర్చున్నవి? హులియూరులోని సరిహద్దును చీల్చి గద్ద నీడ వెళ్ళిపోతున్నా, ఈ వర్తుల విన్యాస అర్థంలోని బ్రహ్మారహస్యం ఏమిటి? ఈ కోడిపిల్లకనే ఈ వర్తుల విన్యాసమంతా అని భావించుకొంటే అది పిచ్చితనమే" అని అనుకొన్నాడు సోము. "ఔను, గరుత్మంతుడే ఎగిరొచ్చి ముంజేతి మీద వాలి చిలుకలాగ మాట్లాడుతది తప్పితే ఈ అల్పమైన కోడిపిల్లకనో, చచ్చిన జంతువుల కళేబరంకో గద్ద ఎగరాడుతది అనుకొనే మూర్ఖజనం కదా మేము! హా! ఔనౌను! చూడురో మహాశయా, ఎలాగున దిగుతుందో. బాణాలన్నట్లుగా రెక్కల్ని వంచి దిగుతుంది కదా రామరామా" అంటూ హడావుడిగా లేచి నిలబడ్డాడు సోము. గద్ద ఆకాశం నుంచి భూమికి దిగే విస్మయాన్ని ఈ తరహాగా ఇంతకు మునుపెన్నడూ చూడనేలేదు సోము. "ఔనయ్యా" అంటూ లింగడూ చూస్తూ శిలలాగ నిల్చాడు.

నల్లటి వాన మబ్బులాంటి ఒక మేఘం ఒడిలో రెక్కను వెనక్కి ముడుచుకొని ధూమకేతులాగ గద్ద సుయ్‌నే వస్తుంది. పశువుల పెంటదిబ్బలో కాళ్ళను పేడలో మెత్తికొన్న కోడిపిల్లల గుంపొకటి తమ కాళ్ళ అడుగున తిరుగుతున్న చెదపురుగుల్ని టుక్కుం టుక్కుం అని నొక్కి మింగేదాన్లో నిమగ్నమై ఉన్నవి. లింగడు పక్షవాతం వచ్చినోడిలాగ నోరెళ్ళబెట్టి నిలబడియున్నాడు. చూపైన ఈటె మొనలాగ గద్ద క్షణం క్షణంకూ ఎంతో వేగంతో క్రిందకు దిగుతుంది. తేరుకొన్న లింగడు జరగబోయే ఉపద్రవాన్ని గ్రహించి అప్పటికప్పుడే "హో, ఉస్ ఉస్స్సు, హొహొహో" అంటూ పెడబొబ్బలు పెట్టి అరిచాడు. దూరానున్న

కొండకోనలలో ఆ అరుపు ప్రతిధ్వనించినా గద్ద మెదడుకు ఆ ధ్వని తాకినట్లుగా కనబడలేదు. భూమి మట్టంకు వస్తూనే భగ్గునే రెక్కలు పరచి వేగాన్ని తక్కువ చేసుకొని నాలుగు గజాల దూరంలో చెదపురుగుల్ని తింటున్న కోడిపిల్లలవైపుకు సుతారంగా తేలి వచ్చింది. కోడిపిల్లలన్నీ లింగడి అరుపునుంచి ఎచ్చరిక పొంది కంగారైనవి. గద్ద ఆ గుంపుమీద 'థప్ థప్' అంటూ రెక్కల్ని కొట్టినప్పుడు అక్కడున్న కసువంతా ఎగిరి, దుమ్ములేచింది. పురుగుల్ని తింటున్న ఆ కోడిపిల్లల గుంపులో రెండు పిల్లలు మాత్రం అపాయం దగ్గర పడిందనేదాన్ని మాత్రం ఎంతటిదో అయిన (లేని) ఆరో ఇంద్రియ సహాయం నుంచో, లేకపోతే శివుడి ప్రేరణ నుంచో తెల్సుకొని బుడిబుడి అడుగుల్ని వేసుకొంటూ మొక్కలకు ఢీకొట్టి అడవిలోని అభేద్యమైన పొదలవైపుకు పడుతూ లేస్తూ తల్లడిల్లుతూ పారిపోయినవి. ఇటేమో ఒక తిక్కలపిల్ల అదెందుకో సోము, లింగడు ఉన్న దిక్కుకే పారిపోయి పరిగెత్తి వస్తున్నప్పుడు గద్దలోని వంగిన చూపైన కాలిగోళ్ళు దాని రొమ్మును చీల్చింది. ఆ పిల్ల 'చీపీ' అంటూ అరవకనే ఒకే దెబ్బకు 'పెక్కెం' అని చనిపోయింది. కష్టాన్ని కలుగజేస్తున్న గుడ్డి ఈగ ఒకదాన్ని పట్టుకోవాల్సిందే నని పళ్ళుకొరుకుతూ దృష్టిపెట్టిన టామి (కుక్క) సోము, లింగడు గలిబిలిగా జరగబోయే దాన్ని ఆపాలని ప్రయత్నిస్తుండగా, గద్ద తనలోని కొక్కెం లాంటి కాలిగోర్ల నుంచి కోడిపిల్లను అదిమి పట్టుకొంది టామికి కనబడింది. లింగడు 'హో' అంటూ అరిచి ఒక పిడికిలిలో ఇసుక తీసుకొని ఆ గద్ద మీద విసిరాడు. ఇసుక రేణువులు ఆ గద్ద కళ్ళలో పడినప్పుడు అది క్షణికంగా చూపుకోల్పోగా టామి ఆ సమయంలో ఒకే గెంతుతో ఎగిరి గద్ద రొమ్ముమీద నోటిని వేసింది.

"అయ్యో, పట్టుకొంది కదా... దేవపక్షిని" అంటూ అరిచాడు సోము.

"లేదు దొరా... వదిలేసిందిలే" కోడిపిల్లగా భావించి అన్నాడు లింగడు.

"నీనెత్తి పాడుగాను" అంటూ సోము పరిగెత్తి రపరప రెక్కల్ని కొట్టుకొంటున్న గద్దను రెండు చేతుల్నుంచి పట్టుకొని టామి కడుపులో తిన్నదంతా కక్కేలాగ బలంగా తన్నాడు. బాధ సహించుకోలేని టామి "కుయ్యో" అని అరుస్తూ వెనక కాళ్ళ మధ్య తోక ముడుచుకొని అటెటో దూరంకు పారిపోయింది.

లోనెక్కడో తేనె, నిమ్మరసం, శొంఠి, మిరియాలు కలగల్పిన పానకం తాగుతున్న రంగప్పగౌడగారు హఠాత్తుగా వీళ్ళనుంచి వస్తున్న కేకల్ని విని, పైత్యం నెత్తికెక్కి, దగ్గుతూ జరిగిందేమిటి అనేది యోచిస్తుండగా వీరి ముద్దుల షికారికుక్క (టామి) ఊళపెట్టుంది విని రేగిపడుతూ గడప దాటుతున్నప్పుడు అది కాలుకు కొట్టుకొన్నా ఆ బాధను ఓర్చుకుంటూనే బయటకు వేగం వేగంగా రాసాగాడు. వరండా చెంతకు గౌడగారు

వచ్చినప్పుడు లింగడు ఆత్రం ఆత్రంగా 'కత్తి కత్తి' అంటూ వంటింటి వైపుకు దూసుకెళ్తుంటే 'ఎందుకురో  కత్తి' అని గౌడ అడుగుతున్నా జవాబివ్వకనే వెళ్ళిపోయాడు.

రంగప్పగౌడ గారు ప్రాంగణంలోకి వచ్చి చూడసాగాడు. చేతిలో గాయపడిన గద్దను పట్టుకొని ఉన్నాడు సోము. "అయ్యయ్యో" అంటూ అరుస్తున్నాడు. గౌడగారు బెదిరాడు అతని అరుపుల్ని విని. పుత్రుడ్ని ఏ భూతం ఆవహించిందనేది వారికి అర్థం గావట్లేదు. "ఎందుకురో విలవిలలాడుతున్నావు? చంపుదాన్ని. అటేటో విసిరేయ్" అన్నాడు.

"అయ్యయ్యో, గోర్లు బలంగా నాటినవి. కత్తి తేండి, అయ్యయ్యో" అంటూ సోము ఘీపెట్టాడు. సామాన్ల గదిలో ఉన్న వేట కొడవలి గుర్తుకొచ్చి గౌడగారు మరలా లోపలికి పరిగెత్తాడు.

సోము గద్దను కుక్కనోటినుంచి విడిపించినప్పుడు, అది భీతిల్లుతూ సోముడి ముంజేతిని బలంగా పట్టుకొంది. దాన్లోని చురకత్తుల లాగ మొనదేలి ఉన్న కాలిగోర్లు క్షణార్థంలోనే సోము ముంజేతిలోని అడుగుభాగం వరకూ చొచ్చుకొనివెళ్ళినవి. చేపల్ని పట్టే గాలాలకు ఉండే కొక్కేలలాంటి ఆగోర్లను గద్దకూడా వెనక్కితీసేసుకొనేందుకు కుదిరేది లేదు.  గాయబడిన ముంజేతి కండరాలలోని మాంసాన్ని తిన్న మీదటే ఆ గద్ద తన కాళ్ళను వెనక్కి తీసుకొనేది ఉంటది కదా! కుడిచేతినుంచి గద్దను కదలనీయకుండా సోము పట్టుకొనియున్నా, అది (గద్ద) పారిపోయే ప్రయత్నంలో చేస్తున్న కదలికలనుంచి యమయాతన అవుతుంది సోముకు.

గద్ద మరోమారు ఆగసం వైపుకు ఎగిరి వెళ్ళిపోయే ఊపు, ఉత్సాహమంతా ఘనీభవించిందో అన్నట్లుగా అది తనలోని బలాన్నంతా వదిలి వణుకుతుంది. మరలా దాని వణుకుడుకు యమయాతన కల్గుతుంది సోముకు. "అయ్యయ్యో" అంటూ బాధతో అరిచాడు. స్పృహే కోల్పోయంతగా ఉన్న బాధకు ఇహ పరాలలోని పరిధినే మర్చి గద్ద మెడను గబక్కనే కచకచా కొరికేసాడు. గౌడగారు, లింగడు మడ్డుకత్తి,  వేటకొడవల్ని తెచ్చి ఇంటి బయటకు వచ్చారు. గద్ద ప్రాణం పోయేటప్పుడు విలవిలా కొట్టుకొంటుంది. ఒకొకసారి దాన్లోని పెనుగులాటకు సోమునుంచి బాధ అలలు అలలుగా ముంజేతినుంచి తలజుట్టు చివరి వరకూ వ్యాపించినప్పుడు, అమ్మ నాయనల మీదున్న రోషమంతా బయటకే కారిపోతున్నట్లుగా ఆ గద్ద గొంతును తాంబూలంలోని ఆకులాగ సోము మరోమారు కచకచా నమిలి,  కొరకసాగాడు.

టామి జరుగుతున్నదాన్నంతా  సాక్షిలాగ నిలబడి చూస్తుంది. దానికైతే "ఈ కచకచా కొరికి నమిలి తినే చాకిర్ని నేనే చేసేదాన్ని కదా" అని అన్పించియుండొచ్చేమో!

చనిపోయిన గద్ద శరీరాన్ని నిమిరి అది నీలుక్కుపోయిన పిమ్మట దాన్లోని గోర్లను

పశువైద్యుడి నేర్పరితనం లాగ తెలివిగా విడిపించుకొని, ఆ బాధ తగ్గినందున తేలికగా నిట్టూర్చాడు సోము. చేతికి, నోటికి రక్తం అంటి కళ్ళలో నీళ్ళు నిల్చిన సోము దొరను చూడగా లింగడికి ఏదో ఒక తరహాగా అయ్యింది మనస్సు. వెంటనే తలకు చుట్టుకొన్న మురికి తలపాగాను విప్పి గాయాన్ని తుడుచుకొనేందుకు ఇచ్చాడు. బాధనుంచి పళ్ళుకొరుకుతున్న సోము ఆ తలపాగాను గాయం మీద ఒత్తి నాయన వైపుకు తిరిగాడు. గౌడగారికి ఇంత ఉపద్రవంలోనూ ఏదో ఒక తరహాగా విజయోత్సాహమై, చివరికి కొడుకు తన అనుభవాల మాటను నిలబెట్టాడు కదా! ఆ గద్దను చంపాడు కదా! తన మాటల్ని కొడుకు జవదాటలేదులే అనేది ఆ విజయోత్సాహ రహస్యమై ఉందిలే.

"అయ్యో, జాతిని చెడిపే ముండాకొడుకా. ముందే దాన్ని తుపాకి నుంచి కొట్టియుంటే, ఆ రెండు కోడిపిల్లలైనా బతికి ఉండేవి కదా! అయ్యో గద్ద నెత్తురును తాగిన శ్వపచరుడా(అంటరానోడా) ! ఇంకేముంది నీకు కులం గోత్రం? వెళ్ళిక.. ఎవర్నైనా వివాహమాడు. పరాయిజాతి వనితతోనైనా సంభోగించుకో" అన్నాడు గౌడ.

సోము మనస్సు నాయన అనిన మాటల్నుంచి మరింతగా జ్వాలామయమైంది. క్యాకరించి గద్ద రక్తంతో మిళితమైన ఉమ్మును 'థూత్' అని నాయన పాదాల చెంత ఊసి "మీరు, మీ కోడిపిల్లలు, ఇల్లు, పొలం పుట్రా, నగదు... అన్నీ నిర్నాయమైపోయినా నాకేమి కాదు. నాకు ఈ హులియూరే వద్దు. ఇంతగా (పి.యు.సి) చదివినోడికి ఎక్కడైనా నౌకరి దొరుకుతదిలే. మీరు, అమ్మ ఉన్నదాన్నంతా తిని నిశ్చింతగా ఉండండి" అన్నాడు కటువుగా. సోము నెత్తికి సరిగానే తాకింది గద్దనుంచి ముంజేతికైన సందేశం.

"ఈ హులియూరులోని సరిహద్దునుంచి బయటపడాల్సిందే. అయ్యో నళినాక్షిని నేనెంతగానో ప్రేమిస్తున్నాననేది సత్యం. అయితే ఆమెకూ నాలాగనే అంథటి ప్రేమే ఉంటే కట్టుబట్టలతోనే నా జతగారానీ. బంధుబాంధవ్యుల వృత్తాన్ని పీకి పాతరేసేది ఆమె నుదుటిరాత. ఎంతో దూరంకు వెళ్ళాలి. ఈ హులియూరు నుంచి సాధ్యమైనంతగా ఎంతో దూరంకు. నౌకరి చేసి బతికే జాగ నాకు ఎక్కడో ఉండే ఉండొచ్చులే" అనుకున్నాడు సోము.

రంగప్పగౌడ గారు కొడుకువైపుకు చివరిదన్నట్లుగా అపహాస్యమైన నవ్వు ఒకదాన్ని నవ్వి, అతను అన్న పలుకుల నుంచి మూగబోయిందాన్ని లేశమాత్రమూ చూపెట్టకనే లింగడి వైపుకు తిరిగి "సోమరిపోతోడా, నువ్వెప్పుడొచ్చావురో పని వదిలేసి, నడువ్ పొలం పనికి, అరకదున్ను" గంభీరస్వరం నుంచి చెప్పి, అతను పనికి వెళ్తున్నాడోలేదో అనేదాన్ని గమనించకనే చకచకా మండువా లోగిలికి వెళ్ళిపోయాడు. "నేను చెప్పినట్లే అంతా

జరగాలి. ఈ హులియూరులో నా ఇచ్ఛాశక్తిలోని ఆజ్ఞల్ని, హద్దుల్ని మీరే వారెవరు?" అనే బిగుమానం వారి మాటలో, నడతలో ఉంది కదా!

"అలాగైతే, మీరూ మటమటలాడే రోహిణికార్తె ఎండలో గద్దను చంపినందున నాలాగనే నడిచి వెళ్ళేదుందా?" అంటూ లింగడు ముగ్ధగాంభీర్యం నుంచి తనకొక జతగాడు దొరికాడులే అనే సమాధానచిత్తంనుంచి మృదు ధ్వనితో అడిగాడు.

"పోరా... పో, వెర్రోడా, అదంతా బ్రాహ్మణ పూజారయ్యల మాటలే కదా! వారి కులం నాశనం గాను, స్వర్గం అంట, నరకం అంట! అన్నీ ఉత్త అబద్ధాలే కదా! థూత్ తేరి" అంటూ సోము మరోమారు రక్తంతో మిళితమైన ఉమ్మును క్యాకరించి ఉమ్మాడు. వృక్షాలన్నీ అటు ఇటు కుదురుగా చేసుకొని దారిని (బండ్లబాట) చేసిన తీర్థహళ్ళిలోని రోడ్ మల్లినమడుగు గ్రామం చెంతనుండే ఉబ్బు (మెరక) వరకూ ప్రకాశిస్తుంది.

మూలం : కన్నడభాషలోని 'హూలియూరిన సరహద్దు'

మూలరచయిత : పూర్ణచంద్ర తేజస్వి

కథాకాలం : 1959

తెలుగు అనువాదకాలం: 14-06-2012

# గాంధీజీ దశనుంచి

హోగూ ఉంటు హీగూ ఉంటు
విధియు హొ సెద హగ్గద కగ్గంటు
–ద.రా.బేంద్రె

నక్షత్రాల్నే తాకినట్లుగా ఉన్న సహ్యాద్రి పర్వత శిఖరాలలోని నెత్తిని ఉరుము మెరుపులతో కలగూడిన కత్తి నుంచి సవరించి, కుండపోత వానధారలతో తడిపి, తిరిగి కొంకణ తీరం వైపుకే సాగి పోతుంది నల్లటి మబ్బు ఒకటి. రెండు కొండల నడుమ ఉన్న ఒక ఎడ్లబండి బాట, రెండే రెండు సమానాంతర గీతలు గీసినట్లుగా ఆ ఘోరారణ్యంలోని పైరు పచ్చదనం నడుమ ఇరికిరికి సాగిపోతుంది.

'మోని' ప్రతిసారి కాలిఅడుగులు వేస్తున్నప్పుడు తొసక్ పచక్‌నే బురదనీళ్ళు ఎగచిమ్మి అతని కాళ్ళను తడుపుతుంది. బురదమూలాన పదకొండు సంవత్సరాల ప్రాయంలోని ఆ లేతకాళ్ళు, రాళ్ళను తుత్తునియలు చేసే సగరజనం (వడ్డెరజనం) లోని మొరటు కాళ్ళులాగ బురదమయమై ఉన్నవి. 'మోని' నడిచిన అంకుడొంకు (అస్తవ్యస్త) దారిలో అతడ్ని ముందుకు ముందుకే దారి తీసికెళ్ళినా, ఆ బురద అడుగులు మాత్రం మరల మరలా అతను అడుగులు ముందుకేస్తుంటే, నడిచిపోయిన ఆ భాగమంతా మరలా బురదను సమతట్టంగా చేసుకొని తనపాటికి తను అన్నట్లుగా స్తబ్దుగా ఉండిపోతుంది.

'మోని' కాళ్ళమీద చిమ్మిపడుతున్న బురదలాగనే అర్థహీనమైన ఆ పొట్టిపేరు అతనికి పెట్టిన పేరైతేకాదులే. మోని, మోహన, మోహనదాస్ లేకపోతే ఇస్కూలు రిజిస్టర్‌లో నమోదించుకోబడిన మోహనదాసు కె.జి.కదా! మోహనదాసు కె.జి.అంటే మోహనదాసు కరమ్‌చంద్ గాంధి కాదండి; కల్లుహళ్ళిలోని గుండేగౌడగారి పుత్రుడు మోహనదాస్ కె.జి.అని కదా! గుండేగౌడగారు అతనికి ఆ పేరు నమోదించినప్పుడు దాని వెనుక కుమారుడు మహాత్మాగాంధి అంతటోడిగా అవ్వాలనే గగనసదృశ్య కోరికైతే కాదులేండి. మోహనదాస్ కె.జి. చివరికి ఏ అవ్యక్త ఆకర్షణకు లోబడో 'మోని' 'మోని'గా అయ్యాడు. జోరువానకు తడిసి ముద్దై నానిన కొండ శిఖరమొకటి విరిగిపడి కడల (సముద్ర) తీరంలో కల్సే ఒక నదీప్రవాహంలో మేటవేసి లంకలాగ మారినట్లుగా మోహనదాస్ కె.జి. చివరికి కేవలం

'మోని' గా మారి కల్లుహళ్ళి గ్రామంనుంచి ఎడ్లబండి బాటలో నాలుగు మైళ్ళ దూరంలో ఉండే తీర్థహళ్ళి పట్టణానికి వెళ్తున్నాడు. ఉదయంలోని నునువెచ్చటి ఎండలో నడిచి వెళ్తున్న మోహనదాస్‌కె.జి. కంటి నుంచి ఎందుకో ఒక బొట్టు కన్నీరు దారిలో ఉన్న నునుపైన బురదలో రాలి పడింది.

2

ఆరోజు శ్రావణ శుక్రవారమైనందున ఉదయంలో ప్రస్తుతానికి ఇస్కూలు లేదు కదా అని పంగాలకర్ర తీసుకొని దలితవాడలో ఉండే పోరడైన సిద్దడి జతగా అడివిలోకి వెళ్ళి షికారు చేయాలని యోచించుకొన్న 'మోని' ఇస్కూలు హోమ్‌వర్క్‌లోని గాంధీజీ గారి కథను చదువుతూ కూర్చునియున్నాడు. మగత నిద్రలో చదువుతుండగా వాళ్ళ అమ్మ అయిన లక్ష్మమ్మగారు "ఎక్కడున్నావురో మోని, రోయ్ మోని, మోని... సుశీలా...మోని ఎక్కడే" అంటూ కేకపెట్టుండగా, సుశీలేమో ఎవరు ఇతడ్ని వెతుకుతారని సోమరితనం నుంచే, "అటెటో పశువుల కొట్టం వైపుకు వెళ్ళాడమ్మా" అంటూ అసత్యం ఒకటి చెప్పింది విన్పించింది 'మోనీ'కు. మంచిబాలుడులాగ చదువుతూ కూర్చున్న తనకు ఇదెంథటి అన్యాయం అనే బాధనుంచి, "ఇక్కడే ఉన్నానులే" అని 'మోని' బదులిచ్చేముందే లక్ష్మమ్మగారు 'మోని' అని అరుస్తూ చావిడివైపుకు వెళ్ళింది వినబడింది మోనీకు. మోహన్ భయపడుతూ లేచి బయటకొచ్చినప్పుడు అతనికన్నా రెండే రెండు సంవత్సరాలు చిన్నదైన చెల్లెలు సుశీల కూర్చుని ఉంది. మోహన్ ఆమెను చూడగా ఒక్కసారిగా కోపం ఉప్పొంగి వచ్చింది. 'ఏయ్' అంటూ ఆమె వైపుకు ఒకసారి కళ్ళను ఎరుపుగా చేసుకొని ఉగ్రంగా చూసాడు.

సుశీల మరోమారు "అమ్మా, కొడతానంటున్నాడే, తిట్టుతున్నాడే చూడమ్మా" అంటూ ఒకటికి రెండు కల్పి కేకపెట్టింది. లక్ష్మమ్మగారు మరింతగా అసహనం చెంది చావిడినుంచి వచ్చిందే ఆలశ్యం "నువ్వొక శుద్ధ బడుద్ధాయి అనుకొంటే నిజంగానే మూర్ఖుడివే అయ్యావుకదా మోని! పిలిస్తే 'ఓ' అనేందుకూ నీ నాలిక తెగిపడిపోయిందా? అంత చిన్న పాప దగ్గర జగడానికి వెళ్తున్నావు కదా... ఆమేమో నువ్వు ఎక్కడికి వెళ్ళావని చెప్పినందుకే నీకింత కోపమా? నీకు దెబ్బలు పడక ఎన్నో రోజులై కొవ్వుపట్టి మదంతో నిండిఉన్నావు" అంటూ రేగిపడింది. సడిది, నెత్తినొప్పి, శీత మొదలైన వాటి బాధనుంచి సుస్తైన భర్త గుండేగౌడగారు లక్ష్మమ్మతో "నువ్వంటూ ఒక మగబిడ్డకు జన్మ ఇవ్వవే అంటే మూర్ఖుడ్ని కని ఏ పనికీ ఉపయోగపడని, చేతగాని తిండిపోతును కన్నావుకదా"

అంటూ గొణిగారు. ఆ తండ్రి నుంచి జాలువారిన మాటలకు మోహన్ జవాబు ఇచ్చేందుకూ విరామం ఇవ్వకనే మరలా లక్ష్మమ్మగారు రేగిపడుతూ "నడువ్; భిషక్ (డాక్టరు) గంగప్పయ్యగారి వద్దకెళ్ళి మీ నాయనకని ఔషధం తీసుకొనిరా" అని చెప్పి, "ఇప్పటిదాకా పూర్తిగా పనిదొంగగా పడియున్నావు ఇంట్లో" అంటూ మేడమీద పడుకొన్న భర్తకు ఆ మాటల్ని విని తృప్తి చెందాలని మోహనను గట్టిగానే తిట్టింది. అప్పుడే కదా చదువుకొంటున్న గదినుంచి బయటకొచ్చిన మోహనకు జరిగిన దాన్లోని ముందు వెనుకలు తెల్వకనే తికమక అయ్యి ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆర్భటిస్తూ తిట్టిన అమ్మ, అసత్యాన్నే చెప్పిన చెల్లెలు, తీర్థహళ్ళికి శీఘ్రమే నడిచి వెళ్ళు అని ఆజ్ఞాపించిన వ్యాధిగ్రస్తుడైన నాయన... మోహన్ మరింకేమి మాట్లాడలేదు. ఔషధి సీసా ఇచ్చింది లక్ష్మమ్మగారు.

"జ్వరం, శీతబాధ, సడిది, ఒళ్ళునెప్పులు... అని చెప్పి గంగప్పయ్యగారి నుంచి ఔషధం తీసుకొనిరా" అంది లక్ష్మమ్మగారు.

"తలనొప్పి అనీ చెప్పిచావు" అంటూ మేడమీద నుంచే అరిచారు లక్ష్మమ్మతో గుండేగౌడగారు.

"అలాగే, సరే" అన్నారు లక్ష్మమ్మగారు క్రిందనుంచి. 'చదువుకొంటున్నా గాంధీజీగారి కథను' అనే సత్యాన్ని చెప్పేందుకు వచ్చిన మోహనకు అప్పటిదాకా గాంధీజీగారి చరిత్రను చదివినదంతా మర్చిపోయాడు. ఇక ఇప్పుడు నాయనకు అయిన జబ్బులు గురించే జ్ఞాపకంలోకి పెట్టుకొనేదే ప్రథమకర్తవ్యంగా భావించుకొన్నాడులే.

"జ్వరం కూడానా అమ్మా" అని అడిగాడు.

"హ్హాం, దగ్గు, జలుబూ"

"విరోచనాలు కూడానా అమ్మా"

"అహహహ గాడిదా, నీ మందబుద్ధికి వాతబెట్ట! గుడ్లగూబా, రాసుకో మంచిగా చెప్తాను" అంది లక్ష్మమ్మగారు.

"సుశీ నీ పెన్సిల్ ఇవ్వవే" అడిగాడు మోహన్.

"నీదేమైందిరో?" అంటూ నిన్న తనే కొత్త పెన్సిల్ కొని తెచ్చి ఇచ్చిన తండ్రి గర్జించాడు. మోహన్ తల్లివైపుకొకసారి, సుశీల వైపుకొకసారి, మేడమీదున్న తలుపువైపు కొకసారి తిక్కచూపు విసిరి కళ్ళు తేలేసి చివరికి "క్లాసులో ఎవరో దొంగిలించారు" అంటూ నాయన తిట్లకు తలుపులు తెరిచినట్లుగా క్షీణస్వరం నుంచి చెప్పాడు.

గుండేగౌడగారు మేడపైనుంచే చక్కగా తిట్టసాగారు. “చూడవే నీ సుపుత్రుడు” అంటూ ప్రతి తిట్టూ మొదటగా భార్యకు తగిలి అక్కడ్నుంచి ఎగిరి కొడుకు ముఖంమీద రప్‌నే పడికొట్టాలి అన్నట్లుగా తిట్టారు. లక్ష్మమ్మగారు రోగాల చిట్టా రాసి ఇస్తూ మోహన్ చెవి ఎరుపెక్కేటట్లుగా మెలిబెట్టి “కోతిముండా కొడుకా... దీన్నెక్కడైనా పోగొట్టుకొనేవ్... జాగ్రత్త; వెళ్ళు శీఘ్రంగా వెళ్ళిరా” అంటూ నెట్టింది. మోహన్ దిగ్భ్రమతో మూగబోయాడు. ఔషధి తెచ్చేందుకనో, నాయన నుంచి వస్తున్న తిట్లను తప్పించుకొనేందుకో ఏమో మరి మోహన్ బిరబిరా నడిచాడు ఆ ఉదయంలోని వెచ్చటి ఎండలో నాలుగు మైళ్ళ దూరానుండే తీర్థహళ్ళికి.

కట్టేకేరి (చెఱువుకట్ట) దాటినప్పుడు మోహన్ జేబులోపలికి చేయిపెట్టాడు. ఎందుకో ముఖం సప్పగైంది. నడక నిధానమైంది. జేబులోపల మాతృమూర్తి రాసిచ్చిన చీటిజాడ లేదు. మోహనకు దుఃఖం ఉప్పొంగి వచ్చింది. ఎక్కడ పడిపోయిందో ఏమో? మోహన్ కళ్ళనుంచి పెద్ద పెద్ద నీటిబొట్లు దారిలో నునుపుగా ఉన్న బురదలో పడుతున్నవి.

నాయనలోని వ్యాధుల్ని గుర్తుకు తెచ్చుకొనేందుకు ప్రయత్నించాడు. మెదడునిండా అమ్మతిట్టింది, సుశీల అసత్యాల్ని చెప్పింది, తనేమో పెన్సిల్‌ను దలితవాడకు చెందిన సిద్దడుకు ఇదిగో తీసుకో అని కరుణనుంచి ఇచ్చి దాన్ని పోగొట్టుకొన్నానని అసత్యం చెప్పింది... ఇదే అతని మెదడులో నాట్యం చేయసాగినవి. దుఃఖం మరలా ఉప్పొంగిరాగా గొల్లునే ఏడ్చాడు. బృహదాకారంగా ఉన్న సహ్యాద్రి పర్వతశ్రేణుల ఎదురు, బాటలో తలెత్తి చూసేవిధంగా పొడవుగా పెరిగి నిలబడిన మహావృక్షాల ఎదురు గొల్లంటూ ఏడ్చి ప్రకృతి మాతా క్షమించు నన్ను అని ప్రార్థిస్తూ, తలవంచి మూగమూగగా ఏడ్వసాగాడు. నాయన జబ్బుకు ఔషధాన్ని తీసుకు రావాల్సిందే! నాయనను క్షేమంగా కాపాడుకోవాలి. ఏడుస్తూ ఏడుస్తూనే జ్ఞాపకంలోకి తెచ్చుకొనేందుకు ప్రయత్నించాడు. ఏడుపు ఆగే వేళకు నాయన రోగాల పరంపరలో అతనికి గుర్తుంది మూడే మూడు. దగ్గు, సడిది, శీతం. వాటి తర్వాత, వాటి తర్వాత మరింకేమిటో! వాంతులు, విరోచనాలు, చలి, వణుకు.. ఛూ అమ్మ చెప్పనేలేదు వీట్ని. కచ్చితంగా చెప్పనటువంటివి కదా ఇవి.

ఛూ ఎంథటి అమ్మ, ఎంథటి నాయన, ఎంథటి సుశీల! ఔను, ఉత్తిగ ఉత్తిగనే (అకారణంగానే) నన్ను తిట్టొచ్చా! విలపించే దానికొక కారణం ఉండాలన్నట్లుగా మోహన అలాగున భావించుకోసాగాడు. “సత్యమే మా జననీ జనకులు” అని గాడిదలాగ చదువుతది, బట్టీ పెట్టుతది సుశీల. మరిక అసత్యమే చెప్పి చావిడి వైపుకు వెళ్ళానని తిట్టించింది కదా! చెవిని మెలిబెట్టించింది కదా! కానీయ్ కానీయ్.

అయితే నేను... ఛిఛీ నేను అసత్యాన్ని చెప్పకుండా ఉండాల్సింది. పెన్సిల్లును బీదోడైన సిద్దడికి ఇచ్చానని చెప్పియుంటే... అమ్మ మరలా నన్ను కొట్టేదేమో? నాయన చివరికి సిద్దడ్ని కొట్తే? పాపం సిద్దడు అమాయకుడు కదా! బోయ కన్నప్ప శివుడికి తన కళ్ళనే పెకలించి ఇచ్చాడు కదా! నేను ఇచ్చింది తప్పు ఎట్లా అవుతది? అయితే నిజాన్ని చెప్పేదుంది. ధైర్యంగా సత్యాన్నే చెప్పి ఉండాల్సింది. మోహన్ ముందుకే నడవసాగాడు. అప్పుడప్పుడు శీతం, దగ్గు, సడిది...అని జ్ఞాపకంలోకి తెచ్చు కొంటున్నాడు.

నాయన మరణశయ్యమీద ఉన్నారు. ఔషధాన్ని తీసుకురావాలి. మంచిగా ఔషధాన్ని తాగించాలి. నేను పాపిని! అబద్ధాలోడ్ని. ఛీ ఎంథ పాపాత్ముడ్ని. అంతా చెప్పి యుండాల్సింది. అంతట్నీ సమస్తాన్ని తెల్పాలి. కాదు కాదు రాత ద్వారా తెల్పాలి. మోహన్‌కు కొంచం భయమేసింది. వద్దు, వద్దు, చెప్పేది వద్దు రాసి పోస్ట్‌లో వేయాలి. నేనొక పాపిని, అసత్యవాదిని. శీత, దగ్గు, సడిది... ఇవే కదా! భిషక్ గంగప్పయ్యగారి వద్దకెళ్ళి ఔషధాన్ని అడిగి ఆ తర్వాత ఏమున్నా సత్యాన్నే చెప్పాలి... సత్యహరిశ్చంద్రుడ్ని ఆదర్శంగా తీసుకోవాలి ఎల్లప్పుడూ...

దూరానున్న రాతిగుట్టలలో తీర్థహళ్ళి పట్టణం ఎడంవైపున కనబడుతుంది. మోహన్ నడిచాడు వడివడిగా. శీతం, దగ్గు, సడిది... అని అడుగు అడుగుకూ అనుకోసాగాడు.

3

తీర్థరూపులైన నాయనగారికి ... అంటూ రాసినప్పుడు మోహనుడి చంకలలో గిలిగింత పెట్టినట్లైంది. మొట్టమొదటగా రాస్తున్నందుకో లేకపోతే మరే ఇతర కారణంకో!

"థూత్ నీ అమ్మ... స్తబ్దుగా ఉండురో"

"................................"

"థు.... ఎందుకు మహానుభావా, ఇలాగంటున్నావు"

"..................."

"కాదులే జయచంద్రా"

"మరిక ఎవరికి రాస్తున్నావో చెప్పు మోని?"

"ఎవరికీ కాదులే. చెప్పేది కుదరదని ఇంతకు ముందే చెప్పాను కదరా"

"సరే, సరేలే, పంది నాకొడకా... అలాగైతే ఇవ్వు నా పోస్ట్ కవర్ను" అంటూ

జయచంద్ర మోహన్ చేతి నుంచి తను ఇచ్చిన కవర్‌ను గుంజుకొని ఎక్కడో దాబెట్టాడు. ఆ జాగా ట్రంక్ పెట్టె క్రిందదని మోహన్ ఓర చూపునుంచే గమనించాడు. మోహన్ తీర్థహళ్ళిలో ఉండే ఒక్కలిగుల హాస్టెల్‌లో సహపాఠి అయిన జయచంద్రుడి రూమ్‌లో ఉత్తరం రాసేందుకు పెన్ను, తెల్లకాగితం తీసుకొన్నప్పుడు జయచంద్రుడిలో అయిన కుతూహలంను చెప్పేందుకు కుదరదు. ఎంతగా అడిగినా మోహన్ తన గుట్టు విప్పనేలేదు. జయచంద్ర తను ఇచ్చిన కవర్ను గుంజుకొని తిట్టాడు, నెట్టాడు. చివరికి విసుగేసి స్నానంకు వెళ్ళాడు.

'తీర్థరూపులైన నాయనగారికి... నేను పాపిని'

"పెన్సిల్‌ను సిద్దడికి ఇచ్చి దొంగిలించగా పోయిందని అబద్ధం చెప్పాను. నేను అయోగ్యుడ్ని'

మోహన్ మరలా మౌనంగా కూర్చుని ఆలోచించసాగాడు. మాంసం తిన్నాను, తాటికల్లు తాగాను. ఇంకేమి రాయొచ్చు.! కాదు కాదు, నాయనే అప్పుడప్పుడు పంట అమ్మినప్పుడు ఖుషీకని తాటికల్లు తాగుతుంటారు కదా! అమ్మేమో సజీవమైన కోడిపుంజును తనంత తనే కత్తిరించి కోసి కూర వండుతది కదా! వద్దు వద్దులే ఆ వాక్యాలు. అలాగైతే మరింకేమి రాయొచ్చు. మోహన్ తల ఖాళీగా ఉన్న ఒక గరాటాగా ఉంది. మరలా దుః ఖం ఉప్పొంగి వచ్చింది. నిష్ప్రయోజకుడ్ని. ఔను, ఔనౌను, నిష్ప్రయోజకుడ్నే కదా! నాయన అన్నట్లుగా ఏ పనీ చేతగానోడ్ని. నాయనా... తప్పైంది అని గట్టిగా చెప్పి నిల్చేందుకూ దమ్ము లేనోడ్ని. నాయన ఇంకేంటి చనిపోయే స్థితిలో ఉండొచ్చు. ఆ తర్వాత నేను, సుశీ, అమ్మ అందరం అనాథలమే. థూ పొద్దు గడుస్తుంది. మోహన్ మరలా ఎచ్చరిక పొంది యోచించసాగాడు. ఏమి రాయాలి, మరిక ఏమి రాయాలి? లేదులే నేనొక మూర్ఖుడ్ని. 'పెన్సిల్‌ను సిద్దడికి ఇచ్చాను' అనే దాన్లో 'ఇచ్చాను' అనే పదాన్ని తుడిపేసి 'అమ్మాను' అని దిద్దాడు. కొంచం వాసిగా అన్పించింది. మరలా ఈత చాప మీద కూర్చుని యోచించాడు. ఇంకొక వాక్యం రాసాడు. స్కూలుకు దుమ్మాకొట్టి ఒక రోజు సిగిరెట్ తాగాను, ఆ తర్వాత? మరలా మౌనం.

దభీల్నే తలుపు తెరుచుకొని స్నానం చేసిన జయచంద్ర గదిలోకి వచ్చాడు. మోహన్ రాసిన కాగితాన్ని పిర్ర కింద దాబెట్టుకొని పద్మాసనం వేసుకొని కూర్చున్నాడు. అయితే ఈసారి జయచంద్ర దాన్ని చూసేందుకు ప్రయత్నించలేదు. ముసిముసిగా నవ్వుతూ "చూపించకురో.. నాకు తెల్సులే ఎవరికనో" అంటూ చొక్కాను ట్రంక్ పెట్టెనుంచి బయటకు

తీసుకోసాగాడు. మోహనకు ఆ పలుకులు తమాషాగా కనబడినవి.

"ఎవరికై ఉండొచ్చో చెప్పు చూద్దాం?" అన్నాడు మోహన్.

"నే చెప్పను"

"నీకు తెల్వదులే, అందుకే చెప్పట్లేదు"

"తెల్వకపోతే ఏంటి? తెలిస్తే నీ కెందుకు చెప్పాలి!"

"మరెవరికి చెపుతావు?"

"మా అయ్యకే, నీకైతే కాదులే"

"ఓ సరి సరి, అలాగైతే నీ కేమి తెల్వదులే"

"సరె సరే, నాకు తెలుసో తెల్వదో నీకైతే గుర్తుకాదులే" అంటూ జయచంద్ర మరొక గళ్ళ రంగు చొక్కా టిప్‌టాప్‌గా వేసుకొని వెళ్ళిపోయాడు.

మోహనకు నవ్వు వచ్చింది. 'అయినా జయచంద్ర ఎవరికని అనుకొంటున్నాడో' అని నవ్వుకోసాగాడు. "నాయనకో? కాదులే. అమ్మకో? కాదులే. మరిక ఎందుకు అతను ఇలాగున ప్రవర్తించాడు. మరెవరికో అని భావించుకొన్నాడేమో మరి" అని యోచిస్తుండగా అప్పటికప్పుడే ఏదాన్నో ఊహించి 'థూ పిచ్చిముండాకొడుకు' అని తిట్టాడు. ఔను, ఆమెకని అనుకొంటున్నాడేమో ఈ పిచ్చోడు. ఔను పాపం... వస్తుండే దార్లోనే ఇల్లు ఉందని ఆమెను వెంటేసుకొని స్కూలుకువస్తే 'నేను ఆమె భర్తను, మిండడ్ని  అని ఏమేమో అంటున్నారు కదా! థూత్'. మోహన మనస్సు లోపల ఒక రకమైన మధురక్రోధం ఉప్పొంగి వచ్చింది. అలాగే పెన్‌లోని క్యాప్‌కున్న తుది భాగాన్ని చీపుతూ అందుకు సంబంధపడిన ఒక దాన్ని యోచించి అనుభవించసాగాడు మధురంగా.

అప్పుడు, ఎన్నో వారాల క్రితం ఒక సంధ్యాసమయంలో మోహన్ శాంత జతగా స్కూలునుంచి ఊరికి తిరిగి వస్తున్నప్పుడు, ఆ సాయంకాలంలోని సమయంలో కట్టేకేరి (చెఱువుకట్ట)  చెంతనుండే రాళ్ళ ఉబ్బులో కుడి వైపునున్న రేగి చెట్టులో వందలాది రేగిపండ్లు ఉన్నవి కదా! వాట్ని చూసిన శాంత "ఆ రేగిపండ్లను కోసి ఇవ్వు మోని" అని అడిగింది. "ఓ... అలాగే... రా తెంపి ఇస్తాను" అన్నాడు మోహన్. ఇద్దరూ చెట్టు చెంతకు నడిచారు. నడుస్తుండగా దార్లో ఏదో తుమ్మమండలోని ముళ్ళు గుచ్చుకొని శాంత కాలునుంచి రక్తం బయట కొచ్చింది.

"ఓయ్... శాంత, థూ అటు నడవకే, రా ఇటు  జాగ్రత్తగా" అంటూ మోహన్ ఆమెను పిల్చుకెళ్ళి ఒక రాతి బండమీద కూర్చోబెట్టి సుతారంగా నాటిన ముల్లును

తీసాడు. అతనిలో అప్పుడొక తరహాగా కరుణ ఉంది. ముళ్ళకూ భయపడకనే రేగుచెట్టు ఎక్కి తుట్ట తుదిలో ఉన్న పండ్లను సైతం వదలకనే తెంపాడు. శాంత కూర్చుని ఎదురు చూస్తుంది పండ్లకని. సూర్యుడు పడమటి దిక్కులో మునిగిపోతున్నాడు. ఆకాశంకు ఎరుపు వర్ణాలు పులిమినట్లైంది. పక్షులు కూస్తూ అడవిలో తమకు గుర్తుగా ఉన్న తమ తమ గూళ్ళకు వెళ్తున్నవి. మోహన్ దోసిళ్ళనిండా పండ్లను తెచ్చి శాంత ఒడిలో పోసాడు. మరిక ఆమె ప్రక్కనే కూర్చున్నాడు. ఆమె భుజాల మీద చేతుల్ని నిల్పాడు.

"నీకు వద్దా?" అడిగింది శాంత.

"నాకు వద్దమ్మా... అన్నీ నీకనే తెంపింది"

"మొత్తం అన్నీ నాకేనా?"

"ఔనే" అన్నాడు మోహన సంతృప్తి మనోభావం నిండిన ఆమె ముఖారవిందాన్ని చూస్తూ.

శాంత ఆగసం వైపుకు తలెత్తింది.

"శాంత, నీకొక మాట చెప్పేదుందే" అన్నాడు మోహన్. కుతూహలం నుంచి ఇతని వైపుకు తిరిగింది శాంత. ఆశ్చర్యం ఉంది ఆమెలో.

"ఏమిటి మోని?" అడిగింది శాంత.

"నిన్ను చూస్తే నాకెంతో ఇష్టం శాంత"

"ఔనా"

"ఔనే, ఎంతో ఇష్టం"

"అలాగే మోని"

"అలాగేనే శాంత"

"ఓ అలాగైతే సరేలే" అంది శాంత.

అంతే, ముందుకిక ప్రీతి మాటల దారి కనబడక తడబడ్డాడు మోహన్. మోహనకు శాంతమీద ప్రీతి ఉండేది ఔను అయినా ఒకటే కాదని అన్నా ఒకటే అనేది ప్రస్తుతానికి ఆ లేత మనస్సులకేమి గుర్తు! శాంత వైపుకొకసారి దిటవుగా చూశాడు. ఏమి పరిహరించబడలేదు. "ఇదిగో తీసుకో" అంటూ ఆమె ఒడి నుంచి ఒక రేగుపండు తీసుకొని ఆమె నోట్లో వేసాడు. శాంత కంటి చూపులు విలక్షణ సంతసం నుంచి మిలమిల

మెరుస్తూ పొంగిపొర్లుతున్నవి. బహుశః అన్ని పండ్లను నాకే ఇచ్చాడు కదా అని ఆమెలో ఉండి ఉండొచ్చు. పొద్దుగూకుతుందని తొందరతొందరగానే పండ్లను తిని బీజాల్ని ఊసేయసాగింది. సూర్యుడు కనుమరుగౌతున్నాడు. వెలుగు తగ్గిపోసాగింది. మోహన్ ఆమె వైపుకు ఓరకంటితో చూసి అన్నిట్నీ ఈమె ఒకతే తింటుంది కదా అని అనుకొన్నాడు.

పెన్‌లోని క్యాప్ తుది భాగాన్ని చీపుతున్న మోహన్ డాబా కమ్మీల్నే చూస్తూ ఒక తుంటరినవ్వు నవ్వుకొన్నాడు. పెన్ నుంచి కాగితం మీద ఏదో రాసేందుకు ప్రయత్నించాడు. ఎంతోసేపు ఖాళీగా తెరిచి ఉంచిన పెన్ నాళికనుంచి సిరా జారకనే గట్టిపడియుంది. రాసేది కుదరట్లేదు. ఐదారుసార్లు గట్టిగా విదిలించిన పిమ్మట పెన్ నుంచి నాలుగు బొట్లు సిరా (ఇంక్) బయటపడింది. ఆ తర్వాత 'నేను పాపిని, పాపాత్ముడ్ని' అనే దాన్ని రాసి కాగితాన్ని ముగించి మోహన్‌దాస్ కె.జి. అని సంతకం చేసాడు.

కల్లుహళ్ళి గ్రామం వైపుకు తపాలు తీసేందుకు ఇంకా కొంత సమయముంది. ట్రంక్ పెట్టె క్రింద జయచంద్ర దాబెట్టిన కవర్‌లోని నీలివర్ణపు తుదిభాగం ప్రస్ఫుటంగా కనబడుతుంది మోహన్‌కు.

4

సాయంత్రం. కల్లుహళ్ళిలోని దారి యథాప్రకారం నిరంతర విరహిణిలాగ ఒంటరి దానిలాగ తన పాటికి తను అన్నట్లుగా కొండల నడుమ ఇరికిరికి ఉంది కదా! మోహన్ ఒకడే ఖాళీసీసా ఒకదానితో నడుచుకొంటూ ఇంటికి తిరిగి వస్తున్నాడు. మల్లినమడుగు గ్రామంకు వెళ్ళిన భిషక్ గంగప్పయ్యగారు సాయంకాలమైనా, ఆరోజు శ్రావణశుక్రవారమైనందునో ఏమో తీర్థహళ్ళికి రానేలేదు. మోహన్ హతాశుడై ఖాళీసీసాతో వెనుదిరిగాడు. అతనిలోని అల్లకల్లోల మనస్సుకు చల్లదనం ఇచ్చినట్లుగా కల్లుహళ్ళి గ్రామంకు చెందిన తిమ్మడు ఎదురైయ్యాడు. మోహన్ ఎంతో గాబరానుంచి అడిగాడు.

"నాయనకు ఎలాగుంది తిమ్మయ్యా?"

"నిన్న బాగానే ఉన్నారు కదయ్యా" అన్నాడు తిమ్మయ్య ఆశ్చర్యపడుతూ.

"నిన్న సరేలే; ఇవ్వాళ నుంచి పెద్దగా రోగపీడితుడైయ్యారు"

"అలాగా, ఈ రోజు మీ ఇంటివైపుకు వెళ్ళలేదయ్యా... ఏమైంది మీ నాయనకు? చెప్పు సవిస్తరంగా"

"దగ్గు, శీతం, సడిది... అన్నీ కలగాపులగమై వచ్చినవి మహాశయా"

"ఓ అలాగా... నేనిప్పుడు అర్జెంటర్జెంటుగా తుదూరు గ్రామంకు వెళ్తున్నా. మా బావ మహాశయుడు ఉన్న పళంగా చనిపోయాడట. నేనీరోజే వెళ్ళి మా అక్కను ఓదార్చేదుంది" అన్నాడు తిమ్మయ్య.

మోహన్‌కు భయం, దుఃఖం అన్నీ అయినవి. ఇతనొకడు తనలాగనే సమాన దుఃఖి అని అనుకొంటూ వెళ్తున్న తిమ్మయ్యతో "అలాగైతే నువ్వు వెళ్ళిపో శీఘ్రంగా" అని చెప్పి ఇంటిదారి పట్టాడు. మోహన్ మనసంతా ఒక తరహాగా భయం నిండి ఉంది. మరిక చీకటి కమ్ముకోసాగింది. ఎక్కడో గుడ్లగూబ కూత కూసింది. ఏదో రాయి ఒకటి మోహన్ ఎడంకాలుకు తగిలింది బలంగా. అపశకునం అపశకునం అనుకొంటూ నాలుగు అడుగులు ముందుకు వేసేలోపే అమ్మరాసి ఇచ్చిన చీటి సగభాగం బురదలో కూరుకొని ఉంది. కంగారై దాన్ని ఎత్తి పట్టుకొని చదివాడు. దగ్గు, జలుబు, శీతం, చలిజ్వరం, నెత్తినొప్పి, కీళ్ళనెప్పులు... అయ్యో ఒకటా రెండా! మోహన్‌కు దుఃఖం ఉప్పొంగి వచ్చింది. కల్లుహళ్ళిలోని తమ ఇల్లు దూరం నుంచి చెట్లచాటున ఉంది గమనించాడు.

"నాయనకు తగిన కుమారుడ్ని కాదునేను. అబద్ధాలు, మోసం, తడబడటం, ఛీ పాపిని నేను" అనుకొంటూ కాగితం చీటీని భద్రంగా జేబులో పెట్టుకొని సరసరా ఇంటివైపుకు నడిచాడు. అడుగుకొకటి మురికి కల్పన ఉద్భవిస్తుంది. మరణశయ్యలో పడుకొని ఉన్న తండ్రి, అనాథ అమ్మ, నిర్గతిక సుశీ. కళ్ళ కొనలలో నీరూరింది మోహనకు.

ఇంట్లో ఏమో నిశ్శబ్దం, శ్మశాన మౌనం. ఇంటి బయటున్న కంచెలోని తలుపు నెట్టాడు. టైగర్ కుక్క పడుకొనే తోక ఊపి మరలా పడుకొంది నిరుత్సాహిగా. 'అమ్మా' అని కేకపెట్టాలని అన్పించింది మోహన్‌కు. వరండా మెట్లు ఎక్కాడు. ఎక్కడో ఒకచోటు నుంచి సుశీల మాటలు వినబడినవి.

కుడివైపుకు మోహన్ తిరిగినప్పుడు, స్నానాల గదిలోని తలుపును నెట్టుకొని గుండేగౌడగారు ఖద్దరు వస్త్రంతో తల తుడుచుకొంటూ బయటకొచ్చారు. మోహనను చూసిన తక్షణమే "ఏమోయ్ చూడవే నీ సుపుత్రుడు వచ్చాడు. దండగమారోడు. ఇంటిని గుల్లచేసేటోడు. గుద్దవే నాలుగు గుద్దుల్ని" అంటూ గర్జించారు. నాయనవైపు కంగారై చూస్తున్న మోహన్‌కు వెనకనుంచి లక్ష్మమ్మగారు సమీపించింది తెల్వలేదు. పఢీల్ అని వీపుమీద ఒక గుద్దు పడినప్పుడు "అయ్యో" అంటూ మోహన్ వెనక్కి తిరిగాడు. వెనకనుంచి "వేయ్ ఇంకొక నాలుగు గుద్దుల్ని. సిగిరేట్ తాగేది, ఇంటి సామాను (పెన్సిల్) అమ్మేది! ఔన్రోయ్ నీకు, నాకే ఉత్తరం రాసేంత తెలివితేటలు వచ్చినవేమిరోయ్? ఏమేవ్, నీ

ముద్దుల పుత్రరత్నం రేపెన్నడైనా ఎవతితోనో జతగట్టి లేచిపోయి కాగితం (ఉత్తరం) రాయకుండా ఉంటే నన్ను అడుగు'' అంటూ తల తుడుచుకుంటూ అరిచాడు గుండేగౌడగారు.

వీపుమీద ఇంకా నాలుగు పిడిగుద్దులు పడినవి. మోహనేమో "నేను కాదు, నేను కాదు రాసింది" అనే పచ్చి అబద్ధం ఒకదాన్ని చెప్పాడు. "నువ్వు కాకపోతే మరెవరు నీతాతనా? ఔషధీసీసా ఎక్కడో మొరిగిచావు. ఎక్కడ తిరిగేందుకు వెళ్ళి చచ్చావో?" అంటూ కొడుకు చెవిని మెలిబెట్టింది లక్ష్మమ్మగారు.

"గంగప్పయ్యగారు లేరమ్మా. ఇంతపొద్దూ వారికనే ఎదురు చూసానమ్మా" అన్నాడు మోహన్.

"మరలా  అసత్యాన్నే చెప్తావా? చీటి పోగొట్టుకొని, ఊర్లోనే బలాదూరుగా తిరిగి ఉంటావు''అని అంటూ చెవిని మరింతగా మెలిబెట్టింది.  ''కొట్టకమ్మా, చెవి వదిలిపెట్టమ్మా...చీటి పోగొట్టుకోలేదమ్మా ఇటు చూడు" అంటూ మోహన్ ఎర్రమట్టిలోని బురదతో మెత్తికొన్న చీటీని జేబునుంచి బయటకు తీసాడు.

గుండేగౌడగారేమో "పాడైపోనీ వెధవ వదిలేయ్ వాడ్ని. వీడు పక్కాగా పోలీస్ డ్రామా ఆడుతున్నాడు. ఔనే... నువ్వు చెప్పినట్లుగా నిమ్మగడ్డి, వేపాకులు, మందారపూలతో కలగల్పిన వేడినీళ్ళు తలపై కుమ్మరించుకొని కుంకుడురసంతో శిరోస్నానం చేసింది ఎంతో వాసిగా ఉందిలే. తలనెప్పి, ఒళ్ళునొప్పులు, సడిది పూర్తిగా తొలిగిపోయినవి. వడ్డించవే వేడి అన్నం,  కరివేపాకు కారం, చింతతొక్కు. మంచిగా గిన్నె నిండా కరగబెట్టిన నేయినీ తీసుకొచ్చేది మరవకు సుమీ" అని భార్యతో చెప్పి మేడమెట్లు ఎక్కారు. ఎడంచెవి ఎరుపెక్కి రోషం నుంచి కన్నీరు కార్చుతూ చూస్తున్న మోహన్‌కు నాయన తల, భుజాలు, చేతులు, నడుం, తొడలు, కాళ్ళు మొదలైనవి ఒకటొకటిగా క్రమేణ కనుమరుగై మేడమెట్ల దారిలో అదృశ్యమై పోయినవి కదా!

| | |
|---|---|
| మూలం | : కన్నడ భాషలో 'గాంధీజీ దెసెయింద' |
| మూల రచయిత | : పూర్ణచంద్ర తేజస్వి |
| రచనాకాలం | : 1960 |
| అనువాదకాలం | : 24/06/2012 |